సంపుటి : 76 సంచిక : 01 పుటలు : 304

జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ ఆశ్వీయుజ దీపావళి అమావాస్య

13-19 నవంబర్ 2023

వెల : ₹ 125/-



జాగృతి.. అమృతోత్సవ భారతి

దీపావళి ప్రత్యేక సంచిక

TENALI
DOUBLE HORSE
PULSES & DALS

TDH
INSTANT FOODS



దీపావళి శుభాకాంక్షలతో

తెనాలి డబుల్ హార్స్
కొత్త ఉత్పత్తులలో
రుచులను ఆస్వాదించండి



రుచికరంగా ఉంటుంది, అనుబంధాలను పెంచుతుంది

For trade enquires :
Andhra Pradesh : +91 62816 62266
Telangana : + 91 99595 33191
Karnataka : +91 95901 95143
Tamil Nadu & Kerala : +91 72006 64401
Odisha : +91 90907 07073
Delhi, Haryana, Punjab : +91 93905 16584

Mahendra Dall Mill / Maharani Dall Mill
Mahadeva Dall Industries Pvt Ltd.

Scan QR Code for more information
Toll Free Number
1800 270 567567

Now available at
amazon.in

www.tdhfoodproducts.com
www.tenalidoublehorse.com

www.jagritiweekly.com

కలి 5125 - శ్రీ శోభకృత్ ఆశ్వీయుజ దీపావళి అమావాస్య సంపుటి: 76 సంచిక: 01 పుటలు: 304

13-19 నవంబర్ 2023

దీపావళి ప్రత్యేక సంచిక

జాగృతి

వెల: ₹125/-

CONTINENTAL® COFFEE

WISHES YOU

Flavorful Festivities




Creative Visualisation

CCL Products (India) Ltd., Duggirala Mandal, Guntur District, Andhra Pradesh - 522330.

shop.continental.coffee www.continental.coffee

Like us officialcontinentalcoffee | Follow us continentalcoffeeindia













TGV SRAAC LTD KURNOOL.

KAPSTON
SERVICES LIMITED



Facilitating
Talent
to Empower
Business

KAPSTON SERVICES LIMITED
(Formerly known as Kapston Facilities Management Limited)
Website: www.kapstonservices.com

REGISTERED OFFICE: # 287, MIG – 2, IX Phase, KPHB, Hyderabad, Telangana - 500 072
CORPORATE OFFICE: Plot # 75, Kavuri Hills, Madhapur, Hyderabad, Telangana - 500034
Control Room: +91 96 4050 4050 (24X7) **Email:** info@kapstonservices.com

With Best Compliments from

BHARATEEYA VIDYA KENDRAM

(Affiliated to Vidya Bharathi Akhila Bharateeya Siksha Samsthan, New Delhi)
#10-1-35, Vemana Marg, Beside Sampath Vinayak Temple, Visakhapatnam – 530003
Ph: 0891-2550727 | E-mail: bvkvsp@gmail.com

Educational Institutions run by **BHARATEEYA VIDYA KENDRAM**
Committed to the all-round development of the child by implementing Physical Education, Yoga, Music, Sanskrit, Moral & Spiritual Education besides regular curriculum.

SALIENT FEATURES

- ☞ Running 33 Schools, 5 Colleges, Two Dance & Music Schools Spanning from Srikakulam to West Godavari Districts.
- ☞ Well trained and dedicated staff.
- ☞ Child Centered and activity based learning.
- ☞ Innovative Learning techniques through Digital Classes.
- ☞ Inculcating cultural, moral and spiritual values through education.
- ☞ Running Skill Development Centers for Tribal youth.
- ☞ Running free single teacher Schools Samskara Kendras in tribal, fishermen villages and rural areas.
- ☞ Special focus on Games and Sports in Schools & Colleges.

Prof. P.S. AVADHANI Chairman
Sri A.V. REDDY NAIDU Secretary



జయ భారత్ హాస్పిటల్

(సింహపురి వైద్య సేవా సమితి)

(రిజిష్టర్డ్ ట్రస్టు)

16/2884, సోమశేఖరపురం, నెల్లూరు - 524003, ఫోన్ నెం.(0861)2326204,2338838

ప్రజాసేవలో మాచే నిర్వహించబడుతున్న పథకాలు

☞ జయభారత్ హాస్పిటల్

- అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య సేవలందిస్తున్న మల్టీ స్పెషాలిటీ 200 పడకల ఆసుపత్రి.
- 24 గం॥ OP, ల్యాబ్, క్యాజువాలటీ, ఎక్స్‌రే, మెడికల్ షాపు, అంబులెన్స్ సౌకర్యం కలదు.
- అత్యాధునిక పరికరాలతో 12 పడకల I.C.U. సదుపాయము.
- అన్ని సౌకర్యాలతో 3 ఆపరేషను థియేటర్లు (జనరల్, "C" ARM మరియు కంటి).
- ల్యాప్రోస్కోపిక్ మరియు అర్థోస్కోప్‌లతో ఆపరేషన్లు చేయబడును.
- అల్ట్రాసౌండ్ స్కాన్ మరియు ఎండోస్కోప్ సదుపాయము కలదు.
- యాక్సిడెంట్ ట్రామాకేర్ సెంటర్ సౌకర్యము కలదు.

☞ **18 పడకల డయాలసిస్ విభాగము.**

☞ **గిరిజనుల కొరకు 10 పడకల ఉచితవైద్య విభాగము.**

☞ **గ్రామీణవైద్య సేవా పథకం :** ప్రతిరోజు ఒక్కొక్క గ్రామానికి వెళ్ళి రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణి చేయబడును.

☞ **DBCS ద్వారా ఉచితంగా కంటి శుక్ల ఆపరేషన్స్ చేయబడును.**

☞ **డా.ఎన్.టి.ఆర్. వైద్య సేవా పథకము :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మరియు పింఛనుదారులకు & ఎంబార్స్‌మెంట్ సదుపాయం కలదు.

☞ **డా॥ మల్లెల రామయ్య కాలేజ ఆఫ్ నర్సింగ్ :** బిఎస్‌సి నర్సింగ్ కోర్సు బాలికలకు.

☞ **సంజీవని వైద్య సేవా పథకం :** 1. దాత రూ.10,000/లు ఇస్తే సంవత్సరం వారు కోరిన రోజున వారి పేరుమీద వైద్యసేవలు అందిస్తాం. 2. దాత రూ.1,50,000/లు ఇస్తే శాశ్వతంగా ప్రతి సంవత్సరం వారు కోరిన రోజున వారి పేరుమీద వైద్య సేవలు అందిస్తాం. 3. మీ కుటుంబ, ఆప్తుల సభ్యుల జన్మదిన, వివాహ వార్షికోత్సవాల సందర్భంగా పేదలకు వైద్యసేవ చేసేందుకు ఈ పథకంలో భాగస్వాములు కావాలని కోరుచున్నాము.

☞ **బాలసంస్కార కేంద్రాలు :** నెల్లూరు జిల్లాలోని 55 గిరిజన కాలనీలలో బాల సంస్కార కేంద్రాలు నిర్వహిస్తున్నాము. ప్రతిరోజు సాయంత్రం 2 గం॥ల పాటు ఈ కేంద్రం నిర్వహణ జరుగుతుంది. ఈ కేంద్రాలలో పిల్లలకు చదువుతో పాటు దేశభక్తి, సంస్కారం నేర్పటం జరుగుతుంది.

నిర్వహణ ట్రస్టు

1. పి.సీతారామిరెడ్డి	- అధ్యక్షులు	5. సి.వేంకటేశ్వరరెడ్డి	- సభ్యులు
2. బి.సుబ్బారావు	- ఉపాధ్యక్షులు	6. జి.వి.సుధాకర్‌రావు	- సభ్యులు
3. ఎన్.హరికుమార్‌రెడ్డి	- ప్రధానకార్యదర్శి	7. వై.జయరామిరెడ్డి	- సభ్యులు
4. జి.వి.కృష్ణారెడ్డి	- సభ్యులు	8. డా. సి.వి. సుబ్రహ్మణ్యం	- సభ్యులు



ఈ సంచికలో...

- అమృతభారతి-అందుమా జాగృతి (సంపాదకీయం)- 10
- జాతి మేలుకొలుపుల జావళీ జాగృతి - 16
- 'జాగృతి'పై అమృతం చిలికారు - 18
- ఉష్ణరక్త సాగరం మీద ఉషోదయం - 20
- ప్రథమ స్వయంసేవకుడు - 34
- అపవాదు నుంచి అంతిమ విజయం దాకా! - 42
- గురూజీ దర్శనమ్ - 56
- నెత్తుటి చారికల కింద ఘోషిస్తున్న... - 62
- భారతదేశ పటాన్ని మార్చిన... - 68
- దళితజాతి వైతాళికుడు - 74
- గోరక్షణ కోసం 'జాగృతి' - 77
- విదేశ వలసలకు తుది వీడ్కోలు - 90
- ముగ్గురు ప్రధానులు... - 98
- విజయవంతమైన విప్లవం విషాదాంతమైన జీవితం-110
- 'స్వదేశే భువనత్రయం.... - 114
- హిందువుల చేతి జయకేతనం... - 122
- 'ఆత్మప్రబోధం' ఆపద్ధర్మ నినాదం - 128
- స్వరాజ్య భారతి సమరనాదాలు - 130
- జాగృతికి నేను దేహం, ఆత్మ సదాశివ - 136
- అర్ధరాత్రి నియంతృత్వం.. అత్యవసర పరిస్థితి - 140
- కడదాకా గుణపాఠం నేర్పని ఇందిరాగాంధీ - 148
- అయోధ్య రథికుడు - 154
- సంఘ సారథులు - 160
- తాకట్టులో భారత పసిడి.. స్వార్థ రాజకీయాల దాడి- 168
- రాజీవ్ : విఫల విజేత - 176
- అయోధ్య : ఆత్మ గౌరవాలయం - 180
- జాతిని జాగృతం చేసే సంపాదకీయాలు - 200
- చరిత్రను మార్చిన మూడు ప్రభుత్వాలు - 213
- 'భారత్ అణుధ్వని; జాగృతిలో ప్రతిధ్వని - 226
- విశ్వకల్యాణానికే భారత పునరుత్థానం - 232
- పదేళ్ల పాలన : సంచలనాలకు చిరునామా - 242
- 'రాజతరంగిణి' కొత్త అధ్యాయం - 254
- ఆధ్యాత్మిక క్షీరాబ్ధి 'జాగృతి' - 268
- నిష్కల్మషులే... నిష్క్రియాపరులు కాదు - 276
- వ్యాసాలలో నా భవిష్యవాణి తప్పలేదు - 280
- స్వతంత్ర భారత చరిత్రకు వ్యాఖ్యాత - 281
- శత సహస్ర బాహువులతో..... - 284
- వైవిధ్య భరితం.... సినీ జాగృతి ప్రస్థానం - 292

కథలు

- దీపావళి కథల పోటీ - 2023 ఫలితాలు - 82
- ద్వైధీభావన (ప్రథమ బహుమతి) - 84
- కౌసల్య - 196
- మంత్రపుష్పం - 262

ముఖచిత్రం : హంపి

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

Making an impact



2 & 3 BHK Flats in gated Community Projects:

RV UDDIIPTA
- At Karmanghat, ZP Road.
- RERA NO- P02400004125
- Work in progress

SILPA'S RV VIBHUMAN
- At Kondapur
- RERA NO- P02400004756
- Work in progress

VIJAY RV'S SAI VANAMALI
- At Miyapur.
- RERA NO- P02400002943
- Work in progress

RV AKSHOBHYA
- At Bandlaguda jagir.
- RERA NO- P02400000016
- Ready to occupy





Gated Community Villa Projects at:

RV SOMWRITA
- At kismatpur, TSPA junction.
- RERA NO- P02400000002
- Ready to occupy

RV KRISHANG
- At Raviryal.
- RERA NO- P02400007043
- Work in progress

RV NIRMAAN
PRIVATE LIMITED

R.V. Nirmaan private limited
E-mail: contact@rvnirmaan.com
Website: www.rvnirmaan.com
Phone: 040-23547487/6052

Contact: 8885548844, 9246503274



అసతో మా సద్గమయ
తమసో మా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ - బృహదారణ్యకోపనిషత్

జాగృతి

సంపాదకీయం

శాలివాహన 1945 - శ్రీ శోభకృత్ ఆశ్వీయుజ దీపావళి అమావాస్య
13 నవంబర్ 2023 సోమవారం

అమృత భారతి! అందుమా జాగృతి!

ఇది 'జాగృతి' అమృతోత్సవం. స్వతంత్ర భారతదేశ ఆజాదీ కా అమృతోత్సవానికి కొనసాగింపు. చిరు చేతి దివ్వె పెద్దగా వెలగదా అని నిలదీస్తాడు శతకకారుడు. జాగృతి చిన్నపత్రికే. అయినా ఈ చిరుదివ్వె వెలుగు వెలకట్టలేనిది. వెలుగుజాడ సుదీర్ఘమైనది. జాగృతి 75 ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రకు ప్రత్యక్ష సాక్షి. వేనవేల గాయాలు తగిలిన జాతి తిరిగి తలెత్తుకుని, అడుగులు ఆరంభించిన ఘట్టాలకు అక్షరరూపం. నిన్న పరాయిపాలనలో అణచివేతల బాధ. వర్తమానానికి విదేశీ పాలనలు మిగిల్చిన సంక్షోభాల పీడ. 'తెల్ల'మనసుల నల్లదొరల రాజకీయ వంచన మరొకవైపు. అయినా తన దేశం, తన జాతిని నడిపించే నాగరికత మళ్లీ పరమ వైభవ స్థితికి చేరుకోవాలన్న ఆకాంక్ష సగటు భారతీయుడి కళ్లలో అఖండదీపంలా వెలుగుతూనే ఉంది.

స్వతంత్ర భారతిది నల్లేరు మీద నడక కాదు. ఎర్రకోట మీద తొలిసారి రెపరెపలాడిన స్వతంత్ర పతాకను ఒక కంట రక్తకన్నీరుతో, మరొక కంట ఆనందబాష్పాలతో జాతి వీక్షించవలసి వచ్చిందన్నది కాదనలేని సత్యం. లక్షలాది నిస్సహాయ శరణార్థుల రక్తంతో స్వాతంత్ర్యోదయ తొలి ఘడియలు తడిశాయి. కొన్ని నెలలలోనే దాయాదితో యుద్ధం, దేశం చీలింది, ఆ చీలికలో పేలిక లయింది కశ్మీర్. అటు సంస్థానాల విద్రోహం, ఇటు గాంధీజీ హత్య-ఇన్ని ఉత్పాతాలనీ స్వరాజ్యం వచ్చిన తొలి ఏడే పంటి బిగువున భరించింది జాతి. ఈ సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికా అన్నట్టు ఆర్ఎస్ఎస్ మీద నిషేధం వచ్చింది. గాంధీజీ అహింసా సిద్ధాంతాన్ని ఆయనతోనే సహగమనం చేయించేశారు. జాతిపిత చింతన వారి చితాభస్మంతోనే ప్రవాహాలతో కలసి పారిపోయింది.

తెల్లజాతి వారసత్వంగా వచ్చిన సమస్యలూ, దారిద్ర్యానికీ తోడు ఇరుగు పొరుగుతో ఐదుసార్లు తలపడింది భారతదేశం. ముగ్గురు ప్రధానులు హత్యకు గురయ్యారు. ఏ సరిహద్దు చూసినా సంఘర్షణ. రాష్ట్రాల పునర్విభజన చాటున, భాష పేరిట వేర్పాటువాద రాజకీయాలు చేసే దుష్టత్వం. స్వాతంత్ర్యం వచ్చిన 27 సంవత్సరాలకి అత్యవసర పరిస్థితి దాపురించింది. ప్రజాస్వామ్యానికి స్తంభాలు న్యాయ, పత్రికా వ్యవస్థల పతనానికి అదే నాంది. మహమ్మదలీ జిన్నా చల్లిన విభజన బీజాలు మొలకెత్తే అవకాశం కోసం నిరంతరం ఎదురు చూస్తున్నాయి. పంజాబ్, అస్సాం, పశ్చిమబెంగాల్, ఈశాన్యభారతాలలో వేర్పాటువాదం పొంచి చూస్తూనే ఉంది. రాజ్యాంగం నిర్దేశించిన, హెచ్చరించిన, సంకల్పించిన మార్పులు తేవాలన్నా పిరికితనమే. పరిష్కారమైనట్టు కనిపిస్తూనే మళ్లీ మళ్లీ జూలు విదిల్చే సమస్యలు ఎన్నో! ఉగ్రవాదుల పేలుళ్లు, కశ్మీర్ మంట, మతకల్లోలాలు, దేశాన్ని మధ్యయుగాలకు నడిపించేందుకు కంకణం కట్టుకున్న బుజ్జగింపు భూతం... హక్కుల పేరిట అసాంఘిక శక్తులకు అండ.. ప్రతి దశాబ్దంలోను ఓ అగ్నిపర్వత విస్ఫోటనం.

ఇవన్నీ చరిత్ర పాఠాలుగా గమనించుకుంటూనే, ఈ సంక్షుభిత నేపథ్యంతోనే సాధించుకున్న ఘన విజయాలను సమీక్షించుకోవాలి. భారతీయులు నిరాశావాదులు కారు. మనం ముందడుగు వేశాం. ఇది నిజం. ప్రపంచం దృష్టి నేడు భారత్ మీద ఉందంటే స్వాతిశయం కానేకాదు. రెండేళ్ల కరోనా తరువాత కూడా దేశం వేగంగా కోలుకుంది. ఆహారభద్రత పెరిగింది. క్రీడలలో సాధిస్తున్నాం. పోఖ్రాన్ పరీక్షలతో అగ్రరాజ్యాల ఆంక్షలు ధిక్కరించి అణుదేశంగా అవతరించాం. చంద్రయాన్‌ను విజయవంతం చేసుకున్నాం. అన్నింటికి మించి ఆరు దశాబ్దాల స్వతంత్ర భారత చరిత్ర అంతటా దగా పడిన హిందువు నేడు తలెత్తుకుంటున్నాడు. ఇదీ నిజమైన స్వతంత్ర భారతదేశ చరిత్ర. మారుతున్న చరిత్ర. గత తప్పిదాలను సరిదిద్దుకుంటున్న వర్తమానం చరిత్ర. ఈ పార్శ్వాలన్నీ నిష్పాక్షికంగా నమోదు కావాలి. కొన్ని కుటుంబాలదో, ఒకటి రెండు రాజకీయ పక్షాలదో, కొందరు వ్యక్తులదో, ఎంపిక చేసుకున్న కొన్ని ఉదంతాల అల్లిక మాత్రమే చరిత్ర కాదు. ఈ స్పృహతోనే జాగృతి చరిత్రను అక్షరబద్ధం చేసింది.

తొలి సంచిక (1948) నుంచి జాగృతి సామాజిక, రాజకీయ, సాంస్కృతిక పరిణామాలను జాతీయ స్ఫూర్తితో, దేశమే ప్రధానమన్న పంథాతో వ్యాఖ్యానిస్తున్నది. వందల శీర్షికలు. వేలాది వ్యాసాలు. కథలు, నవలలు, సాహిత్యం, సైన్స్, చరిత్ర, పురాణాలు, క్రీడ, మహిళల శీర్షికలు, ఆర్థికాంశాలు, అనువాదాలు, అంతర్జాతీయ సంబంధాలు, సినిమా, గ్రామీణ భారతం, కళ, పర్యావరణం... ఏ అంశాన్నీ వీడకుండా పరిణామాల నమోదు పనిని పవిత్ర యజ్ఞంలా, సత్యనిష్ఠతో నిర్వర్తించింది. దీనదయాళ్ ఉపాధ్యాయ, ద్విజేంద్రలాల్ రాయ్, బలరాజ్ మధోక్, విశ్వనాథ, దివాకర్ల వేంకటావధాని, భండారు సదాశివరావు, దాశరథి.. ఎందరివో కలం విరుపులు కనిపిస్తాయి. బుద్ధవరపు వేంకటరత్నం, ఎస్వీ శేషగిరిరావు, ముదిగొండ శివప్రసాద్, కసిరెడ్డి వెంకటరెడ్డి ఇంకా ఎందరో... రచనలు అందిస్తూనే ఉన్నారు. జాగృతి గొప్ప జ్ఞాననిధి. ఈ సంచికలో కనిపించేవి అందులో కొన్ని మాత్రమే. 75 ఏళ్లలో దాదాపు 3,300 సంచికలను పీడీఎఫ్ చేయించిన జాగృతి యాజమాన్యం, అందుకు పూనుకున్న మాజీ సంపాదకులు పి. వేణుగోపాల్ రెడ్డికి కైమోడ్పులు. ఈ సంచిక కోసం మేం కోరిన రీతిలోనే జాగృతి సమాచారాన్ని చరిత్ర పద్ధతితో మలచి అందించిన ఉద్దండులందరికీ ధన్యవాదాలు. సందేశాలు అందించిన అధినేతలకు ప్రత్యేక ధన్యవాదాలు. ఎప్పటిలాగే పాఠకులు ఈ సంచికను కూడా ఆదరిస్తారని ఆశిస్తూ, దీపావళి శుభాకాంక్షలతో... సెలవు.

పాఠకులకు, కాకెంట్లకు, ప్రకటనకర్తలకు శ్రీ శోభకృత్ నామ సంవత్సర దీపావళి శుభాకాంక్షలు

Vidyabharathi's

VIJNANA VIHARA E.M. HIGH SCHOOL

Affiliated to C.B.S.E. New Delhi, Affiliation No. 130693

Kesava Nagar, NUTAKKI-522 303, Guntur District (A.P)

ADMISSIONS OPEN

For 2024 - 25





Hostel facility is available for students from **5th to 10th** standard boys only

- Student Centric Education
- NEP Implementation
- Joyful Learning
- 21st Century Skills
- Value Based Education
- Digital Classes
- ILM

Limited Seats Only

More Info

08645 275245

83676 85698

Chairman
Dr. V. Raghuram Reddy
Pediatrician, MBBS, DCH, Guntur

Secretary
Sri. A. Venu Gopala Naidu
M.Sc

Principal
Sri. V. Suresh
M.Sc, B.Ed



Smt. Droupadi Murmu
President of India

राष्ट्रपति
भारत गणतंत्र
PRESIDENT
REPUBLIC OF INDIA

MESSAGE

I am happy to know that the 'Jagriti Telugu Weekly' Magazine is publishing a Diwali special edition on its 75th anniversary.

Since its inception, 'Jagriti Telugu Weekly' has been publishing issues of national and international importance encouraging nationalist perspective on history, literature and other traditions that impact our daily lives. Print media play an important role in a vibrant democracy through credible journalism. I am confident that the 'Jagriti Telugu Weekly' Magazine will continue to practise the values of objectivity and truthfulness.

I convey my good wishes to the entire team of 'Jagriti Telugu Weekly' Magazine in their endeavor to highlight issues that affect the suffering majority and to promote truth, justice and equality.

I extend my warm greetings and felicitations to all those associated with the publication of this Diwali special edition and send my best wishes for the success of the publication.

(Droupadi Murmu)

New Delhi
October 27, 2023



Dr. Tamilisai Soundararajan

GOVERNOR
TELANGANA

RAJ BHAVAN
Hyderabad - 500 041

తేది. 01.11.2023

అభినందన సందేశం

జాగృతి తెలుగు వారపత్రిక 75 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తిచేసుకుంటున్న శుభసందర్భంలో నా హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.


1948లో ప్రయాణాన్ని ప్రారంభించిన జాగృతి - సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతిక రంగాలలో సంప్రదాయం, స్వధర్మం, స్వతంత్ర్యత అనే మౌళిక సూత్రాలకు కట్టుబడి, దిన దిన ప్రవర్ధమానం చెందింది. ఇది ఆధునిక భారతం సమాజాన్ని అద్యంతం ప్రభావితం చేస్తూ స్థిరమైన దిక్సూచిగా నిలిచింది.

జాగృతి తెలుగు వారపత్రిక విజ్ఞాన దీపికగా, వికాస స్ఫూర్తిగా నిలిచి నాణ్యమైన జర్నలిజం పట్ల అచంచలమైన నిబద్ధతకు ఒక శాశ్వత వారసత్వంగా పేరుగాంచింది. గత 75 సంవత్సరాల నుండి, జర్నలిజం ప్రపంచంలో చెరగని ముద్ర వేసి, పాఠకుల మన్ననలను పొందింది.

దీపావళి వెలుగుల వలే, ఈ దీపావళి ప్రత్యేక సంచిక మన మార్గాలని ప్రకాశవంతం చేయాలని, రాబోయే రోజుల్లో జాగృతి తెలుగు సమాజానికి మరియు యావత్ భారత జాతికి నిస్వార్థ సేవలు అందించాలని కోరుకుంటున్నాను.

ప్రజా చైతన్యానికి కృషి చేస్తున్న జాగృతి తెలుగు వారపత్రికకి మరొక్కసారి ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు.

డాక్టర్ తమిళిసై సౌందరరాజన్



॥ ॐ ॥

राष्ट्रीय स्वयंसेवक संघ

प्रधान कार्यालय : डॉ. हेडगेवार भवन, महाल नागपुर. 440 032

दूरभाष : 0712 – 2723003, 2720150. Email- sachivalay@sanghngp.org.in

सरसंघचालक : मोहन भागवत

सरकार्यवाह : दत्तात्रेय होसबाले

भाद्रपद कृ. 10 युगाब्द 5125

09.10.2023

It is heartening to know that this year 'Jagriti', the weekly in Telugu is commemorating its 75 years of yeoman service in spreading nationalistic thoughts throughout the former state of Andhra Pradesh which includes the recently formed state of Telangana.

Since its advent, the print media has been influencing the psyche of the society with thoughts and ideas not only from across the country but from across the world as well. There was an intense need to disseminate Nationalistic and Patriotic thoughts amongst the society. This role was aptly accepted and fervently carried on for the past 75 years by the team of 'Jagriti' and as of today it stands as a beacon for the society with its intellectual discourse on National issues. The perseverance, diligence and consistence with which the team has served so far is commendable and I am sure that the present team will serve with the same intensity.

I am confident that the Deepavali special edition of 'Jagriti' with its insightful articles will be a guide for the present generation. I wish all success to the editors and all those involved in bringing out the special issue and also wish for its wide circulation.

Mohan Bhagwat



Cell : 98491 30066
98491 30008

Off : 0883-2465346, 2463413
Res : 0883-2462613, 2473168

కంటిపూడి స్టీల్స్ ప్రై లిమిటెడ్

ఐరన్ & స్టీల్

హోల్‌సేల్ & రిటైల్ మర్చంట్స్

షాప్ నెం. 25, మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్,
కంబాల టాంక్ వద్ద, రాజమండ్రి - 533 105
e-mail : accounts@kantipudisteels.com
(GSTIN : 37AACCK5550G1ZK)

బ్రాంచ్‌లు :

కోరుకొండ రోడ్డు, రాజమండ్రి	☎ 0883-2471478
	98498 33499
మోరంపూడి జంక్షన్, రాజమండ్రి	☎ 0883-2431830
అచ్చంపేట జంక్షన్, కాకినాడ	☎ 0884-2307171
మండడం, గుంటూరు	☎ 08645-243526
ఆటో నగర్, విశాఖపట్నం	☎ 0891-2765346
పెందుర్తి, విజయనగరం	

"వార్తయందు జగతి వర్ధిల్లు చుండును!
అదియు లేనినాడు యఖిల
జగము అంధకారమగ్నమగును!"
- అది నాటి నన్నయ సూక్తి ..!

"పత్రికొక్కటున్న పదివేల సైన్యంబు
పత్రికొక్కటున్నమిత్రకోటి
ప్రజకు రక్ష లేదు పత్రిక లేకున్న..!"
ఇది నేటి నార్ల వారి మాట!!

వార్తా జాగృతి లేకుంటే ప్రజకి భద్రత లేదు.
పత్రికలేకుంటే ప్రభుతది వక్రతే!
పలు శతాబ్దులు నిద్రాణమై అంధ
కారబంధురమైపడియున్న బానిస జాతి స్వాతంత్ర్యదీప్తమై
తేజరిల్లు దశలో....
"రవియస్తమించగా" వెలిగిన చిట్టి మట్టి ప్రమిద-మన జాగృతి
దీపకళిక!

జాగృతి-జాతి జ్ఞాపకాల "ప్రియదర్శిని!"
చుట్టూ ఉన్న చీకటిని తిడ్తూ కూర్చోలేదు.
"తమసోమా జ్యోతిర్గమయ!"-అంది. అంతే!
ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకి కదలికయైంది.
ఆ కదలికని ముమ్ముందుకి సాగించింది!
జాతి జాతి యావత్తూ జాగృతి వహించింది!

"మాఁ తేరే పూజాపథ్ పర్ హమ్
లడతే భిడతే బడతే జాయే!" అంటూ -
"తనుమనో జీవనముల హైందవుడ నేను
ప్రత్యణువు హైందవమ్ము నా పరిచయమ్ము!"
అనే భావనని జాగృతి సుస్థిరం గావించింది.

నవ నవోన్మేషంగా పురాణేతిహాసాలపై నూతనకాంతులు విస్తరించాయి.
The classic is always modern!- అనే ఆంగ్లోక్తి నిజమైంది.
పురాణగాథలకి నవీనార్థం స్ఫురింపజేసింది.
మహిళా చైతన్యానికి మహిమోన్నతి చేకూర్చింది.
జాగృతికే నిత్య జాగృతిని సంతరించింది.
భారతీయ జగతికి-
ప్రాచీన హైందవ సంస్కృతికి పట్టుగొమ్మగా ధ్రువపడింది.
కాల్పనిక కథలకి-అమరాంధ్ర
భాషాసాహిత్యాలకి- అమోఘకృతినిచ్చింది.
ఒక డాక్టర్జీ- ఒక గురూజీ-ఒక ముఖర్జీ....
"సుదీర్ఘ ప్రయాణానికి సిద్ధమౌత!"- అనే ఆశిషాలనామోదించింది.

బాలారిష్టాల్ని అధిగమించింది.
ఆశయ సాధనలో కృతకృత్యమైంది.
పత్రిక కాదిది!-జాతీయ భావోన్నతుల మానసపుత్రిక!
సారస్వత సార్వత్రిక!
తాను తానుగా నిలిచి 'ఓం' అంది!
ఆ కర్తవ్యదీక్ష అప్రధృష్యం! అనభిగమ్యం! అనితరసాధ్యం!!

దౌర్జన్య రాక్షస బ్రహ్మరాక్షస భావాల దూరీకరణకి జాగృతి-పాంచజన్యం!

ఒక రాష్ట్రీయ భావన- ఒక శాస్త్రీయ శోధన- ఒక జాతీయ సాధన-
ఒక శ్రోత్రియ చోదన.
అదీ 'జాగృతి' శిల్పరచనా ప్రరోచన!

ఆలోచన-ఆలాపనల్లోనే ఆగక ఆచరణలోకి తర్జుమా చేసింది.
సంస్కృతికి సుస్పష్టమైన ఆకృతినిచ్చింది.
దేశ విభజన దుఃఖాన్ని కాందిశీకుల కడగండ్లని-కళ్లకి కట్టించింది.
స్వయంసేవతో తాను తరించి జాతిని తరింపజేసింది.

జాతి పుణ్యఫలమైన తల్లి వంటి గోమాత రక్షణకి కంకణం కట్టుకుంది.
గోరక్షణే మన శ్వాస-గో పూజే మనధ్యాస! అని ప్రబోధించింది.

కవిత్వపు క్రమతని-కాపాడింది. సాహిత్య రసజ్ఞతని-సమధికం చేసింది.

కులవృత్తుల్ని కుటీర పరిశ్రమల్ని ప్రోత్సహించింది.
భూసంస్కరణకి బాసటయైంది.
భారత ఖగోళశాస్త్ర-వనౌషధుల వైజ్ఞానిక వాతావరణం
పాదుగొల్పింది.
సినిమా సంగీతం చిత్రకళల్ని
ఆదృతితో సమీక్షించింది.
క్రీడాభిమానుల్లో ఉత్సాహాన్ని చైతన్యాన్ని నింపింది.

'Only dead fish go with the flow!'- అంటూ-
ఎదురీతకి నడుంగట్టింది.
'దేశభక్త' 'అపరచాణక్య'ల
'కవిసమ్రాట్' ఆచార్యుల....
అభినందనలందుకుంది.

భౌతికాధ్యాత్మిక సామరస్యం సాధించింది.
ఇది దివ్య తత్త్వ సత్త్వ సౌందర్యలహరి!
ఇది విజ్ఞాన వైదుష్య వైశిష్ట్య శివానందలహరి!!
రాజకీయ ప్రక్షాళన పథాన్ని సుగమం చేసింది.
అనుసరించాలన్న వివేకం విచక్షణలతో సమైక్య సిద్ధాంత
మార్గదర్శక సూత్రావళిని సిద్ధం చేసింది.
ఒకే సిద్ధాంతం-ఒకే సంప్రదాయం-



పొన్నపల్లి శ్రీరామారావు
9849021056, విశ్రాంత ప్రిన్సిపల్

జాతి మేలుకొలుపుల జావళీ జాగృతి!

ఒకే సభ్యత– ఒకే సంస్కృతి
ఇదే రాష్ట్రమంటే అని చాటింది!

సార్వజనీనము–సార్వకాలికము–సార్వత్రికము–సారవంతము–
సాహసోపేతములైన సాధు స్వాదు భావ పరిణతకి సమ ప్రాధాన్యమిచ్చింది!

తాత్త్విక తన్మయతకి తావలమైంది.
కొందరికి కోశమైంది. కొందరికి దేశమైంది.
కొందరికి ఆశయమైంది. అందరికీ ఆహ్లాదాన్ని ఆనందాన్ని
అందించింది. సమకాలీన సామాజిక సమస్యల దర్పణమైంది. శాశ్వత
పరిష్కార మార్గాల్ని సూచించింది. రాజ్యాంగ హక్కుల్ని వివరించింది.

కాశ్మీర సమస్య సమగ్ర స్వరూపాన్ని ఆబాలగోపాలానికీ
అవగాహనకి తెచ్చింది.
దేశ దేవాలయంలో భగవాధ్వజాన్ని ప్రతిష్ఠాపించింది.
కమ్యూనిజంలో నిజం నిగ్గుచూపింది.
సామాజిక స్పృహకి వీడని నీడగా వ్యవహరించింది.
వ్యతిరేకించిన వారినీ గౌరవించింది.

కవుల గానాలకి శ్రుతిని కలిపింది.
భారతదేశ చరిత్రలో యథార్థాల్ని
మన పండుగల పరమార్థాన్నీ పరిపరి విధాలుగా ప్రవచించింది.

పత్రికల ముంగిట రంగుల రంగవల్లుల్ని అలంకరించింది.

ఉద్యమాలు– పోరాటాలు–
మన ఆరాటాలు....
యుద్ధాలు–పర్యవసానాలు....
విశ్లేషించింది.

ధర్మవీరులైన పురుషోత్తముల్ని
మహిళా మణుల్ని యువతని ఆకర్షించింది.
నవతని సమతని ఆహ్వానించింది.
సమన్వయ ధోరణిలో సమగ్రతని సాధించింది.

ఒకటా?! రెండా?!
ఒకనాడా?! ఒక వత్సరమా?!
75ఏళ్ల స్వతంత్ర భారతభారతికి
కర్పూరహారతి పట్టింది.అమృతోత్సవ వేళ హేలగా స్వర్ణకాంతితో
తేజరిల్లింది. విశ్వశాంతికి ఆటంకాల్ని ఓసరిల్లజేసింది.
శుభాశుభాలు– సుఖదుఃఖాలు–
సమర జీవనం సమాశ్వాసాలు...
అంగీకరింపని నీతిమంతుడు
కలికానికి కూడా నాడు కానరాడు
ఆకర్షితుడు కాని ప్రాజ్ఞకోవిదుడు
నాడూ నేడూ లేనేలేడు!

అనంత రణాల జైత్రయాత్ర!
అమృతప్రాయమైన ఆయుర్వేద మాత్ర!
సకలాంశ విజ్ఞానానికి అక్షయపాత్ర!
చిన్మయానంద జ్ఞానోదయ మహానేత్ర!

ఎందరో సాహిత్యాసక్తులకిది అభ్యాస భూమిక!
రాజకీయ విజ్ఞులకి ప్రజ్ఞాపత్రిక!
సామాజికార్థికచతురులకి చర్చావేదిక!
అజ్ఞానతిమిరార్తులకి విజ్ఞాన దీపకళిక!
సకల కళాపల్లవులకి సమీక్షాసూచిక!
నవరసానందమయ సుగతికి–
నూరు శరత్తులపండుగకై
ప్రతి పాఠకాభిమానికి నిరీక్షణ చకోరిక!
మన జాగృతి పత్రిక!!

కష్టాల కడలిలో–కటికచీకటిలో
ధైర్యమేదీపంగా– ధర్మమే కవచంగా
ఎవ్వరూ రాకపోయినా–
"ఏక్లా ఛలోరే!... ఏక్లా ఛలోరే!!"–
ఒక్కడివే సాగిపో–
ఒక్కడివే సాగిపో–అనేదే 'జాగృతి'!
అది అతి మధుర కథాకల్పవల్లి
రాజనీతి చిత్ర రుచుల పాలవెల్లి
సంస్కృతి వైభవాలకది కన్నతల్లి!

శుభం భవతు!





'జాగృతి'పై అమృతం చిలికారు

"మనిషికి ఆకలయ్యింది కాబట్టి ఆహారం గైకోవడం ప్రకృతి, ఆకలైందని ఒకరిది లాక్కొని తినడం వికృతి, ఆకలైందని తెలిసి ఒకరికి పెట్టడం సంస్కృతి. ఇదే భారతీయ సంస్కృతి" అన్నారు వినోబాభావే.

లాఠీపోటులు పూలచెండ్లుగా, చెరసాలలు పెండ్లి వారిండ్లుగా.. పోరాడి సాధించుకొన్న స్వాతంత్ర్య జీవనంలో మన సంస్కృతి మహత్వం తెలియడానికి స్వామి వివేకానంద, విప్లవయోగి అరవింద, వినోబాభావే తదితరుల బోధలు విస్తృతంగా వ్యాప్తం కావల్సిఉంది. అందుకు సమాచార సాధనాలను ఉపయోగించు కోవాల్సిఉంది. లేకపోతే బ్రిటిషు వారి విద్యావిధానం, యూరోపియన్ చరిత్రకారులు వ్రాసిన దేశ చరిత్రే చదువుకోవాల్సిన దౌర్భాగ్యం కొనసాగుతుంది.

అందుకే భారత జాతీయ సంస్కృతి వికాసానికి దేశంలో ఏర్పడ్డ ఆర్గనైజర్ (ఇంగ్లీషు) పాంచజన్య (హింది) వంటి పత్రికలు తెలుగులో రావాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఆ ఆలోచనల వల్లనే తెలుగునాట విజయవాడలో "జాగృతి" సాంస్కృతిక వార పత్రికను స్థాపించారు.

ఆ పత్రికకు ప్రప్రథమ సంపాదకులు శ్రీ బుద్ధవరపు వెంకటరత్నం గారు. ఆయన జాతీయ దృక్పథంతో సమాజాన్ని, సాహిత్యాన్ని, సంస్కృతినీ, రాజనీతినీ పరిపూర్ణంగా అధ్యయనం చేసిన సంఘకార్యకర్త.

ఆయన పూజ్యశ్రీ గురూజీ తత్వాన్ని పరిపూర్ణంగా అధ్యయనం చేసిన మేధావి. పత్రిక ప్రారంభమైంది. ఆ రోజుల్లో రాజనీతిలో, సాహిత్య, సాంస్కృతిక, ధార్మిక రంగాలలో సమున్నత స్థానంలో ఉన్న మహానీయుల నుండి ఆశీర్వాద పూర్వక ప్రోత్సాహాలనాకాంక్షించారు. వారి ఆకాంక్ష నెరవేరింది. ఎందరో మహానుభావులు స్పందించి పంపించారు.



ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి
తెలుగుశాఖ పూర్వాధ్యక్షులు ఉ.వి.

జాతీయ కాంగ్రెసు అధ్యక్షులుగా ఉండి రాష్ట్రపతిగా పిలువబడుతున్న శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య ఆశీర్వాద పూర్వక అభినందనలు లభించాయి.

"'జాగృతి' అనే పత్రిక రెండు మూడు సంచికలు చదివాను.ఇంతకాలము నిద్రావస్థలోయున్న మన దేశమునకు మేలుకొలుపు సమయములో రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక నైతక, సాంఘిక మార్గములలో సర్వతాముఖ 'జాగృతి' కొని వచ్చుటయే మీ పత్రిక ఆశయముగా పెట్టుకొని కృషి చేయుచున్నందు కెంతయు సంతసించుచున్నాను. మరియు అధునిక విజ్ఞాన ప్రబోధకమైన వ్యాసములను ప్రచురించి "'జాగృతి'" ని సార్థక నామము చేయకోరుచున్నాను."

సం:భో॥పట్టాభి సీతారామయ్య

('జాగృతి' సంపుటము:1, సంచిక:6, 19-02-1949)

''జాగృతి'కి రాష్ట్రవతి శ్రీ వట్టాభి – శుభాకాంక్షలు' అనే శీర్షికన పై అంశాన్ని ప్రచురించారు. ఇలా 'జాగృతి'కి శుభాకాంక్షలు తెలిపినందుకు ధన్యవాదాలు తెలిపారు.

అప్పటికి 'జాగృతి' ప్రారంభమై ఒక నెల దాటింది. 'జాగృతి' ధ్యేయం, లక్ష్యం అధ్యయన శీలురైన పెద్దలకు తెలిసిపోయింది. ఆ కారణంగా ఇదే సంచికలో స్వామి రామతీర్థ అమృత సందేశాన్ని అందించారు. సర్వేపల్లి వారి భారతీయతత్వ శాస్త్రాన్ని తెలుగువారికి అందించిన శ్రీ బులుసు వెంకటేశ్వర్లు దీనిని అనువదించారు.

అఖండ భారతమే నేను
భారతవర్షమే నా శరీరము
కన్యాకుమారి అగ్రమే నా పాదపీఠము
హిమాలయమే నా శిరము
గంగా సింధు బ్రహ్మ పుత్రాది నదులు
నా శిరము నుండియే ప్రవహించుచున్నది....

రాష్ట్రకవి డా॥ ఓగేటి అచ్యుత రామశాస్త్రి గారీ కవితను బహుళ ప్రచారం చేశారు. ఈ కవిత మొత్తంలో 'జాగృతి' ఆత్మ ఉంటుంది. ప్రారంభంలో 'జాగృతి' తత్వాన్ని తెలుసుకోడానికే స్వామి రామతీర్థ అమృత సందేశాన్ని సంపాదకులు ప్రచురించారని పిస్తుంది. ఇదే సంచికలో ఆకాంక్ష పేరిట 'జాగృతి'ని ప్రోత్సహించిన పద్యకవిత కనిపిస్తుంది.

శా॥ 'అజ్ఞానాంధతమో విముక్తి నిరతం
బాసించులోకమ్ముతో
సుజ్ఞానామల దివ్యదీప్తి రుచులన్
శోభిల్లగాజేయు స
ద్వి జ్ఞానాత్మక నవ్య 'జాగృతి' విభా
విస్ఫూర్తి సంధించుచున్
ప్రజ్ఞాచక్షువులై మహోయశము సం
పాదించుమా 'జాగృతి"

-శ్రీ భైరవభట్ల విశ్వనాథశర్మ
ఉభయ భాషా ప్రవీణ, హిందీవిశారద

"జాగృతి"– 19-02-1949

ఉభయ భాషా ప్రవీణులైన శ్రీ భైరవభట్ల వారు అజ్ఞానాంధకారాన్ని 'జాగృతి' విజ్ఞానజ్యోతి ద్వారా దూరం చేయాలని ఆకాంక్షించారు. మహాకవులు ఆనాడు పలికిన ఈ మాటలు 'జాగృతి' సార్థకం చేస్తున్నది. జనానికి ప్రజ్ఞాచక్షువులనందించి తన ధర్మాన్ని నిర్వర్తిస్తున్నది.

'జాగృతి' ఇదే సంచికలో వాఙ్మయ దివాకరుల ఆశీస్సులున్నవి. 'జాగృతి' జాగరితం చేస్తుందన్న ఆశావాదమున్నది. ఆ ఆశీస్సులు చూద్దాం !

ఉ॥ భారత తేజమొక్కపుడు
భాస్వరమై వెలుగొంది, కాంతివి
స్తారముచే ప్రపంచము ది
శల్ మిఱుమిట్టులు గొల్పి భిన్న సం
స్కార ప్రతీచ్యసభ్యత వ
శాన పొనుంగు పడెన్, పురాప్రభా
సారము దానికిన్ మఱల
'జాగృతి' జాగరితమ్ము సేయుతన్..!

శా॥ ఆలంబంబయి సర్వకార్యములయం
దాధ్యాత్మికత్వంబె ము
న్నేలెన్, నేడది శూన్యకల్పమయి పో
యెంగాని యంత స్థితిన్
గ్రాలున్, స్వల్పమదృష్ట హేతువు నుతత్
కాలక్రమో ద్భుద్ధికై
వాలాయమ్ము శ్రమించి 'జాగృతి' ప్రజా
వాదమ్ము నీడేర్పుతన్!

శా॥ స్వార్థత్యాగము, ధర్మతత్వరత, స
ర్వక్షేమ సంవర్ధన

ప్రార్థిత్వమ్ము, దయాళుతాగరిమ, కా
ర్యాకార్యవిజ్ఞానమున్
వ్యర్థాహం కృతి వర్ధనమ్ము, ప్రజకుం
బాటిల్లగా జేయుచున్
సార్థక్యమ్ము వహించి 'జాగృతి' చిర
స్థాయి త్వమున్ జెందుతన్.

– శ్రీ దివాకర్ల వేంకటావధాని, ఎం.ఏ,
తేది:19-02-1949

ఈ మూడు పద్యాలలో... భారతీయ సంస్కృతి, తత్త్వం, ధర్మం సుస్థిరం కావాలని, పూర్వం ఈ దేశానికి ఆధారంగా ఆధ్యాత్మికత నిలచిందనీ, ఇప్పుడది పునరుద్ధరింపబడాలని, ఇందుకొరకు 'జాగృతి' పత్రిక పూనుకోవాలని, ఈ విషయంలో 'జాగృతి' తన కృషిచేత చిరస్థాయి పొందాలని ఆశీస్సులందించారు డా॥ దివాకర్ల వేంకటావధాని గారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులుగా, తెలుగువారిలో సాహిత్య పఠనాభిలాషను పెంపొందించిన మహావక్తగా కీర్తి గడించిన దివాకర్ల వారి ఆశీస్సులు 'జాగృతి'కందడం అమృతాభిషేచనంగానే భావించాలి.

రామాయణాన్ని, బ్రహ్మాండాది పురాణాల్ని తెలుగు చేసిన మహాకవి శ్రీ జనమంచి శేషాద్రి శర్మ 'ఆశయము' శీర్షిక క్రింద 'జాగృతి' ప్రారంభ కాలం నాటి సంచికలోనే ఇలా ఆశించి ఒకే ఒక పద్యంతో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

మ॥ వెలయుంగాత నిరంతరాయముగ ప్రా
గ్విద్యావిదుల్ మెచ్చగా, నాం
ధ్రుల విజ్ఞానము వర్ధిలంగ జనులం
దున్ శాంతి వేరూన, నీ
ర్ష్యల పోద్రోలగ జాలి 'జాగృతి' రమేశుం
దాధృతింగాంచి, ని
ర్మలకీర్తి ప్రభలెల్ల భాగముల ప
ర్వన్ సర్వహృద్యంబుగన్
తేది: 19-02-1949

'జాగృతి' పత్రిక అనే శ్రీమహావిష్ణువు విద్వాంసులు మెచ్చగా, ఆంధ్రుల విజ్ఞానము వర్ధిల్లేట్టు చేయాలని, ప్రజలలో శాంతి నాటుకొనేట్లుగా ప్రయత్నించాలని, అసూయాలు తొలగించాలని, అందరికానందం కలిగేట్టుగా యశః కాంతులు వెదజల్లేట్టు చేయాలనీ అదీ తమ ఆశయమని పై పద్యం ద్వారా తెలియజేశారు శ్రీ జనమంచి వారు.

ఇక ''జాగృతి'' అనే మకుటంతో కవిశ్రీ పెమ్మరాజు వారు ముత్యాల సరాల గేయంలో ధర్మ 'జాగృతి' నాకాంక్షించారు. భారతీయ సంస్కృతి వికసింప జేయాలన్నారు.

మంచుకొండను మాటు మణిగిన
అంచితంబగ భరత సంస్కృతి
సంచరించుచు దిక్కుదిక్కుల
పంచి పెట్టుము 'జాగృతీ'!

కనులు తెరువని అంధజగతికి
ఘనతరామృత జ్ఞానభాగ్యము
కనికరంబుగ దానమొసగిన
ఘనత నిల్పుము – 'జాగృతీ'!

ఇతర మత ప్రళయా నిలంబులు
సతము వీచిన సంచలింపక
ప్రతికి నిలచిన భరతజ్యోతిక
గతుల చాటుము – 'జాగృతీ'!

నిలువు నిలువున యమృత బిందులు
చెలగి తొణకెడి వేదవాఙ్మయ
కలిత ధీధితి తొలగలేదని
నిలిచి పలుకుము 'జాగృతీ'!

జారపోయెడి మానవత్వము
మారిపోయెడి జాతిసంపద
ఆగకుండగ నిలుచు ధర్మము
నూరిపోయుము 'జాగృతి' !

('జాగృతి' – తేది: 19-02-1949)



ధారణ చేసి గుర్తుంచుకోదగ్గ గొప్ప సందేశాన్ని ఇలా సరళ సుందర శైలిలో శ్రీ పెమ్మరాజు వారందించారు.

'జాగృతి' స్థాపన ఆశయం సిద్ధించాలని పాశ్చాత్య సంస్కృతి ఝంఝూ మారుతానికి ఈ దేశ ప్రజ కొట్టుకొని పోరాదనీ, ఆ దిశలో భారతీయ సంస్కృతీ ప్రబోధం 'జాగృతి' పత్రిక చేయాలనీ శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణ మూర్తి సుదీర్ఘవచనం ద్వారా సందేశాన్ని అందించారు ('జాగృతి': 19-02-1949)

ఇక 1949 జనవరి మాసంలో దేశభక్త కొండా వేంకటప్పయ్య పంతులు గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 'జాగృతి' పత్రిక కార్యవర్గము వారిని సన్మానించింది. ఆ సందర్భంలో పంతులుగారు 'జాగృతి'కి తమ ఆశీస్సులందించారు.

దేశంలో ఎన్నో పత్రికలు ప్రారంభమై కొన్నాళ్లకే మరుగున పడుతున్నాయని, 'జాగృతి' ఆశయాదర్శాలు గొప్పగా ఉన్నాయని, పత్రిక చిరకాలం నడచి దేశ సమస్యల పరిష్కారంలో తనవంతు బాధ్యత నిర్వర్తించాలని ఆశించారు శ్రీ పంతులుగారు.

కవి, ఆధ్యాత్మిక వేత్త ('జాగృతి', తేది : 26-02-1949) శ్రీ బులుసు వేంకటేశ్వర్లు ప్రజలను ఏకతాపథంలో నడిపించడంలో 'జాగృతి' పనిచేస్తుందని శ్రీ బులుసు వేంకటేశ్వర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ('జాగృతి', తేది: 26-02-1949)

జాతీయ భావాలతో సంస్కారాలను 'జాగృతి' అందిస్తుందని, ఇది సంతోషాన్నిచ్చే అంశమని అభినందించారు రచయిత, వక్త శ్రీ వావిలాల సోమయాజులు.

కొవ్వూరు సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ అప్పారావు గారు "మాతరం సేవమానాత్వం – చిరం వర్ధస్వ 'జాగృతి'" అని మూడు శ్లోకాలతో సుసంస్కృత చిత్తంతో 'జాగృతి' పత్రికకు స్వాగతం పలికారు. ('జాగృతి', తేది: 26-02-1949)

శివ భారతమనే ఆధునిక జాతీయేతిహాసాన్ని మహాకావ్యంగా అందించిన మహాకవి శ్రీ గడియారం వెంకటశేషశాస్త్రి 'జాగృతి' వారపత్రికకు అభినందనం తెలుపుతూ పత్రికా ప్రపంచంలోకి మహాదానందంతో ఆహ్వానించారు. ('జాగృతి', తేది: 26-02-1949).

వీళ్లందరూ మహాకవులు, మహారచయితలు, శిశుప్రాయంలోని 'జాగృతి'ని భారతీయ సంస్కృతి పరిరక్షణ నిమిత్తం ఆహ్వానించారు. హిందువుల్లో ఏకాత్మ భావనను నిర్మాణం చేయాలని అభినందించారు. పుణ్యమూర్తువైన ఈ సాహితీ తపస్వుల ఆశీరమృతంతో మనందరినీ జాగరితం చేస్తు 'జాగృతి' నిలిచింది. ఇంకా నిలుస్తుంది. మనందరినీ నిలుపుతుంది. జై 'జాగృతి' !

ఉష్ణరక్త సాగరం మీద ఉషోదయం

- భారతావనిని విభజించినవి నెత్తుటి రేఖలే!
- ఇప్పటికీ కన్నీటి సంద్రంలోనే కాందిశీకులు
- స్వతంత్ర భారతి తొలి అడుగులకు అడ్డంపడిన సంస్థానాలు
- ఎర్రకోట మీద స్వతంత్ర జెండా ఎగిరిన 68 రోజులకే పాకిస్తాన్ దాడి
- ఆర్ఎస్ఎస్ అంతం కోసం గాంధీజీ హత్యను వాడుకోవాలనుకున్నారు: నిఘా సంస్థల నివేదిక ఆధారంగా గురూజీ

జూలై 18,1947న బ్రిటిష్ పార్లమెంట్ భారత స్వాతంత్ర్య చట్టాన్ని ఆమోదించింది. ప్రపంచ పటంలో పాకిస్తాన్ అనే దేశానికి అదే జన్మనిచ్చింది. మత ప్రాతిపదికకు బ్రిటిష్ కుటిలనీతిని జోడించి ఆమోదించిన భారత విభజన చట్టం అత్యంత వివాదస్పదం. సెరిల్ రాడ్‌క్లిఫ్ చేసిన అసంబద్ధ భౌగోళిక విభజన అక్షరాలా అగ్నికి ఆజ్యం పోసింది. ప్రపంచ చరిత్రలోనే అత్యంత దురదృష్టకరమైన, విషాదభరితమైన మహా వలసకు దారి చూపిన పరిణామమిది. బ్రిటిష్ రెడ్‌క్రాస్ వివరాల ప్రకారం దాదాపు కోటీ నలభయ్ లక్షల మంది ఆ కొన్ని వారాలలోనే నిర్వాసితులయ్యారు. పదిలక్షల మంది నాటి దారుణ మారణకాండకు బలైన సంగతి కూడా చరిత్ర జీర్ణించుకోలేని చేదు నిజం. చలికీ, ఆకలికీ శిశువులు చేసిన ఆర్తనాదాలు, కుటుంబాలకు దూరమై, లైంగిక హింసలో చితికిపోయిన మహిళల రోదనలు, సర్వం కోల్పోయిన వృద్ధుల వ్యథలు అన్నింటిని ఆ విశృంఖల ఆవేశం మింగేసింది. శతాబ్దాలుగా దక్షిణాసియాలో వెల్లివిరిసిన సాంస్కృతిక, మత, ఆధ్యాత్మిక సామరస్యం ఛిద్రమైన క్షణాలవి. స్వరాజ్య సమరంలోని గాంధీయుగానికి కరదీపికలా భాసించిన అహింసా సిద్ధాంతం అపహాస్యం పాలైంది. ముస్లింలీగ్ రక్తదాహం, భారత జాతీయ కాంగ్రెస్ పెద్దల పదవీదాహం– రెండూ భారతీయ సమాజానికి తరతరాలకు మానని గాయం చేశాయి. కశ్మీర్, పంజాబ్, బెంగాల్ రక్తపుటేరులను చూశాయంటే అతిశయోక్తి కాదు. నాటి రాజకీయ తప్పిదాలు సృష్టించిన కన్నీటి లోయలకు ప్రకృతి కన్నెర్ర జతగూడింది. కుంభవృష్టి, వరదలు ఒకవైపు. కలరా, మలేరియా, ప్లేగ్, స్మాల్‌పాక్స్, టైఫాయిడ్, టైఫస్ వంటి వ్యాధుల విజృంభణ మరొకవైపు. ఈ దుస్థితికి కారకులు ఎవరు? విభజనను ఇంత విషాదాంతం చేసినవారు ఎవరు? 'జాగృతి', 13.2.1959 సంచిక సంపాదకీయం, 'దేశ విభజన: కాంగ్రెసు' అందుకు సమాధానం చెప్పే ప్రయత్నం చేసింది. మౌలానా అబుల్‌కలాం ఆజాద్ పుస్తకం 'ఇండియా విన్స్ ఫ్రీడమ్' విడుదలైన కాలమది. అందులో, 'దేశ విభజనకు పండిత నెహ్రూ యొక్క రెండు తప్పిదాలు కారణమని పేర్కొనబడింది.' దీని గురించే పత్రికా ప్రతినిధులు ప్రశ్నించారు. దీనికి నెహ్రూ స్పందన దిగ్భ్రాంతి కలిగిస్తుంది. ఆ మాటలనే సంపాదకీయంలో ఉటంకించారు. 'దేశ విభజన తర్వాత హత్యాకాండ జరుగుతుందని మాలో ఏ ఒక్కరూ ఎన్నడూ భావించలేదు. ఎందువల్లనంటే ఈ హత్యాకాండను నివారించడానికి ఒక విధంగా మేము దేశ విభజనకు అంగీకరించాము. కనుక మేము దానికై రెట్టింపు మూల్యం చెల్లించాం. మొదటిది రాజకీయంగాను, ఆదర్శాల దృష్ట్యాను; రెండవది మేము నివారింపదలచినదే ప్రత్యక్షంగా జరగటం.' స్వరాజ్య సమరంలో భారతీయ ఆత్మ లోపించిందని చాలామంది నాటి సమరయోధుల వలెనే సంఘ సభ్యులు కూడా భావించారు. 'గతంలోంచి ప్రస్తుతంలోకి' శీర్షికన 'జాగృతి' వెలువరించిన ధారావాహిక వ్యాసాలలో (రచన: మనోహర్) ఈ విశ్లేషణ ఉంది. 19.2.1949న వెలువడిన వ్యాసంలో, 'మనం స్వతంత్రులం కావాలంటే, ఆంగ్లేయుల వలె కావాలి. లేదా ఇది అసంభవం. వారిని అక్షరశః మక్కికి మక్కిగా అనుకరించాలి. మనది అనే దేనినయినా హోమగుండంలో పారేయాలి' అంటూ ఆంగ్లేయుల మీద పెరిగిన అంధభక్తిని, పరిణామాలను ఆ వ్యాసాలలో చెప్పారు. ఎవరి మీద పోరాడుతున్నామో వారినే ఆదర్శంగా తీసుకున్నాం. మాతృభూమి విభజన వైపు మొగ్గడానికి ఆ ధోరణే దోహదం చేసింది.



ఎర్రకోట మీద స్వతంత్ర భారత జాతీయ పతాకం ఎగిరిన ఆగస్ట్ 15, 1947కు సరిగ్గా 68 రోజులకే (అక్టోబర్ 22,1947) దాయాది పాకిస్తాన్‌తో యుద్ధం మొదలయింది. సరిహద్దులన్నీ రణగర్జనలో ఉండగానే, దాదాపు వంద రోజుల తరువాత జనవరి 30,1948న దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన గాంధీజీ హత్య జాతిని కుదిపింది.

Sree Vaishnavi
Hero
WARANGAL

THE ICONIC
Passion+

STYLISH
FOREVER



DIGI-ANALOG METER
SPACIOUS UTILITY CASE
MOBILE CHARGING PORT

Sree Vaishnavi Hero

Nakkalagutta, Hanumakonda | Warangal | Call us : 92899 22498

చరిత్ర నివ్వెరపోయే ఈ క్షణాలలో గుండె నిబ్బరంతో మెలిగిన ఆ తరం భారతీయ సమాజానికీ, అప్పుడే వచ్చిన స్వాతంత్ర్యం మీద (సాధన మీద లోపాలు ఉన్నప్పటికీ) అపనమ్మకం కలగకుండా కాపాడిన నాటి దేశ నాయకత్వానికీ కైమోడ్పులు అర్పించడం కర్తవ్యంగానే 'జాగృతి' భావించింది.

* * *

విభజన నాటి పరిస్థితులను, దాని వెనుక పనిచేసిన సంస్థల తీరుతెన్నులను కూలంకషంగా చర్చించిన వ్యాసం 'మక్కా-మాస్కో మైత్రి' ('జాగృతి'/ 7.8.1949, కేబీ గంగాధరరావు). మరుగున పడిన ఒక కోణం, కీలకాంశం ఇందులో కనిపిస్తాయి. మక్కా వైపు చూసే ముస్లింలకూ, మాస్కో వైపు చూసే కమ్యూనిస్టులకు ఇక్కడ మాత్రమే మైత్రి కుదిరింది అంటూ మొదలయ్యే ఈ వ్యాసం స్వాతంత్ర్యోద్యమ ఫలశ్రుతి. అంతా తెలిసి భారత జాతీయ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, ముస్లింలీగ్ ఆడించిన విధంగా ఆడి, లీగ్ ఆశించినట్టే విభజన వైపు అడగులు వేసిన తీరు, ఆ సమయంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ నాయకత్వంలో హిందూ మహాసభ పంజాబ్, బెంగాల్‌లలో హిందువులు అధికంగా ఉండే ప్రాంతాలను భారత్‌లో మిగిలేలా చేసిన కృషి ఈ వ్యాసం ఆవిష్కరించింది. అందుకే ఇది స్వరాజ్య సమరానికి ఫలశ్రుతి వంటిది.

1942 వరకు భారత జాతీయ కాంగ్రెస్‌తో కలసి నడచిన భారత కమ్యూనిస్టు పార్టీ క్విట్ ఇండియా తీర్మానం వేళ పక్కకి తప్పుకుంది. రెండో ప్రపంచ యుద్ధంలో సాయపడితే తరువాత దేశం వదిలి పోతామని కాంగ్రెస్‌తో బ్రిటిష్ వారు రాయబారాలు నడిపారు. ముస్లిం లీగ్ పక్కకి తప్పుకుంది. సోవియెట్ రష్యా బ్రిటన్‌తో కలసి యుద్ధంలో నడవడంతో ఇక్కడి కమ్యూనిస్టులు విప్లవ నినాదాలు, ప్రజాయుద్ధాలు నిలిపివేసి ఫాసిస్టు జర్మనీతో పోరాడుతున్న బ్రిటన్‌కు 'పీడిత ప్రజాయుద్ధం'తో సాయపడాలని తీర్మానించారు. తరువాత మౌంట్‌బాటెన్ ప్రభువు అవతరించాడు. అంతవరకు అఖండ హిందూస్తాన్ ప్రాతిపదికగా పథకాల్ని వేస్తున్న వేవెల్ మార్గాన్ని విడిచిపెట్టి దేశ విభజన ప్రాతిపదికగా పథకాలు సృష్టించాడు. దేశ విభజనను అంగీకరిస్తే తప్ప తాము భారత్‌ను వదిలిపెట్టమని నిక్కచ్చిగా చెప్పాడు. కాంగ్రెస్ విధిలేక పాకిస్తాన్ అవతరణకు సమ్మతించింది. అస్సాం మినహా ముస్లిం లీగు కోరిన విధంగా రాష్ట్రాలను విభజించడానికి అంగీకరించింది.

కాని యింతలో అదృష్టవశాత్తు హిందూ మహాసభ శ్యామాప్రసాద్ ముఖర్జీ నాయకత్వాన రాష్ట్ర విభజన సమస్య లేవనెత్తింది. ఏ స్వయం నిర్ణయ సూత్రంపైన మెజారిటీ మైనారిటీ సమస్యపై దేశ విభజన జరుగుతోందో అదే సూత్రాలపై రాష్ట్ర విభజన జరగాలని సూచించారు. బెంగాల్, పంజాబు రాష్ట్రాన్ని చీల్చి హిందూ మెజారిటీ ప్రాంతాల్ని హిందూస్తాన్‌లో చేర్చక తప్పదని పట్టుబట్టారు. దేశమంతా కూడా ఇందుకు మొగ్గు చూపడంతో కాంగ్రెస్ కూడా అంగీకరించింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పంజాబ్‌లో సమావేశమై ఈ మేరకు తీర్మానం చేసింది. ఆగస్ట్ 15,1947న స్వాతంత్ర్యం వచ్చింది.

కాందిశీకుల సమస్య

దేశ విభజన తథ్యమని తేలడంతోనే తలెత్తిన తొలి సమస్య శరణార్థులు. స్వతంత్ర భారతదేశం ఎదుర్కొన్న అతి పెద్ద తొలి సంక్షోభం. ఒక చిన్న వార్తతో ఈ అంశం 'జాగృతి'లో మొదలయింది. అది: 'హిందువుల కడగండ్లు' (5.2.1949). విభజన అనే ఒక ఘోర మానవ తప్పిదంతో జరిగిన మారణహోమం ఆ కొద్ది పంక్తులలో కనిపిస్తుంది – 'గత కొన్ని నెలలలో ముస్లిం గూండాల అత్యాచారాలకు తట్టుకోలేక మానప్రాణాలను





నిలుపుకోడానికి, తూర్పు బెంగాల్ నుంచి దాదాపు ఒక కోటి, రెండు లక్షలకు పైగా హిందువులు వారి పశ్చిమ బెంగాల్‌లో ప్రవేశించారని పశ్చిమ బెంగాల్ ప్రధాని (ముఖ్యమంత్రులనే నాడు అలా కొద్దికాలం పిలిచారు) డాక్టర్ బి.సి.రాయ్ ప్రకటించారు.' సరిగ్గా నెల తరువాతి పతాకశీర్షిక మరింత కలవరపెట్టేదిగా, కలచివేసే ఉదంతాలతో 'జాగృతి'లో కనిపించింది. 'హిందూ కాందిశీకుల కడగండ్లకు అంతం లేదా?' శీర్షికతో (5.3.1949) అచ్చయిన ఆ విశ్లేషణలో కురుక్షేత్ర నుంచి గ్వాలియర్ శరణార్థి శిబిరానికి వచ్చిన కాందిశీకుల దయనీయ స్థితిని కళ్లకు కట్టారు. ఎనభయ్ వేలు దాటినా ఇంకా గ్వాలియర్‌కు కాందిశీకులు చేరుకుంటూనే ఉన్నారని ఆ విశ్లేషణ వెల్లడించింది: గ్వాలియర్ నుంచి వెళ్లిపోయిన వారి ఇళ్లను కాందిశీకులు ఆక్రమించుకున్నారు. వెంట తెచ్చుకున్న వస్తువులను అమ్ముకుని బతుకుతున్నారు. ఇక ఏమీ లేని స్థితిలో శరణార్థి శిబిరాలకు చేరుకుంటున్నారు. వీరి పట్ల స్థానిక సంస్థలు అమానుషంగానే వ్యవహరించాయి. గ్వాలియర్ నుంచి పాకిస్తాన్ వెళ్లిపోయిన ముస్లింల దుకాణాలు కొన్ని మున్సిపాలిటీ అధీనంలో ఉన్నాయి. వీటిని కాందిశీకులకు కేటాయించారు. కానీ అంతకు ముందు ఖాళీ చేసిన ముస్లింలు ఎగ్గొట్టిన అద్దె బకాయిలు చెల్లించాలని షరతు పెట్టారు. వీరికి రుణంగా ఇవ్వడానికి కేటాయించిన సొమ్ము అందించడానికి కూడా ఎన్నో మెలికలు పెట్టారు. రుణం కోసం ఆరురోజులు చెడ తిరగాలి. రెండు రూపాయలు ఖర్చు చేయాలి. వచ్చిన రెండువేల దరఖాస్తులలో నాలుగు వందలు మాత్రమే తీసుకున్నారు. ఆ నాలుగు వందలలో 20 మందికే అప్పులు ఇచ్చారు. మధ్య భారత పునరావాస శాఖమంత్రి మోహన్‌లాల్ సక్సేనా వాగ్దానం మేరకు వారి శాఖలో కాందిశీకులకు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. గ్వాలియర్ పునరావాస శాఖలో మాత్రం ఇద్దరిని చేర్చుకున్నారు.

పాకిస్తాన్‌లో విడిచివచ్చిన లక్షలాది విలువగల ఆస్తి వల్ల దమ్మిడి వచ్చే అవకాశం కూడా పోయింది. 'కాఫిర్లు' వదిలిన ఆస్తిని ఎవరైనా కొన్నట్లయితే మరణశిక్ష తప్పదని ముస్లింలు ప్రచారం చేస్తున్నారు. భారత్‌ను వీడి వెళ్లిన ముస్లింలు మాత్రమే తమ ఆస్తులకు సరైన విలువను పొందుతున్నారు. ఈ అంశం గురించి అఖిల భారత నిర్వాస సంఘం అధ్యక్షుడు డా. ఫ్రాయిత్‌రామ్ గిద్వానీ పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు నెహ్రూ సమాధానం ఇస్తూ, పాకిస్తాన్‌లో హిందువులు విడిచి వచ్చిన ఆస్తులతో భారత ప్రభుత్వానికి సంబంధం లేదని అన్నారు. ఇలాంటి నేపథ్యంలోను కాందిశీకుల కోసం చేపట్టిన సహాయక చర్యలను ఈ వ్యాసంలో కొంతమేర

నెహ్రూ, పటేల్, పట్టాభి మొదలగు అగ్రనాయకులపై అభియోగం!

జలంధర్:జూన్ 2: జలంధర్ నివాసియైన శ్రీ రామరక్షామల్, స్థానిక సీనియర్ సబ్ జడ్జ్ కోర్టులో పండిట్ నెహ్రూ, పటేల్, డా. పట్టాభి సీతారామయ్య, మౌలానా ఆజాద్ మరి 34 మంది ప్రభృతులపై పాకిస్థాన్ నుంచి వెడలగొట్ట బడిన డెబ్బది లక్షల ప్రజలకు గలిగిన దౌర్జన్యాలను పేర్కొంటూ అభియోగం తెచ్చారు. ఇంకా ఈ అభియోగపత్రంలో అఖండ భారత వాసులైన వీరి అభిప్రాయానికీ, సమ్మతికీ విరుద్ధంగా వీరు నాయకులై గూడా తమ ప్రతిజ్ఞలను విస్మరించి అమాయకులైన ప్రజలను శత్రువుల బారికి నిర్దాక్షిణ్యంగా అర్పించారని పేర్కొనబడింది. (19.6.1949/పే. 1/ హిందూస్తాన్ సమాచార్ నుంచి)



ప్రశంసించడం విశేషం.

కాందిశీకుల విషయంలో భారత్ నిర్లక్ష్యం, పాకిస్తాన్ పక్షపాతం గురించి 'సింధు హిందువులకు ఘోర అన్యాయం' (4.9.1949) అన్న వ్యాసం వివరించింది. 'పాకిస్తాన్ ప్రభుత్వం అన్ని న్యాయ సూత్రాలను కాలదన్నింది. శాసన విరుద్ధమైన చర్యల ద్వారా సింధ్‌లో మిగిలి ఉన్న హిందువులను ఘోర హింసల పాలు చేయడానికి వెనుకాడడం లేదు. పాకిస్తాన్‌లో కుటుంబాలతో నివసించే హిందూ జమిందార్ల ఆస్తులన్నింటినీ 'కాందిశీకుల ఆస్తులు'గా ప్రకటిస్తూ వాటిని ముస్లిం కాందిశీకుల హస్తగతం చేసింది. హిందువుల పత్తిపైరును కూడా పాకిస్తాన్ ప్రభుత్వం బలాత్కారంగా తన వశం చేసుకుంది' అని గిద్వానీ పత్రికా ప్రతినిధులకు వెల్లడించిన వివరాలకు ఇది వార్తా రూపం.

కానీ ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం తీరు వేరు. పాకిస్తాన్‌లో హిందువుల ఆస్తులన్నీ ముస్లిం కాందిశీకుల ఆస్తులుగా మారుతున్నాయి. కానీ ఇక్కడ నుంచి వెళ్లిన ముస్లింల ఆస్తులను హిందూ కాందిశీకుల ఆస్తులుగా గుర్తించే పని అమలు కాలేదు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా జమియత్ ఉల్ ఉలేమా, మజ్లిస్ ఇ ఆహర్ సంస్థలు రహస్యోద్యమం సాగించాయి. ముస్లిం కాందిశీకుల ఆస్తిపాస్తులపై ప్రభుత్వం ఆ ఉత్తర్వులను అమలు చేస్తేనే పాకిస్తాన్ రాజీకి వస్తుందని (అక్కడ హిందువుల ఆస్తుల అప్పగింతలో) గిద్వానీ న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో చేసిన సూచననే 'జాగృతి' వార్తగా (9.10.1949) ప్రచురించింది. నిర్వాసితుల సమస్య పట్ల కేంద్రం ప్రదర్శిస్తున్న అలసత్వానికి నిరసనగా ఛ్యాత్‌రామ్ గిద్వానీ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి కేంద్రం ఏర్పాటు చేసిన సలహా సంఘ సభ్యత్వానికి రాజీనామా చేశారు (ఛ్యాత్‌రామ్ గిద్వానీ రాజీనామా/13.11.1949). కాందిశీకుల చట్టాన్ని మార్చకపోతే ఇక్కడి సంపదను ముస్లింలు పాకిస్తాన్‌కు తరలించడానికి అవకాశం ఉంటుందని ఆరోపించారు. పైగా తరలిపోయిన సొమ్మంతా భారత్‌కు ముప్పు వాటిల్ల చేసే పనులకే ఉపయోగ పడుతుందని కూడా ఆయన హెచ్చరించారు. అదే జరిగింది.

నెహ్రూ ప్రభుత్వం విస్మరించినా నిషేధంలో, నిర్బంధంలో ఉన్న ఆర్ఎస్ఎస్ పాక్ నుంచి వస్తున్న హిందూ కాందిశీకుల బాధ్యతను సంతోషంగా స్వీకరించింది. 'నిర్వాసుల కష్టనివారణకు శ్రీ గోళ్వల్కర్ హామీ' ('జాగృతి'/28.8.1949) అనే వార్త అదే వెల్లడించింది. ఇదీ వార్త–


నెహ్రూ

నాగపూర్, ఆగస్టు 21:తమకూ, తమ సంస్థకూ కూడా నిర్వాసుల కష్ట నివారణ అనేది ఆదరణీయ మనీ తాము యీ నిర్వాసుల సమస్యను అఖిల భారత సమస్యగా గుర్తించి నిర్వాసులకు సమస్త సౌకర్యాలూ కలిగేటట్లు తమ శాయశక్తులా ప్రయత్నిస్తామనీ రా.స్వ.సంఘ సర్ సంఘచాలక్ శ్రీ గోళ్వల్కర్ తమ వద్దకు వచ్చిన సింధీ నిర్వాసుల రాయబార వర్గానికి హామీ ఇచ్చారు. ఒక్క మధ్య ప్రాంతంలోనే 12,000 మంది నిర్వాసులున్నట్లూ, వారిలో నూటికి నలభై మందికి మాత్రమే ఏవో కొన్ని ఉద్యోగాలు దొరికినట్లు ఈ రాయబార వర్గం శ్రీ గోళ్వల్కర్‌కు తెలియచేసింది. వ్యాపారం చేసుకు బ్రతుకుదామనుకున్నా కూడా స్థానిక వ్యాపారులు తమయందు అసూయ కనపరుస్తున్నారనీ తమ స్త్రీల అపహరణ యింకా కొనసాగుతూన్నదనీ కూడా రాయబారులు విశదపరిచారు. శ్రీ గోళ్వల్కర్ వారికి సమాధానమిస్తూ ప్రభుత్వంతో అన్ని విధాలా నిర్వాసులు సహకరించాలనీ, ఒక్క నగరాలలోనే వుండడానికి నిర్వాసులు అభిలషించకుండా గ్రామసీమలకు పోయి గ్రామీణ సోదరులతో కలసి వుండడానికి ప్రయత్నించవలసిందనీ నిర్వాసులకు సలహా యిచ్చారు.' (హిందూస్తాన్ సమాచార్). తాను ప్రభుత్వం నుంచి తీవ్ర నిర్బంధం ఎదుర్కొంటున్నా ఆర్ఎస్ఎస్ హిందూ కాందిశీకులను అక్కున చేర్చుకోవడానికి సిద్ధపడింది. గురూజీ సింధీ కాందిశీకులకు ఇచ్చిన మాటను స్వయంసేవకులు ఎలా నిలబెట్టారో వివరించిన వార్త, 'దేశ విభజన సమయంలో స్వయంసేవకుల ప్రజాసేవ' ('జాగృతి'/27.11.1949/ పే 1). ఇది రాజ్‌కోటలో గురూజీ ఇచ్చిన ప్రసంగపాఠం. గాంధీజీ హత్యానంతరం సంస్థ ఎదుర్కొన్న భయానక వాతావరణాన్ని గుర్తు చేస్తూ, కాందిశీకులకు స్వయం సేవకులు చేసిన సేవలను ఆయన తెలియచేశారు. ఇలా సాగింది వార్త: 'విభజన సమయంలో స్వయం సేవకులు ప్రజలకు చేసిన సేవలతో సంఘానికి ఉన్న బలం సమాజం అనుభూతిలోకి వచ్చింది. స్వయంసేవకులు తమ ప్రాణాల్ని వెచ్చించి యితరుల ప్రాణాల్ని కాపాడారు. సేవా సమయంలో పంజాబు రెండుసార్లు వెళ్లాను. కొందరు ప్రముఖులు నా దగ్గరకు వచ్చి 'మీరు, మీ సంస్థా లేకపోతే మేము బ్రతికి ఉండేవాళ్లం కాదు' అన్నారు. అక్కడి వాళ్లని కాపాడి పునరావాస సౌకర్యాలు కుదర్చడానికి స్వయంసేవకులు లక్షలాది ధనాన్ని వెచ్చించారు. ఆ సేవలో శత్రుహస్తాల నుండి తమ సోదరసోదరీ మణుల్ని రక్షించడానికి స్వయంసేవకులు ఏ భ్రాతృ భావాన్ని ప్రదర్శించారో దాన్ని నేను మరువలేను.' ఇది కూడా హిందుస్తాన్ సమాచార్ నుంచి తీసుకున్న సమాచారమే.

'స్వాతంత్ర్యం వచ్చి రెండేళ్లయినా నిర్వాసులకు భారత ప్రభుత్వం ఏం చేసింది?' ('జాగృతి'/1.10.1949) శీర్షికతో పైడిమర్రి రామారావు రాసిన వ్యాసం స్వతంత్ర భారతదేశంలో కాందిశీకుల సమస్య ఎంత తీవ్రమైనదో విప్పిచెప్పింది. 'కాంగ్రెస్ ప్రభుత్వం దేశాన్ని విభజించి రెండు సంవత్సరాలు గడిచాయి. తత్ఫలితంగా ఆరు మిలియన్‌ల (అరవై లక్షలు) హిందువులు ఈ రోజున భారత వర్ష వీధుల్లో అల్లాడుతున్నారు' అని ఈ వ్యాసం పేర్కొన్నది. ఈ వ్యాసంలో కనిపించే కొన్ని వాక్యాలు విస్తుగొలుపుతాయి. 'నిర్వాసులు వారికి (కాంగ్రెస్ వారికి) భారమైయ్యారు. కాని వారి జీవితాలతో బేరమాడి ఆర్జించిన స్వాతంత్ర్యమని వారు మర్చిపోయారు'.

హిందూ మహిళల దుస్థితి

విభజన సమయంలో అపహరణకు గురైన స్త్రీలను రక్షించేందుకు శాసనసభ ప్రమేయం లేకుండా చేసిన చట్టం కాలపరిమితి జూలై 30తో ముగిసింది. ఈ చట్టం పొడిగింపునకు పాకిస్తాన్ తీవ్ర వైముఖ్యం ప్రదర్శించినందుకు ఇక పొడిగించే అవకాశం లేదు. నవంబర్ 1,1948 నుంచి, మే 30, 1949 మధ్య కాలంలో భారత ప్రభుత్వం అపహృత స్త్రీలను వెదికి సుమారు 1000 మందిని పాకిస్తాన్‌కు పంపింది. ఆ కాలంలో పాకిస్తాన్ ప్రభుత్వం హిందూ స్త్రీలను 150 మంది కన్నా ఎక్కువమందిని పంపలేదు. పాకిస్తాన్ పునరావాస సౌకర్యాల మంత్రి దీనిని గూర్చి మన కేంద్ర ప్రభుత్వ మంత్రితో హేళనగా ప్రసంగిస్తూ హిందూ స్త్రీల కంటే

Wish You Happy Divali

Indian Culture ! Discipline !! Education !!!


Estd : 1980

SRI SARASWATHI VIDYA MANDIR

ENGLISH MEDIUM (Nursery to10th Class)

(Recognised by Govt. of T.S.)

Sri Saraswathi Vidya Mandir is a holyplace of learning, it is providing an opportunity to enjoy the beauty of learning... The freedom to think independently... inspiration to create and innovate... Motivation to Dream... Empowering to Excell... Success to Sustain.



Our Strength is "A well balanced Curriculum"

Aimed at ...

- To fill the essence of indian heritage & culture.
- To Provide affordable quality education for all.
- To promote overall development
- To build confidence and positive attitude.
- To inculcate creative and lateral thinking.
- To create passion for lifelong learning.
- Pollution free campus with serene atmosphere.
- Meticulously planned academic programme.
- Special care and focus for educational challengers
- Strong team of faculty who facilitate knowledge dissemination.
- Special training classes for the enrichment of english language skills.
- We conduct free digital classes on behalf of wisdom leap.
- Well equipped science lab & Book bank for reference.
- Free medical checkup & Suggestions for children's health care.

Admissions are in Progress

Free Mineral water Facility

Transport Facility Available

☞ ***STRESS FREE EDUCATION OUR MOTTO***

If You're not Studying at SSVM, you are missing something.

Global Education with Traditional values

For More Details Contact :

Head Master

SRI SARASWATHI VIDYA MANDIR, BHEEMGAL, Nizamabad Dist.

Cell : 7993264564, 9989855943

10 రెట్లు ముస్లింలు స్త్రీలు అపహరించబడడమే దీనికి కారణమన్నాడు. వాస్తవమగు లెక్కల రీత్యా సుమారు 30,000 మంది హిందూ స్త్రీలు 15,000 మంది తక్కువ ముస్లిం స్త్రీలు అపహరించబడ్డారు.

ఇంతేగాక పాకిస్తాన్ ఈ సమస్యా పరిష్కారంలో బుద్ధిపూర్వకంగా అశ్రద్ధను చూపింది. కొన్నాళ్ల క్రిందట భారత ప్రభుత్వం 3000 మంది హిందూ స్త్రీల జాడలను తెలియజేస్తూ పాకిస్తాన్‌కి వార్త పంపింది. కాని ఈనాటి వరకూ వారిలో ఒక్కరు కూడా యిక్కడకు చేర్చబడలేదు. వేలాది కాశ్మీర్ స్త్రీలు అపహరింపబడ్డారు. కానీ పాకిస్తాన్ ప్రభుత్వం వారిని భారతదేశానికి పంపడానికి బదులు సంస్థానంలో పోరాడి విజయం సాధించిన ఆజాద్ కాశ్మీర్ సేనలకు బహూకరించింది. నెలల తరబడి కాశ్మీర్, లాహోర్ మధ్య రహదార్లగుండా భారతీయులు ప్రాణాలను కాపాడుకున్నా రావడానికి అనుమతి యివ్వబడలేదు. భారతదేశంలో అపహృత స్త్రీల సముద్ధరణ శాఖ వారు అత్యంత శ్రద్ధ చూపుతున్నారు ('జాగృతి',7.8.1949, ఇది హిందుస్తాన్ టైమ్స్ నుంచి తీసుకున్న సమాచారం).

చారిత్రక తప్పిదాలు, రాజకీయ స్వార్థాలు భవిష్యత్తును కూడా విడిచిపెట్టవు. కాందిశీకుల సమస్య ఇందుకు నిదర్శనం. 'జాగృతి', 8.5.2023 సంచిక సంపాదకీయం ('ఇది హిందూ ద్వేషమే') ఈ వాస్తవాన్ని విశ్లేషించింది. పెద్దల చేవ్రాళ్లతో కూడిన ఒప్పందాల గురించీ, కొన్ని చారిత్రక వాస్తవాల గురించి, వాటిని కాంగ్రెస్ పార్టీ ఈనాటికీ గుర్తించ నిరాకరిస్తున్న సంగతి ఈ సంపాదకీయం గుర్తు చేసింది.

'ప్రథమ ప్రధాని నెహ్రూ, పాకిస్తాన్ ప్రథమ ప్రధాని లియాఖత్ అలీ మధ్య ఢిల్లీలో జరిగిన అవగాహన ప్రకారం పాకిస్తాన్ మైనారిటీలు భారతదేశానికి శరణార్థులుగా వస్తే ఇక్కడి ప్రభుత్వం ఆదుకోవాలి. పునరావాసానికి అన్ని ఏర్పాట్లు చేయాలి. కానీ ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఏనాడో విస్మరించింది' అని వ్యాఖ్యానించారు. రాజస్తాన్‌లోని జోధ్‌పూర్ సమీపంలోని చౌఖా గ్రామంలో ఏప్రిల్ 24, 2023న పాకిస్తాన్ నుంచి వచ్చిన హిందూ శరణార్థుల ఇళ్లన్నీ అశోక్ గెహ్లోత్ నాయకత్వంలోని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కూల్చడాన్ని నిరసిస్తూ ఈ సంపాదకీయం వెలువడింది. శరణార్థుల దగ్గర ల్యాండ్ మాఫియా లక్షలలో డబ్బు గుంజి మోసం చేసింది. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డున పడేసింది. మళ్లీ బీజేపీ నిర్వహిస్తున్న హిందూ శరణార్థుల సంఘమే ఆదుకున్నది. హిందూ శరణార్థులకు మోక్షం ఎప్పుడో!



గాంధీజీ హత్య

'దేశానికి తన సర్వస్వం అర్పించి జీవించి ఉన్నంతకాలం మానవ కల్యాణాన్ని అర్థించి, చివరికి తన సిద్ధాంతాల కొఱకే మరణించిన ఆ మహాత్ముని మృతి కారులకు శిక్ష విధించిన మాత్రాన భారతదేశానికి అంటుకొన్ని కళంకం తొలగిపోదు' గాంధీజీ హంతకులకు ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఆత్మచరణ్ మరణదండన విధించిన సందర్భంలో 'జాగృతి' (12.2.1949) వెలువరించిన వ్యాసంలోని వాక్యాలివి. వతాకశీర్షిక స్థానంలో చోటు దక్కించుకున్న వ్యాసమిది. 'జాగృతి' ఆర్ఎస్ఎస్ వాణి. కాబట్టి ఈ విశ్లేషణను, అందులోని ఆర్తినీ, ఆవేదననీ సంఘ హృదయవేదనగానే తీసుకోవాలి. మరొక కీలకాంశం కూడా ఉంది: ఈ ముఖపత్ర వ్యాస శీర్షికకు ఉపశీర్షిక– 'శ్రీ సావర్కర్ నిర్దోషి అని జడ్జి ఆత్మచరణ్ తీర్పు'. కానీ గాంధీజీ హత్యను ఏ విధంగానైనా ఆర్ఎస్ఎస్ మీదకు నెట్టివేయాలన్న దురుద్దేశం అప్పటి మీడియాలో (ఒక వర్గంలో) బలంగా ఉన్నది. నాటి వాటి రాతలలో గాంధీజీ పట్ల భక్తి కంటే, ఆర్ఎస్ఎస్ మీద ద్వేషమే ఎక్కువ.

ఉరిశిక్ష అమలుకు ముందు గాడ్సే, ఆప్టేలు రాష్ట్రీయ స్వయంసేవక సంఘం వారి 'ప్రార్థనా పుస్తకం'లోని మొదటి నాలుగు పంక్తుల్నీ చదివినట్టు చెబుతూ వార్తా సంస్థలు పంపిన వార్తను జీవీ కేత్కర్ ('కేసరి' సంపాదకుడు) ఖండించారు. ఈ అసత్య ప్రచారాన్ని ఆదిలోనే నిలువరించాలని కోరుతూ ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. 'మిడిమిడి జ్ఞానం ప్రమాదకరం' అన్న వార్త ('జాగృతి', 27.11.1949) అదే. ఇది లోతైన ఖండన, నిండైన వివరణ. 75 ఏళ్ల తరువాత కూడా గాడ్సేను స్వయంసేవకుడిగా చిత్రిస్తూ సంఘం మీద దుష్ప్రచారం కొనసాగిస్తున్నవారికి కేత్కర్ వివరణ చెంపపెట్టు. 2023లోను సావర్కర్‌ను నిందించే మూఢులకు కనువిప్పు. ఆ వార్తను కొంచెం పరిశీలిద్దాం: 'గాడ్సే రా.స్వ. సంఘాన్ని విడిచిపెట్టి ఎంతో కాలమైంది. తరువాత స్వచ్ఛందంగా 'హిందూ రాష్ట్రదళ్' అనే వలంటీర్ సంస్థను స్థాపించాడు. ఈ విషయం గాంధీజీ హత్య కేసు విచారణలో రికార్డు అయి ఉంది. గాడ్సే సంఘ సభ్యుడిగా ఉన్నప్పుడు సంఘ ప్రార్థన మహారాష్ట్ర భాషలో ఉండేది. తరువాత సంస్కృత భాషలోకి మారింది. ఈ ప్రార్థనే ఇప్పుడు అన్ని ప్రాంతాల్లోనూ అమలులో ఉంది. గాడ్సే తన హిందూ రాష్ట్రదళ్ కోసం సంఘ పూర్వపు ప్రార్థన నుండి నాలుగు చరణాలను కొన్ని మార్పులతో తీసుకున్నాడు. గాడ్సే, ఆప్టేలు తమ హిందూ రాష్ట్రదళ్ ప్రార్థనను ఆ అంతిమ ఘడియల్లో చదవడం సంభవమే. యదార్థం తెలియని విలేఖరులు సంఘం పేరును అనుచితంగా ఈ సందర్భంలో ఉదహరించారు.' సంఘాన్ని మహాత్ముని హత్యతో ముడిపెడదామని వీరు పూర్వం చేసిన ప్రయత్నాలన్నీ కూడా విఫలమయినాయని కేత్కర్ రాశారు.

సంఘాన్ని గాంధీజీ హత్యతో ముడిపెట్టడానికి చాలా అసత్యాలు ప్రచారం చేశారు. అవి కూడా కేత్కర్ వివరించారు. 'నిజానికి సంఘానికి ప్రార్థనా పుస్తకమంటూ ఒకటి లేదు. ప్రస్తుతం సంఘ ప్రార్థన కొన్ని సంస్కృత శ్లోకాలతో కూడుకొని ఉంది. అది ఒకరికొకరు చెప్పుకోవడంవల్లనే వ్యాప్తమైంది.



దానికోసమని ఎప్పుడూ అచ్చు కరవత్రాలు పంచిపెట్టలేదు. ఒకవేళ దాన్ని అచ్చువేసినా చాలా తక్కువ సైజులో ఉంటుంది. ఒక పుస్తకరూపం ఉండగలిగినంత ప్రార్థనే లేని సంఘానికి ఒక ప్రార్థనా పుస్తకం ఉన్నట్టు విలేఖరులు వ్రాయడం హాస్యాస్పదం.'


విజయవాడ నుంచి అప్పుడు వెలువడుతున్న 'సోషలిస్టు' పత్రిక కూడా ఇదే పని చేసింది. 'సోషలిస్టు' అనందర్భ ప్రలాపాలు' పేరుతో ప్రచురించిన ఈ వ్యాసం ('జాగృతి', 7.8.1949/ 'వార్తలూ-విమర్శలూ' శీర్షిక)లో ఆ వివరాలు ఉన్నాయి. నిజానికి ఇంకో అడుగు ముందుకు వేసి, అప్పటికి దేశంలో ఆర్ఎస్ఎస్ పట్ల ఉన్న ఆగ్రహాన్ని ఇంకాస్త పెంచాలని విఫలయత్నం చేసింది. 'గత వారంలో 'సోషలిస్టు' పత్రిక రా.స్వ. సంఘంపైన తనకున్న అక్కసునంతా వెళ్లబోసుకుంది. గాంధీజీ హత్యకు త్రోవతీసిన దారుణ హత్యాకాండను అండగా వుంచుకొని రా.స్వ.సంఘం పెంపొందిన దనీ, బాపూజీ హత్యకు సంఘ సభ్యులే కారణ భూతులనీ, నెహ్రూ మొదలైన దేశ నాయకులను హత్య చేయడానికి సంఘం కుట్ర చేసిందని' దాని కథనం. 'బాపూజీ హత్యకూ సంఘానికీ ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ ఎట్టి సంబంధం లేదనే విషయం న్యాయస్థానాలలో రుజువైంది. దేశ నాయకుల హత్యకు కుట్ర పన్నారన్న ఆరోపణకు ఏ కొద్దిపాటి సాక్ష్యాన్నైనా సంఘ ప్రతిపక్షాలు చూపలేకపోయాయి. సంఘ నియమావళి ప్రజాస్వామిక పద్ధతులననుసరించియే వుందన్న యథార్థాన్ని భారత ప్రభుత్వం అంగీకరించింది' అని ఈ వ్యాసంలోనే మరొకసారి గుర్తు చేశారు. 1948 జనవరి 28,29 తేదీలలో ప్రతి రాష్ట్రంలోను పెద్ద ఎత్తున సంఘ సమావేశాలు జరిగాయనీ, విజయ వాడలో కూడా జరిగిందని ఆ సమావేశాలలోనే కుట్ర జరిగిందని 'సోషలిస్టు' వండివార్చింది.

గాంధీజీ హత్య నెపంతో కాంగ్రెస్ ప్రభుత్వం, కార్యకర్తలు, ఇతర రాజకీయ పక్షాలవారు, పత్రికలు అంత క్రూరంగా వ్యవహరించినా స్వయంసేవకులు మనోనిబ్బరం కోల్పోలేదు. 75 ఏళ్ల తరువాత కూడా ఆయన ఎడల అదే స్థాయిలో గౌరవాన్ని నిలబెట్టుకున్నారు. ఈ వాస్తవం 'జాగృతి' ద్వారా ఎన్నోసార్లు వెలువడింది. 29.1.1949 సంచిక తొలి పేజీలో, 'లోకోత్తర పురుషుడు' పేరుతో వ్యాసం ప్రచురించారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు, కార్యకర్తలు తొందరగానే మరచిపోయిన గాంధీజీ ఒక వ్యాఖ్యను అదే సంచికలో ప్రచురించారు. అది: 'ఆధ్యాత్మికతకు రాజకీయాలకు సంబంధం లేదంటే నేను నమ్మను. ఆధ్యాత్మికత లేని రాజకీయాలు జీవం లేని శవం వంటివి. అట్టివానిని పాతిపెట్టడమే కర్తవ్యం' (పే 4).

గాంధీజీ ఆధ్యాత్మిక చింతన హిందూత్వం లోనిదేనని ఆర్ఎస్ఎస్ విశ్వాసం. గాంధీజీని అలాంటి ఆధ్యాత్మిక చింతన కలిగిన వ్యక్తిగానే 'జాగృతి' సంభావించింది. వాటిని విస్మరిస్తున్న తరం పట్ల నిరసన ప్రకటించింది. 'వాస్తవాన్ని గుర్తిస్తే గాంధీజం ప్రమాదానబడ్డ కాలమిది. గాంధీ పేరున దేశాన్ని కొల్లగొట్టి అధికారం అనుభవిస్తున్నారు. గాంధీత్వానికి నిర్వచనాలిచ్చేవారయినారు. తమ వికృత భావాలకు, చర్యలకు గాంధీటోపీ తగిలిస్తున్నారు. గాంధీజీని గాని, గాంధీజాన్ని గాని ఎరుగని క్రొత్త తరాలవారు ఈ వికృత భావాల అద్దాల గుండా గాంధీని, గాంధీత్వాన్ని దర్శిస్తున్నారు. సమాజ జీవనంలో క్రమక్రమంగా గాంధీత్వం ప్రమాదాన పడిపోతున్నది. గాంధీ శతజయంతి గాంధీత్వపు శత్రువుల బారినుండి గాంధీత్వాన్ని రక్షించుకొనడానికి ప్రతిజ్ఞ తీసుకోదగిన సమయం' అని 'జాగృతి' సంపాదకీయం (గాంధీ జయంతి ప్రతిజ్ఞ 6.10.1969) లో రాశారు. గాంధీజీ శత జయంతి సందర్భంగా ఈ సంచికలోనే చాలా విలువైన వ్యాసాలు ప్రచురించారు. 'హైందవ ఋషి పరంపరకు సముజ్వల ప్రతీకం మహాత్మాగాంధీ' (బారిష్టర్ నరేంద్రజిత్ సింగ్), 'గాంధీజీ ప్రబోధం: అధికారమూ సంపదా వికేంద్రీకృతం కావాలి' (కె.సంతానం), 'అహింసను సాత్విక ప్రతిఘటన గాను సత్యాన్ని సత్యాగ్రహంగాను మార్చడం గాంధీజీ ఘనత' (ఆచార్య జె.బి. కృపలానీ) అనే మూడు వ్యాసాలు అదే సంచిక ఐదో పేజీలో కనిపిస్తాయి.

ఈ రచయితలలో నరేంద్రజిత్ సింగ్ ఆర్ఎస్ఎస్ ఉత్తరప్రదేశ్ రాష్ట్ర సంఘ చాలక్. ఈయన రాసిన వాక్యాలు చూస్తే ఒక వ్యక్తి మీద ప్రకటించే గౌరవానికి పరాకాష్టగా అగుపిస్తాయి. 'గత అర్ధ శతాబ్దంలో జరిగిన జాతీయ జాగరణకు మార్గదర్శకులుగా, ప్రబోధకులుగా నిలిచిన మహామనీషి గాంధీజీ.... గాంధీజీ స్వరాజ్య సంగ్రామానికి సఫల సేనాని మాత్రమే కాదు; ఆయన స్వతంత్ర భారతం యొక్క భావి స్వరూపాన్ని గురించి కూడా చింతన చేశారు...' అని రాశారాయన. గాంధీజీ అహింసా సిద్ధాంతం సమకాలీన ప్రపంచ సమస్యలకి ఎలా దిక్సూచి అయినదో నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి రాసిన 'ప్రపంచ ప్రజలకు వెలుగును ప్రసాదించే కాలాతీతమైన దివ్యజ్యోతులు గాంధీజీ ప్రబోధాలు' వ్యాసంలో ఆవిష్కరించారు. నిజానికి గాంధీజీ ఆశయాలు, స్వతంత్ర భారతదేశం స్వీకరించాలని ఆయన కోరుకున్న విలువలనూ, ఆశలనూ, ఆశయాలనూ కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ ప్రభుత్వాలు రెండు దశాబ్దాల స్వతంత్ర భారతంలో తుంచేశాయన్న విమర్శతో సాగిన వ్యాసం 'కల్లలయిన గాంధీజీ కలలు' (పే7). టీటీ శర్మ రాసిన ఈ వ్యాసం, 'స్వాతంత్ర్యం సిద్ధించింది. కాంగ్రెస్ యిక ఒక పార్టీగా ఉండరాదు. అది ఐచ్ఛికంగా యీ దశలో రద్దు కావటం జాతికెంతో శ్రేయస్సును చేకూరుస్తుంది' అని గాంధీజీ 1947, నవంబర్ నాటి కాంగ్రెస్ కార్యవర్గ సమావేశాలలో వెల్లడించిన అభిప్రాయం ఆధారంగా రాశారనిపిస్తుంది.

గాంధీజీ పట్ల, ఆయన సిద్ధాంతాల పట్ల కనీస మర్యాద చూపాలన్న స్పృహను సైతం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ పెద్దలు గాంధీజీని హత్య



దీపావళి శుభాకాంక్షలు

"సుశిక్షణకు - క్రమశిక్షణకు"

Estd : 1986

కేశవ మెమోరియల్

ఇంగ్లీష్ మీడియం హైస్కూల్



Keshava Memorial High School

బుధవారపేట, కర్నూలు

ఫోన్: 277158

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే నర్సరీ నుండి 10వ తరగతి వరకు గుర్తింపు పొందిన విద్యాసంస్థ)

CCE Based Education

అతి తక్కువ ఫీజులతో ఉన్నతమైన విద్యాబోధన

భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతూ కొనసాగుతున్న విద్యాసంస్థ


"ప్రతి రాయి తనలో ఒక శిల్పాన్ని దాచుకొని ఉంటుంది. ప్రతి మనిషిలోను ఒక శక్తి దాగి ఉంటుంది. ఊహల్లో బ్రతికితే విజయం రాదు. కష్టం అనే ఉలితో పట్టుదలగా చెక్కితేనే శిల్పం బయటపడుతుంది."

చేశారంటూ ఆర్ఎస్ఎస్‌ను వేటాడడం అతి పెద్ద అసంబద్ధ చారిత్రక పరిణామం. ఈ విషయంలో ఆర్ఎస్ఎస్ దీటుగానే స్పందించింది. 'గాంధీజీపై శ్రీ గురూజీ అభిప్రాయాలు' శీర్షికతో వెలువడిన ముఖాముఖి ('జాగృతి', 3.2.1969/ ఆర్గనైజర్ నుంచి సేకరించినది)లో కాంగ్రెస్ పార్టీ పెద్దల మాటలు ఎంత దూరం వెళ్లాయో తెలుస్తుంది. అవన్నీ ఆయనను కించపరిచేవే. 'చరిత్రలో గాంధీజీ స్థానం ఎలాంటిదని మీ అభిప్రాయం?' అన్న తొలి ప్రశ్నకు గురూజీ ఇచ్చిన సమాధానం చాలా వెల్లడించింది. 'ఆయనకు (గాంధీకి) ఎంతమాత్రం విలువ ఇవ్వడంలేదని నాకు తోస్తోంది. కడకు చవాన్ కూడా ఆ మధ్య కాంగ్రెసును రద్దు చేయమనటానికి గాంధీకేం అధికారం లేదు పొమ్మన్నాడు' అని గురూజీ వెల్లడించారు. స్వాతంత్ర్యోద్యమంలో తిలక్ తలపెట్టిన కార్యాన్ని గాంధీజీయే పూర్తి చేశారని కూడా గురూజీ ఇదే ముఖాముఖీలో చెప్పారు. 'మీరెప్పుడైనా గాంధీజీని కలిశారా?' అన్న ప్రశ్నకు ఆయన చెప్పిన సమాధానం విస్మరించలేనిది. 'కలిశాను, 1947లో. ఆయన నన్ను కలవాలని కోరారు. వెళ్లి కలిశాను. దేశంలో శాంతి, సమైక్యతల కోసం ప్రజలకు ఒక సంయుక్త విజ్ఞప్తి పై సంతకం చేయవలసిందిగా ఆయన నన్ను కోరారు. నేను వారి సంతకమే చాలుననీ, అంతగా అవసరమని భావిస్తే నా సంతకం కూడా చేస్తాననీ చెప్పాను. ఆయన సంతకం చెయ్యమన్నారు. చేశాను' అని సమాధానం ఇచ్చారు గురూజీ.

మరొక మంచి ప్రశ్న–'ఆర్.ఎస్.ఎస్.కు వ్యతిరేకంగా ఆయనెప్పుడైనా ఒక్కమాటైనా అన్నారా?' దీనికి గురూజీ ఇచ్చిన సమాధానం చూడండి! 'లేదు. నాకు తెలిసినంతవరకూ ఆసఫ్ అలీ ఆయనకొక సుదీర్ఘమైన ఫిర్యాదు పంపినట్లు నాకు జ్ఞాపకం. ఆ ఫిర్యాదును ఆయన (గాంధీజీ) 'హరిజన్' పత్రికలో ప్రచురిస్తూ దాని వెంట తన వ్యాఖ్యానం కూడా ప్రకటించారు. ఆయన ఫిర్యాదే నిజమయితే అది చాలా దురదృష్టకరమనీ అయితే ఆర్,ఎస్.ఎస్. తన సిద్ధాంతానికి వ్యతిరేకంగా అలాంటి చర్య జరుపుతుందంటే తాను నమ్మలేనని అన్నారు'. ఇలాంటి మరుగున పడిన సత్యాలను ఇప్పుడైనా బయటపెట్టవచ్చు. నిజమే, గాంధీజీ మీద ఇంత భక్తిప్రపత్తులు ప్రకటించిన ఆర్ఎస్ఎస్‌ను గాంధీజీ హత్య పేరుతోనే ఎందుకు నిషేధించవలసి వచ్చిందన్న ప్రశ్న ఇక్కడ ఎవరికైనా రావచ్చు. దీనికి సమాధానంగా గురూజీ ఒక నిగూఢమైన సంగతి చెప్పారు. అది: 'కాంగ్రెస్ పాలన కొనసాగడానికి ఒక ప్రమాదంగా రూపొందగల శక్తిగా వారు


శ్రీగురూజీ

(ఆర్ఎస్ఎస్‌ను) పరిగణించిన దానిని అణచివేయడానికి గాంధీజీ హత్య ఒక చక్కని సాకుగా పనికి వచ్చింది అని నాటి రహస్య సమాచారశాఖ రహస్య నివేదిక పేర్కొన్నది. అదే నిజమైన కారణం. 1937 తర్వాతనే–అనగా కాంగ్రెస్ మొదటిసారిగా పదవిని స్వీకరించిన తర్వాతనే కాంగ్రెస్ సంఘాన్ని వ్యతిరేకించ ప్రారంభించడం గమనార్హం.' నాటి ఢిల్లీ ప్రాంత సంఘ ప్రచారక్ వసంతరావ్ ఓక్ రాసిన ఒక వ్యాసం కూడా సంచలనాత్మక ఘట్టాలతో నిండి ఉంటుంది. 2.3.1969, 'జాగృతి'(పే.4)లో అది ప్రచురించారు. ఈ వ్యాసం శీర్షిక–' 1946లో గాంధీజీ, శ్రీగురూజీ సమావేశం'. 1946లో గురూజీ మొదటిసారి గాంధీజీని ఢిల్లీలో కలుసుకున్నారు. ఘనశ్యామ్ బిర్లాయే తీసుకుని వెళ్లారు. తరువాత కూడా గాంధీజీతో గురూజీ సమావేశమయ్యారు. ఇందుకు సాక్షులు సాక్షాత్తు కృపలానీ, మౌలానా ఆజాద్. ఆర్ఎస్ఎస్ మీద వస్తున్న ఆరోపణల గురించి కూడా గాంధీజీ నిర్మొహమాటంగా గురూజీ వద్ద ప్రస్తావించిన సంగతీ, గురూజీ కూడా నిష్కర్షగా సమాధానాలు ఇచ్చినట్టూ ఈ వ్యాసం ద్వారా తెలుసుకోవచ్చు. ఆర్ఎస్ఎస్ ఆయుధాలు వాడుతూ ముస్లింలపై వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న సంగతి తనకు తెలిసిందని కిద్వాయి తనకు ఫిర్యాదు చేసినట్టు గాంధీజీ చెప్పారు. ఇది నిజం కాదని గురూజీ బదులిచ్చారు. కానీ కిద్వాయి నాతో అబద్ధాలు ఆడరు అని గాంధీజీ గట్టిగా చెప్పారు. ఇందుకు గురూజీ, 'కిద్వాయి మీతో అసత్యమాడక పోవచ్చు. ఆయనల్లా ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా అబద్ధమాడుతున్నారు' అన్నారు. ఆఖరికి ఖాండ్లా ఆయుధాల వ్యవహారం పేరుతో ప్రసిద్ధ మయినదంతా పోలీసుల పని అని ముజఫర్‌నగర్ న్యాయమూర్తి తేల్చారు. మరొక అంశం కూడా ఈ వ్యాసంలోనే ఉంది. 'పాకిస్తాన్‌కు రూ.55 కోట్లు యివ్వవలసిందిగా ప్రభుత్వం మీద వత్తిడి తేవటానికి ఆయన (గాంధీజీ) నిరశనవ్రతం పూనినప్పుడు, ఆర్ఎస్ఎస్ తరఫున లాలా హంసరాజ్ గుప్తా వారిని నిరశన వ్రతం మానవలసిందిగా కోరే విజ్ఞాపన పత్రంపై సంతకం చేశారు.' 3.2.1969 నాటి 'జాగృతి' సంచికలోనే మరొక వ్యాసం కూడా ప్రచురించారు. అది, 'సంఘ శిబిరంలో గాంధీజీ'. ఇది అప్పాజీ జోషి రాశారు. 1934లోనే వార్ధా జిల్లా స్థాయి సంఘ హేమంత శిబిరాన్ని గాంధీజీ సందర్శించినప్పటి విశేషాలే ఇందులో ఉన్నాయి.



ఆనాడు గాంధీజీ భగవాధ్వజా నికి ప్రణామం కూడా చేశారు. గురూజీ మరొక కీలక జ్ఞాపకాన్ని కూడా 3.2.1969 నాటి సంచికలో చదువుతాం. 'గాంధీజీ హత్య తర్వాత కాంగ్రెసు ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా దౌర్జన్యాన్ని ప్రేరేపించి నప్పుడు నేను సర్దార్ పటేల్‌ను కలిసి, ఇది సరయిన పద్ధతి కాదని చెప్పాను. అప్పుడు సర్దార్ పటేల్ అన్నారు– 'ఈ కిరాతక కృత్యంతో మీకెలాంటి సంబంధం లేదని నాకు తెలుసు. కాని– మిమ్ము నిందిస్తున్న పెద్దమనుష్యులు నన్నూ నిందిస్తున్నారు. తప్పు మరోచోట ఉంది అన్నారు'. ఈ సంచిక పటేల్ అంతరంగాన్ని ఆవిష్కరిస్తే, 'జాగృతి' 9.10.1949 సంచిక మరొక ముఖ్యమైన సంగతి వెల్లడించింది. దీని శీర్షిక,' సంఘం మతోన్మాద సంస్థ కాదని బాపూజీ ఏనాడో చెప్పారు'. పుణేలో జరిగిన ఒక కార్యక్రమంలో నాటి సర్ కార్యవాహ్ భయ్యాజీ దాణీ ఇచ్చిన ఉపన్యాసంలోని మాటలు ఇవి: 'ఒకప్పుడు డాక్టర్ అసఫాలీ సంఘాన్ని గురించి ఇది మత విద్వేషాన్ని రెచ్చగొట్టే సంస్థ అని వ్రాశారు. ఆ వ్యాసాన్ని చదివి సంఘం మతోన్మాదాన్ని రెచ్చగొట్టే సంస్థ కాదు. మహమ్మదీయుల పట్ల ద్వేషం రెచ్చగొట్టడం సంఘ కార్యక్రమం కాదు అని స్వయం ప్రత్యుత్తరమిచ్చారు'. ఆర్ఎస్ఎస్ మతోన్మాద సంస్థ కాదని గాంధీజీయే చెప్పారు. గాంధీజీ హత్యతో మీకు సంబంధం లేదని నాకూ తెలుసునంటూ సర్దార్ పటేల్ చెప్పారు. అయినా సంఘం మీద మతోన్మాద ముద్ర, గాంధీజీ హత్య నెపం పడడం అతి పెద్ద చారిత్రక వైచిత్రి.

సంస్థానాల సమస్య

'మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన క్షణాలు ఆనందమయమైనవి కావు...' అంటూ 'జాగృతి' 12.11.2018 సంచిక ముఖపత్ర కథనం ఆరంభించారు. వేయి సంవత్సరాల తరువాత జాతికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంలో ఆనందం వెల్లి విరియాలి. అలా జరగలేదు. కారణం, దేశ విభజన, సంస్థానాల సమస్య. గుజరాత్‌లో 'ది స్టాట్యూ ఆఫ్ యూనిటీ' పేరుతో సర్దార్ పటేల్ మహా ప్రతిమను నిలిపిన సందర్భంలో ప్రచురించిన ఆ వ్యాసం సంస్థానాల సమస్య గురించి పలు అంశాలు చెప్పింది. 'మాత్ ఈటెన్ పాకిస్తాన్' తనకు సమ్మతం కాదని జిన్నా తేల్చి చెప్పాడు. ఎట్టకేలకు విభజనకు అంగీకరింప చేసిన ఆఖరి గవర్నర్ జనరల్ మౌంట్ బాటన్ జూన్ 3, 1947 నాటి విభజన ప్రణాళికతో స్వదేశీ సంస్థానాలు వాటి భవిష్యత్తును అవే నిర్ణయించుకోవచ్చునని తేల్చాడు. మొత్తం 565 సంస్థానాలు. ఈ ఘోర చారిత్రక తప్పిదం నుంచి భారత్ సమగ్రతను కాపాడినవారు సర్దార్ పటేల్.



వి.పి. మేనన్

ఈ మహా కృషిలో పటేల్‌కు సహాయపడినవారు వాప్పాళ పంగుణ్ణి మేనన్. వైస్రాయ్ కార్యాలయంలో రాజకీయ సంస్కరణల విభాగం అధిపతి. అదే ముఖపత్ర కథనంలో 'మేనన్ చాణక్యం, పటేల్ చాకచక్యం' అన్న వ్యాసంలో ఆ వివరాలు ఉన్నాయి. నెహ్రూ మంత్రివర్గంలో హోంశాఖతో పాటు సంస్థానాల విలీన వ్యవహారాల శాఖ కూడా పటేల్ పరం కావడం జాతీయ సమైక్యతకు వరమైంది. 1947 ఆరంభానికే కొన్ని సంస్థానాలు (హిందూ సంస్థానాధీశులు కూడా) ఏర్పడబోయే పాకిస్తాన్‌లో చేరాలని బేరసారాలు మొదలుపెట్టాయి. అందులో జోధ్‌పూర్ ఒకటి. ఈ సంస్థానాధీశుడు హన్వంత్ సింగ్ పాకిస్తాన్‌లో విలీనం కాబోతున్నట్టు ప్రకటిం చాడు కూడా. మొదట రక్షణ, విదేశ వ్యవహారాలు, సమాచార వ్యవహారాలు వదలుకోమని సంస్థా నాలను కేంద్రం కోరింది. ఇవి వారి చేతిలో లేకుంటే సమాఖ్యకు లొంగినట్టే. పటేల్, మేనన్ కలసి ఆగస్ట్ 15, 1947 నాటికి సంస్థానాల విలీనం పనిని 99 శాతం పూర్తి చేశారు. ఆ ఒక్కటి కశ్మీర్ సమస్య. అది నెహ్రూ చేతికి వెళ్లింది. తిరువాన్కూర్, హైదరాబాద్, జునాగఢ్, భోపాల్, కశ్మీర్, పిప్లోడా సంస్థానాధీశులు మొదట మొండికేసి తరువాత విలీనం చేశారు. గ్వాలియర్, బరోడా, పటియాలా పటేల్ పిలుపుతో వెంటనే విలీనం చేశారు.

మేనన్ ఈ మొత్తం చరిత్రను 'ది స్టోరీ ఆఫ్ ది ఇంటిగ్రేషన్ ఆఫ్ ది ఇండియన్ స్టేట్స్' అన్న గ్రంథంలో పొందుపరిచారు. అందులో ఆయన చేసిన వ్యాఖ్యను ఈ వ్యాసంలో ఇచ్చారు. అది 'ఒక భౌగోళిక అస్తిత్వం కలిగిన దేశం భారత్. అయినప్పటికీ తన సుదీర్ఘచరిత్రలో ఏనాడూ రాజకీయ ఏకత్వం సాధించలేకపోయింది. కానీ ఈ రోజున కేంద్ర ప్రభుత్వం అనే సార్వభౌమాధికారం కలిగిన వ్యవస్థ కైలాస్ నుంచి కన్యాకుమారి వరకు, కథియవాడ్ నుంచి కామరూప వరకు ఈ దేశాన్ని పాలించగలుగుతున్నది.'

సంస్థానాల అంశం మీద 'జాగృతి' 1949 నుంచి ప్రత్యేక దృష్టి పెట్టింది. జాతీయ సమగ్రతకు బాసటగా నిలవడం బాధ్యతగా భావించింది. ఆ క్రమాన్ని ఒకసారి పరిశీలించాలి. 'మరికొన్ని సంస్థానాల విలీనం' (5.2.1949) అన్న వార్త ఇలా పేర్కొన్నది: 'బరోడా, కొల్హాపూర్ సంస్థానాలు రెండు భారతదేశంలో లీనమవుతాయని ఆయా సంస్థానాల అధిపతులు తెలియచేశారు. కొల్హాపూర్ మహారాజా సర్దార్ పటేల్‌తో మాట్లాడడానికి ఢిల్లీ వెళ్లారు. మార్చి ఒకటవ తారీఖున ఈ విలీనీకరణం జరుగవచ్చునని పలువురు భావిస్తున్నారు. కాశీ సంస్థానం కూడా భారత సమాఖ్యలో విలీనం కావచ్చునని రాజకీయ వర్గాల వారు ఊహిస్తున్నారు. సంస్థాన శాఖ సలహాదారుడు శ్రీ వి.పి. మేనన్ ఈ విషయమై కాశీరాజుతో సంప్రదించడానికి ఫిబ్రవరి ఆఖరులో కాశీ వెళతారట.

'విభజించు పాలించు నీతిలో ఇంగ్లీషు వారాడిన నాటకానికి దుష్పరిణామంగా దేశంలో వ్యాపించిన అనేక ఖండాలు (సంస్థానాలు) త్వరలో ఒకటి కావడం, భారతదేశంలో లీనం కావడం హర్షించదగ్గ విషయం. ప్రపంచ పరిస్థితులను సమీక్షాదృష్టితో ఉంచుకొని యావద్దేశాన్ని ఒకే భూమిగా చేసి ఒకే సర్వసమ్మత శాసనం కిందకి తెచ్చి కట్టుబాట్లతో తీర్చిదిద్దవలసిన సమయం ఇది.' అని ఆ సందర్భంలో 'జాగృతి' వ్యాఖ్యానించింది.

తిరువాంకూర్ సంస్థానంలో తమిళ జనాభా ఎక్కువగా ఉన్న జిల్లాలను వేరుచేసి భారత సమాఖ్యలో చేర్చవలసిందిగా కోరుతూ ఏప్రిల్ పదవ తేదీ నుంచి అక్కడి తమిళ కాంగ్రెస్ కార్యవర్గం సత్యాగ్రహం ఆరంభించడానికి నిశ్చయించిన సమాచారాన్ని (5.2.1949) ప్రచురించింది. భోపాల్ నవాబు తన సంస్థానాన్ని భారత సమాఖ్యలో విలీనం చేయడానికి జాప్యం చేశాడు. ఇదే అంశాన్ని 9.3.1949 నాటి 'జాగృతి'లో పతాక శీర్షికగా వెలువరించారు.

స్వతంత్ర భారతదేశానికి సవాలు విసిరిన మూడు స్వదేశీ సంస్థానాలలో జునాగఢ్ (గుజరాత్) ఒకటి. ఈ సంస్థానం విలీనం గాథను 15.8.1962 నాటి 'జాగృతి'లో 'ఆగష్టు 15 సంస్మరణ' కింద 'సర్దార్ పటేల్ సారథ్యంలో జునాగఢ్ విలీనీకరణ' శీర్షికతో ప్రచురించారు. 'మా స్వాతంత్ర్య సమస్యను



M/s. SHIVA BALAJI CONSTRUCTIONS

Special Class Contractors



K.Y.Gangaram
Cell: 9948634044



K.Gangadhar
Cell: 9912272211



K.Ramesh
Cell: 9440741851

Specialist in Asphaltic Roads & B.T.Roads with Batch Mix Plant
& Hot Mix Plant in NHAI, R&B, PR, Munciple Roads & Irrigation Projects.

H.NO.4-18-92, OLD N.G.O'S COLONY, NIZAMABAD.


సప్త సముద్రాలకావల పరిష్కరించనవసరం లేదు' అన్న పటేల్ ఘన గంభీరవాణిని ఉప శీర్షికగా ఉంచారు. 3,337 చదరపు మైళ్లతో, ఏడు లక్షల జనాభా ఉన్న సంస్థానమిది. ఈ సంస్థానానికి పేరు తీసుకువచ్చినదే సోమనాథ్ మందిరం. మరొకటి ప్రభాసతీర్థం. కృష్ణుడు భౌతికదేహాన్ని చాలించిన ప్రాంతంగా ప్రసిద్ధి. సర్ మహావత్‌ఖాన్ రసూల్ ఖాన్‌జీ దీనికి నవాబు. 1947 నాటి దివాన్ పేరు భుట్టో. కరాచీ నుంచి వచ్చిన ముస్లింలీగ్ నాయకుడు. ఇతని ప్రబోధాలే నవాబును ప్రభావితం చేశాయి. దీనికి తోడు పాకిస్తాన్ స్థాపకుడు మహమ్మదలీ జిన్నాతో లావాదేవీలు మొదలుపెట్టాడు.

హిందుస్థాన్‌లో విలీనానికి అంగీకరిస్తూ సంతకాలు చేసి పంపవలసిన పత్రాలు చేరవలసిన ఆఖరి తేదీ ఆగష్టు 14. రెండు రోజుల ముందు 12వ తేదీన సంస్థానాల వ్యవహారాల సలహాదారు వీపీ మేనన్ పంపిన తాఖీదుకు భుట్టోయే సమాధానం ఇచ్చాడు. చివరికి ఆగష్టు 15న అకస్మాత్తుగా జునాగఢ్ పాకిస్తాన్‌లో కలవడానికి నిశ్చయించిందన్న ప్రకటన వెలువడింది.

ఆగష్టు 15వ తేదీ హడావిడిలో ఉన్న భారత నేతలకు ఈ సంగతి ఆగష్టు 17న పత్రికల ద్వారానే తెలిసింది. కానీ జునాగఢ్‌ను విలీనం చేసుకుంటున్నట్టు అంతవరకు పాకిస్తాన్ ప్రకటించలేదు. ఇదే అవకాశంగా జునాగఢ్ జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని పాకిస్తాన్‌ను పటేల్ హెచ్చరించి, తొలి పావు కదిపారు. అంతే కాకుండా మౌంట్‌బాటన్ సహాయకుడు లార్డు ఇస్మే కరాచీ వెళుతుంటే ఆయన ద్వారా కూడా తంతి పంపారు పటేల్. అప్పుడు జిన్నా స్పందన వచ్చింది. ఆ తంతి మీద ప్రధాని నెహ్రూ సంతకం లేదని, కాబట్టి స్వీకరించనని, జునాగఢ్ మీద పట్టువట్టడం నెహ్రూకు ఇష్టం లేదని, ఈ సంగతి ఆగష్టు 13న నెహ్రూ ప్రకటించారని జిన్నా వ్యాఖ్యానించాడు. పైగా ఈ విషయంలో నెహ్రూ, పటేల్ మధ్య విభేదాలు వచ్చాయని ఇస్మే తెలియచేశాడని కూడా జిన్నా బయటపెట్టాడు. కానీ ఇస్మే దీనిని ఖండించాడు (ఈ ఖండనమండనలు ఎలా ఉన్నా విలీనాల విషయంలో వారి మధ్య విభేదాలు రహస్యం కాదు. పటేల్ కుమార్తె మణిబెన్ పటేల్ 'సర్దార్ పటేల్: ది డైరీ ఆఫ్ మణిబెన్ పటేల్' పుస్తకంలో ఆ వాస్తవం నమోదు చేశారు'–'జాగృతి' 12.11.2018). అదే సమయంలో భారత్‌లో విలీనం కావాలంటూ సంస్థానంలో అల్లర్లు మొదలైనాయి. చివరికి పటేల్ సైనిక ముట్టడికి నెహ్రూ, మౌంట్‌బాటన్‌ల అనుమతి పొందాడు. అయినా ఆఖరియత్నంగా మళ్లీ వీపీ మేనన్ వెళ్లారు. సఫలం కాలేదు. ధేబర్, బల్వంత్ రాయ్ మెహతా, నమాల్‌దాస్ గాంధీ, రసిక్‌లాల్ పరీఖ్ వంటి ముఖ్యులు ఎలాంటి త్యాగాలు చేసైనా జునాగఢ్‌ను రక్షించాలని పట్టుపట్టారు. ఇంతలో జునాగఢ్‌లోనే స్వయం ప్రతివత్తితో ఉన్న బావరియావాడ్, మంగ్రోల్ హిందూస్తాన్‌లో విలీనం అవుతున్నట్టు ప్రకటించాయి.

అక్టోబర్ 16న లాహోర్ వెళ్లి వచ్చిన మౌంట్‌బాటన్ నెహ్రూ, పటేల్‌తో మంతనాలు జరిపాడు. ప్రజాభిప్రాయం సేకరించాలని, ఇందుకు పాకిస్తాన్ ప్రధాని లియాఖత్ అలీ కూడా సుముఖుడేనని అన్నాడు. పటేల్ చిరునవ్వు నవ్వి ఊరుకున్నారు. అక్టోబర్ 21న బావరియావాడ్, మంగ్రోల్‌లు స్వాధీనం చేసుకోవాలని భారత్ నిర్ణయించింది. అప్పుడు కూడా సైన్యం కాకుండా, రిజర్వు పోలీసులతో పని జరిపించమన్నాడు మౌంట్‌బాటన్. మరి సైన్యం ఏం చేస్తుంది ? అన్నది పటేల్ ప్రశ్న.

దీనితో నవాబు అక్కడికి సైన్యాన్ని పంపి హింసాకాండ సృష్టించాడు. ఇదే అదనుగా ఆ సైన్యాలను వెనక్కి పిలవాలని, లేదంటే చర్య తప్పదని ప్రకటించారు పటేల్. ఇందుకు పాక్ అభ్యంతరం వ్యక్తం చేసింది. యుద్ధం వరకు వెళతానని ప్రకటించింది. ఇంతలో అనూహ్యంగా మౌంట్‌బాటన్ కలగచేసుకుని యుద్ధం వద్దంటూనే, సమస్యను ఐక్య రాజ్యసమితికి నివేదించాలని సూచించాడు. ఆ సందర్భంలోనే పటేల్ 'ఇది మా ప్రజల స్వతంత్ర ప్రతిపత్తికి, సుఖజీవనానికి సంబంధించిన సమస్య. దీన్ని సప్త సముద్రాలు దాటిపోయి పరిష్కరించవలసిన అగత్యం మాకు లేదు' అని ప్రకటించారు.




పటేల్

అలా మరొక కశ్మీర్ సమస్య తలెత్తకుండా పటేల్ చేశారు. అక్టోబర్ 4న కథియవాడ్‌లో ఉన్న భారత సైన్యానికి ఆజ్ఞలు జారీ అయినాయి. అక్టోబర్ 16న లాహోర్ వెళ్లి వచ్చిన మౌంట్‌బాటన్ నెహ్రూ, పటేల్‌తో మంతనాలు జరిపాడు. ప్రజాభిప్రాయం సేకరించాలని, ఇందుకు పాకిస్తాన్ ప్రధాని లియాఖత్ అలీ కూడా సుముఖుడేనని అన్నాడు. పటేల్ చిరునవ్వు నవ్వి ఊరుకున్నారు.

అక్టోబర్ 21న బావరియావాడ్, మంగ్రోల్‌లు స్వాధీనం చేసుకోవాలని భారత్ నిర్ణయించింది. అప్పుడు కూడా సైన్యం కాకుండా, రిజర్వు పోలీసులతో పని జరిపించమన్నాడు మౌంట్‌బాటన్. మరి సైన్యం ఏం చేస్తుంది? అన్నది పటేల్ ప్రశ్న. ఇంతలో అక్కడ ఉద్యమం తీవ్రమైంది. వ్యాపారులు పన్నులు కట్టడానికి నిరాకరించారు. ఇక ఆటలు సాగవని అందినంత సంపద పట్టుకుని నవాబు రహస్యంగా విమానంలో పాకిస్తాన్ పారిపోయాడు. అయినా దివాన్ భుట్టో పాకిస్తాన్ సాయం కోరాడు. కానీ ప్రధాని లియాఖత్ నిస్సహాయత ప్రకటించాడు. తరువాత బ్రిగేడియర్ గురుదయాళ్ సింగ్‌ను సంస్థానం వ్యవహారాల నిర్వహణకు నియమించారు. ఇక్కడ కూడా మౌంట్‌బాటన్ అడ్డు పడ్డాడు. కానీ సాగలేదు. నవంబర్ 13న జునాగఢ్ వెళ్లిన పటేల్‌కు ఘనస్వాగతం లభించింది.

స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా పరాయి పాలకుల నుంచి వచ్చిన సమస్యలు సమసిపోలేదు. రాష్ట్రాల పునర్విభజన విధానం కొత్త కోణాలను చూడవలసి వస్తున్నది. పాకిస్తాన్‌తో సమస్య తీవ్రమౌతున్నదే తప్ప పరిష్కారం కావడం లేదు. 1947 నాటి హిందూ శరణార్థులకు తరువాతి పరిణామాలు కొత్త శరణార్థులను జత చేశాయి. కానీ గతంలో జరిగిన తప్పిదాలను నివారించే పని ఇప్పటి ప్రభుత్వం చేపట్టడం కొంతమేలు.

– 'జాగృతి' డెస్క్


IndianOil
SERVO
WORLD-CLASS LUBRICANTS
THE SCIENCE OF EXTREME
ENGINEERED
FOR EXCELLENCE
Caring for Your Bike's Heart
SERVO HYPERSPORT F5
SERVO
HYPERSPORT F5
1L
FULLY SYNTHETIC
ENGINE OIL



ప్రథమ స్వయంసేవకుడు

- హిందూ సంఘటన డాక్టర్‌జీ ధ్యేయం
- నాటి బీజం... నేటి మహావృక్షం రా.స్వ.సంఘ
- వ్యక్తి పూజ కన్నా తత్వపూజ మిన్న



'దేశభక్తి అంటే-మనం ఏ భూమిలో ఏ సమాజంలో జన్మించామో, ఆ భూమి యెడ, ఆ సమాజం యెడ మన మమత, ఆత్మీయతలు. దేశభక్తి అంటే- మన సమాజం ద్వారా ఉద్భవిల్లి వికసించిన జీవన మూల్యాల యెడ అత్యున్నతమైన నిష్ఠ. దేశభక్తి అంటే- మన సమాజ ఔన్నత్యం కోసం, వికాసం కోసం సర్వస్వం సమర్పించేందుకు ప్రేరణ ఇచ్చే శక్తి...' జాగృతి, 21.4.1969 సంచికలో ఈ వాక్యాలు కనిపిస్తాయి. ఇవి రాష్ట్రీయ స్వయంసేవక సంఘం (ఆర్ఎస్ఎస్) వ్యవస్థాపకులు పరమ పూజనీయ డాక్టర్ కేశవరావ్ బలిరామ్ హెడ్గెవార్ వివిధ సందర్భాలలో వెల్లడించిన అమూల్య అభిప్రాయాలు. డాక్టర్‌జీ (ఏప్రిల్ 1,1889-జూన్ 21, 1940) అని అంతా సగౌరవంగా పిలుచుకునే హెడ్గెవార్ దేశానికి స్వాతంత్ర్యం రావడానికి ఏడేళ్ల ముందే పరమపదించారు. దేశభక్తి అనే భావన ఆ మహనీయుడి అనుచరులదేనన్నంతగా, ఆయన స్థాపించిన సంస్థదే అన్నంతగా నేడు ప్రజాభిప్రాయం స్థిరపడింది. ఈ ఉల్లేఖనలన్నీ డాక్టర్‌జీ తన సమకాలీన సమాజ ధోరణిని మథించిన తరువాత చేసినవే. సంఘం ఆవిర్భవించిన 1925 సంవత్సరం నాటికి భారత స్వాతంత్ర్య పోరాటంలో పైన చెప్పిన ఉల్లేఖనలలో వ్యక్తమయ్యే భావన లేదా? నాటి యోధానుయోధులు దీనిని విస్మరించారని చెప్పగలమా? అలా చెప్పకపోయినా, ఉండవలసిన విధంగా అయితే ఆ భావన, చోదకశక్తి లేవు. స్వాతంత్ర్యోద్యమం సాగవలసిన పంథా అది కాదనే డాక్టర్‌జీ గట్టిగా అభిప్రాయపడ్డారు.

పరాయి పాలకులతో ఈ జాతి ఎందుకు పోరాడవలసి వచ్చింది? స్వాతంత్ర్యం కోసం. శతాబ్దాలుగా దూరంగా ఉన్న ఆ స్వాతంత్ర్య సాధనకు పునాది ఏది? స్వతంత్ర భారత ప్రభుత్వానికి దిశానిర్దేశం ఎక్కడ నుంచి రావాలి? ఈ మూడు చింతనల మధ్య, కార్యాచరణ మధ్య మన గతం, అదిచ్చే స్ఫూర్తి ఎలాంటి పాత్ర నిర్వహించాలి? గుప్పెడు మహనీయులే అయినా వీటి గురించి ఆలోచించిన, ప్రశ్నించుకున్న ఒక పరంపర స్వరాజ్య సమరంలో ఉన్నది. అందులో అగ్రగణ్యులు డాక్టర్‌జీ.


ప్రథమ స్వయంసేవకుడు

డాక్టర్‌జీ యుగద్రష్ట. ఆర్ఎస్ఎస్ స్థాపించడం వెనుక ఆయన ధ్యేయం ఒక్కటే-హిందూ సంఘటన. హిందూత్వమే రాష్ట్రీయత లేదా జాతీయత. స్వరాజ్య సమరం, ఆపై స్వతంత్ర ప్రభుత్వం అలాంటి జాతీయత పునాదిగా నిర్మాణం కావాలి. ఈ సమాజానికి ప్రవాహశీలత మనదైన జాతీయతతోనే సాధ్యం. ఈ చరిత్రాత్మక వాస్తవం మహనీయులైన నాటి స్వాతంత్ర్య సమరయోధులంతా అంగీకరించినదే కూడా. కానీ అదంతా మాటల వరకే. ఉపన్యాసాలు, వ్యాసాలు, తీర్మానాలకే పరిమితం. హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం అంటే ఆచరణలో ఏమిటో, ఎలాగో వారికి అంతుపట్టలేదని చరిత్ర గమనం చెబుతుంది. హిందూ సమాజానికి పొంచి ఉన్న ప్రమాదాలు లేదా చరిత్ర నుంచి వారసత్వంగా వస్తున్న ఉపద్రవాల గురించి ఆ మహనీయులు- మదన్‌మోహన్ మాలవీయ, స్వామీ శ్రద్ధానంద, లాలా లాజ్‌పతిరాయ్, డాక్టర్ బాలకృష్ణ మూంజే, దేశబంధు చిత్తరంజన్‌దాస్ వంటి ఎందరో... ఊహించలేదు. గదర్‌వీరుడు లాలా హరదయాళ్ వంటి కార్యశీలి హిందూ సమాజ సంఘటన మాత్రమే శరణ్యమని అంగీకరిస్తూనే కార్యాచరణ జోలికి వెళ్లలేదు. వారి దృష్టి శాంతి సంఘాల దగ్గరే ఆగిపోయింది. వీటి గురించి బాబాసాహెబ్ అంబేడ్కర్ ఏమన్నారు? 'ఈ సమైక్యతా సంఘాలలో ఆకర్షణీయమైన తీర్మానాలు మాత్రమే ఆమోదించేవారు. వాటి వెల్లడి, ఉల్లంఘన ఏకకాలంలో జరుగుతూ ఉండేది.' పైగా ఈ సంఘాలు ముస్లిములు ఆక్రమణ ప్రవృత్తిని ప్రదర్శిస్తున్నకాలంలో వెలిసినవేనని మరచిపోరాదు. నరిగ్గా ఇక్కడే డాక్టర్‌జీ సమ్యక్ దృష్టితో వ్యవహరించారు.


పైన చెప్పుకున్న శాంతి సంఘాల పనితీరు కాస్త



వి. భాగయ్య
అఖిల భారత కార్యకారిణి సదస్యులు,
ఆర్ఎస్ఎస్


Happy Diwali
Dr. K. Mallikarjuna Reddy
Dr K Shiva Prasad Reddy
MS(General Surgery)
Dr Srija MBBS,DGO
Adarsha Hospital
Bhainsa Dist . Nirmal
Dr Raghunadan Reddy D Ortho
DNB Fellow in joint Replacement Surgery
Dr Nalini MD (Anaesthesia (Osm)
Vijaya Hospital, Nirmal
VIJAYA HOSPITAL
Beside Thirumala Theatre, NIRMAL Dist

అర్థం కావాలంటే జాగృతి, 9.6.1969 సంచికలో నా. హ. పాల్కర్ వ్యాసం చూడాలి. 'హిందూ-ముస్లిం సమైక్యత నినాదం విచ్చిపోనారంభించింది. సర్వత్రా హిందూ నాయకులకు పరిస్థితిని పునఃపరిశీలన చేయడం తప్పనసరి అయింది. అమేఠీ, సంభల్, గుల్బర్గా, కోహట్ ఇత్యాది ప్రదేశాలలో ముస్లింలు తమ అత్యాచారాల ద్వారా మానవత్వాన్ని శాంతిని మంటగలిపేరు. 1924, నవంబర్ 9,10 తేదీలలో కోహట్ అల్లర్లలో 155 మంది మరణించారు. సుమారు 9 లక్షల రూపాయల ఆస్తి నష్టమయింది... శ్రీమతి సరోజినీ నాయుడు గాంధీజీకి ఒక లేఖ వ్రాస్తూ 'శాంతి ప్రవచనాలు ఇక చాలు' అని ఆవేదన వ్యక్తపరిచింది. గాంధీజీ కూడా బాధపడ్డారు. ఆయన ఢిల్లీలో మౌలానా మహమ్మద్ అలీ ఇంటిలో డా. అన్సారీ శ్రీ అబ్దుల్ రహమాన్ల ఆధ్వర్యంలో 21 రోజుల ఉపవాసం చేస్తానని ప్రకటించారు. ఉపవాసం ఫలితంగా మళ్లీ ముస్లింలు సమైక్య నినాదాలు చేశారు. ఫలితంగా శాంతి సంఘాలు స్థాపించబడ్డాయి'. వీటి గురించే అంబేడ్కర్ ఆ విధంగా వ్యాఖ్యానించారు. అంతా ఉపశమన చర్యలే తప్ప, రుగ్మత నివారణకు ప్రయత్నమే లేదు. 1906లో ముస్లింలీగ్ స్థాపించిన కాలం నుంచి వ్యవస్థీకృతమైన ఈ ధోరణి హిందూ సమాజానికి మానని గాయం చేసింది. సంఘటితంగా ఉన్న ఇతర మతాల వారు జరుపుతున్న దాడులను అసంఘటిత హిందూ సమాజం ఎదుర్కొనడం సాధ్యం కాదనే ఆ కాలంలో నాయకులంతా అభిప్రాయపడిన సంగతి ఈ వ్యాసంలో రచయిత పేర్కొన్నారు. అదే డాక్టర్‌జీని కొత్త ఆలోచన వైపు నడిపించింది.



గతం నేర్పినపాఠం, సమకాలీన సమాజం ప్రవృత్తి, ఈ దేశ భవిష్యత్తు – ఈ మూడు విషయాలను దృష్టిలో ఉంచుకుని డాక్టర్‌జీ లోతైన చింతనతో కొత్త సంస్థ నిర్మాణం అవసరమని యోచించారు. అదే ఆర్ఎస్ఎస్. ఈ విషయాన్నే జాగృతి, 22.3.1993 సంచికకు రాసిన వ్యాసంలో (నవజీవన నిర్మాత డాక్టర్ హెడ్గెవార్) భండారు సదాశివరావు అద్భుతంగా ఆవిష్కరించారు. 'ఒక విధంగా డాక్టర్‌జీకి అనాటి నాయకత్వం మీదనే పూర్తి విశ్వాసం పోయింది. వారెంత గొప్పవారైనా, అనాటి (వారి) ప్రయత్నాల వల్ల కొన్ని తాత్కాలిక ప్రయోజనాలు లభించడానికి అవకాశం ఉండినా, అది ఒక సశక్తమైన ఆత్మ నిర్భరమైన సమాజాన్ని నిర్మించడానికీ, ప్రతీ రంగంలో స్వాత్మనిష్ఠంగా స్పందించగల ప్రజల నిర్మాణానికీ ఏ మాత్రం లాభం చేకూర్చదని ఆయన నిర్ణయించుకున్నారు. అందుకే ఆయన స్వీకరించిన కార్యధోరణి కూడా అనాటి ఉద్యమాల ధోరణులకు పూర్తిగా భిన్నమై విలక్షణంగా కన్పించేది...

'అందుకే ఆయన తాత్వికంగా 7వ శతాబ్దం నుండి 1925 వరకు సాగిన ఈ దేశపు యాజమాన్య కల్పనను నిరాకరించి ఈ దేశం హిందూదేశం, హిందువుల దేశం, ఇది హిందూరాష్ట్రం (హిందూ దేశం) అని ప్రకటించారు.'

వందల ఏళ్ల బానిసత్వం హిందువును ఏ స్థితికి జార్చిందో డాక్టర్‌జీ నిశితంగానే గమనించారు. అందులో నైతిక పతనమూ ఉంది. 'పరమ పూజనీయ డాక్టర్ హెడ్గేవార్: జీవిత సందేశం' అన్న వ్యాసంలో (జాగృతి, 29.3.1965) గురూజీ ఈ అంశాన్ని చర్చించారు. 'క్షుద్ర స్వార్థ పరాయణత్వములో జీవితములు గడుపుకోవడం' జాతి పతనకారణాలలో ఒకటి.

1925లో విజయదశమికి డాక్టర్‌జీ హిందూ సంఘటనా యజ్ఞం ఆరంభించారు. ఇందుకు కొందరు అవరోధాలు కలిగించారు. వర్గతత్వం ఆపాదించారు. త్రేతాయుగం నాటి సంస్థ అని ఎద్దేవా చేశారు. కొద్దిమంది పిల్లలతో డాక్టర్‌జీ తన మహదాశయానికి అంకురార్పణ చేయడం




చాలామందికి పిల్లచేష్టగా కనిపించినా దాని ప్రభావం తరువాతనే కనిపించింది. ఈ అంశాన్ని తనదైన విశిష్ట శైలిలో ఏకనాథ్ రానడే రాసిన వ్యాసం (జాగృతి, 25.3.1955/ 'ప్రప్రథమ స్వయంసేవకుడు') వివరించింది. 'శ్రీరామకృష్ణ పరమహంస పవిత్రమైన జీవనయాత్ర సాగిస్తున్నారు. ఆధ్యాత్మిక విలువలకు తమ సర్వస్వాన్నీ అర్పించుకున్న మహనీయుల బృందాన్ని వారు తమ అమృత ప్రవచనాల వల్ల ఉత్తేజపరస్తున్నప్పుడు వారిని గురించి తెలుసు కోవాలని ఎవరైనా శ్రద్ధ వహించారా? కొన్ని ఏళ్ల తర్వాత మాత్రమే, చికాగోలో జరిగిన బ్రహ్మాండమైన సభలో ఒక కాషాయాంబరధారి కొన్ని శక్తిమంతమైన మాటలు చెప్పిన తర్వాతనే ప్రపంచం అతని గురుదేవుల జీవితం ఎడ ఆసక్తిని చూపడం మొదలుపెట్టింది. శంకరాచార్యుల విషయమూ ఇంతే' అన్నారు రానడే. ఆర్ఎస్ఎస్ మహాశక్తిగా ఆవిర్భవించిన తరువాత డాక్టర్‌జీ ఎవరన్న ప్రశ్న వచ్చింది. గమనించినవారికి దృగ్గోచరమైనది ఒక్కటే–స్వాతంత్ర్యోద్యమంలో, సంఘ సంస్కరణోద్యమంలో తాము ప్రవచించిన సూత్రాలను తామే ఉల్లంఘించిన పెద్దల మాదిరిగా కాకుండా, భగవాధ్వజమే గురువుగా, తానూ ఒక అంతేవాసిగా డాక్టర్‌జీ కనిపించారు. అందుకే ఈ వ్యాసానికి రానడే 'ప్రప్రథమ స్వయంసేవకుడు' అని పేరు పెట్టారు. ఇదొక గొప్ప సంప్రదాయానికి నాంది వాచకమైంది.

ధ్యేయానికి తగ్గట్టు జీవించిన మనీషి

డాక్టర్‌జీ దివంగతులై 83 సంవత్సరాలు గడిచాయి. సంఘం ఎంతో విస్తరించింది. విస్తరిస్తూనే ఉంది. కారణం డాక్టర్‌జీ వ్యక్తిపూజకు అవకాశం ఇవ్వలేదు. తత్వపూజనే నమ్మేలా చేశారు. ధ్యేయం కోసం సమర్పించుకున్న జీవితమే సంఘ నిర్మాణానికి కేంద్ర బిందువు. లోపాలు గ్రహించిన తర్వాత కూడా హిందూ సమాజాన్ని ఆయన విమర్శించలేదు. తన సమాజాన్ని ప్రేమిస్తూనే, పనిచేస్తూనే గడిపారు. హిందూ సమాజ సంఘటన ప్రధానం కాబట్టి అందుకు ప్రతిబంధకంగా కనిపించిన తన స్వభావాన్ని కూడా మార్చుకున్నారు. ఇతరులలోని చిన్నపాటి మంచిని సైతం పెద్దగా గౌరవించారు. వ్యక్తిలోని లోపాలను కడుపులోనే దాచుకుని వారిలో మంచి మార్పు తేవడానికే ప్రయత్నించారు. విజయం సాధించారు కూడా. ఆనాడు వైద్యవిద్యను అభ్యసించినా 8, 9,10వ తరగతి చదివే బాలురతో కలసి ఆడారు. వారందరినీ తీర్చిదిద్దారు. వారు ఎదిగారు. సంఘటనా కార్యాన్ని దేశమంతా విస్తరింపచేశారు. జాతీయ జీవనంలో మహత్తర విజయాలు సాధించారు. మూడో సర్‌సంఘచాలక్ పూజనీయ బాలా సాహెబ్ దేవరస్, వివేకానంద శిలాస్మారక నిర్మాత ఏకనాథ్ రానడే, రామ జన్మభూమి మహోద్యమ సూత్రధారి మోరోపంత్ పింగళే వంటి ఎందరో శాఖలలో డాక్టర్‌జీ నిర్మించిన మహనీయులు.


ప్రవాహశీలత కోసమే

'తమ నాయకుని అడుగుజాడలను అనుసరించడం మాత్రమే నిజమైన అనుయాయుల లక్షణం కాదని పూజ్య డాక్టర్‌జీ చెపుతూ ఉండేవారు. లోకమాన్య తిలక్ అనుచరులమని చెప్పుకొంటూ, ఆయన చనిపోయిన తర్వాత నిరుత్సాహులు, నిష్క్రియులు అయిన పెద్దలను పేర్కొంటూ, నాయకుని మరణంతో ఆయన అడుగుజాడలు కూడా లుప్తమై పోయినప్పుడే అనుచరుల అనుచరత్వం ఎంతటిదో వెల్లడవుతుందని డాక్టర్‌జీ చెప్పేవారు. నాయకుని ఆలోచనల నుండి స్ఫూర్తి పొంది, ఆయన అంతిమ పదచిహ్నాల తర్వాత కూడా నిర్దేశించుకున్న తమ ధ్యేయం వైపు పయనించడమే నిజమైన అనుయాయుల లక్షణంగా వారు (డాక్టర్‌జీ)



పరిగణించేవారు'. పూజ్య డాక్టర్‌జీ పరమపదించిన దాదాపు 22 సంవత్సరాల తరువాత ఏకనాథ్ రానడే, 'సంఘ దివ్య గురుత్వాకర్షణ ద్వారా సాత్విక మహాశక్తి నిర్మాణం' అన్న శీర్షికతో వెలువరించిన వ్యాసంలోని (జాగృతి ప్రత్యేక సంచిక, 5.4.1962) పంక్తులివి. మరొక రెండేళ్లలోనే నూరేళ్ల చరిత్రాత్మక సందర్భాన్ని చూడబోతున్న ఆర్ఎస్ఎస్ అప్రతిహత ప్రస్థానాన్ని పరిశీలించిన వారందరికీ రానడే వ్యాఖ్యలోని వాస్తవికత వెంటనే బోధపడుతుంది. నాయకుడి ప్రయాణం ఆగి పోయినచోట నుంచి అనుచరుడి అడుగులు కొనసాగాలి. ఇదే ఆర్ఎస్ఎస్ మనుగడకు డాక్టర్‌జీ నిర్దేశించిన సూత్రం. నాయకుడూ, అనుచరుడూ ఏకకాలంలో ప్రయాణం నిలిపివేస్తే సంస్థ లేదా ఒక సిద్ధాంతానికి అవే ఆఖరి క్షణాలవుతాయి.

తన ధ్యేయం, సంకల్పం పట్ల డాక్టర్‌జీకి పూర్తి విశ్వాసం ఉంది. వాటి కోసం చూపిన ఏకాగ్రత నిరుపమానమైనది. అదంతా చరిత్ర పాఠాల సారాంశం. సమకాలీన సమాజంలో ఖిలాఫత్ ఉద్యమం భారతీయతకు చేసిన చేటు ఆయనను కదిలించింది. 10.3.1969, జాగృతి సంపాదకీయం 'యుగద్రష్ట' ఆ వాస్తవాన్ని ఇలా వ్యాఖ్యానించింది: 'డాక్టర్‌జీ ఒక మహాద్రష్ట. వర్తమాన పరిస్థితులను సమీక్షించి, వాటివల్ల అనంతర కాలంలో ఎట్టి పరిణామాలు కలుగనున్నవో స్పష్టంగా దర్శించి తదనుగుణంగా తన భావి కార్యాన్ని తీర్చిదిద్దుకున్న దూరదర్శి. క్రియాశీలి. 1918-25ల మధ్య దేశ పరిస్థితిని గురించి ఆయన చేసిన విశ్లేషణ, తీసుకున్న నిర్ణయాన్ని తెలుసుకున్నప్పుడు ఈ నత్యం గోచరిస్తుంది'. ఖిలాఫత్ ఉద్యమం పేరుతో మోప్లాలు జరిపిన హత్యాకాండను ఇప్పటికీ మేధావులు దాచి పెడుతున్నారు. నాటి హత్యాకాండ తీవ్రతను తెలిపే కొన్ని వివరాలు ఇదే సంపాదకీయంలో కనిపిస్తాయి. 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ ప్రకటించిన నివేదిక ప్రకారం ఆ దారుణకాండలో 1500మంది హిందువులు హత్య చేయబడ్డారు. 20 వేల మంది హిందువులు బలాత్కారంగా మతం మార్చబడ్డారు. రూ.3 కోట్ల ఆస్తి నష్టం జరిగింది. కాంగ్రెస్ నాయకత్వం ఈ వాస్తవాలను గుర్తించ నిరాకరించింది'. ఇది ఇంత పెద్ద గాయాల హిందూ చరిత్రలో కనిపించే చిన్న ఉదంతమేననాలి. అయినా భావి భారతదేశం మీద దీని జాడను, ప్రమాదాన్ని డాక్టర్‌జీ వెంటనే గుర్తించారు. నాటి కాంగ్రెస్ పెద్దలు తీసుకున్న ఇంకొన్ని నిర్ణయాలు ఎంత ఆత్మహత్యా సదృశమో కూడా ఈ సంపాదకీయ వ్యాఖ్యలో తెలుసుకోవచ్చు. 'హిందూస్థాన్ పతనం ముస్లింల



యాదవ్‌రావు జోషి

వల్లనో, ఆంగ్లేయులతోనో జరగలేదు. హిందూ సమాజంలోనే రాష్ట్రీయ భావన లోపించడంవల్ల, హిందువులలో సాంస్కృతిక స్పృహ లోపించినందునే ఆ దుస్థితి ఏర్పడిందన్నదే డాక్టర్‌జీ అంతిమంగా కనుగొన్న సత్యం. ఆత్మవిస్మృతితోనే హిందూ సమాజం అనంఘటితమైంది. స్వతంత్రం కోల్పోయింది. ఫలితం– వందలాది సంవత్సరాలు విదేశీయుల పాశవికశక్తికి పాదాక్రాంతం కావడం. బానిసత్వంలో మగ్గిపోవడం. దీని నుంచి విముక్తికి తొలి అడుగుగా 'నా భయ దేత కా హూ కో నా భయ జానత ఆప్' అన్న నానుడినే (ఎవరినీ భయ పెట్టవద్దు. ఎవరికీ భయపడవద్దు) ఆయన విశ్వసించారు' (రానడే/జాగృతి, 5.4.1962). వేయి సంవత్సరాల బానిసత్వంలో ఆత్మ విస్మృతికి లోనైనప్పటికీ హిందువు ఇలా చెప్పినంతనే అలా కార్యశీలి అయిపోతాడని డాక్టర్‌జీ అనుకోలేదు. అందుకే నిత్య శాఖా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. 1940లో వారు కన్నుమూసే నాటికే తన కృషి ఫలితాన్ని చూసుకుని ఆయన సంతృప్తిగానే ఈ లోకాన్ని విడిచివెళ్లారు.

స్వరాజ్య సమరంలో అజ్ఞాతయోధుడు

ఆర్ఎస్ఎస్ మీద, డాక్టర్‌జీ మీద చిరకాలంగా కొందరు చేస్తున్న విమర్శ, స్వాతంత్ర్య పోరాటంతో వారికి సంబంధం లేదు. ఇది నిజమా? కానేకాదు. 'సంఘ స్థాపనకు పూర్వం పూజ్య డాక్టర్‌జీ' (జాగృతి, 27.11.1949) పేరుతో వెలువరించిన వ్యాసం అనేక విషయాలు వెల్లడిస్తున్నది. డాక్టర్‌జీతో తన అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ అప్పాజీ జోషి రాసిన విలువైన వ్యాసమిది. డాక్టర్‌జీ రాష్ట్రీయ స్వయంసేవక మండలిని (తరువాత ఇదే ఆర్ఎస్ఎస్ అయింది) స్థాపించారు. అందులో అప్పాజీ సభ్యులయ్యారు. 'లోకమాన్య తిలక్ ఆధ్వర్యాన 'హోంరూల్ లీగు ఉద్యమం ఉద్ధృతంగా జరుగుతూ వున్న రోజులవి. డాక్టర్‌జీ స్వయంగా ఆ కార్యక్రమంలో పాల్గొనడమే కాక యువకులందరికీ ఉద్యమంలో పాల్గొనమని సలహానిచ్చారు.' తిలక్ మధ్య ప్రాంత పర్యటన భారమంతా డాక్టర్‌జీపై పడిందని కూడా అప్పాజీ నమోదు చేశారు. 'డాక్టర్‌జీలో మార్పు' అన్న ఉపశీర్షికతో ఇదే వ్యాసంలో ఉన్న అంశం గమనార్హం. మద్యపాన నిషేధం కోసం పికెటింగ్ జరిగితే పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పులను నిరసిస్తూ ఒక సమావేశం ఏర్పాటు చేశారు. డాక్టర్‌జీ ప్రసంగిస్తూ ఉండగా, కొందరు గూండాలు 'పోలీస్.. పోలీస్' అంటూ అరిచారు. సభాసదులు ఎక్కడివారక్కడ పారిపోయారు. ప్రభుత్వ దుశ్చర్యను ఖండించడానికి సమావేశమైనవారంతా పోలీస్ అన్న పదం వినగానే పారిపోవడం చూసి దేశం ఎంత బలహీనస్థితిలో ఉన్నదో ఆయన అంచనా వేశారు. ఫలితంగా వచ్చినదే రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ అంటారు అప్పాజీ జోషి.

స్వాతంత్ర్యోద్యమంలో డాక్టర్‌జీ నిర్వహించిన పాత్రను కోర్టులలో విచారణలు, పోలీసు శాఖ నివేదికలు సహా ఏప్రిల్ 5,1962, జాగృతిలో చారిత్రక ఆధారాలు చూపుతూ వ్యాసాలు ప్రచురించారు. ఇటీవల మళ్లీ ఈ వివాదం రేగిన నేపథ్యంలో 'జాగృతి' ఆగస్ట్ 14, 2023 సంచికలో పునర్ముద్రించి మేలు చేసింది. 'స్వరాజ్య సమరంలో ఆయనొక అజ్ఞాతయోధుడు' శీర్షిక కింద ఈ వ్యాసాలు వెలువరించారు. ఆనాడు 'విప్లవోద్యమంలో...' శీర్షికతో మహామహోపాధ్యాయ శ్రీ బాలశాస్త్రి హరదాస్ రాసిన వ్యాసమిది. విప్లవయోధులు పాండురంగ సదాశివ ఖాన్‌కోజీ, రామలాల్ వాజ్‌పేయీ డాక్టర్‌జీ సన్నిహితులు. కలకత్తా వైద్య కళాశాలలో చదువుతున్నప్పుడు అనుశీలన సమితిలో, బెంగాల్ విప్లవవాదులతో ఆయన సన్నిహితంగా పనిచేశారు. సావర్కర్‌తో సాన్నిహిత్యం ఉంది. 'డాక్టర్‌జీ భావనలో సహాయ నిరాకరణ, ఖిలాఫత్ ఉద్యమాలు' వ్యాసంలో ఒక కీలకాంశం ఉంది. దీనదయాళ్ ఉపాధ్యాయ రాసిన ఈ వ్యాసంలో (జాగృతి/ ఏప్రిల్ 5,1962) 'బ్రిటిష్ వారిని తరిమివేసేందుకు తాత్కాలిక అవసర సాధనాలుగా స్వీకరింపబడిన సహాయ నిరాకరణ, ఖిలాఫత్ ఉద్యమాలు జాతీయ ఉద్యమానికి వంపునిచ్చి జాతీయత విషయంలో మన దృష్టినే మసక చేయడం జరిగింది' అన్నదే డాక్టర్‌జీ నిశ్చితాభిప్రాయంగా తెలుస్తుంది. 'నేరం కన్నా డిఫెన్సు ఘోరం' అన్న వ్యాసం (జాగృతి/

SWAMY VIVEKANANDA SEVA SAMITHI EDUCATION TRUST

Since 1988

HINDU PUBLIC SCHOOL

Affiliated to CBSE

Sanathnagar, Hyderabad - 18, Phone : 040-23704355, 23711185

E-mail : hindu_pschool88@yahoo.com | Visit us : www.hindupublicschool.com

35 Years of Quality Education

| Affiliated to CBSE | NCC (Boys & Girls) | SPORTS | YOGA | DANCE | MUSIC | KARATE | ART & CRAFT |





HINDU JUNIOR COLLEGE FOR GIRLS
HINDU DEGREE & PG COLLEGE FOR WOMEN

Near Hanuman Devastanam, Sanath Nagar, Hyderabad - 18. Phone : 040-23816194

E-mail : hindu_hyd@yahoo.co.in | Visit us : www.hinducollegeforwomen.com

Courses Offered for INTERMEDIATE **M.P.C - Bi.P.C - M.E.C - C.E.C**

Degree Courses

B.Sc

- MSCS(Mathematics, Statistics, Computer Science)
- MPCS(Mathematics, Physics, Computer Science)
- MSDS(Mathematics, Stastistics, DataScience)
- MBBTC(MicroBiology, Bio Technology,Chemistry)
- MBBTC(MicroBiology, Bio Technology,Chemistry)
- MBCCS(MicroBiology,Chemistry, Computer Science)
- MCCS(Mathematics,Chemistry, Computer Science)

B.Com (Tax Procedures & Practices) | (Computer Applications)

BBA (Bachelor of Business Administration)

P.G Course : M.Com. | M.Sc (Computer Science | Organic Chemistry)

HINDU PUBLIC SCHOOL

Regd. by Govt. of Telangana

APHB Colony, Opp. IDPL Colony, Chintal, Hyderabad-10.

Phone : 040-23089868, 23089869, 8184869869

E-mail : hindutechno1@gmail.com | Visit us : www.hindutechnoschool.com

Building Firm Foundation for Bright Future

| YOGA | DANCE | KARATE | ART & CRAFT | SPORTS |





HINDU PUBLIC SCHOOL

Balanagar, D.No:11-6-27/28,29 & 30/NR,
Survey No. 710 to 725, Opp. IDPL Factory,
Balanagar (Garg Weighbridge Lane), Hyderabad-500037
Phone : 040-29707257, 9912667257
E-mail : hpsbalanagar@gmail.com

| YOGA | DANCE | KARATE | ART & CRAFT | SPORTS |

HINDU PUBLIC SCHOOL

D.No.8-3-167, A.G.Staff Quarters,
A.G.Colony, Yousufguda, Hyderabad - 32,
Phone : 9948145059, 040-23715059
E-mail : hpsagcolony@gmail.com,
Visit us : www.hindupublicschool.com

| YOGA | DANCE | KARATE | ART & CRAFT | SPORTS |





B. Shyam Sunder Goud
B.Com., L.L.B.

Managing Trustee
Swamy Vivekananda Seva Samithi Education Trust

5.4.1962) సహాయ నిరాకరణోద్యమకాలంలో డాక్టర్‌జీ నాగపూర్ కాంగ్రెస్ శాఖ కార్యదర్శి అన్న విషయం స్పష్టం చేస్తుంది. 1930లో మహారాష్ట్ర ప్రాంతంలో జరిగిన అటవీ సత్యాగ్రహంలో డాక్టర్‌జీ పాల్గొన్న సంగతిని వివరిస్తూ యాదవరావ్‌జీ రాసిన చిన్న వ్యాసం కూడా ఇదే సంచికలో ఉంది. వందలాది మంది కార్యకర్తలతో యావత్‌మాల్ దగ్గర అటవీ సత్యాగ్రహంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు డాక్టర్‌జీ. 36 ఏళ్ల వయసులో వైద్య విద్యను అభ్యసించిన డా. హెడ్గేవార్ లోకమాన్య తిలక్, డాక్టర్ మూంజే, గాంధీజీ, నేతాజీ వంటి పెద్దలతో కలసి ఉద్యమంలో నడిచారు. '1920 నాగపూర్ కాంగ్రెసూ, డాక్టర్‌జీ: సంపూర్ణ స్వరాజ్య తీర్మాన ప్రతిపాదన, స్వయంసేవక నిరంతర శిక్షణ సంకల్పం' వ్యాసం (జాగృతి, 31.3.1969/ నారాయణ హరిపాల్కర్) చాలా విషయాలు చెబుతుంది. 'కాంగ్రెస్ మహాసభలకు కొలది దినములకు పూర్వం డాక్టర్ హెడ్గేవార్, శ్రీ బల్వంతరావ్ మాండ్లేకర్ మున్నగువారు నాగపూర్ వెంకటేశ నాట్యగృహంలో సభ జరిపి 'స్వరాజ్యమే మన లక్ష్యం' అన్న తీర్మానం చేశారు. కాంగ్రెసు కూడా ఈ తీర్మానమే చేయాలనే విషయాన్ని నచ్చచెప్పేందుకు గాంధీజీ వద్దకు నల్గురు సభ్యులతో కూడిన ప్రతినిధి వర్గాన్ని పంపాలని కూడా నిర్ణయించారు. గాంధీజీ అంతా విని స్వరాజ్యం అనేదానిలో పూర్ణ (విశుద్ధ) స్వరాజ్యం అనే అర్థం కూడా ఉంటుందని వ్యాఖ్యానం చేసి పంపారు,' అంటూ ఒక కీలక పరిణామం గురించి రచయిత ప్రస్తావించారు. నాగపూర్ కాంగ్రెస్ సభల నిర్వహణలో డాక్టర్‌జీది కీలకపాత్ర. 'స్వయంసేవక దళములో ప్రముఖులుగా డా. పరాంజపే, డాక్టర్ హెడ్గెవార్‌ల మీద అంతమంది సభ్యులకు ఏర్పాట్లు చేసే బాధ్యతపడి వారెంతో శ్రమించవలసి వచ్చింది. ఖాకీ గణవేష్‌లలో స్వయంసేవకులు నిలబడ్డారు' అని కూడా వ్యాసకర్త గుర్తు చేసుకున్నారు. దీనికి కొనసాగింపుగా వెలువడిన 'దేశానికి అరవింద ఘోష్ నేతృత్వానికి డాక్టర్‌జీ ప్రయత్నం' (24.3.1969/ నారాయణ హరిపాల్కర్) వ్యాసం సైద్ధాంతికంగా వారి మొగ్గు ఎటో స్పష్టం చేస్తుంది. 1920 నాగపూర్ కాంగ్రెస్ మహాసభలలోనే డాక్టర్‌జీ 'అంతర్ రాష్ట్రీయ సామ్రాజ్యవాద ఆర్థిక రాజకీయ కబంధహస్తాల నుండి ప్రపంచంలో ప్రతి వ్యక్తి, ప్రతి జాతి విముక్తి పొందాలని' తీర్మానం ప్రవేశపెట్టారు. కానీ, కాంగ్రెస్ పెద్దలు అంగీకరించలేదు.

'కలకత్తా కాంగ్రెసు నిర్ణయాలు చూచిన మీదట నాగపూర్ మహాసభలకయినా తిలక్ భావాలకు



సన్నిహితంగా ఉండేవారి అధ్యక్షతను లభింపజేసుకోవాలని నాగపూర్ ప్రాంతీయులకు ఆలోచన కలిగింది. బాగా ఆలోచించిన మీదట వారి మనస్సులో అరవింద ఘోష్ పేరు తళుక్కున మెరిసింది... డాక్టర్ మూంజేతోపాటు డాక్టర్‌జీ కూడా అరవిందబాబు వద్దకు వెళ్లాలని నిశ్చయమైంది. ఈ పుదుచ్చేరి సమావేశాలు 1920 సెప్టెంబర్‌లో జరిగాయి' (కలకత్తా కాంగ్రెస్‌తో తిలక్ అనుయాయుల నేతృత్వం వెనుపడింది).

పదేళ్ల వయసులో డాక్టర్‌జీ అమ్మ నాన్న ఇద్దరు ఒకేరోజు కన్నుమూశారు. ఇంట్లో కడు పేదరికం. విదేశీ ప్రభుత్వ వక్రదృష్టి ఉన్నప్పటికీ స్వీకరించిన కార్యం పట్ల సమర్పణ భావంతో తన్మయత్వంతో ఏకాగ్రతతో కష్టించి పని చేస్తే విజయం తప్పక లభిస్తుందనడానికి డాక్టర్‌జీ జీవితమే నిదర్శనం.

సామాజిక దృష్టి

హిందూ సామాజిక దోషాల నిర్మూలనలో డాక్టర్‌జీ కృషి విశిష్టమైనది.ఐదు పదులు దాటిని ఒక వ్యక్తికి ఒక బాలికను ఇచ్చి పెళ్లి చేసే ప్రయత్నాన్ని ఆపిన ఘటన ఆయన జీవితంలో ఉంది. అమ్మాయికి యుక్త వయసు రాగానే పెళ్లి జరిపిస్తానని హామీ ఇమ్మన్నారు బాలిక తండ్రి. డాక్టర్‌జీ మాట మీద నిలబడ్డారు. ఒక అనాథ బాలుని మిషనరీ ఆసుపత్రిలో మతాంతరీకరణ కాకుండా కాపాడారాయన. ఆ బాలుడే కేంద్రంగా అనాథాశ్రమాన్ని స్థాపించి, అతడు క్రైస్తవంలోకి మారకుండా ఎందరినో కాపాడారు. ఆ ఆశ్రమాన్ని చూసేందుకు విఠల్ భాయ్ పటేల్ (సర్దార్ పటేల్ సోదరులు) వచ్చారు. మద్యపానానికి వ్యతిరేకంగా గాంధీజీ చేపట్టిన 2000 కి.మీ. యాత్రకు స్వయం సేవకులతో, సంఘ్ బాండ్‌తో డాక్టర్‌జీ స్వాగతం పలికించారు. వారి వల్ల నాగపూర్ చుట్టు ప్రక్కల 40% మద్యపాన అమ్మకం తగ్గిందని చెప్పే అధారాలు బ్రిటిష్ ప్రభుత్వ అభిలేఖాగారంలో దొరికాయి.

అసామాన్య వ్యక్తిత్వం

హిందూ సమాజాన్ని సంఘటితం చేసి శక్తిమంతం, సుసంపన్నం అయిన హిందురాష్ట్రాన్ని ప్రపంచంలో తిరిగి ఉన్నతస్థానంలో నిలపాలనే మహత్వ ఆకాంక్షతో డాక్టర్‌జీ తన సంపూర్ణ శక్తిని అర్పించారు. సంఘ్ కార్యాన్ని వికసింప చేశారు. సంపూర్ణ హిందుస్థానమే వారి ఇల్లయింది. హిందూ సమాజమంతా విశాల కుటుంబమైంది. సమాజ సంఘటన చేసే కార్యకర్తలు ప్రతి విషయంలోనూ జాగరూకత వహించాలని వారి పట్టుదల. వారి నోటి మాట ఏనాడూ వృథాకాలేదు.ఆచరణ, నడవడి ఎంతో సంయమనంతో కూడి ఉండేవి. సంఘ్ హిందూ సమాజంలో మాత్రమే ఒక సంఘటనగా కాదు, మొత్తం భారతీయ సమాజంతో ఏకాత్మతను పొంది, మొత్తం సమాజ సంఘటనకు తపించాలన్నదే వారి ఆశయం. ఒకసారి ఆహ్వానపత్రంలో 'మా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' అని ఉంటే దానిని 'మన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్' అని మార్పించారు. ఆర్ఎస్ఎస్ అనే సంస్థ కనుక లేకుంటే స్వతంత్ర భారతదేశ చరిత్ర వేరే విధంగా ఉండేదే.

గురూజీని గుర్తించిన డాక్టర్‌జీ

మాధవరావు గోళ్వాల్కర్ కాశీ విశ్వ విద్యాలయ శాఖ ద్వారా సంఘ ప్రవేశం చేశారు. విశ్వవిద్యాలయ కార్యక్రమంలో తాను అనుశాసనం పాటిస్తూ ఇతర అధ్యాపకులనూ పాటించేటట్టు చేయడంలో గోళ్వాల్కర్ అవలంబించిన దృఢ వైఖరి ఎంతో డాక్టర్‌జీకి ఎంతో నచ్చింది. మహామనిషి మదన్ మోహన్ మాలవీయ కూడా గోళ్వాల్కర్‌ను అభిమానించేవారు. సమర్థించారు. 'ఈ ప్రాచీన జాతిని విజయపథాన నడిపించగల సమర్థులు గోళ్వాల్కర్' అని యాదవరావు కూడా డాక్టర్‌జీకి చెప్పారు. గురూజీ ఉజ్వల గుణాలను ప్రస్తావిస్తుంటే డాక్టర్‌జీ ముఖంలో ఆనందం, సంతృప్తి కనబడేవి. అనారోగ్యంతో డాక్టర్‌జీ నాసిక్‌లో ఉన్నప్పుడు గురూజీ తల్లిలా ఉపచారాలు చేశారు. అంతిమ క్షణాలలో డాక్టర్‌జీ యాదవరావుజీనీ పిలిచి, 'సంఘాన్ని సరిగ్గా అర్థం చేసుకున్నది గురూజీ ఒక్కరే. అనేకమందికి, అనేక విధాలైన అభిప్రాయాలు ఉన్నాయి. కానీ గురూజీ సంఘాన్ని యథార్థ రూపంలో అవగతం చేసుకున్నారు' అని చెప్పారు. డాక్టర్‌జీ సంఘానికి సమాజానికి శాఖ తంత్రంతో పాటు పూజనీయ గురూజీనీ ఇచ్చారు.

మహాదేవస్సవై శంభు: / కాళిదాసో మహాకవి: పాతంజలం మహాభాష్యం/ డాక్టర్‌జీ గురూజీ తథా.

– కరుణశ్రీ (జాగృతి/25.2.1974)

Best wishes to **JAGRITI** *readers from :*

AMRITA LAKSHMI ELECTRONICS

(A unique design house)

Specialists in :

Design, Manufacture,
Supply and Maintenance of Microprocessor and
Microcontroller based electronic systems for Indian Railways,
Defence research establishments and industry

Our customers include :

- Indian Railways
- Andhra Electronics Limited, Kakinada.
- ONGC, Dehradun.
- Tecumshe, Hyderabad.
- SDD, Thirumalghiri, Secunderabad
- Navnidhi Electronics Ltd, Mallapur, Hyderabad.
- Prasanti Electronics, Vijayawada.
- Hyderabad Batteries Limited, Hyderabad.

Expertise is available in the fields of analog signal conditioning, digital circuit designing, microcontroller based system designing for any specific application, Voice recording, PC interfacing and energy savers for industrial motors etc.

Contact :

Amrita Lakshmi Electronics

A-28/1/17, Road No-15, IDA, Nacharam, Hyderabad-500 076.

Telefax: +91-40-27158435 | e-mail : nksagar@ymail.com

అపవాదు నుంచి అంతిమ విజయం దాకా!

- గాంధీజీ హత్యతో ఆర్.ఎస్.ఎస్.కు సంబంధం లేదని నెహ్రూ, పటేల్‌లకు తెలుసు
- స్వయంసేవకులకు కాంగ్రెస్ ఆహ్వానం
- నెహ్రూకు గురూజీ హెచ్చరికలు
- జైల్లో స్వయంసేవకుల హత్య



ఢిల్లీలోని బిర్లాహౌస్‌లో గాంధీజీని జనవరి 30, 1948 సాయంత్రం నాథూరామ్ వినాయక్ గాడ్సే బెరెట్టా సీఏఎల్ ఎం 1934 రివాల్వర్‌తో కాల్చి చంపాడు. ఫిబ్రవరి 4, 1948న కేంద్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్‌ను నిషేధించింది. కారణం గాడ్సే ఆర్ఎస్ఎస్ సభ్యుడన్న అపోహ. ఆర్ఎస్ఎస్ ఆశయాలతో వెలువడుతున్న "జాగృతి" వారపత్రిక కూడా ఆ నిషేధాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది. గాంధీజీ హత్య జరిగిన పదకొండు మాసాల తరువాత డిసెంబర్ 18, 1948న 'జాగృతి' విజయవాడలో ప్రచురణ ప్రారంభించింది. తొలి సంచిక (అలభ్యం) వెలువడగానే నిషేధించారు. అప్పటికే దేశానికి వాస్తవ పరిస్థితులు అర్థం కావడం మొదలయింది. దీనితో 'జాగృతి' మీద నిషేధం 33 రోజులు మాత్రమే అమలైంది. జనవరి 22,1949 సంచిక, మాస్ట్‌హెడ్ పక్కన ఇచ్చిన వివరణ అదే చెప్పింది. 'కారణాంతరముల వలన ప్రథమ సంచిక వెలువడిన తరువాత నేటి వరకు 'జాగృతి' ప్రచురింపబడలేదు. ఇక ముందు నిరాటంకముగా వెలువడగలదు. కాన పాఠకులు సహకరింతురని ప్రార్థన– సంపాదకుడు'. అందుకే ఆర్ఎస్ఎస్ మీద నిషేధం ఎత్తివేయడానికి జరిగిన ఉద్యమం, ఆ ఉద్రిక్త భారతంలో స్వయంసేవకులు ఎదుర్కొన్న హింసాకాండ, నిషేధం ఎత్తివేయించడానికి న్యాయ నిపుణులు, ప్రముఖులు జరిపిన కృషి గురించి 'జాగృతి' నమోదు చేయగలిగింది.

దేశ విభజన, దానితో చెలరేగిన హింసాకాండ, కాందిశీకుల సమస్య, వీటి కారణంగా తలెత్తిన మత పరమైన ఆవేశాల మధ్య గాంధీజీ హత్య జరిగింది. పాకిస్తాన్ పునర్నిర్మాణానికి భారత ప్రభుత్వం రూ.55 కోట్లు ఇవ్వాలన్న గాంధీజీ డిమాండ్ మరొక పక్కన చర్చనీయాంశంగా ఉంది. అప్పుడు పడిన నిందను ఆర్ఎస్ఎస్ ఎలా ఎదుర్కొన్నది? దానికి ఒకటే సమాధానం. పూజనీయ మాధవ సదాశివ గోళ్వాల్కర్ సమున్నత వ్యక్తిత్వమనే చెప్పాలి.

నిషేధం, నిర్బంధాలు, ఆపై తొలగింపు క్రమం ఇలా ఉంది..

జనవరి 30, 1948: మహాత్ముడిని గాడ్సే కాల్చి చంపాడు. మద్రాసులో ఉన్న సర్‌సంఘచాలక్ గోళ్వాల్కర్ ఆంధ్ర పర్యటన విరమించి నాగపూర్ వెళ్లారు. తంతి ద్వారా తన సంతాపం ప్రకటించారు. ఫిబ్రవరి 1: సంతాపసూచకంగా మూడురోజులు శాఖా కార్యక్రమాలను నిలిపివేశారు. ఫిబ్రవరి 2 : 302 చట్టం కింద సర్‌సంఘచాలక్ నిర్బంధం. ఫిబ్రవరి 4 : ఆర్ఎస్ఎస్ చట్టవిరుద్ధ సంస్థగా కేంద్రం ప్రకటన. ఫిబ్రవరి 6: నిషేధం, నిర్బంధం ఉన్నంతకాలం సంఘ కార్యక్రమాలు రద్దు చేయాలని సర్ సంఘచాలక్ ప్రకటన. ఆగస్ట్ 6: ఆరుమాసాల నిర్బంధం తరువాత సర్‌సంఘచాలక్ విడుదల. నాగపూర్‌లో ఉన్నా పత్రికా ప్రకటనలు, ఉపన్యాసాలు ఇవ్వరాదని అదే రోజు ఉత్తర్వులు. సెప్టెంబర్ 14: గోళ్వాల్కర్, సర్దార్ పటేల్ మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు మొదలు. అక్టోబర్ 2: గోళ్వాల్కర్ మీద ఆంక్షలు తొలగింపు. అక్టోబర్ 12: గోళ్వాల్కర్ ఢిల్లీ వెళ్లి, పటేల్‌తో చర్చలు ప్రారంభించారు. నవంబర్ 2: సంఘం మీద ప్రభుత్వ ఆరోపణలు ఖండిస్తూ గురూజీ పత్రికా ప్రకటన ఇచ్చారు. నవంబర్ 10: నిషేధం ఎత్తివేయడం సాధ్యం కాదనీ, ఇంటర్వ్యూ ఇవ్వబోమని గురూజీకి నెహ్రూ లేఖ రాశారు. నవంబర్ 12 : ఢిల్లీ విడిచి నాగపూర్ వెళ్లాలని గురూజీకి ఆజ్ఞలు. నవంబర్ 13 : ఇది హక్కులకు విరుద్ధమని తాను ఢిల్లీ వీడబోనని గురూజీ ప్రకటన. నవంబర్ 14: ప్రభుత్వ విమానం మీద గురూజీని నాగపూర్ తరలించారు. 1818 బెంగాల్ చట్టం కింద నిర్బంధం. డిసెంబర్ 9: దేశమంతటా శాఖా కార్యక్రమాలు ఆరంభించమని సర్‌కార్యవాహ్ ఆదేశం. లక్షలాది స్వయంసేవకుల సత్యాగ్రహాలు, నిర్బంధం ఆరంభం. డిసెంబర్ 19: సత్యాగ్రహాలు విరమించాలని గురూజీ ఆదేశం.

జనవరి 23,1949 : సత్యాగ్రహం నడుపుతున్న మహావీర్ విరమణ ప్రకటన. మార్చి 16 : గురూజీ ఇచ్చిన ప్రణాళికను టీవీ వెంకటరామ శాస్త్రి (మితవాద నాయకుడు, మద్రాసు న్యాయవాది ఉదారవాది) ప్రభుత్వానికి అందించారు. దానిని ప్రభుత్వం నిరాకరించింది. ఏప్రిల్ 24: గురూజీ స్వయంగా ప్రణాళికను పంపారు. జూలై 9 : గురూజీ, మౌళీచంద్రశర్మ (ప్రధాన కార్యదర్శి, జనాధికార సమితి, ఢిల్లీ) సంప్రదింపులు. జూలై 12 : ఆర్ఎస్ఎస్ మీద నిషేధం ఎత్తివేత. ('జాగృతి'/ 27.7.1949). గాంధీ హత్య తరువాత రద్దయిన ఆంధ్ర పర్యటనను గురూజీ జూలై 21న చేపట్టారు. విజయవాడలో ఘనస్వాగతం లభించింది.

గాంధీజీ వంటి చరిత్ర పురుషుడి హత్యానేరంతో తమకు సంబంధం లేదని జాతికి తెలియచేయడానికి

ఆర్ఎస్ఎస్ నిర్వహించిన ఆ ఉద్యమం, ప్రకటించిన ఆక్రోశం, పడిన ఆవేదన తెలుగువారికి అర్థమయ్యేటట్టు చేసినది 'జాగృతి' వారపత్రిక. ఆర్ఎస్ఎస్ సహా, అందరూ గాంధీజీ హత్యను చరిత్రలో చీకటిరోజుగానే పరిగణించారు. కానీ ఆ దుర్ఘటనను ఆసరా చేసుకుని అప్పుడే హిందువుల గొంతుతో విశ్వరూపం ఎత్తుతున్న ఆర్ఎస్ఎస్‌ను అధఃపాతాళానికి నెట్టివేయాలన్న దుష్టపన్నాగం నాటి కేంద్ర ప్రభుత్వ చర్యలలో సుస్పష్టం. ఆ విషమ పరిస్థితులలోనే, ఆ సంక్షోభంలోనే ఆర్ఎస్ఎస్ మరింత పటిష్ట వ్యవస్థగా, చట్టబద్ధ సంస్థగా రూపాంతరం చెందడమే గమనించదగిన విషయం. ఆర్ఎస్ఎస్ కొత్త ప్రయాణానికి, కొత్త శకానికి అదే ముహూర్తంగా మారింది. తమకంటూ పత్రికలు ఉండాలన్న ఆలోచనకు ఆ వాతావరణమే దోహదం చేసింది. తెలుగువారి కోసం 'జాగృతి' అలా జనించినదే. జాతీయ భావాలకీ; ఉదారవాదం, సెక్యులరిజం పేర్లతో బలవడనున్న కుహనా ప్రగతివాదానికీ నడుమ జరగబోయే సైద్ధాంతిక యుద్ధానికి తొలినంకేతాలు 'జాగృతి' తొలి అడుగులలోనే గమనించగలం.

గాంధీజీ హత్య జరిగిన సమయంలో గురూజీ మద్రాస్‌లో ఉన్నారు. 'గాంధీజీ మరణం గురించి వినగానే నిశ్చేష్టులైపోయిన శ్రీగురూజీ కొద్ది నిమిషాల తర్వాత శ్రీ నెహ్రూ, శ్రీపటేల్, శ్రీ దేవదాస్ గాంధీలకు ఒక తంతి ద్వారా తమ విచారాన్ని తెలియచేశారు. దేశంలోని మహోత్తమ వ్యక్తిపై జరిగిన అత్యాచారానికి ఆయన మరణానికి సంబంధించిన వార్త విని నిశ్చేష్టుణయ్యాను. ఈ క్లిష్ట సమయంలో దేశానికి తీరని నష్టం వాటిల్లింది. ఈ నమయంలో భగవానుడు మన బాధ్యతలను నిర్వహించేందుకు తోడ్పడుగాక -అని పేర్కొన్నారు' ('జాగృతి'/ 23.3.1956, శ్రీ గురూజీ 51 జన్మదిన అభినందన సంచిక).

ఇది అపనింద, బయటపడతాం: అరెస్టు వేళ గురూజీ

గురూజీ మద్రాసు నుంచి విజయవాడ శిబిరానికి రావాలి. ఆ ప్రయత్నం విరమించి, శాఖలలో సంతాపం ప్రకటించమని మద్రాసు నుంచే ఆదేశం ఇచ్చి, 31వ తేదీకి నాగపూర్ చేరారు. ఫిబ్రవరి 2న ఆయనను అరెస్ట్ చేశారు. ఆ సందర్భంలో గురూజీ అన్న మాట, "అనుమానపు మేఘాలు చెదిరిపోతాయి. ఈ అపనింద నుంచి మేం బయటపడతాం. కానీ ఇంతలో ఎన్నో అకృత్యాలు జరిగిపోతాయి. అయినా వాటిని సహిస్తూ దృఢంగా ఎదుర్కొంటాం. ఈ విషమ పరీక్షలో స్వయంసేవకులు విజయం సాధించి కృతార్థులు కాగలరు." సంఘం రహస్య సంస్థ కాదు అన్న సత్యాన్ని గురూజీ దేశానికి తెలియచేయడానికి ఎంచుకున్న పద్ధతి ప్రశంసనీయంగా కనిపిస్తుంది. 'ఫిబ్రవరి 7న సంఘాన్ని రద్దు చేస్తూ కూడా ఉత్తర్వులిచ్చారు. అందులో ప్రభుత్వం సంఘాన్ని నిషేధించింది కనుక, చట్టవ్యతిరేక సంస్థగా పని చేయడం సంఘ విధానం కాదు. కనుక ప్రభుత్వం మోపిన నిందలను ఖండిస్తూ కూడా సంఘమును రద్దు చేయడమైనదని పేర్కొన్నారు' ('జాగృతి'/ 23.3.1956, గురూజీ అభినందన సంచిక).

చరిత్రాత్మక సత్యాగ్రహ దీక్షలు

'గురూజీని హత్యానేరం కింద మొదట అరెస్టు చేసినా అందుకు ఆధారాలేమీ లభించక వారిని వెంటనే విడుదల చేయవలసి వచ్చింది. కానీ ప్రజారక్షణ చట్టం కింద ఆయనను మళ్లీ అరెస్టు చేశారు. ఆరు నెలలకు ఆ చట్టము నియమించిన గడువు దాటింది. 5.8.1948న ఆయనను విడుదల చేయవలసి వచ్చింది.' ('జాగృతి'/ 23.3.1956, గురూజీ 51 జన్మదిన అభినందన సంచిక. 'నిషేధ సమయంలో రా.స్వ. సంఘ వీరగాథ: శ్రీగురూజీ మహిమాన్విత నేతృత్వం.') గురూజీని రెండోసారి అరెస్టు చేసిన తరువాత దేశవ్యాప్తంగా సత్యాగ్రహాలు మొదలయ్యాయి. '6 నెలల నిర్బంధాన్ని గడిపి, విడుదల చేయబడిన తరువాత శ్రీ గోళ్వాల్కర్ ప్రభుత్వముతో రాజీ పడడానికి నిషేధం వల్ల ఏర్పడ్డ విషమ పరిస్థితిని తొలగింప చేయడానికి ప్రయత్నించారు. కాని ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొనక శ్రీ గురూజీని నిర్బంధించినందున స్వయంసేవకులు డిసెంబర్ 9వ తేదీ నుండి సత్యాగ్రహం ఆరంభించారు. ఆ డిసెంబర్ 18న 'జాగృతి' ప్రచురణ ప్రారంభించింది. కానీ సంఘ సత్యాగ్రహాన్ని వెంటనే ఆపవలసిందిగా సర్ సంఘచాలక్ శ్రీ మాధవరావ్ గోళ్వాల్కర్ ఆదేశించారు. (ఆర్.యస్.యస్. సత్యాగ్రహ విరమణ/ 22.1.1949/పే 1). అప్పటికే దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్‌పై నిషేధం తొలగించవచ్చునని సూచనలు వస్తున్నాయి. "దేశంలో నలుమూలలా సత్యాగ్రహం మహోద్ధతంగా సాగినట్లు వార్తా సమాచారముల ద్వారా మనకందరికి విదితమే. దాదాపు ఒక లక్ష యాభయ్ వేలకు పైగా స్వయంసేవకులు నిర్బంధింపబడ్డారని నాగపూరు నుంచి వెలువడే 'యుగధర్మ' అనే హిందీ పత్రిక ప్రకటించింది" ('జాగృతి', 22.1.1949). ఇవి డిసెంబర్ 21 వరకు జరిగిన అరెస్టుల వివరాలు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాన్ని సమర్థించే పత్రికలపై కూడా కేంద్రం కక్ష కట్టింది. 'యుగధర్మ' (హిందీ)తో పాటు, నాగపూర్ నుంచే వెలువడిన మరాఠీ పత్రిక 'రాష్ట్రశక్తి'ని రా. స్వ. సంఘంతో సంబంధం ఉన్నదన్న ఆరోపణతో ప్రభుత్వం ధరావతు కోరింది. తరువాత 'జాగృతి'ని కూడా ధరావతు కట్టమన్నారు. 'యుగధర్మ' సంపాదకులు ముగ్గురు ప్రజాశాంతి రక్షణ చట్టం కింద అప్పటికే నిర్బంధంలో ఉన్నారు ('జాగృతి', 29.1.1949).



గాడ్సే

అనూహ్యం, అవాంఛనీయం

మహనీయులుగా చరిత్రకు ఎక్కిన వారి నుంచి కూడా ఒక్కొక్కసారి అవాంఛనీయమైన వైఖరి ఎదురుకావడం కొత్తకాదు. 'జాగృతి'/ 5.3.1949 సంపాదకీయం 'ఏదో తేల్చాలి....' ఇదే అనుభవాన్ని ఇస్తుంది. ఈ సంపాదకీయం చదివితే మనసు వికలమవుతుంది. ఒక మహా దేశభక్తుడు, ఆధునిక భౌగోళిక భారతదేశ రూపశిల్పి సర్దార్ వల్లభభాయ్ పటేల్, జాతీయవాదమే, దేశభక్తే ప్రధానంగా పనిచేస్తున్న సంస్థ మీద ఆయన స్థాయికి తగని ఆరోపణలు చేసిన సంగతి, దానిమీద ఆవేదన ఈ సంపాదకీయం నిండా కనిపిస్తాయి. కానీ ఆర్ఎస్ఎస్ తప్పు చేయలేదన్న ధీమా మాత్రం ప్రతి అక్షరంలోను కనిపిస్తుంది.

'సర్దార్ పటేల్ చెన్నపట్నంలో 23.3.1949 సాయంకాలం ఐలెండు గ్రౌండ్సులో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ శాంతిభద్రతల్ని కాపాడే విషయంలో అనేకులు అడ్డంకులు కల్పిస్తున్నారని అంటూ "రాష్ట్రీయ స్వయంసేవక సంఘం లేవదీసిన ఉద్యమం సంగతి మీకు తెలుసు. ఈ సంఘంలో ఉన్నదంతా మనవారు. వీరంతా హిందూరాజ్యాన్ని హిందూ సంస్కృతిని బలప్రయోగం ద్వారానైనా స్థాపించాలని ప్రయత్నిస్తున్నారు. ఏ ప్రభుత్వమైనా యీ వాదాన్ని సహించబోదు" అని ఉద్ఘాటించారు. 25వ తేదీన బెంగుళూరులో

ఉపన్యసిస్తూ మళ్లీ అదే విషయాన్ని ''మనకు స్వతంత్రం వచ్చింది గనుక యిక్కడ యిక ముస్లింలు ఉండరాదు అని రా.స్వ. సంఘం వారు అంటున్నారు. ముస్లింలు ఉన్నా బానిసలుగా ఉండాలిట'' అని సెలవిచ్చారు.' ఇది యథాతథంగా తొలి పేరా. రాజాజీ హాల్లో ఉపన్యసిస్తూ తామే సంఘ నాయకులు గోళ్వాల్కర్‌ను కలసి రహస్య కార్యకలాపాలకు స్వస్తి చెప్పి రాజ్యధ్వజాన్ని గౌరవిస్తూ, రాజ్యాంగం పట్ల భక్తిశ్రద్ధలు కలిగి ఉండమని ఉపదేశించామని వెల్లడించారు పటేల్. అందుకు సంఘనాయకులు నిరాకరించారని కూడా చెప్పారాయన. కానీ ఆగస్ట్ 7, 1948న విడుదలైన సంఘ నాయకులు ప్రధాని నెహ్రూ, ఉపప్రధాని పటేల్‌తో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు పత్రికలలో వచ్చిన సంగతిని ఈ సంపాదకీయం గుర్తు చేసింది. దీనినిబట్టి ప్రభుత్వం సంఘంమీద తీవ్ర ఆరోపణలు గుప్పించడమే తప్ప రుజువు చేసే ప్రయత్నం తాను చేయలేదు. సంఘాన్ని చేసుకోనివ్వడం లేదు. రాజ్యధ్వజాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించడం, రహస్యోద్యమాన్ని త్యజించడం, నియమావళి ప్రకటన– ఈ నాలుగు అంశాల మీద నవంబర్ 2, 1948న గురూజీ సమాధానం ఇచ్చారు. ఇందులో గొప్ప విజ్ఞత, రాజనీతిజ్ఞత కూడా నున్నప్పటం. 'రా.స్వ.సంఘం రాజ్యధ్వజాన్ని గౌరవించదని, ఒట్టి భ్రమను వ్యాపింప చేస్తున్నారు. రాజ్యాంగపరిషత్ మన దేశానికి యీ ధ్వజం ఉండాలని నిర్ణయించింది. స్వతంత్ర భారతం దీన్ని అంగీకరించింది. అందువల్ల ప్రతి పౌరుడు శ్రద్ధాభక్తులతో గౌరవించి తీరాలి. రాష్ట్రీయ స్వయంసేవక సంఘం భారతదేశంలో జన్మించి భారత హితైక దృష్టితో పనిచేస్తున్నది కాబట్టి ధ్వజం పట్ల శ్రద్ధాసక్తుల్ని తప్పక కలిగి ఉంటుందా ఉండదా అన్న ప్రశ్నకే తావులేదు. రాజ్యాంగంలో ఒక అంగంగా గౌరవించి తీరుతుంది. ఇంతేకాదు దురాక్రమణల నుంచి ఈ ధ్వజాన్ని రక్షించడానికి ప్రతి స్వయంసేవకుడూ తన ప్రాణాన్ని సైతం అర్పించడానికి సిద్ధంగా ఉంటాడు... భారత రాజ్యాంగం లౌకిక (సెక్యులర్) సాంప్రదాయాన్ని అనుసరిస్తున్నది. మా సంస్థ హిందూ సంఘటన కొఱకు ఏర్పడిందే గాని మత రాజ్యమని స్ఫురించదు. అందువల్ల లౌకకరాజ్యం అందరివలె మాకు కూడా శ్రద్ధాభావమే... ఏ సంస్థ అయినా అభ్యుదయాన్ని పొందాలంటే రహస్యంగా పనిచేయజాలదు. దాదాపు 28 సంవత్సరాలబట్టీ సంఘం హిందూ ప్రజల్లో సాంస్కృతిక చైతన్యాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తున్నది. ఇన్ని సంవత్సరాలుగా కృషి చేస్తూ దేశంలో మూలమూలలా వ్యాపించిన ఈ సంస్థను రహస్య సంస్థ అని అనడం ఉచితం కాదు' అని వ్యాఖ్యానించిందీ సంపాదకీయం. ఈ వివరణ నేటి స్వయంసేవకులు మాత్రమే కాదు ప్రతి పౌరుడు గ్రహించాలి. నాటి ప్రముఖులు పలువురు కట్జూ (బెంగాల్ గవర్నర్), కేఎం మున్షి, ఆణే (బిహార్ గవర్నర్), రాజమన్నార్ (మద్రాస్ ప్రధాన న్యాయమూర్తి) వంటివారు సంఘం కార్యకలాపాలలో పాల్గొన్న సంగతిని కూడా ఈ సంపాదకీయంలో పేర్కొన్నారు. రహస్య సంస్థ ఆరోపణపై నవంబర్ 2, 1948న విలేకరుల సమావేశంలో సంఘ పెద్దలు వివరణ ఇచ్చారు. ఒక పక్క స్వయంసేవకులు కాంగ్రెస్‌లో చేరిపోవాలంటూనే, ఆ సంస్థ రహస్యోద్యమం నడిపిస్తున్నదని ఆరోపించడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించింది ఈ సంపాదకీయం. సంఘంమీద వచ్చిన ఆరోపణలను బహిరంగంగా విచారించవలసిందని కోరినా, ఆ సంగతి ఎత్తకుండా ఇలాంటి ఆరోపణలు చేయడం గురించి కూడా ఈ సంపాదకీయం నిరసన వ్యక్తం చేసింది. సంఘ నిషేధానికి నిరసనగా సత్యాగ్రహాన్ని సమర్థిస్తున్న మితవాద నాయకులు వేంకటరామ శాస్త్రి, కేత్కర్,






శిబ్బన్‌లాల్ సక్సేనా, గోకుల్‌చంద్ నారంగ్ ఆ మేరకు ప్రకటనలు చేశారు. ఇక తుది నిర్ణయం తీసుకోవాల సినది ప్రభుత్వమే అని తేల్చింది సంపాదకీయం. నియమావళిని ఇవ్వడానికి సంఘం అంగీకరించి నప్పుడు నిషేధం ఎత్తివేయడానికి అడ్డంకి ఏమిటి అన్నదే ఈ సంపాదకీయం ప్రశ్న.

తెలుగు ప్రాంతంలో ఎలా ఉంది?

ఈ పరిణామాలన్నింటినీ క్రోడీకరించి 'ఇటీవలి చరిత్ర' పేరుతో 17.7.1959 నుంచి 'జాగృతి' పదివారాలపాటు ధారావాహికంగా వ్యాసాలు అందించింది. రచన: ఒక స్వయంసేవకుడు. గాంధీజీ హత్య, నేపథ్యం, ఆర్ఎస్ఎస్ మీద నిషేధం వంటి అంశాలను అద్భుతంగా నమోదు చేసిన వ్యాసావళి ఇది. తొలి వ్యాసం–'దేశాన్నంతటిని కుదిపేసిన ఘోర ఘటన'. దేశంలో, తెలుగు ప్రాంతాలలో నాటి పరిస్థితులు, అంధత్వాన్నీ, మూగతనాన్నీ జమిలిగా తెచ్చుకున్న పత్రికారంగం, మేధావుల, చాలా రాజకీయ పార్టీల డొల్లతనం అన్నీ ఇందులో చర్చకు వచ్చాయి. జనవరి 30వ తేదీనే (1948) 5,6 వందల మంది స్వయంసేవకులు రాయలసీమ నుంచి విజయవాడ హేమంత శిబిరానికి వస్తున్నారు. వ్యాసకర్త వారిలో ఒకరు. 18,000 మంది స్వయంసేవకులతో, 2000 మంది ప్రాంతంలోని ప్రముఖ సానుభూతిపరులకు విజయవాడలో ఏర్పాట్లు జరిగాయి. దీనికే మద్రాసు నుంచి గురూజీ రావలసి ఉంది. అంత పెద్ద సమ్మేళనం ఆంధ్రలో ఎప్పుడూ జరగలేదు. రాయలసీమ స్వయంసేవకులు ధనికొండ స్టేషనుకు చేరగానే గాంధీజీ హత్య వార్త తెలిసింది. అప్పుడు రాయలసీమ జిల్లాలకు ప్రచారక్ గోపాలరావ్ ఠాకూర్. వారు విజయవాడకు చేరేసరికల్లా గురూజీ మద్రాసు నుంచి నాగపూర్ వెళ్లిపోతున్నారని తెలిసింది. అప్పటికి అక్కడ 12వేల మంది చేరారు. ప్రత్యేక రైళ్లలో ఆరువేల మంది వస్తున్నారు. వారందరికీ రావద్దని తంతులు వెళ్లాయి. ఆ 12 వేల మంది సమావేశమై గాంధీ ఆత్మశాంతికి ప్రార్థన చేశారు.

'ఇటీవలి చరిత్ర-2' (24.7.1959), 'హిందూ జాతిపైన, సంఘటనపైన ఘోరమైన కుట్ర'. విజయవాడ నుంచి తిరిగి వెళ్లడం స్వయంసేవకులకు సమస్య అయింది. నిషేధం మూడు వర్గాలు తెచ్చిన కుట్రగా ఈ భాగంలో ఆరోపించారు. 'కాంగ్రెస్‌లోని నెహ్రూ–ఆజాద్ వర్గం, సోషలిస్టు వర్గం, కమ్యూనిస్టులు. కానీ ఈ విషయంలో కాంగ్రెస్ పెద్దలకు పార్టీ నుంచే పెద్దగా మద్దతు లేదు. 'పైగా సర్దార్ వల్లభభాయి పటేల్ జనవరి 7న అనగా గాంధీజీ మరణానికి మూడు వారాలకు పూర్వమే లక్నోలో ప్రసంగిస్తూ ''అధికారంలో ఉన్న కాంగ్రెసువారు తమ అధికారాన్ని ఉపయోగించి ఆర్ యస్ యస్ ను అణచివేయలేరు. దండము దొంగలకు, దోపిడీదార్లకు ఉద్దేశింపబడినది. ఆర్‌యస్‌యస్ వారు దొంగలు దోపిడీదార్లు కారు. వారు తమ దేశాన్ని గాఢంగా ప్రేమించే దేశభక్తులు" అని సూటిగా ప్రకటించి సంఘ విద్వేషవర్గానికి ఒక హెచ్చరిక జారీ చేశారు.' నిషేధం విధింప చేయడంలో కమ్యూనిస్టుల పాత్ర చాలా తీవ్రమైనదని ఈ వ్యాసంలో ఆరోపించారు. గాంధీజీని ఆర్ఎస్ఎస్ చంపిందని ఆరోపించి, ఈ ఆరోపణను పటేల్ ఎక్కడ కాదంటారోనని ఆయన మరణానికి పటేల్ అశ్రద్ధ అంటూ ముందే ఆరోపించారు. కమ్యూనిస్టులు విజయవాడలో స్వయంసేవకుల మీద దాడి చేశారు. కమ్యూనిస్టుల అతితో కడుపు మండిన ఒక సాధారణ పౌరుడు వారి చేతిలోని కర్ర తీసుకుని తిరగబడ్డాడు. ఒక కమ్యూనిస్టు అతడిని వెనుక నుంచి పొడిచి చంపాడు. ఈ కేసులోనే విజయవాడలో హేమాహేమీ నేతలను అరెస్టు చేశారు.



ఇటీవలి చరిత్ర 3 (31.7.1959)లో అహింసా మూర్తి మరణం పేరుతో అహింసావాదులు దేశ మంతటా సాగించిన హింసాకాండ, హత్యాకాండలు కనిపిస్తాయి. దీని శీర్షిక 'దుష్ప్రచారపు దుమారం, అమాయకులపై అత్యాచారం.' దేశమంతటా అల్లర్లు జరిగాయి. ఆర్ఎస్ఎస్ కార్యాలయాలు, స్వయం సేవకుల ఇళ్లు చాలాచోట్ల తగులబెట్టారు. మహారాష్ట్రలో ఇది మరీ తీవ్రంగా ఉంది. 'గాడ్సే మహారాష్ట్ర బ్రాహ్మణుడు కనుక మహారాష్ట్రలో కొన్నిచోట్ల బ్రాహ్మణుడినన్నవాడినల్లా కొట్టారు. చివరికి నాగపూర్‌లో పరమ పూజనీయ డాక్టర్‌జీ సమాధిని విధ్వంసం చేశారు.'

ఇటీవలి చరిత్ర–4 (7.8.1959) భాగం ధర్మం విడిచిన పత్రికల దుస్థితిని తూర్పార పట్టింది. ఇలా రాశారు. ఒకచోట– ఈ కార్యానికి (అరెస్టులు, నిషేధం) నిరసనగా అటు ప్రభుత్వానికి, పత్రికలకు ఉత్తరాలు, వ్యాసాలు వ్రాయనారంభించాం. ఒక్క పత్రికైనా ప్రచురించేది కాదు. పోనీ గాంధీజీ మరణం విషయంలో అపార్థం చేసుకున్నందువల్ల మొదట్లో పత్రికలు సంఘంపై దుష్ప్రచారం చేసినా విషయా లన్నీ తేటతెల్లం అయిన తర్వాత కూడా అలాగే ప్రవర్తించడం ఆశ్చర్యం కల్గించింది. సత్యాన్ని సమర్థిస్తూ అవి వ్రాయకపోతే మానే ఈ విషయంలో వివిధాభిప్రాయాల కిందనైనా స్వయంసేవకుల ఘోషను అవి ప్రచురించ నిరాకరించడం ఘోరమని పించింది. నేరారోపణ గావించి తమ అభిప్రాయాన్ని ప్రకటించే అవకాశాన్ని కూడా స్వయంసేవకులకు కల్పించకపోవడం ప్రజాస్వామ్యయుతం ఎంత మాత్రం కాదు. కాని ప్రభుత్వం వారికి ఇష్టం లేని పనిని చేసే సాహసం లేక చాలా పత్రికలు అలా ప్రవర్తించాయని భావించాం. అది నిజంగా పత్రికా లోకానికే అప్రతిష్టాకరమైన పని. అయితే కొంత విజ్ఞతను పాటించి కొద్ది సాహసంతో అప్పుడప్పుడైనా ప్రవర్తించిన పత్రికలు లేకపోలేదు. హిందూ, హితవాది ఇత్యాదులు. ఢిల్లీ ఆర్గనైజర్, క్రైసిస్ అనే పత్రిక ఒకటి చాలా తీవ్రంగా ముందుకు వచ్చాయి... అయితే ప్రభుత్వం మూడురోజులకొకసారి వాటి ప్రచురణను నిలిపివేస్తూ ధరావతులు కట్టమంటూ వాటిని సరిగా నడవనిచ్చేది కాదు. మన పత్రికల్లో ఒక్క ఆంధ్రపత్రిక కాబోలు నా చిన్న లేఖనొకదాన్ని ప్రచురించింది.

ఇటీవలి చరిత్ర 5 (14.8.1959/ స్వయం సేవకులకు శంఖారావం)లో చర్చల కోసం ఢిల్లీ వెళ్లిన గురూజీని అరెస్టు చేసిన సంగతి రాశారు. 6వ భాగం (21.8.1959) శీర్షిక, 'సంఘాన్ని అన్ని రకాల రాచివేయడమే తమ నిశ్చయమని ప్రభుత్వం'. ఆ అంశమే చర్చించారు. 7వ భాగం (28.8.1959) శీర్షిక,' 1,20,000 మందిచే సత్యాగ్రహం'. జరిగిన లాఠీచార్జిలు, బాష్పవాయు ప్రయోగాలు, మరణాలు, దొంగ కేసులు గురించి రాశారు. 8వ భాగం (4.9.1959) తారస్థాయికి చేరిన పోలీసుల చిత్రహింసల గురించి వెల్లడించింది. అర్ధరాత్రి స్వయంసేవకులను అడవులకు తీసుకుపోయి వదిలి వచ్చిన సంగతులు, తలగొరగడం, చెప్పుల దండలు వేసి అవమానించడం వంటి అంశాలు కూడా ఇందులో వర్ణించారు. తొమ్మిదో భాగం అలభ్యం. ఇంత జరుగుతున్నా స్వయంసేవకులు గురూజీ ఆదేశం మేరకు మౌనంగా భరించారు. అంతిమంగా సంఘాన్నే విజయం వరించింది. 'ఆర్ యస్ యస్ జిందాబాద్' శీర్షికతో వెలువడిన 10వ భాగం (18.9.1959)లో నిషేధం తొలగింపు. మళ్లీ శాఖలు, భగవాధ్వజం రెపరెపలు వంటి సుఖాంత సన్నివేశాలను వివరించారు.

డాక్టర్‌జీ నుంచి గాంధీజీని సంఘం గౌరవిస్తూనే ఉంది. గురూజీ కాలంలోను అదే విధంగా గౌరవించారు. పటేల్ లక్నో ప్రకటన ఇంతకు ముందు చదివాం. మరి ఎందుకు ఎలాంటి దర్యాప్తు లేకుండా, ఆధారాలు లేకుండా ఆర్ఎస్ఎస్ మీద నిషేధం విధించారు?

నిషేధం ఎందుకు?

'యుగధర్మ' విలేఖరి ఇచ్చిన ముఖ్యమైన వార్తలో ఇందుకు సమాధానం లభ్యమవుతుంది. ఆ విలేఖరి అందించిన సమాచారాన్ని 'ప్రభుత్వం సర్వోదయ సమాజాన్ని నిషేధిస్తుందా?' శీర్షికతో 'జాగృతి' (19.3.1949) వార్తగా ప్రచురించింది. పటేల్ వంటి రాజనీతిజ్ఞుడు కూడా ఇలాంటి పునాది లేని వాదన చేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆ వార్త ఇలా సాగింది: రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని నిషేధించడానికి గల ప్రబల కారణం దీనికి ఒక లిఖిత ప్రణాళిక లేకపోవడమే అని భారత



పండిత మౌళీచంద్రశర్మ

ఉప ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ మద్రాసులో అన్నట్టు స్పష్టమే. ఈ మధ్య నేను సర్వోదయ సమాజ్ కార్యదర్శి శ్రీ ఆర్ యస్ ధోత్రేగారు ఢిల్లీ వాస్తవ్యుడైన నా మిత్రునికి వ్రాసిన ఉత్తరం చూడడం తటస్థించింది. ఆ ఉత్తరం 3 ఫిబ్రవరి 1949న వ్రాయబడినది. కార్యదర్శి ఇలా వ్రాశారు. "ది సమాజ్ హ్యాజ్ నో కానిస్టిట్యూషన్ యాజ్ సచ్. ఇట్ ఈజ్ మెంట్ టు బి ఇనిస్టిట్యూషన్ విథౌట్ కానిస్టిట్యూషన్. సమాజానికి ప్రణాళిక అంటూ ఒకటి లేదు. అంటే అది ప్రణాళికా రహిత సంస్థయే".

ఒకమూల ప్రణాళిక లేదనే ప్రధాన దోషం వల్ల రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని నిర్దయగా అణచాలని ప్రయత్నిస్తూ మరొకవైపు ప్రణాళిక లేని సర్వోదయ సమాజాన్ని ప్రోత్సహించడం ఆశ్చర్య కరమైన విషయం. ప్రణాళిక లేనందువల్ల దీన్ని కూడా రహస్య సంస్థయే అనాలి. దీనివల్ల భారత ప్రభుత్వానికి ఎంతో భయంకర ప్రమాదం అని కూడా చెప్పాలి.

నెహ్రూ, పటేల్ ప్రభుత్వం సర్వోదయ సమాజాన్ని నిషేధించి త్వరలో ప్రణాళికను తయారు చేయవలసిందిగా ఆజ్ఞాపిస్తుందా? లేనిపక్షంలో భారత ప్రభుత్వం పక్షపాత భావాన్ని వహిస్తున్న గంభీరదోషాన్ని భరించవలసి ఉంటుంది.

రా.స్వ. సంఘాన్ని రాజకీయాలలోకి లాగాలని ఎంతో ప్రయత్నించినా లాభం లేకపోయిందనీ సంఘ నాయకులు తమ సాంస్కృతిక కార్యాన్ని వదలడం లేదనీ తెలుస్తోంది.' సంఘాన్ని రాజకీయాలలోకి లాగాలన్న కాంగ్రెస్ ప్రయత్నం ఒక వాస్తవం. నిషేధంలోను, ఎత్తివేసిన తరువాత భోగరాజు పట్టాభిసీతారామయ్య, జేబీ కృపలానీ, పురుషోత్తమ దాస్ టండన్ వంటివారి ప్రకటనలు ఇందుకు మంచి ఉదాహరణ.

ఆర్ఎస్ఎస్ స్థాపించిన దాదాపు 28 సంవత్స రాలకు లిఖిత ప్రణాళిక లేదని కేంద్రం భావించడం, అది కూడా గాంధీజీ హత్యకు గురైన తరువాత గుర్తుకు రావడం విడ్డూరమే. ఈ అంశం గురించి 'జాగృతి'/19.3.1949 సంపాదకీయం (గొఱ్ఱెపిల్ల : తోడేలు...??) చర్చించింది. మొదట ఆర్ఎస్ఎస్‌కు లిఖిత ప్రణాళిక లేదని వాదించిన ప్రభుత్వం, తరువాత దానిని రహస్య సంస్థగా చిత్రించడం వింత. ఇవే ఆ సంపాదకీయంలోని అంశాలు:

'జైళ్లకు వెళ్ళని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ కార్యకర్తలంతా కలిసి సంఘ ప్రణాళికను తయారు చేశారట. దానికి సంఘ నాయకుల ఆమోదం కూడా లభించిందనీ, శ్రీ టి.ఆర్. వెంకట్రామశాస్త్రి (తమిళనాడుకు చెందిన ప్రఖ్యాత న్యాయవాది) సర్దార్


చీకటి వెలుగుల రంగేళి...
జీవితమే ఒక దీపావళి.
ఈ దీపావళి మీ జీవితంలో
వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ...
మీకు, మీ కుటుంబ సభ్యులకు
దీపావళి
శుభాకాంక్షలు
గారపాటి సీతారామాంజనేయ చౌదరి
బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

వల్లభ భాయిగారికి ఆ ప్రణాళికను అందజేయగలరనీ వార్తలు వస్తున్నాయి. రా.స్వ.సంఘం, ప్రభుత్వం మధ్య సామరస్యమేర్పడే శుభ సమయం సమీపించిందని ప్రజలు ఆనందిస్తున్నారు.....

ప్రభుత్వం ఆదిలో సంఘం మీద విచిత్రమైన నేరాలను మోపింది. చదవడానికి చక్కగా ఉన్నా ఎన్నో క్రమలను కూడా కల్పించిందా ప్రభుత్వ వైఖరి. చెప్పిందే చెప్పినట్లు ఆ నేరాలనే ఎన్నోసార్లు తరచి తరచి చెప్పినా ప్రజలను నమ్మించాలని ప్రయత్నించినా ప్రభుత్వం మాత్రం ప్రజలను విశ్వసించలేదు. రా.స్వ. సంఘం మీద మోపిన నేరాలకు తగిన సాక్ష్యాలు చూపించమనీ, లేకపోతే నిష్పాక్షికమైన ఒక న్యాయ సంఘం ముందు ఈ విషయాన్ని విచారించమనీ ప్రజలంతా ప్రభుత్వాన్ని అర్థించారు. కానీ ప్రభుత్వం ఈ మాటనే వినిపించుకోలేదు....

ప్రజలు అప్పట్లో దుఃఖం వల్ల కొంతవరకు ఈ విషయాన్ని నమ్మారు. కానీ అటు తరువాత అవన్నీ కేవలం కల్పితాలనీ, బూటకాలనీ వారికి పూర్తిగా తెలిసిపోయింది. ఈ హత్యలో రా.స్వ. సంఘానికి సంబంధం లేదని గ్రహించగలిగారు.

వారు సత్యాగ్రహం ఆరంభించక ముందే వారి నాయకుడు అన్ని అనుమానాలకూ సర్వోచితమైన సమాధానాలిచ్చారు. లౌకికరాజ్యం, రాజ్యధ్వజం, ప్రత్యేక సైన్యం ఈ మూడు విషయాల పట్ల తమ వైఖరిని స్పష్టం చేశారు. అయినా ఈనాటివరకు కాంగ్రెసు అగ్రనాయకులు, కొందరు ఛోటానాయకులు కొందరు మంత్రులు అవే అనుమానాలను మాటమాటకీ ప్రదర్శించారు.

కొద్దినెలలు గడిచాయి. ప్రభుత్వం రంగు మార్చింది. ఇది రహస్యోద్యమం అన్నారు. ప్రణాళిక అనేది ఈ సంస్థకు లేదన్నారు. ఆదర్శాలు, ఆశయాలు వెల్లడి చేయడంలేదన్నారు.

సర్వోదయ సమాజానికి కూడా ప్రణాళిక లేదే. కాగితాల మీద లిపి ద్వారా వ్రాయబడిన ప్రణాళిక ఉన్నదానికంటే ప్రణాళిక అనేది ఒకటి లేకపోయినా చక్కగానే పనిచేయవచ్చు అని సమాజీయులు వాదిస్తారు. ప్రభుత్వం కూడా ఈ 'సమాజ్'ను ప్రణాళికను ప్రచురించని రహస్య సంస్థగా చాటి, చట్ట విరుద్ధంగా చాటలేదు. ఈ వాదనను ఆధారంగా తీసికొని కొందరు ప్రముఖులు సంఘం కూడా తన ప్రణాళికను ప్రకటించనక్కరలేదు అని అంటున్నారు. కానీ, సంఘ కార్యకర్తలు మాత్రం నిర్భయంగా ప్రకటించడానికి పూనుకోవడం ముదావహం. ఈ వాదన ప్రజలకంత రుచించదు కూడాను.'

ప్రణాళిక సిద్ధం

కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన మీదట లిఖిత



వెంకటరామ శాస్త్రి

ప్రణాళికను సంఘం రూపొందించుకున్నట్టు 'జాగృతి' 30.3.1949 సంచిక వెల్లడించింది. అదే, 'రా.స్వ. సంఘ ప్రణాళిక సంసిద్ధం: ఇక ప్రభుత్వమే త్వరలో నిషేధం తొలగించాలి' న్యూఢిల్లీ (మార్చి 17) డేట్‌లైన్‌తో ఆ వార్త ఇలా సాగింది: 'రాష్ట్రీయ స్వయంసేవక సంఘం లిఖిత ప్రణాళికలు రెండూ (ఒకటి హిందీలో అసలు వ్రాయబడినది. దాని అనువాదం ఇంగ్లీషులోనికి మరొకటి) ప్రతులు గురూజీ తరఫున నిన్నటి దినమున సర్దార్ వల్లభాయి పటేల్‌కు అందజేయబడినాయి. పౌరసత్వ హక్కుల రక్షణ కోరుతూ, ఈ సంఘానికి సంబంధించిన న్యాయనమ్మతమైన వినికొరకు శ్రీ (టీవీ వెంకటరామ) శాస్త్రిగారు కృషి సల్పుతున్నట్టు పాఠకులకు విదితమే. సంఘం మీద నిషేధాన్ని తొలగించడానికి ప్రభుత్వం వారు పెట్టిన షరతులను గమనించి, భారత ఉపప్రధాని సర్దార్‌పటేల్‌తో సంప్రదింపులూ, ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపిన తరువాత శ్రీ శాస్త్రి సియోనీ జైలులో శ్రీ గోళ్వాల్కర్‌ను రెండుసార్లు కలుసుకున్నారు. మొదటిసారి ప్రభుత్వం వారు కోరిన షరతులను తెలిపి వారి ఆమోదాన్ని పొందడానికీ, తరువాత నిర్బంధింపబడకుండా బయటనున్న సంఘ కార్యకర్తలు అంతా చేరి ప్రణాళిక తయారు చేసిన తరువాత శ్రీ శాస్త్రిగారి లాంటి మేధావంతుల వివరణలు పొంది పరిపూర్తి గావింపబడిన తరువాత శ్రీ గోళ్వాల్కర్‌గారి ఆమోదాన్ని పొందడానికి రెండవసారి – శ్రీ గోళ్వాల్కర్ ఈ ప్రణాళికను ఆమోదించినట్టు ఇక ముందు ఎక్కువ ఆలస్యం కాకుండా ఉండేందుకు శ్రీశాస్త్రిగారినే తన తరఫున ఆ ప్రణాళికను అప్పగించడానికి కోరినట్లున్నూ తెలుస్తోంది.'

ప్రణాళికలో ఏముంది?

హిందుస్తాన్ సమాచార్ ఇచ్చిన సమాచారం మేరకు టైపు చేయగా పది పేజీలకు మించని మొత్తం ప్రణాళికలో ప్రభుత్వం కోరిన అన్ని షరతులనూ సంఘం పూర్తి చేసిందనీ తెలుస్తోంది. ప్రభుత్వ వైఖరి దీనిపట్ల ఈ వారాంతంలోగా స్పష్టం కాగలదని అభిజ్ఞులు భావిస్తున్నారు. ప్రణాళికలో పొందుపరిచిన అంశాలు:

భూమిక: హిందువులలో లోతులంట పాతుకు కూర్చున్న వర్ణ, వర్గ, కుల తత్వ విభేదాల ద్వారా పుట్టే క్షుద్ర స్వార్థాన్ని రూపుమాపి మునుపటి తమ మహత్తును తెలిసికొనేటట్టు చేసి పరస్పర ప్రేమ త్యాగబుద్ధి కలిగి నిస్వార్థ బుద్ధితో సమాజసేవ చేస్తూ అనుశాసనానికి బద్ధులై క్రమశిక్షణకు లోబడ్డ సామూహిక జీవితాన్ని గడపడం నేర్చి సర్వ విధాభ్యుదయాన్ని కల్గింపచేసే అలాంటి సంస్థ ఉండటం అత్యవసరమని భూమికలో పేర్కొనబడింది.

ఆదర్శాలూ-ఆశయాలు: ధర్మాన్నీ సంస్కృతిని ప్రాతిపదికగా తీసుకొని హిందువులలో ఉన్న విభిన్న వర్గాలన్నింటినీ ఒకచోట చేర్చి మన మాతృభూమి భారత వర్ష సర్వవిధాభివృద్ధికి గాను ఇతోధిక కృషి చేసేందుకు సమాజాన్ని పునరుజ్జీవింప చేయడమూ సముద్ధరించడమే ప్రధాన ఆశయం.

తమ వైఖరి గురించి ప్రస్తావిస్తూ, అన్ని వర్గాల వారిపట్లా అన్ని మతాల వారి పట్లా హిందూ ధర్మానికి ప్రాణప్రదమైన సహన భావాన్ని తప్పకుండా ప్రదర్శిస్తూందని సమాజ నైసర్గికాభివృద్ధి పొందాలనే తత్వంతో ఏకీభవిస్తుందని తన ఆశయాల సాధనకై న్యాయబద్ధమైన చట్టబద్ధమైన మార్గాలనే అనుసరిస్తుందని తెలియచేయబడింది.

రాజకీయాలు లేవు: రాజకీయాలకు సంపూర్ణంగా స్వస్తి చెప్పి సాంస్కృతిక రంగంలో పనిచేస్తుందని సంఘ సభ్యులకు వ్యక్తిగతంగా తమకు ఇచ్చవచ్చిన రాజకీయ సంస్థలో చేరడానికి అధికారం ఇవ్వబడుతుందని తెలియచేయడమైనది.

ప్రజాతంత్రం పట్ల విశ్వాసం: కార్య నిర్వహణకు ప్రముఖాధికారియైన ప్రధాన కార్యదర్శి ప్రాంత ప్రముఖులు ఎన్నుకోబడతారు. తద్వారా ప్రణాళిక ప్రజాతంత్రాత్మకమై తన సాంస్కృతిక కార్యాన్ని మాత్రం విడువదు అని కూడా ఉద్ఘాటించబడింది.

ధ్వజం: తమ ధ్వజంగా అనాది నుంచి

With Best Compliments from :

KRISHNADAS & CO.

JEWELLERY EXPORTERS & IMPORTERS

(Appointed Jewellery Valuer, Govt. of India)

Amrutha Hills, Topaz Building, Green Lands Road,
Somajiguda, Hyderabad - 500 082. INDIA
Email : kdjewels@gmail.com

Off : 040 - 2340 7723 - 2340 3430
Res : 040 - 2354 1271



హిందువులకు చిహ్నంగా ప్రాణప్రదంగా వస్తున్న భగవా (కాషాయ) ధ్వజాన్ని స్వీకరించినా రాజ్యధ్వజం పట్ల విశ్వాసమూ గౌరవమూ సంఘం ప్రదర్శించి తీరుతుంది ('జాగృతి' 30.3.1949).

నెహ్రూకు గురూజీ హెచ్చరిక

'జాగృతి'/ 23.3.1956 సంచికలో నెహ్రూ వైఖరి పట్ల గురూజీ తన లేఖలలో వ్యక్తీకరించిన నిరసన తెలుస్తుంది. తొమ్మిది నెలల నిషేధం తరువాత పరిస్థితి ఆర్ఎస్ఎస్ నిర్దోషిత్వాన్ని రుజువు చేసింది. నిషేధం ఎత్తివేయాలని కోరుతూ గురూజీ నెహ్రూకు కొన్ని లేఖలు రాశారు. చివరికి సెప్టెంబర్ 27న తన కార్యదర్శి ఏవీ పాయ్ ద్వారా నెహ్రూ జవాబిచ్చారు. 'సంఘంపై నిషేధం తొలగించే ప్రశ్న గృహమంత్రిత్వ శాఖకు సంబంధించింది. మీ ఉత్తరం అక్కడికి పంపబడ్డది. కాని ఆర్యస్యస్ నిర్దోషి అని అంగీకరించం. మా వద్ద చాలా సాక్ష్యం ఉంది. ఇంకా వస్తోంది. ఆర్యస్యస్ నిషేధింప బడక ముందు యు.పి. ప్రభుత్వం సంఘ అకృత్యాలనుగూర్చి మీకు కూడా తెలిపారు. నాయకులు చెప్పే దానికి అనుచరుల ఆచరణకు చాలా తారతమ్యం ఉంటోంది" అని రాశారు. దీనికి 3.11.1948న రాసిన లేఖలో ప్రత్యుత్తరంలో నెహ్రూతో ముఖాముఖీని కోరారు. జవాబు లేదు. 10.9.1948న మరొక ఉత్తరం రాశారు. చివరికి 12.9.1948న రాసిన లేఖలో గురూజీ నెహ్రూని 'మందలించారు'. 'మా కంటే మా సంఘ సభ్యుల అందరికంటే సంఘాన్ని గురించి మీకు ఎక్కువ తెలుసునని మీరు అనుకోవడం అనుచితం' అని రాశారు. 'మీ భోగట్టా మా కార్యక్రమాలు జాతీయ వ్యతిరేకాలని పేర్కొన్నట్టుంది. ఇది చాలా తీవ్రమైన ఆరోపణ. దీని విషయం తేలికగా వదలడానికి వీలులేదు. దీనికి ఆధారాలు కావాలి. బరువైన పసవున్న ఆధారాలు కావాలి. మీ అభిప్రాయాలు ప్రకటిస్తే కుదరదు. ఏవో సాక్ష్యాలున్నాయని ఊరుకుంటే కుదరదు... మీరు పాడిందే పాటగా మా దగ్గర సాక్ష్యం ఉందంటున్నంత కాలం అది అంతా అబద్ధమనీ, మాకన్యాయం జరుగుతోందనే సత్యాన్ని పదే పదే వక్కాణించక తప్పదు'

కక్ష కట్టిన కేంద్రం

గాంధీజీ హత్య వార్త వెలువడిన తొలినాళ్లలో ఆర్ఎన్ఎస్ సభ్యులు ఎదుర్కొన్న హింస దారుణమైనది. తరువాత దేశంలో మార్పు వచ్చింది. 'జాగృతి', 5.3.1949 పే2లో 'విడుదల-శిక్ష' శీర్షికతో ఈ వార్తలు ఇచ్చారు. సత్యాగ్రహం సందర్భంలో అరెస్టు చేసిన శ్రీహర భగవాన్ దాస్ శర్మ, రామకృష్ణన్‌లతో పాటు మొత్తం వంద మంది విద్యార్థులను ఫిబ్రవరి 28, 1949న మద్రాసు ప్రభుత్వం విడుదల చేసింది. వీరిని సగౌరవంగా ప్రజలు స్వాగతించారు. ప్రభుత్వం, పోలీసులు ఎంత గుడ్డిగా వ్యవహరించారో తెలిసే వార్త కూడా ఈ పేజీలోనే ఉంది. డొమీనియన్ లా రిపోర్టరు వామనరావ్ దేశ్‌ముఖ్ ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలకు నాయకత్వం వహిస్తున్నారన్న ఆరోపణతో మద్రాస్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్ మూడు నెలలు శిక్ష విధించారు. తాను ఆ సమయంలో అక్కడ ఉన్నానే తప్ప, సత్యాగ్రహానికీ తనకూ ఎలాంటి సంబంధం లేదని, ఉద్యోగం పని మీదనే మద్రాసు వచ్చానని ఆయన మొత్తుకున్నా లాభం లేకపోయింది. జనవరి 21,1949న నిర్బంధించిన శ్రీనివాస అనంతా చార్యులు, ఎన్ మహేశ్వరరావు, జి. రామచంద్రరావు, ఉమాపతి వర్మ, వై. వెంక టేశ్వరరావు, పి. హనుమంతరావు, శంకరనారాయణ శాస్త్రిలను (బందరు) కూడా ఫిబ్రవరి 2న విడుదల చేశారు. జనవరి 24, అంతకు ముందు విజయవాడలో సత్యాగ్రహం చేసి అరెస్టయిన వారిని బళ్లారి కేంద్ర కారాగారంలో ఉంచారు. ఏ క్లాసు ఇమ్మని కోర్టు ఆదేశించినా వారికి ఇవ్వలేదు. సంఘంతో సంబంధం ఉందన్న ఆరోపణతో 1948 డిసెంబర్ ఆఖరివారంలో అరెస్టు చేసిన అడ్వకేట్ అరేపల్లి వేణుగోపాలరెడ్డి (కర్నూలు) మూడుమాసాల తరువాత వేలూరు కేంద్ర కారాగారం నుంచి విడుదలయ్యారు. నర్సారావు పేటకు చెందిన పాలపర్తి వీరాంజనేయులు బళ్లారి జైలులో రెండు నెలలు శిక్ష అనుభవించి 15.4.1949న స్వగ్రామం చేరుకున్నారు ('జాగృతి'/23.4.1949).

జైళ్లలో మరణాలు


చౌధరీ అనే సంఘ సత్యాగ్రహి అకోలా జైలులో న్యుమోనియాతో మరణించారు. బరేలీ జైలులో జైలుగుడ్డలు ధరించడానికి నిరాకరించిన రాధాకృష్ణ అనే సత్యాగ్రహిని జనవరిలో చలిలో ఆరుబయట నిలబెట్టారు. ఆయన కూడా న్యుమోనియాతో చనిపోయారు. ఈ వార్తతో ఆయన తండ్రి ఆత్మహత్య చేసుకున్నారు. మధ్య పరగణాలకు చెందిన వాసుదేవ్ పతంగే అనే సత్యాగ్రహి విష జ్వరంతో జైలు నుంచి విడుదలైన గంటలోనే చనిపోయారు. కాశీలో ఎంఏ విద్యార్థి రామదులారే పాండే పోలీసు హింసతో రామకృష్ణ వైద్యశాలలో మరణించారు. పూనాకు చెందిన స్వయంసేవక్ విశ్వనాథ్ రసోల్ జైలులో చనిపోయారు('జాగృతి'/ 12.3.1949) .

జైళ్లలో ఉన్న సంఘ సత్యాగ్రహులపై జరుగు తున్న దమనకాండ గురించి 'జాగృతి'/19.3.1949 సంచిక, 12వ పేజీ నిండా సమాచారం ఉంది. గ్వాలియర్ కేంద్ర కారాగారంలో జనవరి 27న సత్యాగ్రహులపై లాఠీఛార్జీ జరిగింది. ఆనందీ బిహారీ మిశ్రా అనే కేంద్ర శాసనసభ్యులు (ఎంపీ) దీని గురించి ఆరా తీసి పత్రికా ముఖంగా తెలియచేశారు. తమ డిమాండ్లు నెరవేర్చడానికి నిరాకరించి జైలురు వెళ్లిపోతుంటే అంతా తమ మీద నుంచి నడిచి వెళ్లండని పడుకున్నారు. దీనితో సిబ్బంది కొందరు దొంగలను పిలుచుకువచ్చి అంతా కలసి సత్యాగ్రహుల మీద దాడి చేశారు. దీనిమీద దర్యాప్తు జరుపుతామని తరువాత ప్రభుత్వం ప్రకటించింది. మధుర కేంద్ర కారాగారం ఉదంతం మరీ దారుణం. ఫిబ్రవరి 11, 1949 బి క్లాసు సత్యాగ్రహులతో పాటు, ఆ జైలులో ఉన్న స్వయంసేవకులందరినీ స్పృహ కోల్పోయే వరకు కొట్టారు. కొందరిని సిటీ సివిల్ ఆసుపత్రిలో చేర్చారు. కొందరికి 25 వరకు కూడా స్పృహ రాలేదు.

బెరెల్లీ కేంద్ర కారాగారంలోను దమనకాండ జరిగింది. కానీ ఫిబ్రవరి 19 వరకు ఇది బయట వడలేదు. స్వయంసేవకులంతా పాటలు పాడినందుకు ఈ శిక్ష అనుభవించవలసి వచ్చింది. జోధ్‌పూర్ జైలు ఉదంతం వింటే నిజంగా మనకు స్వాతంత్ర్యం వచ్చిందా అన్న అనుమానం కలుగుతుందని 'జాగృతి' వ్యాఖ్యానించింది. ఫిబ్రవరి 6,1949న రాజస్థాన్ ప్రధాని (సీఎం) ఆ జైలును చూడడానికి వచ్చారు. స్వయంసేవకులు ఏదైనా సందేశం ఇవ్వాలని కోరారు. అందుకు ఆయన తాను మాట్లాడితే ఆర్ఎస్ఎస్‌కు సమర్థనలా ఉంటుందని సమాధానం ఇచ్చారు. దీనితో స్వయంసేవకులు భారతమాతాకు జై అంటూ నినదించారు. ఇదే తప్పయింది. కొందరు నేరగాళ్లను తీసుకువచ్చి సిబ్బంది స్వయంసేవకులను తీవ్రంగా కొట్టారు. రాళ్లూ, చెప్పులూ కూడా ఉపయోగించారు. దీని మీద దర్యాప్తు చేయించాలని కొందరు నగర ప్రముఖులు ఫిబ్రవరి 9న ముఖ్యమంత్రిని కోరారు. వీటన్నిటికీ ముందు ఆర్ఎన్ఎస్ ప్రధాన



కావేం రమేశ్
ప్రాంత కార్యవాహ, ఆర్ఎస్ఎస్, తెలంగాణ


With Best Compliments from :
BHAGYANAGAR
HATCHERIES PVT. LTD.
D.No. 3-1-4, Lingojiguda,
Saroornagar, HYDERABAD - 35.
SEETHARAMA RAJU
POULTRY FARMS
(Producers of : QUALITY EGGS)
D.No. 3-1-4, Lingojiguda,
Saroornagar, HYDERABAD - 35.

కార్యాలయం హెడ్గెవార్‌భవన్‌ను ప్రభుత్వం జప్తు చేసింది (జూలై 17, 1949న తిరిగి అప్పగించారు).

జైళ్లలో సంఘ సత్యాగ్రహులు చవిచూస్తున్న నరకం గురించి 'జాగృతి'/ 9.4.1949 సంపాదకీయం, 'సంధి గడియలు' పేర్కొన్నది కూడా. ఇదే సంచికలో 'రా.స్వ. సం.పై ప్రభుత్వం దాడి' మరొక ముఖ్యమైన పరిణామం. విద్యాసంస్థలలో పనిచేసేవారు ఎవరూ సంఘంతో సంబంధం కలిగి ఉండమని లిఖిత పూర్వకంగా తెలియచేయాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల గురించి ఈ వ్యాసం వివరించింది. 'జాగృతి'/ 14.4.1949 సంచిక ముఖపత్ర కథనం 'హక్కుల సముపార్జనకు నిరశన దీక్ష తప్పా?' లో పంజాబ్ జైళ్లలో సత్యాగ్రహులు ఎదుర్కొంటున్న దమనకాండను వివరించారు. నిరశన దీక్షలో ఉన్నవారిని కొట్టి వారితో అన్నం తినిపించారు. విరిగిన పాలను తాగించారు. ఇదే సంచిక రెండో పేజీలో మరొక దారుణమైన సమాచారం ఉంది. నిరశనతో నీరసించిన తరువాత సత్యాగ్రహులను బయటకు పంపుతున్నారు.

నిజాలు ముందే తెలుసుకున్న పెద్దలు

ఇంత జరిగినా సర్దార్ పటేల్ ఏం మాట్లాడారు? 'యథాతథమే' శీర్షికతో ఫిబ్రవరి 9,1948న న్యూఢిల్లీలో కేంద్ర శాసనసభలో వేయబడిన కొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ భారత ఉప ప్రధాని సర్దార్ పటేల్ ఇలా వెల్లడించారు.

'కేంద్ర ప్రభుత్వ పాలిత ప్రాంతాలలో రా.స్వ. సంఘం కార్యకలాపాలలో పాల్గొనడం వల్ల నిర్బంధింపబడ్డవారు 2448 మంది. రా.స్వ. సం. నిర్బంధితులు పేము బెత్తాలతోను లాఠీలతోను కొట్టబడ్డారన్న విషయం ఎంతమాత్రం రూఢి కాదు. శిక్షింపబడినవారు కొందరు తమ్ములను జైళ్లలో బాగా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతూ నిరశన వ్రతం చేశారు. కాని ఆ నిరశన వ్రతం బేషరతుగా ఆపుకొన బడ్డది.' సంయుక్త ప్రాంత జైళ్లు స్వర్గతుల్యాలని పార్లమెంటరీ కార్యదర్శి గోవింద సహాయ్ కూడా ప్రకటించారు.

గాంధీజీ హత్య జరిగిన ఆరు రోజుల తరువాత ఫిబ్రవరి 5,1948న ప్రథమ ప్రధాని నెహ్రూ ముఖ్య మంత్రులకు రాసిన లేఖలో ఆర్ఎస్ఎస్‌ను నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన తీర్మానాన్ని తప్పని సరిగా చూడండి అని రాశారు. ఆ హత్య జరిగిన తీరునుబట్టి అదొక వ్యక్తి లేదా చిన్న సమూహం చేసిన పని కాదని కూడా అర్థమవుతుందని అన్నారు. కానీ ఆర్ఎస్ఎస్ పేరు ప్రస్తావించలేదు. హత్య పట్ల ప్రజానీకంలో వచ్చిన ప్రతిస్పందనను మనం కొంత అర్థం చేసుకోవాలి. ఆర్ఎస్ఎస్, హిందూ మహాసభ



సభ్యులకు వ్యతిరేకంగా దేశమంతటా హింసాత్మక పంథాలో నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఆ సంస్థల కార్యాలయాల మీద దాడులు జరిగిన సంగతి కూడా మనం చూశాం అని ఆయనే రాశారు.

మరొక సమాచారం ప్రకారం ఈ ఇద్దరికీ ఆర్ఎస్ఎస్‌పై పడినది నింద మాత్రమేనన్న సంగతి బాగా తెలుసు. ఫిబ్రవరి 27,1948న నాటి కేంద్ర హోంమంత్రి, ఉపప్రధాని సర్దార్ పటేల్ ప్రధాని నెహ్రూకు రాసిన ఒక లేఖను ఇటీవలనే ఆర్ఎస్ఎస్ ప్రముఖుడు రాంమాధవ్ బయట పెట్టారు. 'ఔట్‌లుక్' పత్రిక ఈ లేఖను తన వెబ్‌సైట్‌లో ఫిబ్రవరి 3, 2022న వెల్లడించింది. హత్యతో ఆర్ఎస్ఎస్‌కు సంబంధం లేదని ఆ లేఖలోనే పటేల్ నెహ్రూకు తెలియచేశారు. అంటే హత్య జరిగిన నెలకే అలాంటి నిర్ధారణకు హోంమంత్రి వచ్చారు. అయినా ఆర్ఎస్ఎస్ మీద దారుణమైన నిర్బంధం కొనసాగింది.

ఈ నేపథ్యంలోనే 'శాస్త్రిగారి (టీవి వెంకటరామ శాస్త్రి) ప్రయత్నాన్ని ప్రభుత్వం త్రోసిపుచ్చింది' ('జాగృతి': 13.7.1949) వార్త కనిపిస్తుంది.

'రాష్ట్రీయ స్వయంసేవక సంఘానికీ నాకూ మూల సిద్ధాంతాలలో అభిప్రాయ భేదాలున్నందువల్ల సంఘానికీ ప్రభుత్వానికీ మధ్య సంప్రదింపులు జరగటం అనవసరమేగాక నిష్ఫలం కూడాను' అని భారత ఉపప్రధాని సర్దార్‌పటేల్, సంఘానికీ ప్రభుత్వానికీ మధ్య సామరస్యాన్ని నెలకొల్పడానికి ప్రయత్నించిన వెంకటశాస్త్రికి ఒక లేఖ వ్రాశారు. కేంద్ర ప్రభుత్వానిది నిరంకుశత్వమని ఆయన విమర్శించారు. ఆర్ఎస్ఎస్ రాజకీయాలలోకి వస్తుందని ప్రభుత్వం హడలిపోతున్నదా? అని ఆయన ప్రశ్నించారు. కానీ ఈ ప్రకటనతో 'జాగృతి' వారపత్రిక వెలువడడానికి ఒకరోజు ముందు జూలై 12న కేంద్రం ఆర్ఎస్ఎస్ మీద నిషేధం ఎత్తివేసింది. ఆ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం ఎన్నో డొంక తిరుగుడు ప్రకటనలు ఇచ్చింది. జైళ్లలో స్వయంసేవకులు, వారి కుటుంబ సభ్యులు కూడా నరకమనుభవించారు. గాంధీజీ పట్ల తమకు ఉన్న అపారమైన భక్తిప్రపత్తులను వారు ఈ తీరులో వ్యక్తీకరించారు. జూలై 13న బైతుల్ జైలు నుంచి గురూజీని విడుదల చేశారు. మోహితే మైదానంలో జూలై 18న తిరిగి శాఖా కార్యక్రమం మొదలయింది.

నిషేధం తొలగింపుపై 'జాగృతి', 24.7.1949 సంచిక సంపాదకీయంలో ఇలా పేర్కొన్నది. 'కాంగ్రెసు ప్రభుత్వం కండ్లు విప్పింది. పదునెన్మిది నెలలుగా రాష్ట్రీయ స్వయంసేవక సంఘం మీద ఉంచిన నిషేధాన్ని షరతుల వినా తొలగించి ఇన్నాళ్లు చేసిన దురంతాలకు కొంతవరకు ప్రాయశ్చిత్తం కావించుకొన్నది' అంటూ మొదలైందీ సంపాదకీయం. ఫిబ్రవరి 4,1948న నిషేధించిన దరిమిలా కేంద్రం చేసిన ఆరోపణలను తరువాత మళ్లీ ఎందుకు ప్రస్తావించలేదని ఈ సంపాదకీయం ప్రశ్నించింది. ఆయుధాలు పోగుచేసారన్న ఆరోపణ వరకు ఒక్కదానినీ రుజువు చేయలేకపోయారని కూడా ఆరోపించింది. 'ప్రభుత్వం ఆ నేరాలను వృథాగా మోపి ప్రజాతంత్ర రాజ్యానికి తీరని కళంకాన్ని ఆపాదించింద'ని అభిశంసించింది.

'మేరుశిఖరంలా, మహాజ్యోతిలా తమ మార్గంలో దృఢవ్రతులై నిల్చి, లక్షలాది తమ అనుయాయులకు వెల్గు చూపి 18 నెలల అగ్నిపరీక్షలో మేలు బంగారుగా వెలుగొందుతూ తిరిగి సారథ్యాన్ని వహించి పార్థసారథియై భాసించబోతున్న సంఘ నాయకులు శ్రీ మాధవరావ్ సదాశివ గోళ్వాల్కర్‌కు మా స్వాగతం, మా ప్రణామాంజలులు.' అని ఈ సంపాదకీయం ముగించడం సముచితంగా కనిపిస్తుంది.

కేంద్ర ప్రభుత్వం పెట్టిన షరతులకు గురూజీ అంగీకరించిన మీదటే నిషేధం తొలగిందన్న ఒక వాదన లేవదీశారు. దానిని గురూజీ ఖండించారు. 'జాగృతి'/24.7.1949 సంచికలో వివరాలు చూడవచ్చు. 'శ్రీగోళ్వాల్కర్ ఎట్టి హామీ ఇవ్వలేదు: మౌళీచంద్రశ్వర శర్మ ప్రకటన' అన్న వార్తలో ఇవి ఉన్నాయి.

'భారత ప్రభుత్వం రా.స్వ. సంఘం మీద నిషేధాన్ని తొలగించినందుకు యావద్దేశం సంతోషంతో తన్మయమౌతోంది. ప్రభుత్వం ఈ చర్యను హఠాత్తుగా తీసుకోలేదు. చాలాకాలం నుంచి అందరూ ఎదురుచూస్తున్నదే'నని చివరిరోజుల్లో సంఘం మీద నిషేధాన్ని తొలిగించేందుకు ప్రయత్నించిన శ్రీ మౌళీచంద్రశర్మ గారు (ప్రధాన కార్యదర్శి, జనాధికార సమితి, ఢిల్లీ) ఉద్ఘాటించారు....

శ్రీ గోళ్వాల్కర్‌ను కలసికొని ప్రస్తుతం దేశం



స్థాపితం : 2001 విశ్వసనీయత - భద్రత - పారదర్శకత సంస్థ లక్ష్యంగా

ది కాకతీయ మ్యూచ్‌వల్లి ఎయిడెడ్ త్రిఫ్ట్ & క్రెడిట్ కో - ఆపరేటివ్ సొసైటీ (లి), తెనాలి.

(ర.నెం. A.M.C/G.N.T./D.C.O/2001/532)

ఎన్.జి.ఓ.ఎస్ కళ్యాణ మండపము ఎదురుగా, సత్యనారాయణపార్కు రోడ్డు, కొత్తపేట, తెనాలి.
ఫోన్ నెం : 08644 - 235671, 235672.

ఖాతాదారులకు మా సేవలు

★ 13 నెలల నుంచి 24 నెలల డిపాజిట్స్‌పై అత్యధిక వడ్డీ 9%

★ సీనియర్ సిటిజన్స్‌కు 13 నెలలు, ఆపై కాలపు డిపాజిట్స్‌పై ఒక శాతం అదనపు వడ్డీ 10%

★ ప్రతిరోజూ తక్కువ వడ్డీ11.5% కే తక్షణం మంజూరయ్యే **'గోల్డులోన్స్'**

★ ఇళ్ళు, ఇళ్ళ స్థలాల హామీపైన, వ్యక్తిగత జామీనుపైన 15% వడ్డీపై అప్పలివ్వబడును.

అమలులో ఉన్న పథకాలు

1. సీనియర్ సిటిజన్స్‌కు, వికలాంగులకు **'డోర్ సర్వీస్'** సౌకర్యం కలదు.
2. తక్కువ డిపాజిట్, తక్కువ అద్దెతో **'లాకర్స్'** సదుపాయం కలదు.
3. చిన్న చిన్న పొదుపు మొత్తాలతో పెద్ద మొత్తం పొందేందుకు రోజువారీ డిపాజిట్ పథకం (180రోజులు)
4. ఎక్కువ వడ్డీ లభించు నెలవారీ రికరింగ్ డిపాజిట్స్ పథకం.

బి. 01-02-2023 నుండి డిపాజిట్స్‌పై అమలులో ఉన్న వడ్డీ రేట్ల వివరములు

సేవింగ్స్ ఖాతా పై	- 5%
30 రోజుల నుండి 45 రోజుల వరకు	- 5%
46 రోజుల నుండి 90 రోజుల వరకు	- 6.5%
91 రోజుల నుండి 180 రోజుల వరకు	- 7%
181 రోజుల నుండి 1సం॥ వరకు	- 7.5%
13 నెలల నుంచి 24 నెలల వరకు	- 9%

సీనియర్ సిటిజన్స్‌కు13 నెలలు ఆపై కాలపు డిపాజిట్స్‌నకు ఒక శాతం అదనపు వడ్డీ

MIS ఫిక్స్‌డ్ డిపాజిట్స్ వివరములు

(ప్రతి లక్ష రూపాయలకి నెలకు)

13 నెలల నుండి 24 నెలల వరకు	
నార్మల్ సిటిజన్స్‌కు	- 8.5% - 699/-
సీనియర్ సిటిజన్స్‌కు	- 9.5% - 781/-

ది కాకతీయ కో – ఆపరేటివ్ సొసైటీలో సభ్యులుగా చేరండి.
డిపాజిట్స్ చేయండి – అధిక లాభం, విలువైన సేవలు పొందండి.

మా బ్రాంచీలు

గుంటూరు	అంగలకుదురు	కొల్లూరు
0863 - 3500785	08644 - 233299	08644 - 243788
బాపట్ల	కొల్లిపర	రేపల్లె
08643 - 224051	08644- 245399	08648- 222388
మంగళగిరి	చెరుకుపల్లి	పొన్నూరు
08645 - 231255	08648-294422	08643 - 294400

సెక్రటరీ : కనమర్లపూడి ఝాన్సీలక్ష్మి

అనుభవిస్తున్న విషమ పరిస్థితులను గురించి చర్చించాను. దేశంలో ఉన్న స్వల్పవైమనస్యాలకు ఇది అదను కాదని కూడా తెల్పాను. శ్రీ గోళ్వాల్కర్ కూడా ఇవే భావాలను హృదయపూర్తిగా వ్యక్త పరచడమేగాక, తాను దేశాన్ని అన్నివిధాలా రక్షించేందుకు బాధ్యత వహించగలనని కూడా తెల్పారు.

తరువాత నాకు శ్రీ గోళ్వాల్కర్ ఒక లేఖ వ్రాశారు. తాము ఇదివరలో అంటే పటేల్‌తో సంప్రదింపులు ముగిసిన తరువాత నవంబర్‌లో చేసిన ప్రకటనలో ప్రణాళికలోనూ అనుమానాలు లేకుండా ప్రతి సమస్యను విస్పష్టంగా పేర్కొన్నానని ఆ లేఖలో పేర్కొన్నారు. ఆ లేఖను నేను సీపీ ప్రభుత్వానికి చూపాను. సీపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి ఆ లేఖను అందించింది. కేంద్ర ప్రభుత్వమీ విషయాన్ని గమనించి నిషేధాన్ని తొలగించింది.'

వివాదం పరిష్కారమైన తరువాత కూడా గురూజీ తన పెద్దరికాన్ని నిలుపుకున్నారు. 'జాగృతి', 24.7.1949 సంచికలో 'గతాన్ని విస్మరించడమే మంచిది: నాగపూర్‌లో శ్రీ గోళ్వాల్కర్ ప్రకటన' చదివితే తెలుస్తుంది. రాష్ట్రీయ స్వయంసేవక సంఘం తిరిగి స్వేచ్ఛగా తన కార్యకలాపాలను సాగించే అవకాశం లభించినందుకూ మిత్రులనూ, సోదర కార్యకర్తలనూ కలుసుకోవడానికి నాకు అవకాశం లభించినందుకు నేనేంతో సంతోషిస్తున్నాను. ఈ ఫలితానికి దారితీసిన సంఘటనలను పరిశీలించ డానికి ఇది తగు సమయం కాదు. ఈ విషయాన్ని గురించి నేనేమీ విమర్శించదలచుకోలేదు.

రా. స్వ. సంఘాన్ని గురించిన దురభిప్రాయాన్ని తొలగింప చేయడానికై కృషి సల్పిన నా ప్రియ మిత్రులను, వార్తాపత్రికలను నేనభినందిస్తున్నాను. ప్రత్యేకంగా శ్రీ జీవి కేత్కర్, శ్రీ టీఆర్ వెంకటరామ శాస్త్రి, శ్రీ మౌళీచంద్రశర్మ గార్లకు నేను ధన్యవాదా లర్పించవలసి ఉంది. అదే రీతిగా అనేక విధాల సంఘానికి తోడ్పడిన అసంఖ్యాకులైన ప్రజలందరికీ కూడా నేను కృతజ్ఞుణ్ణి. ప్రజా సహకారం మొదటి నుంచి సంఘానికి వెన్నెముకగా ఉంటూ వచ్చింది. అందువల్ల తప్పక ధన్యవాదాలర్పించాలి.

క్రమశిక్షణతోనూ, ఓర్పుతోనూ, శాంతియుతంగానూ తమ హక్కుల కోసం తీవ్ర పోరాటం సల్పి దుస్సహమైన అనేక కష్టాలనెదుర్కొనిన స్వయంసేవక సోదరులందరినీ హృదయపూర్తిగా అభినందిస్తున్నాను. నేడీ సత్ఫలితాలను సాధించి దేశాభ్యుదయానికి దారితీయగలిగింది వారి ఉదార త్యాగమే. మళ్లీ భారతదేశము ప్రతిష్టకు కారణమైన శక్తులన్నింటినీ పునరుజ్జీవింప చేయడానికి స్వయంసేవకులంతా కటిబద్ధులుకావాలి.'

నెహ్రూ అలా, మిగిలినవారు ఇలా

'జాగృతి'/ 13.10.1949 సంచికలో 'సంఘం మత సంస్థ కాదని తొలిసారిగా రాష్ట్రపతి ప్రకటన' అన్న విశ్లేషణ ఆనక్తికరమైనది. 'రాష్ట్రీయ స్వయంసేవక సంఘం హిందూ మహాసభ, ముస్లిం లీగుల వంటి మత సంస్థ కాని, రాజకీయ సంస్థ కాదు. కాంగ్రెస్‌కు శత్రువు ఆర్‌యస్‌యస్ కాదు. కాంగ్రెసులోని విభిన్నవర్గాలే కాంగ్రెసుకు నిజమైన శత్రువు' కాన్పూరులో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు భోగరాజు పట్టాభిసీతారామయ్య విస్పష్టంగా ప్రకటించారు. రా.స్వ. సంఘం సభ్యులకు కాంగ్రెసులో ప్రవేశార్హతను కల్పిస్తూ కాంగ్రెసు వర్కింగ్ కమిటీ చేసిన తీర్మానాన్ని గురించి ప్రేక్షకులు వేసిన ప్రశ్నలకు డాక్టర్ పట్టాభి సమాధానమిస్తూ ఇలా అన్నారు. ఇదే అంశం మీద రాసిన సంపాదకీయం 'సంఘే శక్తి: కలౌయుగే' (13.10.1949). ఇదే సంచికలో 'కాంగ్రెసు కమిటీకి పురుషోత్తమదాసు టాండన్ మందలింపు' అన్న వార్త ఉంది. నాగపూర్ కాంగ్రెసు కమిటీ ప్రత్యేక ఆహ్వానం మీద టాండన్ వచ్చారు. ఆయననే ఒక సభ్యుడు రా.స్వ.సంఘం సభ్యులు కాంగ్రెసులో చేర్చుకోబడితే ప్రమాదం కాదా? వారు కాంగ్రెసులో చేరి సంస్థను బలహీనం చెయ్యరా? అని అడిగారు. ఇందుకు శ్రీ టాండన్, 'కాంగ్రెసే గనక యింతటి బలహీనంగా, మగతనం లేకుండానూ వుంటే సంఘ సభ్యులు చేరడం ఎంతో మంచిది. వారు చేరడం వల్ల ప్రమాదం సంభవిస్తుందని భయపడే కాంగ్రెసును రద్దు చేస్తేనే మంచిది' అన్నారు. వర్కింగ్ కమిటీ తీర్మానం కాంగ్రెస్‌లో పెద్ద చర్చనే లేపింది. నెహ్రూ కూడా దీనికి స్వయంగా సమాధానం చెప్పవలసిన పరిస్థితి ఎదురైంది. ఈ నిర్ణయం మీతో సంప్రదించిన తరువాతనే జరిగిందా అని ఒక కార్యకర్త అడిగారు ('జాగృతి', 20.11.1949 / కాంగ్రెస్-ఆర్ఎస్ఎస్, పండిట్ నెహ్రూ). తనతో సంప్రదింపులు పెద్ద ప్రశ్న కాదని, కానీ విదేశీ పర్యటన నుంచి వచ్చాక తెలుసుకున్నానని ఆయన సమాధానం చెప్పారు. కాంగ్రెస్ నియమావళికి లోబడిన వారంతా చేరవచ్చుననీ, కానీ ఆర్ఎస్ఎస్‌లో సభ్యత్వం ఉంటే ఇందులో చేరలేరని ఆయన చెప్పారు. జాతీయ సమస్యల పట్ల ఆర్ఎస్ఎస్ దృక్పథం వేరని ఆయన చెప్పారు. సంఘ దృక్పథం పూర్తిగా మతతత్వంతో కూడుకున్నదని కూడా అన్నారు. 27.11.1949 సంచికలో 'అగ్రనాయకులలో విభేదాలు' సంపాదకీయం ఈ కలకలం గురించే రాశారు.



దేశంలోని పత్రికలు, న్యాయవాదులు, న్యాయ మూర్తులు ఆర్ఎస్ఎస్ మీద నిషేధం సరికాదని చెప్పడం, ప్రజా ఉద్యమంతోను కేంద్ర ప్రభుత్వం నిషేధాన్ని తొలగించింది. కానీ నెహ్రూ తన పెద్దరికాన్ని నిలుపుకోవడంలో దారుణంగా విఫలమయ్యారు. నిషేధం తరువాత ఆయన తొలిసారి చేసిన వ్యాఖ్య ఆధారంగా రాసిన 4.9.1949 నాటి సంపాదకీయం ఈ విషయం చెబుతుంది.

'రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని మేం నమ్మం. వారినీ వారి కార్యక్రమాలనూ ఎప్పుడూ ఒక కంట కనిపెడుతూనే వుంటాం' ఇదీ సంఘంపై నిషేధం తొలగింపబడ్డ తర్వాత తొలిసారిగా సంఘాన్ని గూర్చి వెలువడ్డ పండిట్ నెహ్రూ భాషణ. కిందటి నెలలో ఢిల్లీలో జరిగిన విలేకరులకు గోష్టిలో పండిట్‌జీ ఈ భావాన్ని వెల్లడి చేశారు.' ఈ మాటలు అన్న నెహ్రూలో పెద్ద అప్రజాస్వామిక వాది మాత్రమే కనిపిస్తాడు.

KARIMNAGAR MILK PRODUCER COMPANY LIMITED

KARIMNAGAR

A COMPANY OF 70 THOUSAND MILK PRODUCER FAMILIES



Sri CHALIMEDA RAJESHWAR RAO
B.Sc., (Ag.)
CHAIRMAN

NO. 1 DAIRY in TELANGANA

KARIMNAGAR MILK PRODUCER COMPANY LIMITED
KARIMNAGAR DAIRY

- Avg. Milk Procurement : 1.52 LLPD
- Avg. Milk Sales : 1.51 LLPD

Milk purchase price

- Buff. Milk : Rs. 740/ Kg. Fat
- Cow Milk : Rs. 312/ Kg. TS

- 555 Lakh litres per year
- 551 lakh litres per year
- Annual Turn Over Rs. 418.85 Crores.

Infrastructure Facilities:
Dairy 2.0 Lakhs Ltr. Capacity at Padmanagar Karimnagar
Autometed Dairy 3.0 LLPD at Nallagonda (vill) Thimmapoor (Mandal) Karimnagar

Board of Directors



Dairy: 2 no
Milk Chilling centres : 4 no's
Bulk Cooling Units : 34 no's

Welfare Activities



Coverage Of Animal Health:

- One Veterinary Assistant Per Mandal
- Supply of Vaccines on 50% Subsidy
- Emergency Services through Ambulance
- Animal Health Camps

Breed Development

- Artificial Insemination (Through BAIF).
- Supply of Breeding Bulls on subsidy.
- Subsidy on Milch Animals Insurance.
- Financial Assistance in case of Milch Animals death.
- Financial Assistance for Purchase of Milch Animals.
- 90% Subsidy on transportation of Loaning Animals.
- Supply of Sorted Semen on 50% Subsidy.



CALF REARING: REARING OF CROSS BREED HEIFERS AT DAIRY PROJECT



Fodder Development

- Supply of Fodder seeds on 50% Subsidy
- Free Distribution of Perennial Fodder Slips
- Incentive of Rs. 3000/- per 10 Gunta's & Rs. 1500/- per 5 Gunta's of Land for Fodder Raising.
- Supply of Chaff Cutters on 50% Subsidy

Cattle Feed

- Supply of Pre-mixed Cattle Feed on No Profit-No Loss Basis.

Milk Producers

- ✓ KALYANAMASTHU: FREE SUPPLY OF PUSTHELU & MATTELU TO THE FEMALE CHILDREN OF MILK PRODUCERS
- ✓ Educational Tours & Trainings
- ✓ 50% Subsidy on Premium Padi Raithu Bharosa Scheme
- ✓ Padi Raithu Bharosa : Rs. 50,000 on Natural or Accidental Death of Milk Producer
- ✓ Payment of Scholarships to the School Children of Milk Producers
- ✓ Merit Scholarships to the Intermediate Students of Milk Producers
- ✓ Payment of Funeral Charges for the Deceased Milk Producers
- ✓ Pension Scheme for Milk Producers (PALA NIDHI)





Milk and Milk Products Manufactured at Karimnagar Dairy





గురూజీ దర్శనమ్

- హిందూత్వ పరిరక్షకులు 'డాక్టర్‌జీ-గురూజీ'
- ఆర్ఎస్ఎస్ పరిమిత సంస్థ కాదు: గురూజీ
- విభిన్న భావాలు గౌరవనీయమే
- రాష్ట్రాల విభజన వెనుక అధికార మోహం

హిందువులలోని అనైక్యత, ఆత్మవిస్మృతి ఈ దేశ దుస్థితికి కారణంగా గుర్తించిన పరమ పూజ్య డాక్టర్ కేశవ బలిరామ్ హెడ్గేవార్, హిందువులందరిని సంఘటిత పరచి వారిలో జాతీయ భావాన్ని జాగృతం చేయ సంకల్పించారు. అలా ఆవిర్భవించినదే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్). వారి ఆశయ సాధనకు కుడిభుజమై నిలిచారు పూజ్యశ్రీ గురూజీగా మన్ననలు అందుకున్న శ్రీ మాధవ సదాశివ గోళ్వాల్కర్. వారిద్దరి కలయిక హైందవ జాతి చరిత్రలో విశిష్ట సంఘటనగా పేర్కొంటారు.



ఆధునిక కాలంలో రామకృష్ణ పరమహంస-వివేకానందులు, అరవింద- దయానందుల కోవకు చెందిన వారే 'డాక్టర్‌జీ-గురూజీ'.

ఈ 20వ శతాబ్దం ప్రథమార్ధంలో దేశంలో వివిధ రంగాలలో ముఖ్యంగా ధార్మిక రంగంలో విపరిణామాలు చోటుచేసుకున్నాయి. జాతీయభావం లోపించింది. భావదారిద్ర్యం పెరిగింది. మహత్తర ధర్మం, తత్వశాస్త్రాదులు కలిగిన హైందవజాతి ప్రతిదానికి పాశ్చాత్యుల పాదాల వద్ద మోకరిల్లే స్థితి దాపురించింది. ఆత్మవిస్మృతి జాతీయ విశ్వాసాన్ని నడలించసాగింది. 'హిందూ'అనే మాటే అవమానకరమనే భావించే వారు తయారయ్యారు.ఆ పరిస్థితులలో ప.పూ.డాక్టర్‌జీ ఆధ్వర్యంలో నాగపూర్‌లో 1925 విజయదశమి నాడు ఆవిర్భవించినదే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్). భారత్‌లోని ఈ సంస్థ ప్రపంచ దేశాలలో 'హిందూ స్వయం సేవక్ సంఘ్'గా విస్తరించడానికి, డాక్టర్‌జీకి చేదోడుగా నిలిచిన మరో మహాశక్తి 'గురూజీ' అని అందరూ ప్రేమగా, గౌరవంగా పిలుచుకునే శ్రీ మాధవరావ్ సదాశివరావ్ గోళ్వాల్కర్‌జీ.

1906 మాఘ కృష్ణ ఏకాదశినాడు నాగపూర్‌లో సామాన్య బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన గోళ్వాల్కర్‌జీ, ఉత్తమ విద్యార్థిగా విజయం సాధించి, కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా నియమితులయ్యారు. అక్కడి విద్యార్థులతో విశిష్ట ఆచార్యులుగా మన్ననలు అందుకున్న వారు అనంతర కాలంలో అశేష హిందూ జనావళితో 'గురూజీ'గా గౌరవాభిమానాలు పొందుతారని నాడు ఎవరూ ఊహించి ఉండరు. కాని, ఒక్కొక్క కాలంలో ఒకరిద్దరైనా మహనీయులు అవతరిస్తారన్న పెద్దల మాట నిజమన్నట్లు, హిందూ సమాజానికి కాపు కాయడానికి 'డాక్టర్‌జీ-గురూజీ' జంట ఉదయించింది. డాక్టర్‌జీ జీవిత పర్యంతం నిర్వహించిన ఆర్ఎస్ఎస్ కార్యభారాన్ని గురూజీకి అప్పగించారు. గురూజీ ఆ బాధ్యతలను సుమారు మూడున్నర దశాబ్దాల పాటు అత్యంత సమర్థంగా నిర్వహించి హిందూ సమాజాన్ని కదిలించి వేశారు. 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఒక పరిమితమైన సంస్థ కాదు. హిందూ సమాజం అంతటికి చెందినది. అది హిందూ సమాజ సమగ్ర స్వరూపం'అని గురూజీ త్రికరణశుద్ధిగా విశ్వసించారు. యావత్ హిందూ సమాజంతో తాదాత్మ్యం చెందిన జీవితం వారిది. హిందూ సమాజ జీవన సమస్యలన్నిటిని క్షుణ్ణంగా ఆకళింపు చేసుకున్నారు. రాబోయే పరిణామాలను దూరదృష్టితో గ్రహించడమేకాక వాటిని విశ్లేషించి, నిస్సంకోచంగా,నిర్ద్వంద్వంగా, నిర్భయంగా సమాజం ముందుంచారు. 'జాగృతి'లో ప్రచురితమైన అనేక వ్యాసాలు వారి /ఉన్నత వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించాయి.

'భారతదేశానికి ఒక ప్రత్యేకమైన జీవన పద్ధతి ఉన్నది. ఒక సిద్ధాంతం కూడా అనాదిగా మనను సరిదిద్దుతూ వచ్చింది. వాటన్నిటిని కాపాడుతూనే మనలో యీనాడున్న భేదాలను పోగొట్టి ఒక మార్గాన ఒకే సిద్ధాంతాన్ని ఆశ్రయించి ముందుకు నడవాలి' (కాశీపుర పాలక సమ్మాననభలో శ్రీగురూజీ ఉపన్యాసం/1.10.1949)అన్నారు గురూజీ.

అనేక భేదభావాలు ఉండవచ్చు. ప్రజాతంత్రాన్ని కాపాడుకునేందుకు వాటిని బలపరచడంతోపాటు గౌరవించాలి. అయితే ఇష్టంలేనివారి మీద ఆ భావాలను బలవంతంగా రుద్దకుండా చూడాలి. భేదాలు ఉన్నాయి కదాని యీర్ష్యాద్వేషాలు వ్యాపంపజేయడం అమానుషం.

'విభిన్న భావాలను బలవరచడంలోనే ప్రజాతంత్ర రక్షణ ఇమిడి ఉంది. కానీ ఈ భిన్నాభిప్రాయాల వల్ల అసలు మూలసూత్రానికే మోసం రాకూడదు. దేశ విభజన సమయంలో జరిగిన పోరాటానికి రాజకీయాలే కారణం కానీ మతాలు కారణం కాదు' అని ఆ సభలో వ్యాఖ్యానించారు.

అంతటి విస్పష్టమైన ఉన్నత భావాలు కలిగిన

ఆయనకు పాలకుల నుంచి చేదు అనుభవాలు తప్పలేదు. అలాంటి వాటిలో వారి అరెస్ట్ ఒకటి. గురూజీ హజరీబాగ్ నుంచి రాంచీ వెళుతుండగా మార్చి 23,1964 రాత్రి 8 గంటల ప్రాంతంలో అరెస్టు చేశారు. వారి అరెస్ట్‌పై మరునాడు (24న) లోక్‌సభలో చర్చించేందుకు స్వతంత్ర పార్టీ సభ్యుడు ఎన్.జి.రంగా నోటీసు (లోక్‌సభలో శ్రీరంగాచే నోటీసు/30.3.1964) ఇవ్వగా, సభాధ్యక్షుడు హుకుమ్‌సింగ్ దానిని అనుమతించేందుకు నిరాకరించారు. అయితే అందుకు కారణాలు అడిగిన ఎన్.జి.రంగా 'నేడు ప్రభుత్వం దేశంలో మత సామరస్యాన్ని సాధించాలని కోరుతోంది. ఆ విషయం సామాజిక సంస్థల నాయకులతో ఎందుకు సంప్రదించదు?'అని నిలదీశారు. 'పై పెచ్చు ప్రభుత్వం ఒక సామాజిక సంస్థ నాయకుణ్ణి అరెస్టు చేసింది. అట్టి స్థితిలో అట్టి సంస్థల సహకారం ఎలా లభిస్తుంది' అనీ ప్రశ్నించారు. అందుకు 'కారణం చెప్పనవసరంలేదు'అని సభాధ్యక్షుడు దాటేశారు.

'పార్టీ విభేదాలకతీతంగా దేశమంతటిలో శ్రీ గురూజీ యెడ అత్యంత శ్రద్ధ ఉన్నది. అట్టి వ్యక్తి యొక్క ప్రాథమిక స్వతంత్రాన్ని అపహరించి ప్రభుత్వం 'దేశరక్షణ చట్టాన్ని విపరీతంగా దుర్వినియోగం'(30.3.1964) చేసింది. దీనివల్ల ప్రభుత్వం యెడ ప్రజల విశ్వాసానికి గట్టి దెబ్బ తగులుతుంది'అని అప్పటి జనసంఘ్ ప్రధాన కార్యదర్శి దీనదయాళ్ ఉపాధ్యాయ వ్యాఖ్యానించారు.

దేశంలో 1975లో వచ్చిన అత్యవసర పరిస్థితి వాతావరణం అంతకు పదకొండేళ్లకు ముందే పొడచూపిందనేందుకు గురూజీ అరెస్ట్ (మార్చి 23,1964) నిదర్శనం. ఆ అరెస్టు నేపథ్యంలో దీనదయాళ్ ఉపాధ్యాయ చేసిన వ్యాఖ్యాలు ఈ తరం వారికి ఆయన దార్శనికత స్పష్టమవుతుంది. ముఖ్యంగా కొందరికి సంస్థలు, వ్యవస్థలను బట్టి పేరు ప్రఖ్యాతులు వస్తే, మరికొందరు ఆయా వ్యవస్థలతో సమాంతరంగా ఎదుగుతారు. అది వారి ఉన్నత వ్యక్తిత్వం. గురూజీ ఆ కోవలోని వారే. గురూజీ అరెస్ట్‌పై 'గొప్ప వ్యక్తులు సంస్థల కన్నా గొప్ప వాళ్లవుతారు. నేడు దేశంలో అత్యవసర పరిస్థితి ఉంది. పరిస్థితి మరింత విషమించే ప్రమాదం కలిగే పనులు చేయకూడదు' అని దీనదయాళ్ చేసిన హితవుతో కూడిన వ్యాఖ్య అలాంటిదే.

'సంస్కృతి అంటే వివిధ సంస్కారాల ప్రాతినిధ్య శక్తి'(13.10.1961)అని గురూజీ నిర్వచించారు. 'సంస్కృతి అంటే భావాన్ని బహిర్గతం జేయడానికి అనువయ్యే కళల వంటిది కాదు. కళల వలన కలిగే ఫలితమూ కాదు. అది వివిధ సంస్కారాల సారం. వివిధ సంస్కారాల ప్రాతినిధ్య శక్తి' అని నిర్వచించారు. బోధన అనేది మానవుని ప్రవృత్తిని మార్చి ప్రవర్తనను అదుపులో ఉంచుతుందని నాగపూర్ విజయదశమి వేడుకల్లో అన్నారు. మనిషి వాస్తవంలో జీవించాలన్నది గురూజీ భావన. అందుకే– రామ రాజ్యం కావాలని పదేపదే నినాదాలు వినవస్తున్నప్పుడు – 'రామరాజ్యం కావాలని నినాదం చేస్తున్నప్పుడు మన బాధ్యతలను మనం విస్మరించరాదు. ఊరికే శ్రీరాముడు దివ్యపురుషుడని చెబుతూ మన కర్తవ్యాన్ని మనం నిర్వహించుకోడానికి తప్పించుకోరాదు. రామచంద్రమూర్తి ఆదర్శాల్ని, ఆశయాల్ని దైనందిన జీవితంలోకి అనువదించుకోడానికే మనం ప్రయత్నించాలి'అని ప్రబోధించేవారు.


అనుశాసన బద్ధమయిన జాతీయ జీవనాన్ని నిర్మించాలనే ఆదర్శానికి అనుగుణంగా సంఘం ఎంచుకున్న చిహ్నం 'భగవాధ్వజం మన గురువు' ('జాగృతి'/5.7.1970)అని ఆ ఏడాది గురుపూజ నందర్భంగా (8.7.1971) దాని గురించి ఉదాత్తమైన సందేశం ఇచ్చారు గురూజీ. ప్రాంత, భాషా, కుల, వర్ణ, వర్గాది విభేదాలకు అతీతంగా ప్రాచీనమైన, పవిత్రమైన సమాజ చిత్రాన్ని మన కళ్లముందుకు తెచ్చేది ఈ ధ్వజమే. ఆదర్శవాదం అనే అగ్నిలో ఆత్మాహుతి కావాలనే సందేశాన్నిచ్చే యజ్ఞకుండంలోని దీపశిఖ వర్ణం ఈ ధ్వజానిది. చీకటిని చీల్చి,సర్వత్రా వెలుగును విరజిమ్మే ఉదయ సూర్యుడి వర్ణం ఈ ధ్వజానిది.

మన భౌతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలన్నింటికి అది ధృవతార. మన చరిత్రలో సామ్రాజ్యాల ఉత్థానపతనాలకు, యోగుల తపస్సుకు, వీరుల బలిదానాలకు అది సాక్షీభూతంగా నిలిచింది. ఈ భూమి మీద కోట్లాది ప్రజల కలలకు తరతరాలుగా అది ప్రతీకగా నిలిచింది. ఒక్క మాటలో చెప్పాలంటే– ఈ ధ్వజం మన జాతీయతకు అత్యున్నతమైన, అతి ఉదాత్తమైన ప్రతీక.

ఆదర్శం సజీవ రూపాన్ని డాక్టర్‌జీలో చూసిన



జి. వల్లీశ్వర్
సీనియర్ జర్నలిస్ట్



వాళ్లు 'ఆయన్నే గురువుగా ఎందుకు స్వీకరించ కూడదు?' అని ప్రశ్నార్థకంగా చూశారు. వ్యక్తి ఎంత గొప్పవాడైనా సమాజానికి ఆదర్శం కాజాలడు. అతడు ఎంత ఉత్తముడైనా జాతీయ జీవన ప్రవంతిలో ఒక బిందువు మాత్రమే. పైగా ప్రజలు ఎప్పటికీ అతనిపట్ల ఒకే రకమైన భక్తిశ్రద్ధలు చూపుతారని ఆశించలేం. ప్రపంచంలో వ్యక్తి ఆరాధన మీద ఆధారపడి సాగిన ఉద్యమాలు అన్నీ కనుమరుగై పోయాయి. అందుకే ఘనమైన మన సాంస్కృతిక వారసత్వానికి అనుగుణంగా – సంఘం ఒక వ్యక్తిని గాని, ఒక ధార్మిక గ్రంథాన్ని గాని కాక – మన జాతీయ జీవనంలోని ఉదాత్తతకు సముజ్జ్వల ప్రతీకయైన భగవాధ్వజాన్నే గురువుగా స్వీకరించింది. ఈ గురువు ఎప్పటికీ అకళంకితుడే గదా!

ధర్మం, మానవీయత నాణేనికి బొమ్మబొరుసు లాంటివి. కానీ మానవత్వం కొరవడడం పట్ల గురూజీ కలత చెందారు. 'చెట్టులో, పుట్టలో, రాతిలో, రప్పలో దేమునిచూసే హైందవ సంస్కృతి తోటి నరునిలో కనీసం మానవత్వాన్నైనా గుర్తించలేక పోవడం మన సంస్కృతికే కళంకం' (యుగపురుషుడు /ఎ.ఇ. పురుషోత్తమరావు/25.2.74) అని భావించారు. ఈ విషయాలు మతాచార్యుల దృష్టికి తెచ్చి హిందూ సమాజ జీవనంలో అస్పృశ్యతకు తావులేదని, వారితోనే సభాముఖంగా ప్రకటింప చేసిన సమతావాది గురూజీ. సంఘకార్యాన్ని ధార్మికంగా అన్వయించడం ద్వారా ప్రతి హిందువు హృదయంలోనూ ధర్మనిష్ఠను ప్రతిష్ఠించడాన్ని అసిధారావ్రతంలా సాగించారు.

'మతం మారితే వదిలేస్తారా? "ఎలా వది

With Best complements from






HAPPY DIWALI

PRASAD & COMPANY (PROJECT WORKS) PVT. LTD.

(AN ISO 9001:2008, OHSAS 18001:2007 & ISO 14001:2004 COMPANY)

Registered Office

6-3-871/3, Snehalata, Begumpet, Hyderabad – 500 016.

Phone No : 040 - 23404952


Email Id: prasadandcompany@gmail.com, Website: www.prasadandco.com

లేస్తాం?" ఇది గురూజీ వేసిన ప్రశ్న. గురూజీ ఈ ప్రశ్నని అర్ధ శతాబ్ది (25.2.74) క్రితం లేవనెత్తారు. అసలు అస్పృశ్యత పోవాలి ఈ సమాజంలోంచి – అని అనుకుంటే, ఇది పీఠాధిపతులు, ధర్మాచార్యుల దగ్గర నుంచే ప్రారంభం కావాలి అని గురూజీ విశ్వసించారు. 1969లో ఉడిపిలో జరిగిన కర్ణాటక ప్రాంత విశ్వహిందూ పరిషత్ మహాసభలో వివిధ పంథాలకు చెందిన ధర్మాచార్యులు, గురువులు ఈ అస్పృశ్యతను నిరసిస్తూ, "హైందవాః సోదరాస్సర్వే" అని సంయుక్తంగా పిలుపునిచ్చేలా చేయగలిగిన ఒకే ఒక శక్తి గురూజీ. అనేకమంది ధర్మాచార్యులు ముక్తకంఠంతో ఇచ్చిన ఈ పిలుపు ఈ దేశంలో అస్పృశ్య వర్గాలుగా పరిగణించే పెద్ద సంఖ్యలోని ప్రజలకు తొలిసారిగా ఒక భరోసా ఇచ్చింది. ఆత్మగౌర వాన్నిచ్చింది.

ఆ సందర్భంగా గురూజీ మరో గొప్ప విషయం ప్రస్తావించారు. 'అజ్ఞానం వల్ల మతం మారిన హిందువులు తమ తప్పు తెలుసుకొని హిందూ ధర్మానికి తిరిగి రావాలనుకుంటే, వాళ్లని ఈ ధర్మం అక్కున చేర్చుకుంటుంది–అని ఇక్కడున్న మఠాధిపతులు, ధర్మాచార్యులు ప్రకటించాలి' అని పట్టుబట్టి, తీర్మానం కూడా చేయించారు. ఈరోజు దేశంలో అనేక చోట్ల గతంలో మతాంతీకరణ చెందిన హిందువులు, తిరిగి హిందూ ధర్మంలోకి రావటం విశ్వహిందూ పరిషత్ సారథ్యంలో జరుగుతున్నదంటే – అందుకు గురూజీ దూరదృష్టి కారణం.

'మఠములకంటిపెట్టుకొని వ్యక్తిగత ధర్మాచరణమున మునిగితేలుతున్న మహాపురుషులను విశాల సమాజమున ప్రవేశించి ధర్మప్రబోధం చేయునట్లు చేసినది గురూజీ. విశ్వహిందూ పరిషత్ ద్వారా హిందూ ధర్మమున తరతరాలుగా కొరవడిన సమయోచిత సంస్కారములను, సంప్రదాయాను గుణముగా సాధించిన మహావ్యక్తి' ('హిందూ సమాజమునకు శ్రీరామరక్ష పూజ్యశ్రీ గురూజీ జీవన సందేశం'/(18.2.1974/ఘనశ్యామల). హైందవ సంస్కృతిలో ధర్మానికి గల స్థానం విశిష్టమైనది. దానిని అనేక మంది అనేక విధాలుగా నిర్వచించారు. దానిని అర్థం చేసుకోవడం అందరికీ సాధ్యం కాదనే భావన కూడా ఉంది. అందుకే గురూజీ 'అట్టి ధర్మమును అందరికీ అర్థమయ్యేలా అస్వయించి, తాననుష్ఠించి యితరులకు అది ఆచరణ సాధ్యమని నిరూపించారు' ('హిందూ సమాజమునకు శ్రీరామరక్ష....'/18.2.1974/)

దేవభద్రత నిరంతరం ఆందోళన చెందిన గురూజీ, ఆ దిశగా జాతిని అప్రమత్తం చేస్తూ



వచ్చారు. 'మన సరిహద్దుల్లో శత్రురాజ్యాలు ఉన్నాయి. వాళ్ల నుంచి యుద్ధచర్యలు ఎప్పుడు ప్రారంభమవు తాయో ఎవరూ చెప్పలేరు. దేశంలోపల కూడా జాతిని విచ్ఛిన్నం చేసే సిద్ధాంతాలూ, శక్తులూ పని చేస్తున్నాయి. మన జాతి గౌరవానికి, మన దేశరక్షణకు ఉన్న ప్రమాదాన్ని ఉపేక్షించడం గాని, తగ్గించి చెప్పడం కాని అనవసరం. జాతీయ చైతన్యాన్ని మేల్కొల్పడం, సమైక్యతా భావాన్ని ప్రోదిచేయడం మాత్రమే తక్షణ అవసరం' అని ఏప్రిల్ 3,1966లో ఢిల్లీలో జరిగిన విలేకరుల గోష్ఠిలో (విఘటన శక్తులను గూర్చి హెచ్చరిక వహించాలి/11.4.1966)ఉద్బోధించారు.

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం దేశ సమైక్యత కొరకు కృషి చేస్తూన్న ఒక సాంస్కృతిక సంస్థని, అది దైనందిన రాజకీయాలతో జోక్యం పెట్టు కోదని, అయితే దేశ సమైక్యతకు హానికరమైన అంశములపై తన అభిప్రాయాలను వ్యక్తపరుస్తుందని స్పష్టం చేశారు. 'చైనా,పాకిస్తాన్ల దురాక్రమణల సమయంలో దేశమంతా విభేదాలను విస్మరించి, మౌలిక ఏకత్వాన్ని ప్రకటించింది. ఇదే జాతీయ సమైక్య భావం అన్ని పరిస్థితుల్లోనూ, ప్రజాజీవనంలో అన్ని రంగాల్లోనూ ప్రకటించబడాలి. ఇది ఒక శాశ్వత సత్యం కావాలి. ఇందు కోసమే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కృషి చేస్తోంది,. చేస్తూనే ఉంటుంది' అని గురూజీ విస్పష్టంగా ప్రకటించారు.

'సంఘం మీద అపవాదులుంటే ఉండవచ్చు. పరమేశ్వరుడి అంశతో సమాజ నిర్మాణానికి పూనుకున్న మన ప్రాచీన మహర్షులకే అలాంటి అపవాదులు తప్పలేదు. సంఘ్ యొక్క యదార్థ పవిత్ర స్వరూపం సమాజానికి కనబడే సమయం ఎక్కువ దూరంలో లేదు. ...సమాజంలో చీలికలు ఏర్పరచాలని గాని, ఉన్నవాటిని పెద్దవి చేయాలని గాని సంఘ్ ఎప్పుడూ ప్రయత్నించలేదు. ...అయినా విభేదాలను పదేపదే ఎత్తి చూపించడంవల్ల ఐక్యత సిద్ధించదు. ఐక్యత రావాలంటే ఐక్యత గురించే నొక్కి నొక్కి చెప్పాలి– అని స్వామి వివేకానంద అన్నారు ..."(కాశీపురపాలక సమ్మాన సభలో శ్రీగురూజీ../1.10.1949) అనే మాటలు నేడూ వర్తిస్తాయి.

ఆ సందర్భంలోనే ప్రజాస్వామ్య వ్యవస్థ గురించి ముచ్చటిస్తూ...'భావాలలో అనేక భేదాలుండవచ్చు. ప్రజాతంత్రం అంటేనే ఇది. ప్రజాతంత్రాన్ని కాపాడు కోవాలంటే విభిన్న భావాలనూ గౌరవించాలి. అయితే ఇష్టంలేనివారి మీద ఆ భావాలను

దశాబ్ద్యుత్సవ ప్రత్యేక సంచిక



సింహం మీద ఆసీనురాలైన భరతమాత చిత్రంతో, కాషాయరంగు నేపథ్యంతో వెలువరించిన సంచిక. 104 పేజీలతో నిండుగా రూపొందించారు. వెల.రూ.1. నరకాసుర కథా విశేషం (బాబాసాహెబ్ ఆప్టే), హిందూ న్యాయపద్ధతి (స్వామి శివానంద), ఎలాంటి ఆహారం కావాలి? (శ్రీశంకరాచార్య), ఉత్తమ వైద్య విధానం (డా.ప్రభాకర్ చటర్జీ), దౌత్య వ్యవస్థ (ఆచార్య శ్రీమోహన్ మిశ్రా) ఈ నాలుగు వ్యాసాలు హైందవ విజ్ఞాన వైశిష్ట్యం విభాగంగా ఇచ్చారు. ఇంకా హిందూ రాష్ట్ర స్వరూప స్వభావాలు (నీరంరాజు వెంకట్వేర్లు), భారతీయ మనస్తత్వం ప్రజాస్వామ్యయుతం (బాల్‌రాజ్ మధోక్) వంటి వ్యాసాలు ఉన్నాయి. శివస్తోత్రం (విశ్వనాథ), శివ సంకల్పము (మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి), భారత్ హమారా (పైడిపాటి సుబ్బరాయశాస్త్రి) వంటి పద్యాలు, పోతనామాత్యుని ఆంధ్ర భాగవతం (దివాకర్ల వేంకటావధాని), బహుమతి పొందిన–న్యస్తాక్షరి (మధురాంతకం రాజారాం), మనిషిలో మనిషి (అవసరాల రామకృష్ణారావు) వంటి కథలకు చోటు కల్పించారు. 'జాగృతి పదేండ్ల చరిత్ర' వ్యాసం ప్రత్యేక ఆకర్షణ. ఒక స్మరణీయమైన ప్రత్యేక సంచిక. **(10.11.1958)**

బలవంతంగా రుద్దకుండా చూడాలి. ఎవరూ తమ భావాలను వెల్లడి చేయకూడదు అని కట్టడి చేయాలని చూడటం తప్పు. అయితే వ్యక్తుల భావాల మధ్య ఈ వైరుధ్యం – ఈర్ష్యా ద్వేషాలకు మాత్రం దారితీయకుండా జాగ్రత్త వహించడం బాధ్యతగల పౌరుల ధర్మం...”అని గురూజీ ఉద్బోధించారు.

దేశ విభజన, భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటును గురూజీ ఆమోదించలేకపోయారు. ఆ ప్రతిపాదనల వెనుక ప్రజాహితం కంటే అధికార మోహం ఎక్కువని వారు వివిధ సందర్భాలలో చేసిన ప్రసంగాలను బట్టి అవగతమవుతుంది. గురూజీ వర్ధంతి సందర్భంగా వెలువడిన ప్రత్యేక వ్యాసం (‘జాతికి శ్రీ గురూజీ హెచ్చరికలు/3.6.1985) నాటి పరిస్థితులను కళ్లకు కట్టింది. ముఖ్యంగా దేశవిభజనకు దారితీసే పరిణామాలపై వారు ఎంతగా చెప్పినా సమాజం ఆ మాటలను స్వీకరించలేదు.

‘దేశ విభజన సోదరుల ఆస్తి పంపకం అంటూ ఆనాటి నాయకులు హిందువులను మభ్యపెట్టారు. కాని అవి శత్రుదేశాలు. భ్రమవదలండి’ అని ఆగస్టు 1,1961న అహ్మదాబాద్‌లో జరిగిన సభలో అన్నారు. ‘నేడు ప్రపంచంలో మన స్నేహితుడని




పించుకొనే దేశం ఒక్కటి కూడా లేదు. అమెరికా మనకు కోట్లాది రూపాయలు ఇస్తున్నది కదా? అని అనవచ్చు. కానీ అదే అమెరికా మనకు శత్రు దేశమైన పాకిస్తాన్‌కు అధునాతనమైన ఆయుధాలను సమకూరు స్తున్నది. ఇది బలిమేకను మేపుతున్నట్లు ఉంది’అని ఆ సభలో వ్యాఖ్యానించారు.

అలాగే, భాషా ప్రయుక్త రాష్ట్రాల వల్ల ప్రజల్లో ప్రాంతాల వారీగా స్వార్థం పెరిగిపోతుందని, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అంతా తన మాతృభూమి అనే భావన లోపిస్తుందని, రాష్ట్రాల మధ్య తగదాలు పెరిగిపోతాయని స్పష్టం చేశారు. అదే సమయంలో జాతీయ పాలన వికేంద్రీకరణను సమర్థించారు. ఆ ప్రకారం, పరిపాలనా సౌలభ్యం కోసం దేశాన్ని కొన్ని జోన్‌లుగా విభజించి పటిష్టమైన కేంద్ర ప్రభుత్వం ఉండాలని, జాతీయ సమైక్యతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని అభిలషించారు.

‘అధికార వ్యామోహం వల్ల మెత్తపడుతున్న ఆనాటి కాంగ్రెస్ నాయకుల వైఖరిని, సంఘటిత శక్తిహీనమైన హిందూ సమాజాన్ని చూసి విభజన కొరకు ప్రత్యక్ష చర్యలకు సిద్ధపడిన ముస్లిం నాయకుల వైఖరిని, ఈ దేశాన్ని శక్తిహీనంగా ఉంచాలన్న బ్రిటీష్ వారి ఎత్తుగడలను ముందుగానే గమనించి, దేశ విభజన సంభవించవచ్చని గురూజీ జాతిని తగు ముందుగానే హెచ్చరించారు. పంజాబ్, సింధు ప్రాంతాలలో పర్యటిస్తూ, రాబోవు విభజన ప్రమాదాన్ని అక్కడి ప్రజలకు సూచించారు. హిందూ సమాజం గురూజీ పిలుపును అందుకోలేకపోయింది. ఆనాటి కాంగ్రెస్ నాయకులమాట నమ్మింది. ఫలితంగా మాతృభూమి ఖండిత మైంది’(జాతికి శ్రీ గురూజీ హెచ్చరికలు/3.6.1985) అని ఆ వ్యాసం నాటి పరిస్థితులను కళ్లకు కట్టింది.

‘పూజశ్రీ గురూజీ జీవితంలో మరపురాని





మధుర సన్నివేశాలు'ను (17.4.1956) అప్పటి మద్రాస్ ప్రాంత ప్రచారక్ డి.డి.డిడోల్కర్ తమ వ్యాసంలో పొందుపరిచారు. దాని ప్రకారం... ఒకసారి చిదంబరంలో రత్నసభాపతి చెట్టియార్ ఇంట్లో గురూజీ బసచేశారు. అప్పుడు స్థానిక ఉర్దూ కళాశాలకు చెందిన మౌల్వీలు కూడా గురూజీని కలిసిన వారిలో ఉన్నారు. వాళ్ల ఇష్టాగోష్ఠిలో 'ఖురాన్, దైవం ...' ప్రస్తావన వచ్చింది.

"భగవంతుడికి ఖురాన్ మాత్రమే నచ్చుతుందనీ, భగవద్గీత నచ్చదనీ మీరనుకుంటున్నారా! 'మహమ్మద్' అనే పేరుతో పిలిస్తేనే ఆ ప్రవక్త పలుకుతారనీ, 'రామా' అని పిలిస్తే పలకరనీ భావిస్తున్నారా? అసలు దేవుడికి ఉర్దూ తప్ప మరో భాషలో భక్తుడు పిలిస్తే అర్థం కాదా?" అని ఆ మౌల్వీలని గురూజీ ప్రశ్నించారు:

అప్పటిదాకా ఖురాన్ ఔన్నత్యం గురించి మాట్లాడుతున్న ఆ మౌల్వీలు తికమకపడ్డారు.

గురూజీ, ఇంకా ఇలా చెప్పారు..."ప్రతి వ్యక్తీ తనకిష్టమైన దేవతను ఆరాధించవచ్చని హిందువు లందరి విశ్వాసం. భక్తి విశ్వాసాలతో కొలిస్తే ఆ పరమేశ్వరుడి అనుగ్రహం పొందవచ్చు. ఇలా నమ్ముతాం కాబట్టే – హిందూ ధర్మం మత మార్పిడులకు పాల్పడదు. 'మతాంతీకరణ' అన్న ప్రశ్న ఎప్పుడు ఉత్పన్నమవుతుంది అంటే – 'నా మార్గమే సరైంది. మిగతా వాళ్లంతా దీన్నే అనుసరించి తీరాలి' అనే పిడివాదం నుంచి... ఇప్పుడు భగవంతుడికి ఉర్దూ భాషలో తప్ప ఇంకే భాషలో ప్రార్థనా అర్థం కాదు –అని చెప్పగలమా? అలా చెప్పడం అంటే, దైవాన్ని ఎంత హీనంగా చూస్తున్నట్లు? ఎంత తక్కువగా అంచనా వేస్తున్నట్లు?..." గురూజీ విశ్లేషణతో ఆ మౌల్వీలు ఇంకేమీ మాట్లాడలేదు.

హిందీని రాష్ట్రభాషగా చేయాల్సిన అవసరమే దైనా వుందా? గురూజీ' అన్న చెట్టియార్ ప్రశ్నకు, 'హిందీ ఒక్కటే రాష్ట్ర భాష కాదు. మన ఉత్తమ సంస్కృతీ భావాన్ని వ్యక్తం చేసిన భాషలన్నీ నూటికి నూరుపాళ్లూ రాష్ట్రభాషలే. మన దేశం వంటి విశాలభూమిలో మనకు కావల్సింది ఒక 'వ్యవహార భాష-అనుమా రహితంగా విదేశీయమైన ఆంగ్లాన్ని తొలగించడానికి. మీరూ అలాగే భావించడం లేదా?' అని అడిగారు గురూజీ?

"మరి ముస్లింలను, క్రైస్తవులను హిందువులుగా మారుస్తున్నారు కదా!" అన్న మరొకరి ప్రశ్నకు.. "గతంలో ఇతర మతాల్లోకి ఏ కారణం వల్ల వెళ్లాల్సి వచ్చినా, తిరిగి హిందూధర్మంలోకి రావా లనుకున్న వాళ్లకి అవకాశం ఇవ్వడమే జరుగుతోంది. మతాంతీకరణ కాదు." గురూజీ జవాబిచ్చారు.

దేశసమైక్యత దృష్ట్యా 1956లో భాషాప్రయుక్త రాష్ట్రాల ప్రతిపాదనను గురూజీ వ్యతిరేకించారే కానీ, ప్రాంతీయ భాషలను కాదు. తమిళనాడులో అప్పటి ఒక దినపత్రిక సంపాదకుడు కరిముత్తు త్యాగరాజ చెట్టియార్ గురూజీని తేనేటి విందుకు ఆహ్వానించిన సందర్భంగా సాగిన సంభాషణలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది (మరపురాని మధుర సన్నివేశాలు/ 17.2.1956). 'హిందీని రాష్ట్రభాషగా చేయాల్సిన అవసరమేదైనా వుందా? గురూజీ' అన్న చెట్టియార్ ప్రశ్నకు, 'హిందీ ఒక్కటే రాష్ట్ర భాష కాదు. మన ఉత్తమ సంస్కృతీ భావాన్ని వ్యక్తం చేసిన భాషలన్నీ నూటికి నూరుపాళ్లూ రాష్ట్రభాషలే. మన దేశం వంటి విశాలభూమిలో మనకు కావల్సింది ఒక 'వ్యవహార భాష–అనుమాన రహితంగా విదేశీయమైన ఆంగ్లాన్ని తొలగించడానికి. మీరూ అలాగే భావించడం లేదా?' అని అడిగారు గురూజీ?

శ్రీ చంద్ర టెక్నోస్కూల్

పాఠశాల విద్యలో 23 సంవత్సరాల పైబడి అపార అనుభవం కలిగిన యాజమాన్యంచే నడుపబడుతున్న

శ్రీ చంద్ర టెక్నో స్కూల్ (రెసిడెన్షియల్)

–: వసతులు :–

- ఆధునిక విద్యావిధాన సౌకర్యముల కొరకు స్మార్ట్ (ప్రొజెక్టర్ ద్వారా విద్యనందించు విధానము) తరగతి గదుల ఏర్పాటు.
- అన్ని సౌకర్యములు, పరికరములు గల ఆధునిక ప్రయోగశాల మరియు ఐ.టి. సెంటర్ (కంప్యూటర్ రూం)
- చక్కని విద్యనందించుటకు తగిన ప్రణాళికతో నిర్మించబడిన తరగతి గదులు, సౌకర్యవంతమైన ఫర్నిచర్.

–: శ్రీ చంద్ర ప్రత్యేకతలు :–

- అనుభవజ్ఞులైన యాజమాన్యము.
- శిక్షణ పొంది చక్కని అనుభవము కలిగిన అధ్యాపక బృందము.
- ప్రణాళికాబద్ధమైన విద్యాబోధన, సూక్ష్మ విద్యా విధానము
- నిర్దేశింపబడిన పాఠ్యాంశములపై ప్రాథమిక అంశాలపైన విశ్లేషణాత్మకమైన వివరణలనందించుట.
- నాణ్యమైన విద్యనందించుటతో పాటు ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపుట.
- చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ.
- విద్యార్థులను విద్యతోబాటు సాంస్కృతిక, కళా, క్రీడా రంగాలలో అన్ని విధములుగా అభివృద్ధి చేయుట.
- విద్యార్థులకు మానసిక శ్రమ దూరం చేయుటకు అవసరమైన 'యోగా', 'ధ్యానం' తరగతులు నిర్వహించుట.
- విశేష బోధనానుభవము గల అధ్యాపకులతో IIT JEE కోచింగ్ ఇవ్వబడును.

నిజామాబాద్ బ్రాంచ్
ఆర్మూర్ రోడ్, మాణిక్ భండార్,
నిజామాబాద్ – 503 003
ఫోన్ నెం.: 9573603482

ఆర్మూర్ బ్రాంచ్
SBI రాజారాం నగర్ బ్రాంచ్ దగ్గర,
మహాలక్ష్మి కాలనీ, ఆర్మూర్,
నిజామాబాద్ జిల్లా: 503 224
ఫోన్ నెం. 08463-796134

నెత్తుటి చారికల కింద ఘోషిస్తున్న నిజాం రాజ్య చరిత్ర

- 'పాలకుల చెలగాటం-పాలితులకు ప్రాణ సంకటం'
- కారు చీకటిలో కాంతి పుంజంలా ఆర్య సమాజ్
- 'హైద్రాబాద్ స్వతంత్ర ఉద్యమానికి' సావర్కర్ మద్దతు
- హేళన ఫలితం 'ఆంధ్ర జనసంఘం'ఆవిర్భావం

దేశవ్యాప్తంగా ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా పోరాటం జరుగుతుంటే అసఫ్ జాహీల ఏలుబడిలోని హైదరాబాద్ సంస్థానంలో మాత్రం పరిస్థితులు అందుకు భిన్నం. ప్రజలు తమను తాము కాపాడుకోలేని దుస్థితిలో ఉన్నారు. 'పాలకుల చెలగాటం–పాలితులకు ప్రాణ సంకటం' అన్నట్లు పరిణమించింది. ఈ సంస్థానం ఏలికలు బ్రిటీష్ వారి సామంతులు కనుక ఆడింది ఆట పాడింది పాటగా మారింది. ఇక్కడ తెలుగు, మరాఠా, కన్నడ భాషలు మాట్లాడే వారే అధికంగా ఉన్నప్పటికీ అతి తక్కువ మంది మాట్లాడే ఉర్దూ రాజభాషగా చెలామణి అయ్యేది. ఉద్యోగావకాశాలు ముస్లింలకే. హిందూ, ముస్లిం పండుగలు ఏకకాలంలో వస్తే, హిందూ పండుగలను నిషేధించేవారు (నవంబర్ 1, 2021). ఒకవైపు దేశం స్వాతంత్ర్య దిన సంబరాలు జరుపుకుంటుంటే ఇక్కడ రజాకారుల దురాగతాల పరంపర కొనసాగింది.



దేశంలో 565 సంస్థానాలు హిందుస్థాన్‌లోగానీ, పాకిస్తాన్‌లో గానీ చేరవచ్చన్న బ్రిటీషీయులు దేశం విడిచి వెళుతూ ప్రకటించారు. అయితే, అందరూ స్వతంత్ర భారతంలో కలవాల్సిందే అన్నారు ఉక్కుమనిషి వల్లభాయ్ పటేల్. ఆయన పిలుపు మేరకు 562 సంస్థానాలు భారత్‌లో కలిశాయి. హైదరాబాదు, జమ్మూ-కశ్మీరు, జోద్‌పూర్, జూనాగడ్ కలవలేదు. పటేల్ జోద్‌పూర్ సంస్థానాధిపతితో సంప్రదింపులు జరిపి విలీనం చేయించారు. జునాగడ్ సంస్థానాధిపతి ముస్లిం; అతను పాకిస్థాన్లో కలవాలనుకొన్నాడు. సర్దార్‌పటేల్ హెచ్చరించారు; అతను వినలేదు; బ్రిగేడియర్ గురుదయాళ్‌సింగ్ సైన్యంతో జునాగడ్ చేరుకొన్నాడు. రాజు పాకిస్థాన్ పారిపోయాడు. జునాగడ్ అలా విముక్తి పొందింది. ఇక హైదరాబాద్ సంస్థానంలో ఏడవ నిజాం స్వతంత్ర ఉస్మానిస్థాన్‌గా ప్రకటించుకొన్నాడు.

ఈ సంస్థానం పరిధిలోని పాలన, ప్రజల కడగండ్లను మరోసారి గుర్తుచేసుకుంటే... నిజాం సంస్థానంలోని హిందువులపై హింసా, దౌర్జన్యం, అత్యాచారాలు జరిపించాడు. నిజాం పోలీసులు, నిజాం కనుసన్నల్లో విజృంభించిన రజాకార్లు దోపిడీలు, దొంగతనాలు, హత్యలు, అత్యాచారాలు చేశారు. 1911లో ఈ ఏడవ నిజాం పాలకునిగా వచ్చినప్పటి నుండే ఈ దుర్మార్గాలు పెరిగిపోయాయి. 1928లో మజ్లిస్ ఇత్తెహాదిల్ ముస్లిమీన్ (రజాకార్) సంస్థ ఏర్పడ్డప్పటి నుండి మరీ పెరిగిపోయాయి. 'హైదరాబాదునే కాదు భారతదేశాన్నే ఆక్రమించి శాశ్వత కాలాలపాటు ఉండేట్టుగా నిజాంను చక్రవర్తిగా చేస్తాం' అని ప్రకటించారు రజాకారులు. ఈ రజాకారులకు తొలి దశలో బహదూర్‌యార్ జంగ్, తర్వాత కాశీం రజ్వి నాయకత్వం వహించారు.

నిజాం పోలీసులు, రజాకార్లు సంస్థానం సరిహద్దుల్లోని గ్రామాలపై దాడులు చేస్తున్నారు. స్త్రీలను అపహరిస్తున్నారు. ఎదిరించినవారిని చంపేస్తున్నారు. సంస్థానంలోకి రోహిల్లా ముస్లింలను నిజాం ఆహ్వానించాడు. ముస్లింల సంఖ్యను పెంచడానికి అలా ఎనిమిది లక్షలమంది వచ్చేట్లు చేశాడు. అత్యాచారాల తీవ్రత మరీ పెరిగింది.

మెజారిటీ ప్రజలు హిందువులతో రాజ్యానికి ప్రమాదమని భావించిన నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ అధిక సంఖ్యాకులైన వారిని ద్వితీయ శ్రేణి పౌరులుగానే పరిమితం చేశారు. తన సంస్థానాన్ని ఇస్లామీకరించి మతరాజ్యంగా ప్రకటించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అందుకు దీన్ దార్ అంజుమన్, మజ్లిస్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్, రజాకార్ సంస్థలను ప్రోత్సహించారు (నవంబర్ 1, 2021/పుట 36). హిందువుల్లోని నిమ్నవర్గాలు ఎదుర్కొంటున్న వివక్షను ఆసరాగా చేసుకుని ముస్లిం సంస్థలు వారిని 'తబ్లిగ్' సంస్థతో మతం మార్చేవి.1 928 నుండి హిందువులపై నిజాంపోలీసుల, రజాకారుల అత్యాచారాలు ప్రారంభమయ్యాయి. మతాంతరీకరణ మంత్రిత్వ శాఖ ('తబ్లిగ్')ద్వారా మతం మార్పిళ్లు మొదలయ్యాయి. ప్రతి ముస్లిం రాజే అన్న అనల్‌మాలిక్ సిద్ధాంతం ద్వారా ముస్లింలు చెలరేగిపోయారు.

దీంతో హిందూ స్వధర్మం, సంస్కృతి, భాష ప్రమాదంలో పడిపోయాయి. ప్రజల మాన ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కరవైన వేళ కారు చీకటిలో కాంతి పుంజంలా ఆర్యసమాజ్ ఈ సంస్థానంలో ప్రవేశించింది. మహర్షి దయానంద సరస్వతి 1875లో బొంబాయిలో ప్రారంభించిన ఈ సంస్థ ఆయన ప్రియశిష్యుడు స్వామి నిత్యానంద సరస్వతి ఆధ్వర్యంలో హైదరాబాద్ 1892లో కార్యకలాపాలను ప్రారంభించింది. రెసిడెన్సీ ప్రాంతం (సుల్తాన్ బజార్)లో ఇది పనిచేస్తుండగా, 1901లో సికింద్రాబాద్ శాఖ ప్రారంభమైంది. స్వామి రామానందతీర్థ ఆధ్వర్యంలో సంస్థానంలోని


Azadi Ka Amrit Mahotsav

G20 భారత్ 2023 INDIA

Celebrating 75th year of India's Independence...

Feel Powerful Freedom from Power Cuts!

For the past 66 years NLCIL is tapping the natural resources and fuelling the wheels of progress by promoting domestic production and contributing immensely to the Nation's successful march toward self-reliance and economic stability. NLCIL realises that the future of India depends on how much we fulfil our energy needs and how we produce the environment friendly energy.



Started with a tiny lignite mine and a mini thermal power station at Neyveli in Tamil Nadu. Now the company is expanding its activities across the length and breadth of the Nation-thus a Pan India recognition. Also venturing into diversification in coal mining, coal based power generation, renewable energy (solar & wind) etc.,

We have a comprehensive strategic plan to become a 17000+MW Power company and 84+MTPA Mining Company.



Lignite Mining
32.10 MTPA



Coal Mining
20.00 MTPA



Lignite based Power Generation 3640 MW



Coal based Power Generation 1000 MW



Renewable Energy (Solar) 1370 MW



Renewable Energy (Wind) 51 MW

MTPA: Million Tonne per Annum / MW: Mega Watt

NLC INDIA
CREATING WEALTH FOR WELLBEING


NLC India Limited
'Navratna' - Government of India Enterprise
Corporate Office: Block 1, Neyveli-607 801, Cuddalore District, Tamil Nadu
Regd. Office: 'Neyveli House', No. 135, E. V. R. Periyar High Road, Kilpauk, Chennai - 600 010, Tamil Nadu
CIN: L93090TN1956GOI003507 | Website: www.nlcindia.in

కన్నడ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున శాఖలు ప్రారంభమయ్యాయి.

ఆర్యసమాజ్ చేసిన మొదటి పని తబ్లిగ్ (మతమార్పిడి)ను అడ్డుకోవడంతో పాటు మతం మారిన వారిని 'శుద్ధి'ఉద్యమంతో వెనక్కి తీసుకు రావడం. నిమ్న వర్గాల వారిని మతం మార్చేందుకు ఇత్తేహాదుల్ ముస్లిమీన్ నాయకుడు బహదూర్ యార్ జంగ్ తయారు చేసిన రహస్య ప్రణాళికను ఆర్యసమాజం బహిర్గతం చేసింది. 'తబ్లిగ్'ను అడ్డుకునేందుకు పండిత నరేంద్రజీ, పండిత్ చందూలాల్, గజానంద్, నారాయణలాల్ పిత్తి, బలదేవ్‌జీ పతంగె, శంకర్‌రెడ్డి తదితరులంతా కలసి 'ఓమ్ బృందం' సిద్ధం చేశారు. వరంగల్ ప్రాంతంలో హయగ్రీవాచారి, కాళోజీ నారాయణరావు ఆర్యసమాజం శాఖలు ఏర్పరిచారు.'తబ్లిగ్' కుట్రకు ఆటంకం ఏర్పడటంతో నిజాం ప్రభుత్వంతో పాటు మజ్లిస్, రజాకార్లు పగతో రగిలిపోయారు. మజ్లిస్ కార్యకర్తలు, రజాకార్లు 'ఓం' పతాకాలను పీకేయడం, కాల్చడం, తొక్కడం, యజ్ఞ మండపాలను ధ్వంసం చేయడం తీవ్రతరం చేశారు. సంస్థానంలో యజ్ఞ యాగాదులు జరపరాదనీ, హిందూ మతపరమైన ఉపన్యాసాలు ఇవ్వరాదని జూన్ 18, 1937న హోం మంత్రి ఆంక్షలు విధించాడు. అయినా ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా ఆర్యసమాజ్ ధైర్యంగా ప్రతిఘటించింది.ఆ సందర్భాలలో కార్యకర్తలనూ కోల్పోయింది.

ఆర్యసమాజ్ ధార్మిక సంస్థ పాత్రకే పరిమితం కాలేదు. సామాజిక సమానత్వం, కుల వ్యవస్థ నిర్మూలన, విద్యలో సమాన అవకాశాలు, సత్యార్థ ప్రకాశ సందేశ వ్యాప్తి.... అనే నాలుగు అంశాలపై దృష్టి సారించింది (నవంబర్ 1,2021/పుట 37). ఈ సమాజ్ మొదటిసారి 1895లో హైదరాబాద్ శాలిబండ, చాదర్‌ఘాట్‌లలో గణేష్ ఉత్సవాలు నిర్వహించింది. 1908 సెప్టెంబర్‌లో వేలాది మూసీనది వరద బాధితుల కోసం సమాజ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జూలై 22,1941న హిందీ మాధ్యమంగా కేశవ స్మారక ఆర్య విద్యాలయం స్థాపించారు. దీనితో నైజాం ప్రభుత్వం 'రహబరే దక్కన్', 'సుబహే దక్కన్' వంటి సొంత పత్రికలతో ఆర్యసమాజం మీద విషం కక్కించింది. మందుముల నరసింగరావు 'రయ్యత్' పత్రిక ద్వారా తెచ్చిన బాల్యవివాహాలు రద్దు చట్టం ప్రస్తావనకు ఆర్య సమాజ్ మద్దతు పలికింది.

హిందువుల మీద, హిందూ ధర్మంమీద అరాచకాలు ప్రబలిపోయాయి. చిన్నపాటి విమర్శకు



మాడపాటి హనుమంతరావు

కూడా కారాగార శిక్షలు, హత్యలు సాధారణ మయ్యాయి. అరాచకాలను ప్రశ్నించిన వారి విషయంలో పరిణామాలు తీవ్రంగా ఉండేవి. 'హైదరాబాద్ సంస్థానం ఓ చెరసాల' అన్నందుకు పండిట్ నరేంద్రజీని రాజద్రోహం క్రింద నిర్బంధించి ఆరునెలల ద్వీపాంతర శిక్ష విధించారు. వైదిక ధర్మ శాస్త్రాల్లో అగ్రగణ్యుడైన పండిత శ్యాంలాల్‌ను అక్రమంగా అరెస్ట్‌చేసి బీదర్ జైలులో ఉంచి, డిసెంబర్ 16, 1938న విషమిచ్చి చంపేశారు. అరాచకాలను విమర్శించినందుకు రాంశర్మ, రాజారాం శాస్త్రి, హకీం గణపతిరావు, చంద్రపాల్, విష్ణు భగవంత్, స్వామి సత్యానంద్‌లకు మే2, 1939న రెండేళ్ల కారాగార శిక్ష విధించారు. జూన్ 23, 1939న బన్సీలాల్ వ్యాస్‌ను ఆయన 18 మంది అనుచరులను తీవ్రంగా కొట్టి జైలు పాలు చేశారు. ఆర్యసమాజ్‌పై ఇన్ని అకృత్యాలు జరిగినా కార్యకర్తల్లో పోరాట పటిమ తగ్గలేదు.

నిజాం ప్రభుత్వ నిర్బంధ, అణచివేత విధానాలకు వ్యతిరేకంగా ఆర్యసమాజ్ డిసెంబర్ 25-29,1938 తేదీలలో షోలాపూర్‌లో అఖిల భారత ఆర్య సమావేశాలను నిర్వహించింది. ఈ సందర్భంగా సమాజ్ లోక్‌నాయక్ మాధవరావు నేతృత్వంలో నిజాంపై ధర్మయుద్ధం ప్రకటించింది. 29వ తేదీన జరిగిన ఆర్యవీరుల సమ్మేళనానికి వీర సావర్కర్ ముఖ్య అతిథిగా హాజరై 'హైద్రాబాద్ స్వతంత్ర ఉద్యమానికి' మద్దతు పలికారు (నవంబర్ 1,2021/పుట38). 'హిందువులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తే అదేరీతిలో మేమూ జవాబిస్తాం' (జనవరి 14,1939) అని ఆయన నిజాంను హెచ్చరించారు.

నిజాం దమననీతికి వ్యతిరేకంగా ఆర్యసమాజ్ నిర్వహించిన 'హైదరాబాద్ డే'లో ఆర్ఎస్ఎస్ వ్యవస్థాకులు పరమపూజ్య డాక్టర్ హెడ్గేవార్ సూచన మేరకు భయ్యాజీ దాణే, వామన హెడ్గేవార్ తదితర స్వయం సేవకులు పాల్గొన్నారు

ఎంతోమంది ఆర్యవీరులు నిజాం అకృత్యాలకు బలయ్యారు. పోలీసులు, మజ్లిస్, రజాకార్ గూండాలు ఆర్యసమాజ్ లక్ష్యంగా దాడులకు, హత్యలకు పాల్పడ్డారు. జూలై 15,1947న వరంగల్‌లో తొలి ఏకాదశి రోజున ఆర్యసమాజ్ మందిరంపై పతాకావిష్కరణ జరగగా, రజాకార్లు చింపి అవతల పారేశారు. దీంతో పట్టణంలో ఘర్షణలు చెలరేగి ముగ్గురు యువకులు హత్యకు గురయ్యారు.

ఆర్యసమాజ్ ఒక శక్తిమంతమైన ధార్మిక, సామాజిక ఉద్యమసంస్థ. భారతదేశంలో సంస్థానం విలీనం కావాలనీ, నిజాం గద్దె దిగాలని అతనికి శిక్ష పడాలని ఆశించి అనేక ఉద్యమాలు నిర్వహించింది. ఈ ఉద్యమంలోనూ, కాంగ్రెసు సత్యాగ్రహాల్లోనూ మహారాష్ట్ర - రాజస్థాన్ల నుండి వచ్చి ఆర్.ఎస్.ఎస్. స్వయంసేవకులూ పాల్గొన్నారు. అయితేవారు కాంగ్రెసు ఆర్యసమాజ్ కార్యకర్తలుగానే పాల్గొన్నారు. విలీనం కోరుతూ పోరాడిన వీరిలో కాంగ్రెస్, కమ్యూనిస్టు నాయకులు కూడా ఉన్నారు. స్టేట్ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలకు, గెరిల్లా పోరాటాలకు ప్రేరణ ఇచ్చింది. ఈ సంస్థల్లో పని చేసిన వారిలో పలువురు ఆర్యసమాజ్ నుంచి వచ్చిన వారే.. రామానంద తీర్థ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షులు. పండిత నరేంద్ర హైదరాబాద్ నగర అధ్యక్షులుగా పనిచేశారు.

హేళన ఫలితం 'ఆంధ్ర జనసంఘం'

అమ్మ జీవితాన్ని ఇస్తే, ఆ జీవితానికి చిరునామా అమ్మభాష అవుతుంది. అలాంటి మాతృభాషకు అవమానం,నిరాదరణ ఎదురైతే!? నవంబర్ 11, 1921న జరిగిన ఘటన సరిగ్గా అలాంటిదే. హైదరాబాద్ వివేకవర్ధనీ మందిరంలో ఆ రోజు సంఘ సంస్కారసభ ఏర్పాటైంది. నిజాం రాజ్యంలోని వక్తలు ఆంధ్ర, మరాఠీ, కన్నడ భాషలలో వక్తలు ప్రసంగించవచ్చని నిర్వాహకులు ముందే సూచించారు. వేదిక మీద అన్ని భాషల వారూ ఉన్నారు. మహారాష్ట్రకు చెందిన సభాధ్యక్షుడు కాశీనాథ్ పండిత్ ఆంగ్లంలో ప్రసంగించారు. మాడపాటి హనుమంతరావు తెలుగులో ఉపన్యసించడం ఆరంభించగానే మహారాష్ట్ర యువకుల అల్లరి మొదలైంది. హైకోర్టు న్యాయవాది ఆలంపల్లి

With Best Compliments From :



AKV LOGISTICS PVT LTD

Clearing & Forwading Agents, Handling & Transport Contractor

D. No. 16-261/5, Sambamurthy Nagar,
Venkateswara Nagar Area,
KAKINADA - 533 001. (A.P.) INDIA.
Tel : 0884-2361142, 2381666 | Fax: 91-884-2381667
E-mail : info@akvgroup.in

Branches

KRISHNAPATNAM PORT
Elite Home, Plot No. 101,
2nd Floor, D.No. 108,
Opp.Fishries College,
MUTHUKURU - 524 344,
Nellore Dist
Phone: 0861 -23771 88

GANGAVARAM PORT
D.No. 19-24-25,
Neelapu Veedhi,
Opp. Aruna Picture Palace,
Pedagantyada, **GAJUWAKA**
Visakhapatnam - 530 044

వెంకటరామారావు ప్రసంగిస్తుంటే ఆ అల్లరి మీతి మీరింది. ఉపన్యాసం ఆగిపోయింది. మాడపాటి ఆ వెంటనే వేదిక దిగి వచ్చేశారు. మందుముల నరసింగరావు, మందుముల రామచంద్రరావు, మిట్టా లక్ష్మీ నరసయ్య, టేకుమాల రంగారావు, బూర్గుల రామకృష్ణారావు, బూర్గుల వెంకటేశ్వరరావు తదితరులు ఆయనను అనుసరించారు. సభికులలోని తెలుగువారూ లేచి వచ్చేశారు. ఆ మరునాడు (నవంబర్ 12, 1921) ప్రముఖులు టేకుమాల రంగారావు ఇంటిలో సమావేశమై, 'ఆంధ్ర జనసంఘం' ఆవిర్భావ ప్రకటన చేశారు (నవంబర్ 1, 2021/పుట 6709). నిజాం రాష్ట్రంలో రాజకీయోద్యమానికి అదే పునాదిగా విశ్లేషకులు పేర్కొన్నారు. 'ఆంధ్ర జనసంఘం' తొలిసభ ఫిబ్రవరి 24,1922న రెడ్డి హాస్టల్‌లో జరిగింది. బారిస్టర్ ఆర్.గోపాలరెడ్డి, మాడపాటి అధ్యక్ష కార్యదర్శులుగా ఎంపికయ్యారు. మందుముల నరసింగరావు, డా. పందిటి రామస్వామి నాయుడు, కొండా వెంకట రంగారెడ్డి, ఆదిరాజు వీరభద్రరావు వంటివారు వివిధ పదవులకు ఎంపికయ్యారు. కాలక్రమంలో ఆంధ్రజన సంఘం 'ఆంధ్రమహాసభ'గా మారింది. ఇది సాంస్కృతిక, సామాజిక, రాజకీయ, భాష అంశాలపై ప్రజలలో పెద్ద ఎత్తున చైతన్యం తీసుకువచ్చింది. కానీ ముస్లిమేతరులు స్థాపించి, నిర్వహించారు కనుక నిజాం ప్రభుత్వం మతతత్వ సంస్థగానే పరిగణించింది. అయితే ఉర్దూ పత్రికలు సైతం జాతీయవాద సంస్థగానే పరిగణించాయి.

గ్రంథాలయోద్యమం ద్వారా స్వాతంత్ర్య పిపాసను పెంచే ప్రయత్నం జరిగింది. గ్రంథాలయాలపై ఆంక్షలుపెట్టి, వీరసావర్కర్ గ్రంథాల్ని (రద్దేరజాకరీ, జుల్మేరజాకరీ, రద్దేకాశీం రజ్వీ), ఆర్యసమాజ్‌వారి హైదరాబాద్‌కాముక్తీ సంగ్రం గ్రంథాన్ని నిజాం నిషేధించారు. ఉద్యమ తీవ్రత పెరిగి ప్రజలు అనేక సత్యాగ్రహాలు చేశారు. నిజాం పోలీసులు సత్యాగ్రహులను హింసించి జైళ్లు నింపేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు వందేమాతరంపై నిషేధం విధించడాన్ని వ్యతిరేకించి ఊరేగింపులు తీశారు. రజాకారులు– నిజాం పోలీసులు హిందువులను చీల్చే ప్రయత్నం చేస్తున్నారని, ముఖ్యంగా హరిజనులను వారి నుండి వేరుచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని సోషలిస్టులు తమ సమావేశాల్లో హెచ్చరికలు చేస్తూ ప్రసంగించారు.

ప్రియ పండుగలో అనుచిత వైఖరి

బతుకమ్మ పండుగ అంటే హిందువులకు చాలా ఇష్టం.ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగ రజాకారుల చేతిలో 'అత్యాచారకాండ'కు అవకాశంగా మారింది.వాడీ స్టేషన్ దాటిన రైలు నుంచి స్త్రీలను దించి ట్రక్కుల్లో గాండ్లెపూర్ సమీపంలోని ఠాణా వద్దకు చేర్చి, వివస్త్రల్ని చేసి కట్టె (లాఠీ)లతో' కొడుతూ బతుకమ్మ ఆడించి, పైశాచికానందం పొందారు. పంజాగుట్టలో తల్లీకూతుళ్లను (భర్తలను కట్టేసి) మానభంగం చేశారు. అక్షఫ్ పేట గ్రామాన్ని దోపిడీ చేసి ఇరవైమందిని చంపారు. గుల్బర్గా దగ్గరి సైదాబాద్‌ల పదిహేను మంది స్త్రీల అత్యాచారం చేశారు. మహమ్మద్ అస్లం, మహ్మద్ కరీం అనే రజాకారులు హైదరాబాదు సమీపంలో అమీరుపేట గ్రామాన్ని



పటేల్ ముందు
నిజాం లొంగుబాటు

అతలాకుతలం చేశారు. మహిళల ముక్కుపుడకలను పట్టి లాగుతూ వారు పడే బాధలు చూచి ఆనందించారు. మహాకవి దాశరథిని నిజామాబాద్ జైల్లో బంధిస్తే 'నాజీల మించినోడా' అన్న పాట రాసిన యాదగిరిని చంపేశారు.

సెప్టెంబర్ 2,1947న వరంగల్ జిల్లా పరకాలలో తుపాకిగుండ్లు కురిపించి 35 మందిని చంపేశారు.జెండా ఎగరవేసినందుకు గాను ఇదే రోజున బత్తిని మొగిలయ్య గౌడును కత్తులతో పొడిచి చంపారు. ఆగష్టు 27,1948న నల్లగొండ జిల్లా బైరాన్ పల్లిలో 118 మంది హిందూ యువకులను కాల్చిచంపారు. అనంతరం చుట్టుపక్కల గ్రామాలైన నవాబుపేట, నెలటోల, యశ్వంతపుర, కోమల్లో, చింతకుంటలపై దాడులు – దోపిడీలు చేస్తూ వెళ్లారు.

నల్గొండ జిల్లా గుండ్రాంపల్లిపై నయ్యద్ మగ్బూల్ నాయకత్వాన దాడిచేసి 200 మందిని హత్య చేశారు. శవాలను ఎక్కడికక్కడే పారవేసి భయభ్రాంతుల్ని చేసి అరుస్తూ వెళ్లిపోయారు. పాలమూరుజిల్లా అప్పంపల్లిలో పదకొండుమందిని తుపాకులతో కాల్చి చంపారు. ఇందూరు కోటగల్లిలో రాధాకృష్ణ అనే ఆర్యసమాజ్ యువకుణ్ణి హత్య చేశారు.జనగామలో (వరంగల్లు జిల్లా) అయిదుగురు పురోహితులను చెట్టుకు తలక్రిందులుగా వేలాడదీసి వాళ్ల కింద గడ్డి పెట్టి కాల్చి పైశాచి కానందాన్ని పొందారు రజాకారులు.

ఆ పరిస్థితుల్లో ఆనాటి మద్రాసు ప్రధాని ఓమాండూరు రామస్వామి రెడ్డయ్యర్ సర్దార్‌పటేల్‌కు లేఖ రాస్తూ, 'మీరు చర్య తీసుకోకుంటే నేనే పూనుకోవాల్సి వస్తుంది' అని తెలిపారు. నెహ్రూతో పటేల్ సంప్రదింపులు జరిపారు. నెహ్రూ తాత్సారం చేయడం ఆయనకు నచ్చలేదు. అంతే సెప్టెంబర్ 12,1948న తేదీన సైన్యం బయల్దేరదీశారు. ఆ విషయం చెప్పి నెహ్రూజీతో సంతకం తీసుకొన్నారు.

సైన్యం హైదరాబాదును నాలుగు దిక్కులా ముట్టడిస్తోంది. అయిదవనాడు (17 సెప్టెంబర్)చౌదరి నాయకత్వం లోని సైన్యం పటాన్ చెరువు దగ్గర విడిది చేసింది. రాజప్రతినిధిగా అప్పటికే అనేక పర్యాయాలు నిజాంతో సంప్రదింపులు జరిపిన కె.ఎం.మున్షీ ఆతడినిని ఒప్పించాడు. చావు భయంతో బేరమాడి రాజప్రతినిధిత్వాన్ని పొంది, ఆ రోజు సాయంకాలం 4 గం.లకు బేగంపేట విమానాశ్రయంతో సర్దార్‌పటేల్ ముందు తలవంచాడు నిజాం మీర్ ఉస్మానలీఖాన్. యుద్ధం విరమించు కొంటున్నట్లు, లొంగిపోతున్నట్లు, శాంతి యుతంగా ఉండాలని కోరుతూ ఆ సాయంకాలం రేడియోలో సందేశమిచ్చాడు.

ఆధునిక యుగంలో ప్రపంచ వ్యాప్తంగా రాచరికాలు అంతరిస్తున్నా, హైదరాబాద్ సంస్థానంలో మాత్రం మధ్యయుగాల నిరంకుశ పాలన పాలనసాగింది. ఎన్నో సంస్థలు, ఎందరో త్యాగమూర్తుల ఉద్యమాలు, బలిదానాల ఫలితంగా హైదరాబాద్ సంస్థానం విమోచనం పొందింది. తర్వాతి మూడు నెలలకే 'జాగృతి'జాతీయ వార పత్రిక అవతరించింది.

ఈ పత్రికకు ఆ పాలకుల తీరుతెన్నులపై రాసే అవకాశం లేకపోయినా, అనంతర కాలంలో సందర్భాను గుణంగా ఎన్నెన్నో ప్రత్యేక వ్యాసాలను విశ్లేషణాత్మకంగా ప్రచురించింది. అలాంటి వాటిలో 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' నేపథ్యంలో వెలువడిన (దీపావళి సంచిక, నవంబర్, 2021) ప్రత్యేక వ్యాసాలు కొన్ని.

– ధర్మవీర

Estd. : 2000

VARDHANA SCHOOL

✦ LKG TO X ✦ Co-Education ✦ English Medium ✦ Day Scholars Only

9 Kms From ECIL 'X' Roads, Nagaram to Keesara Road, Cheeryal (Vill.)
Medchal Malkajgiri Dist., 501301. T.S. Ph : 8885516466 & 9866155025

ADMISSIONS ARE IN PROGRESS

- 8.25 acres pollution free campus with clean and green.
- Imparting child centred, values based and life skills oriented education.
- Every child is encouraged to participate in curricular and co-curricular activities.
- Yoga, Vocal music and Computer Education is a part of the curriculum.
- Competitive and Committed Staff with Reasonable Fee Structure.
- Transport Facility available on certain routes.
- Special emphasis on slow learners and enough care for communication skills.










BALENDRA POTLURI
Correspondent

TEJENDRA POTLURI
Director



భారతదేశ పటాన్ని మార్చిన తెలుగు భాషాభిమానం

- ఆంధ్రోద్యమ ఫలితమే భాషా ప్రయుక్త రాష్ట్రం
- 'ధార్' కమిషన్‌కు 'జాగృతి' సమర్థింపు
- పొట్టి శ్రీరాములు ఆత్మార్పణతో రాష్ట్ర విభజన
- ఆంధ్ర రాజధాని అంశంపై నాటి స్థితే నేడూ

స్వతంత్ర భారతదేశం బ్రిటిష్ ఇండియా పరిపాలనా చట్రంలో ఇమడలేదన్న సత్యం తొందరలోనే అనుభవానికి వచ్చింది. కొన్ని అవాంఛనీయ ధోరణులతోనే అయినా ఆ సమస్యను తొలి కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించక తప్పలేదు. పాలనాపరమైన కొత్త సమస్యలు, చిరకాలంగా సాగుతున్న ప్రజా ఉద్యమాలు ఇందుకు కారణం. అలాంటి ఉద్యమాలలో మొదటిది ఆంధ్రోద్యమమే. 'రాష్ట్రాల పునర్విభజన చట్టం-1956' (భాషా ప్రయుక్త రాష్ట్రాలు) అమలు వంటి అతి పెద్ద చారిత్రక నిర్ణయం ఆంధ్రోద్యమ ఫలితమే. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఈ పునర్విభజన, భాషా ప్రయుక్త రాష్ట్రాల రంగాన్ని సిద్ధం చేశాయని కూడా చెప్పాలి. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తెలుగు భాషకు గౌరవం, తెలుగు వారికి విలువ, తెలుగు ప్రాంతాల అభివృద్ధి పట్ల శ్రద్ధ లేవని 'దేశాభిమాని' పత్రిక చాటింది. ఈ భావనే అంతిమంగా 1913లో ఆంధ్ర మహాసభకు రూపునిచ్చింది. హైదరాబాద్‌లోని వివేకవర్ధని సభా మందిరంలో నవంబర్ 11,1921న జరిగిన ఘటన కూడా మాతృభాష మీద గౌరవ ప్రకటనకు సంబంధించినదే. ఆ రోజు జరిగిన సంఘ సంస్కార సభలో మాడపాటి హనుమంతరావు, అలంపల్లి వెంకటరామారావు వంటి వారు తెలుగులో మాట్లాడ బోతే మరాఠీలు గేలి చేశారు. నిజాం పాలనలోను గౌరవం లేదు. మిగిలిన భారతీయ భాషల వారూ అదే పంథాలో నడవడం పెద్ద పరిణామానికి దారి తీసింది. తెలుగు ప్రముఖులు ఆ సభను బహిష్కరించారు. మరునాడే ఆంధ్ర జనసంఘం ఆవిర్భవించింది. నిజాం మీద పోరాటానికి కీలకమైంది. సంస్థానాల విలీన యజ్ఞాన్ని రాష్ట్రాల పునర్విభజన పరిపూర్ణం చేసింది. స్వదేశీ సంస్థానాల జాడలను నిశ్శేషం చేయడానికి పడిన ఆఖరి అడుగు రాష్ట్రాల పునర్విభజన.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేళ వెలువడిన 'జాగృతి' దీపావళి ప్రత్యేక సంచిక (1.11.2021/ సీవీ భరద్వాజ)లోని వ్యానం 'ఆటుపోట్లతో ఆంధ్రరాష్ట్ర సాకారం' ఈ అంశాలను కూలంకషంగా వివరించింది. అలనాటి 'దేశాభిమాని' పత్రిక సంపాదకీయం ఆంధ్రోద్యమానికి ప్రేరణనిచ్చింది. 1903 ప్రాంతంలో నాటి గుంటూరు యువజన సాహితీ సమితి ఆ దిశగా చేసిన ఆలోచనలు, లేవదీసిన చర్చ, జొన్నవిత్తుల గురునాథం, ఉన్నవ లక్ష్మీనారాయణ, చట్టి లక్ష్మీ నరసింహారావు ఆంధ్రదేశ పటాన్ని తయారు చేయడం వంటి పరిణామాలు ఆ దిశగా ఇంకాన్త కదలిక తెచ్చాయి. ఆంధ్రోద్యమంలో తొలి అడుగు- 1913 నాటి బాపట్ల ప్రథమాంధ్ర సభ నిర్వహణ. ఈ అంశాలతో పాటు న్యాపతి సుబ్బారావు, వేమవరపు రామదాసు, కొండ వెంకటప్పయ్య, పట్టాభి సీతారామయ్య, ముట్నూరి కృష్ణారావు వంటి వారి కృషి కూడా ఆ వ్యాసంలో గుర్తు చేశారు. ఇలా సాగింది ఆ వ్యాసం-

దేశంలో వివిధ ప్రాంతాల మధ్య బ్రిటిష్ ఇండియాలో ఏర్పడిన సరిహద్దులు స్వతంత్ర భారతంలో సులభతర పరిపాలనకు అనువుగా లేవని తేలింది. రాష్ట్రాలకు కొత్త రూపురేఖలు అనివార్యమే. కానీ దీనికి ఏది ప్రాతిపదిక? ఇది పెద్ద ప్రశ్న. మద్రాసు రాష్ట్రంలోని తెలుగు ప్రాంతాలను విభజించి ఆంధ్రరాష్ట్రం ఏర్పరచాలన్న ఉద్యమం స్వరాజ్య పోరాటంలో అంతర్భాగంగానే సాగింది. 1913లో మొదలైన ఆంధ్రరాష్ట్ర ఉద్యమం, తెలుగువారి ధ్యేయం సరైనవేనని కొన్ని కమిటీలు, ప్రథమ ప్రధాని ప్రకటించారు. స్వాతంత్ర్యం వచ్చింది గాని, ఆంధ్రరాష్ట్రం రాలేదు. దీనితో 1952 నాటికి ఆ ఉద్యమం తీవ్ర రూపం దాల్చింది.

ఆంధ్రోద్యమం సుదీర్ఘమైనది. మొదటి ప్రపంచ యుద్ధం ముగియగానే తమకు రాష్ట్రం ఏర్పాటు



పి. వేణుగోపాల్ రెడ్డి
పూర్వ సంపాదకులు, జాగృతి

With Best Compliments from

Vidhyas©

❄ Rubia in 999 Cols ❄ Fancy Blouse Material ❄ Salwar Suits ❄ Nighties

SELLING AGENTS FOR ANDHRA PRADESH

SWAMI'S SINCE 1952

Swami's Agencies

Textile Indenting Agents

86, Krishnaveni Wholesale Cloth Market, Panja Centre, Vijayawada - 520 001
☎ 0866 - 2 42 43 44, 93 93 889 234, Email : swamisvja@yahoo.com

Branch Offices

234-Vastralatha
Vijayawada
☎ 0866-2425344
93 94 080 234

215, Mittal Chambers,
M.G. Road
Secunderabad
☎ 040-2 77 17 468
93 93 93 6234

1396, M.G.C. Market
Chirala
☎ 08594 - 235234
✆ 93 93 93 5 234

S.No. 518
Venkateswara Cloth Complex
Cantonment
Vizianagaram
✆ 93 93 93 4 234

S.No. 2
2nd Floor
New Vastrabharathi
Proddutur-516 360, A.P.
✆ 90 000 47 234

చేయాలని 1916 నాటి కాకినాడ ఆంధ్ర మహాసభ కోరింది. బ్రిటిష్ ఇండియాలో ప్రవేశపెట్టదలచిన కొన్ని రాజకీయ సంస్కరణలపై ప్రజాభిప్రాయం కోసం 1917లో ఎడ్విన్ మాంటేగ్ (సెక్రటరీ ఆఫ్ స్టేట్) మద్రాసు వచ్చాడు. భాషా ప్రయుక్త రాష్ట్రాల అవశ్యకతను తెలియచేస్తూ, ఆంధ్ర రాష్ట్రం కావాలని కోరుతూ న్యాపతి సుబ్బారావు నాయకత్వంలోని ప్రతినిధి బృందం అతడికి వినతిపత్రం ఇచ్చింది. మద్రాసు విశ్వవిద్యాలయంలో ఆంధ్ర ప్రాంతం వారికి న్యాయం జరగడం లేదు కాబట్టి తమ ప్రాంతానికి విశ్వవిద్యాలయం కావాలని విశాఖపట్నం శాసనసభ్యుడు భూపతిరాజు వెంకటపతిరాజు శాసన సభలో తీర్మానం ప్రవేశపెట్టి సాధించారు. విజయవాడలో మొదలై, అంతిమంగా విశాఖ చేరిన ఈ విశ్వవిద్యాలయం రాయలసీమ, ఆంధ్ర ప్రాంతం మధ్య విభేదాలు తెచ్చింది. అప్పుడు జరిగిందే శ్రీబాగ్ ఒప్పందం. దీని ప్రకారం కొత్త రాష్ట్ర ముఖ్య పట్టణం లేదా హైకోర్టులలో ఒకటి రాయలసీమలో నెలకొల్పాలి. ఇంకొన్ని ఆటుపోట్లు ఈ ఉద్యమంలో ఉన్నా, నవంబర్ 27, 1947న ప్రథమ ప్రధాని నెహ్రూ భాషా ప్రయుక్త రాష్ట్ర సూత్రాన్ని ఆమోదిస్తున్నట్టు ప్రకటించారు. కానీ

విజయవాడలో మొదలై, అంతిమంగా విశాఖ చేరిన ఈ విశ్వవిద్యాలయం రాయలసీమ, ఆంధ్ర ప్రాంతం మధ్య విభేదాలు తెచ్చింది. అప్పుడు జరిగిందే శ్రీబాగ్ ఒప్పందం. దీని ప్రకారం కొత్త రాష్ట్ర ముఖ్య పట్టణం లేదా హైకోర్టులలో ఒకటి రాయలసీమలో నెలకొల్పాలి.

1948 నాటి ధార్ కమిషన్ భాషా ప్రయుక్త రాష్ట్రాలు దేశ శ్రేయస్సుకు భంగకరమని నివేదిక ఇచ్చింది.

స్వతంత్ర భారతంలో కూడా తమ కల నెరవేరక పోవడం ఆంధ్రులను నిరాశకు గురిచేసింది. అప్పుడు ఏర్పరిచినదే జేవీపీ సంఘం, దీని నివేదిక అలజడి రేపింది. మద్రాసు కోసం పట్టుపట్టడం మానేస్తే ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు చేయవచ్చుననీ, లేని పక్షంలో అసలు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటునే వాయిదా వేయాలని ఆ నివేదిక ప్రకటించింది. దీనితో ఆంధ్రరాష్ట్రం కోసం ఆగస్ట్ 15, 1951న స్వామీ సీతారాం ఆమరణ నిరాహార దీక్ష ఆరంభించారు. 35 రోజుల తరువాత వినోబాభావే విన్నపం మేరకు దీక్షను విరమించారు. తరువాత పొట్టి శ్రీరాములు అక్టోబర్ 19, 1952న మద్రాసులోనే బులుసు సాంబమూర్తి ఇంటిలో ఆమరణ నిరశన ప్రారంభించారు. 58 రోజుల తరువాత డిసెంబర్ 15,1952న అమరులయ్యారు. అపార నష్టం, అశాంతిల నడుమ మూడు రోజుల తరువాత ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు గురించి నెహ్రూ ప్రకటించారు. శ్రీబాగ్ ఒప్పందం మేరకు కర్నూలు తాత్కాలిక రాజధానిగా ఆవిర్భవించింది. టంగుటూరి ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా, నీలం సంజీవరెడ్డి ఉప ముఖ్యమంత్రిగా, సీఎం త్రివేది గవర్నర్‌గా నియమితులయ్యారు. 1954లో గుంటూరులో హైకోర్టు ఏర్పడింది. ప్రధాన న్యాయమూర్తిగా కోకా సుబ్బారావును నియమించారు. రాష్ట్రాల పునర్విభజన గురించి 1953 డిసెంబర్‌లో ఏర్పాటైన ఫజల్ అలీ కమిషన్ సెప్టెంబర్ 30,1955న నివేదిక ఇచ్చింది. డిసెంబర్ 14న లోక్‌సభ ఆమోదించింది. తరువాత 'రాష్ట్రాల పునర్విభజన చట్టం-1956' ఆ సంవత్సరం నవంబర్ 1న అమలులోకి వచ్చింది.

భాషా ప్రయుక్త రాష్ట్రాల అంశం మీద ధార్ కమిషన్ అభిప్రాయాలనే "జాగృతి" సమర్థించింది. ప్రాంతాల పునర్విభజన అంశం మీద రాసిన సంపాదకీయం (25.12.1953)-'ప్రాంతాల

"ELEVATING PHARMA MACHINERY STANDARDS"





Air Jet Mill | Micro Pulverizer | Ultra Fine Mill | Pin Mill | Turbo Mill | Flexi Mill (Comminuting Mill) | Octagonal Blender | Vibro Sifter & Powder Transfer System | Multi Mill | Air Classifier Mill | Cone Mill | Single & Double Screw or Cone Extruder with Spheronizer | Air Swept Mill | Lump Breaker | Roll Compactor Cantilever Model | Custom - Made Machines

nqa ISO 9001 Registered | UKAS 015 (AN ISO 9001-2008 CERTIFIED COMPANY)

sreenex "Elevating Pharma Machinery Standards"

(50 Years of Dedicated Service)

SREENEX MACHINES PVT. LTD.

(Mfrs. & Exporters of PHARMA MACHINERY)

Office & Factory : Plot No. 6/4, Road No. 11, IDA, NACHARAM, Hyderabad – 500 076. T.S.

Ph : 040-27171608/27172954, Cell : 9000244726 / 9849044726 | E-mail: info@sreenex.com, Website: www.sreenex.com



పునర్విభజనా సంఘం'– ఆ పరిణామాల అనంతర దృశ్యాలను ఆవిష్కరించింది. ఆ అంశంపై నెహ్రూ చేసిన ప్రకటన దీనికి ఆధారం. నాటి ఒరిస్సా గవర్నర్ ఫజల్ అలీ (అధ్యక్షుడు), పండిత కుంజ్రూ, సర్దార్ కేఎం పణిక్కర్ (సభ్యులు)లతో ఆ సంఘం ఏర్పాట యింది. 'భారతదేశ సమైక్యతా రక్షణలను, పరిపాలనా సౌలభ్యాన్ని, ఆర్థిక సౌష్ఠవాన్ని, వీటితో పాటు ప్రాంతీయ భాషలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాల' ని నెహ్రూతో పాటు, అనేక మంది జాతీయవాదులు సూచించారని సంపాదకీయం తెలియచేసింది. ప్రాంతాల పునర్విభజన పేరుతో 'విపరీత సిద్ధాంతాలు బయలుదేరి' ఏ ప్రాంతానికి ఆ ప్రాంతం జాతిగా చెప్పుకుంటున్న తీరును ఈ సంపాదకీయం తప్పుపట్టింది కూడా. ఇంకా, 'రష్యా అడుగుజాడల్లో వెళ్లే కమ్యూనిస్టులు ప్రత్యేక రాజ్యాలు స్థాపించాలనే ధోరణికి కూడా దిగుతున్నారు. శ్రీ నెహ్రూ నాయకత్వంలోనే కాంగ్రెస్ దూరదృష్టి లేకుండా భాషా ప్రయుక్త సిద్ధాంతాన్ని అంగీకరించింది' అని ఆ సంపాదకీయం పేర్కొన్నది. 'ప్రాంతాల పునర్ వ్యవస్థీకరణకు భాష ఒకటే ప్రధానాంశమయితే ఈనాడు దేశంలో ఎన్నో ప్రాంతాలు నెలకొల్ప వలసి ఉంటుంది. ప్రాంతాని


ఆంధ్రరాష్ట్రం దక్కినా, రాజధాని సమస్య వచ్చింది. కర్నూలు, విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం వంటి పట్టణాల పేర్లు అప్పుడు ప్రస్తావనకు వచ్చాయి. కానీ ఆ సమస్య దానికదే నీరుగారిపోయే పరిస్థితులు కల్పిస్తూ 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది.

కొక సంస్కృతి ఉంటే భారతీయ సంస్కృతి లేదన్న మాట' అంటూ వెలుబుచ్చిన ఆక్రోశం తర్కబద్ధమైనదేనని తరువాత అనేక ఘటనలు రుజువు చేశాయి. ఆ సంపాదకీయంలో వ్యక్తం చేసిన అభిప్రాయాలు సరైనవే. 780 వరకు భాషలు ఉన్న మన దేశంలో అలాంటి ప్రతిపాదన ఆచరణ సాధ్యం కానిదే.

'పొట్టి శ్రీరాములు వంటి మహనీయుని మరణానికి కాంగ్రెస్ నిరంకుశత్వమే కారణం' అని నాటి జనసంఘ్ కార్యదర్శి దీనదయాళ్ వ్యాఖ్యానించారు. పైగా కశ్మీర్ సంపూర్ణ విలీనం కోసం దీక్ష చేపట్టిన శ్యామాప్రసాద్ ముఖర్జీ విషయంలో నిరంకుశ వైఖరిని అవలంబించి ఆయన మరణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కారణమైందని ఆరోపించిన సందర్భంలోనే దీనదయాళ్ ఈ వ్యాఖ్య చేయడం విశేషం('జాగృతి'/11.12.1953). పొట్టిశ్రీరాములు ప్రథమ వర్ధంతి సందర్భంగా, 'బలిదానము ఎన్నడూ వ్యర్థము కాదు' శీర్షికతో 'జాగృతి' ముఖపత్ర కథనం (18.12.1953) అందించింది.

ఆంధ్రరాష్ట్రం దక్కినా, రాజధాని సమస్య వచ్చింది. కర్నూలు, విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం వంటి పట్టణాల పేర్లు అప్పుడు ప్రస్తావనకు వచ్చాయి. కానీ ఆ సమస్య దానికదే నీరుగారిపోయే పరిస్థితులు కల్పిస్తూ 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది.

'చరిత్ర పునరావృతమవుతుంది' అన్న వాదన పూర్తిగా కొట్టివేయదగినది కాదని అడపాదడపా మాత్రమే చారిత్రక పరిణామాలు రుజువు చేస్తున్నాయి. కానీ 'గతంతో వర్తమానం సంభాషిస్తుంది' అన్న వాదన ఎప్పటికీ ఆమోదయోగ్యమే. దాదాపు డెబ్బయ్ ఏళ్ల తరువాత, 2023లో ఆంధ్రకు ఏది రాజధాని? అన్న ప్రశ్న తలెత్తడమే ఇందుకు నిదర్శనం. రాజధానిగా విశాఖపట్నం పేరు నేడు మరొకసారి ప్రస్తావనకు రావడం దాని కొనసాగింపే కూడా. అందుకే



'కర్నూల్లో జడివాన వెలిసింది' ('జాగృతి', 4.12.1953/పే1) పతాకశీర్షిక ప్రస్తావన ఈ అధ్యాయంలో తీసుకురావడం సబబు. అప్పుడే ముగిసిన శాసనసభ సమావేశాల సమీక్ష ఇది. తెలుగువారి రాజధాని నిర్ణయం, విశాలాంధ్ర సాధన మధ్య నాడు వచ్చిన చిన్న ఊగిసలాట ఇందులో కనిపిస్తుంది.

ఆ వ్యాసంలోని కొన్ని అంశాలు: 'శాసనసభా కార్యక్రమాల్లో రాజధానీ చర్చల విషయమై రాజకీయవర్గాలు తలొక విధంగా వ్యాఖ్యానించాయి. అయితే ఆ విషయంలో నిర్ణయం పూర్తయిందా? అనే ప్రశ్నకు ఎవరూ "ఔను", "కాదని" సమాధాన మీయలేదు. చాలామందికి జరిగిన అనుభవంతో ఈ విషయం ప్రస్తుతానికి ముగించడమే మంచిదని అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు. ఇలాంటి వారందరూ విశాలాంధ్ర సాధన, పరిపాలన ప్రారంభం, నిర్మాణాత్మక కార్యక్రమాల నిర్వహణల వైపు ఆసక్తి చూపడం జరుగుతోంది. కాని ప్రతిపక్ష వర్గాలు కొన్ని ఈ విషయం ఇంతటితో వదలివేస్తారనే సూచనలేమీ కనిపించుటలేదు' ఇంకా, 'రాజకీయ పరిశీలకులు దీనిని (రాజధానిపై నిర్ణయం) శాసన సభ్యుల అసమర్థత మినహా మరి ఇతరం కాదని భావిస్తున్నారు. ఐనా వీరి అసమర్థతే ప్రస్తుతానికి గవర్నర్ పాలనను ఆపుజేసిందని కూడా కొన్ని వర్గాలు చమత్కరిస్తున్నాయి. కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నాగిరెడ్డి శాశ్వత రాజధాని నిర్ణయం చేయడానికి ఈ శాసనసభకు ఎంతమాత్రం సమర్థత లేదని బుజువు చేసిందని వ్యాఖ్యానించారు.' అన్న వాక్యాలలో ఒక పెద్ద సంక్షోభానికి ముందునాటి పరిస్థితులు ధ్వనిస్తాయి. రాజధానిగా కర్నూలు




టంగుటూరి ప్రకాశం



నీలం సంజీవరెడ్డి

సరికాదు, అనువైనది విశాఖ అన్న అభిప్రాయం తాత్కాలికంగానే అయినా, అది ఏర్పడిన తీరును ఒకసారి పరిశీలించాలి. అదే వ్యాసంలో ఇలా చెప్పారు, 'ప్రస్తుత పరిస్థితి విషయంలో మంత్రివర్గమే ఒక సమైక్య అభిప్రాయం కల్గి ఉన్నదనటానికి వీల్లేదు. వివిధ ప్రతిపాదనలు వీగిపోయాయి. గనక తామా సందర్భంలో చేసిన ప్రకటనలు ఇక రద్దయి పోయినట్లేనని అన్నారు సంజీవరెడ్డి. ప్రకాశం గారు గవర్నర్ ప్రసంగ సమయంలో మూడేండ్ల తర్వాత రాజధానిని విజయవాడకో, గుంటూరుకో, విశాఖ పట్నానికో మార్చవచ్చుంటూ చేసిన ప్రకటన మాత్రం రద్దుకాలేదని ఈయన అన్నారు.' ఈ వాక్యాల పరమార్థాన్ని తరువాత పంక్తులలో ఇంకాస్త బాగా చెప్పారు. 'శాశ్వత రాజధానిగా కర్నూలు తగదని సంజీవరెడ్డిగారు ప్రకటించడం, వివిధ రాయలసీమ సభ్యులు విశాఖ తీర్మానానికి ఓటు చేయడం మొదలైనవన్నీ కర్నూలును మెల్లగా శాశ్వత రాజధాని చేసుకోగలమని భావించిన కొంతమందికి నిరాశ కల్గించినవనే చెప్పాలి. తాత్కాలిక రాజధానిని కర్నూలు నుంచి మార్చితే రాజీనామాలు చేస్తామన్న వారిలో చాలామందికి ఈ భావన ఉన్నట్టు తెలుస్తోంది'. ఇక 'ఏప్రిల్ నెలలోగా ప్రభుత్వ కార్యాలయాలన్నీ మద్రాసు నుంచి తరలింపు కాగలందుకు ప్రయత్నాలు చురుకుగా కొనసాగుతున్నాయి' అన్న వ్యాక్యం కొసమెరుపు. నాటి గవర్నర్ త్రివేది నిష్క్రియాపరత్వాన్ని కూడా అదే సంచిక (పే2)లో (త్రివేదిగారు వివరించాలి) వ్యాసంలో విమర్శించారు.

'జాగృతి' సంపాదకీయం 'రాజధాని' (4.12.1953) కూడా ఇదే అంశం మీద అందించారు. రాజధానికి సంబంధించి ఈ సంపాదకీయం వేసిన అంచనా వాస్తవికమని తేలింది.'చాలామంది హైదరాబాద్ మనకు వస్తుందనే ఆశిస్తున్నారు. అప్పుడు అక్కడే శాశ్వత రాజధానిని నిర్ణయించుకోవాలనడంలో తగినంత సమైక్యత కనిపిస్తోంది. అయితే హైదరాబాద్‌ను వెంటనే తెచ్చుకోవడం మన చేతిలో లేదు. కేంద్ర పరిశీలనలో ఉన్నది. ఇందుకు ఒక ప్రత్యేక సంఘాన్ని కూడా నియమిం చింది '. ఈ సంపాదకీయంలోనే ఉన్న 'ఇంతవరకూ రాజధాని కోసం చాలా డబ్బు వినియోగించాం' అన్న వాక్యం గతంలోని ధ్వనికి వర్తమానంలో వినిపిస్తున్న ప్రతిధ్వనిలా అనిపిస్తుంది.



INDO-BRITISH
ADVANCED
PAIN CLINIC
RELIEVE • REGENERATE • REHABILITATE

PATIENT SAFETY & QUALITY OF CARE
CERTIFIED

నొప్పి మాయం సర్జరీ దూరం!

మా వద్ద అన్ని రకాల నొప్పులకు సర్జరీ లేకుండా నొప్పిని దూరం చేయవచ్చు

- మోకాలి నొప్పి
- సయాటికా
- మెడ నొప్పి
- నరాల నొప్పి
- సయాటికా
- సర్జరీ తర్వాత వచ్చే నొప్పులు
- స్లిప్డ్ డిస్క్
- అవాస్కులర్ నెక్రోసిస్
- స్పాండిలోసిస్
- స్పోర్ట్స్ పెయిన్
- క్యాన్సర్ నొప్పి







Dr. Vijay Bhaskar Bandikatla
Pain Physician / Founder
Ex Consultant in the UK
23 years of experience
MBBS, DA, FRCA (LONDON), FFPMRCA (LONDON),
CCT (UK), MBA FELLOWSHIP IN NEUROMODULATION

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మరియు వారి కుటుంబ సభ్యులకు మెడికల్ రీ ఎంబర్స్మెంట్ సదుపాయం కలదు

అన్ని ప్రముఖ ప్రైవేట్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి

TSNPDCL
తెలంగాణ స్టేట్ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్
నగదు రహిత సౌకర్యం అందుబాటులో ఉంది

అపాయింట్మెంట్ కొరకు సంప్రదించండి

+91 98075 56789

#284/A, Above IDFC First Bank, 2nd Floor,
Near Omega Hospital, MLA Colony, Rd Number 12,
Banjara Hills, Hyderabad, Telangana - 500034

www.ibapclinics.com | /ibapclinics

దళితజాతి వైతాళికుడు

- అస్పృశ్యుల ఆలయ ప్రవేశానికి సావర్కర్ మద్దతు
- అంబేడ్కర్ ఒక వర్గానికే చెందినవారు కాదు - దత్తోపంత్
- సుస్థిర రాజ్యాంగానికి సోపానకర్త
- ఉమ్మడి పౌరస్మృతికి బాబాసాహెబ్ సమర్థన

'ఒకప్పుడు ఈజిప్టులో ఇజ్రాయిలులు దాస్యశృంఖలాలలో ప్రగ్గుతూ మానవ హక్కులను కోల్పోయారు. మోషీ అనే మహనీయుడు నిరంతర పోరాటం నలిపి బానిసత్వపు సంకెళ్ల నుండి ఇజ్రాయిలీలను విడుదల చేయించి, స్వేచ్ఛ స్వాతంత్ర్యాల వైపు నడిపించాడు. అట్లాగే భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ కులతత్వపు విషజ్వాలల్లో చిక్కుకొనియున్న దళితులను సంఘటిత పరచి, అస్పృశ్యతను నివారించడానికీ, సామాజిక సమస్యల పరిష్కారానికి గట్టి పునాది వేశారు.' ఆధునిక భారతదేశ చరిత్రలో జరిగిన సమరసతా సమరంలో డాక్టర్ అంబేడ్కర్ స్థానం ఏమిటో ఈ వ్యాఖ్యలు ('జాగృతి'/12.4.1993) దళిత జాతి వైతాళికుడు డాక్టర్ అంబేడ్కర్, రచన: బంగారు లక్ష్మణ్) చక్కగా ఆవిష్కరించాయి. అంబేడ్కర్ దృష్టిలో 'సవర్ణ హిందువులు రాజకీయ దాస్యాన్ని మాత్రమే అనుభవిస్తుంటే అస్పృశ్యులు రాజకీయ సామాజిక దాస్యాన్ని వందలాది సంవత్సరాలుగా అనుభవిస్తున్నారు'. దీనినిబట్టి అంటరానితనం సమస్య ఇంత నిశితంగా గమనించినవారు వేరొకరు లేరనే అనిపిస్తుంది.


డా. అంబేడ్కర్

భారతదేశంలో గొప్ప సంస్కర్తలు కనిపిస్తారు. వారందరికీ భిన్నంగా అంబేడ్కర్ అంటరానితనం సమస్యను తీసుకుని వాస్తవికతల పునాది మీద ఉద్యమం నిర్మించారు. అందుకే గొప్ప ఫలితాలు వచ్చాయి. ఆయన ఉద్యమంలో అంత వాస్తవికత ఉండడానికి కారణం, ఆయన అస్పృశ్యత అనే ఘోర దురాచారానికి స్వయంగా బాధితుడు. డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేడ్కర్ (ఏప్రిల్ 14, 1891–డిసెంబర్ 6,1956) మహర్ కులంలో జన్మించారు. దానితో అంటరానితనం బాధ ఎలాంటిదో ఆయనకు పుట్టుక నుంచీ తెలుసు. అలాంటి సామాజిక వెలికి గురైన ఒక సమూహానికి ప్రతినిధిగానే ఆయన జీవితమంతా పోరాడారు. 1924లో ఎఫ్‌కె బోలే ప్రతిపాదించిన ఒక తీర్మానాన్ని బొంబాయి రాష్ట్ర కౌన్సిల్ ఆమోదించింది. ఈ తీర్మానం ప్రకారం ప్రభుత్వ పాఠశాలలు, పార్కులు ఉపయోగించుకునే హక్కు దళితులకు దక్కుతుంది. అదే సంవత్సరం మహద్ పురపాలక సంఘం అక్కడి చౌదర్ చెరువును దళితులు కూడా ఉపయోగించుకునే అవకాశం కల్పిస్తూ తీర్మానం చేసింది. కానీ అమలు కాలేదు. డాక్టర్ అంబేడ్కర్ 1927 మార్చి 19,20 తేదీలలో మహద్‌లోనే పెద్ద దళిత సమ్మేళనం నిర్వహించి పురపాలక సంఘ తీర్మానాన్ని తానే అమలు చేయించి చూపారు. ఆయన నాయకత్వంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దళితులంతా వెళ్లి ఆ చెరువులో నీరు తాగారు. 1930లో నాసిక్‌లోని కాలారాం మందిరంలోకి అస్పృశ్యులకు ప్రవేశం కల్పించాలని ఉద్యమించారు. ఈ ఉద్యమానికి సావర్కర్ మద్దతు ఇచ్చారు. అంటరానివారు అని ముద్ర వేసి కొందరిని ఆలయాలలోకి రానివ్వకుంటే భవిష్యత్తులో దానివల్ల ఎదురయ్యే ప్రమాదం గురించి అంబేడ్కర్ అక్కడ చెప్పారు కూడా.

స్వయం ప్రకటిత మేధావులు చిత్రిస్తున్నట్టు డాక్టర్ అంబేడ్కర్ హిందూ ధర్మాన్ని ఇతర మతాల కంటే ఏమీ ఎక్కువగా ద్వేషించలేదు. నిశితంగా, విమర్శనా దృష్టితోనే చూశారు. మతం పేరుతో అవాంఛనీయ పోకడలకు కారణమవుతున్న మతాచారాల పట్ల ఆయన కటువుగానే మాట్లాడారు. 'కొన్ని మూఢాచారాలతో కూడిన హిందూత్వాన్ని డా. అంబేడ్కర్ విమర్శించడనీ, వ్యతిరేకించేవాడనీ సమస్త ప్రపంచానికి తెలుసు. కానీ ఇస్లాంను గురించి ఈ భారతదేశపు గొప్ప సామాజిక విప్లవమూర్తి ఏమన్నాడో కూడా తెలుసుకోవాల్సిన సమయం ఆసన్నమయింది' అంటూ మొదలైన వ్యాసం–'డా. అంబేడ్కర్ ఆలోచనల్లో ఇస్లాం–1'. ప్రముఖ కాలమిస్టు సుధీంద్ర కులకర్ణి ఆంగ్ల వారపత్రిక 'బ్లిట్జ్' కోసం ఇదే అంశం మీద రాసిన వ్యాసావళి అనువాదాన్ని 'జాగృతి' (26.4.1993 నుంచి) ధారావాహికంగా అందించింది (అను:పి.సతీశ్). 'కుల విభేదాలతో కూడిన హిందుత్వంలోని మూఢాచారాలని వ్యతిరేకించిన అంబేడ్కర్‌లో వేర్పాటువాదాన్ని అవలంబించిన ఇస్లాంను విమర్శించిన డా. అంబేడ్కర్‌లో ఒక హిందూ జాతీయవాది వున్నాడు అని స్పష్టంగా చెప్పాలి' అంటారు' కులకర్ణి. ఇదే వాస్తవం నాలుగో భాగం (హిందుస్థాన్‌లో ముస్లింలు, పాకిస్థాన్‌లో హిందువులు ఉండకూడదన్న డా. అంబేడ్కర్/17.5.1993) చదివితే తెలుస్తుంది. హిందువులకు, ముస్లింలకు నడుమ "రుద్దబడిన ఈ బంధం" భారత జీవనానికి హాని చేకూరుస్తుందనే ఆయన భావించారు. 'పాకిస్తాన్ ఆర్ పార్టిషన్ ఆఫ్ ఇండియా' (1945) పుస్తకంలో ముస్లింలీగ్, జిన్నా, మొత్తం ముస్లిం సమాజం వ్యవహరించిన తీరును అంబేడ్కర్ నిశితంగానే విమర్శించారని ఈ వ్యాసంలో చెప్పారు. మోప్లా దారుణాలను (1920) ఆయన తీవ్ర పదజాలంతోనే, నిర్ద్వంద్వంగానే నమోదు చేశారు. ఈ దారుణాలతో ఖిలాఫత్ ఉద్యమస్ఫూర్తే ముక్కచెక్కలయిందని తేల్చారాయన. ఆంగ్లేయులపై తిరుగుబాటు పేరుతో ప్రారంభమైన ఈ రగడ, హిందువుల పట్ల ద్వేషంగా, హింసాత్మకంగా మారింది. 'ఆ పైశాచిక ఘోరకలికి హిందువుల్ని మోప్లా ముస్లింలు బలిచేశారు' అని తన పుస్తకంలో రాశారు డా. అంబేడ్కర్. అయితే వీటిని అంబేడ్కరిస్టులు ఎవరూ ప్రస్తావించరు. అందుకు దృష్టాంతంగా ప్రభాకర్ పాండ్‌గిరి (సీపీఎం) పుస్తకం 'బాబాసాహెబ్ అంబేడ్కర్–ఏ మార్క్సిస్ట్ అప్రైసల్ ఆఫ్ హిస్ లైఫ్ అండ్ వర్క్'ను ప్రస్తావించారు వ్యాసకర్త.



నవంబర్ 4-10, 1996 / 'జాగృతి' దీపావళి సంచికను 'సామాజిక సమరసత' అనే అంశంతో వెలువరించారు. 'దేశాభివృద్ధికి ఏకైక మార్గం- సమరసత' అన్న వ్యాసంలో బీఎంఎస్ వ్యవస్థాపకుడు, భారతదేశ మహోన్నత కార్మికనేత దత్తోపంత్ తేంగ్డే ఒక అంశాన్ని నిర్మాణాత్మక దృష్టితో ఎలుగెత్తారు. 'బాబాసాహెబ్ అంబేడ్కర్ మద్దతు దార్లూ, వ్యతిరేకులూ ఇద్దరూ ఆయనను కేవలం ఒక వర్గానికి మాత్రమే నాయకుడిగా భావించడం నాకే కాక పలువురికి విచారం కలిగిస్తుంది. రామస్వామి నాయకర్, లాల్‌డేంగా, జిన్నా, ఫిజోల లాగా అంబేడ్కర్‌ను కూడా ఒక వర్గానికి మాత్రమే పరిమితమైన వ్యక్తిగా భావించడం ఆయనకు అన్యాయం చేసినట్లవుతుంది. ఆయన ఒక దేశభక్తుడు. ధర్మబద్ధుడైన మానవతావాది' అని అంచనా వేశారు తేంగ్డే.

తేంగ్డే వ్యాసంలో చాలా చారిత్రాత్మక ఘట్టాలు ఉన్నప్పటికి ఒక అంశం ఇంకా ప్రత్యేకమైనదని అనిపిస్తుంది. కమ్యూనల్ అవార్డుకు సంబంధించి అంబేడ్కర్‌కు, గాంధీజీకి విభేదాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అంబేడ్కర్ తీసుకున్న కొన్ని కఠిన నిర్ణయాలకు కారణం హిందూ వ్యతిరేకతా? లేక కాంగ్రెస్ వ్యతిరేకతా అన్న అంశం శోధించవలసిన అవసరం కలుగుతుంది. 'ఆయన (అంబేడ్కర్) రచించిన 'వాట్ కాంగ్రెస్ హేజ్ డన్ టు ది అన్ టచబుల్స్' పుస్తకం తప్పనిసరిగా చదివి తీరాలి. హిందూత్వవాద నేతల పట్ల అంబేడ్కర్ వైఖరికి, గాంధీ పట్ల ఆయన అనునరించిన వైఖరికీ తేడాలున్నాయి.

ఉదాహరణకు కమ్యూనల్ అవార్డుపై గాంధీ వైఖరి గురించి బాబాసాహెబ్ 'ది ట్రైమ్స్ ఆఫ్ ఇండియా'లో ఇలా రాశారు. కమ్యూనల్ అవార్డ్ విషయంలో గాంధీజీ తర్కం నాకు బోధపడడం లేదు. దీనివల్ల దళితులకు సవర్ణ హిందువులకు మధ్య అగాధం పెరుగుతుందని ఆయన అంటున్నారు. కానీ హిందూత్వ హిత రక్షణ కోసం పోరాడుతున్న వారు మాత్రం ఈ విషయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. లండన్ నుంచి తిరిగి వచ్చాక డా. మూంజే కమ్యూనల్ అవార్డ్ వల్ల మిగతా హిందువులు. దళితుల మధ్య వైమనస్యం పెరగ బోదని గట్టిగా చెబుతున్నారు. కాబట్టి సెక్యులర్, రాష్ట్రీయవాదిగా పేరొందిన గాంధీ దృష్టిలో కమ్యూనల్ అవార్డ్ (దళితులకు సంబంధించినంత వరకు) ఘాతుకమైనది కాగా, మతతత్వవాదులుగా భావిస్తున్న డా. మూంజే వంటివారు మాత్రం ఇది అటువంటిది కాదని భావిస్తూండడం విచిత్రం'. ఇది ఎప్పటికి భారతీయ సమాజం గ్రహించవలసిన అంశమే.

భారత రాజ్యాంగానికి సమరసత స్పర్శ వచ్చిందంటే అందుకు కారణం ప్రేరణ డా. అంబేడ్కర్ అని చాలామంది మనసావాచా నమ్ముతారు. 1996 దీపావళి సంచికలో వ్యాసాలు రాసిన డాక్టర్ మురళీమనోహర్ జోషి (సమరసతాత్వామృతం), సూర్యనారాయణరావు (సమరసతే సంఘ ధ్యేయం), హెచ్‌వి శేషాద్రి (హిందుత్వంలోనే సామాజిక సమరసత) ఇదే విషయాన్ని చాటి చెప్పాయి. ఆయన రాజ్యాంగ నిర్మాణ సభ దృష్టికి తీసుకువచ్చిన ఇంకొక కోణం దేశ సమగ్రత. ఒక చర్చకు సమాధానంగా నవంబర్ 25, 1949న ఇచ్చిన సమాధానంలో ఆయన, 'దేశంలో జాతి, కుల వర్గాల పేరిట పెరుగుతున్న ధోరణులపట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు' (దీపావళి సంచిక, 1996, పే 28).



భారతదేశ మహోన్నత కార్మికనేత దత్తోపంత్ తేంగ్డే ఒక అంశాన్ని నిర్మాణాత్మక దృష్టితో ఎలుగెత్తారు. 'బాబాసాహెబ్ అంబేడ్కర్ మద్దతు దార్లూ, వ్యతిరేకులూ ఇద్దరూ ఆయనను కేవలం ఒక వర్గానికి మాత్రమే నాయకుడిగా భావించడం నాకే కాక పలువురికి విచారం కలిగిస్తుంది. రామస్వామి నాయకర్, లాల్‌డేంగా, జిన్నా, ఫిజోల లాగా అంబేడ్కర్‌ను కూడా ఒక వర్గానికి మాత్రమే పరిమితమైన వ్యక్తిగా భావించడం ఆయనకు అన్యాయం చేసినట్లవుతుంది.

భారత రాజ్యాంగం ఆవిర్భవించి ఏడు దశాబ్దాలు దాటిపోయింది. అయినా వర్తమాన భారతంలో ఏ రాజ్యాంగ సంక్షోభం వచ్చినా నాడు రచనా సంఘం అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తించిన డా.అంబేడ్కర్ పేరు గుర్తుకు రాకతప్పదు. రాజ్యాంగంతో ఆయనకు ఉన్న అనుబంధం అలాంటిది. దానిని ఆ రీతిలో శిల్పించిన ఆయన నైపుణ్యం అంతటిది. 'జాగృతి'/ 11.4.2020 ఈ అంశాన్ని ప్రస్తావించింది. 'అంబేడ్కర్ ఆశయం ఉమ్మడి పౌరస్మృతి' శీర్షికతో వెలువడిన ఆ వ్యాసం ఇలా మొదలయింది. 'రెండు ప్రపంచ యుద్ధాలు ముగిసి, ఒక నూతన రాజకీయ చింతనలోకి ప్రపంచం ప్రవేశించిన కాలంలో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. వలస పాలనలు, రాచరికాలు కాలగర్భంలో కలసిపోతున్న కాలంలో భారత్ ప్రజాస్వామ్యయుగంలో ప్రవేశించింది. ఇందుకు అవసరమైన సుస్థిర రాజ్యాంగం అనే తొలి సోపానాన్ని అమర్చినవాడే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్. భారత్ సార్వభౌమాధికారం కలిగిన దేశంగా స్వతంత్ర రాజ్యాంగంతోనే ఆవిర్భవించింది. తరువాత ఏడున్నర దశాబ్దాలుగా ఆ రాజ్యాంగమే భారత వ్యవస్థను నడిపిస్తున్నది' అని నివాళి ఘటించింది. రాజ్యాంగ ముసాయిదా సంఘం అధ్యక్షులుగా అంబేడ్కర్ ఎస్‌సీలు, మహిళలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆలోచించారు. ఆయన న్యాయశాస్త్ర నైపుణ్యం, దూరదృష్టి ఇప్పుడు దేశానికి తెలుస్తున్నాయి. అదే వ్యాసంలో ఈ అంశాలను కూడా చూడాలి: 'కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని అంబేడ్కర్ వ్యతిరేకించారు. అలాగే ఉమ్మడి పౌరస్మృతిని సమర్థించారు. ఆయన ఆలోచనలే గెలిచాయని ఇటీవల ఆర్టికల్ 370 రద్దు, దాని ఫలితాలు రుజువు చేశాయి. ఇక్కడే అంబేడ్కర్ ఒక దార్శనికునిగా కనిపిస్తారు. నిజానికి ఉమ్మడి పౌరస్మృతి ఇవాళ్టి అవసరమని స్వాతంత్ర్యం తరువాత అనేక సందర్భాలలో న్యాయస్థానాలు సూచించాయి.

స్వరాజ్య సమరంలో అంబేడ్కర్ పాత్ర పరిమితమే. కానీ స్వతంత్ర భారతదేశ సామాజిక రాజకీయ ప్రస్థానానికి ఆయన అందించి వెళ్లిన కృషి, తాత్వికత చారిత్రాత్మకమైనవి. అయితే డాక్టర్ అంబేడ్కర్ చింతన, కృషి కొన్ని కత్తిరింపులతోనే వర్తమాన భారతదేశానికి అందాలని ఆయన అభిమానులు, కుహనా మేధావులు భావించడమే విషాదం. దీనితో ఆయన స్ఫూర్తికే విఘాతం వాటిల్లుతున్నది.



కోరుట్ల హరీష్

హర్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

క్రిటికల్ కేర్, సంతానలేమి మరియు ప్రమాదకరమైన కాన్పుల చికిత్స కేంద్రం

3/1403, హోమస్‌పేట, ప్రొద్దుటూరు, కడప జిల్లా, ఫోన్: 08564-256644



డా॥ కాల్వ విజయనాగేంద్ర

M.B.B.S., M.D., FICM, F.D.,
క్రిటికల్ కేర్ ఫిజీషియన్ &
ఫెలోషిప్ డయాలసీస్ (అపోలో హాస్పిటల్),
Ex. రిజిస్ట్రార్: కేర్ హాస్పిటల్, హైదరాబాద్

డా॥ పి.సమిత

M.B.B.S., M.S., (OBG) IVF (FOGSI)
స్త్రీ వ్యాధుల నిపుణురాలు
ల్యాపరోస్కోపిక్ సర్జన్,
Ex. రెసిడెంట్: ఎయిమ్స్, న్యూఢిల్లీ
Ex. రిజిస్ట్రార్: ఫెర్నాండెజ్ హాస్పిటల్, హైదరాబాద్

హర్ష హాస్పిటల్ ప్రత్యేకతలు

- ☆ అత్యధిక సాధారణ కాన్పులు జరుగుతున్న హాస్పిటల్
- ☆ స్త్రీ సంబంధిత వ్యాధులు
- ☆ ల్యాపరోస్కోపి ద్వారా జరుగు (బటన్ హోల్) ఆపరేషన్లు
- ☆ ట్యూబల్ రీకెనలైజేషన్ పద్ధతులు మొ॥ సదుపాయములు
- ☆ ప్రొద్దుటూరులో మొట్టమొదటి ICU, NICU, SICU
  ప్రారంభించి 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న హాస్పిటల్
- ☆ COVID నందు వెంటిలేటర్ మీద ఉంచి ఎంతో సీరియస్ కేసులకు చికిత్స అందించిన హాస్పిటల్
- ☆ 4 వెంటిలేటర్స్, 6 HFNO, 4 BIPAP, 10 వెంటిలేటర్ బెడ్స్ ఉన్న హాస్పిటల్
- ☆ 25 Beds కు Central Oxygen Supply ఉన్న హాస్పిటల్
- ☆ ఆక్సిజన్ Manufacture Plant కలిగిన హాస్పిటల్
- ☆ 24 గం॥ డ్యూటీ డాక్టర్లు కలిగిన హాస్పిటల్

HAPPY Diwali

24/7 Emergency Services



ఆక్సిజన్ తయారు చేయు యంత్రము

గోరక్షణ కోసం 'జాగృతి'

- గోరక్షణకు విన్నపాలు విచారకరం
- గోవధ నిషేధంపై మాట తప్పిన పాలకులు
- గో హత్య ఏ మతానికీ సమ్మతం కాదు
- గోసంవర్ధనోత్సవాలు... గోవధకు అనుమతులు



బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ
ఆధ్యాత్మికవేత్త

భారతీయ సంస్కృతిలో గోవుకి ఉన్న ప్రాధాన్యాన్ని కేవలం మతపరంగా చూడడం అవివేకమే. ఇది దేశ సంస్కారం, ఆదర్శం, విజ్ఞానం... అనే దృష్టిలో పరిశీలించాలి. ఈ దేశంలో 'గోవుని రక్షించుకోవాలి. గోవధని నిషేధించాలి' అని నినదించవలసిన అవస్థ దాపురించడమే విచారకరం.

కానీ ఈ నినాదాలతో ఎన్నో ఉద్యమాలు స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి చాలా తీవ్రస్థాయిలోనే జరిగాయి. ఆ చరిత్ర, సందర్భాలు నేటి తరంవారు తెలుసుకోవలసిన అవసరం ఉంది.

1953 నుండి 'జాగృతి' పత్రికా సంచికలను పరిశీలిస్తే పదిలపరచిన ఆ చరిత్ర ప్రస్ఫుట మౌతుంది. స్వాతంత్ర్యం సిద్ధించాక గోవధ నిషేధం పైనే మొదటి సంతకం చేయాలన్న గాంధీగారి మాటనే, అప్పుడు ఏర్పడిన ప్రభుత్వనేతలు నిలబెట్టలేకపోయారు.

భారతీయులకు ఆరాధ్యమైన గోసంపత్తిని వధించడం, దానిని ప్రభుత్వం ఇంతవరకూ నిషేధించకపోవడం మన జాతీయ హృదయాన్ని అర్థం చేసుకోకపోవడమే ననాలి. గ్రామ వ్యవస్థా పునాదులపై ఆధారపడియున్న దేశీయ ఆర్థిక సౌష్టవంపై కూడా 'గోవధ' దెబ్బతీస్తోంది. 'జాగృతి' 1953 అక్టోబరు 30వ తేదీ సంచిక సహా అందుకై కోట్ల కొలది భారతీయుల సంతకాలను సేకరించే



ఉద్యమాలు జరిగాయని ఆనాటి సంచికలు తెలియ జేస్తున్నాయి. గోరక్షణ అంటే ఆవు దూడలేకాదు. ఎద్దును కూడా రక్షించాలి... అని నాటి జాతీయవాద నాయకులు తెలియజేశారు. మన రాజ్యాంగంలో గోరక్షణను గూర్చిన ఆర్థికతను అనుసరించి ఆవుదూడల సంరక్షణయందే బాధ్యత అంగీకరించారు. ఎద్దును గూర్చిన బాధ్యతలేదు అని విన్నాను ...గోవంటే ఆవు, ఎద్దు కూడాను. రెంటీకీ భేదం లేదు. వేదాలలో ఆవు 'అఘ్న్యా' అని ఎద్దు 'అఘ్న్య' అని చెప్పారు. ఈ శబ్దానికి అర్థమేమిటో తెలుసా? "చంపరానిది" అని. ఈ రకంగా ఇక్కడి సభ్యత ఆవు, ఎద్దు అనే రెంటి సంరక్షణ బాధ్యత వహించింది" అని 'గోసంరక్షణ' అనే శీర్షికన 'ఎద్దును కూడా రక్షించాలి' అనే ఉపశీర్షికలో ఒక దేశభక్తి నాయకుని మాటలు ఉన్నాయి (27-11-1953). ఆనాడు 'ఆంధ్ర అంతటా గోహత్యా నిరోధోద్యమం' వివిధ ప్రాంతాలలో విస్తృత స్థాయిలోనే జరిగింది.

1938 సంవత్సరం మాడరన్ రేవులో నెహ్రూ గారు జిన్నాకు వ్రాసిన లేఖ ఒకటి ప్రచురిత మయ్యింది. అందులో కాంగ్రెసు వారు ఎన్నటికీ గోవధను చట్టరీత్యా నిషేధించరని నెహ్రూగారు జిన్నాకు వాగ్దానం చేశారు... అయినా నెహ్రూ గారికి గోవు విశిష్టత ఎలా తెలుస్తుంది? పాపం ఆయన బాల్యదశ అంతా ఇంగ్లాండులో గడిపాడు..." అంటూ నాటి ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరిని 'ఇచ్ఛావర్తన్' అనే శీర్షికలో వివరించారు.

దేశవ్యాప్తంగా ఎందరో సాధుసంత్‌లు నిరశనవ్రతాలు చేశారు. స్వామి రామచంద్రవీర్ నిరశనవ్రతం 41 రోజులు కొనసాగిన తరువాత, 'ఆంధ్ర'లో అప్పటి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డి, హామీనిచ్చి విరమించవలసినదిగా అర్థించారు. ప్రభుత్వంపై అన్నివైపుల నుండి గోవధ నిషేధాన్ని కోరుతూ టెలిగ్రాముల వర్షం కురిసిందని కూడా 'ఆంధ్ర'లో గోపాష్టమి పక్ష సమీక్షగా 1955లోని ఒక సంచికలో వివరించారు.

"మత దృక్పథమనే వాదమునట్లుంచి ఆలోచించినను, భారతదేశం వంటి అతివేడి దేశాల ప్రజలకు ఈ గోమాంసాది ఆహారములు పూర్తిగా ప్రమాదకరములు అని ఆహార శాస్త్ర పరిశోధకులనేకులు తీర్మానించినారు. భారతీయ ఆయుర్వేద శాస్త్రమునూ, మహమ్మదీయులు 'మఖ్‌జన్ ఉలోడియా' వంటి గ్రంథములునూ ఈ గోమాంస ఆహారమును తీవ్రంగా వ్యతిరేకించినవి. ఊరికే వ్యతిరేకించుటే కాక, కుష్ఠ, క్యాన్సర్, సంధి, వాతము మొదలైన రోగములు ఉత్పత్తి కాగలవని నిరూపించి

నారు. తమ పార్టీలో సైతం అనేకులు (గోవధకు) వ్యతిరేకులుగా ఉన్నప్పటికీ వారందరినీ నోరెత్తనీయక మాట సాగించుకుంటూ ఈ మూఢాచారాన్ని సాగించవలెనని వట్టుబట్టుట పెద్దల ధర్మం కాజాలదు. అట్టి వైఖరులు ఆ గాంధీ మహాత్ముని ఆత్మకే తీవ్ర విఘాతములు అని వారు గ్రహించడం సమంజసమైన ప్రవర్తన... అంటూ 1964లో, ఒక సంచికలో 'గోహత్య నిషేధం అవసరం' అని నొక్కిచెప్పారు.

వ్యవసాయానికి, ఆరోగ్యానికి, ఆర్థిక వ్యవస్థకి కూడా గోరక్షణ అవసరం అన్న వాస్తవాన్ని సహేతుకంగా, ఆధారాలతో సహా వివరించడం గమనార్హం.

హైందవేతర మతాల ప్రాపకం కోసం వెనుకంజ వేస్తున్న నేతలను నిగ్గదీస్తూ ,'ముస్లిముల ఇస్లాం మతమును ఈ గోహత్యాకాండను వ్యతిరేకమే అని వారి మత గ్రంథములూ, వెనుకటి మహమ్మదీయ రాజుల శాసనాలూ నిరూపించు చున్నవి. అంతేకాక అనేకులు మహమ్మదీయ తాత్వికులు ఈ దురాచారాన్ని ఖండిస్తూ అమూల్యమైన గ్రంథములునూ వ్రాసిపెట్టినారు. ఆ గ్రంథములన్నిటా మతదృష్టి మాత్రమేకాక ప్రధానంగా ఆర్థిక, ఆరోగ్య దృష్టులతో కూడా గోమాంస భక్షణను ఖండిస్తూ గోవధ నిషేధమును అంగీకరించుచూ సతార్కికముగా నిరూపించినారు.

గోవధ అచారము ముస్లిం సంస్కృతిలో నిజముగా యుండియే యున్నచో మొదటి మొగలాయి చక్రవర్తి బాబరు కుమారుడైన హుమాయున్‌ను గోవధ నిషేధించుమని వీలునామాలో ఆదేశించి యుండరు. హుమాయునే





అలనాటి గో సత్యాగ్రహం దృశ్యాలు, పోలీసుల జులుం

కాక తర్వాత వారైన అక్బరు కూడ ఈ ఆజ్ఞను అమలు పరచినాడు. 1920-21 సంవత్సరంలో లాహోరులో జరిగిన ముస్లింలీగ్ మహాసభల్లో వారి ఈద్ వండుగ నందర్భములో గోవధను నిషేధించాలని తీర్మానింప డినది ... అన్నచో ముస్లిం మత ఆచారములకును ఈ విధానము వ్యతిరేకమైనదే అని తెలియజేయు చున్నది" అంటూ 1964 నాటి ఒక సంచికలో స్పష్టంగా వివరించారు.

"మన పూర్వ చరిత్ర సింహావలోకనం చేసిన, మహమ్మదీయ సామ్రాజ్యములలో కూడా గోహత్య నిషేధించినట్లు తేటతెల్లమగును. బ్రిటిషువారు మన దేశమున కాలిడిన తర్వాత వారి స్వప్రయోజనం కొరకు గోహత్యను ప్రోత్సహించిరి. గాంధీ మహాత్ముడు, లోకమాన్య తిలక్, లాలా లజపతిరాయ్, రాజేంద్రప్రసాద్ మొదలైన నాయకులు గోవధను తీవ్రంగా ఖండించిరి.

స్వాతంత్ర్య సముపార్జన తర్వాత మన కాంగ్రెసు వారు గోహత్య నిషేధ చట్టమును మొట్టమొదట ప్రవేశపెట్టవలసియుండె కానీ ఇప్పటికి పదునొకండు సంవత్సరములైననూ ఈ చట్టము ప్రవేశపెట్ట కుండుట శోచనీయము. ఇప్పటికైనను మన ప్రధానిగారు ఈ గోహత్యనిషేధ చట్టమును పార్లమెంటులో ప్రవేశపెట్టి తన విధ్యుక్త ధర్మమును నెరవేర్చుకొనెదరని ఆశించుచున్నాము" అంటూ 1965 నాటి ఒక సంచికలో బత్తిన రామకృష్ణారెడ్డి గారు విన్నవించారు.

ఈ చట్టం రాష్ట్రాల పనియే అని సరిపెట్టినా, కొన్ని రాష్ట్రాలు గోవధను నిషేధించినా, సమగ్ర రూపకల్పన జరగలేదనే చెప్పాలి. ఇప్పటికే గోవధ నిషేధ చట్టం పకడ్బందీగా, పటిష్టంగా లేదనే గ్రహించాలి.

శ్రీకృష్ణ భగవానుని జన్మస్థానం మధురా నగరంలో 1200 వృషభాల హత్యోదంతంతో విచలితులైన దేశభక్తుల ఆవేదన, ఆగ్రహం 1953 నాటి ఒక సంచికలో "కాంగ్రెస్ ప్రభుత్వం కాదు... కసాయి ప్రభుత్వం' అనే శీర్షికతో ప్రచురించారు.

ఇందిరాగాంధీ గారి పాలానా కాలంలో కూడా గోవధ నిషేధం కోసం ఎందరెందరో ఉద్యమించినా ప్రయోజనం లభించలేదు- సరికదా! ఉద్యమ కారులైన సాధుసత్పురుషులపై దౌర్జన్యంగా ప్రవర్తించడం బాధాకరం. ఈ నేపథ్యంలో..."గో హత్యానిషేధం విషయంలో ప్రభుత్వం మంకుతనం పరిస్థితులను విషమింపజేస్తున్నది. ఢిల్లీలో ఋషిస్వరూప్ బ్రహ్మచారి నిరశన వ్రతంలో మరణించారు. స్వామి రామచంద్రవీర నిరశన వ్రతం 70 రోజులు దాటింది. పూరీలో జగద్గురువుల ఆరోగ్యం ఆందోళనకరంగా ఉంది. ద్వారకా పీఠాధిపతుల సలహాకై నిరశన వ్రతాన్ని నిలిపిన శంభుమహరాజ్ పరిస్థితులను గమనించి మరల ప్రారంభించారు. స్వయంగా ద్వారకాపీఠాధిపతులే ప్రాయోపవేశం విషయంలో ఆలోచిస్తున్నారని కూడా వార్తలొస్తున్నాయి. ప్రభుదత్త బ్రహ్మచారి గారు జైలులో నిరశనవ్రతం చేస్తున్నారు. ప్రభుత్వం వార్తలు కూడా వెలికిరాకుండా తొక్కిపెడ్తున్నది. అందువలన ప్రజవెరుగకుండా ఎక్కడెక్కడ ఏఏ వ్రతములందు న్నారో, ఏఏ విష పరిణామములు జరుగుతున్నవో తెలియరాదు. ఈ పరిస్థితులన్ని గ్రహించిన ద్వారకా పీఠాధిపతులు అహమ్మాదాబాద్ పత్రికా విలేఖర్ల




దీపావళి
శుభాకాంక్షలు...
మహేశ్వరం అసెంబ్లి
నియోజకవర్గ బి.జె.పి అభ్యర్థి
అందెల శ్రీరాములు యాదవ్

సమావేశంలో "ప్రభుత్వము మంకు ధోరణులు వదలకపోతే తీవ్రతరమైన ఆందోళనలు జరిగే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు" అనేవి (12.5.1966) సంపాదకీయ వ్యాక్యాలు.

'గోవధ నిషేధించమని కోరిన పాపానికి ఢిల్లీలో 114 గురు సాధువుల అరెస్టు' గోహత్య నిరోధ విప్లవ సమితి స్థాపన అని 8-8-1966 నాటి సంచిక విస్తారంగా వార్తని వ్యాఖ్యానించింది.

ప్రజలకు సమగ్రావగాహన కల్పించడంలో పండితుల శాస్త్రవ్యాఖ్యాలు, దేశాభ్యుదయ విజ్ఞుల విశ్లేషణలు, కవుల కవితామాలికలు పుంఖాను పుంఖంగా ప్రచురిస్తూ ఒక మహోద్యమంగానే 'జాగృతి'ని కల్పించింది.

దశాబ్దాల సంచికలను గమనిస్తే ఎప్పటికప్పుడు భారతీయ హృదయాలలోని గోభక్తి స్పందన వ్యక్తమౌతూనే ఉంది. 1954లోనే కుంభమేళలో గోరక్షణ మహాసభ వార్తకు పతాకస్థాయి కల్పిస్తూ, నాటి ప్రముఖుల ప్రసంగ పాఠాల సారాంశాలను ప్రచురించారు.

వార్తగా, వ్యాఖ్యగా, చర్చగా గోరక్షణావశ్యకతను తెలియబరచిన సమాచారమంతా నేటితరం తెలుసుకోవాలి. నేడు గ్లోబలైజేషన్ వేడిలో, అధునాతన తరం తెలుసుకోలేనన్ని విషయాలను ఈ ఉద్యమ చరిత్ర ద్వారా గ్రహించవచ్చు.

మన రాజ్యాంగంలో 48వ సూత్రం... వ్యవసాయాన్ని, పశువుల పెంపకాన్ని నవీన, శాస్త్రీయ విధానాలతో జరపటానికి, పశుజాతులను ప్రత్యేకంగా రక్షించేందుకు, అభివృద్ధి చేసేందుకు, ఆవులు, దూడలు మొదలుగాగల పాడిపంటల కుపకరించే జంతువుల వధను నిషేధించేందుకు



స్టేట్ సంపూర్ణమైన కృషి చేస్తుంది" అన్న అంశాన్ని ఆ రోజుల్లోనే పత్రికాముఖంగా తెలియపరిచారు.

ఒక ప్రక్క గోసంవర్ధనోత్సవాలు! మరొకప్రక్క గోహత్యకు అనుమతులు!! అంటూ అసలు నిజాలను సాధికారంగా విస్తారంగా ప్రచురించి నాయకుల ద్వంద్వవైఖరిని ఎండగట్టడం కూడా జరిగింది. (23-11-1964 సంచిక)

'గోరక్షణ భారతీయ సాంప్రదాయం. ఇది జరగకపోతే మన స్వాతంత్ర్యం పోయినట్లే' అని వినోబాభావే గారి మాటల్లో సత్యాలు ముత్యాలై మెరిశాయి.

'సెక్యులర్ స్టేట్ అయితే మంచిదే. దానికి గోరక్షణతో ఏమీ వైరుధ్యం లేదు. నేను ఖురాన్, బైబిల్ కూడా వేద విచారణ చేసినట్లే శ్రద్ధతో పరిశీలించాను. అందుచేత ముస్లిములకు, క్రైస్తవులకు ప్రతినిధినై నేను వారితరపున చెప్పేదేమిటంటే ఆ రెండు మతాల్లోనూ గోహత్య చెయ్యాలనేది ఏమిలేదు. ఇందుకని మన సెక్యులర్ స్టేట్‌లో గోసంరక్షణ జరగాలని నేను చెప్పుచున్నాను.

కానీ ఈ మధ్య కొందరికి హిందువులమనిపించుకోవడం సిగ్గుగా ఉంది. ఇది తప్పు. ప్రతి హిందువు మంచి హిందువు కావాలి. ప్రతి ముస్లిము మంచి ముస్లిము కావాలి. ప్రతి క్రైస్తవుడు మంచి క్రైస్తవుడు కావాలని నేనంటాను. కాబట్టి హిందువులు హిందువులనిపించుకోవటానికి సిగ్గుపడనక్కరలేదు సరికదా నిష్ఠతో హిందూ ధర్మాన్ని ఉపాసించాలి," అని 1953 నాడే ఆ మహానీయులు చెప్పినమాటలు నేటికీ శిరోధార్యాలు.. ఒక విహంగ వీక్షణంగా గో రక్షణ కోసం జరిగిన ఉద్యమాలను పరిశీలిస్తే, ఆనాడే సంపూర్ణ అవగాహనతో దేశభక్తులు తపించిన తీరు అర్థమౌతుంది.

ఇటీవలి కాలంలో జరిగిన విశ్వమంగళగోగ్రామ యాత్రవంటి మహోద్యమాలకు వెన్నంటి ఉండి, విస్తృత ప్రాచుర్యాన్ని కల్పించిన విశేషం కూడా అభినందనీయం. గోవుల అక్రమ రవాణాలను అరికట్టడంలో కృషి చేస్తున్న వార్తలకు ప్రాధాన్యాన్నిస్తూ వాస్తవాలను తెలియజేస్తూ, కర్తవ్యోన్ముఖులను చేస్తూ గోరక్షణలో చైతన్యశీలమైన పాత్రను నిర్వహిస్తూ 'జాగృతి' భారతీయాత్మను ప్రత్యక్షం చేస్తూనే ఉంది.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఈ దిశగా ప్రేరేపించి ఆసేతు శీతాచలం గోవధ నిషేధం, గోజాతి పరిరక్షణ జరిగేలా భారతీయులందరూ దృఢ సంకల్పం వహించాలి. ఇప్పటికే లేవనెత్తుతున్న అభ్యంతరాలకు అప్పటి మేధావులే ఎలా సమాధానామిచ్చారో ఈ వార్తల పరిశీలనలో తెలుసుకోగలం. ఆ సమాధానాలను మరోమారు మననం చేసుకోవడం ద్వారా స్పష్టంగా కర్తవ్యాన్ని నిర్వహించగలం.




రజతోత్సవ సంచిక 1973

మిగతా సంచికలకు భిన్నంగా తీసుకువచ్చిన సంచిక అని ముందే సంపాదకులు తెలియచేశారు. జాతీయ జీవనంలోని, జీవన వికాసానికి సంబంధించిన విషయాలను తత్త్వచింతనా దృష్టితో వివరించే ప్రయత్నం చేసినట్టు కూడా వెల్లడించారు. ఒక విధంగా ఈ ఆలోచనే జాగృతికి చోదక శక్తి అని కూడా పేర్కొన్నారు. అందుకు తగ్గట్టే వ్యాసాలు ఉన్నాయి. 'రాష్ట్ర స్వరూపము', 'హిందూ సమాజము' వ్యాసాలు విశిష్టమైనవి. 'ఇతరుల నుండి తేడా చూపడానికి మనలను 'ఆర్యులు' 'జ్ఞానవంతులు' అనీ ఇతరులను మ్లేచ్ఛులనీ అనేవారు. ఆర్య శబ్దము జాతి వాచకము కాదనీ కేవలము గువాచకమేననీ మనము గుర్తించాలి అంటుంది' ఈ వ్యాసం. 'పరమ వైభవస్థితి', దత్తోపంత్ ఠేంగ్డీ రాసిన 'ఏకాత్మ మానవతావాదం', పైడిపాటి సుబ్బరామశాస్త్రి 'పావు శతాబ్దపు వాఙ్మయోద్యమములు' వంటి వ్యాసాలకు చోటు కల్పించారు. ముఖపత్రం మీద హిందూధర్మ చిహ్నాలు ప్రచురించి, నిరాడంబరంగా, 148 పేజీలతో వెలువరించారు. 'మన ధర్మము, సంస్కృతి పరంపరలలో అస్పృశ్యతకు తావు లేదు' అన్న వ్యాసంలో ఒక గొప్ప విప్లవ భావాన్ని ఆవిష్కరించారు.

దీపావళి శుభాకాంక్షలతో..



శ్రీ దత్తాత్రేయ ఎంటర్ ప్రైజెస్



డిస్ట్రిబ్యూటర్స్ మరియు హోల్‌సేల్ స్టాకిస్ట్ ఫర్

హేమాద్రి సిమెంట్స్, అల్ట్రాటెక్, రామ్‌కో, ప్రియ, బిర్లా శక్తి, అంజని, సువర్ణ, విష్ణుప్రియ
ఇతర సిమెంట్స్ & టాటా స్టీల్స్, ఇతర టిఎమ్‌టీ స్టీల్స్, ఏఏసి బ్లాక్స్.

ప్రధాన కార్యాలయం చిరునామా
37-93/93, మధురానగర్ కాలని, రోడ్ నెం. 3,
నెరేడ్‌మెట్ X రోడ్స్,
మల్కాజ్‌గిరి-500056, సికింద్రాబాద్
ఫోన్ : 9440622460, 61, 66

శాఖలు :
1. జి. కె. కాలనీ, గద్వాల్,
2. హయతబాద్, రంగారెడ్డి జిల్లా,
తెలంగాణ,
ఫోన్ : 9030996101 9030996104.

శ్రీ దత్తాత్రేయ స్వదేశీ & నేచురల్స్

(స్వదేశీ మరియు నేచురల్స్ ఆర్గానిక్స్ ఉత్పత్తుల కేంద్రం)
చెక్క గానుగచే నూనె తీయబడును

శ్రీ దత్తాత్రేయ స్వదేశీ గోశాల

(మన దేశీయ ఆవుల సమృద్ధి కేంద్రం)
గో ఉత్పత్తులు, గో ఆధారిత వ్యవసాయం

శ్రీ దత్తాత్రేయ ఆనంద కుటుంబాలు

సర్వే నెం. 322, 323, 328, సాలిపేట గ్రామం, షాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా
H.O. నెరేడ్‌మెట్ క్రాస్ రోడ్. ఫోన్ : 9440622460, 9030998899, 8181998899

ఈ మెయిల్ - sridattahyd@gmail.com



'జాగృతి' నిర్వహించిన వాకాటి పాండురంగారావు స్మారక

దీపావళి కథల పోటీ - 2023 ఫలితాలు

ప్రథమ బహుమతి	(రూ.12,000)	:	**ద్వైధీభావన** - మోచర్ల అనంతపద్మనాభరావు (హైదరాబాద్)
ద్వితీయ బహుమతి	(రూ.7,000)	:	**అడవితల్లి ఒడి** - ఎస్. లలిత, గుమ్మలక్ష్మీపురం (ఆంధ్రప్రదేశ్)
తృతీయ బహుమతి	(రూ.5,000)	:	**ఛాయచిత్ర కథనం** - విజయార్కె

విశిష్ట బహుమతులు (రూ. 1000/- వంతున)

1. **చీకటి చివర్న వెల్తురు** -సలీం (హైదరాబాద్)
2. **గతితప్పిన అక్షరం** - దాట్ల దేవదానం రాజు (యానాం)
3. **నేను మలచిన శిల్పాలు**-డా. కనుపూరు శ్రీనివాసులు రెడ్డి(సూళ్లూరుపేట)
4. **స్వధర్మే నిధనం**- చంద్రమౌళి రామనాథశర్మ (మాచర్ల)
5. **లడ్డూ పెడతా గోవిందా** - కె.ఎ. మునిసురేష్ పిళ్లై (చిత్తూరు)
6. **చిరంజీవి 'గంగాలహరి'** -విహారి (జెఎస్ మూర్తి) (హైదరాబాద్)
7. **ఆఖరి నగరం** -డా॥ చిత్తర్వు మధు (హైదరాబాద్)
8. **జీవగడియారం** - సరసి (స. రామనరసింహం) (హైదరాబాద్)

పోటీకి ఎంపికైన రచనలు

1. **కౌసల్య** - నందిరాజు పద్మలత జయరాం (హైదరాబాద్)
2. **మంత్రపుష్పం** - యం.సూర్యప్రసాదరావు (ఖమ్మం)
3. **ఓం త్రయంబకం యజామహే!** -డా॥ఎమ్. సుగుణరావు (విశాఖపట్నం)
4. **లోకనింద** - వి.రాజారామమోహనరావు (హైదరాబాద్)
5. **తక్షణ కర్తవ్యం** - మాచిరాజు కామేశ్వరరావు (సికింద్రాబాద్)
6. **నులకమంచం** - రాయప్రోలు వెంకటరమణశాస్త్రి (హైదరాబాద్)
7. **సుమిత్ర**- ఎం. హనుమంతరావు (హైదరాబాద్)
8. **జంగిడి జీవితం**- రంజిత్ గన్నోజు (రాకొండ, తెలంగాణ)
9. **బహూన్** - పుట్టగంటి గోపీకృష్ణ (బెంగళూరు)
10. **బిడ్డతల్లి**- జిల్లేళ్ల బాలాజీ (తిరుపతి)
11. **అలంకారం**- దర్భా లక్ష్మీఅన్నపూర్ణ (బెంగళూరు)
12. **ద్యోతకం** - డా.నెల్లుట్ల నవీన్‌చంద్ర (ఒంటారియో, కెనడా)
13. **జ్ఞాపకాల జాడలు** - కన్నెగంటి అనసూయ (హైదరాబాద్)
14. **ధ్యేయం** - సి.యమున (సూళ్లూరుపేట)
15. **వీధిబడి** - ఎ. విజయలక్ష్మి (హైదరాబాద్)
16. **ఆగామి** - కెవివి సత్యనారాయణ (హైదరాబాద్)
17. **సారీ నాన్నా!** - పెనుగొండ బసవేశ్వర్ (కరీంనగర్)
18. **రేపన్నది నీది కాదు** - కె.వి.లక్ష్మణరావు (మానేపల్లి, కోనసీమ)
19. **తనదాకా వస్తే** - కె.వి.సుమలత (గుడివాడ)
20. **తరాల స్నేహం** - స్వాతీ శ్రీపాద (హైదరాబాద్)
21. **రేపటి వర్తమానం** - వై. మంజులభావన (హైదరాబాద్)
22. **స్నేహబంధం** - తాటికోల పద్మావతి (గుంటూరు)
23. **అయమేవ విధ్యతే** - చాగంటి ప్రసాద్ (హైదరాబాద్)
24. **సంసారంలో సరిగమలు** - నామని సుజనాదేవి (గిద్దలూరు)
25. **తాతయ్య గారి పొలం** - శరత్‌చంద్ర (హైదరాబాద్)
26. **సమర్థ** - సుజాతా ప్రసాద్
27. **సహచరులు** -మణి వడ్లమాని (హైదరాబాద్)
28. **స్వయంకృతం** - సావిత్రి కోవూరు (హైదరాబాద్)
29. **తనదాకా వస్తే** - సంగీత ఘటికాచలరావు (చెన్నై)
30. **సమానో మంత్ర:** - అవని సంబరాజు (సంగారెడ్డి)
31. **రుగ్మత** -స్వీటీ, ప్లిమత్ (ఇంగ్లండ్)
32. **రింగాలజీ** - సూరిశెట్టి వసంతకుమార్ (విజయనగరం)
33. **దాసాని పూల మడుగు** - రోహిణి వంజరి (హైదరాబాద్)
34. **సీనియర్ సిటిజన్!** - జి.యస్.కె.సాయిబాబా (అనకాపల్లి)
35. **ఆటస్థలం** - సి.కుమార యశస్వి (కడప)
36. **ఆత్మశాంతి** - గంగుల నరసింహారెడ్డి (హైదరాబాద్)
37. **బోడిగుట్ట** - ఆర్.సి.కృష్ణస్వామిరాజు (తిరుపతి)
38. **ఆదివారం** - వేముగంటి శుక్తిమతి
39. **ఆటలో అరటిపండు** - ఓట్ర ప్రకాష్‌రావు (తిరుత్తణి)
40. **చిట్టెమ్మ చెప్పిందే కరెక్టు** - పి. శ్రీనివాస్ గౌడ్ (హైదరాబాద్)
41. **నేటి నిజం** - అద్దేపల్లి జ్యోతి (కాకినాడ)
42. **ధర్మం శరణం గచ్ఛామి** - మంగు కృష్ణకుమారి
43. **మానవత్వాన్ని బ్రతికించుకుందాం** - టి.విజయలక్ష్మీ దత్ (హైదరాబాద్)
44. **కొత్తరెక్కలు** - దేశరాజు (హైదరాబాద్)
45. **మళ్ళీ మైదానంలోకి** - సరస్వతి కరవది
46. **ఆకలి** - భమిడిపాటి గౌరీశంకర్ (విజయనగరం)
47. **నేటి ఉద్యోగి** - గంటి భానుమతి (హైదరాబాద్)
48. **మన ఇంటి పొదరింటి పువ్వు** - లక్ష్మీగాయత్రి (విశాఖపట్నం)
49. **మాఊరి దేవుడు**- శ్రీసుధామయి
50. **కృష్ణపక్షం**- జొన్నలగడ్డ రామలక్ష్మి (హైదరాబాద్)
51. **కుక్కల బండి**- ఆర్. పుల్లాచారి (కరీంనగర్)
52. **అగ్నిపథం** - హైమాభార్గవ్ బెంగుళూరు
53. **ట్రస్ట్** - గన్నవరపు నరసింహమూర్తి

పోటీకి చక్కని స్పందన లభించింది. విజేతలకు అభినందనలు. కథలు వీలు వెంబడి ప్రచురిస్తాం. కాపీ అందజేస్తాం. ఉత్తరప్రత్యుత్తరాలకు తావులేదు. పోటీకి ఎంపికైన వాటికి జాగృతి పారితోషికం ఉంటుంది.

With Best Compliments from



B. Shanthi Kumar

M.A., B.Com, LLB

Advocate

+91 9848010096

S K and S K Associates

Income Tax Consultants

e-mail : sknskitax@yahoo.com

6-3-1099/1/A, 2nd Floor, Tapaz Building,
Somajiguda, Hyderabad - 500 082




ద్వైధీభావన

'అప్పిచ్చువాడు, వైద్యుడు, ఎప్పుడు నెడతెగక పారు నేరును, ద్విజుడున్...' అన్న సుమతీ శతకకారుడు పద్య చందాన ఉంటుందా ఊరు, గోదావరీ తీరాన.

ఆ ఊళ్లో ధర్మాసుపత్రనే పేరుతో వైద్యశాల నడుపుతున్నాడు డాక్టర్ సచ్చిదానందమూర్తి. అక్కడ పేదలకు వైద్యం ఉచితం. డాక్టర్ మూర్తి ఒక వ్యసనాల పుట్ట. పేదలకు ఉచిత వైద్యం, అతని మొదటి వ్యసనమైతే, పుస్తకపఠనం మరో వ్యసనం. స్నేహితుడు సుబ్బారావుతో ప్రతీ ఆదివారం సాయంత్రం తను చదివింది అవలోకనం చేయడం అతని ఇంకో వ్యసనం. ఆపద వేళల్లో మనిషి మరో మనిషికి సాయపడాలన్నది అతని తత్వమైతే, అలా ఆదుకునే మనస్తత్వం అతని మరో వ్యసనం. ఇలా చెప్పుకుంటూ పాతే అతని వ్యసనాలన్నీ సమాజ శ్రేయస్సుకు సహాయపడేవే.

ఇక సుబ్బారావు సంగతికొస్తే, వైద్యోనారాయణో హరి అంటూనే సచ్చిదానంద మూర్తిని కూడా స్మరిస్తాడు. అతను చెప్పింది కాదనకుండా వింటాడు. అతనడిగింది అవుననేలా చెబుతాడు. దైవభక్తుడు, పరోపకారి. మంచి, చెడులను విశ్లేషించే కాలజ్ఞాని.



వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

మోచర్ల అనంత పద్మనాభరావు

ఆరోజు ఆదివారం. స్నేహితుడు సుబ్బారావు రానే వచ్చాడు.

"సుబ్బారావ్! నేనసలే కొన్ని సందేహాలతో ఉక్కిరిబిక్కిరి అవుతూంటే మరీ ఇంతాలస్యంగా వస్తే ఎలాగోయ్? అయ్యిందా నీ పంపిణీ కార్యక్రమం." సుబ్బారావు ఆదివారం ఆసుపత్రి రోగులకు పళ్లు, ఫలహారాలు పంచిపెడ్తుంటాడు. అంతేకాదు, కొంత సహాయం వస్త్ర రూపేణా, ధన రూపేణా కూడా తన పరిధిలో చేస్తుంటాడు.

"ఆలస్యమా! అబ్బే ఆలస్యానికి నాకూ పడదని నీకు తెల్సు. అయినా ఆషాఢ పెళ్లికొడుకులా ఆ తొందరేంటి చరకులవారు... ఇప్పుడు సమయం నాలుగేగా అయ్యింది. మేలమాడాడు సుబ్బారావు."

* * *

"చరకుడు...! అబ్బో నీ చమత్కారాలకేం గాని, నా సందేహాల గురించి చర్చించేదేమైన ఉందా...లేదా?"

"అసలు నేనోచ్చేది నువ్వు చెప్పింది వినడానికే కదా?"

"అయితే విను!" డాక్టర్ మూర్తి మొదలెట్టాడు, "ఒక్కొక్కసారి కొన్ని పరస్పర విరుద్ధ సామ్యాలు నన్ను గందరగోళంలో పడేస్తాయి. అవి ఏమిటంటే 'వీడు చాలా సహజంగా మాట్లాడుతాడోయ్, వీడి మాటల్లో ఏదో తర్కముందోయ్, అసలు వీడి మాటలు మరీ వితర్కంగా ఉంటాయోయ్', అని చాలామంది చాలా సందర్భాల్లో అంటూండడం మనం వింటుంటాం. అలాంటి ఈ తర్క వితర్కాల గురించి నువ్వేమైనా చెప్పగలవా?" అడిగాడు మూర్తి.

"తర్కమంటే ఊహ, వాదన, కారణం ఇలా ఎన్నో అర్థాలున్నాయి. ఇంగ్లీషులో లాజిక్ అంటారు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే తర్కమంటే ది సైన్స్ ఆఫ్ రీజనింగ్. బాగా చెప్పాను కదూ," మేధావిలా అన్నాడు సుబ్బారావు.

"నువ్వు మేధావివే. కర్ర విరగలేదు. సర్లే వదిలేయ్. సోది కోసం వెళ్తే అనే సామెతుంది చూశావూ... అలా మనం ఏదో కావాలని వెదుకుతుంటే, ఇంకోటేదో దొరికి మనకి ఆసక్తిని కలిగిస్తుంది. అలా ఆసక్తిని కలిగించే కణాదుడనే ఓ మహానుభావుడి గురించి నాకివాళ తెల్సింది." అన్నాడు.

"కణాదుడా...! ఆయనెవరు?" ఆశ్చర్యంగా అన్నాడు సుబ్బారావు.

"నాకూ ఆయన గురించి మొదటిసారిగా తెల్సింది. ముందు ఆయనో ఋషను కున్నాను. కాని, ఆయన క్రీ.పూ. 600 శతాబ్దానికి చెందిన ఒక శాస్త్రవేత్తట. ఆధునిక అణుశాస్త్ర విజ్ఞానానికి మూలపురుషుడుట. ఈ సకల చరాచర సృష్టి అణు నిర్మితమని ఆయనో సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడుట. ఆయన సిద్ధాంతప్రకారం ఈ జగత్తులోని పదార్థాలన్ని అణువులతోను, ఆ అణువులు విడగొట్ట డానికి వీలులేని సూక్ష్మాతి సూక్ష్మ అణువులతోను ఏర్పడతాయని చెప్పాడు. విభిన్న పరమాణువుల విలక్షణ కలయికవల్ల పంచభూతాలు ఏర్పడ్డాయని కూడా అభిప్రాయపడ్డాడు. దాన్ని 'వైశేషిక' దర్శనమన్నాడు. ఆ దర్శనంలో ధర్మం గురించి కూడా ప్రస్తావనుంది. మనుషులకు ఇహ, పరలోక సుఖములు దేనివలన కల్గుతాయో దాన్నే ధర్మం అంటారని, దానికి వేద ప్రమాణము కూడా ఉందని చెప్పాడు. ధర్మమార్గాన నిజాయతీతో పయనించే ప్రతి ఒక్కరు ఆ దేవుడి దూతలేనని, 'దేవానాం మనుష్య రూపేణా' అన్నాడు. ఏ జ్ఞానమైనా, ఏ విజ్ఞానమైనా సమాజశ్రేయస్సుకు ఉపయోగపడాలని, ఆపదలలో మానవులు ఒకరినొకరు ఆదుకోవాలని కణాదుడు తీవ్రంగా కాంక్షించాడు. అణు సిద్ధాంతాన్ని ఎంతగా విశ్వసించాడంటే తన అంతిమ ఘడియల్లో ఆయన మిత్రులు కొంతమంది ఆయనను మోక్షప్రాప్తికై నారాయణ స్మరణ చేయమని కోరినా, తను నమ్మిన సిద్ధాంతమే తనకు మోక్షమని తలచి అంత్యదశలో కూడా 'అణువు, అణువు' అని స్మరిస్తూనే మరణించాడట. అటువంటి మహా వ్యక్తికి మన హిందూధర్మ పరంపరలో గౌరవనీయమైన రుషిస్థానాన్ని కలిగించి, ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని అంగీకరించడం గమనార్హం. మన ఉపనిషత్తులు, పురాణాలు ఈ ప్రపంచమంతా నారాయణ మయమని చాటి చెప్పాయి. కానీ, కణాదుడు దానికి విరుద్ధంగా ప్రపంచమంతా అణుమయమని ప్రకటించాడు. ఇదీ సంగ్రహంగా కణాదుడు గురించి నేను తెల్సుకున్నది. అయినా ఇదంతా నీకెందుకు చెస్తున్నాననే ధర్మసందేహం నీకు రావచ్చని నాకు తోస్తోంది. అవునా?" సుబ్బారావుని ఆసక్తిగా పరికిస్తూ అన్నాడు మూర్తి.

"అవును! సందేహం వచ్చిన మాట నిజం. అది ధర్మమో, అధర్మమో తెలియదు. ఎందుకంటే ప్రస్తుతంలో ఉన్న నేను ఇహంలోను, పరంలోను సుఖాలను వెదుక్కోవటం లేదు కనుక," ధీటుగానే సమాధానమిచ్చాడు సుబ్బారావు.

"ఓహో! కణాదుడుని అప్పుడే బానే వంట బట్టించుకున్నావు. తెలివైనవాడివి. నీ పరిశీలనాశక్తికి ఓ చిన్న పరీక్ష. పైన నే చెప్పిన కణాదుడి విషయంలో రెండు పరస్పర విరుద్ధ ప్రకటనలున్నాయి. ఇప్పుడు నీకొక కథ చెప్తాను. ఆ విరుద్ధ ప్రకటనలు ఆ కథలో


Devine Weddings
కళ్యాణ కాంతులనిచ్చే
సరికొత్త కలెక్షన్...
KISAN
FASHION MALL
MEN | WOMEN | KIDS
TELANGANA - MAHARASHTRA
NIZAMABAD- KAMAREDDY
SUCHITRA (HYDERABAD)
NIRMAL - NANDED
KORUTLA - PARBHANI

ఎలా ఇమిడి ఉన్నాయో చెప్పాలి. లేకపోతే నీకు తెల్సు కదా ఏమౌతుందో....?"

డాక్టర్ మూర్తి సుబ్బారావుల పరిచయం విచిత్రంగా జరిగింది. ఆ పరిచయం పెరిగి పెద్దదై ఒకరికొకరు ఆప్తమిత్రులయ్యారు. డాక్టర్ మూర్తి కథను చెప్పాడానికుపక్రమించాడు

* * *

సమయం ఉదయం అయిదున్నర గంటలు. సూర్యభగవానుడు తూర్పున ఉదయిస్తూ సమస్త ప్రకృతినీ పులకరింప చేస్తున్నాడు. గోదావరిలో మూడు మునకలేసిన సోమయాజులు, రెండు చేతుల్లోకి నీరు తీసుకుని 'ఓం సూర్యాయనమః' అని జపిస్తూ సూర్యునికి అర్ఘ్యం అర్పించి, తడి పంచెతో గట్టుమీదున్న శివలింగంపై పంచపాత్రతో తెచ్చుకున్న నీళ్లను పోసి నమస్కరించాడు. 'ఆదిత్యాయ చ సోమాయ మంగళాయ బుధాయ చ, గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః!' అంటూ నవగ్రహ ప్రదక్షిణ పూర్తిచేసి ఇంటికి బయల్దేరాడు. ఇంట్లో యధాప్రకారం నిత్యపూజ కావించి, ముందు గదిలోకొచ్చి తన కోసం ఎదురుచూస్తున్న వారికి నమస్కరించి తన స్థానంలో కూర్చున్నాడు.

సోమయాజులంటే దేవీపట్నం చుట్టుపక్కల ప్రజలకు భక్తి, గౌరవము. భూత, భవిష్యత్ వర్తమాన కాలాలు, నవగ్రహాల కదలికలు ఆయన చెప్పుచేతల్లో ఉంటాయని వాళ్ల నమ్మకం. ఆ నమ్మకంతోనే వారి జాతక సమస్యల పరిష్కారం కోసం సోమయాజులింటికి పొద్దున్నే చేరిపోతారు. జ్యోతిష్యం సోమయాజులు ప్రవృత్తి. వృత్తి రీత్యా అతనొక ప్రైవేట్ కంపెనీలో గుమస్తా. ఏడుగంటల నుండి తొమ్మిది వరకు వచ్చిన వాళ్ల సమస్యలను ఓపిగ్గా విని, వాటికి పరిష్కారాలు వివరించిన తర్వాతే ఉద్యోగానికి తయారవుతాడు. ఇది నిత్యం జరిగే తంతు. అందుకే ఆ రెండు గంటలూ సోమయాజులు తీరికలేకుండా ఉంటాడు.

"మీ జాతకంలో దోషమంటూ ఏమీలేదు. కాకపోతే సూర్యానుగ్రహం కావాలి. గ్రహ శాంతి కోసం కొన్ని జపాలు, దానాలు చేయాలి. 'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్....' రోజు శుచిగా ఆదిత్యహృదయాన్ని పఠించండి. ఆపై భానుడి లేలేత కిరణాలు మీ శరీరాన్ని సోకేలా సూర్యనమస్కారాలు చేయండి." అంటూ ఒక కాగితం తీసుకుని ఒక శ్లోకం వ్రాసి చదివాడు.

"ఈ శ్లోకాన్ని రోజూ నిష్టగా చదవండి. ఏదో నేను చెప్పానని ఇదొక్కటి చేస్తే సరిపోదు. యధావిధిగా మందులు కూడా వాడాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ వైద్యాన్ని నిర్లక్ష్యం చేయకండి. ఇది చాలా ముఖ్యం. 'వైద్యోనారాయణో హరిః....' వైద్యుడు దేవుడుతో సమానం. అన్నీ దేవుడే చేయలేడు కనుక, మన ఆరోగ్యాలను సంరక్షించడానికి వైద్యులనిచ్చాడు. అందుకే వారిపై నమ్మక ముంచండి. మీ ఆరోగ్యం తొందరలోనే కుదుట పడుతుంది. మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోండి, అప్పుడు మీ ఆరోగ్యం మీ చెప్పుచేతల్లో ఉంటుంది. శుభం." అని కాగితాన్ని అందించాడు.

అతను భక్తితో నమస్కరించి కొన్ని పండ్లతో బాటుగా కొంత సొమ్మును సోమయాజుల కివ్వబోయాడు.

"నేను సొమ్ముకాశపడి ఈ ప్రవృత్తిని చేపట్ట లేదు. మీరంతా నాకేదో తెల్సునని నమ్మి నా దగ్గరకు వస్తున్నారు. నేను అల్పుణ్ణి. నిజంగా నాకేం తెలుసో, ఏం తెలియదో ఆ నారాయణుడికే తెలుసు. డబ్బు తీసుకుని మీ నమ్మకాన్ని వమ్ము చేయలేను," అంటూ కేవలం పళ్లని తీసుకుని డబ్బుని సున్నితంగా తిరస్కరించాడు సోమయాజులు. వివిధ సమస్యలతో వచ్చినవారికి సందేహ నివృత్తిని, నివారణ చర్యలను చెప్పి ఉద్యోగ వేళయ్యిందని లేవబోతుంటే,

"నమస్కారమండీ....." మూడేళ్ల కుర్రవాణ్ణి తీసుకుని ఓ వ్యక్తి వచ్చాడు. "పెళ్లైన పదేళ్లకు పుట్టాడండి మా బాబు. చురుకుతనం లేదు, పిలిస్తే పలకడు. మాట్లాడడు. ఆడుకోడు. చూపు సరిగ్గా నిలబడక, మెడను పక్కకి వాల్చి ఉంటాడు. మా పల్లెలో ఆచారిగారికి చూపించాం. ఆయన ఏవో కొన్ని పసరు మందులిచ్చి ఆలస్యంగా పుట్టిన కొంతమందిలో ఇలాంటి లక్షణాలు సాధారణ మేనని, మరి కొన్నాళ్లలో మామూలు స్థితికి వస్తాడని చెప్పారు. రోజులు గడుస్తున్నాయి కానీ వాడిలో ఏ మార్పూ రావడం లేదు. మాకు చాలా ఆందోళనగా ఉంది. మా బాబు జాతకంలో దోషం ఏమైనా ఉందేమోనని మీరు పరిశీలించి చెబుతారనే ఆశతో వచ్చానండి." దైన్యంగా పరిస్థితిని వివరించాడు.

ఆతను చెప్పింది విని, "మీ సమస్యను పరిష్కరించే సామర్థ్యం నాకు లేదు. బాబుని మంచి



రచయిత పరిచయం

భారతీయ స్టేట్ బ్యాంక్ అధికారిగా పదవీ విరమణ చేసి హైదరాబాదులో నివాసముంటున్నాను. సుమారు 15 సం.లు గా కథలు రాస్తున్నాను. ప్రముఖ దిన, వార, మాసపత్రికల లోను, అంతర్జాల పత్రికలలోను నా కథలు ప్రచురితమయ్యాయి, బహుమతులను అందుకున్నాయి. నా కథకు బహుమతిని ప్రకటించి ప్రోత్సహించిన జాగృతి వార పత్రిక సంపాదక వర్గానికి, న్యాయ నిర్ణేతలకు ధన్యవాదాలు.

– మోచర్ల అనంత పద్మనాభరావు



మానసిక వైద్యునికి చూపించండి. తర్వాత ఆ నారాయణుడే చూసుకుంటాడు.” అనునయంగా మాట్లాడి అతను వెళ్లిన తర్వాత ఆఫీసు కెళ్లడానికి ఉద్యుక్తుడయ్యాడు.

రాత్రి ఎనిమిదయ్యింది. బాగా వాన పడుతోంది. వెంకటానికి ఏక్సిడెంటయ్యిందని వసుమతి ఫోనుచేయడంతో కంగారుగా ఆఫీసునుండి హాస్పిటల్‌కి పరిగెత్తాడు సోమయాజులు. ఎమర్జెన్సీ వార్డు దగ్గర వెక్కి వెక్కి ఏడుస్తున్న వసుమతి దగ్గరకెళ్లి ఆమెను ఓదారుస్తూ, “ఏం జరిగింది. వాడెలా ఉన్నాడు ?” ఆత్రంగా అడిగాడు. భర్తను చూసి గొల్లుమంది వసుమతి. “కాలేజీ నుండి వస్తూంటే వర్షంవల్ల బైకు స్కిడ్డయ్యి వేగంగా రోడ్ ఢీకొనే గుద్దేసరికి తలకు గట్టి దెబ్బ తగిలిందిట. ఎడం చెయ్యి, కొన్ని పక్కటెముకలు కూడా విరిగాయిట. ఇంకా ఎక్కడెక్కడో దెబ్బలు తగిలాయో ఎక్సరేలు, స్కాన్లు తీస్తేగాని తెలియదట.” ఏడుస్తున్న వసుమతి నొదలి వార్డులో కెళ్లాడు.

“డాక్టర్ నా కొడుక్కి ఎలావుంది చెప్పండి డాక్టర్?” అక్కడున్న డాక్టర్ని అడిగాడు.

“వెరీబ్యాడ్... మల్టిపుల్ ఫ్రాక్చర్స్. హెడ్ ఇంజురీ. అర్జంటుగా ఆపరేషన్ చెయ్యాలి. బ్లడ్ కావాలి. మీరు రెడీ అంటే మేం ఆపరేషన్ చేస్తాం. ఆపరేషన్ చేసినా నలభై ఎనిమిది గంటల వరకు ఏం చెప్పలేం. పేషంట్ పరిస్థితి చాలా సీరియస్‌గా ఉంది. మీరే మాత్రం ఆలస్యం చేసినా ప్రమాదమే...” ఆ తర్వాత మీ ఇష్టం అన్నట్లు చూసి కొన్ని కాగితాలు చేతిలో పెట్టి రిసెప్షన్లో కనుక్కోమన్నాడు.

వసుమతి మళ్లీ భోరుమంది. రిసెప్షన్లో ఆ కాగితాలు చూపిస్తే అడ్వాన్సుగా లక్ష రూపాయిలు కట్టండి. ఆ తరవాత ఆపరేషన్‌కి ఏర్పాట్లు చేస్తామనే సరికి, ఏం చెయ్యాలో పాలుపోలేదు సోమయాజులకు. “ఇప్పటికిప్పుడు లక్ష రూపాయలంటే మాటలా? ఇప్పుడేం చెయ్యాలి? ఇంత రాత్రి అంత డబ్బు ఎక్కడ్నించి తేవాలి?” మధనపడుతూ అక్కడున్న బెంచిపై కూలబడి కళ్లు మూసుకున్నాడు. కొడుకు వెంకటావధాని జాతకం కళ్లముందు కనబడింది. దాని ప్రకారం వాడు పూర్ణాయుష్కుడు. మరెందుకిలా జరుగుతోంది? గ్రహాలు, జాతకాలంటూ తను కాలహరణం చేస్తున్నాడు. తన కొడుకు చనిపోవల్సిందేనా? తను నమ్ముకున్న దైవం నారాయణుడే తన్నీ ఆపదనుంచి కాపాడగలడు.” చేతనా, అచేతనావస్థలో కొట్టుమిట్టాడుతున్నాడు.

“సోమయాజులుగారు... సోమయాజులుగారు” అన్న పిలుపుతో కళ్లు విప్పి చూసాడు. తెల్లని కోటు, మెళ్లో స్టెతస్కోప్‌తో ఎదురుగా ఒక డాక్టర్.

“మీరు దేవీపట్నం సోమయాజులుగారు కదూ? నన్ను గుర్తు పట్టారా? నేనండీ... డాక్టర్ మూర్తిని. మీకు గుర్తుందో లేదో చాలాకాలం క్రితం ఓ విపత్కర పరిస్థితిలో మిమ్మల్ని కలిసాను. ఈ హాస్పిటల్ మాదే. ఇది కట్టిన తర్వాత నా జీవితంలోనూ, కాపురం లోనూ ఊహించని పరిణామాలు సంభవించి నన్ను వత్తిడికి గురిచేశాయి. ఆ ఒత్తిడి తట్టుకోలేక మానసికంగా కృంగిపోయాను. ఆ దశలో నేను పిచ్చివాడినై పోతానేమో నా భార్య భయపడి పోయింది. అప్పుడే మిమ్మల్ని కలవమని ఎవరో నా భార్యకు సలహా ఇచ్చారు. అణునిర్మాణం మానవ కణనిర్మాణం చదివిన నాకు జాతకాలు, గ్రహాలపై నమ్మకం లేదు. కానీ, నన్ను నమ్మిన వారి కోసం నా నమ్మకాలను పక్కన పెట్టి మీ దగ్గర కొచ్చాను. తర్క వితర్కాలకది సమయం కాదు. వాటి కతీతమైనది నా రుగ్మత, నా భార్య నమ్మకము. నా గ్రహాల కదలికలను పరిశీలించి కొన్ని సలహాలిచ్చారు. మీ సలహాలను కూడా ఆచరిస్తే పోయేదేమీ లేదని విశ్వసించి పాటించాను. ఏదేమైతేనేం ఇదిగో ఇలా ప్రశాంతంగా జీవిస్తున్నాను. ఇప్పటికైనా నన్ను గుర్తుపట్టేరా?



అదినరే మీరేమిటీ ఈ టైంలో ఇక్కడ? ఎవరికైనా...?" అంత పెద్ద డాక్టరు వినమ్రంగా అడిగేసరికి భోరుమంటూ సోమయాజులు జరిగింది చెప్పాడు.

"మీరేం బాధ పడకండి. మీలా గ్రహాల స్థితిగతుల్ని మార్చలేనేమో కాని, మీ అబ్బాయి ఆరోగ్యాన్ని మాత్రం బాగు చేయగలనని భరోసా ఇస్తున్నాను." నమస్కరించి వెంకటావధానిని చూడడానికి వెళ్లారా డాక్టర్. డాక్టరుగారు ఎంత అభయమిచ్చినా రాత్రంతా హాస్పిటల్లో ఆందోళన తోనే గడిపారు వసుమతి, సోమయాజులు. తెలతెల వారుతుండగా కొడుకు త్వరలోనే కోలుకుంటాడని వార్త తెలిసి, "జాతకాలు, గ్రహాలూ నమ్మని డాక్టర్ తన సలహాలని పాటించి ప్రతికూలతల నుంచి బయటపడడమేమిటి? గ్రహాల స్థితిగతులను బట్టి రుగ్మతలుంటాయని నమ్మిన తనను ఆ డాక్టరే దేవుడిలా వచ్చి ఆదుకోవడమేమిటి? ఆ నారాయణుడి లీల కాకపోతే." అనుకున్నాడు సోమయాజులు.

* * *

"మరి కథ విన్నావుగా. కణాదుడు సర్వం అణుమయమన్నాడు. సోమయాజులు సర్వం నారాయణమయమని నమ్మాడు. ఈ ద్వైదీభావనే



"మీరేం బాధ పడకండి. మీలా గ్రహాల స్థితిగతుల్ని మార్చలేనేమో కాని, మీ అబ్బాయి ఆరోగ్యాన్ని మాత్రం బాగు చేయగలనని భరోసా ఇస్తున్నాను." నమస్కరించి వెంకటావధానిని చూడడానికి వెళ్లారా డాక్టర్.

నన్ను అయోమయానికి గురిచేస్తోంది. ఇక నీ పరిశీలన, విశ్లేషణ వింటే ఏమౌతానో?" కవ్వింతగా అన్నాడు మూర్తి.

"గ్రహాల స్థితిగతుల ననుసరించి మానవ రుగ్మతలుంటాయని విశ్వసించే సోమయాజులు, అదంతా మూఢ నమ్మకమని భావించిన డాక్టరు నీ కథలో రెండు విభిన్న ప్రవృత్తులు కల్గిన వ్యక్తులు. 'నేను అల్పుణ్ణి. నిజంగా నాకేం తెలుసో, ఏం తెలియదో ఆ దేవుడికి మాత్రమే తెలుసుననుకునే' సోమయాజులకు కణాదుడు ప్రతిపాదించిన అణుసిద్ధాంతం బహుశా తెలియకపోవచ్చు. కాని ఆధునిక వైజ్ఞానికశాస్త్రానికి ప్రతినిధిగా, మానవ శరీరరుగ్మతలను పోగొట్టే డాక్టరుకు అణుసిద్ధాంతం, మానవశరీర కణనిర్మాణము తెలిసినా కూడా భార్య బలవంతం మీద సోమయాజులను ఆశ్రయించి స్వస్థత పొందాడు. మరి కణాదుడు ఏం చెప్పాడు? ఏ జ్ఞానమైనా, ఏ విజ్ఞానమైనా సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలని, నిజాయతీగా ధర్మమార్గాన పయనించే ప్రతి ఒక్కరూ ఆ దేవుడి దూతలేనని. అవునా? మీ కథలో సోమయాజులు, డాక్టరు ఇద్దరూ నిస్వార్థంతో, పరోపకార ధర్మంతో ప్రవర్తించారు. నియమబద్ధమైన తర్కాన్ని ప్రదర్శించారు. ప్రపంచం అణుమయమైనపుడు, సర్వవ్యాపక నారాయణతత్వం దానిని కూడా ప్రభావితం చేస్తుందన్నది అక్షరసత్యం. నారాయణవాదం లేని అణువాదం అర్థరహితమేమో అని నాకనిపిస్తుంది. ఈ ద్వైదీభావనను విస్మరించ కుండా, సమాజ శ్రేయస్సుకు పాటుపడే ప్రతి మనిషిలోని అణువణువు నారాయణమయమే అనుకుంటే సరిపోతుంది" సుబ్బారావు నవ్వుతూ తన విశ్లేషణను ముగించాడు.

With Best Compliments From :



G. RAMA LINGAM
PROPRIETOR
Cell : 9440622450
9440622453
9246374511

SRI LAXMI NARASIMHA SWAMY AGENCIES

BANGUR CEMENT
Sasta Nahi, Sabse Acha

Cement dealers for : BANGUR, Ramco, Bharathi, Maha, Penna, Priya, Sagar, Sri Chakra, KCP and Other Cements.

H.No. 37-93/15, Madhura Nagar, Neredmet 'X' Road, Secunderabad - 500 056.

విదేశ వలసలకు తుది వీడ్కోలు

- సర్వసత్తాక రాజ్యప్రాంతాలు పరపాలనలోనా?
- విదేశీ స్థావరాల విలీనంలో జాప్యం
- గోవా విముక్తి పోరుకు 1946లో బీజం
- ఎట్టకేలకు 1961లో మోక్షం.. అంతకు ముందే యానాం, పుదుచ్చేరి

'భారత్ రిపబ్లిక్ ఏర్పడిన తర్వాత చెప్పుకోదగిన రిపబ్లిక్ దినోత్సవమిది. సుమారు ఐదు శతాబ్దాల క్రితం భారతదేశంలో అడుగు పెట్టిన పాశ్చాత్య సామ్రాజ్యవాదులలో ఆఖరివారు గోవాలో జరిగిన 'ఆపరేషన్ విజయ్'తో గెంటివేయబడ్డారు. మనమాశిస్తున్న అఖండ్ భారత్ ఇంకా ఏర్పడక పోయినప్పటికీ దురాక్రమణదారులింకా కొందరు మన గడ్డమీద ఉన్నప్పటికీ, పాశ్చాత్య సామ్రాజ్య వాదుల వలసలకు సంబంధించినంత వరకు మనము బయటపడ్డాం'. 'జాగృతి'/ 26.1.1962 సంచిక వెలువరించిన 'ఉజ్వలమైన గోవా సమర చరిత్ర' ఈ వాక్యాలతో మొదలయింది (రచన విజయ). అంతకు ముందే ఫ్రెంచ్ వలసలు కూడా విముక్తమయినాయి కాబట్టి ఈ వాక్యాలు రాశారు.

ఆగస్ట్ 15, 1947న భారతదేశం బ్రిటిష్ పాలన నుంచి విముక్తమయింది. కానీ కొన్ని ప్రాంతాలు విదేశీయుల చేతిలోనే ఉన్నాయి. స్వాతంత్ర్యం సాధించిన తరువాత కూడా ఈ కొన్ని పరాయి పాలిత స్థావరాల గురించీ, అక్కడి ప్రజల మనోభావాల గురించీ ప్రభుత్వం విస్మరించిందని చెప్పడం తొందరపాటు కాదు. కానీ అది ఐచ్ఛికంగా జరగడమే విషాదం. నిజాం, పోర్చుగీస్, డచ్, ఫ్రెంచ్ వలసదార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలకు తగిన గుర్తింపు లభించలేదు. వలసదారుల రాక, వారి పాలన, శాంతిభద్రతల పేరుతో సాగిన అణచివేత ఘోరమైనవి. మత మార్పిడులు మరొక అంశం. ఒక సర్వసత్తాక రాజ్యంలోని కొన్ని భాగాలు విదేశీయుల పాలనలో ఉండడం అవమానకరమే. ఈ సంగతి జాతీయ భావాలు కలిగిన ఒక వర్గం పత్రికలు మాత్రమే గ్రహించాయి. అక్కడి ప్రజల స్వాతంత్ర్య కాంక్షను గౌరవించి, జాతీయోద్యమాలకు మద్దతునిచ్చాయి. అందులో 'జాగృతి' ఒకటి. 1950 నుండి జాగృతి ఫ్రెంచ్, పోర్చుగీస్ వలస ప్రాంతాలలో ప్రజల స్వాతంత్ర్య పోరాటాల గురించి బాహ్య ప్రపంచానికి తెలియచేసే బృహత్కార్యం నిర్వహించడం అభినందనీయం.

'పోర్చుగీసు ప్రభుత్వం క్రింద ఉన్న గోవా ప్రజానీకాన్ని సత్వరం స్వతంత్రం చేసేందుకు భారత ప్రధాని పండిత నెహ్రూ తీవ్ర ప్రయత్నం చేయాలి. పోర్చుగీసు చిరకాల మిత్రుడు బ్రిటన్ ఈ విషయంలో పోర్చుగల్ ప్రభుత్వాన్ని ప్రోత్సహించేటట్లు పండిత నెహ్రూ కామన్వెల్త్‌లో తన పరపతిని పూర్తిగా వినియోగించాలి' ('గోవాను భారతదేశంలో విలీనం చేయాలి', 'జాగృతి'/ 23.10.1953, గుండె మీద కుంపట్లు శీర్షికలో) అని కోరారు ప్రముఖ కార్మిక నాయకుడు ఎస్ఎం జోషి. గోవా జాతీయ కాంగ్రెస్ మహాసభను ప్రారంభిస్తూ ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. భారత్‌కు చెందిన గోవాను తమ రాజ్యంలో అంతర్భాగంగా ఉంచుకోవాలని పోర్చుగీసు అనుకోవడం దురాశ మాత్రమేనని, వారు వెంటనే గోవాను వీడి వెళ్లాలని జోషి అన్నారు. మహాసభలో చేసిన తీర్మానాలు చెప్పుకోదగినవి. గోవాను విడిచి పోరాదన్న పోర్చుగీసు మంకుపట్టుకు కారణం వేరే ఒక దేశం ఇస్తున్న మద్దతేనని ఈ సభలో ప్రసంగించిన మరొక వక్త అల్వేరెస్ అన్నారు. భారత స్వాతంత్ర్య సమరం సార్థకమయ్యేందుకు భారతీయు లంతా ప్రజా ఉద్యమానికి సమాయత్తం కావాలని కూడా మహాసభ కోరింది. మన దేశంలోనే పుదుచ్చేరి (తమిళనాడు), మాహే (బెంగాల్), యానాం (ఆంధ్రప్రదేశ్)లలో ఇదే కోరికతో ఉద్యమిస్తున్నవారికే కాకుండా, అదే బాటలో ఉన్న కెన్యా, టునీషియా, మొరాకో ప్రజలను కూడా ఈ సభ అభినందించింది.

స్వతంత్ర భారతదేశంలో పోర్చుగీస్, ఫ్రెంచ్ దేశాల అధీనంలోని భూభాగాలు అక్రమ రవాణాలకు, అవాంఛనీయ పోకడలకు వాహకాలుగా; పాశ్చాత్య దళాలు తమ శత్రువులతో పోరాడటానికి స్ప్రింగ్ బోర్డ్‌లుగా ఉపయోగపడుతూ ఉండేవి. 'జాగృతి'/23.10.1953 నాటి సంచికలోనే దీని స్వరూప స్వభావాలు చెప్పే కొంత సమాచారం ఉంది. 'రాజమండ్రిలోని కస్టమ్స్, ఎక్సయిజ్ శాఖల అధికారులు కొన్ని మార్వాడీ కొట్లను సోదా చేసి కొంత అలంకరణ సామగ్రి కనుగొన్నారు. ఇదంతా యానాం నుంచి అక్రమంగా తెచ్చినదే. గోవా, పుదుచ్చేరి వంటి ప్రాంతాల నుంచి బంగారాన్ని దొంగ రవాణా చేసేవారు.'



గోవాలోకి పోర్చుగీస్

పోర్చుగీసు నావికుడు వాస్కో-డ-గామా 1498లో భారత్‌కి రావడం ఒక దండయాత్ర వంటిది. వాస్కో రాజుపూసలు, స్కార్లెట్ హుడ్స్ పగడాలతో కాలికట్ రాజును ఆకట్టుకోవడానికి ప్రయత్నించాడు. 1502లో తన రెండవ సముద్ర

ALPHORES
IIT & NEET ACADEMY
2023 RESULTS

95
IIT & NIT Seats

85
MEDICAL Seats



V
VOOTUKURI

N
NARENDER

R
REDDY

Chairman

SAVE PLANTS

SAVE ENVIRONMENT

యానంలో కాలికట్‌కు వెళ్లే మార్గంలో ఓడను ఆపి మహిళలు, పిల్లలతో సహా మొత్తం 700మందిని సజీవ దహనం చేశాడు. కింగ్ జామెరిన్ నుండి ప్రతిఘటన తరువాత, అతడు కేరళ నుండి గోవా వెళ్లాడు. తర్వాత ఇతర యూరోపియన్ శక్తులు 400 సంవత్సరాలకు పైగా భారతదేశాన్ని దోచుకుని, అపవిత్రం చేశాయి. ముందుగా ఇక్కడకు వచ్చిన వారిలో సెయింట్ జేవియర్ (ఫ్రాన్సిస్ జేవియర్) ఉన్నాడు. ఆ వలసలలో అణచివేత మరీ క్రూరంగా ఉండేది. నేరగాళ్లు పేరుతో నాలుక కత్తిరించడం, కాల్చిన కర్రలు లేదా ఇనుపచువ్వలతో అంధులను చేయడం అంతకుమించి రాక్షసత్వంతో శిక్షలు ఉండేవి. గోవా స్వాతంత్ర్య పోరాటానికి ముందు స్థానిక ప్రజలనుండి ప్రతిఘటన ఎదురైంది. గోవన్లను తమ నియంత్రణలోకి తీసుకురావడానికి ఎప్పటికప్పుడు పోర్చుగీస్ పాలన ప్రవేశపెట్టిన చర్యలు ఇందుకు కారణం. ఇక్కడ కూడా పత్రికలే ఉద్యమానికి నాంది పలికాయి. 20వ శతాబ్దపు మొదటి రెండు దశాబ్దాలలో, లోకమాన్య తిలక్ 'కేసరి', 'మరాఠా' గోవన్లను ఉద్యమానికి ప్రేరేపించాయి. దత్తాత్రేయ వెంకటేష్ పాయ్ 'హిందూ', గోవింద్ పుండలిక్ హెగ్డే దేశాయ్ 'భారత్' గోవా ప్రజలను మేల్కొలిపాయి. సతారీ రాణేల విఫల తిరుగుబాటు తప్ప, జూన్ 18, 1946న డా॥ రామ్ మనోహర్ లోహియా జ్యోతి వెలిగించేవరకు పెద్ద సవాలేదీ పోర్చుగీసుకు ఎదురుకాలేదు. మడ్గావ్‌లో బహిరంగ సభను నిర్వహించకుండా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను లోహియా ధిక్కరించి, జిల్లా అధికారి కెప్టెన్ ఫార్చునాటో మిరాండాను మంద లించారు. లోహియా సాహసం, మాటలు భారతీయులను బాగా ప్రభావితులను చేశాయి. జనసంఘ్, సోషలిస్టులు యస్.యం.జోషి, రాంమనోహర్ లోహియా వైఖరి సుస్పష్టం. మరి కాంగ్రెస్?

కాంగ్రెస్ వైఖరి

1947 తరువాత వలసప్రాంతాల ప్రజలు నాలుగైదేళ్లు ఓపిక పట్టారు. వారి ఉద్వేగాలు కొంత వరకు కాశ్మీర్ సమస్యకు సంబంధించిన పోరాట రూపం వహించాయి. తరువాత మౌనం వహించడం వారికి దుస్సహమైపోయింది. ఉవ్వెత్తున విరుచుకు పడ్డారు. స్వాతంత్ర్య పోరాటం మొత్తం తామే చేశామని చెప్పుకునే కాంగ్రెస్ వలసలలోని ప్రజల స్వేచ్ఛాకాంక్షను పట్టించుకోలేదు.

'జాగృతి'/22.12.1961 సంచికలో ఇటు గాంధీజీ, అటు నెహ్రూల అంతరంగాలను గమనిస్తే విస్తుపోక తప్పదు. 'భారతదేశంలో గోవా' అన్న కథనంలో ఉన్నాయి ఇవి. 'స్వతంత్ర భారతంలో గోవానొక బానిస రాజ్యంగా ఉండనీయం' అని గాంధీజీ వాగ్దానం చేసిన ఎన్నాళ్లకు!(గోవా విముక్తి) అంటూ ఆనందం వ్యక్తం చేసింది ఈ వ్యాసం. మరొక అంశం, గోవాలో జాతీయ పతాకం ఎగురవేసిన హేమంత్ సోరెన్‌తో నెహ్రూ అన్నమాట – 'ఈ 5 లక్షలమంది కోసం నా అంతర్జాతీయ ఖ్యాతిని పోగొట్టుకోమంటావా?' దేశమా? వ్యక్తిగత ప్రతిష్టా? ఏది నెహ్రూకు ముఖ్యం? ఇకనైనా చరిత్ర తేల్చాలి కదా!

మొదట గోవన్‌ల స్వాతంత్ర్యం గోవన్‌లకు సంబంధించినదేనని కాంగ్రెస్ పెద్దలు ఒక విచ్ఛిన్న కర జాతీయవాదనను ఆరంభించారు. దీనిని వివోచనోద్యమం నడిపిన ఆజాద్ గోమంతక్ దళ్ వ్యతిరేకించింది. అంతేకాదు. 'గద్దెపై కూర్చున్న కాంగ్రెస్ వారిలో సమరశక్తి నశించిపోయింది. ప్రశాంతంగా అధికారాన్ని చెలాయించాలనే భావం ప్రబలింది. దేశానికి అవమానకరం, నష్టదాయకమైనా వారు భరించే స్థితికి దిగజారారు. కాశ్మీర్ విమోచన సందర్భంలోగాని, పుదుచ్చేరి విమోచన సందర్భంలోగాని లేదా బెరుబరి, లధక్ ఇత్యాదులకు సంబంధించి గాని ఉద్వేగంలో ఉన్న ప్రజలకు, అకర్మణ్యతలో ఉన్న కాంగ్రెస్ వారికి మధ్య పెద్ద అంతరం ఏర్పడింది. ఆ అంతరమే మనకు గోవా ఉద్యమమంతటిలోనూ కానవస్తుంది.' అంటారు తన వ్యాసం(26.1.1962)లో విజయ.

స్వతంత్ర భారతంలో విదేశీ స్థావరాల గురించి పార్లమెంటు చర్చించింది. 'పండిట్ నెహ్రూ ఇది చాలా క్లిష్టమైన అంతర్జాతీయ సమస్య' అని అన్నారు (జాగృతి: 17.10.1953). కానీ ఈ సమస్య ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తున్నది. మిగిలిన భారత దేశంతో పోలిస్తే తక్కువ ధరలకు అక్కడ వస్తువులు లభిస్తాయి. ఫలితం, అక్రమ రవాణా. ఫ్రెంచ్, పోర్చుగీస్ కాలనీలు వియత్నాంతో యుద్ధంలో ఉపయోగపడుతున్న సంగతి కూడా తేలింది. ఇది మన అలీన విధానానికి వ్యతిరేకం. వలసలలోని ప్రజలను బలవంతంగా సైన్యంలో చేర్పించేవారు.

పోర్చుగీస్ వారు సైనిక సిబ్బందిని, ట్యాంకులను గోవాలోకి దిగుమతి చేసుకుంటున్నారని పార్లమెంటు కార్యదర్శి కూడా చెప్పారు. ఈ విషయం గోవాకు వెళ్లిన ప్రతి ఒక్కరికీ తెలిసినదే. ఇదే విషయంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అజ్ఞానాన్ని వ్యక్తం చేసింది. నాటో ఒప్పందం ప్రకారం అమెరికా నుంచి పోర్చుగీస్ పొందిన ఆయుధాలను తమ కాలనీలకు పంపుతున్నది. గోవాలో అమెరికా తన సైనిక స్థావరాలను ఏర్పాటు చేసినా ఆశ్చర్యపోనవసరం లేదు. భారత ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవడం ఎంతో అవసరమని జాగృతి (12.11.1953) హెచ్చరించింది. ఉద్యమాలు తీవ్రమవుతున్నా పోర్చుగల్ వారు గోవాను వదిలి వెళ్లాలన్న ఉద్దేశంలో లేరు. బలప్రయోగం ద్వారా అయినా తిష్ట వేయాలన్న సంకల్పం కూడా కనిపిస్తుంది. 'భారతదేశంలోని తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలలో కొన్ని విదేశీ కాలనీలు ఏర్పాటు చేయబడ్డాయి. 400 సంవత్సరాల నియంతృత్వ పాలనలో 7,00,000 మంది ప్రజలు బాధపడ్డారు. విదేశీ కాలనీలన్నింటినీ విలీనం చేస్తామని భారత ప్రభుత్వం ప్రకటించింది. లిస్బన్‌లోని భారత కాన్సులేట్ కూడా మూసివేయబడింది, అయితే పోర్చుగల్ మొండిగా ఉంది. ఆఫ్రికన్ గూండాలను గోవాలోకి దిగుమతి చేసుకుంది' (జాగృతి:18 డిసెంబర్ 1953).

తొలి అడుగు: నగర్ హవేలీ విముక్తి

నగర్ హవేలీ, సూరత్, నాసిక్, శానా జిల్లాలకు చెందిన ఉద్యమకారులు విజృంభించి జూలై 22,1954 ఫ్రాన్సిస్ నాయకత్వంలో దాద్రాను విముక్తం చేసేందుకు నానారావ్ కజ్రేకర్ కొందరు సహచరులతో యునైటెడ్ ఫ్రంట్ ఆఫ్ గోవన్స్ వాలంటీర్స్ పేరుతో ఉద్యమించారు. దాద్రా వశం కాగానే 72 గ్రామాలు ఉన్న నగర్ హవేలీ విముక్తికై పురోగమించారు. అర్ధరాత్రి కొండలు, కోనలు దాటి జూలై 29 ఉదయం నరోలీని వశం చేసుకున్నారు. తరువాత ఇదే ఉద్యమ కేంద్రమైంది. 72 గంటల ఎడతెరిపి వర్షంలోను పిప్లియాను వశం చేసుకున్నారు. ఆగస్ట్ 1 నాటికి నగర్ హవేలీ రాజధాని సెల్వాసాను చుట్టుముట్టి ఆగస్ట్ 2వ తేదీ ఉదయానికే స్వాధీనం చేసుకున్నారు. ఉద్యమకారులు పాలన ఆరంభించి, నిర్బంధ శ్రామిక విధానం రద్దు చేసి కనీస వేతనాలు నిర్ణయించారు. అప్పులన్నీ మాఫీ చేశారు. విద్యాసంస్కరణలు కూడా వెంటనే ఆరంభించారు. దీనితో ప్రజలకు నమ్మకం ఏర్పడింది. కానీ ఈ ప్రాంతాన్ని భారత్‌లో విలీనం చేసుకోవడానికి



నడింపల్లి ఆయుష్
క్షేత్ర ప్రచార ప్రముఖ్, ఆర్ఎస్ఎస్
(తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక)


చీకట్లను పారద్రోలే దీపావళి పండుగ
అందరి జీవితాల్లో కొత్త వెలుగులు
తీసుకురావాలని ఆశిస్తూ ప్రజలందరికీ
దీపావళి
శుభాకాంక్షలు
ఏలేటి మహేశ్వర్ రెడ్డి Ex-MLA బీజేపీ నాయకులు, నిర్మల్ నియోజకవర్గం

నెహ్రూ ప్రభుత్వమే మీనమేషాలు లెక్కించింది.

జనసంఘ్ వీరుడి జెండా ప్రతిష్ట

పై ఉద్యమాల ప్రేరణతో ఆగస్ట్ 15న హేమంత సోమన్ అనే జనసంఘ్ కార్యకర్త గోవాలో ప్రవేశించి గవర్నర్ జనరల్ భవనం మీద జాతీయ పతాకం ఆవిష్కరించారు. నాలుగు దశాబ్దాల తరువాత గోవాలో, నగర్ హవేలీలో జాతీయ పతాకం ఎగరేసిన సన్నివేశాలు ఈ రెండేనని దత్తోపంత్ ఠేంగ్డీ వ్యాఖ్యానించారు. ఈ రెండు పర్యాయాలూ జనసంఘ్ కార్యకర్తలే ఆ కార్యక్రమం నిర్వహించారు. నాసిక్‌కు చెందిన హేమంత మొదట ప్రచారక్. తరువాత ఉపాధ్యాయుడు. ఉద్యమం పిలుపుతో ఇక్కడికి వచ్చారు. జెండా ఆవిష్కరించే పని సులభంగా జరగలేదు. చుట్టూ తుపాకులు, కర్కశ త్వానికి మారుపేరైన పోర్చుగీసు (బుడతకీచులు) సైనికుల పహారా మధ్య జరిగింది. తరువాత ఆయనను నిర్బంధించారు. అయితే ఈ ఉద్యమం అంతా ఆజాద్ గోమంతక్ దళ్ పేరుతో జరిగింది. 1946లోనే గోవా విముక్తి కోసం విప్లవకారులు కార్యకలాపాలు ఆరంభించారు. విశ్వనాథ లావండే నాయకుడు. నగర్ హవేలీ పోరాటంలో లావండే, నానారావ్ ఖత్రేకర్ కీలక పాత్ర పోషించారు. లావండే అయితే విప్లవ కార్యకలాపాలు నిర్వహించి నందుకు జైలు శిక్ష అనుభవించారు. 1952 నుంచి ఖత్రేకర్ నాయకులయ్యారు.

1955లో, స్వయంసేవకులు గోవా విముక్తి కోసం అఖిలపక్ష జాతీయ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారు. సంఘ్, జనసంఘ్ ప్రముఖ కార్యకర్తలు సత్యాగ్రహులు అనేక బృందాలకు నాయకత్వం వహిస్తున్నారు. వారిలో అనేకమంది పోర్చుగీస్ జైళ్లలో బుల్లెట్ గాయాల పాలై చిత్రహింస లకు గురయ్యారు. ప్రప్రథమ భారీ సత్యాగ్రహం చేసిన బృందానికి (147 మంది) కూడా నాయకత్వం వహించినవారు జనసంఘ్ నేత కావడం విశేషం. ఆయనే జగన్నాథరావ్ జోషి.

ఫ్రెంచ్ స్థావరాల విలీనం తరువాత కేంద్రం గోవా మీద దృష్టి పెట్టింది. 1956 చివరికి, గోవా ఫ్రంట్‌లో ప్రతిష్టంభన కొనసాగుతుండగా, ఐక్యరాజ్య సమితి దీనిపై దృష్టి సారించింది. అక్కడ గోవా స్పష్టమైన వలసవాద సమస్య అని భారతదేశం తీవ్రంగా వాదించింది. ఆఫ్రికా, పశ్చిమాసియాలోని స్వాతంత్ర్య ప్రేమిక దేశాల మద్దతును సమీక రించింది. సోవియట్ యూనియన్ ఇతర సోషలిస్ట్ దేశాల పూర్తి మద్దతు కూడా లభించింది. 451 సంవత్సరాల పోర్చుగీస్ అధీనంలో ఉన్న గోవా, డమన్ డయ్యూని విముక్తం చేయడానికి భారత్



జగన్నాథరావ్ జోషి

చివరకు 'ఆపరేషన్ విజయ్'ని ఆశ్రయించింది, తద్వారా భారత నేల నుండి చివరి వలసరాజ్యాల అవశేషాలను తుడిచిపెట్టింది. 'గోవా విలీన చరిత్ర సువర్ణాక్షరాలతో వ్రాయదగినదవుతోంది. ఆఖరి దశలో జరిగిన 'విజయచర్య' భారత సైనికచరిత్రలో ఘనంగా వ్రాసుకోదగినది' అంటారు విజయ (26.1.1962/ఉజ్వలమైన గోవా సమర చరిత్ర). దీనిని ధర్మయుద్ధమని కూడా వ్యాఖ్యానిస్తారు. ఆ వివరాలు 'జాగృతి'/ 26.1.1962) సంచికలో వెలువడిన 'భారత్‌లోని ఆఖరి పాశ్చాత్య వలసపై జరిగిన చారిత్రక 'విజయ చర్య' (ఆపరేషన్ విజయ)పై కాతా రాసిన సమీక్షలో చూడవచ్చు:

నిజాం మీద జరిగిన ఆపరేషన్ పోలో పోలీసు చర్య. గోవా మీద జరిగిన ఆపరేషన్ విజయ సైనిక చర్య. దీనిని భారతసైన్యం ఎంతో సమర్థవంతంగా నిర్వహించింది. కానీ సరైన గుర్తింపు రాలేదు. పోర్చుగీసు సైనికులు భారతీయ నౌక సబర్మతి మీద నిష్కారణంగా కాల్పులు జరపడం, భారతీయ జాలరిని చంపడం, వీలైతే గోవానే ఛిన్నాభిన్నం చేయాలని చూడడం చరిత్ర. ఫలితంగా డిసెంబర్ 3,1961 నుంచి బెల్గాం ప్రాంతంలో భారత సేనలు మోహరించాయి. అయితే గోవాను భస్మీపటలం చేయాలన్న పోర్చుగీసు కుట్రను నిలువరించినవారు భారత సైన్యంలోని 'శత్రుజిత్' పారాట్రూపర్లే. యాభయ్ మైళ్ల మేర పోర్చుగీసు సైనికులు పెట్టిన మందుపాతరలను దాటుకుని వెళ్లారు. కమాండర్ బ్రిగేడియర్ సబత్‌సింగ్ నాయకత్వంలో డిసెంబర్ 18,1961 సాయంత్రం భారత సైన్యం పాంజిమ్ ద్వారాన్ని తట్టడంతో పోర్చుగీసు సైన్యం బెంబేలెత్తి పోయింది. వెంటనే లొంగిపోయింది. అయితే కొంత వక్రబుద్ధి కూడా ప్రదర్శించారు. అగౌడ కోటలో ఉన్న పోర్చుగీసు సైనికులు తెల్లజెండాలు చూపించారు. లోపలికి వెళ్లిన ఇద్దరు మన సైనికాధికారులను కాల్చేశారు. మరునాడు ఉదయం వచ్చిన భారత సైన్యాధిపతి జనరల్ చౌధురి మన సైన్యం చాకచక్యం చూసి పులకించిపోయారు. ఈ యుద్ధంలో విజయం కంటే, సమయం, చాకచక్యం ఎక్కువ పాత్ర వహించాయంటారు. లేకుంటే గోవా బూడిదయ్యేదే. పోర్చుగీసు సైన్యం దారులన్నింటినీ ధ్వంసం చేసినా ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లింది భారత సేన. ఆఖరికి డిసెంబర్ 18 వేకువన గోవాను దాదాపు స్వాధీనం చేసుకున్నారు. 19వ తేదీన పాంజిం, డామన్, డయ్యూ ప్రాంతాలలోని పోర్చుగీసు సేనలు పాదాక్రాంతమైనాయి. ఇలా 26 గంటల భారత సైనిక చర్య తరువాత గోవా విలీనమైంది. ఈ చర్యలో భారత సైన్యంలో ఇద్దరు అధికారులు, 20మంది వరకు సైనికులు చని పోయారు. ఆపరేషన్‌లో పాల్గొన్న వైమానిక దళాధిపతి ఎయిర్ వైస్ మార్షల్ షింటో. నౌకాదళం నుంచి రియర్ అడ్మిరల్ సోమన్ సేవలు అందించారు. తరువాత గోవా పునర్ నిర్మాణ వ్యవహారాలు పరిశీలించడానికి గవర్నర్‌గా నియ మితులైన వారు భారత సేనల17వ డివిజన్ కమాండర్ మేజర్ జనరల్ కేపీ కాండెత్. 'గోవా విముక్తి పొందిన తరువాత గోవా ప్రజలను రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ అభినందించారు. గోవా విముక్తి పోరాటానికి ఇది ముగింపు అన్నారు' (జాగృతి/22.12.1961). అమెరికా మాత్రం తన బుద్ధిని మార్చుకోలేదు. ఇతర దేశాల వ్యవహారాలలో జోక్యం చేసుకోవడమే తన బుద్ధి అని చెప్పడానికి రుజువుగా గోవా మీద సైనిక చర్య మీద వ్యాఖ్యా నించింది (జాగృతి: 29.10.1961). ప్రముఖ పత్రికా రచయిత కేఆర్ మల్కానీ అమెరికా నుంచి పంపిన వ్యాఖ్య ఇది. 'గోవా సైనిక చర్యపై అమెరికా విమర్శ: భారత్ కన్నా అమెరికాకే హానికరం' శీర్షికతో వెలువడిన ఈ వ్యాసంలో 'చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చునని ఐక్యరాజ్య సమితిలో అమెరికా ప్రతినిధి స్టీవెన్‌సన్ ఉచిత సలహా ఇచ్చిన సంగతి ఇందులో ఉంది. అందుకు పోర్చుగల్ ఏనాడూ సిద్ధంగా లేదన్నదే సమాధానం.

ఫ్రెంచ్ స్థావరాలు

ఫ్రెంచ్ వారు 1623లో పుదుచ్చేరికి వచ్చారు. వైట్ టౌన్ వారి నిర్మాణమే. 1827లో పొన్నుసామి పిళ్లై అనే భారతీయుడు పుదుచ్చేరి కోర్టులో న్యాయవాదిగా చేరాడు. పిళ్లై కోర్టులో ప్రవేశించిన తర్వాత, ఫ్రెంచ్ న్యాయవాది ఒకరు, 'నువ్వు బానిస భారతదేశం నుండి వచ్చావు, నా ముందు బూట్లు ఎలా ధరించగలవు?' అన్నాడు. పుదుచ్చేరి

VIVEKANANDA



DEGREE & P.G COLLEGE

Co-Education (Affiliated to O.U) **DOST Code : 11250** COLLEGE Code : 1250

COURSES OFFERED

B.Com	General Computer Applications Business Analytics	**B.Sc**	PHYSICAL SCIENCES M.P.Cs, M.C.Cs M.S.Cs M.S.Data Science
B.A	H.E.P	**B.Sc**	LIFE SCIENCES Micro Biology, Chemistry, Biotechnology Bio Chemistry, Chemistry, Biotechnology
B.B.A	Bachelor of Business Administration	**B.C.A**	Bachelor of Computer Applications

Admissions in Progress

M.Com
M.Sc
Computer Science

B.Sc (HONORS IN COMPUTER SCIENCE)
(4 Years Course Equivalent to B.Tech (CSE)
BBA (RETAIL OPERATIONS) (Apprenticeship Embedded Program)

040-40116098, 9394068321, 7842302977 Opp Lane BJP Office, Kukatpally, Hyderabad

SANGHAMITRA



DEGREE & P.G COLLEGE

Co-Education (Affiliated to O.U) **DOST Code : 12111** COLLEGE Code : 2111

COURSES OFFERED

B.Com	Computer Applications Business Analytics	**B.Sc**	M.P.Cs M.C.Cs M.S.Cs M.S.Data Science
B.C.A	Bachelor of Computer Applications	**B.B.A**	Bachelor of Business Administration


M.Com
M.Sc
Statistics
Computer Science

B.Sc (HONORS IN COMPUTER SCIENCE)
(4 Years Course Equivalent to B.Tech (CSE)
BBA (RETAIL OPERATIONS) (Apprenticeship Embedded Program)

040-4854 4098, 95539 55724 Behind BJP Office, Kukatpally, Hyderabad

స్వాతంత్ర్య పోరాటానికి నాంది పలికిన సంఘటనల్లో ఇదొకటి. తర్వాత 1878లో ఉప్పు సత్యాగ్రహం ద్వారా కరైకాల్ రైతులు స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రారంభించారు.

పుదుచ్చేరిలో ఆశ్రయం పొందిన జాతీయవాదులు బ్రిటిష్ పాలన నుండి భారత విముక్తి కోసం పనిచేశారు. కాబట్టి ఫ్రాన్స్‌తో విరోధం వద్దని నాయకులు సలహా ఇచ్చారు. కానీ స్వతంత్ర భారత ప్రభుత్వం వారి స్థావరాలపై ఫ్రాన్స్‌కు ఉన్న హక్కును రద్దు చేయబోదని స్పష్టం చేయడంతో పరిస్థితులు మారాయి. అయినా కాలనీల స్వయం పాలన కోరికను ఫ్రెంచ్ వాస్తవిక దృక్పథంతో చూసి, తీసుకోవాలని భారత ప్రభుత్వం తరువాత వత్తిడి చేసింది. పరిస్థితిని బట్టి, ఫ్రాన్స్ నవంబర్ 1947లో పాండిచ్చేరి, కరైకల్, మాహే, యానాంలను ఒక దానికొకటి స్వతంత్రంగా, పూర్తి అధికారాలు కలిగిన స్వేచ్ఛా పట్టణాలుగా ప్రకటించి, పుదుచ్చేరిలోని రిపబ్లిక్ కమిషనర్ ఉమ్మడి అధికారం కింద ఉంచింది. ఈ సమయంలో చంద్రనాగోర్‌కు ప్రత్యేక


గోవా ఉద్యమకారుల సభలు

హోదాను, లేదా ప్రజలు స్వయం నిర్ణయాధికారంపై నిర్ణయం తీసుకుకోవడానికి అవకాశం కల్పించడానికి భారతదేశానికి అధికారం వచ్చింది. తొలిసారి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణతోనే చంద్రనాగోర్ జూన్ 1949లో పశ్చిమ బెంగాల్‌లో విలీనమైంది. 1962లో ప్యారిస్ పార్లమెంట్ ఒప్పందం మేరకు పుదుచ్చేరి భారత ప్రభుత్వ అధీనంలోకి వచ్చింది. 'ఫ్రెంచ్ అకాడమీ సభ్యుడు, ప్రముఖ రచయిత, రేమండ్ ఆరోన్ ఆ సమయంలో ఒక మంచి సలహా ఇచ్చారు. ఇండో-చైనాకు అప్పగిస్తే ప్రజలను కమ్యూనిస్టులకు అప్పగించినట్లు అవుతుందన్నారాయన. ఇది నెహ్రూకు రుచించి ఉంటుందా?

నిజానికి వలసలలో ఫ్రెంచ్ పాలన సజావుగా లేదు. నిరుద్యోగం, భారీ పన్నులు, లాభాల దుర్వినియోగం ప్రజాజీవితాన్ని దుర్భరంగా మార్చాయి. ప్రజాభిప్రాయ సేకరణతో ముడిపెట్ట కుండా వాటిని భారతదేశంలో విలీనం చేయాలని ప్రజలు కోరుకున్నారు. ఏప్రిల్ 1,1949న ఓడరేవుపై కస్టమ్స్ సుంకం తొలగించారు. దీనితో పుదుచ్చేరి మొదటి స్వేచ్ఛా వాణిజ్య ఓడరేవులలో ఒకటిగా మారింది. భారత్-ఫ్రెంచ్ సరిహద్దుల్లో కస్టమ్స్ సుంకం విధించారు. దీంతో అక్రమ రవాణా పెరిగింది. ఇది 1952 వరకు కొనసాగింది. దాని ప్రయోజనాలు ఫ్రెంచ్ ప్రభుత్వానికి చేరలేదు కాబట్టి, వారు పుదుచ్చేరిలో విదేశీ కరెన్సీని డంపింగ్ చేయడం మానేశారు కానీ దిగుమతులను ఆపలేదు. కరెన్సీ నియంత్రణ కారణంగా డాలర్ రేటు పెరిగింది బ్లాక్ మార్కెటింగ్ ప్రారంభమైంది. ఏప్రిల్ 3, 1953న భారతీయ రూపాయితో సహా అన్ని కరెన్సీలపై కోటాను విధించారు. ఫ్రెంచ్ ప్రభుత్వం కరెన్సీ వినియోగంపై నియంత్రణలను పెంచింది. ఫలితంగా ఓపెన్ జనరల్ లైసెన్స్ కింద దిగుమతి చేసుకోవడానికి అవసరమైన నిధుల కొరత కూడా ఏర్పడింది. నౌకాశ్రయంలో వ్యాపారం ఆగిపోయింది. సాధారణ ప్రజలకు కరెన్సీ లభ్యత గగనకుసుమమైంది. ఇంతలో, కొరియా యుద్ధం ముగియడంతో ధరలు పడిపోయాయి. పెరిగిన నిరుద్యోగ సమస్యతో ప్రజలు పుదుచ్చేరిని విడిచి పెట్టడం ప్రారంభించారు. ప్రభుత్వం కూడా నిధుల కొరతను ఎదుర్కోవలసి వచ్చింది. మొత్తం నిధులను ఉపయోగించి ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు పెంచి 1953-54లో బడ్జెట్ లోటు చూపించారు. దిగుమతి సుంకాల ద్వారా వచ్చే ఆదాయం తగ్గింది. ప్రభుత్వం పన్నులు పెంచింది. ఫ్రెంచ్ వలస వాదులు ఫ్రెంచ్ ప్రభుత్వం నుండి సహాయం కోసం ఎదురు చూశారు. లాభం లేకపోయింది. స్థానిక మార్కెట్ల నుండి వస్తువులను కొనుగోలు చేయడానికి భారతీయ కరెన్సీ లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. పైగా నిరుద్యోగం, పెరిగిన పన్నుల భారాన్ని ఎదుర్కొంటున్నారు. అందుకే భారత సరిహద్దులో ఉన్న వారి స్నేహితులు తగినంత కరెన్సీని అందించడం ద్వారా తమకు సహాయం చేస్తారని వలస ప్రభుత్వం ఆశించింది.

యానాంలో...

జాగృతి/ మే 21,1954 సంచికలో యానాంలో స్థానికుల స్వేచ్ఛాకాంక్ష గురించి కొన్ని వివరాలు ఉన్నాయి. యానాంను భారత్‌తో విలీనం చేయాలని జాతీయవాదులు స్థానికుల సహకారంతో నిరసనలు ఆరంభించారు. అయితే కాంగ్రెస్, ప్రజాపార్టీ, లోక్‌పార్టీ, సోషలిస్టులు చిన్నచిన్న సమూహాలుగా ఏర్పడి ఉద్యమాన్ని నీరుగార్చడానికి ప్రయత్నించాయి. కమ్యూనిస్టులు ఫ్రెంచ్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారు. తిరుగుబాటును అణచివేసేందుకు ఫ్రెంచ్ ప్రభుత్వం అనేక కఠిన చర్యలు తీసుకుంది. పార్టీ శ్రేణులకు అతీతంగా సమష్టిగా చర్యలు చేపట్టాలని జాతీయవాదులు పిలుపునిచ్చారు. తరువాత కేంద్రంలో కొంచెం కదలిక వచ్చినట్టు కనిపిస్తుంది. జాగృతి/ 11.6.1954 సంచికలో ఈ విషయం ఉంది. రతన్‌కుమార్ నెహ్రూ (విదేశ వ్యవహారాల శాఖ కార్యదర్శి, 1952-55)చేసిన ప్రకటన ప్రకారం యానాం అంశం మీద ఫ్రెంచ్ ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలమయ్యాయి. నిజానికి ఈ చర్చలు ఫలవంతమవుతాయని ఎవరూ ఊహించ లేదు. ఆపై ప్రజలలో రోజురోజుకూ ఆగ్రహావేశాలు పెరిగిపోయాయి. ఫ్రెంచ్ ప్రభుత్వం ఆందోళన కారులతో సంప్రదించాలని చెప్పడంలో అర్థం లేదు. బ్రిటిష్ వాళ్లలాగే ఫ్రెంచి, పోర్చుగీసు వాళ్లను కూడా దేశం నుంచి పంపివేయడానికి ప్రజలు పోరాడేందుకు సిద్ధపడిన సంగతి రూఢి అయింది. 1954లో ఉద్యమం తారస్థాయికి చేరుకుంది. యానాం, మాహే, పుదుచ్చేరి ఇత్యాది ప్రాంతా లన్నింటిలోను ప్రజలు తిరగబడ్డారు. నాటి ఫ్రాన్స్ ప్రధాని మెండెస్ విజ్ఞతతో వైదొలిగాడు. ఫ్రెంచ్ స్థావరాల విషయంలో ఇంత పోరాటం జరుగుతున్నా ప్రధాని, ఆయన వర్గం మాత్రం దూరంగానే ఉండిపోయారు. ఫ్రెంచ్ స్థావరాల తరువాత మాత్రమే ప్రజల దృష్టి పోర్చుగీసు స్థావరాల మీద పడింది. గోవా స్వేచ్ఛ పొందింది. పోర్చుగీసు స్థావరాల వలెనే ఫ్రెంచ్ స్థావరాలు భారత్‌లో విలీనం కావడం విషయంలోను జవాహర్‌లాల్ నెహ్రూ, ఆయన వర్గం తప్ప మిగిలిన దేశమంతా ఒక్కటై ఆలోచించింది. కాబట్టి పోర్చుగీసు, ఫ్రెంచ్ స్థావరాల విలీనం పూర్తిగా ప్రజాభీష్టమే పునాదిగా జరిగిన ఉద్యమాల ఫలితం. అందుకే జాగృతి/ (18.6.1954) సబబైన వ్యాఖ్యను అందించింది-'యానాం ప్రజలు ఫ్రెంచి వారిని భారత భూమి నుండి పెకిలించివేసిన ఈ వారం చాలా ప్రత్యేకమైనది. యానాంలో భారతీయ త్రివర్ణ పతాకం సగర్వంగా రెపరెపలాడు తోంది.... అఖండ భారత్ అమర్ రహే'. 1947 తర్వాత కొనసాగిన స్వాతంత్ర్య పోరాటాన్ని తెలుగు పాఠకులకు అందించిన ఘనత 'జాగృతి' ది. సర్వసత్తాక భారతదేశాన్ని పరిపూర్ణంగా విదేశీ స్థావరాల నుంచి విముక్తం చేసిన ఈ ఘటనలకు చరిత్రలో దక్కవలసినంత చోటు ఎందుకు దక్కలేదు. చరిత్రకారులు ఎందుకు పట్టించుకోలేదు? కాంగ్రెస్‌కు పాత్ర లేదనే కాబోలు!

Since 1893
Amrutanjan
Pure Healthy Essence

Amrutanjan
wishes you

Happy Deepavali



130 years of touching,
caring and healing.

ముగ్గురు ప్రధానులు... విభిన్న కోణాలు

- తొలి ప్రధానిగా చెరగని ముద్ర
- అ'ద్వితీయ' ప్రధాని శాస్త్రీజీ
- వామపక్ష పంథాలో ఇందిర

'ఆయన తరువాత ఎవరు? దేశ భవిత ఏమిటి?' అని పదిమందితో అనిపించుకొని, 'ఏమీ కాదని' కాలంతో నిరూపించుకున్న స్వతంత్ర భారత తొలిప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ. మురార్జీదేశాయి, జగ్జీవన్‌రామ్ లాంటి అనుభవజ్ఞులను కాదని 'ఏకగ్రీవ' మంత్రంతో ప్రధానిగా ఎదిగి స్వల్పకాలం పాలనలోనే అనల్ప ఖ్యాతి దక్కించుకున్న లాల్‌బహదూర్ శాస్త్రి. వారసత్వ రాజకీయాలకు అంకురార్పణ చేసి, రాజకీయ ప్రస్థానంలో నా 'పంథా' ఇదే అని చాటుకున్న ఇందిరాగాంధీ. ఈ ముగ్గురు ప్రధానుల పాలనకు ప్రత్యక్ష సాక్షి 75 వసంతాలు పూర్తి చేసుకున్న 'జాగృతి'. ఆయా సమయాలలో చోటుచేసుకున్న పరిణామాలు, ముఖ్యఘట్టాలు ఈ పత్రికలో వార్తాకథనాలుగా, సంపాదకీయాలుగా వచ్చిన వాటిపై సింహావలోకనం.

ఇంటా బయట అండతో తొలి ప్రధానిగా నెహ్రూ

పండిట్ జవాహర్ లాల్ విషయంలో మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ అనే గాంధీజీ 'పెద్దన్న'లా వ్యవరించేవారనే వాదన ఉంది. కాంగ్రెస్ పార్టీలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్, నెహ్రూ మధ్య ముఖాముఖి పోటీ జరిగితే నెహ్రూ ఎన్నోసార్లు ఓడిపోయి ఉండేవారని, గాంధీజీ ఆశీస్సులతో నెహ్రూ వాటిని అధిగమించగలిగారని చెబుతారు. మరోవైపు తాను సోషలిస్టుగా పిలిపించుకోవాలనుకునే గాంధీజీ, నెహ్రూను, ఆయన కమ్యూనిస్టు ముఠాను దూరం పెట్టలేకపోయారు. నిష్కల్మషమైన దేశభక్తి మార్గంలో ప్రయాణించిన సుభాష్ చంద్రబోస్‌ను వామపక్షీయులు బయటకు పంపేలా చూశారు. అయినా తన మార్గాన్ని వీడని బోస్ 'ఆజాద్ హిందూ ఫౌజ్' నిర్మాణం ద్వారా బ్రిటిష్ సైన్యం ధైర్యాన్ని వమ్ముచేశారు. ఇంటా బయటా అండతో నెహ్రూ స్వతంత్ర భారత తొలిప్రధానిగా తనదైన ముద్ర వేయగలిగారు.



మహాత్మాగాంధీ హత్య నేపథ్యంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మీద తొలిసారిగా నిషేధం విధించారు. 18 నెలల తర్వాత నిషేధాన్ని ఎత్తేశారు.. ఈ సందర్భంలోనే ఆర్ఎస్ఎస్ సర్‌సంఘచాలక్ గురూజీ సెప్టెంబర్ 23,1949న ప్రధాని జవాహర్ లాల్ నెహ్రూతో సమావేశమయ్యారు. వాస్తవానికి వారిద్దరూ కలుసుకోవడం రెండోసారి. ఈ సమావేశం ఎంతో స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.

వారిద్దరు తమ భావాలను పంచుకోవడంతో పాటు అనేక విషయాలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సంఘ్ ఆశయాలను ప్రశంసించారు నెహ్రూ. సమావేశ వివరాలను గురూజీ విలేఖరులతో స్వయంగా వెల్లడించారు.' నెహ్రూ కొంతకాలంగా సంఘ్‌కు వ్యతిరేకంగా ఒక్కమాట కూడా మాట్లాడలేదని గుర్తు చేశారు. సంఘంలాంటి సంస్థ సహకారం ప్రభుత్వానికి, దేశానికి ఎంతో లాభదాయకమని తెలిపారు. దేశం ముందున్న ఆర్థిక సంక్షోభం, విదేశీతత్వం, అవినీతి తొలగిపోవాలంటే ఇది చాలా అవసరం అన్నారు. సంఘం నిస్వార్థ బుద్ధితో దేశసేవ చేస్తోందని గురూజీ పేర్కొన్నారు' అంటూ 'జాగృతి' *(9-10-1949)* ప్రచురించింది. ఇక్కడ మనం ఒక విషయాన్ని గమనించాలి. దేశ విభజన, కశ్మీర్‌పై పాకిస్తాన్ దాడి, చైనా దురాక్రమణ సమయాల్లో ఆర్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంతో సేవలను అందించారు. ఇవన్నీ గుర్తించే ప్రధాని నెహ్రూ, 1963 గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొన వలసిందిగా సంఘాన్ని ఆహ్వానించారు.

దేశంలో గోవధను నిషేధించాలనే అంశం స్వాతంత్ర్య ఉద్యమంలో అంతర్లీనంగా కొనసాగుతూ వచ్చింది. ఆ తర్వాత అనేక సందర్భాల్లో ఉద్యమ రూపాల్లో దీనిపై కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి వస్తూనే ఉంది. 1954లో ప్రధాని జవాహర్‌లాల్ నెహ్రూ నియోజకవర్గం అలహాబాద్‌లో 82 శాతానికిపైగా ఓటర్లు గోవధను వ్యతిరేకించారు. గోహత్యను నిషేధించాలని గోహత్యా నిరోధక సమితి కార్యదర్శి హిమ్మత్‌సింగ్ మహేశ్వరి (కుంభమేలాలో గోరక్షణ మహసభ/12. 2. 1954) విజ్ఞప్తి చేశారు. ఇందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే, ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అవుతుందని వ్యాఖ్యానించారని 'జాగృతి' రాసింది.

మద్రాసు నుంచి తెలుగు ప్రాంతాలు విడిపోయి ఆంధ్రరాష్ట్రం ఏర్పడ్డ తర్వాత విశాలాంధ్ర డిమాండ్ ఊపందుకుంది. మరోవైపు రాష్ట్రాల పునర్విభజన

కోసం ఫజులాలీ నేతృత్వంలో ప్రత్యేక కమిషన్ (ఎస్ఆర్సీ) ఏర్పాటైంది. కానీ విశాలాంధ్ర (ఆంధ్ర ప్రదేశ్) ఏర్పాటు కోసం హైదరాబాద్ సంస్థానంలో తెలుగు ప్రాంతాలను విడదీసే అవకాశాలు ఇంకా కనిపించలేదు.

ప్రధాని నెహ్రూ ఆలోచన మరోలా ఉంది. హైదరాబాద్, బొంబాయిలాంటి నగరాలకు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించాలని భావించి, ఫజులాలీతో ఇదే విషయాన్ని చర్చించినట్లు సమాచారం. పైగా హైదరాబాద్‌ను దేశానికి రెండో రాజధాని చేయాలనే పట్టుదల నెహ్రూలో కనిపించింది. నిజాం నవాబుతో చేసుకున్న రహస్య ఒడంబడిక ప్రకారం ఆయన్ని జీవితాంతం రాజ్‌ప్రముఖ్‌గా కొనసాగించాలని (నిజాం నవాబుపై శ్రీ నెహ్రూ వలపు/19.2.54) భావించారు. హైదరాబాద్‌లో ప్రాంతాల పునర్నిర్మాణ కమిటీ ఆఫీసు పెట్టాలనుకున్నారు.

ఇక అస్సాంలో నాగా ప్రజలపై కాంగ్రెస్ దౌర్జన్యాలు పెరిగాయి. 'నెహ్రూ గారు ప్రాంతీయ, మతోన్మాదాలను దూషిస్తుంటారు. కానీ ఆయన మంత్రులు ఇందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నార'ని రాష్ట్రపతి, ప్రధానులకు ఒక నివేదిక వచ్చింది. కాంగ్రెస్ వారు అస్సాంలో నాగాలతో పాటు ఇతర ప్రాంతాల వారిని హీనంగా చూస్తున్నారని, వారికి ఎలాంటి ఉద్యోగావకాశాలు లేకుండా చేస్తున్నారని వచ్చిన ఆరోపణలను 'జాగృతి' ప్రత్యేక ప్రతినిధి ఢిల్లీ లేఖ (నాగప్రజల దౌర్జన్యాలకు అస్సాం కాంగ్రెసే కారణం/19.2.1954)ప్రముఖంగా ముద్రితమైంది.

దేశం ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలకు ప్రథమ ప్రధాని నెహ్రూయే కారణమని విమర్శలు ఉన్నాయి. 'భారతదేశం ముందున్న ప్రధాన సమస్య గోవా, కశ్మీర్, పాకిస్తాన్, సిలోన్, బర్మా, చైనాలూ కాదు.. ఆజాద్ కూడా కాదు. ఆ సమస్య పధాని పండిత్ జవాహర్‌లాల్ నెహ్రూ మాత్రమే..' అని భారతీయ జనసంఘ్ నూతన అధ్యక్షుడు దేవీ ప్రసాద్ ఘోష్, జైపూర్‌లో అఖిల భారత ప్రతినిధి సభలో (1956) నెహ్రూ విధానాలపై మండిపడ్డారు. కశ్మీర్ భూభాగం పాకిస్తాన్‌కు దక్కేలా వ్యవహరించడమే కాకుండా.. ప్రతిపక్షాలను, జాతీయవాదులను మూధులు, దేశద్రోహులంటూ విమర్శించారని తప్పుపట్టారు. ఈ కారణంగానే శ్యామప్రసాద్ ముఖర్జీ ప్రభుత్వం నుంచి బయటకు వచ్చారని గుర్తు చేశారు.

'1950లో తూర్పు బెంగాల్‌లో హిందువులపై హింస విషయంలోనూ నెహ్రూ పిరికితనం ప్రదర్శించారు. టిబెట్‌ను చైనా ఆక్రమించినప్పుడు అభ్యంతరం వ్యక్తం చేయకుండా దురాక్రమణ దారుతో కరచాలనం చేసి, పంచశీలమంత్రం జపించారు. శ్రీలంకలో భారతీయులను అణచివేస్తున్నా నెహ్రూ కలగజేసు కోలేదు. బర్మా ప్రభుత్వం అక్కడి భారతీయ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో పాటు, మనకు రావలసిన అప్పులను తిరిగి చెల్లించకపోయినా నెహ్రూ సమర్థించుకున్నారు. 'పోర్చుగీసు గోవాలో సత్యాగ్రహులపై కాల్పులు, జాతీయ పతాకానికి అవమానం, సత్యాగ్రహులను జైలుపాలు చేసినా నెహ్రూ చేతగాని ప్రేక్షకునిగా వ్యవహరించారు. ఆయన హిందుత్వ మంటే భయంతో ఎర్రగుడ్డను చూసి ఎద్దు బెదిరినట్లు చిందులేస్తారు' అనే దేవీప్రసాద్ ఘోష్ విమర్శల జడిని 'జాగృతి' (దేశానికి అనర్థం తెస్తోంది పండిత నెహ్రూ విధానాలే/4.5.1956) స్పష్టంగా ప్రచురించింది.

జవాహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ కాంగ్రెస్‌లో అగ్రనాయకులు, పార్టీ అధ్యక్షులుగా పని చేసినవారే. కానీ విధానాల్లో వైరుధ్యాలు. వారిద్దరి మధ్య మొదటి నుంచీ ఈ దూరం కొనసాగుతూ వచ్చింది. హరిపుర, త్రిపుర కాంగ్రెస్ మహాసభల్లో అధ్యక్షునిగా ఉన్న బోస్‌కు వ్యతిరేకంగా నెహ్రూ కమ్యూనిస్టులతో చేతులు కలిపారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించి భారత్‌కు స్వాతంత్ర్యం సంపాదించడం సుభాష్ ఏకైక లక్ష్యం. ఈ దిశగా అంతర్జాతీయ పరిణామాలను విశ్లేషించే వారు. 1939లో 'ఇంగ్లీష్‌వారి కష్టం భారత్‌కు అవకాశం' అనే నినాదాన్ని ఇచ్చారు. భారత్ నుంచి బ్రిటన్ వైదొలగడానికి ఆరు నెలల గడువు ఇవ్వాలని, అన్ని సాధనాలను ఉపయోగించి స్వాతంత్ర్యాన్ని సంపాదించేందుకు కాంగ్రెస్ పూనుకోవాలని బోస్ వాంఛించారు.

నెహ్రూ బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో సంఘర్షణలో రష్యా ప్రయోజనాలకు సవతి బిడ్డలా వ్యవహరించారు. బ్రిటన్ కమ్యూనిస్టులు నాటి ప్రధాని ఛాంబర్లేన్‌కు వ్యతిరేకంగా భారత్‌లో నెహ్రూ చేసే ప్రచారాన్ని అంతర్జాతీయ కమ్యూనిజం



క్రాంతి దేవ్ మిత్ర
సీనియర్ జర్నలిస్ట్



అవసరాలకు సమర్థనగా భావించేవారు. సుభాష్‌ను నాజీ సానుభూతిపరుడని నెహ్రూ అవమానించే వారు. నెహ్రూ వెన్నెముకలేని ఊకదంపుడు ఉపన్యాసకునిగా సుభాష్ భావించేవారని తెలుస్తోంది. రష్యాను సమర్థించడం అంటే 'స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని రక్షించడం' అని నెహ్రూ భావించడాన్ని ఆయన జీర్ణించు కోలేకపోయారు. జర్మనీలో హిట్లర్ నాజీ పాలనకన్నా రష్యాలోని స్టాలిన్ నియంతృత్వం ఎన్నోరెట్లు చెడ్డదని సుభాష్ భావించేవారు.

నెహ్రూ 'వందేమాతరమ్'ను ద్వేషిస్తూ వచ్చారు. అది సంస్కృత భాషలో ఉండటం, ముస్లింలు వ్యతిరేకించడం ఒక కారణం కాగా, 'వందేమాతరం' బదులు, నేతాజీ నినాదం 'జైహింద్' ఉండాలని తెలివిగా వాదించడాన్ని 'జాగృతి' ' 'నెహ్రూయిజపు నిజస్వరూపం' శీర్షికన ధారావాహిక వ్యాసాలను ప్రచురించింది. వాటిలో 'ఏకాకి' పేరుతో వచ్చిన 9వ భాగం (6.10.1961) ఆసక్తి కరంగా సాగుతుంది. విధానపరంగా 'ఉప్పు-నిప్పు'ఆ ఉండే నెహ్రూ 'జైహింద్' నినాదాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించడం వెనుక ఆయన అవకాశవాదం ఒకటని విమర్శలు ఉన్నాయి.

రెండో ప్రపంచ యుద్ధకాలంలో సుభాష్ చంద్రబోస్ తీరును తప్పుపట్టిన నెహ్రూ, ఆ యుద్ధం తర్వాత సుభాష్ 'నేతాజీ'గా మార్మోగడంతో ఆయన ప్రతిష్ఠను సొమ్ము చేసుకోవాలనుకున్నారట. అలా ఆజాద్ హింద్ ఫౌజ్‌ను సమర్థించడంతోపాటు ప్రదర్శనలు జరపడంలోనూ మొదటి స్థానంలో నిలిచారట. కమ్యూనిస్టులు కూడా ఇదే తరహా

With best compliments from :

Kreem Resources

4-46-11/2, G.K.Mansion, Peddawaltair jn,
Visakhapatnam - 530017
Phone : 0891-2511658
kreemresources@gmail.com



ద్వంద్వ నీతిని పాటించడం గమనార్హం.

నెహ్రూ విధానాలపై ఎన్నో నిశితమైన విమర్శలు వస్తున్న నేపథ్యంలో, ఆయన ప్రధాని పదవి నుంచి వైదొలగి కాంగ్రెస్‌ను సరిదిద్దుకోవాలని, ప్రజాస్వామ్య వీరునిగా ప్రజలకు సారథ్యం వహించాలని 'జాగృతి' ఎన్నో సూచనలు చేసింది.

విధానాలు ఎలా ఉన్నా, దేశ రాజకీయాల్లో నాలుగు దశాబ్దాల కాలం దేదీప్యమానంగా వెలిగిన దురంధరుడు జవార్‌లాల్ నెహ్రూ అస్తమయం (మే 27,1964) దేశ ప్రజలను శోకసముద్రంలో ముంచేసింది. 'జాగృతి' 'నెహ్రూ అస్తమయం' ప్రత్యేకానుబంధాన్ని వెలువరించింది. ఆయన జీవితంలోని ముఖ్య ఘట్టాలను 'జాగృతి' గుర్తు చేసింది. 'స్వతంత్ర భారతదేశంలో గాంధీ, పటేల్ మరణాల తర్వాత అత్యంత విషాదాన్ని కలిగించిన వార్త ఇదే'నని శ్రద్ధాంజలి ఘటిస్తూ సంపాదకీయం రాసింది. 'నెహ్రూ తుది క్షణం దాకా నిరంతరం దేశం కోసమే పని చేశారు. వయసు మీద పడ్డా.. యవ్వనం, ఆరోగ్యం చెడకుండా రోజుకు 14 గంటలపాటు నిర్విరామంగా పనిచేస్తూ యువకులు సైతం సిగ్గుపడేలా చేశారు. ఆయన ఔన్నత్యం, ఖ్యాతి ఆయన ఆత్మతోపాటు నిలిచిపోతాయి' అని సంపాదకీయంలో శ్రద్ధాంజలి ఘటించింది.

నెహ్రూ అస్తమయంపై గురూజీ ప్రగాఢ సంతాపం తెలియ జేశారు... 'మనకు గౌరవనీయులు, ప్రేమాస్పదులైన ప్రధానమంత్రి జవాహర్‌లాల్ నెహ్రూ అకాలమృత్యువు పొందడం దురదృష్టకం. పదిహేనేళ్లుగా ఆయన దేశాన్ని నడిపించడంలో ఎంతో శ్రమించారు. ప్రపంచ శాంతి, సామరస్యాల కోసం నిర్విరామంగా కృషి చేసిన మహా వ్యక్తిత్వం అస్తమించడం దేశాన్ని దుఃఖచ్ఛాయలో ముంచేసింది. నా తరపున, రాష్ట్రీయ స్వయంసేవక సంఘం తరపున ఆ మహితాత్ముని స్మృతికి గౌరవపూర్వకమైన శ్రద్ధాంజలిని ఘటిస్తున్నాను..' అని అహ్మదాబాద్ నుంచి రాసిన లేఖలో పేర్కొన్నారు. నెహ్రూ మృతికి సంతాప పూర్వకంగా దేశ వ్యాప్తంగా సంఘ శిక్షావర్గలను, బహిరంగ సమారోహ ఉత్సవాలను నిలిపివేయాలని గురూజీ ఆదేశించారు. ప్రయాణ సౌకర్యాలు అందుబాటులో లేక దివంగత నేతను అంతిమ దర్శనం చేసుకోలేకపోయారు. 'భారత పౌరులమైన మనమంతా దేశగౌరవాన్ని పెంచేందుకు, ఆయన (నెహ్రూ) కీర్తిప్రతిష్టలను కాపాడేందుకు కృషి చేద్దాం. కరుణాసముద్రుడు, శక్తివంతుడైన భగవంతుడు మనకు మార్గం చూపాలి/అంటూ గురూజీ రాష్ట్రపతి డా.రాధాకృష్ణన్, తాత్కాలిక ప్రధాని నందా, నెహ్రూ తనయ ఇందిరాగాంధీకి గురూజీ సంతాప సందేశాలను పంపించారు. కాగా నెహ్రూతో సమావేశం కోసం గురూజీ అంతకు కొన్నాళ్ల ముందు (ఏప్రిల్‌లో) ఎంతో ప్రయత్నించినా పనుల ఒత్తిడి కారణంగా వీలుకాలేదు.

దేశప్రజలంతా సమైక్యంగా నిలవాల్సిన తరుణం ఇదంటూ పండిత దీనదయాళ్ ఉపాధ్యాయతో పాటు, రాజాజీ, లింగయ్య చౌదరి, జూపూడి యజ్ఞ నారాయణ తదితరుల సంతాప సందేశాలను 'జాగృతి' ప్రచురించింది. 'మన ప్రియతమ నాయకుడు జవాహర్‌లాల్ నెహ్రూ ఆకస్మిక మరణం మన మాతృ దేశానికి తీరని లోటు కలిగించింది. వారి ఆత్మకు శాశ్వత శాంతి కలగాలి. ఈ దుఃఖ సమయంలో అస్తమించిన ఆ నాయకుని నిస్వార్థ సేవను ఆదర్శంగా తీసుకోవాలి' అని కోరుతూ ఆంధ్ర రా.స్వ.సంఘ కార్యవాహ చిలుకూరి సుబ్రహ్మణ్య శాస్త్రి రాష్ట్రపతికి, ఇందిరాగాంధీలకు సంతాపం ('జాగృతి'/ 8-6.1964) తెలిపారు.

అల్పకాల పాలనలో అనల్ప విఖ్యాతుడు శాస్త్రీజీ

ప్రధానిగా నెహ్రూ తర్వాత ఎవరు?.. ఆ రోజుల్లో ఇది పెద్ద ప్రశ్న. తొలి ప్రధానమంత్రిగా జవాహర్‌లాల్ నెహ్రూ అంతా తానై వ్యవహరిస్తూ వచ్చారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ తర్వాత ఉప ప్రధాని పదవిని ఎవరికీ ఇవ్వలేదు. ఇంత పెద్ద దేశానికి ప్రత్యేకంగా విదేశాంగమంత్రిని కూడా నియమించలేదు. నెహ్రూ తప్ప ఇంకెవరూ ఈ దేశానికి నాయకుడు లేరని అనుకునేవారు. గాంధీజీ నెహ్రూని తన వారసుడిగా నియమించినట్లు ఒక ప్రచారం ఉండేది. అలాగే నెహ్రూ కూడా తన



వారసుడిని ప్రకటించాలనే అభిప్రాయం వ్యాప్తిలో ఉన్నా ఆయన ఆ పని చేయలేదు. నెహ్రూ తర్వాత ఎవరు అనే ప్రశ్న వచ్చినప్పుడు, 'నేను అంత త్వరగా పోను..ఎవరిపేరైనా చెబితే వారి పట్ల అసూయ వస్తుందని.. ఎవరో ఒకరు వస్తారులే.. అంటూ చర్చను తప్పించేవారు. ఉప ప్రధానిగా కూడా ఎవరికీ నియమించలేదు. ఆయన మే 27,1964 కన్ను మూయడంతో ఆయన ఆయన మంత్రివర్గంలోని (హోం) గుల్జారీలాల్ నందా తాత్కాలిక ప్రధాన మంత్రిగా నియమితులయ్యారు.

తదుపరి ప్రధానమంత్రి అభ్యర్థిపై చర్చ మొదలైంది. కేంద్రమంత్రి వర్గంలోని మొరార్జీ దేశాయి, జగ్జీవన్‌రామ్‌లకు సుదీర్ఘ అనుభవం ఉంది. కానీ అత్యధికులు లాల్ బహదూర్ శాస్త్రివైపు మొగ్గు చూపుతున్నట్లు సంకేతాలు కనిపించాయి. నెహ్రూ ఉన్నప్పుడు ఆయన అభిమతం కూడా ఇదే అని చెబుతారు. కొత్త ప్రధాని ఎంపిక బాధ్యతను తీసుకున్న కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్‌నాడార్ మూడు రోజుల పాటు గంటకు 30 మంది నాయకుల అభిప్రాయాలు సేకరించారు. మితభాషి అయిన ఆయన, నేరుగా మొరార్జీ దేశాయి ఇంటికి వెళ్లి 'లాల్ బహదూర్ శాస్త్రి' అని మాత్రమే చెప్పారు. ఏకాభిప్రాయానికి అనుగుణంగా ప్రవర్తిస్తానని అప్పటికే హామీ ఇచ్చిన మురార్జీదేశాయ్ వెంటనే అంగీకరించారు. జూన్ 2,1964న కామరాజ్ నాడార్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం కాగా, లాల్‌బహదూర్ శాస్త్రి పేరును తాత్కాలిక ప్రధాని నందా ప్రతిపాదించారు. మొరార్జీ బలపరిచారు. కొద్ది నిమిషాల తర్వాత శాస్త్రీజీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అలా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌కు నూతన ప్రధాని 15 నిమిషాల్లో ఎన్నికయ్యారు. ఇందుకు కృషి చేసిన కామరాజ్, మొరార్జీ, నందాలకు ప్రశంసలు లభించాయి. 'నూతన ప్రధానికి శుభాకాంక్షలు' అంటూ 'జాగృతి' (8.6.1964) లాల్ బహదూర్ శాస్త్రి చిత్రంతో కథనాన్ని మొదటి పేజీలో ప్రచురించింది.

శాస్త్రి ప్రధాన మంత్రిగా ఎన్నిక కావడం దేశానికి ఒక నూతన క్రమపరిణామంగా కనిపించింది. శాస్త్రీజీ అనుభవం, చాకచక్యం, సమన్వయం ఇప్పుడు దేశానికి ఉపయోగపడాలి. రాజాజీ అన్నట్లుగా ఎవరిని ప్రధానిని చేస్తుందనేది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అంశమే అయినా, ప్రధాన మంత్రిత్వం ప్రజలందరికీ సంబంధించిన విషయం. '1947లో మాదిరిగా అన్య పక్షాల మహానీయులను

స్వాగతించడం శాస్త్రీజీకి సాధ్యం కాకపోయినా, వివిధ పక్షాల విజ్ఞతను, విధానాలను సమన్వయ పరచుకోవడం అసాధ్యమేమీ కాదు' అని జనసంఘ్ అధ్యక్షుడు దేవీప్రసాద్ ఘోష్ వ్యాఖ్యానించారు.

మంత్రివర్గ కూర్పు శాస్త్రీకి అగ్నిపరీక్షగా, సవాలుగా మారింది. అప్పటికే విదేశాంగ మంత్రి లేరు. ఎవరిని తీసుకోవాలి, ఏ శాఖను అప్పగించాలనే దానిపై తర్జనభర్జన పడుతున్నారు. నెహ్రూ మీద విశ్వాసం చూపేందుకు ఇందిరాగాంధీకి ఇద్దామనో, లేక ఫలానా వారిని సంతృప్తి పరిచేందుకు ఇవ్వాలనే ప్రవృత్తికి పూర్తిగా స్వస్తి పలకాలి.

ఇప్పటిదాకా విదేశాంగ మంత్రి లేరు. భారతజాతి భవిష్యత్తును తీర్చిదిద్దగలిగే విద్యాశాఖ దెబ్బతింది. భారత జాతీయ, సాంస్కృతిక, విద్యా సంప్రదాయాల్లో నిష్ణాతులు, ఆధునిక భావసంపర్కం కలవారు, భౌతిక ఆధ్యాత్మిక వికాసంలో విశ్వాసం ఉన్నవారికి మాత్రమే ఈ శాఖను అప్పగించాలి. అవసరమైతే కాశీ విద్యాపీఠ పండితుడైన శాస్త్రీజీ కొంతకాలం ఈ శాఖను నిర్వహించాలి. లాల్ బహదూర్ శాస్త్రిమీద దేశం పెట్టుకున్న ఆశలు, ఆకాంక్షలను 'జాగృతి' రాసిన సంపాదకీయం (నూతనాధ్యాయం/8-6-1964)లో ప్రతిబింబించింది. ప్రధానమంత్రిగా ఆయన చేయాల్సిన తక్షణ పనులపై దిశానిర్దేశం చేసింది.

దేశ విభజన మిగిల్చిన వివాదాల్లో 'రాన్ ఆఫ్ కచ్' కూడా ఒకటి. రెండు దేశాల మధ్య ఉన్న ఈ సమస్యను అంతర్జాతీయ ట్రిబ్యునల్‌కు నివేదించాలనే పాకిస్తాన్ డిమాండ్‌కు ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి తలొగ్గడాన్ని జనసంఘం, ఎన్ఎస్పీ, పీఎస్పీ పార్టీలు వ్యతిరేకించాయి. కచ్ విషయంలో సంప్రదింపుల ద్వారా శాంతియుత పరిష్కారం పేరుతో పెద్దమనిషి తరహాలో కనిపించాలనే తాపత్రయం ఉందనే విమర్శలు వచ్చాయి. రాన్ ఆఫ్ కచ్ ప్రాంతంలో పాకిస్తాన్ రెచ్చగొట్టే ధోరణితో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఇరుదేశాల మధ్య వివాద పరిష్కారానికి బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ 1965 జూన్‌లో ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేశారు. దాని తీర్పు ప్రకారం పాకిస్తాన్‌కు 900 చ.కి.మీ. దక్కగా, ఆ దేశం 9,100 చ.కి.మీ. తన భాగంగా పేర్కొంది. దీనిపై యావద్దేశం భగ్గుమన్న అంశంపై 'జాగృతి' న్యూఢిల్లీలేఖ శీర్షికన (సంతుష్టీకరణ విధానంలో నెహ్రూగారిని తలదన్నిన శాస్త్రి ప్రభుత్వం/12.7.1965) ఆసక్తిని కలిగించే వ్యాసంతో పాటు మరికొన్ని వార్తా కథనాలు ప్రచురితమయ్యాయి.

కచ్ ఒప్పందాన్ని రద్దు చేయాలనే డిమాండ్‌తో జనసంఘం నిర్వహించిన మహాప్రదర్శన (ఆగస్టు 16,1965) కుంభమేళాను తలపించింది. దేశం నలుమూలల నుంచి ఐదు లక్షలమంది తరలి వచ్చారు. జనసంఘ అధ్యక్షుడు బచ్‌రాజ్ వ్యాస్ నేతృత్వంలో ఎర్రకోట నుంచి ఉదయం 10.45కు ప్రారంభమైన ర్యాలీ మధ్యాహ్నం 1.32కి పార్లమెంటుకు చేరుకుంది. జనసంఘ సభ్యులు మొదటిసారిగా లోక్‌సభకు కాషాయ వస్త్రధారణతో వచ్చారు. ఈ భారీ ప్రదర్శనను 'జాగృతి' కళ్లకు కట్టినట్లు (మీ వెనుక యావద్దేశమూ ఉంది/30.8.1965) వార్తా కథనంతో విశేషాలను పొందు పరిచింది.



అత్యాశతో, కలసిరాని పాకిస్తాన్ లాంటి దేశాలతో సైతం శాంతి సామరస్యాలతో పని చేయాలని శాస్త్రీజీ వాంఛించారు. అదే ఆయనను తాష్కెంట్ తీసుకెళ్లింది. పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ ప్రకటించిన తరువాత, ఆ దేశ ప్రధాని అయుబ్ ఖాన్ జనవరి 10, 1966న తాష్కెంట్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు. కాల్పుల విరమణ ఒప్పందంపై సంతకాలు జరిగిన కొద్ది గంటల్లోనే శాస్త్రీజీ శాశ్వతంగా ఈలోకాన్ని విడిచిపోయారు. గుండెపోటుతో కన్ను మూశారని సోవియట్ ప్రభుత్వం ప్రకటిం చినా, విషప్రయోగం జరిగిందనే అను మానాలు వ్యక్తమయ్యాయి

'ప్రభుత్వం ప్రజాభీష్టానికి తలొగ్గి కచ్ ఒప్పందాన్ని రద్దు చేసి తీరాలి. స్వీయ ప్రతిష్టను అడ్డువేయడంగాని, అనవసరపు గొడవలు చేయడం గాని ఎంత మాత్రం తగదు. ఇది జనసంఘపు ఆఖరి అడుగు మాత్రం కాదు. జాతీయ ప్రజాస్వామ్య మార్గాన వేయాల్సిన అడుగులన్నీ వేసి, తీసు కోవాల్సిన చర్యలన్నీ తీసుకొని ఒడంబడికను నిరోధించడానికి జనసంఘం కృతనిశ్చయంతో ఉంది' అని బచ్‌రాజ్ వ్యాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

'ఇది అన్నార్తుల ప్రదర్శన కాదు.. కాలే కడుపులతో అయినా దేశ రక్షణకోసం సర్వం అర్పించడానికి సిద్ధపడిన దేశ భక్తుల ప్రదర్శన ఇది. దేశాన్ని రక్షించండి లేదా గద్దెదిగి అవతలకు వెళ్లండి' అంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు జనసంఘ ప్రధాన కార్యదర్శి దీనదయాళ్ ఉపాధ్యాయ అన్నారు.

ఢిల్లీ చలో అంటూ దేశం నలుమూలలనుంచి వచ్చిన భారత జనత పార్లమెంటు ముందు జరిపిన జాగరణోద్ఘాటన ప్రభావం వారంలోపే కనిపించింది. భారత సేనలు కశ్మీర్‌లోని కృత్రిమ యుద్ధ విరమణ రేఖను దాటేసి పాక్ దుండగుల కీలక స్థావరాలను చేజిక్కించుకున్నాయి. పార్లమెంటులో ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాసతీర్మానాన్ని ఎంతోమంది సభ్యులు సమర్థించారు. ఈ తీర్మానానికి ప్రభుత్వం సమాధానం ఇస్తూ.. 'మన సేనలు ముందుకు వెళ్లాయి' అని ప్రకటించింది..

అవిశ్వాసం, మహాప్రదర్శన ద్వారా దేశభక్తులు కోరింది కూడా ఇదే.. ఈ పని ఎప్పుడో జరగాల్సింది. 18 ఏళ్లుగా శుష్క రాజకీయాలు దేశానికి రక్షణ కల్పించలేదు. ప్రభుత్వాన్ని ఒప్పించడమే పెద్ద సమస్య అయిపోయింది. కచ్ అయినా, కశ్మీర్ అయినా దేశ భక్తులు ఏ పేరుతో పిలుపునిచ్చినా పాకిస్తాన్‌తో ఎలా వ్యవహరించాలి అనేదే ప్రధాన సమస్య. పాకిస్తాన్ సరిహద్దుల్లోనే వారికి గట్టి జవాబు ఇవ్వాలి.

కశ్మీర్‌లో మన విజృంభణను పసిగట్టిన రష్యా శాంతి ప్రభోదాలు చేస్తూ, తాము మధ్యవర్తిత్వం వహిస్తామంటూ ఢిల్లీకి లేఖలు వచ్చాయి. ఇదంతా భారత శ్రేయస్సు కోసం అని చెప్పుకొచ్చారు రష్యన్ డిప్లొమేట్లు.. భారత్ పక్షంలో న్యాయం ఉందని మనం బ్రిటన్‌కే కాకుండా యావత్ప్రపంచానికీ స్పష్టం చేయగలగాలి.

'1947కు ముందు కశ్మీర్‌కు బయటి శక్తులతో తప్ప ఆంతరంగిక శక్తులతో ప్రమాదం లేదు. కానీ ఈ 18 ఏళ్ల తర్వాత ఆంతరంగిక దుష్టశక్తులు తిష్ట వేసుకున్నాయి. సైనికశక్తితో పాక్‌దళాలను తరిమేయడంతో పాటు కశ్మీర్ పరిస్థితిని ఢిల్లీ చేతికిందికి తెచ్చుకోవాలి. కశ్మీర్ ప్రత్యేక రాజ్యాంగాన్ని రద్దుచేసి భారత రాజ్యాంగాన్ని సూటిగా వర్తింపజేయాలి. మన విదేశాంగనీతికి పదును పెట్టాలి. ఈ పని కాంగ్రెస్ ఒక్కరితో కాదు, దేశభక్తులందరినీ కలుపుకొని పనిచేయాలి. దేశ రక్షణ కోసం తీసుకునే ప్రతిచర్యను సమర్థించే మహాజాతి సదా అండగా ఉంటుంది'.ఆగస్టు 30, 1965 నాటి 'జాగృతి' సంపాదకీయం (ఆగే చలో) ప్రభుత్వానికి కర్తవ్యబోధ చేయడమే కాదు. ఆనాటి దేశ ప్రజల హృదయ స్పందనను స్పష్టంగా చాటింది

స్వతంత్ర భారత చరిత్రలో 1965వ సంవత్సరానికి ఎంతో ప్రాధాన్యం ఉంది. కశ్మీర్, లడఖ్, నేఫా, కచ్‌లలో పరాజయ పరాభవాలు

Elite Vistas



May The Festival Of
Lights, Fulfill Your
Life With The Glow Of Happiness
& The Sparkle Of Joy

HAPPY
Diwali



Regards,
B.L. NARASA REDDY

HMDA & RERA APPROVED PREMIUM VILLA PLOTS

Nandipalli, Maheshwaram Mandal | 1 km away from Pedda Golconda ORR Exit 15

Ph : 7995522888, 040-23744999 | E-mail : info@trendsetproperties.com | www.elitevistas.net

పొందిన భారత్ ఈ ఏడాది పాకిస్తాన్‌ను ఎదురు దెబ్బ కొట్టి వారి భూభాగంపై జెండా ఎగురేసింది . ఆ ఏడాదే కనిపించిన మరో శుభపరిణామం జాతీయవాదశక్తుల ప్రగతి. జాతీయవాద పక్షాల్లో ప్రముఖస్థానం పొందిన జనసంఘం ప్రధాన ప్రతిపక్షం స్థాయిని చేరుకుంది. హిందుత్వం, హిందూ శక్తులు బలపడటం విశేషం. మూడు పీఠాల శంకరాచార్యులు రాష్ట్రపతిని కలిసి గోహత్యను నిషేధించాలని కోరారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం పేరు నుంచి 'హిందూ' అనే పదాన్ని తొలగించాలనే కుటిల యత్నం భగ్నమైంది.

యుద్ధసమయంలో రా.స్వ.సంఘ నాయకులు గురూజీ చేసిన ప్రసంగాలు, ప్రభుత్వానికి, ప్రజలకు ఇచ్చిన మార్గదర్శనం వారిని అగ్రశ్రేణి జాతీయ నాయకులుగా ప్రజల ముందుంచాయి. యుద్ధంలో విజయాన్ని పార్టీ ప్రయోజనాలకు వాడుకునేందుకు ఎన్నికలను వెంటనే జరిపించాలని కాంగ్రెస్ నాయకులు ఆలోచిస్తున్న సమయంలో గురూజీ, యుద్ధం కారణంగా నిరాశ్రయులైన జమ్మూ ప్రజల సహాయార్థం సహాయనమితి ఏర్పాటులో నిమగ్నమయ్యారు. యుద్ధసమయంలో దేశ ప్రజలంతా జవాన్లకు అండగా నిలిచారు. దేశ రక్షణ బాధ్యత తమదని గుర్తించారు. ఈ యుద్ధంలో భారత్ విజయం సాధించిన నేపథ్యంలో 'జాగృతి' సంపాదకీయం ('కొత్తమలుపు/1.1.1966) వెలువరించింది.



శాస్త్రి ప్రధాని పదవిలో ఉన్నది కేవలం 20 మాసాలే. అయినా ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారు. నెహ్రూ తరువాత ఆ శూన్యాన్ని పూరించగలవారు లేరని, దేశంలో అరాచకం చోటు చేసుకుంటుంని, అనేక క్లిష్ట సమస్యలు అపరిష్కృతంగా ఉండిపోతాయన్న నిరాశావాదపు జోస్యాలు, అనుమానాలు తప్పని నిరూపిత మయ్యాయి. తన సామర్థ్యం, లౌక్యం, చాకచక్యం, నిజాయితీ, శీలం ద్వారా తనకంటూ ఒక ప్రత్యేక స్థాయిని ఏర్పరచుకున్నారు శాస్త్రీజీ. చైనా దురాక్రమణ ద్వారా జారిన గౌరవం, పాకిస్తాన్‌పై విజయం ద్వారా తిరిగి లభించింది. దేశప్రతిష్టతో పాటు శాస్త్రీజీ ఖ్యాతి కూడా పెరిగింది.

అత్యాశతో, కలసిరాని పాకిస్తాన్ లాంటి దేశాలతో సైతం శాంతి సామరస్యాలతో పని చేయాలని శాస్త్రీజీ వాంఛించారు. అదే ఆయనను తాష్కెంట్ తీసుకెళ్లింది. పాకిస్తాన్‌తో కాల్పుల విరమణ ప్రకటించిన తరువాత, ఆ దేశ ప్రధాని అయుబ్ ఖాన్ జనవరి 10, 1966న తాష్కెంట్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు. కాల్పుల విరమణ ఒప్పందంపై సంతకాలు జరిగిన కొద్ది గంటల్లోనే శాస్త్రీజీ శాశ్వతంగా ఈ లోకాన్ని విడిచిపోయారు. గుండెపోటుతో కన్నుమూశారని సోవియట్ ప్రభుత్వం ప్రకటించినా, విషప్రయోగం జరిగిందనే అనుమానాలు వ్యక్తమయ్యాయి.

సౌమ్య సాత్విక ప్రవృత్తి గల శాస్త్రీజీలో మన సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేవి. విదేశాల్లో కూడా శాకాహార నియమాన్ని పాటించే వారు. భారతీయ వేషధారణలోనే కనిపించేవారు.

లాల్ బహదూర్ శాస్త్రి మరణంపై రా.స్వ. సంఘ సర్‌సంఘచాలక్ పూజ్య గురూజీ సంతాపం వ్యక్తం చేస్తూ ,శాస్త్రీజీ ప్రధానిగా బాధ్యత స్వీకరించిన తర్వాత మొదటిసారి కలుసుకున్నప్పుడు ఆయనలోని సరళత, స్నిగ్ధత, అణకువ, చిత్తశుద్ధి తనను ఎంతో ఆకట్టుకున్నాయని గురూజీ స్మరించుకున్నారు. (సంపాదకీయం/ 17.1.1966). అస్సాంలో పర్యటనను రద్దు చేసుకొని అంతిమ దర్శనం చేసుకున్నారు.



'నియంతృత్వ' నీడన ఇందిర పాలన?

ఇందిరా గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారా? ఆమె ఆ పదవిని ఆమె నిర్వహించగలరా? ఇది 61 ఏళ్ల కిందటి మాట.. ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ వారసురాలిగా ఇందిర వస్తున్నారనే వార్తలు 1962లోనే వినిపించేవి. ఈ అంశం మీద 'జాగృతి' ఆనక్తికమైన కథనం (ప్రధాన మంత్రిణి కోబోతోందా?/10.8.1962) రాసింది. 'కాంగ్రెస్ అధ్యక్ష పదవి నిర్వహించలేని ఇందిరాజీ భారత ప్రధానమంత్రి పదవిని నిర్వహించగలుగుతుందా?' అనీ వ్యాఖ్యానించింది.

'పండిత నెహ్రూ తర్వాత ఎవరు?' అనే ప్రశ్న వేసిన వారిని గేలిచేసి తప్పించుకునేవారాయన. కానీ ఈ ప్రశ్నకు ప్రేరణ ఆయనే.. ఇందులో కమ్యూనిస్టుల ఎత్తుగడలు, వ్యూహాలు కూడా ఉన్నాయి. భారత్‌ను కమ్యూనిస్టు రాజ్యంగా మార్చాలనే ఉద్దేశం గల వారికి... యోగ్యుడు, సమర్థుడైన వ్యక్తి నెహ్రూకు వారసుడు కావడం ఇష్టం లేదు. మొరార్జీ దేశాయి లాంటి తీవ్ర దక్షిణ పక్షీయుడు ప్రధానమంత్రి కావడాన్ని వారు ఎన్నటికి అంగీకరించలేరు. కాంగ్రెస్‌ను ఏకంగా ఉంచే సామర్థ్యం లేని వ్యక్తి ప్రధాని పదవిని చేపట్టడమే వారికి కావల్సింది.

నెహ్రూకు కూతురు ఇందిర భవిష్యత్తుపై ఆందోళన ఉండేది. సర్దార్ పటేల్, జిన్నా మరణం తర్వాత వారి కుమార్తెలు మణిబెన్ పటేల్, ఫతేమాలకు పట్టిన రాజకీయ దుర్గతిని నెహ్రూ స్వయంగా చూశారు, కాబట్టి ఆయనకు కుమార్తెపై గల మమకారం ఆమె భవిష్యత్తు గురించి ఆలోచింప జేసింది. అందుకే ఆమె రాజకీయ జీవితాన్ని సురక్షితం చేసేందుకు పూనుకున్నారు. అందుకు కమ్యూనిస్టులతో పాటు వామపక్షీయులైన కాంగ్రెస్ వాదుల నుండి సంపూర్ణ సహకారం లభించింది.

ఇందిర ప్రాముఖ్యత పెంచాలంటే మొరార్జీ ప్రభావం తగ్గాలి. అందుకే కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి ఉపనాయకపదవికి మొరార్జీని కాదని జగ్జీవన్‌రామ్ పేరును ప్రతిపాదించారు. ఆ తర్వాత ఆ పదవికి విశేష ప్రాధాన్యం లేదని ఎన్నిక నిలిపేశారు. కాంగ్రెస్ నియమావళిని సవరించి ఒక ఉపనాయకుని స్థానంలో ఇద్దరు ఉపనాయకులను ఎన్నుకునే నియమాన్ని తీసుకొచ్చారు. మరోవైపు మొరార్జీ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు 'లింక్ బ్లిట్జ్ అండ్ కంపెనీ' చేయాల్సినదంతా చేసింది. ఇందులో 'న్యూఏజ్', 'జనయుగ' వంటి కమ్యూనిస్టు పత్రికలు తమ వంతు పాత్రను పోషించాయి.

ఇక, సాధారణ ఎన్నికల్లో టికెట్లు ఇవ్వడంలో ఇందిరకు ప్రముఖ పాత్ర ఇవ్వడంతో ఆశావహులు ఆమెను ప్రసన్నం చేసుకోవడం 'అత్యవసర'మైంది. నెహ్రూ రాజకీయ వారసురాలిగా సన్నిహిత వర్గాలు ఇందిరాగాంధీ పేరును సూచించడం ప్రారంభమైంది. వామపక్షీయులు కాంగ్రెస్‌లోని తమ నాయకుడు మేనన్ పేరును సూచించడం కష్టమని భావించి తాము ఇందిర ప్రచారం మొదలు పెట్టారు. ప్రధానిగా నెహ్రూ పని భారం తగ్గించేందుకు ఆమెను మంత్రివర్గంలోకి తీసుకోవాలని విజ్ఞప్తులూ మొదలయ్యాయి. ఏ శాఖ ఇవ్వకుండా అన్ని శాఖలపై అజమాయిషీ చేసే అవకాశం కల్పించాలని భావించారు. అలా ఆమె 1967 ఎన్నికలకు ముందే ప్రధానమంత్రి కావడానికి మార్గం సుగమం చేసే ప్రయత్నం జరిగింది. దీనిపై 'జాగృతి' ప్రత్యేక విలేఖరి ఆసక్తికరమైన ఈ కథనాన్ని అందించారు.

లాల్ బహదూర్ శాస్త్రి ఆకస్మిక మరణం తర్వాత ఇందిరా గాంధీ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేతగా మంచి మెజారిటీతో ఎన్నికయ్యారు. నెహ్రూ వారసుడిగా ప్రధాని పదవికి విఫలయత్నం చేసిన

RELIANCE AUTOMATION

Relaince Automation Solutions offers high performance RAS brand Coating, Drying & Material Handling Solutions

Coating Solutions



12T60/6060 3560 1560 1060 MANUAL



Online Drying Solutions

FOR VEGETABLE SEEDS FOR FIELD CROPS



Handling Solutions

CLEATED CONVEYOR BUCKET ELEVATOR POUCH PRINTING CONVEYOR

Treater Capacities :
- RAS - 12T60-12TPH
- RAS - 6060-6TPH
- RAS - 3560-4TPH
- RAS - 1560-2TPH
- RAS - 6060-1TPH

We Also Offer :
- Lab Coating Machine
- Powder Feeders for Treatment
- Automatic END of the Line Packaging Systems
- Special Purpose Equipment
- GI Bins

For Further Details Contact us at

RELIANCE AUTOMATION SOLUTIONS
Plot No. 14-170/D, TSIIC Industrial Park, Behind SBH, Patancheru, Hyderabad - 502319, T.S. India
Ph: 08455-240356, Cell: +91 9346238469, +91 9348119121, Telefax: 08455-240357
e-mail: contact@relianceautomations.com, www.relianceautomations.com


మొరార్జీ దేశాయి ఈ పదవికి రహస్య ఓటింగ్ జరగాలని పట్టుబట్టారు. కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ నాడార్ గతంలో మాదిరిగానే ఏకగ్రీవం కోసం ప్రయత్నించారు. మరోవంక, రహస్య ఓటింగ్‌ను భగ్నం చేసేందుకు జరిపిన ఒత్తిళ్లకు సాక్ష్యాలు తన దగ్గర ఉన్నాయన్నారు మొరార్జీ. ఇందిరాగాంధీ కొత్త మంత్రివర్గం కాంగ్రెస్‌లోని అన్ని వర్గాలకు అసంతృప్తి కలించింది. క్యాబినెట్‌లో మొరార్జీ వర్గీయులకు స్థానం దక్కలేదు. సంజీవరెడ్డికి అప్రాధాన్యం శాఖ ఇచ్చారు.

తాను నెహ్రూ, శాస్త్రి విధానాలను అనుసరిస్తానని ఇందిరాగాంధీ ప్రధానిగా ఎన్నికైన తర్వాత అన్నారు. ప్రజలకు స్ఫూర్తి కలిగించని నెహ్రూ విధానాలనా? లేదా దేశ రక్షణలో జాతిని ఉత్తేజ పరిచిన శాస్త్రీజీని అనుసరిస్తారా?అనే వ్యాఖ్యానాలు వచ్చాయి. ఇందిరాగాంధీ ప్రధానమంత్రి పదవి చేపట్టిన నేపథ్యంలో ఆమె విజేతగా నిలవడానికి దారితీసిన పరిణామాలతో, ప్రధానిగా అనుసరించ వలసిన విధానాలను సూచిస్తూ, 'జాగృతి' ఆసక్తికర సంపాదకీయం (కొత్త ప్రధాని/26.1.1966) వెలువరించింది.

నెహ్రూ పేరుకు కాంగ్రెస్ వాదే కానీ కానీ ఆయనవి వామపక్ష భావాలు. ప్రధానిగా ఆయన హయాంలో పాలనా వ్యవహారాల్లో కమ్యూనిస్టుల ప్రభావం ఎక్కువగా ఉండేది. ఇందిర కూడా తన తండ్రిలానే తానూ వామపక్ష నేతగా భావించుకోసాగారు. ఆమె ప్రధాని పదవిని అలంకరించగానే పెత్తనానికి సిద్ధమైపోయారు కమ్యూనిస్టులు. ఈ విషయంలో మాస్కో (రష్యా), పీకింగ్ (చైనా) ముఠాలు ఏకమయ్యాయి. ఇందిర బలహీనతలను గమనించి కీలుబొమ్మగా ఆడించడం మొదలు పెట్టారు.

దేశరక్షణ చట్టం కింద అరెస్టయిన వారిని విడుదల చేయడం చాలా అరుదు కాగా, పీకింగ్ ముఠానంతటినీ విడుదల చేయాలని అత్యున్నత స్థాయిలో ఓ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆదేశాలను పంపారు.

'ఏప్రిల్ 10న చైనాతో సమాధాన దినోత్సవం జరపండి' అనే శీర్షికతో కరపత్రం విడుదలైంది. అందులోని ముఖ్యాంశాలు.. 'భారత చైనాలు ఆసియాలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన మహాదేశాలు. పంచశీల సూత్రాలను ప్రతిపాదించి కీర్తి పొందిన ఈ దేశాలు సామ్రాజ్యవాదులు దురాక్రమణ సాగిస్తున్న దేశాలకు హిమాలయ శిఖరాలు, గ్రేట్‌వాల్ ఆఫ్ చైనాలాగా సంరక్షణగా నిలవాలి. భారత్–చైనాల మధ్య వివాదాస్పదమైన



మొరార్జీ

56 వేల చదరపుమైళ్ల భూభాగంలో భారత స్వాధీనంలోని భూమి భారతదేశానిదిగానే ఉంటుంది. ఎవరి స్వాధీనంలో లేని భూభాగాన్ని భారత్‌కు ఇవ్వాలి. అలాగే చైనా స్వాధీనంలో ఉన్నది చైనాదిగానే అంగీకరించాలి.. ఈ లెక్కన వివాదాస్పద మైన 50 వేల చదరపు మైళ్ల భూభాగంలో నాలుగింట మూడొంతులు (37,500 చ.మీ.) భారత్‌కు, ఒక వంతు (12,500 చ.మీ.) చైనాకు చెందుతుంది. అక్సాయ్ చిన్ చైనాకు వదిలేసి దానికి బదులు మరో ప్రాంతాన్ని తీసుకోవాలి'

ఈ కథనం 'జాగృతి'(18.5.1966)లో వచ్చింది. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే చైనా దురాక్రమణ కారణంగా భూమి కోల్పోయింది భారత్. ఈ సమస్య పరిష్కారం కోసం ఎంతో కొంతభూమిని చైనాకు ఉదారంగా వదులుకోవాలని భారత కమ్యూనిస్టులు ఇందిర ప్రభుత్వం మీద వత్తిడి తెచ్చారు..

ఇందిర ప్రధానిగా కుదురుకోగానే సొంత పార్టీలోని అయిష్టులకు పొగపెట్టడం ప్రారంభించారు. వారిపై చోటా చోటా నాయకులను ఉసిగొల్పారు. ప్రధాని పదవి కోసం పోటీ పడిన మొరార్జీ దేశాయ్‌తో పాటు నిజలింగప్ప, చవాన్ తదితర నాయకులతో ఆమె వ్యవహరించిన తీరు దారుణంగా, అహంకారపూరితంగా ఉంది. మొరార్జీ కాంగ్రెస్ పార్టీకి ఎంతో విధేయత, క్రమశిక్షణతో పని చేశారు. ఉప ప్రధానిగా ప్రధాని ఇందిరకు అన్ని రకాలుగా చేయూతను అందించారు.

'ఆర్గనైజర్' పత్రికలో వచ్చిన వార్తా కథనాల ప్రకారం, ఇందిరాగాంధీ క్లిష్టమైన పార్టీ సమావేశాలను అనారోగ్యం అంటూ ఎగ్గొట్టేవారు. కొద్ది గంటల్లోనే పార్లమెంటుకు వెళ్లేవారు.. ఇలాంటివి సుచేతా కృపలానీకి చికాకు కలిగించాయి. 'ఇందిరా గాంధీ.. ఏమిటి నీ వ్యవహారం? పులితో పాటు వేటాడ్డం, లేడితో పాటు పారిపోవడం లాంటి ఆటలు కట్టిపెట్టు.. బిర్లాల వ్యవహారం బాగాలేదా? విచారణ జరిపించు.. మొరార్జీ అనవసరమా? అయితే తొలగించు. మీ మనోరథమేమిటి? నీ ప్రాతిపదిక ఏమిటి?' మొరార్జీతో అవలంబించిన ధోరణే కొనసాగితే నేనూ కాంగ్రెస్ నుంచే కాకుండా రాజకీయాల నుంచి విరమించుకోవడంపై ఆలోచించాల్సి రావచ్చు'అని ఆ తరువాత జరిగిన పార్టీ పార్టమెంటరీ పార్టీ సమావేశంలో నిలదీశారు. ఈ వివరాలు ఆర్గనైజర్ పత్రికలో వచ్చాయి. కాంగ్రెస్‌కు మకుటం లేని చక్రవర్తి లాంటి నెహ్రూను, 1962 చైనా దాడి ఘటన తర్వాత కృష్ణమీనన్ విషయంలో కూడా ఆర్గనైజర్ ఇలాగే నిగ్గ దీసింది..

ఆసక్తిని కలిగించే ఈ ముఖచిత్ర కథనం జాగృతి (సహచరులను బద్‌నాం చేసేందుకు ఇందిర ప్రయత్నాలు/ 24.3.1969) ప్రచురితమైంది. ఇందిరా గాంధీ అహంకార ధోరణికి అద్దం పట్టింది.

ఇదే సంచికలో మరో ఆసక్తికరమైన కథనం కనిపించింది. పెద్ద మనుషుల ఒప్పందానికి తూట్లు పొడిచి, తెలంగాణ ప్రాంతాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందనే ఆగ్రహంతో 1969లో తెలంగాణ ఉద్యమం ఎగిసివడింది. ఈ నేపథ్యంలో తెలంగాణకు ఇచ్చిన హామీలను అమలు కోసం 'తెలంగాణ రక్షణ – ఆంధ్ర సమైక్యతాదినం' పాటించాలని మార్చి 30, 1969న జనసంఘ్ తీర్మానించింది.

మహాత్మాగాంధీ శతజయంతి సంవత్సర వేళ కాంగ్రెస్ పార్టీని, వ్యక్తుల్ని, దేశాన్ని కూడా అప్రతిష్ట పాటు చేసే రాజకీయాలకు తెరతీశారు. రాష్ట్రపతి పదవి కోసం తాత్కాలిక రాష్ట్రపతి వి.వి.గిరి, లోక్‌సభ స్పీకర్ నీలం సంజీవరెడ్డి పోటీ పడాల్సిన పరిస్థితి కల్పించారు. రాష్ట్రపతి పదవి ఎన్నికకు ప్రతి పక్షాలను కూడా కలుపుకొని ఏకగ్రీవం చేయాల్సిన సమయంలో పోటీకి దారి తీయించారు. ప్రధాని పదవికి మాత్రం ఎన్నిక పెట్టలేదు. రాష్ట్రపతి, సభాపతి స్థానాల కోసం కృపలానీ కుంజ్రూ, సుబ్బారావ్, అనంతశయనం గార్ల పేర్లు జనసంఘం సూచించింది. కానీ అందుకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకున్నారు.

ఇందిరాగాంధీ సొంతపార్టీతో కానీ విపక్షాలతో కానీ సంప్రదించకుండానే అభ్యర్థిని ప్రకటించారని విమర్శలు వచ్చి, కథ అడ్డం తిరగగానే పార్టీ నిర్ణయానికే తలవంచుతానని ఇందిర చెప్పింది. కానీ పైకి ఒక రకంగా, లోపల మరో రకంగా ద్వంద్వ వైఖరి అవలంబించారు. దానిపై జాగృతి' తన ముఖ చిత్ర కథనంలో (ఇందిరా! ఏమిటీ అసహ్యకర


సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు,
రైతన్నలకు, ప్రజాప్రతినిధులకు,
అధికారులకు, మిత్రశ్రేయోభిలాషులకు
దీపావళి
శుభాకాంక్షలు
కమలం గుర్తుకు ఓటేద్దాం
పటాన్‌చెరుని అభివృద్ధి చేద్దాం
పోలింగ్ తేది : 30 నవంబర్ 2023
భారతీయ జనతా పార్టీ పటాన్‌చెరు అభ్యర్థి
మీ టి.నందీశ్వర్ గౌడ్
మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు

రాజకీయాలు./21.7.1969) ఎండగట్టింది.

రాష్ట్రపతి ఎన్నికల వ్యవహారాన్ని కుక్కలు చింపిన విస్తరిగా మార్చేశారు ఇందిరాగాంధీ. కాంగ్రెస్ పార్టీ నీలం సంజీవరెడ్డిని అభ్యర్థిగా నిర్ణయిస్తే, తాత్కాలిక రాష్ట్రపతి వి.వి.గిరి రంగంలోకి దిగారు. ఆయన ఇందిరాగాంధీ రహస్య అభ్యర్థి అని అందరికీ అర్థమైంది. చింతామణి దేశ్‌ముఖ్‌కు జనసంఘ్ మద్దతు ఇచ్చింది. మొత్తం మీద గిరి గెలుపునకు, నీలం ఓటమికి ఇందిర 'ఆత్మప్రబోధ' ఓటింగ్ నినాదాన్ని తెచ్చి, గిరిని అలా గట్టెక్కించారు.

ఇందిరా గాంధీ తన తండ్రి మాదిరిలానే తన చేతి కింద ఉండే వ్యక్తి, తాను తెచ్చే బిల్లులను మాట్లాడకుండా ఆమోదించే వారు రాష్ట్రపతి కావాలని భావించారు. రాజకీయ రంగాన్ని 'తీన్ తేరా' చేసేందుకు 'ఇందిర సంసిద్ధత?' శీర్షికతో (4.8.1969) 'జాగృతి' ముఖపత్ర కథనం వేసింది, వచ్చింది.

బ్యాంకుల జాతీయీకరణ (1969) చాలా గొప్ప విషయమని ఈనాటికీ కొనియాడుతుంటారు. ఇందిర మంత్రివర్గంలోని ఆర్థిక మంత్రిగా మొరార్జీ దేశాయ్ దీనిని తీవ్రంగా వ్యతిరేకించినా దేశ వ్యాప్తంగా 14 బ్యాంకులను జాతీయం చేశారు.అది ఎంత కుట్రపూరితమో ఇప్పటితరానికి పెద్దగా తెలియదు. 'జాగృతి' (అసమర్థపు సిండికేట్... అరాచకపు ఇందిరేట్/18.8.1969) కథనాన్ని ప్రముఖంగా ప్రచురించింది..

వాస్తవానికి, బ్యాంకుల జాతీయకరణ ప్రతిపాదనను ఇందిరా గాంధీ మొదట అడ్డుకున్నారని కాంగ్రెస్ నాటి అధ్యక్షుడు కామరాజ్ నాడారు, ఇందిర మంత్రివర్గ సహచరుడు, సోషలిస్టు నేత



అశోక్ మెహతా స్పష్టం చేశారు.రాజకీయ ప్రయోజనాల కోసం ఆర్థిక వ్యవహారాలను ఇలా వాడుకుంటున్నారని ఆశోక్ మెహతా విమర్శించారు. ఈ అంశాన్ని ఎన్నికల ప్రణాళికలో చేర్చాలని ఆయన కామరాజ్ 1966లోనే పట్టుబట్టారు. అందుకు అంగీకరించని ఆమె, ఎన్నికల తర్వాత దీన్ని పరిశీలిస్తామని చెప్పారు. ఆ తర్వాత ఆర్డినెన్స్ ద్వారా అమలు చేశారు. 'లాల్ బహద్దూర్ శాస్త్రీ హయాంలోనే బ్యాంకుల జాతీయీకరణ నిర్ణయం తీసుకున్నారు. అయితే టి.టి.కృష్ణమాచారి హఠాత్తుగా వైదొలగడంతో ఈ నిర్ణయాన్ని అమలు చేయలేకపోయారు' అని ఆర్థికమంత్రి నవీన్ చౌదరి తెలిపారు.

రాయ్‌బరేలీ నుంచి ఇందిరాగాంధీ గెలుపు చెల్లదని అలహాబాద్ హైకోర్టు జూన్ 12,1975లో ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించగా, అది షరతులతో కూడిన బెయిల్ మంజూరుకే అనుమతించింది. 'ప్రధాని పదవి ఎంతో కీలకం కాబట్టి ఆమె సభలో ఓటు లేకుండా ప్రధానిగా కొనసాగవచ్చునని జస్టిస్ సిన్హా పేర్కొన్నారు. దీనిపై నాటి జనతాపార్టీ నేత గొట్టిపాటి మురళీమోహన్ రాసిన వ్యాసం 'ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉండవచ్చునని జడ్జి చెప్పవలసిన అవసరం ఏమి వచ్చింది?' 'జాగృతి'(30.6.1975)లో ప్రచురితమై బుద్ధిజీవులను ఆలోచింప చేసింది.

ప్రజాస్వామ్య దేశంలో ఒక వ్యక్తి ఎన్నిక రద్దును నివారించేందుకు యావత్ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకున్నారు. స్వయాన రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌తో ఆ ఆర్డినెన్స్ మీద ముద్ర వేయించారు. అమె అనుయాయులు, వీరాభిమాన నేతలు ఈ తీర్పును మన్నించకపోగా, ఇలాంటి కేసులు కోర్టుల ముందు 180 దాకా ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు సుప్రీంకోర్టు తీర్పు అన్యాయం అని వాదించే స్థాయికి వెళ్లిపోయారు. ఆమె ఎన్నిక చెల్లదంటూ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును కాలరాస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చిన వైనంపై 'జాగృతి' కథనం వచ్చింది. ఆ తర్వాత జరిగిన పరిణామాలు ఎమర్జెన్సీ విధింపునకు తీశాయి. పత్రికా స్వాతంత్ర్యాన్ని కాలరాస్తూ ఇందిగాంధీ చేసిన నిర్వాకం ఇదే సంచికలో వార్తా కథనంగా వచ్చింది. బిర్లా యాజమాన్య నిర్వహణలోని 'హిందుస్థాన్ టైమ్స్' సంపాదకుడు బి.జి. వర్గీసును తొలగించారు. ప్రధానమంత్రికి ప్రెస్ సెక్రటరీగా పని చేసిన అనుభవజ్ఞుడైన ఆయన ఇందిరా గాంధీకి నచ్చలేదు. ఆమె వత్తిడితో బిర్లా యాజమాన్యం ఆయన్ని తొలగించింది.

ప్రధానమంత్రి పదవి చేపట్టడమే జీవితాశయంగా పెట్టుకున్న చరణ్‌సింగ్ ఇందు కోసం జనతా పార్టీ ప్రభుత్వానికి వెన్నుపోటు పొడిచారు "మిత్రులను దూరం చేసుకొని.. శత్రువులతో చేతులు కలిపి... జయచంద్రునిలా దేశానికి ప్రమాదం తెచ్చిన పెట్టిన చారిత్రక వీరులు చరణ్‌సింగ్" చరిత్రలో చరణ్ సింగ్‌కు దక్కిన స్థానం ఇది. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ తొలగిపోయిన తర్వాత భారతీయ లోక్ దళ్, భారతీయ జనసంఘ్, సోషలిస్టు పార్టీ, కాంగ్రెస్ (ఓ) కలిసిపోయి లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ మార్గదర్శకత్వంలో జనతా పార్టీగా ఏర్పడ్డాయి. 1977 ఎన్నికల్లో కాంగ్రెస్ చిత్తుగా ఓడి జనతా పార్టీ ప్రభుత్వం వచ్చింది. మొరార్జీ దేశాయి ప్రధానమంత్రి అయ్యారు. తదుపరి పరిణామాలు, చరణ్ సింగ్ ద్రోహంపై 'జాగృతి' (చరణ్‌కు చరిత్రలో స్థానం/12.1.1980) వార్తా కథనం ప్రచురించింది.

స్వర్ణజయంతి (50 ఏళ్లు) సంచిక



యాభయ్ ఏళ్ల ప్రత్యేక సంచిక. ప్రతిష్టాత్మకంగా వెలువరించారు. 50 సంవత్సరాల పత్రికారంగం (వరదాచారి), 50వ వసంతంలో జాగృతి (కొత్తపల్లి ఘనశ్యామలప్రసాద్), 50 సంవత్సరాల కమ్యూనిస్టు మహాప్రస్థానం (ఎస్‌వి శేషగిరిరావు), 50 ఏళ్ల కాంగ్రెస్ రాజకీయాల పోకడ (పిరాట్ల వెంకటేశ్వర్లు), గమ్యం లేని తప్పటడుగుల ప్రయాణం మన అర్ధశతి ఆత్మావలోకనం (నరేంద్ర కోహిలి), ఇంకా– భారత జాతీయోద్యమం–వివేకానంద (శ్రీనివాసమూర్తి), గాంధీ హత్య సంఘటనపైన కుట్ర (జటావల్లభుల పురుషోత్తం డైరీ నుంచి) వంటి వ్యాసాలు ఉన్నాయి. వీటిలో 'సంఘర్షణ దిశ నుంచి సాఫల్యం వైపు జాగృతి' (కందర్ప రామచంద్రరావు) వ్యాసం ఈ జాతీయ వారపత్రిక చరిత్రను, స్మరణీయ ఘట్టాలను నమోదు చేసింది. కందర్ప ఈ పత్రిక నిర్మాణంలో భాగస్వాములు. రామాయణంలో భౌగోళిక వర్ణన (ఎమ్‌ఎన్ రావు), సాహిత్యం–వ్యక్తి వికాసం (వాకాటి) వంటి వ్యాసాలు కూడా ఉన్నాయి. 'శ్రీగురూజీ జాతికి చేసిన హెచ్చరికలు' అన్న వ్యాసాన్ని పీవీ రామారావు, జాగృతి సమాచారం ఆధారంగా రచించారు. ఈ సంచికను కార్గిల్ అమరవీరులకు అంకితం ఇచ్చారు. **(స్మృతి మంజూష–1999)**

With Best Compliments from :

GOKUL & CO.

Distributors for : **TIDE WATER OIL CO. (I) LTD.,**

Veedol
ENGINE OILS

ENEOS

Plot No : 3, Phase II, Auto Nagar, **Nellore** - 524 004
Ph : 0861 - 2366037, 2366048.
e-mail : gokulco@yahoo.co.in

Branch Office :

6-11-E-20, MRSM Complex, NH-7,
Bypass Road, Ananthapur.

విజయవంతమైన విప్లవం విషాదాంతమైన జీవితం

- దేశం కోసం సర్వం కోల్పోయిన వీర్ సావార్కర్
- అన్ననూ, తమ్ముడినీ పోగొట్టుకున్న విప్లవకారుడు
- నివాళి ఘటించడానికి నిరాకరించిన పార్లమెంట్

మహాత్యాగి సావార్కర్. విస్పష్ట భావశిల్పి కూడా. జాతీయతకు సంబంధించిన సమగ్ర దృక్పథముంది తనలో. అనలు సినలైన జాతీయవాది. విప్లవజ్యోతి, సంస్కరణల కాంతి. మరీ ముఖ్యంగా త్రిగుణాత్ముడు. ఆయనలో వాసుదేవ బలవంత ఫడ్కే, 'లోకమాన్య' బాల గంగాధర తిలక్, దయానంద... ముగ్గురూ ఉన్నారు (త్రివేణీ సంగమం వీర్ సావర్కార్). జీవన పర్యంతం ఆయన ఈ జాతికి సేవ చేస్తూనే ఉన్నారని అప్పట్లో పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ పుష్పాంజలి ఘటించారు. మనకు స్వరాజ్యం రాగానే, నజీవ ఉద్యమవీరుల్లో అగ్రగణ్యులైన ఆయనకు ప్రథమ భారతరత్నంగా జన ఘనసత్కారం చేసి ఉండాల్సింది. తన ప్రతిపాదిత 'హిందూత్వ తేజః ప్రభ' అసమానం. ఆ జీవిత సిద్ధాంత ప్రాభవాన్ని ఏ ఒక్కరూ చరిత్ర మరుగున తోసివేయలేరు. తన మరణానం తరమైనా, మహోన్నత గౌరవాన్ని అంతా కనబరచి స్మృత్యంజలి ఘటించాలి కానీ... అదే జరుగలేదు!



నేపథ్యంలో స్ఫూర్తి ప్రదాతలు తల్లిదండ్రులే. 'అందరినీ సంఘటితం కావించు, జాతి నరనరానా నవ దీప్తిని పూరించు' అని కన్నవారి నుంచి సందేశం అందుకున్న శక్తిధరుడు ఛత్రపతి శివాజీ. గమ్యం గుర్తించిన, కర్తవ్యం నిర్వర్తించిన ఆ జయశివాజీ గురించిన గాథల బోధకులు సావర్కార్ అమ్మా నాన్నా. ఉన్నత పాఠశాల విద్యార్థిగా ఉండగానే, 'హిందూస్థాన్ కీర్తి చంద్రికలు' అంటూ ఏకంగా సంపాదకీయాలే రచించారు (కోహినూర్ వీర సావర్కార్ –జాగృతి/7.3.1966). కళాశాల విద్యార్థి దశలో తాను స్థాపించిన వ్యవస్థ 'అభినవ భారత్'. జాతినేతల పిలుపును అనుసరించి ఆనాడు విదేశీ వస్త్రదహన ఉద్యమాన్ని నిర్వహించారు సావర్కార్. ముంబయిలో న్యాయశాస్త్ర విద్యాభ్యాసం. అక్కడి పత్రికలో విప్లవోద్యమ సమర్థక రచనలు చేసి పెద్ద నాయకుడిగా పేరు తెచ్చుకున్న అనుభవం. అనంతరం విదేశీ పయనం. ప్రథమ భారత సంగ్రామ స్వర్ణోత్సవాలను 1907లో లండన్ వేదికగా ఏర్పాటుచేసిన ఘనత సైతం ఆయనకుంది. ఆయనను లండన్‌లో నిర్బంధించి ఎస్ఎస్ మోరియా ఓడ మీద విచారణకు భారత్‌కు తరలిస్తుంటే, మార్సెల్స్ రేవు దగ్గరగా సముద్రంలోనికి దూకి ఒడ్డు దాకా ఈదారు. ఫ్రాన్స్‌ను రాజకీయాశ్రయం కోరడం ఆయన ఉద్దేశం. అయినా బ్రిటన్ పోలీసులకు చిక్కి భారత్‌లో సుమారు 70 రోజుల విచారణ ఎదుర్కోవాల్సి వచ్చింది. అండమాన్ దీవుల్లో నిర్బంధ శిక్ష. 1910 మొదలు 1960 వరకు యాభై ఏళ్లు. మీ విధింపూ, మీరూ సరేసరి! అప్పటి దాకా మీరీ దేశంలో ఉంటే కదా' – ఇదీ ఆయన అనుపమాన ధిక్కార స్వరాగ్ని. పరిణామక్రమంలో 1937 ప్రాంతాల్లో బేషరతుగా విడుదలయ్యారు వీర్ సావర్కార్.

కాలాపానీలో..

అండమాన్‌లో కారాగారవాసం (కాలాపానీ) చేసినంత కాలమూ సావర్కార్ మెడలో శిక్ష వివరాల ఫలకం! అది సంపూర్ణమైన మూర్తి దాల్చిన పౌరుషం, అఖండ అనంత ఆత్మవిశ్వాస భాస్వరం. ఆ కారాగార జీవనం భూలోకాన నరకం. అక్కడ సావర్కార్ ఇతర విప్లవ వీరులతో కలిసి తిప్పింది నూనె గానుగల్ని! జైలులో ఆయన రాసిన పుస్తకాన్నీ ఒక్కపెట్టున నిషేధించారు. కలాన్ని తీసి పడేస్తే, చుట్టూతా నిలువెత్తు గోడలు ఉండనే ఉన్నాయి కదా! కటిక చీకటిలోనూ విజృంభించిన ఆ విద్యుత్తేజం కవితాగ్నులెన్నింటినో ప్రజ్వలింపచేసింది. వెల్ల వేసిన గోడలే ఆయనకు తెల్లకాగితాలయ్యాయి! ఒక పత్రికలో 'గానుగ కొయ్యకు సావర్కార్' చిత్రం వెలువడింది. అంతే, ఎక్కడో అమెరికాలోని భారత సంతతి యువత అత్యంత తీవ్రంగా ప్రతిస్పందించి, ఉధృతస్థాయిన ఆందోళన చేపట్టింది.

'కారాగార జీవనంలో భాగమైంది కాబట్టి, నూనె గానుగలను తిప్పుతూనే ఉండండి సోదరులారా! ఇది కొద్దిరోజులే. ఇకముందు పరపాలకులను ఆ కొయ్యలకు కట్టి చుట్టూ తిప్పే రోజులు మనకూ వస్తాయి' అని ఆయనంటే గుండెలు ఉప్పొంగేవి తోటి వారందరికీ. కానీ రోజులు, నెలలు గడిచి పోతుంటే, అనారోగ్య పీడన ఎదురైంది ఆయనకి. నరాలు చిట్లిపోతాయా అనేంతగా పరమ దుర్భరత. అది ఎంతగా విస్తరించిందంటే– తరచుగా అపస్మారక స్థితి కలిగేంతగా. ఒకానొక సందర్భంలో ఇదే తన గీత స్పందన – 'మరణమా! రావాలని ఉంటే రా!' (అండమాన్ నరకంలో స్వతంత్ర వీరుల యమయాతన). అదే అనివార్యమైనా సిద్ధమేనని, తదుపరి తరమైనా విముక్త పోరు సాగించి తీరుతుందని ఆయన ప్రగాఢ ఆశ, శ్వాస.

అక్షర క్షిపణి ఆయన

మహాసముద్రాన్ని గదిలో బంధించగలరా ఎవరైనా? త్వరలోనే విడుదలయ్యే కొందరితో చెలిమి చేసి, మరాఠీ నేర్పి, తాను రాసిన గీతికల్ని కంఠస్థం చేయించారు. వారు ఇళ్లకు చేరగానే ఆయా రచనలను కాగితాల కెక్కించి, మహారాష్ట్రలోని

ఆయన సోదరుడికి చేర్చేవారు. అంతటి ప్రస్ఫుట ప్రణాళిక వల్లనే సావర్కార్ 'అగ్గిపూలు' ప్రచురణగా ప్రజ్వలించాయి. వట్టుమని పాతికేళ్లయినా రాకుండానే కలాయుధంతో ఆంగ్ల సామ్రాజ్యాన్ని గడగడలాడించారు. ఎంతలా అంటే '1857 స్వరాజ్య సంగ్రామ చరిత్ర'ను రాత దశలోనే పరపాలకులు నిషేధించేంత! (స్వాతంత్ర్య సమర మహాజ్వాల, ప్రజాహృదయాల్లో భారతరత్నం- జాగృతి/ 28.2.1966). హిందూ సంఘటన మీదనే దేశ సౌభాగ్యం ఆధారపడి ఉందని ఆనాడే చాటిచెప్పిన ఆయనను తెల్లజాతి ప్రభుత్వం వేటాడి చెరపట్టాలని చూసింది. 'స్వతంత్ర భారత్'కు సేన నిర్మాణ అవసరాన్ని స్ఫూర్తిదాయకంగా ప్రబోధించింది ఆయనేనని సాక్షాత్తూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1944లో రంగూన్ నుంచి రేడియో ప్రకటన ద్వారా వెల్లడించారు (మాసిపోదు వారి చరిత్ర -జాగృతి / 7.3.1966). రత్నగిరి కేంద్రంగా అందరూ కలిసి పూజలు చేసుకునేలా, సహపంక్తి భోజనాలు చేసేలా మందిర స్థాపన చేసిన సంస్కర్త కూడా సావర్కార్. 'హిందూ మహాసభ'కు నేతృత్వం, రెండో ప్రపంచ యుద్ధ తరుణాన హిందూ సేనతో సన్నద్ధత, ఇంకా ఎన్నెన్నో ఆ ధీరవరుడి క్రియాశీలతకు ప్రత్యక్ష నిదర్శనాలు.

'సావర్కర్' పేరు ముందు రెండు తెలుగు అక్షరాల్ని విధిగా చేర్చితీరాలి. అటువంటి ధీరోదాత్తుడి మీద అప్పటి పాలకులు దారుణాతి దారుణ అభియోగం మోపారు. హీనాతిహీన తీరులో 'హంతకుడు' అనే ముద్ర వేసేశారు! భారత స్వాతంత్ర్యం అనంతర సంఘటన ఇది. సరిగ్గా 1948 జనవరి నెలాఖరున, ఒక గూఢచర్య అధిపతి ఆయన ఇంటికివెళ్లి బొంబాయి కారాగారానికి తరలించుకుపోయారు. అరెస్టా అంటే కానే కాదు. మరి ఎందుకిదంతా? అనే ప్రశ్నకు ప్రభుత్వం నుంచి అప్పట్లో వచ్చిన సమాధానం ఘోరాతిఘోరం! 'గాంధీజీ హత్యకేసు వ్యవహారంలో...' అన్నదే ఆ సమాధానం!! ఆయనను కారాగారంలో ఉంచిన పరాయి ప్రభుత ఏకంగా 'అర్ధశతాబ్ద' శిక్ష అంది. స్వతంత్ర భారతదేశంలోనూ ఏమిటిది? (అండమాన కారాగారంలో... అహింసావాదుల వేటలో / 22.5.2023)

సావర్కార్ సోదరులు ఇద్దరున్నారు. ఒకరు గణేశ్. అప్పట్లో నాసిక్ కలెక్టర్ జాక్సన్ హత్య కేసులో ఆయనకు భాగముందని అభియోగం. సోదరుడు వీర సావర్కర్‌తో పాటు దశాబ్దకాలం అండమాన్ జైలు పాలయ్యారు. స్వాతంత్ర్య సాధనకు ముందే అస్తమించారు. అంటే ఆయనా అజ్ఞాతవీరుడే! చివరి

నాథూరామ్ గాడ్సే కాల్పులు జరిపాడని తెలియడం, వెంటనే ఆయన కులం గురించి తెలియడంతో మహారాష్ట్రలోని ప్రధాన పట్టణాలలో ఆ కులమే లక్ష్యంగా హత్యాకాండ, హింసాకాండ జరిగాయి. ఒక మనిషిని కొట్టి చంపడం అనే ఘట్టం అప్పుడే తొలిసారి స్వతంత్ర భారతదేశంలో జరిగింది. ఆ బలిపశువు ఎవరో కాదు, సాక్షాత్తు సావార్కర్ ఆఖరి తమ్ముడు. పేరు డాక్టర్ నారాయణ్ దామోదర్ సావార్కర్.



వీర్ సావార్కర్, నారాయణ్ సావార్కర్, గణేశ్ సావార్కర్

సోదరుడైన నారాయణ్ 1948లో గాంధీ హత్యానంతరం ఒక పార్టీ మూక దాడికి బలయ్యారు. గింగిరాల ఆ పార్టీ పేరు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. హిందూ మహాసభ అంటేనే ద్వేషం. ఆర్.ఎస్.ఎస్. ఎదుగుదల పట్ల అసూయ. అందుకే వినాయక దామోదర సావర్కార్‌ను 'గాంధీజీ హత్యకేసులో కుట్రదారు' అంటూ తెగ ప్రచారం చేశారు. ఆ హత్యతో ఆయనకు ఎంత మాత్రమూ సంబంధం లేదని న్యాయస్థానం విడుదల చేసింది కూడా (జాగృతి/ 12.2.1949, శ్రీవీర సావార్కర్ నిర్దోషి అని ఆత్మచరణ్ తీర్పు/ ముఖపత్ర కథనం). బొంబాయిలోని ఆర్థర్‌రోడ్ జైలుకు వీర్ సావార్కర్‌ను తరలించిన సందర్భంలో గూఢచర్య దళం స్వాధీనం చేసుకున్న వేలాది ఉత్తరాల్లో బహుకొన్ని మాత్రమే గాడ్సే రాసినవి. వాటి సారాంశం-తను తీవ్ర జాతీయవాద పత్రికకు వ్యాసాలు రాయాలని మాత్రమే! అవేవీ జరగనే లేదు. అయినప్పటికీ సావార్కర్ తరలింపు జరిగిపోయిందంటే అంతా ఆనాటి స్వపాలకుల నిర్వాకమే! గాంధీ హత్యానంతర పరిణామాలు బొంబయి ప్రాంతంలోని హిందూ మహాసభ నాయకుల, క్రియాశీల కార్యకర్తల నివాసాల ముట్టడికి కారణమయ్యాయి. ఆర్ఎస్ఎస్



జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

వారి పరిస్థితి అంతే! నిష్కారణంగా ఆయా అభిమానులపై హింసాకాండ, గృహదహనాలు. ఆయన తరలింపు తదుపరి నెలరోజులు దాటిపోయాకే, ఢిల్లీ పోలీసులు అరెస్టు చూపించారు. ఏ అభియోగమో నమోదు చేయకుండా అక్రమంగా నిర్బంధించారంటూ ఆ రోజుల్లోనే దేవధర్ అనే న్యాయవాది సవాల్ చేశారు. ఆనాడు గాంధీ పంథా, కాంగ్రెస్ రీతిని వ్యతిరేకించినంత మాత్రాన హత్యాభియోగం మోపుతారా? అంటూ న్యాయ స్థానంలో వాదించారాయన.

హత్య ఉదంతంలో సావార్కర్ పాత్ర లేదు కాబట్టే నిర్దోషిగా విడుదలయ్యారన్నది చారిత్రక అంశం. మరో విశేషం-తన అరెస్టుకు ముందే సావర్కర్ చేసిన లిఖిత ప్రకటన. 'గాంధీజీ హత్య భ్రాతృహత్యతో సమానం. ఇప్పుడే ఆవిర్భవించిన దేశానికి అది చేటు' అన్నదే ప్రకటనాంశం. హత్యకు పూర్తి బాధ్యత తనదేనని సాక్షాత్తు గాడ్సే ప్రకటించాడు కూడా. అయినప్పటికీ - లేనిపోని ఆరోపణలతో, హిందూ జాతీయవాదాన్ని రెచ్చగొట్టేలా మాట్లాడా రన్న అభియోగాలతో స్వపాలకులే సావర్కర్‌ను తిరిగి అరెస్టు చేశారు. రాజకీయ కలాపాలకు దూరంగా ఉంటానని చెప్పి విడుదలైన ఆయన, అటు తర్వాత హిందూ ధర్మంలోని సున్నిత అంశాలమీద ఎన్నో ప్రసంగాలు సాగించారు.

ఢిల్లీలో గాంధీజీ హత్య జరిగితే బొంబాయి నగరంలో కాంగ్రెస్ వాదులు నిర్వహించిన బీభత్సకాండను కూడా 'అండమాన్ కారాగారంలో.. అహింసా వాదుల వేటలో' కథనం (జాగృతి/ 22.5.2023) హృదయ విదారకంగా వివరించింది. 'గాంధీజీ పంథా మీద, కాంగ్రెస్ మీద సావార్కర్‌కు ఉన్న వ్యతిరేకత కారణంగానే ఈ హత్యకేసులో నిందితునిగా చేర్చారన్నది పెద్ద ఆరోపణ. దాదాపు 75 ఏళ్లుగా (అప్పటి నుంచి ఇప్పటిదాకా) సావార్కర్

ESTD: 1993

CO-EDUCATION

JAGRUTI

DEGREE & P.G. COLLEGE

(Affiliated to Osmania University)

Padmashali Bhavan, Opp. Blood Bank Lane, Narayanaguda,
HYDERABAD - 500 029, T.S., India.

COLLEGE DOST CODE : 11105

COURSES:
B.Com
B.Sc.
BBA
M.Sc.

30 YEAR

1993 JAGRUTI DEGREE & P.G. COLLEGE 2023 (Affiliated to Osmania University)

Campus Placements for 2022-23
356 Students Placed in Various MNCs
College Registered with TASK

1993 JAGRUTI DEGREE & P.G. COLLEGE 2023 (Affiliated to Osmania University)

ADMISSIONS

As per DOST (Degree Online Services T.S.) Will be done.

Courses Offered

U.G. COURSES (3 YEARS WITH E/M)

Faculty of Science

B.Sc. with the following Combinations:	
Maths, Physics & Computer Science	(M.P.Cs)
Maths, Statistics & Computer Science	(M.S.Cs)
Maths, Electronics & Computer Science	(M.E.Cs)
Maths, Electronics & Computer Applications	(M.E.CA)
Maths, Physics & Computer Applications	(M.P.CA)
Maths, Physics and Chemistry	(M.P.C)
Micro Biology, Bio Chemistry and Chemistry	(MB.BC.C)

Faculty of Commerce

B.Com
B.Com
B.Com (Computers)
B.Com (Computer Applications)
B.Com (Hons)

Faculty of Management

BBA

P.G. COURSES (2 YEARS WITH E/M)

- M.Sc. (Computer Science)
- M.Sc. (Mathematics)
- M.Sc. (Electronics)

Phones : 040-24751451, 24751670, 24761554, 24758275
E-mail : principal@jagruthi.ac.in, Web : www.jagruthi.ac.in

కుటుంబాన్ని ఈ అహింసా వాదుల కాంగ్రెస్ వెంటాడుతోంది. గాంధీజీ హత్య, అందులో సావార్కర్ పాత్ర అన్న మాట బయటకు రాగానే ఆయన నివాసం సావర్కర్ సదన్ (దాదర్)పై దాడి జరిగింది. నాథూరామ్ గాడ్సే కాల్పులు జరిపాడని తెలియడం, వెంటనే ఆయన కులం గురించి తెలియడంతో మహారాష్ట్రలోని ప్రధాన పట్టణాలలో ఆ కులమే లక్ష్యంగా హత్యాకాండ, హింసాకాండ జరిగాయి. ఒక మనిషిని కొట్టి చంపడం అనే ఘట్టం అప్పుడే తొలిసారి స్వతంత్ర భారతదేశంలో జరిగింది. ఆ బలిపశువు ఎవరో కాదు, సాక్షాత్తు సావార్కర్ ఆఖరి తమ్ముడు. పేరు డాక్టర్ నారాయణ్ దామోదర్ సావార్కర్. బొంబాయిలోని ఆయన ఇంటి మీద గాంధీజీ భక్తులైన అహింసావాదులు దాడి చేశారు. గాంధీజీ మీద తమ భక్తి ప్రపత్తులను చాటుకోవడానికి అదే మంచి పద్ధతి అన్నట్టు పత్రికలేవీ ఈ విషయాలను ప్రచురించలేదు. అయితే చరిత్ర ఎప్పటికీ మరుగున ఉండిపోదు. బ్రిటిష్ పత్రికా రచయిత మౌరీన్ ప్యాటర్సన్ 'గాంధీజీ హత్యానంతర మారణకాండ 'మీద సేకరించిన నమాచారంలో అవి చేరాయి. నారాయణ్ సావర్కర్‌ను కొట్టి చంపిన సంఘటనను ఆయన 'ది షిఫ్టింగ్ ఫార్ట్యూన్స్ ఆఫ్ చిత్పవన్ బ్రాహ్మిన్స్: ది ఫోకస్ ఆన్ 1948'లో నమోదు చేశారు. అదే సమయంలో వీర్ సావార్కర్ ఇంటి మీద జరిగిన దాడి గురించి కూడా కొన్నిచోట్ల నమోదైంది... వీటి గురించి 'వీర్ సావార్కర్' చరిత్రకారుడు విక్రమ్ సంపత్ కూడా ప్రస్తావించారు. వీర్‌సావర్కర్‌ను కాంగ్రెస్ వారి బారి నుంచి రక్షించే



క్రమంలో డాక్టర్ నారాయణ్ సావర్కర్ రక్షణ గురించి పోలీసులు విస్మరించారు. సావర్కర్ ఇంటి మీద జరిగిన విధ్వంసకాండ కూడా దారుణం. నారాయణ్ సావర్కర్‌ను ఇంటి నుంచి బయటకు తీసుకువచ్చి రాళ్లు ఇటుకలతో దాడి చేశారు. 19.10.1949న ఆయన కన్నుమూశారు. సావార్కర్ నివాసం మీద కూడా గుంపు దాడి చేసి ఆయన పుస్తకాలు, పత్రాలు, ఫోటోలు అన్ని రోడ్డు మీద పోసి దహనం చేశారు.'


ఎవ్వరూ ఏనాడూ విస్మరించకూడని ధీరయోధుడు సావార్కర్. జీవిత చరమాంకంలో ఆయన రాసిన 'ఆత్మహత్య ఆత్మార్పణ కాదు' వ్యాసం చిరస్మ రణీయం. జీవిత లక్ష్యం నెరవేరితే, నిర్వర్తించేందుకు ఇంకేదీ మిగలకపోతే, మరణం కలిగే దాకా వేచి ఉండకుండా, ఆత్మార్పణ చేసుకోవడమే ఉత్తమమని ఆ చివరి రచలనో ప్రతిపాదించారాయన. నీళ్లు తాగకుండా, మందులు తీసుకోకుండా, అన్నింటినీ విడనాడి 1966లో శాశ్వతంగా కన్ను మూశారు. పరపాలకులవల్ల అండమాన్ జైలులో, స్వపాలక 'అహింసావాదుల' వేటలో ఒకే విధమైన అనుభవం సావార్కర్‌ది! చరిత్ర ఆయనను మరువలేదు. భారతజాతి ఆయనను తలచుకోకుండా ఉండలేదు.

ఆత్మార్పణ రణవీరుడు

1883 మే నెలలో ఉదయించిన ఆయన 83 సంవత్సరాల వయసులో 1966 ఫిబ్రవరిలో అస్తమించారు. మృత్యువుతో సైతం 22 రోజుల పాటు హోరాహోరీ పోరు సాగించి అమరులయ్యారు. నోటి మాట, కలం రాత అంతా విప్లవమే. తన ఉచ్ఛ్వాస నిశ్వాసాలే రణజ్వాలలు. మొత్తం జీవితమే మహోద్యమ స్ఫూర్తి చరిత. తన అక్షరాలన్నీ బృహత్తర తత్వ ప్రతిపాదనలు, సత్యమార్గాన్ని బహిర్గతం చేసిన ధీశక్తి ఫలితాలు. జీవిత లక్ష్యం కోసమే పోరాడి సాధించిన ఆత్మతృప్తి ఆయనది. భయరాహిత్యమే నాదం, విధానం. తన తుది వ్యాసంలో తానే ప్రస్ఫుటం చేసినట్లు-ధ్యేయం నెరవేరేందుకు ఎంచుకునే మార్గమే కీలకం. తుదకు కావాల్సిందల్లా తనదైన సంతుష్టి (ఆత్మతృప్తితో శరీర త్యాగం ఆత్మార్పణమే - జాగృతి/ 6.6.1966). 'ఆత్మహత్య చేసుకునే పిరికితనం ఆయనకు లేదు. ఆత్మార్పణ చేసుకోవలసిన పరిస్థితులను జీవించి ఉండగానే అహింసావాదులు చుట్టూ చితిలా పేర్చారు. ఇదే సావార్కర్ జీవితం' (జాగృతి/ 22.10.2023).

సత్య దీక్ష... నిత్య రక్ష

తరతరాల ఆ స్ఫూర్తిదాతకు అధికారయుత శ్రద్ధాంజలి ఉండి తీరాలి కదా (లోక్‌సభ రికార్డుల్లో సావార్కర్ అనామకుడు - 7.3.1966). ఆయన ఒక పక్షానికో, వర్గానికో పరిమితమైనవారు కాదు. ఆ సిద్ధాంత సూక్ష్మత అసాధారణం. సువర్ణ అక్షరాలతో లిఖించదగిన అపురూప చారిత్రకం. విశ్రాంతి అన్నదే తెలియని పోరు యోధ. తనది ధీరతకే గురుత్వం అనేంత మహా సాహసోపేత గాథ. జయజయ హో సావార్కర్ ! మీది భవ్య దీక్ష. భరతజాతికి దివ్య రక్ష. సమస్త దేశమూ మీ స్మరణమే, మీ జీవితం అమరమే! ధీ చరితం... ధన్య జీవనం.



'స్వదేశే భువనత్రయం' ఏకాత్మ మానవతావాదం

- భారతీయ సంస్కృతి ఏకాత్మవాది
- కోరికలు ధర్మవిరుద్ధం కారాదు
- సమున్నత ప్రభావశాలి దీనదయాళ్
- దయాళ్‌దీ రాజకీయ హత్య?

జి-20 వేదిక మీద పరిచయమైన మానవ కేంద్రిత సమగ్రాభివృద్ధి భావనను ప్రపంచం అంగీకరించక తప్పలేదు. ఎందుకంటే, భౌతికమైన వృద్ధి మీద మాత్రమే దృష్టి కేంద్రీకరిస్తే వచ్చే దుష్ఫలితాలు ఎలా ఉంటాయో ప్రపంచం చవి చూసింది. మానవుడికీ, సమాజానికీ మధ్య ఘర్షణకు తావులేకుండా, మానవతకు సమాజం తిలోదకాలు ఇవ్వకుండా ఉంచేదే మానవ కేంద్రిత అభివృద్ధి. ఈ భావననే దీనదయాళ్ ఉపాధ్యాయ ఏకాత్మతా మానవతావాదం అన్నారు. జనసంఘ్ తాత్విక ప్రణాళికలో ఈ భావనను 1965లో చేర్చింది. ఆ దారం తెగిపోకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా ఇప్పుడు ఆమోదం లభించిందంటే అది భావనకు ఉన్న శక్తి. ఇటీవలి విజయదశమి సందేశంలో సర్‌సంఘచాలక్ మోహన్‌జీ భాగవత్ కూడా మానవ కేంద్రిత అభివృద్ధిని, ఏకాత్మతను ప్రస్తావించారు.



దీనదయాళ్ ఉపాధ్యాయ

ఎంతో ఆదర్శవంతంగా వినిపించినా, ఇది సాధ్యమేనని ప్రాచీన భారతదేశం నిరూపించింది. ఏన్నో భక్తి మార్గాలు, ఎందరో దేవుళ్లు, ఎన్నో వృత్తులు, ఎన్నో పద్ధతులు.. అయినా ప్రాచీన భారతం అనేకానేకాంశాలలో ఏకాత్మకంగా ఉన్నది. ఆ రకంగా భారతీయ సంస్కృతికి భౌతిక సరిహద్దులు గీయడం కష్టమనిపిస్తుంది కూడా. ఈ చారిత్రక అంశాల నుంచే బహుశ దీన్‌దయాళ్ స్ఫూర్తిని పొందినట్టున్నారు.

ఏకాత్మతా మానవతావాదంతో ఉన్న జన్‌సంఘ్ తాత్విక ప్రణాళిక ముసాయిదా ప్రతిని 1964లో అన్ని వర్గాల నుంచీ సూచనలు కోరుతూ విడుదల చేశారు. జాగృతి/07.09.64 సంచిక 'ఇంటెగ్రల్ హ్యూమనిజం' శీర్షికతో ప్రచురించిన వ్యాసంలో ఈ అంశాన్ని ప్రజల ముందుకు తీసుకువచ్చింది. అందులో - 'మన వ్యవస్థ అంతటికీ మానవుడు కేంద్రం కావాలి. 'యత్‌పిండే, తత్ బ్రహ్మాండే' న్యాయాన్ని అనుసరించి మానవుడు సమిష్టి యొక్క సజీవమైన ప్రతినిధి; దాని ఉపకరణమున్నూ. భౌతికమైన ఉపకరణములు మానవుని సుఖానికి సాధనములే గాని, లక్ష్యములు మాత్రం కావు.... సమిష్టి ఏకాత్మతకు ప్రాతినిధ్యం వహించే శక్తిగల మానవుని ఏకాత్మమే మనకు ఆధారం. మానవతా వాదం (హ్యూమనిజం) లేక ఏకాత్మవాదం (ఇంటిగ్రలిజం) లేక ఏకాత్మ మానవతావాదం (ఇంటిగ్రల్ హ్యూమనిజం) ఆధారంగా మనం వ్యవస్థనంతటినీ వికాసం చేయవలసి ఉంటుంది" అంటూ క్లుప్తంగా వివరించిన విషయమిది. ఇదే వ్యాసంలో దీనికీ, ఎంఎన్‌రాయ్ సర్వోదయ వాదం మధ్య ఉన్న తేడాలను ప్రచురించారు.

'భారతీయ సంస్కృతి ఏకాత్మవాది. సృష్టిలోని వివిధ శక్తులలో జీవనంలోని వివిధ అంగాలలోను గల దృశ్య భేదాన్ని అంగీకరిస్తూనే అది వానిలోని ఆంతరికమైన ఏకత్వాన్ని వెదకి, వానిలో సమన్వ యాన్ని స్థాపిస్తుంది. పరస్పర విరోధానికి, సంఘర్షణకూ బదులు పరస్పరావలంబన, పూరకత, అనుకూలత, సహకారములు ఆధారంగా సృష్టి క్రియలను గురించి ఆలోచన చేస్తుంది. అది పాక్షికమై నది కాదు; సర్వాంగీణమైనది. దానిది సంకుచిత వర్గ, వర్ణ దృక్పథము కాదు. అది సర్వాత్మవాది, సర్వోత్కర్షవాది, ఏకాత్మత దాని ఇరుసు'..

ఇవి జనసంఘ ప్రతిపాదించిన రాజకీయ, ఆర్థిక, సామాజిక సిద్ధాంతంలో ఒకటి రెండు అంశాలు మాత్రమే. ఒకే దేశం. ఒకే సంస్కృతి అన్నది జన్‌సంఘ్ విప్లవాత్మక దృక్పథంగా వ్యాసంలో అభివర్ణించారు.

మరు ఏడాది విజయవాడలో జరిగిన జనసంఘ్ మహాసభలలో దీనిపై చర్చ జరిగింది. 'ఏకాత్మతా మానవతావాదం అంటే ఇందులో మానవుడికీ, సమాజానికీ మధ్య సంఘర్షణకు తావు లేదని, మానవతకు సమాజం తిలాంజలిని ఇవ్వకూడదని, సమాజభావాన్ని మానవుడు వదిలిపెట్టరాదని' దీన్‌దయాళ్ ఆ సందర్భంగా స్పష్టం చేశారు. అలాగే, ఏకాత్మ శాసన పద్ధతి గురించి మాట్లాడుతూ, 'మనది సమాఖ్య అవునా కాదా అన్నది కాదని, మనది ఒక జాతి ఔనా కాదా అన్నది ప్రధాన అంశమ'ని దీనదయాళ్ అన్నట్టు జాగృతి (15.02.65/ 'జనసంఘ తత్వ సిద్ధాంత చర్చ) ప్రచురించింది.

ఏకాత్మ మానవతావాదాన్ని ఒక తాత్వికతగా వెల్లడించే ముందే, దీనదయాళ్ ఈ భావన ప్రజలకు కొత్తగా అనిపించకుండా ఒక ప్రయత్నం చేసినట్టు కనిపిస్తుంది. జాగృతి 31.07.59 సంచికలో 'శబ్దాలు-వాటి అర్థాలు: సమాజం-రాష్ట్రం-సంస్కృతి- ధర్మం' అన్న శీర్షికతో పరిచయం ఆ అంశం కనిపిస్తుంది. సమాజం, సంస్కృతి, ధర్మం, రాష్ట్రం అన్న ఈ నాలుగు శబ్దాలతో జీవితానికి సన్నిహిత సంబంధం ఉన్నప్పటికీ వీటి విషయంలో దేశంలో అనేకములైన భ్రమలు ఏర్పడ్డాయి. ఈ శబ్దాలకు పర్యాయ పదాలను ఏ విదేశీ భాష లోనయినా వెతకడానికి యత్నించినప్పుడు వాటి వెనుక ఆయా భాషలలో రూఢమైన భావాలను మన


దీపావళి
శుభాకాంక్షలు
మాదిరెడ్డి జలంధర్ రెడ్డి
రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బి.జె.పి. తెలంగాణ

దేశంలో కూడా ప్రవేశపెట్టే యత్నం జరుగుతోంది. అందుకే ఈ శబ్దాలు మనకు అనేక రకాలైన చిక్కులను, అపోహలను కలిగించేవిగా తయారైనాయని, చెబుతూ ఇందులో ప్రతి ఒక్కదానికీ ప్రాచీన భారతీయ భావనలో అర్థమేమిటో దీన్‌దయాళ్ ఇచ్చిన వివరం ఉంది. మంచి చెడుల గురించి మాట్లాడుతూ, 'మన జీవన ధ్యేయం వైపు పురోగమించడంలో సాధకంగా ఉండేది మంచిది; మన జీవనధ్యేయానికి బాధకరంగా ఉండేది చెడ్డదని, అందుకే చిన్న చిన్న విషయాలపై నిర్ణయాలను తీసుకునే సమయంలో కూడా ధ్యేయంపై ధ్యాస ఉంచవలసి ఉంటుంద'ని ఆయన పేర్కొన్నారు. దీనికి కొనసాగింపుగా 7.8. 1959 సంచికలో ఇంకొన్ని పదాల లోతులను వివరించారు. సమాజం, ధర్మం గురించి మాట్లాడుతూ, 'ప్రకృతిని అనుసరించి జీవితాన్ని నెరపడం కోసం పని చేస్తున్నప్పుడు అనేక కార్యాలు తాను వంటరిగా చేయలేనని అనుభవం కలుగుతుందని, సమాజంలో పరస్పర సహకారానికి, ఇచ్చి పుచ్చుకోవడానికీ తరుణాలు అడుగడుగునా వస్తుంటాయని, ఈ పరస్పర సహకార వ్యవస్థనే సమాజ వ్యవస్థ అని అంటారని ఆయన వివరించారు. అక్కడి నుంచి వ్యక్తుల మధ్య సంఘర్షణ లేకుండా సాఫీగా, నిజాయితీగా పని జరిగేందుకు నియమాలు ఎలా రూపొందాయో ఆయన వివరించారు. తన సిద్ధాంతాన్ని ప్రజల ముందుకు తీసుకువచ్చే ఐదేళ్లకు ముందే ఆయన తాను చెప్పబోయే విషయాన్ని వారు అర్థం చేసుకునేందుకు సంసిద్ధులను చేశారన్నమాట.

దీనదయాళ్‌కు సన్నిహితులు దత్తోపంత్ థెంగ్డేజీ ఏకాత్మ మానవతావాదం గురించి ఇచ్చిన ఉపన్యాసాన్ని (అను: ముదిగొండ శివప్రసాద్) జాగృతి రజతోత్సవ సంచిక (1973)లో ప్రచురించారు. థెంగ్డేజీ ప్రకారం భారతీయ తత్వశాస్త్రాన్ని, అందలి ఏకాత్మత మానవతా చింతనను అర్థం చేసుకునే ముందు చుట్టూ ఉన్న ప్రపంచాన్ని, అందులోని కొన్ని దృక్పథాలను పరిశీలించాలి. ఇందులో ఆయన 'మతం యొక్క ఆధిపత్యం, మతం అనేదాని నిరాకరణ, నాస్తిక వాదానికి ప్రతిక్రియ, మార్క్సువాదులలో పరిణామం, వ్యక్తిత్వ పరిరక్షణకు అన్వేషణ, తిరిగి విప్లవం, రష్యా అనుభవం, కమ్యూనిజంలో బూటకంగా మారిన వ్యక్తి స్వాతంత్ర్యం, హిప్పీల ధోరణి, కుటుంబ వ్యవస్థపై తిరుగుబాటు, ఉమ్మడి కుటుంబాలకై జరిగే తిరుగుబాటు, జాతీయవాదంపై తిరుగుబాటు,' వంటి అంశాలను కూలంకషంగా చర్చించారు. ఇవన్నీ అసంపూర్ణ సిద్ధాంతాలుగా దీనదయాళ్ పరిగణించినట్టు థెంగ్డేజీ స్పష్టం చేశారు. పాశ్చాత్యులలో సమన్వయ దృష్టి లేదని, అందుకే పాశ్చాత్య సిద్ధాంతాన్ని అనుసరించేటప్పుడు అనుకరణలో జాగ్రత్త ఉండాలంటూ సామ్యవాదపు బండారాన్ని బయటపెట్టారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా, భారతీయ జీవన రచన, వ్యక్తి-సమిష్టిల అవసరం, మన జాతీయత- అంతర్జాతీయత, మానవత కన్నా కూడా అతీత భావనను పెంపొందించడం, సమస్త విశ్వంలోను ఏకాత్మతా సాక్షాత్కారం, నేటి మన ధర్మం వంటి అంశాలపై దీనదయాళ్ విస్పష్ట వివరణను ఇచ్చారు.

ఆధునిక సమాజాల జీవనపద్ధతి, ప్రాచీన భారత సమాజ పద్ధతిని ప్రతిబింబించేలా ఆయన రెండు జీవన పద్ధతులను వివరించారు. అందులో, ఒకటి సంకేంద్రియ జీవన పద్ధతి వ్యక్తి, కుటుంబం, సమాజం, దేశం మానవాళితో కూడి ఉంటుందని, రెండవది అఖండ మండలాకార పద్ధతిలో కూడా వ్యక్తి, కుటుంబం, సమాజం, దేశం, మానవాళే ఉన్నప్పటికీ మొదటి పద్ధతిలో ప్రతి అంశం విడివిడినట్టుగా ఉండగా, రెండవ పద్ధతిలో ఒక కొనసాగింపు లేక నిరంతరత, సజీవత కనిపిస్తుందని అంటారు. అందుకే, ఈ పద్ధతిలో వ్యక్తి పరిణామం చెందుతూ, 'నేనూ నా సమాజమే కాదు, సంపూర్ణ దేశమూ నాదే' అనే భావనను పొందుతాడని, అది అంతటితో ఆగకుండా, 'స్వదేశే భువనత్రయం' నుండి సంపూర్ణ మానవతా సందేశం ప్రచారం ప్రారంభమవుతుందని ఆయన వివరణను ఇచ్చారు. అప్పుడు యావత్ విశ్వసృష్టిలో తాదాత్మ్యం చెంది ప్రపంచ పౌరులే కాదు చరాచర సృష్టిలోని సమస్త జీవులలోనూ ఏకాత్మతను అనుభూతి చెందుతారు అంటూ వివరించారు. ఈ వికాసక్రమం మన ఆత్మ, చేతన విస్తృతిమీద ఆధారపడి ఉంటుందని. ఈ రకంగా శాఖోపశాఖలుగా పరిణమించే ఈ క్రమం అరాజక దశలా అనిపిస్తే అది నిజం కాదని, అందులో ఉన్నది శ్రమవికానం, బీజానికీ అంకురానికీ మధ్య వైరుధ్యం లేదని, వీనిలో ఏ ఒక్కదానికీ వైరుధ్యం లేదని, గింజ నుంచి పండు వరకు గల ఈ వికాసంలో ఏకాత్మ ఉన్నదని, ఇదే భారతీయ జీవన పద్ధతిలోని విశిష్టత అంటూ వివరించారు.




భరత్‌కుమార్
సహ క్షేత్ర ప్రచారక్, ఏపీ, టీఎస్, కర్ణాటక

ఈ ఏకాత్మజీవనంలోని మహత్త్వం గురించి వివరిస్తూ, మనం అన్ని సంబంధాలకూ కేంద్ర బిందువయిన వ్యక్తికి ప్రాధాన్యతనిచ్చి వ్యక్తిని సంపూర్ణం చేసే, సంస్కరించే కార్యాన్ని స్వీకరించామని, అలాంటి కార్యం, ఏకాత్మ దృక్పథం పాశ్చాత్య దేశాలలో లేదని, అక్కడ భౌతిక ప్రగతికే ప్రాముఖ్యత అని, దానివల్ల ఏర్పడుతున్న దుష్పరిణామాలను వివరిస్తూ, భౌతిక, ఆర్థిక ప్రగతిని సాధించడంతో మానవుని సర్వతోముఖం సంతోషం వస్తుందన్న భ్రాంతిని తొలగించిన వైనాన్ని ఇది వివరించింది. కాగా, సుఖానుభవానికి హద్దులు గల వ్యవస్థ అవసరమని, వ్యక్తి తాను కామాన్ని, కోరికలను తీర్చుకోవలసిందే, కానీ అవి ధర్మానికి విరుద్ధంగా ఉండరాదన్న భావనను అలవరచుకోవాలన్నారు. తర్వాత ధర్మాధిష్ఠిత జీవన రచన గురించి వివరించారు.

అంతిమంగా, ఏకాత్మ మానవతావాదమంటే ఏమిటి అన్న ఉపశీర్షికలో వ్యక్తి వ్యక్తిత్వంలోని భిన్నాంగాలు సంఘటితంగా వ్యవహరించకపోతే, సమాజం ఇంకెట్లా సంఘటితం అవుతుందని ప్రశ్నించారు. అందువల్ల ఈ సంఘటిత దృష్టి ఆధారంగానే ఇక్కడి వ్యక్తి కుటుంబం, సమాజం, దేశం, మానవాళి, అనంత చరాచర సృష్టి వాటన్నింటి చింతననూ దీనదయాళ్ సాగించారని, ఏకాత్మ మానవతావాదమంటే ఇదేనని, ఈ ఏకాత్మతను ఆధారంగా చేసుకునే మానవ సమాజ రచనలో చివరి అనుక్రమంగా మనం దేశాన్ని కూడా అధిగమించి వసుధైక కుటుంబవటనజ భావిస్తున్నామని, తాత్విక రంగంలో దీనికి మరొక తార్కిక అనుక్రమంగా అద్వైత సిద్ధాంత సాక్షాత్కారాన్ని పొందుతున్నామంటూ లోతైన వివరణ ఇచ్చారు.

ఈ ఏకాత్మ మానవతావాద పరిధిలో మనం నిర్మించదలచిన వసుధైక కుటుంబకం, సామ్యావాదం ఊహించే విశ్వరాజ్యం కన్నా పూర్తిగా భిన్నమైనదని, సామ్యవాదుల, వసుధైక ప్రభుత్వానికి కేంద్రం ఒక్కటే కానీ మనకు అనేక కేంద్రాలుంటాయని, సామ్యవాద వ్యవస్థలో ఈ సిద్ధాంతానికి కట్టుబడి మాత్రమే సారూప్యం సాధిస్తారని, కానీ మన ఏకాత్మ మానవతావాదం ప్రతి దేశంలోనూ తన ప్రత్యేక ప్రవృత్తిని అనుసరించి, వికాసాన్ని పొందే స్వాతంత్ర్యాన్ని కలిగి



స్వర్గీయ శ్రీ టి.వి.దేశ్‌ముఖ్

Uppal
Ferrocast Pvt. Ltd.
Mfrs.of alloy Iron Castings & Engineering works

C-9/3, IDA, Uppal, Hyderabad - 500039, Telangana state, India.

ఉంటుందంటూ వ్యాస ఫలశ్రుతిలో పేర్కొన్నారు.

మాతృదేవత పాదాల చెంత సమర్పించబడ్డ దివ్య కుసుమం పండిత్ దీన దయాళ్ ఉపాధ్యాయ. ఉత్తరప్రదేశ్, మధుర జిల్లా, నగలాచంద్రభాన్ గ్రామంలో సెప్టెంబర్ 25,1916న జన్మించారు. తండ్రి భగవత్‌ప్రసాద్ ఉపాధ్యాయ, రైల్వే ఉద్యోగి. తల్లి రామ్‌ప్యారిదేవి. చిన్న వయసులోనే తల్లితండ్రులను పోగొట్టుకొని మేనమామ ఇంట్లో పెరిగారు. 11 సంవత్సరాల వయసులో క్షయతో బాధపడుతున్న మేనమామ రాధారమేష్‌కు సేవ చేస్తూనే పరీక్షలు రాసి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు (జాగృతి/ 25.9.1972).

దీనదయాళ్ ఆలోచనలు సమకాలీన రాజకీయ రంగాన్ని విశేషంగా ప్రభావితం చేశాయి. అందుకే మరణించిన తరువాత కూడా ప్రేరణ ఇస్తూ జీవించి ఉన్న మహనీయులలో ఆయన ప్రథములు. స్వతంత్ర భారత చరిత్రలో ఆయనకు ఉన్న స్థానం ఆయన మరణవార్త తెలియచేస్తుంది. కానీ మరణం అత్యంత పాశవికం.

'బాలభానుడు అస్తమించాడు.లోకం చీకటైంది. జాతి మూగపోయింది. దీనదయాళ్ హత్య చరిత్ర గతి మీదనే ఘాతుకం' దీనదయాళ్ ఉపాధ్యాయ దుర్మరణం దరిమిలా 'జాగృతి' వెనువెంటనే వెలువరించిన 'శ్రద్ధాంజలి అనుబంధం' (ఫిబ్రవరి 12,1968) శీర్షికలివి. అంతకు ముందురోజే, ఫిబ్రవరి 11న ఆ మహనీయుడు దారుణ హత్యకు గురయ్యారు. ఫిబ్రవరి 19,1968 సంచికను 'దీన్ దయాళ్‌జీ శ్రద్ధాంజలి సంచిక'గా వెలువరించారు.

'మన తరతరాల తపోఫలం దీనదయాళ్‌జీ. మన అలసత్వపు పాపఫలం ఆయన ఘోరహత్య' అంటూ ప్రారంభమయ్యే ఇంట్రో ఉద్విగ్నతతో, ఆవేదనతో, ఆక్రోశంతో నిండి ఉంది. శ్రద్ధాంజలి సంచికలో 'అంతిమ దర్శనం' అన్న రైటప్‌తో భౌతికకాయం ఫోటో మొదటి పేజీలో వేశారు. రెండవ పేజీలో 'దీనదయాళ్‌జీ అమరరహే' అన్న శీర్షికతో ఇచ్చిన సమాచారం పూర్తిగా అంతిమ యాత్రకు సంబంధించినది. శ్రద్ధాంజలి అనుబంధం /రెండవ పేజీలో 'దేహమంతా ఆఘాతాలతో స్టేషన్ కావల భౌతికకాయం' అన్న వార్త ఉంది. ఆయన తల పగిలి ఉంది. మెడ, ప్రక్కటెముకలు, కాళ్లు, ఒక చేయి కూడా విరిగాయి. ఇంకా, 'అర్ధరాత్రి జరిగిన హత్య వార్త అపరాహ్నం వరకు రేడియోలో రాలేదు' అన్న ఉప శీర్షిక కూడా ఇచ్చారు. ప్రధాన ప్రతిపక్షం జనసంఘ్ అధ్యక్షుడిని ఇంత క్రూరంగా హత్య చేశారు. ఉపాధ్యాయ లక్నో నుంచి పాట్నాకు ప్రయాణం చేస్తుండగా ఈ దురంతం జరిగింది.



ఉపాధ్యాయ భౌతికకాయం రైల్వేయార్డులో దొరికింది. రిజర్వేషన్ టికెట్‌ను బట్టి ఆయనను గుర్తించారు.

వారణాసిలో పోస్టుమార్టం జరిపిన తర్వాత శ్రీ ఉపాధ్యాయ భౌతికకాయాన్ని ప్రత్యేక సైనిక విమానంలో ఢిల్లీ తీసుకువెళ్లారు. అక్కడ 36 రాజేంద్ర ప్రసాద్ రోడ్డులోని అటల్ బిహారీ వాజపేయి నివాసానికి తీసుకువెళ్లారు. అఖిల భారత జనసంఘ ఉపాధ్యక్షుడు జూపూడి యజ్ఞనారాయణ, ఆంధ్ర సంఘం నాయకులు వి. రామారావు, ఎ. లక్ష్మీనారాయణ ప్రభృతులు శ్రద్ధాంజలి ఘటించేందుకు ఢిల్లీ వెళ్లారు అన్న సమాచారం కూడా ఈ పేజీలోనే ఇచ్చారు. ఈ వార్తకు ఒక కొస మెరుపు ఉంది. అది-'తెల్లవారుజామున సుమారు 2 గంటలకు జరిగిన ఈ ఘోర హత్య వార్తను ఆలిండియా రేడియో మధ్యాహ్నం 1.30గంటలకు వరకు ప్రసారం చేయలేదు.' ఈ దురంతంలో రాజకీయ కుట్ర ఉందని మొదటి పేజీలోనే ఆరోపణ ఉంది. ఫిబ్రవరి 12వ తేదీ రాత్రి 7 గంటలకు ఢిల్లీ నిగమబోధ ఘాట్‌లో పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ భౌతికకాయానికి ఆయన బంధువు శ్రీ ప్రభుదయాళ్ శుక్లా వేదమంత్రాలతో అగ్ని సంస్కారం జరిపారు. లక్షలాది మంది ప్రజలు తమ ప్రియతమ నాయకుని వియోగ దుఃఖం భరించలేక కన్నీరు కార్చుతూ పెద్ద పెట్టున విలపించారు. రామ్‌నామ్ సత్యహై అన్న ఉచ్చారణలతో అంతిమయాత్ర 8 మైళ్ల మార్గములో ఆరుగంటలు సాగింది.

అంత్యక్రియలకు ముందు రా.స్వ.సంఘ సర్ కార్యవాహ శ్రీ బాలాసాహెబ్ దేవరస్, శ్రీ ఏకనాథ్ రానడే, శ్రీ బాలాసాహెబ్ ఘటాటే, లాలా హంసరాజ్ గుప్త, శ్రీ అటల్ బిహారీ వాజపేయి, బలరాజ్ మధోక్, ఆచార్య కృపలానీ, శ్రీ జగన్నాథరావు జోషి, హకుంచంద్ కథ్వాయ్, శ్రీ ఎల్.కె. అద్వానీ, విజయ్ కుమార్ మల్హోత్రా, ఢిల్లీ కాంగ్రెస్ నాయకుడు శ్రీ దేశరాజ్ చౌధురి, శ్రీ పీతాంబర్ దాస్, సుందర్‌సింగ్ భండారీ, శ్రీరామ్ ప్రకాశ్, శ్రీ వీరేంద్రకుమార్ సకలేచా, విద్యార్థి పరిషత్ నాయకులు గిరిరాజ్ కిశోర్, భారతీయ మజ్దూర్ సంఘ నాయకులు వివి జోషి, ప్రభృతులు భౌతికకాయంపై పూలమాలలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు.

నాలుగో పేజీలో 'ఒక మహా జాతీయ నాయకుడు' అన్న శీర్షికతో వార్త ఉంది. 13వ తేదీన రామలీలా మైదానంలో జరిగిన సంతాప సభ విశేషాలు ఇది తెలియచేస్తుంది. లోక్‌సభ స్పీకర్ నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. దేశ శ్రేయస్సే ఆయనకు సర్వోన్నతంగా ఉండేదని ఆచార్య కృపలానీ నివాళి ఘటించారు. మొరార్జీ దేశాయ్, వైబీ చవాన్, ఎన్‌జీ రంగా,అతివాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు పి. రామమూర్తి, మితవాద కమ్యూనిస్టు పార్టీ నాయకుడు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, డీఎంకే నాయకుడు సెజియన్, పీఎస్‌పీ నాయకుడు నాథ్‌పాయ్ మాట్లాడారు. రాష్ట్రపతి జాకిర్ హుసేన్, ఉప రాష్ట్రపతి వివి గిరి, ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ, రాజాజీ, కెఎం మున్షీ, గురూజీ, పీఎస్‌పీ అధ్యక్షుడు ఎన్‌జి గోరె, సంత్ ఫతేసింగ్, ఎస్‌కె పాటిల్, మధు లిమయే, ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, కెకె షా, ప్రేమ్ భాషిన్‌ల సంతాప సందేశాలు కూడా ఇదే పేజీలో ప్రచురించారు. ఆంధ్ర జనసంఘ నాయకులు ఎ. లక్ష్మీనారాయణ, డీఎస్‌పీ రెడ్డి వంటివారి సంతాప సందేశాలను ప్రచురించారు.

ఆరో పేజీలో వరంగల్, తెనాలి, అవనిగడ్డ, శ్రీకాకుళం, గురజాల, రాజమండ్రి, ఒంగోలు, భీమవరం, మహబూబాబాద్, బాపట్ల, రేపల్లె, కావలి, అమలాపురం,మండపేట, గుంతకల్, వుయ్యూరు, గుంటూరు, పొదిలి, విశాఖపట్నం, ఖమ్మం, మచిలీపట్నం సంతాపసభల వార్తలు ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన సంతాపసభ గురించి 14వ పేజీలో ఇచ్చారు. ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, ప్రతిపక్ష నాయకుడు గౌతు లచ్చన్న, మితవాద కమ్యూనిస్టు పక్షం నాయకుడు సిహెచ్ రాజేశ్వరరావు, మార్క్సిస్టు నాయకుడు తరిమెల నాగిరెడ్డి, జనసంఘ నాయకుడు రామారావు, కాంగ్రెస్‌కు చెందిన మాలే వెంకటనారాయణ, పి. పాలవెల్లి (స్వతంత్ర), శ్రీమతి ఈశ్వరీబాయి (రిపబ్లికన్ పార్టీ) ప్రభృతులు జోహార్లు అర్పించారు. మధ్యాహ్నం చార్మినార్ నుంచి


చీకట్లను తరిమికొట్టే దీపావళి కాంతులు
మీ జీవితంలో కొత్త వెలుగులు తీసుకురావాలని,
కష్టాలన్నీ తొలగిపోయి సుఖసంతోషాలు
వెల్లివిరియాలని భగవంతుడిని ప్రార్థిస్తూ..
అందరికీ
దీపావళి పర్వదిన
శుభాకాంక్షలు
హంస దేవినేని బిజెపి నాయకురాలు

వేదఘోషతో ఉరేగింపు మొదలై క్లాక్‌టవర్‌వద్ద బహిరంగ సభ జరిగింది. ఈ సభలో పిన్నమనేని లింగయ్య చౌదరి, గోరా, వాసుదేవ నాయక్, పండిత నరేంద్రజీ, రాజగోపాలరావునాయుడు, ఈశ్వరీ బాయి, పురుషోత్తమ రెడ్డి తదితరులు ప్రసంగించారు. హత్య వార్త వెల్లడయ్యే సమయానికి సర్ కార్యవాహ బాలాసాహెబ్ దేవరస్ హైదరాబాద్‌లో జరుగుతున్న సంఘ శిబిరంలోనే ఉన్నారు (అదే సంచిక, పే. 16).

'జోహారు' (శంకర్), ధన్యుడవు (ఉత్తమ్), ఇది మా శపథం (ఒక సామాన్యుడు) రాసిన నివాళి కవితలు కూడా ప్రచురించారు. వెంటనే వాజపేయిని పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకున్న సమాచారం కూడా ప్రచురించారు.

జాగృతి/ 26.02.68 సంచికలో దీన్‌దయాళ్‌జీకి శ్రద్ధాంజలి, 'ఓ సహచరుడా! ఓ అమరవీరుడా! స్వీకరించు ప్రణామం!' అన్న శీర్షికతో నాటి యువి, బీహార్ ప్రాంతాల రా.స్వ.సంఘ ప్రచారక్ భావూరావ్ దేవరస్ వ్యాసాన్ని ప్రచురించారు. లక్నోలో బయలుదేరేముందు, ఏమిటోగా అనిపిస్తోంది. ఇవాళ బయల్దేరాలని లేదు అంటూనే బయలు దేరడాన్ని, ఆయన భౌతిక కాయాన్ని చూచి గురూజీ చలించిపోవడాన్ని దుఃఖావేశంతో ఉక్కిరిబిక్కిరయి పోవడాన్ని, భావూరావ్ దేవరస్ స్పృహ తప్పి పడిపోయిన వైనాన్ని ప్రచురించింది.

'జాతి ఆయనతో కోల్పోయినదొక రాజకీయ నాయకుని గాదు... ఈ జాతి రాజకీయ చరిత్రను ఈ దేశ సంస్కృతీ ప్రాతిపదికలపై పునర్నిర్మించి, ఈ జాతి పరంపరాగత లక్ష్యమగు ధర్మరాజ్య స్థాపనా సామర్థ్యము గల ఒక మహత్తరోపకరణాన్ని ...' అంటూ వ్యాఖ్యానించిన నాటి 'జాగృతి' సంపాదక మండలి దృష్టి ప్రతిబింబిస్తున్నది. ఇంకా, 'పండిత దీనదయాళ్‌జీ హత్యతో ఏకాత్మక మానవతావాద మహోద్యమం ఆగబోదు... మహాత్ముల మరణాలు మహోద్యమాలకు విజృంభణాలు, జాతికి హెచ్చరికలు..' అని కూడా అన్నారు. ఈ ఇంట్రో నివాళి పేరుతో ఇచ్చే అక్షరాంజలికి నమూనా. ఒక ద్రష్టకు లభించిన గొప్ప నివాళి.

జాగృతి/ 26.2. 1968 సంచికలో కూడా దీనదయాళ్ మరణంపై కథనాలు ఉన్నాయి. 12వ రోజు (23వ తేదీ) దేశం నలుమూలలా సంకల్ప దినం నిర్వహించిన విషయం తెలిపే కథనం (1వ పేజీ) ప్రచురించారు. 'దీనదయాళ్‌జీ హత్య రానున్న పరిస్థితులకు సూచన' అన్న శీర్షికతో జాతికి బాలాసాహెబ్ చేసిన హెచ్చరికను కూడా వార్తగా ప్రచురించారు. యథాప్రకారం 3వ పేజీలో రాసిన సంపాదకీయం, 'కొత్తఘట్టంలో జనసంఘ్'. దీనదయాళ్‌కు చరిత్రలో ఉన్న స్థానం, ఆయన వారసునిగా వాజపేయి బాధ్యతలు స్వీకరించడం, ఇక్కడితో జనసంఘ ప్రస్థానం ఆగిపోతుందని ఒక వర్గం మీడియా కలలు కనడం వంటి అంశాలను స్పృశిస్తూ ఈ సుదీర్ఘ సంపాదకీయం సాగింది.



'జనసంఘ్ స్థాపనతో 'భారతీయ సంస్కృతీ ధర్మాలపై ఆధారపడిన రాజకీయ సాధనం జాతికి లభించింది' అని ఇందులో వ్యాఖ్యానించారు. 'ఇద్దరు దీనదయాళ్‌జీలుంటే అచిరకాలంలోనే దేశ స్వరూపాన్ని మార్చివేయగల'నన్న (శ్యామాప్రసాద్) ముఖర్జీ మరణంతో చరిత్ర నిర్మాణ బాధ్యత ఒక్క దీనదయాళ్‌జీ మీదనే పడింది.' అన్నారు సంపాదకులు. దీనదయాళ్ వారసుడు వాజపేయి గురించి మిగిలిన నాయకులు నానాజీ దేశ్‌ముఖ్, సుందరసింగ్ భండారీ, ప్రొఫెసర్ బలరాజ్ మధోక్ వంటి వారి నాయకత్వ పటిమ, శక్తిసామర్థ్యాల గురించి సంపాదకీయం చేసిన వ్యాఖ్యలు చరిత్రాత్మకం. కాలపరీక్షకు నిలిచాయని అర్థమవుతుంది.

ఇక రాజకీయ హత్యలు మొదలవుతాయేమో నంటూ చివరిసారి గురూజీని కలుసుకున్నప్పుడు దీనదయాళ్ చెప్పిన మాటలతో ఒక కథనం కూడా ఇచ్చారు. అప్పుడు నిర్బంధించిన వారిలో ఇద్దరు కమ్యూనిస్టులు ఉన్నట్టు 'జాగృతి' పేర్కొన్నది.

'మొగల్ సరాయ్' పేరుతో ముదిగొండ శివప్రసాద్, 'నమ్మలేము.. నమ్మలేము' పేరుతో లంక కృష్ణారావు, 'ఇది నిజమా' పేరుతో సుమనశ్రీ రాసిన నివాళి గీతాలను ఈ సంచికలో ప్రచురించారు.

దీనదయాళ్ మరణం తరువాత కనిపించిన ఈ వాతావరణం ఆయన సమున్నత స్థానాన్ని ఈ తరానికి వెల్లడిస్తుంది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన మరణం గురించిన దర్యాప్తులో ప్రదర్శించిన అలసత్వం క్షమార్హం కానిది. జాగృతి/ 10.3.1969 సంచికలో ఇచ్చిన ఫాలో అప్ వివరాలు ఇవి:'సి.బి.ఐ. దర్యాప్తు సంతృప్తికరంగా జరగలేదు' అన్న ప్రధాన శీర్షికతో, 'చిత్రహింసలకు గురి అయిన భరత్‌రామ్/ చిత్తం స్వాస్థ్యం తప్పిన పరిస్థితి/ నేను నిజం చెప్పదల్చాను అని కేకలు' అన్న ఉపశీర్షికలతో కథనం ఇచ్చారు. ఒక సామాన్యుడు పేరుతో 'దీనదయాళ్‌జీ హత్యావిచారణ దినదిన సమాచారం' అన్న మరొక ఉప శీర్షిక కూడా ఉంది.

భరత్‌రామ్ నిందితులలో ఒకడు. మరొకడు రామఅవధ్. ఫిబ్రవరి 2,1969న న్యాయమూర్తి ఎదుట భరత్‌రామ్ ఆ విధంగా మాట్లాడాడు.నానాజీ దేశ్‌ముఖ్ కోర్టులో చెప్పిన సాక్ష్యం కూడా ఇందులో ఉంది. పక్క వేసుకునే చేనేత దుప్పటి, అతి ముఖ్యమైన మూడు డైరీలు, రాసిన కాగితాలు కనిపించడం లేదని, ఇది రాజకీయ హత్యగా భావిస్తున్నట్టు ఆయన న్యాయమూర్తికి చెప్పారు. ఆ డైరీలలో విదేశీ శక్తుల రహస్య చర్యలకు సంబంధించి ఆయన సేకరించుకున్న సమాచారం ఉంటుందని 'జాగృతి' వెల్లడించింది. అయితే 'టిప్పు సేన' పేరుతో తమ బెదిరింపు లేఖలు వచ్చేవని, వాటిలో రెండు కోర్టుకు సమర్పించామని నానాజీ చెప్పారు.


ఫిబ్రవరి 25, 1969న విచారించిన వారిలో ద్వారికా అనే అతడూ ఉన్నాడు. భరత్, రామావధ్, అతడు ఒకే కారాగారంలో ఉన్నారు. ద్వారికా సాక్ష్యం సారాంశం– భరత్, రామావధ్ రైలులో దొంగత నానికి వెళ్లారు. ఒక బాబూజీ (దీనదయాళ్‌జీ) సంచి వగైరాలు దొంగిలించగా ఆయన వారిని పోలీసులకు అప్పగిస్తామని అన్నారు. తప్పించుకునే మార్గం లేక రామావధ్ చేతిలో ఉన్న ఇనుపకడ్డీతో కొట్టాడు. దీనదయాళ్‌జీ రైలులో నుంచి కిందపడిపోయారు. ఈ ఇద్దరు పారిపోయి వచ్చారు. తరువాత హోల్డాలు కూడా ఎత్తుకు వచ్చారు. అయినా ఇంకా ప్రశ్నలు మిగిలే ఉన్నాయి. వాటి సంగతి ఎలా ఉన్నా ఆయన రాజకీయ, సామాజిక రంగాల కోసం చేసిన ఆలోచనలు ఇప్పటికీ మన మధ్య ఉన్నాయి. ఉంటాయి. ఆధునిక రాజకీయ చింతనాపరులలో దీనదయాళ్ ఒక మేరువు.



దీపావళి

శుభాకాంక్షలు..

రైస్ మిల్లర్స్ అసోసియేషన్
నిజామాబాద్ జిల్లా





హిందువుల చేతి జయకేతనం విశ్వహిందూ పరిషత్

- హిందువుకు నిర్వచనం చెప్పిన పరిషత్
- హైందవః సోదరః సర్వే, న హిందుః పతితోర్ధవేత్
- పరిషత్ స్థాపన భగవదేచ్ఛ - గురూజీ
- హిందూ సంఘటన ఏనాటికీ మతోన్మాదం కాలేదు

నేను హిందువును అని సగర్వంగా చెప్పుకోమని పెద్దలు, సాధుసంతులు ఈ దేశవాసులను ప్రోత్సహించవలసి వచ్చిన పరిస్థితులలో ఆవిర్భవించిన సంస్థ విశ్వహిందూ పరిషత్. వాస్తవంగానే ఆ సంస్థ ఒక ధార్మిక విప్లవాన్ని తెచ్చింది. సరైన సమయంలో ఆవిర్భవించి ఈ సనాతన ధర్మాన్ని రక్షించడంలో తన వంతు పాత్రను నిర్వహించింది. వందల సంవత్సరాల విదేశీయుల దాడులు, పరిపాలన, స్వదేశీయుల అనైక్యత, అతిసహనం వంటి అనేక కారణాల వల్ల ఈ దేశం తన స్వాభావికమైన లక్షణాలను క్రమంగా కోల్పోతూ వచ్చింది. మన శ్రద్ధాకేంద్రాలు విధ్వంసమయ్యాయి. సంస్కృతి సాంప్రదాయలు అవమానాల పాలైనాయి. క్రమంగా మనని మనం కోల్పోయే స్థితి ఏర్పడింది. మహ్మదీయుల దాడులు, పరిపాలన ... ఆ తర్వాత ఆంగ్లేయుల దమననీతి, దోపిడీలు యథేచ్ఛగా సాగిపోయాయి. సంపదలు కోల్పోవడం ఒకవైపు అయితే మరోవైపు మన జీవన విధానం కూడా మారడం ప్రారంభమైంది. వర్ణాలు, వర్ణాలు, ప్రాంతాలుగా విడిపోయాం. లేదా విడగొట్టారు. ఈ రకమైన ఒక విపత్కర వాతావరణంలో స్వరాజ్యం వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చింది కానీ, కోల్పోయిన, వికృతి చెందిన జీవన మూల్యాలు తిరిగి హిందూ తాత్విక చింతనతో పొందలేక పోయాం. ఆత్మన్యూనత నుండి ఆత్మగౌరవ భావన దిశగా సమాజానికి దిశాదర్శనం జరుగలేదు. భారతీయ సాంస్కృతిక సూర్యుని ఉషోదయం కాలేదు. ముక్కలు ముక్కలుగా విడిపోయిన సమాజాన్ని ఒక్కటిగా కలపాలనే భావజాలం ఎక్కడా కనిపించలేదు. విభజించి పాలించు అనే ఆంగ్లేయుని విధానాన్నే మన ఆంగ్ల మానసిక పాలకులు అనుసరించడం జరిగింది. ఈ విధమైన పరిపాలన పట్ల దేశం మొత్తంలో తీవ్రమైన అసంతృప్తి కనిపించింది.

విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావం

సూర్యోదయానికి ముందు ఉదయాద్రి శిఖరాలు బంగారు వన్నెతో ప్రకాశించినట్లగా 1964 ఆగష్టు 29, 30 తేదీలలో సాధుసంతులు, యోగులు, ఆధ్యాత్మికవేత్తలు వివిధ పంథాల ప్రతినిధులు బొంబాయిలోని సాందీపని సాధనాలయంలో స్వామి చిన్మయానంద అధ్యక్షతన ఒక సమావేశం నిర్వహించుకున్నారు. దీని వెనక ప||పూ|| గురూజీ జరిపిన కృషి ఉందని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఈ సమావేశంలో ప||పూ|| గురూజీతో పాటు సంఘ ప్రచారక్ శివశంకర ఆప్టే, సిఖ్ సంప్రదానికి చెందిన మాస్టర్ తారాసింగ్, శిరోమణి అకాలీదళ్ అధ్యక్షులు గ్యాని భూపేంద్రసింగ్, వి.జి.దేశ్‌పాండే, జె.ఎన్.మాన్కర్, మహారాష్ట్ర నుండి సంత్ తుకడోజీ మహరాజ్, భారతీయ విద్యాభవన్ వ్యవస్థాపకులు కె.ఎం.మున్షీ, స్వామి శంకరానంద, ప్రభుదత్త బ్రహ్మచారిలతోపాటుగా నైరోబి, ట్రినిడాడ్‌లకు చెందిన ముగ్గురు ప్రతినిధులతో పాటు సుమారు 60మంది మహానుభావులు పాల్గొన్నారు. పాల్గొన్న వారు నేరుగా తమ సందేశాలను వినిపించారు. పాల్గొనలేకపోయిన కొందరు ప్రముఖులు తమ సందేశాలను పంపించారు. అందరి సూచనలు సలహాల మేరకు అన్ని సమస్యల పరిష్కారం దిశగా **"విశ్వహిందూ పరిషత్"** అనే పేరు మీద సంఘటనను నిర్మాణం చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు (జాగృతి/14.9. 1964, పే 2).

హిందూ పదానికి అర్థం

ఇక్కడ హిందూ అంటే ఎవరూ అనే సందేహానికి సమాధానం కూడా ఇచ్చారు. "భారత్‌లో ఉద్భవించిన నైతిక, ఆధ్యాత్మిక, శాశ్వత జీవన మూల్యాలను విశ్వసించి, గౌరవించి ఆచరించే ప్రజలందరికి ఈ పదం వర్తిస్తుంది". ("The term Hindu was



S.S.

Cotton Industries Pvt.Ltd.
Fully Modernised TMC Unit



Cotton Bales
Cotton Seeds
Ginning Factory
Delinting

పవార్ రామారావు పాటిల్

#-3-58/3D/50, Basar Road,
Near Old RTA Checkpost,
BHAINSA-504103, Dist.Nirmal (T.S)
Cell : 85008 33388
E-mail : sscottonltd@gmail.com

Subject to Bhainsa Jurisdiction
GSTIN : 36AAPCS7559C1ZW

defined to embrace all people who belive in, respect, follow the eternal values of life - ethical and spiritual - that have spring up in Bharath") (జాగృతి/ 14.09.1964).

లక్ష్యాలు - స్పష్టీకరణ

డాక్టర్ మున్షీ విశ్వహిందూ పరిషత్ లక్ష్యాలను క్రింది విధంగా వివరించారు. 1. హిందూ సమాజాన్ని ఏకం చేసి బలోపేతం చేయడం. 2. ఆధునిక కాలానుగుణ్యంగా నైతిక, ఆధ్యాత్మిక, హైందవ మూల్యాలను రక్షించడం, అభివృద్ధి చేయడం. 3. వివిధ దేశాలలో నివసిస్తున్న హిందువులతో సంబంధ బాంధవ్యాలను కల్పించుకొని అభివృద్ధి చేసుకోవడం.

పైన పేర్కొన్న హిందూ నిర్వచనం ప్రకారం అర్హత కలిగి, పై లక్ష్యాలతో ఏకీభవించే వారందరిని సభ్యులుగా స్వీకరిస్తారు. ఏదేని రాజకీయ పార్టీలో ముఖ్యమైన బాధ్యత కలిగిన వ్యక్తి పరిషత్‌లో ముఖ్యమైన కార్యకర్తగా ఉండకూడదు. ఒక సలహా మండలి, సంపూర్ణ కార్యవర్గం ఏర్పాటు చేసుకోవాలి. తాత్కాలికంగా స్వామి చిన్మయానంద అధ్యక్షులుగా, ఎస్.ఎస్.ఆప్టే ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

సమ్మేళనాలు - సంచలనాత్మక ప్రకటనలు

1966 జనవరి 22, 23, 24 తేదీలలో త్రివేణి సంగమం ప్రయాగలో కుంభమేళా జరిగింది. ఇందులో 25 వేల మంది ప్రతినిధులు,12 దేశాల నుండి 5 వేల మంది విదేశాలలోని హిందువులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో "విశ్వహిందూ పరిషత్" సంస్థ ఆవిర్భావ ప్రకటన చేశారు.


1969 డిసెంబర్ 13,14 తేదీలలో కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపిలో హిందూ సమ్మేళనం జరిగింది. ఇందులో ధర్మాచార్యులు **"హైందవః సోదరః సర్వే"** అని ప్రకటించారు. అస్పృశ్యత, అంటరానితనం హిందూ సమాజానికి పట్టిన చీడ. దీనిని సాధ్యమైనంత తొందరగా తొలగించాలని ప్రతిసబూనారు. **"న హిందుః పతితోభవేత్"** అంటూ ప॥పూ॥ గురూజీ పిలుపునిచ్చారు.

1970 మార్చి 27, 28, 29 తేదీలలో అస్సాంలోని జోరహాట్‌లో హిందూ సమ్మేళనం జరిగింది. ధర్మాచార్యులు, సాధుసంతులు వేలాది మంది కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. ప॥పూ॥ గురూజీ 'మనమందరం ఒక్కటే.' హిందువులమని గర్వంగా చెప్పుకోండి. రాబోయే జనాభా లెక్కల్లో ట్రైబల్ పేరు వదిలి హిందువుగా నమోదు చేయించుకోండి అంటూ మార్గదర్శనం చేశారు.

ఆ తర్వాత వరుసగా పండరీపురం (మహారాష్ట్ర), సిద్ధాపూర్ (గుజరాత్), తిరుపతిలో రాష్ట్ర హిందూ సమ్మేళనంతోపాటుగా అనేక సమావేశాలు జరిగాయి.

1975 జనవరి 22, 23 తేదీలలో తిరుపతిలో జరిగిన ధర్మ సమ్మేళనంలో 25 వేల మంది ప్రతినిధులు పాల్గొనగా అందులో 5వేల మంది మాతృమూర్తులు. ప్రధానంగా ధర్మంపై సమగ్రంగా చర్చ జరగడంతోపాటు అనేక తీర్మానాలు చేశారు. పూజనీయ బాలాసాహెబ్ దేవరస్‌జీ 'తీర్మానాల ఆచరణాత్మకత తక్షణ అవసరం' అనే అంశంపై మార్గదర్శనం చేశారు. అనేక ఉప సమ్మేళనాలు జరిగాయి (27.1.1975/జాగృతి).

1979 జనవరి 24,25, 26 తేదీలలో ద్వితీయ ప్రపంచ హిందూ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనం ఉద్ఘాటన పూజ్య దలైలామా చేశారు. జ్యోతిష్య పీఠాధిపతి పూజ్య శంకరాచార్యుల వారు స్వయంగా వారిని స్వాగతించారు. 40దేశాల నుండి 3 లక్షల మంది ప్రతినిధులు పాల్గొన్నారు. "ధర్మరక్షణ ఆవశ్యకతను గ్రామ గ్రామాన స్వయంగా ప్రచారం చేయాలని స్వామీజీలు తీర్మానించారు".





తదనంతరం అనేక సమ్మేళనాలు జరిగాయి.

సాంఘిక సంస్కరణ దిశగా ఉద్యమం

వివిధ సమ్మేళనాలలో 'అస్పృశ్యత నిర్మూలన', 'గోహత్య నిషేధం', 'హరిజన – గిరిజన వాడలకు హిందూత్వాన్ని తీసుకొని వెళ్ళడం', 'పునరాగమమును స్వాగతించడం', 'విగ్రహాలపై దాడులను ఖండించడం' మొదలగు అంశాలపై తీర్మానాలు చేసి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆ తదుపరి కార్యాచరణ వీనికి అనుగుణంగా కార్యరంగంలో సాగింది. (1975 జనవరి 27, 1973 అక్టోబర్ 29, 1971 అక్టోబర్ 10, 1971 అక్టోబర్ 15 – జాగృతి)

కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఉచితంగా సంస్కృత పాఠాలు నేర్పించే పథకం ప్రారంభించారు. పలుచోట్ల ఉచిత వైద్యశాలల నిర్వహణ జరిగేది. ఎస్సీ బస్తీలలో మందిరాల ఏర్పాటు, భజన మండపాల నిర్వహణ, ధర్మ ప్రచార యాత్రలు విరివిగా సాగాయి. గ్రామాలలో నిత్య/వారానికొకసారి అన్నదాన కార్యక్రమాలు సాగేవి. గిరిజన విద్యార్థులకు వసతిగృహాలు, అనాథ శరణాలయాలు నిర్వహించేవారు. గ్రామాలలో గృహ పరిశ్రమలు, శిక్షణ, నిర్వహణ సాగేవి. శివరాత్రి, శ్రీరామనవమి ఇతర ముఖ్యమైన పర్వదినాలలో లక్షల సంఖ్యలో కరపత్రాలు ముద్రించి పంచేవారు. దీనిలో ముఖ్యంగా హిందూ జీవన విధానం, సంస్కృతి, ధర్మంలతోపాటు హిందూ సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలు , రుగ్మతల నివారణ ప్రముఖంగా ఉండేవి. (1971 అక్టోబర్ 5వ తేదీ – జాగృతి)

ఆంధ్రప్రదేశ్‌లో విశ్వహిందూ పరిషత్

1965 ఏప్రిల్ 15 నుండి 18 తేదీలలో విజయవాడ, భాగ్యనగర్ నగరాలను విశ్వహిందూపరిషత్ ప్రధాన కార్యదర్శి ఆప్టేజీ పర్యటించారు. ఈ సందర్భంగా రకరకాల సమావేశాలు జరిగాయి. జాగృతి పత్రికా సంపాదకులు, ప్రాంత గోహత్య నిరోధక సమితి కార్యదర్శి తూములూరి లక్ష్మీనారాయణ ప్రాంత సంఘటనా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.

17.9.1967 గోదారి పుష్కరాల సమయంలో రాజమహేంద్రవరంలో కంచికామకోటి పీఠాధిపతులచే విశ్వహిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ శాఖ ప్రారంభమైంది. ఆర్ష విద్యాభూషణ పండిత జటావల్లభుల పురుషోత్తం అధ్యక్షులుగా తూములూరి లక్ష్మీనారాయణ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు.

1968 అక్టోబర్ 12,13 తేదీలలో కృష్ణా పుష్కరాల సందర్భంగా విజయవాడలో రాష్ట్ర మహాసభలు జరిగాయి. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ స్వాగతోపన్యాసం చేశారు. కంచి పీఠాధీశులు, థాయిలాండ్ రాజగురు వాసుదేవ ముని ఆశీఃప్రసంగాలు చేశారు. (1971 సెప్టెంబర్ – జాగృతి)

సాధుసంతుల మార్గదర్శనం

ప్రయాగలోని కుంభమేళాలో విశ్వహిందూ పరిషత్ ప్రకటన జరిగిన అనంతరం ప్రతినిధుల నుద్దేశించి పెజావర్ పీఠాధిపతి శ్రీ విశ్వేశ్వర తీర్థ 'ఇది కేవలం జలధారల సంఘం కాదు, సహస్రాధిక



చక్రవర్తి వేణుగోపాల్
సంపాదకులు, సాందీపని
రాష్ట్రీయ కళామంచ్, ఆల్ ఇండియా టీమ్ మెంబర్

VIJAYA HIGH SCHOOL
Manjulapur, NIRMAL 504 106, Cell : 7396578686 E/M
Felicitation to Hon'ble Dist. Collector & DEO Sir on the Occasion of State Top Results in SSC.
2022-23 విద్యా సంవత్సరంలో 10/10 సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న విజయ హై స్కూల్ యాజమాన్యం & ప్రిన్సిపాల్
28 Years of Excellence in Education
Playway method with Modern Technology for Pre-primary & Primary
Outdoor & Indoor Activities
Integrated Syllabus I-IX Class
Well equipped Science and Computer Lab
ABACUS Training Programme
100% ఉత్తీర్ణత

SECL

A MINI RATNA COMPANY

CATERING TO THE COAL DEMANDS OF A BILLION

EXCAVATING POSSIBILITIES, EMBELLISHING LIVES.

- Futuristic Technology
- Eco-friendly Mining
- Empowering Lives





South Eastern Coalfields Limited

(A Mini Ratna Company)

SECL Bhawan, Seepat Road, Bilaspur (C.G) 495006

@southeasterncoalfields secl_cil SECL Media www.secl-cil.in



విచారధారల సంఘం. ఆనాడు ఒక్కడే ఇంద్రుడు అమృత కుంభంతో పయనించాడు. నేడు సహస్రాధిక దేవపుత్రులు మీరంతా హృదయ కుంభములలో హిందూత్వామృతాన్ని నింపుకొని సమావేశమైనారు. నహస్రశీర్షమైన హృదయం ఒక్కటే, అట్లే మీరెందరైనా ఒకే హృదయంతో ఏకమైన క్షణమిది' అన్నారు.

ప్రధాన కార్యదర్శి ఆప్టేజీ మాట్లాడుతూ 'ఇక జగన్నాథ రథం కదిలింది. ప్రతి వారు చేయికలిపి ధన్యులు కండి' అంటూ అందర్నీ ఆహ్వానించారు.

పు॥పూ॥ శ్రీ గురూజీ మాట్లాడుతూ "విశ్వ హిందూ పరిషత్ భగవదేచ్ఛతో జరిగిందని నా విశ్వాసం. ఒకే సమయంలో అనేకులలో కలిగిన సంకల్పం ఇది. ఆ సంకల్పం ఈ తీర్థ రాజంతో సాకారమైంది. మన ధర్మం ఈశ్వరీయ ప్రసాదం. ఈ ధర్మాన్ని విడవకుండా ఆధునిక కాలంలో సమన్వయించుకొని మన జీవించాలి. అనేక కారణాల వల్ల మనలో ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నది. దానికి పెంచుకొని మనమంతా హిందూత్వ కణాలుగా రూపొందాలి. ఈ సమ్మేళనం మన చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది. మన హైందవ నికేతనం సమస్త విశ్వంలో గగనతలాన సమున్నతంగా ఎగురుతుంది. అందుకు మన పరిశ్రమ ప్రారంభం కావాలి. నేటినుండే పని ప్రారంభిద్దాం'.

తిరుపతిలోని ధర్మసమ్మేళనంలో పెజావర్ స్వామి మాట్లాడుతూ 'సమాజ కల్యాణం కోసం మనం ఎంత ప్రయత్నిస్తే భగవంతుడు అంత సంతృప్తి పడతాడు. సమజంలో ఎక్కడ దైన్యం ఉంటే అక్కడ మనమంతా ఆత్మార్పణ చేసి సమానత్వం సాధించాలి'. అన్నారు.



పు॥పూ॥ బాలాసాహెబ్ దేవరస్‌జీ మాట్లాడుతూ 'మన వివిధ సాంప్రదాయాల వెనుక ఒకే సూత్రం, ఒకే చిరంతన తత్వం ఉన్నదనే సత్యం ప్రజలకు అవగతమయ్యే విధంగా వివిధ సంప్రదాయాల పెద్దలు తమ తమ మత సిద్ధాంతాలను వివరించాలి. ప్రయాగ సమ్మేళనం తర్వాత వివిధ సంప్రదాయాల మధ్య పెరిగిన అన్యోన్యత కొనసాగాలి. హిందూ సంఘటన కమ్యునల్ కావడం అసంభవం. ఏ మతాన్ని అనుసరించిన మోక్షం లభిస్తుందని హిందూ ధర్మం విశ్వసిస్తుంది. ఐతే ఈ ఔదర్యాన్ని ఇతరులు దుర్వినియోగం చేయకుండా జాగ్రత్త పడాలి. సిద్ధాంతానికి, ఆచరణకు మధ్య అంతరం వల్ల సమాజం పతనమౌతుంది. దీనిని తగ్గించాలి. సిద్ధాంతాలను వ్యక్తిగత జీవనంలోకి గృహస్థ జీవనంలోకి తీసుకొని రావాలి' అని పేర్కొన్నారు (27.1.1975/జాగృతి).

పుష్పగిరి పీఠాధిపతి మాట్లాడుతూ 'మానవుడు మాధవుడుగా జీవించడానికి వేదములు ప్రకటించ బడ్డాయి. పాశ్చాత్యులు ఇంజక్షన్‌ల ద్వారా స్లోపాయిజన్ ఎక్కించి మన ధర్మాన్ని సడలించే ప్రయత్నాన్ని చేస్తున్నారు. నేడు అధర్మం ప్రబలతోంది. మనమంతా విద్యారణ్యులం కావాలి. ధర్మ రక్షణ కోసం శత్రు సంహారం చేయవచ్చు తప్పులేదు' అన్నారు. (27.1.1975/జాగృతి).

ఈ విధంగా అడుగడుగునా ఎందరో సాధుసంతులు, పీఠాధిపతులు, మఠాధిపతులు, పండితులు, మేధావులు నిరంతరంగా మార్గదర్శనం చేస్తూ విశ్వహిందూ పరిషత్‌ను సమాజ వ్యాప్తం చేస్తూ వచ్చారు.


విశ్వహిందూ పరిషత్ తొలినాళ్లలో ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ హిందూ ధర్మ రక్షణకు ఎందరో తను, మన, ధన పూర్వకంగా సహకరిస్తూ వచ్చారు. వీరిలో ముఖ్యులు శృంగేరి, కంచి, కుర్తాళం పీఠాధి పతులు, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా, జిల్లెలమూడి మాతృశ్రీ, గీతాప్రెస్ అధిపతులు హనుమాన్ ప్రసాద్ పోద్దార్, కాళీబాబా, అఖిల భారత సాధున్యాయక్‌లు స్వామి నిత్యానందగిరి, స్వామి రామకృష్ణానంద, స్వామి హంసానంద, స్వామి భౌమానంద, స్వామి కేశవతీర్థ, స్వామి శంభానంద, మాతాశ్రీ నిరంజనా నందగిరి, ఉమామహేశ్వర పండితులు, మాధవ రాయశర్మ మొదలగువారే కాక అనేక మంది సహకరించారు. నేడు అనేకమైన ఆయామాలతో విశ్వహిందూ పరిషత్ విరాట్ రూపాన్ని సంతరించు కున్నదంటే అతిశయోక్తి కాదు. ఏకాత్మతా యజ్ఞం, ఏకాత్మతా రథయాత్ర, సత్య రథయాత్ర, సాప్తాహిక మిలన్‌లు, దీక్షలు, అనేక ఉత్సవాలు, గోసంరక్షణ, సంఘటనాత్మక, ఆందోళనాత్మక, రచనాత్మక, సత్‌సంఘాలు, బాలసంస్కార, శ్రమశక్తి సాధన, మాతృశక్తి, సాధారణ సత్సంఘాలు నిర్వహిస్తున్నారు. ఏకలవ్య విద్యాలయాలతో విద్యార్థులలో సర్వాంగీణ ఉన్నతికి ప్రయత్నిస్తున్నారు. ఎన్నో సేవా ప్రకల్పాలు నిర్వహిస్తున్నారు. వీటితోపాటుగా గోరక్షా ఉద్యమం, అల్‌కబీర్ వ్యతిరేక ఉద్యమం, విశ్వమంగళ గోగ్రామ యాత్ర, రామసేతు పరిరక్షణ, అమరనాథ్ ఉద్యమం, తిరుపతి ఏడుకొండల ఉద్యమం నిర్వహిస్తూ వచ్చారు. ఉద్యమాలలో తలమానికమైన రామజన్మ భూమి విముక్తి ఉద్యమం మనందరికి గర్వకారణం. రామజ్యోతి, రామశిల, రామచరణ పాదుక ఉద్యమాలు మనం చూశాం. వీటితోపాటుగా దైనందిన జీవితంలో ధర్మాచరణకు తలమానికమైన ఎన్నో ఉద్యమాలు నిర్వహిస్తుంది.

వీటన్నింటికి ప్రత్యక్ష సాక్షిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రతి హిందువు ఇంటి గడపకు సమాచారాన్ని చేరవేస్తున్న పత్రిక మన జాగృతి. నిరంతరం సేవ చేస్తూ తానూ 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఇదే కృషి కలకాలం సాగుతుందని ఆశిద్దాం.

సర్వధారి దీపావళి ప్రత్యేక సంచిక




'జా'గృతి' ప్రారంభించి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వెలువరించిన సంచిక. దేశాభివృద్ధి, ఆర్థిక పురోగమనం ప్రత్యేకాంశాలు వ్యాసాలు ప్రచురించారు. ఏకాత్మ మానవతావాద ప్రవక్త దీనదయాళ్ ఉపాధ్యాయ విరచిత 'జాతీయ జీవనానికి అనుకూలమైన ఆర్థిక రచన వ్యాసం ఇందులో కనిపిస్తుంది. జాతీయ ప్రయోజనాలు ముడిపడి ఉన్న ఆర్థికాంశాలు (దత్తోపంత్ ఠేంగ్డీ), సెభాష్! వేణుగోపాలరెడ్డి (ఆర్‌బీఐ) (ఎస్. గురుమూర్తి), అమెరికాకు స్థానం లేదని చెప్పండి (వాకాటి), అమెరికా ఆర్థిక వ్యవస్థ ఎందుకు కుప్పకూలింది? (డా. భరత్ ఝుంఝుంవాలా) వంటి వారి వ్యాసాలు ఉన్నాయి. ప్రతిది సులభమ్ముగా సాధ్యపడదు లెమ్ము ప్రగతి చూడక వదరుట తగదు సుమ్ము (అరుణ్‌శౌరీ), గతించిపోయిన లైసెన్స్ పర్మిట్ కోటా రాజ్యం మళ్లీ వస్తుందా (టీహెచ్ చౌదరి), మరో పది కోట్ల మందిని దారిద్ర్యరేఖ దిగువకు నెట్టిన ఆహార ద్రవ్యోల్బణం (రుద్రదత్) వంటి విశ్లేషణలను ఈ సంచికలో ప్రచురించారు. కథలు (తాడేపల్లి పతంజలి, నందిరాజు పద్మలతా జయరాం), కవితలు (రాళ్లబండి కవితాప్రసాద్ మొదలైనవారివి) ఇందులో ఉన్నాయి. **(అక్టోబర్ 27, 2008)**



BEL... COMPLETING THE BIGGER NAVAL PICTURE

DEFENCE TECHNOLOGY TRUSTED BY THE ARMED FORCES TO SECURE INDIA'S SEA SPACE





- BEL is the lead integrator of LR SAM Systems
- Jointly developed by IAI, Israel and DRDO to defend against any type of airborne threat
- The system is capable of simultaneously tracking multiple seaborne targets

Military Communications • Radars • Naval Systems • C4I Systems • Weapon Systems • Electronic Warfare • Avionics • Tank Electronics • Gun Upgrades • Homeland Security & Smart Cities

BHARAT ELECTRONICS LIMITED

Registered & Corporate Office, Outer Ring Road, Nagavara, Bengaluru - 560 045. Tel: +91 80 25039300. Fax: +91 80 25039291. Toll free: 1800 425 0433. CIN: L32309KA1954GOI000787 www.bel-india.in

Empowering the Nation's Defence Forces

UR GROUND ENGINEERING PRIVATE LIMITED

GEO-TECHNICAL SOLUTION PROVIDERS

URGE

Specialist Consultants and Contractors for Design and Installation of

Micro piles, Soil Anchors, Rock Anchors, Shoring of deep excavations, Slope Stabilization, underpinning of the existing structures, Foundation in difficult conditions, soil improvement using grouting, Reinforced earth walls, Guniting, Shotcreting, Strengthening of existing structures, concrete repairs etc.

Our esteemed clients include

Larsen & Toubro (Chennai, Hyderabad, Mumbai), K.Rahrja IT Park (Hyderabad) Ltd, Manjeera Constructions (Hyderabad), Embassy Group (Bengaluru), Shanta Shriram Constructions (Hyderabad), Mantri Developers (Hyderabad, Bengaluru), Mangalore Refineries (Mangalore), Dix Engineering (Mangalore), KNRCL (Hyderabad), Net Net Ventures (Hyderabad), Yashoda Hospitals (Hyderabad), Live Hospitals (Hyderabad), Ascendas IT park (Chennai, Hyderabad), Saket Engineers (Hyderabad), Brigade Group (Kerala,Bengaluru), Kalyani Developers (Bengaluru), Synergy Group (Bangalore), ITC Hotels (Andhra Pradesh), Sattva Developers, (Bangalore), Sai Construction (Bangalore), Birla Estates Pvt Ltd (Mumbai), Thiruvath Builders (Kerala), Kottaraka Govt.Hospital (Kerala).

Consultants we work with

Engineers India Ltd (New Delhi), Synergy Property Developers and Consultants (Bengaluru), Design Tree Consultants (Bengaluru), Potential Semac (Hyderabad, Bengaluru), Buro Engineers (Chennai), L&T EDRC, Alex Jacob (Chennai), Satya Vani Consultants(Hyderabad), ASA Consultants(Hyderabad), Continental Consultants(Hyderabad), Ecalbre (Chennai), Mahimtura Consultants(Mumbai), Sterling Consultants (Mumbai).



Please contact for any Geotechnical / Foundation related problems at

Regd Office:
Flat No.310-B, Datta Sai Complex,
RTC Cross Road, Chikkadpally,
Hyderabad 500020
Ph:040-27618108/9346238108
website: www.urgepl.com,
Email: ram@urgepl.com

Chennai Office:
172, Lamech Street,
Janaki Nagar, Valasaravakkam
Chennai - 600 087.
Ph:044-24868810/9940098355,
website: www.urgepl.com,
Email: admin@urgepl.com

Bangalore Office:
No.5, 4th Cross, Giddappa Block,
RT nagar, Ganga Nagar,
Bangalore 500032
Ph: 9746350020,
website: www.urgepl.com,
Email: admin@urgepl.com

స్వరాజ్య భారతి సమరనాదాలు



- నాలుగు యుద్ధాల్లో భారత్ అజేయ శక్తి
- నెహ్రూ మెతక వైఖరితో లఢక్‌లోకి చైనా
- చైనా అనుభవంతో స్వావలంబన దిశగా...
- 'దేశం నీ అండన ఇందిరాజీ' జనసంఘం భరోసా

స్వతంత్ర భారతదేశం ఇప్పటి వరకూ ఐదు యుద్ధాలను ఎదుర్కొన్నది. ఈ యుద్ధాలలో ఒక్కటి తప్ప, మిగతావన్నీ పాకిస్థాన్‌తో జరిగాయి. ఆ పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధాలు అన్నింటిలో భారత్ పైచేయి సాధించింది. చైనాతో జరిగిన ఒకే ఒక యుద్ధంలో భారత్ వెనుకంజ వేయకతప్పలేదు. 1947-48లో మొదటి యుద్ధం కాశ్మీర్ విలీన సమస్యల వల్ల జరిగింది. భారత్ పైచేయిగా ఉన్న సమయంలో ఐక్యరాజ్య సమితి (ఐరాస) జోక్యంతో యుద్ధ విరమణవల్ల ప్రస్తుతం మనం పాక్ ఆక్రమిత కాశ్మీర్‌గా పిలుస్తున్న, కాశ్మీర్ సంస్థానంలోని భాగాలను కోల్పోయాం. 1962లో చైనాతో జరిగిన యుద్ధంలో కూడా కాల్పుల విరమణ జరిగిన కాలానికి, భారత్ అక్సాయ్‌చిన్ భూభాగాన్ని కోల్పోయింది. ఆ తర్వాత భారత్ క్రమంగా బలపడుతూ, పాకిస్తాన్‌కు ప్రతి యుద్ధంలోనూ ధీటుగా జవాబిచ్చింది. 1971లో జరిగిన యుద్ధంలో భారత్ పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించి, బంగ్లాదేశ్ ఏర్పడటానికి కారణమయ్యింది. పాకిస్తాన్‌తో 1999లో జరిగిన కార్గిల్ యుద్ధం చివరిది. ఈ మధ్య కాలంలో సరిహద్దుల వెంట అనంఖ్యాకంగా సైనిక సంఘర్షణలు జరిగాయి. ఇక ఒక్కొక్క యుద్ధం వివరాలను, వార్తలను 'జాగృతి' ఎలా నమోదు చేసిందో, వ్యాఖ్యానించిందో చూద్దాం.



నీతీష్‌రెడ్డి
విశ్రాంత డైరెక్టర్, డీఆర్‌డీఓ

ఈ యుద్ధాలన్నింటిలో భారత సైన్యం మన సరిహద్దులను కాపాడటంలో చూపిన శౌర్యం, తెగువ అసాధారణం. ఆ కారణంగానే భారత్ సైన్యం ప్రపంచంలోని ప్రముఖ సైనికశక్తిగా పేరుగాంచింది. చైనా యుద్ధం మినహా మిగతా యుద్ధాలలో భారత సైన్యం పోరాటపటిమ, ఆధునిక ఆయుధాలు కలిగి, అంతర్జాతీయ అండ గలిగిన శత్రు సైన్యాలను ఎదుర్కొన్న తీరు ప్రపంచ దేశాలకు తెలిసింది. భారత్ త్రివిధ దళాలు తమ శక్తి పాటవాలను చూపించిన తీరు శ్లాఘనీయం.

మొదటి కాశ్మీర్‌యుద్ధం 1947-48

స్వాతంత్ర్యం వచ్చిన మరుక్షణంలో, పాకిస్తాన్ జమ్ము కాశ్మీర్‌లోకి చొరబడి, ఆక్రమింప చూసింది. కాశ్మీర్‌ను కలుపుకోవటానికి పాకిస్తాన్ చేసిన దుస్సాహసమే, పాక్ భారత్ యుద్ధాలకు కారణం. దేశ విభజన సమయంలో కాశ్మీర్ రాజు హరిసింగ్ తటస్థవైఖరి అవలంబించాడు. నిజానికి విలీనం విషయంలో తాత్సారం చేశారు. పాకిస్తాన్ కాశ్మీర్‌పై దురాక్రమణకు దిగింది. ఈ యుద్ధం అక్టోబర్ 22, 1947న మొదలై, జనవరి 5, 1949 వరకు జరిగింది. పాకిస్తాన్ గిరిజన తెగలకు ఆయుధాలు ఇచ్చి, భారత్‌పై దాడికి రెచ్చగొట్టి పంపింది. వాళ్లు సరిహద్దు దాటి బారాముల్ల వరకు వచ్చి, శ్రీనగర్‌ను ఆక్రమించుకునే దిశగా కదిలారు అప్పటివరకు సందిగ్ధంలో ఉన్న డోగ్రా మహారాజు హరిసింగ్ భారత్ సహాయాన్ని అర్థించగా, సైన్యం రంగంలోకి దిగింది. అప్పటి ప్రధాని నెహ్రూ ఐరాస జోక్యాన్ని కోరారు. భారత సైన్యం శ్రీనగర్‌ను కాపాడి ముందుకు వెళ్తున్న సమయంలో, కాల్పుల విరమణ ప్రకటించారు. అప్పటికే సైన్యం మెంధర్, పూంచ్, జజిలా, కార్గిల్, లఢక్‌లను కాపాడింది. ఆనాటి ప్రభుత్వం తలుచుకుంటే ఇంకా కొంత భూభాగం మనకు దక్కి ఉండేది. ఆగస్ట్ 13, 1948న ఐరాస. తీర్మానాన్ని ఉల్లంఘించిన పాకిస్తాన్, దాడులు ఆపలేదు. 1948 నవంబర్‌లో భారత సైన్యం విజయాలను చూసి పాకిస్తాన్ డిసెంబర్ 31న కాల్పుల విరమణకు అంగీకరించింది. భారత్ 2000 మందికి పైగా సైనికులను కోల్పోయింది. జనవరి 1, 1949న అమలులోకి వచ్చిన ఒప్పందం ప్రకారం వాస్తవ అధీనరేఖ ఏర్పడింది. భారత సైన్యం గెలుపుబాటలో ఉన్నప్పుడు వెనక్కి లాగటం అప్పటి ప్రధాని తప్పుడు నిర్ణయంగా అందరూ దుయ్యబట్టారు. దీనికి కాశ్మీర్ తాత్కాలిక ప్రభుత్వాధినేత షేక్ అబ్దుల్లా కారణంగా చెబుతారు. ఈ వార్తలను 'జాగృతి' 1948-49 సంచికలలో మనం చూడవచ్చు.

'కాశ్మీర్ భవితవ్యాన్ని జనవాక్యం ఎలా నిర్ధారించబోతోంది' అన్న శీర్షికతో - శార్వరీయ, విభజన అనివార్యం మౌతుందా - కాశ్మీర్ కేసరి తెరవెనక బాగోతం పేరుతో, షేక్ అబ్దుల్లా ఆడిన "ప్లెబిసైట్" నాటకం అంతా కళ్లకు కట్టినట్లు వివరించారు. 1949 ఫిబ్రవరి 12 సంచికలో "కాశ్మీర్" శీర్షికన భద్రతా సమితి పంపిన కాశ్మీర్ విచారణ సంఘం వారు ఢిల్లీ చేరుకున్నారని, దారిలో పాకిస్తాన్‌తో సంప్రదించారని రాశారు. భారత్ సైన్యాధిపత్యం స్వీకరించిన జనరల్ కరియప్ప అదే నెలలో జమ్ము సందర్శిస్తారని గూడా రాశారు.

1965 పాకిస్తాన్ యుద్ధం

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన రెండవ యుద్ధం, పాకిస్తాన్ రన్ ఆఫ్ కచ్ వద్ద ఏప్రిల్ 23,1965లో భారత్ భూభాగంపై



దాడితో ప్రారంభమయింది. దీనిని రెండవ కాశ్మీర్ యుద్ధం అని కూడా అంటారు. కొన్ని చిన్న చిన్న సరిహద్దు ఘర్షణలలో ప్రారంభించి, అమెరికా అండ చూసుకొని పాకిస్తాన్ పూర్తి యుద్ధాన్ని ప్రారంభించింది. కాశ్మీర్, పంజాబ్ సరిహద్దుల వెంబడి భారత్ ఎదురు దాడిచేసి సరిహద్దు దాటింది. మొదట పాటన్ ట్యాంకులతో కొంత పైచెయ్యి సాధించిన పాకిస్తాన్, భారత వాయుదళం దాడికి దిగటంతో దెబ్బతిన్నది (ఇందులో భాగమైన లొంగోవాల్ యుద్ధం ఆధారంగా నిర్మించిన బోర్డర్ సినిమా ఎంతో విజయం సాధించింది). సెప్టెంబరు 6,1965లో భారత సైన్యానికి చెందిన 15వ పదాతి దళం మేజర్ జనరల్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఇచ్ఛోగిల్ కాలువ దాటి, బాక్రి గ్రామంలో వంతెన మీదుగా లాహోర్ పరిసరాలకు చేరుకుంది. లాహోర్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆక్రమించేలోగా, అమెరికా తన పౌరులను లాహోర్ నుండి తరలించేందుకు వీలుగా, తాత్కాలికంగా కాల్పుల విరమణ కోరింది. ఈలోగా పాకిస్తాన్ కూడదీసుకొని శాబర్ జెట్‌లతో దాడిచేసి భారత్ సైన్యాన్ని వెనక్కి నెట్టింది. సియాల్‌కోట, ఖేమ్ ఖరాన్ వద్ద జరిగిన యుద్ధాలలో భారత్ తీవ్ర ప్రతిఘటనతో పాకిస్తాన్ సైన్యాలు కకావికలమయ్యాయి. భారత్ 4వ మౌంటెన్ డివిజన్ చేసిన 'అసల్ ఉత్తర్ యుద్ధం'లో పాకిస్తాన్ 100 పైగా పాటన్ ట్యాంకులను కోల్పోయింది. అమెరికా అందించిన ఈ పాటన్ ట్యాంకుల శకలాలతో ఆ ప్రాంతం నిండిపోయింది. దీనిని 'పాటన్ నగర్'గా పిలుస్తారు. భారత నావికాదళం కూడా తన తడఖా చూపించి పాకిస్తాన్ నావికాదళాలను, జలాంతర్గాములను కట్టడి చేసింది. పాకిస్తాన్ ప్రత్యేక కమాండోలను వందల సంఖ్యలో హల్వారా, పఠాన్‌కోట్, ఆదమ్‌పూర్‌లను గురిచేసుకుని విమానాల ద్వారా 'ఎయిర్‌డ్రాప్' చేసింది. అందులో పది, పదిహేను మంది తప్ప ఎవ్వరూ బతికి బట్టకట్టలేదు. ప్రత్యేక దళ కమాండర్ మేజర్ భుట్టో అరెస్ట్ అయ్యారు. సెప్టెంబర్ 22,1965న మళ్లీ ఐరాస తీర్మానంతో, రష్యా మధ్యవర్తిత్వంలో భారత్-పాక్‌లు తాష్కెంట్‌లో జరిగిన ఒప్పందం ప్రకారం ఫిబ్రవరి 25,1966 లోగా, ఆగస్ట్ నాటి పూర్వ స్థానాలకు సైన్యాలను తరలించాలని అంగీకారానికి వచ్చాయి. ఆ రకంగా మళ్లీ రెండవసారి భారత్ పాక్ ఆక్రమిత ప్రాంతాలను తిరిగి రాబట్టుకునే అవకాశం కోల్పోయింది.

1965 భారత్-పాక్ యుద్ధ సమయంలో, ''దురాక్రమణ సాగిస్తున్న ఆయుబ్‌తో చర్చ అవమానకరం'' (6.12.1965) అనే శీర్షికన, ఆనాటి జనసంఘ్ అఖిల భారత సంఘటనా కార్యదర్శి సుందర్‌సింగ్ భండారీ ప్రసంగ వివరాలు ఇచ్చారు. గుంటూరు స్వరాజ్ మైదానంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ జనసంఘ ప్రతినిధి సందర్భంలో ప్రసంగిస్తూ భండారీ, జనసంఘ్ ఆది నుంచీ ప్రబోధిస్తున్న స్వావలంబన, స్వాభిమానం అనే సూత్రాలకు ప్రజాభిమానం లభించిందని, విదేశాలపై అతిగా ఆధారపడటంవల్ల ఏర్పడిన దుష్పరిణామాల నుండి దేశం బయటపడాలని ఉద్బోధించారు. ఆ సభల ఊరేగింపులో ఆటంబాంబు తయారు చెయ్యాలని నినాదుల ఇచ్చారని కూడా రాశారు. అదే సంచికలో 9వ పేజీలో 'కాశ్మీర్‌లో భారత సేనల పురోగమనం' పేరుతో కాలం ఇచ్చారు.

'కచ్ ఒప్పందం జాతీయ ప్రయోజనాలకు వెన్నుపోటు' (జాగృతి/ 5.7.1965) శీర్షికన భారత్ సార్వభౌమాధికారాన్ని మధ్యవర్తిత్వా నికి నివేదించడం అవమానించడమేనంటూ జనసంఘ్ వెలువరించిన ప్రకటనను, ఒప్పందానికి నిరసనగా ఢిల్లీలో ప్రదర్శనలు చేసిన అటల్ బిహారీ వాజపేయి సహా 40మంది జనసంఘ్ కార్యకర్తలను అరెస్టు చేసిన సమాచారం గురించి వెలువరించారు. 'మనకు మిత్రులెవరో శత్రులెవరో నిరూపించిన చారిత్రిక ఘట్టం' (1.11.1965) శీర్షికన బుద్ధవరపు వెంకటరత్నం వ్యాసాన్ని 'మూడువారాల పాక్ యుద్ధం నేర్పిన గుణపాఠాలు' అన్న వ్యాఖ్యతో కలిపి ప్రచురించారు.

'మక్కా ఆయూబ్ అబ్దుల్లా భేటీలో కాశ్మీర్‌పై పాక్ దాడికి నిర్ణయం?', "మాకు ఆయుధాలు ఇప్పించండి, పాక్ దుండగీడ్లను తరిమేస్తాము' అనే వార్తా కథనాలు(జాగృతి/ 6.9.1965) కాశ్మీరీలు జనసంఘ నాయకులకు చేసిన విజ్ఞప్తులే.

1971 యుద్ధం - బంగ్లాదేశ్ ఆవిర్భావం

ఇది భారత్-పాక్‌ల మధ్య జరిగిన మూడవ యుద్ధం, దానిని ప్రారంభించింది కూడా పాకిస్తానే. డిసెంబర్ 3, 1971 పాకిస్తాన్ వైమానిక దళం, భారత్‌కు చెందిన 11 వైమానిక స్థావరాలపై రాత్రి మాటున ముందస్తు దాడిచేసింది. ఈ దాడులన్నీ అప్పటి పాక్ అంతర్భాగం తూర్పు పాకిస్తాన్‌లోని ఢాకా నుండి, భారత వైమానిక కేంద్రాలు అవంతిపుర, శ్రీనగర్, సిర్సా, అంబాలా, హల్వారా, అమృత్‌సర్, పఠాన్‌కోట్‌పై ఒకేసారి చేసింది. భారత త్రివిధ దళాలు ఐక్యంగా పోరాటాన్ని ప్రారంభించాయి. డిసెంబర్ 16, 1971 వరకు జరిగిన ఈ యుద్ధంలో దాదాపు లక్ష మంది పాకిస్తాన్ సైనికులు భారత్ సైన్యం ముందు మోకరిల్లారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ యుద్ధానంతరం తూర్పు పాకిస్తాను విడదీసి, బంగ్లాదేశ్‌గా ఆవిర్భవింపజేసింది. ఇప్పటికీ మనం డిసెంబర్ 16ను విజయ్ దివస్‌గా జరుపుకుంటాం.




ఈ యుద్ధ విశేషాలను 'జాగృతి'లో ఎంతో విస్తృతంగా ప్రచురించారు. డిసెంబర్ 6,1971 సంచికలో 'దేశం నీ అండన ఉంది ఇందిరాజీ' శీర్షికలో 'లే! కదన కాళివలె కనకదుర్గ వలె లే!!, పాతికేండ్ల దుష్ట చరిత్రకు భరత వాక్యం పలుకుదాం' అని నినదించింది. 'అవును ఎదుర్కొనాలి, ఎదుర్కొని తీరుదాం, దేశం నీ అండన ఉంది ఇందిరా జీ' అంటూ భరోసా ఇద్దాం అని రాసింది. అవసరమైన సహాయ, సహకారాలు ఇద్దాం, తను, మన, ధన పూర్వకమైన సమస్త త్యాగాలను ధారపోద్దాం, పాతికేళ్ల పాక్ దుష్ట చరిత్రకు ఇక భరతవాక్యం పలకాలని, భారత్‌పై ఇకపై ఎవ్వరూ సాధింపులు, వేధింపులు చేయజాలనంత గట్టిగా శత్రువుల కాళ్లు విరగగొట్టాలని, ఇందిర నుండి జాతి ఆశిస్తున్నది ఇదేనని జాగృతి ఉద్బోధించింది. ఇంతవరకు సాత్విక భారతాన్ని చూసిన పాక్-చైనాలకు, క్షాత్ర భారతాన్ని చూపించాలని, మతాలు, పార్టీలు, ముఠాలకు, ప్రాంతాలకు అతీతంగా, పాతికేండ్లుగా సాగుతున్న దౌష్ట్యానికి శాశ్వత ముగింపు పలకడమే లక్ష్యంగా ఐక్యంగా ఉవ్వెత్తు లేచి ప్రభుత్వానికి అండగా నిలబడాలని పిలుపునిచ్చింది.

'గింగిరాలు తిరిగిపోతున్న పాకిస్తాన్' (జాగృతి/ 13.12.1971) శీర్షికతో యుద్ధం పూర్తి వివరాలను అందించారు. దీనిని 'సమర సమాచార్' అంటారు. డిసెంబర్ 4న భారత్ వైమానిక దళాలు జరిపిన తిరుగుదాడి, అదేరోజు నలువైపుల నుండి తూర్పు పాకిస్తాన్‌లోకి ప్రవేశించిన భారత సైన్యం, డిసెంబర్ 7న భారత సైన్యాలు హెలికాప్టర్ల ద్వారా తూర్పు రంగం సిల్హెంట్‌లో దిగడం, పశ్చిమ రంగంలో బార్మేర్ విభాగంలో పదాతిదళాల వీరవిహారం, పశ్చిమ పాకిస్తాన్‌లోని డెరాబాబాని జయించడంలో కెప్టెన్ అహల్వత్ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చిట్టగాంగ్ ముట్టడిలో భారత నావికాదళ తెగువను ఎంతో వివరంగా రాశారు. డిసెంబర్ 9న మన వైమానిక దళం పాకిస్తాన్ నౌకలకు కలిగించిన నష్టాన్ని, విశాఖపట్నం వద్ద ఘాజీ జలాంతర్గామి ముంచివేతల వివరాలు ప్రచురించారు. డిసెంబర్ 10 కల్లా భారత్ సైన్యాలు మేఘ్నా నది దాటి ఢాకా వైపు పురోగమించిన వైనాన్ని నమోదు చేశారు.

'మీరూ లొంగిపొండి' (జాగృతి/ 13.12.1971) అని తూర్పు పాక్ సైనికులకు జనరల్ మనేక్‌షా ఇచ్చిన సలహా శీర్షికన ఆసక్తికరమైన కథనాన్ని ఇచ్చారు. పశ్చిమ పాకిస్తాన్ సైన్యానికి చెందిన కంపెనీ కమాండర్ సుబేదార్ అబ్దుల్ అనే తూర్పు పాకిస్తాన్ సైనికుడి ఫోటో, అతడు లొంగిపోయిన విషయాన్ని విశ్లేషించారు. 'బుద్ధిమంతుల్లా లొంగిపోయి ప్రాణాలు దక్కించుకోండ'ని ఢాకాలో భారతసైన్య చక్రబంధంలో ఇరుక్కుపోయిన పాక్ సైన్యానికి, జనరల్ మనేక్‌షా మంచి సలహా ఇచ్చారని రాశారు. లొంగిపోయిన సైనికులకు అంతర్జాతీయ న్యాయసూత్రాల ప్రకారం రక్షణ ఇస్తామని హామీ కూడా ఇచ్చారు. ఇది పాక్ సైన్యం మూకుమ్మడిగా లొంగిపోవడానికి, మానసికంగా దెబ్బతినడానికి దోహదం చేసింది. అదే సంచికలో, 'మ్రోగింది రణభేరి', 'ఖబడ్దార్', 'జై జవాన్' శీర్షికలలో పలువురి కవితలు ప్రచురించారు. అటు సైనికశక్తి, ఇటు సంఘశక్తి శీర్షికతో, సరిహద్దులో పురోగమిస్తున్న సైనికుల చిత్రాలతో, ప్రక్కన విజయవాడలో పదసంచలనం చేస్తున్న స్వయంసేవకుల చిత్రాలను ప్రచురించారు.

'సెభాష్ జవాన్స్', శీర్షికన రాసిన వ్యాసంలో 1971 సమరంలో ప్రథమ ఘట్టం ముగిసేసరికి అమెరికా ఆది రాజ్యాలు తికమకలో ఉన్నాయని, నిక్సన్ పాకిస్తాన్‌కు కొత్తగా సైనిక సహాయం చేసే దిశగా, మూర్ఖంగా అడుగులు వేయబోడని ఆశించారు. అమెరికా, చైనాలను దౌత్యపరంగా

అభినందనలతో..



కీ॥శే॥ శ్రీ కంచర్ల రామారావు గారు

ఇండ్‌వెల్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్

సాయినగర్, విజయవాడ

అదుపుచేస్తూ, రాజకీయ సైనికరంగాలలో భారత్ ప్రభుత్వం మరింత 'అఫెన్సివ్'గా పురోగమించడం అత్యవసరం అని రాశారు. 'వేణుగానము చాలునింక, పాంచజన్యము పట్టుమోయి", అనే ఘనశ్యామల గారి గానాన్ని ప్రచురించారు.

'భుట్టోస్తాన్' (జాగృతి/ 27-12-71/ సంపాదకీయం) శీర్షికతో పాకిస్తాన్ యుద్ధం తర్వాత బంగ్లాదేశ్ కోల్పోయి జిన్నాస్తాన్ స్థానంలో భుట్టోస్తాన్ ఏర్పడిందని, అది అలాగే నిలుస్తుంది అనేందుకు వీలులేదని. అటు సింధీలు, బెలూచీలు, ఫక్తూన్‌లు స్వాతంత్ర్యం కోరుతున్నారని 'జాగృతి' రాసింది. అవ్వటికి చీలిపోయిన వశ్చిమ పాకిస్థాన్ 'భుట్టోస్తాన్'గా మారి దీర్ఘకాలం నిలిచేటట్లులేదని, ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని భారత నాయకులు తమ రాజనీతిని రూపొందించుకోవాలని సూచిస్తూ విశ్లేషించారు.


ఆ పరిస్థితులు ఈనాడు సజీవంగా మన ముందున్నాయి. ప్రస్తుత నాయకత్వం ఎంతో లాఘవంగా ఈ వరిస్థితులను భారత్‌కు అనుకూలంగా ఎలా మలుచుకుంటున్నదో చూస్తే, ఆనాటి 'జాగృతి' సంపాదకీయం భవిష్యత్‌లోకి తొంగిచూసి రాసినట్లు అనిపిస్తున్నది.

భారత్‌కు భంగపాటు - 1962 చైనా యుద్ధం

ప్రధాని నెహ్రూ మెతక వైఖరిని ఆసరాగా తీసుకుని, చైనా అక్టోబర్ 20, 1962న భారత్, చైనా సరిహద్దు మెక్‌మహన్ రేఖను ఆనుకుని, లధఖ్‌లలో ఒకేసారి దాడి చేసింది. చైనా దాడి చేయదని, హిందీ-చీనీ భాయి భాయి అన్న నెహ్రూకు ఇది జీవితంలో కోలుకోని దెబ్బగా మిగిలింది. భారత సైన్యం ప్రభుత్వ విధానాల వల్ల ఏ మాత్రం సంసిద్ధంగా లేకపోవడం వల్ల, నెల పైగా జరిగిన యుద్ధం, చివరకు నవంబర్ 21,1962లో, చైనా కాల్పుల విరమణతో ముగిసింది. చైనా హఠాత్తుగా జరిపిన దాడి (1962) భారత్‌కు రాజకీయంగా, సైనికపరంగా అనేక పాఠాలను నేర్పింది. ఆ గాయం గుర్తు భారత్‌ను నిరంతరం అప్రమత్తంగా ఉండే విధంగా హెచ్చరిస్తూ ఉంటుంది.

21-1-1962 జాగృతి సంచిక, సంపాదకీయం ప్రక్కన 'చైనా సరికొత్త దురాక్రమణ' శీర్షికతో దేశమంతా జనజాగరణ కార్యకలాపాలు జరపాలని కేంద్ర జనసంఘ్ అత్యవసర ఆదేశం- త్రొక్కి పెట్టేందుకు ప్రభుత్వయత్నం.. అంటూ వార్తా విశ్లేషణ ఇచ్చారు. జూలై 10,1962 సంచికలోనే 350 మందిలో చైనా చుషుల్‌లోని పోస్టును ఆక్రమించింది. భారతీయ నాయకత్వం కళ్లు మూసుకొని ఎంత భద్రత నటించినా, 1962 వేసవి, ఆ తర్వాత జరిగిన అనేక సరిహద్దు సంఘటనలు, చైనా దురాక్రమణ ఉద్దేశాలను నిలువుటద్దంలో చూపుతున్నాయి. సరిహద్దు ఘర్షణల సంఘటనలు పత్రికలో ప్రచురితం కావటం జనసంఘ్ ప్రకటన ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నది. దేశ నాయకత్వం ఆశావాదం విడిచి, చైనా విధానాన్ని వాస్తవిక దృష్టిలో పునఃరూపొందించుకోవాలని సూచిస్తూ, రక్షణ మంత్రి విదేశీ కార్యక్రమాలు రద్దు చేసుకుని, అప్పటి పరిస్థితులకు అనుగుణంగా, ప్రధానమంత్రి తిరిగి వచ్చేవరకు, దేశం విడిచి వెళ్లరాదని జనసంఘ్ కోరింది.

'లధఖ్ దురాక్రమణ యెడ ఆత్మగౌరవ యువతమగు సాహసోపేత విధానం అనుసరణీయం' (28.9.1962) శీర్షికతో వచ్చిన కథనం అటల్ బిహారీ వాజపేయి తోటి ఎంపీల బృందంతో 'లేహ్'లో జరిపిన పర్యటనకు సంబంధించినది. వాజపేయి పర్యటన స్వీయ అనుభవాలు ఇందులో ఉన్నాయి. 'సరిహద్దులోని వాస్తవిక పరిస్థితిని పార్లమెంటు సభ్యులకు సైతం కనుమరుగు చేసే ప్రభుత్వ విచిత్ర ధోరణి విచారకరం' అని తన వ్యాసంలో అటల్‌జీ






జనరల్ మానేక్‌షా

వ్యాఖ్యానించారు. ఆయన తాము అక్కడ వాస్తవిక రక్షణ పరిస్థితులను తెలుసుకొనటానికి వెళ్లామే కానీ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యవసాయ క్షేత్రాలు చూసి ఆనందించటానికో, లేహ్ ఎంత ఎత్తులో ఉందో, అక్కడ ప్రాణ వాయువు పీల్చటం ఎంత కష్టమో తెలుసుకోవటానికో కాదని చురకలు అంటించారు. సరిహద్దులలో పరిస్థితి ప్రభుత్వం చెబుతున్నంత తేలికగా లేదని చెప్పటానికి శ్రీనగర్ సైనిక ఆసుపత్రిలో భారీగా చేరుతున్న గాయపడ్డ సైనికుల సంఖ్య నిదర్శనమని వేలెత్తి చూపారు. రక్షణశాఖ అధికారులు, ఉద్యోగస్తులతో జరిపిన ఇష్టాగోష్ఠిలో చైనా దురాక్రమణ సమస్య, రాజకీయ సమస్య అని, దానిపై నిర్ణయం లధఖ్ ఉన్నత శిఖరాలలో కాక, న్యూఢిల్లీలోనే ఉన్నదనేది స్పష్టమైన సైనికాభిప్రాయమని తనకు అర్థం అయిందని రాశారు. దురాక్రమణకు గురయిన భూ భాగాలను తిరిగి రాబట్టడమే మన సరిహద్దు విధానంగా, కేంద్ర ప్రభుత్వం దృఢ నిశ్చయంతో పట్టుదల చూపాల్సిన సమయం అని అన్నారు.

'అంతర్జాతీయ కమ్యూనిష్టు ఉద్యమంలో చైనా దురాక్రమణకున్న ప్రాముఖ్యం' (జాగృతి/ 9-11-1962) శీర్షికన 'విజయ' అందించిన వ్యాసాన్ని ప్రచురించారు. ఇందులో కమ్యూనిస్టు దేశాలు తమ సరిహద్దు దేశంలో స్థావరాలు ఏర్పరచుకొని, ఆ చుట్టుపక్కల కమ్యూనిస్టుల ప్రాబల్యం పెంచుకోవడం అనే విధానంలో భాగంగానే, అంతర్జాతీయ కమ్యూనిస్టులు భారత్‌పై చైనా దురాక్రమణకు ఏకగ్రీవంగా ఆశీర్వచనం ఇచ్చారని విశ్లేషించారు. మాస్కో నుండి పారిస్‌కు వెళ్లే మార్గం పెకింగ్ (ఇప్పటి బీజింగ్), కలకత్తాల మీదుగా వెళ్లాలని లెనిన్ ఎప్పుడో అన్నట్లు, కమ్యూనిస్టుల దృక్పథం తేటతెల్లం చేశారు.

ఈ యుద్ధ విశేషాలను 'జాగృతి'లో ఎంతో విస్తృతంగా ప్రచురించారు. డిసెంబర్ 6,1971 సంచికలో 'దేశం నీ అండన ఉంది ఇందిరాజీ' శీర్షికలో 'లే! కదన కాళివలె కనకదుర్గ వలె లే!!, పాతికేండ్ల దుష్ట చరిత్రకు భరత వాక్యం పలుకుదాం' అని నినదించింది. 'అవును ఎదుర్కొనాలి, ఎదుర్కొని తీరుదాం, దేశం నీ అండన ఉంది ఇందిరా జీ' అంటూ భరోసా ఇద్దాం అని రాసింది.


ఘాజీ జలాంతర్గామి

'చైనాతో ఒప్పందానికి పూర్తి స్వేచ్ఛ కావాలనే ప్రధానమంత్రి ధోరణి ప్రజాస్వామ్య విరుద్ధం' (జాగృతి/ 14.9.62) అనే శీర్షిక క్రింద కలకత్తా సభలో అప్పటి జనసంఘ్ ప్రధాన కార్యదర్శి దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రసంగం వివరాలు అందించారు. ఆ ప్రసంగంలో ఉపాధ్యాయ, చైనా ఒక ప్రక్క పంచశీల ఒడంబడిక, టిబెట్ వ్యవహారంతో పాటు దురాక్రమణలు జరుపుతూ భారత్‌ను మోసం చేస్తున్నా, ప్రభుత్వం గుడ్డి నమ్మకంతో, పరిస్థితులను సరిగా విశ్లేషించకుండా బలహీనమైన నిర్ణయాలతో దేశానికి ప్రమాదం కొనితెచ్చుకోకుండా ప్రజలు జాగురూకత వహించాలని, ప్రభుత్వ చైనా అనుకూల చర్యలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం కూడగట్టాలని పిలుపు ఇచ్చిన సంగతి ఇందులో ఉంది.

పాకిస్తాన్, చైనాలతో జరిగిన అయిదు యుద్ధాల నుంచి నేర్చుకున్న గుణపాఠాల వల్ల, భారత్ రక్షణ రంగంలో స్వావలంబన దిశగా అడుగులు వేసింది. ముఖ్యంగా క్షిపణులు, అణ్వస్త్రాలతో ప్రయోగించ గలిగే సుదూర లక్ష్యాలను ఛేదించగలిగే ఖండాంతర క్షిపణులు, రాడార్లు, సోనార్లు, యుద్ధ టాంకులు, శతఘ్నులు, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ పరికరాలు, యుద్ధ విమానాలు, అణుజలాంతర్గాములు మొదలైన వాటి తయారీ.. ఒకటేమిటి, మన సరిహద్దులు కాపాడు కొనడమే గాక, ఆసియా ఖండంలో ప్రబలశక్తిగా ఎదిగే దిశగా చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా 2014లో జాతీయవాద ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత, ఆపరేషన్ శక్తి పేరుతో 'శత్రు నిఘా ఉపగ్రహాలను ధ్వంసం' చేయగలిగిన 'యాంటీ శాటిలైట్' ఆయుధాన్ని విజయవంతంగా పరీక్షించి, ప్రపంచ దేశాలకు రక్షణ సాంకేతిక రంగంలో దీటుగా నిలిచింది. ఈ నేపథ్యంలో 'అప్పటి భారత్ వేరు- ఇప్పటి భారత్ వేరు' అని ప్రపంచానికి చాటి చెప్పినట్లయింది. చైనా లధఖ్‌లో మొదట కాలు దువ్వి, తర్వాత నాలుక కరుచుకుని, తోకముడవటం భారత రక్షణశక్తి, పాటవాలకు ప్రస్తుత ఉదాహరణ.


CONTROL SURFACE FINS


INJECTORS


SERVO ASSY


AIRFRAMES


WIND TUNNEL MODEL


LANDING GEARS


CHARGING DEVICE


MANIFOLD


THRUST MOTOR

ADITYA
PRECITECH PRIVATE LIMITED
An AS9100 D Certified Company

MANUFACTURES OF PRECISION COMPONENTS

Sub - Assemblies & Assemblies for Defence, Aero Space & General Engineering Application.

Office: 5-5-35/205/B, Shakthipuram, Kukatpally, I.E., Hyderabad-500072. T.S, India.

Works: 5-9-264, Rajeev Gandhi nagar, Kukatpally, Hyderabad-500072. T.S, India.

Tel: 040-23720029, Fax: 040-23720027.

MANUFACTURING FACILITIES

- CNC Turning (up to Dia.600mm x 2mtr. Length)
- CNC Milling with 4th axis (up to 2mtr. Length)
- CNC 5 axis wire EDM
- CNC 3 axis EDM
- TIG welding (Titanium, MDN-250, I5 Cd V6, SS, etc.
- Salt Bath Heat Treatment
- EDM Driller (Dia. 0.3mm to Dia. 3.0mm).

INSPECTION FACILITIES

- CMM(3D)
- 2D Height Master
- Profile Projector
- Ultrasonic Thickness testing
- Coating Thickness Testing
- Hardness Testing
- Proof Pressure testing with strain gauges
- Air Plug Gauges
- General Measuring Instruments.

E-mail: info@adityaprecitech.com

URL: www.adityaprecitech.com


SELF-PROTECTION JAMMING POD ASSY


ROCKET MOTOR CASING


4-AXES STABILIZED ANTENNA FOR MARINE SATCOM

జాగృతికి నేను దేహం, ఆత్మ సదాశివ

(మార్చి 16, అక్టోబర్ 27, 2022 లో వ్యవస్థాపక సంపాదకుడు వేంకటరత్నం గారిని కలసినప్పుడు తెలిసిన విషయాలు)

గాంధీజీ హత్య జరిగినప్పటి సంగతి. 'నీ పేరు కనిపిస్తే వెంటనే అరెస్టవుతావు.' 'జాగృతి' స్థాపన సమయంలో పత్రిక బాధ్యతలతో పాటు, పరమ పూజనీయ గురూజీ నుంచి నాకు వచ్చిన హెచ్చరిక ఇది. అనుకున్నట్టే అయింది. గాంధీజీ హత్య జరిగినప్పుడు కైకలూరు వద్ద సత్యాగ్రహోద్యమంలో వేంకటరత్నం అరెస్టయ్యారు. 'జాగృతి' తొలి సంచికనే నిషేధించారు. కృష్ణా జిల్లా కలెక్టర్ క్రోంబి వారెంట్ జారీ చేశాడు. ఆర్ఎస్ఎస్‌పై నిషేధం ఉండగా అవే ఆశయాలతో పనిచేసే ఒక పత్రిక ప్రచురణకు ఎలా అనుమతించారు అంటూ కోర్టులోనే ప్రశ్నించారు. వెంటనే ఆయనను విడుదల చేశారు. ఆ తర్వాత వారానికే ఆర్ఎస్ఎస్ మీద నిషేధం తొలగిపోయింది. వెంటనే 'జాగృతి'ని పునఃప్రారంభించాం. 'జాగృతి'



వ్యవస్థాపక సంపాదకుడితో
వర్తమాన సంపాదకుడు డా।। గోపరాజు

స్థాపన, 97 ఏళ్ల వయసులో ఆనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఆయన నాలుకకు శస్త్ర చికిత్స జరిగినా ఓపికతో వివరించారు.

గాంధీజీ హత్య తరువాత మన వాదనను జనంలోకి తీసుకువెళ్లడంలో వెనుకపడ్డాం అని అభిప్రాయపడిన గురూజీ, ప్రాంతీయ భాషలలో పత్రికలు తేవాలని నిశ్చయించారు. అలా పాంచజన్య (అటల్ బిహారీ వాజపేయి), రాష్ట్రధర్మ (దీనదయాళ్ ఉపాధ్యాయ), జాగృతి (బుద్ధవరపు) సంపాదకత్వంలో ఒకేసారి వెలువడడం ఆరంభించాయి. 'జాగృతి' ప్రచురణకు చుండూరి రెడ్డి సహకరించారు. 1948లోనే రెండు వేల ప్రతులు వెళ్లేవి. 'జాగృతి' మొదటి సంచికకు అడవి బాపిరాజు బొమ్మలు వేసి, ఆశీర్వదించారు. చెల్లపిళ్ల వేంకటశాస్త్రి, విశ్వనాథ సత్యనారాయణ, ఉన్నవ లక్ష్మీనారాయణ, భోగరాజు పట్టాభి సీతారామయ్య, టంగుటూరి ప్రకాశం పంతులు సందేశాలు ఇచ్చారు.

బుద్ధవరపు వారి విషయానికి వస్తే,1942 నుంచి 'ఆంధ్రపత్రిక', 'భారతి' వంటి ప్రఖ్యాత పత్రికలలో రచనలు చేసిన ఆయన 1947 ప్రాంతం లోనే ప్రచారక్‌గా సేవలు అందిస్తూ ఉండేవారు. రెండో సర్‌సంఘచాలక్ మాధవరావ్ సదాశివ గోళ్వాల్కర్ ఆయనను 'జాగృతి' సంపాదకులుగా ఎంపిక చేశారు. 'నీవు పత్రికకు సంపాదకునిగా ఉండాలి.సదాశివరావు మిగిలిన వ్యవహారాలు చూస్తారు' అని స్వయంగా పూజనీయ గోళ్వాల్కర్ నాకు లేఖ రాశారు. దానికి 'నాకు పత్రికా రచనలో అనుభవంలేదు, నాతో సాధ్యమా?'అనే సారాంశంతో ప్రత్యుత్తరం రాశాను. అందుకు గోళ్వాల్కర్ సమాధానం రాస్తూ, 'నీవు పట్టభద్రుడవు. తప్పక నిర్వహించగలవు' అని ప్రోత్సహించారని గుర్తు చేసుకున్నారు వేంకటరత్నం. అలా ఆయన 1948 నుంచి 1957 వరకు సంపాదకులుగా వ్యవహరించారు. ఈయనను అరెస్టు చేసిన తరువాత భండారు సదాశివరావు కొద్దికాలం ఆ బాధ్యతలు చూశారు. తరువాత ఆయన కూడా అరెస్టయ్యారు.

దీన్‌దయాళ్, వాజపేయి, తానూ ప్రాణస్నేహితులమని వేంకటరత్నం గుర్తు చేసుకున్నారు. ఒకసారి రాజమండ్రిలో జరిగిన బహిరంగ సభలో వాజపేయి హిందీ ప్రసంగానికి తెలుగు అనువాద బాధ్యత వేంకటరత్నంకు అప్పగించారు, వాజపేయి హఠాత్తుగా కవితాత్మక ధోరణిలోకి వెళ్లిపోయారట. 'ఆయనేమో మహాకవి. ఆయన కవితాధారను తెలుగులోకి తేవడం నా వల్ల కాలేద'ని వేంకటరత్నం గారు చెప్పారు. సభ అనంతరం, అటల్‌జీ ఆప్యాయంగా, 'పండిత్‌జీ! అలసిపోయి ఉన్నట్టున్నారు కదా! రండి, ఇలా కూర్చోండి.' అని పక్కన కూర్చోబెట్టుకున్నారట. పత్రికల ద్వారా, పత్రికలలో పేరు వేయించుకోవడం ద్వారా కీర్తిప్రతిష్టలు పొందాలనుకోవడం 'క్షుద్ర' భావన అనే ఒక హిందీ పాటను వేంకటరత్నం పదే పదే గుర్తు చేశారు. ఆయన పరవశంతో, సభక్తికంగా చేతులు జోడించి చెప్పే ఇంకొక మాట, 'జాగృతి' వ్యవస్థాపక సంపాదకుడిని నేనే. నేను కేవలం శరీరాన్ని. కానీ, దానికి ఆత్మ భండారు సదాశివరావు.'


తెలుగు పత్రికారంగ చరిత్ర చూస్తే వందలాది పత్రికలు కనిపిస్తాయి. కానీ 'జాగృతి'ని ప్రత్యేక లక్ష్యంతో, చారిత్రక సందర్భంలో ప్రారంభించారు. ఏడున్నర దశాబ్దాల 'జాగృతి'కి ప్రత్యేకతే ఆయువు పట్టు. ఒక్కమాటలో–వాస్తవాలను వక్రీకరించకుండా ప్రజలకు వాటిని ఎరుక పరచడమే 'జాగృతి' పరమోద్దేశం. ఆ ధ్యేయంతో ప్రయాణించింది. ప్రయాణిస్తున్నది.. అత్యవసరపరిస్థితి కాలంలో (1975–1977) సెన్సార్‌షిప్ మధ్య కూడా వాస్తవాలు తెలియచేయడానికి నిబద్ధతతో తన వంతు ప్రయత్నం చేసింది.

హిందూ జీవనం మీద పడిన ఎన్నో అపవాదులకు జవాబు ఇచ్చింది. జాతీయవాదానికి అండగా నిలిచినందుకు చిరకాలం ప్రతికూలత మధ్యనే వెలువడింది. భారతీయత, హిందూత్వ వేర్వేరు కాదు

జాతీయ భావాల శాశ్వత వేదిక



అన్న వాస్తవాన్ని ఉద్యమ స్ఫూర్తితో 'జాగృతి' ప్రచారం చేసింది. స్వాతంత్ర్యోద్యమ చివరి దశకు వచ్చే సరికి ఇలాంటి ఒక విభజనకు చోటు కల్పించారు. అవి రెండూ వేర్వేరని అనడం అసత్యం. ఎందుకంటే, హిందూత్వ మతం కాదు. అదొక జీవన విధానం. ఈ దేశ గమనం. ఈ సత్యాన్ని చెప్పవలసిన బాధ్యతను 'జాగృతి' తనదిగా స్వీకరించింది. అలాగే జాతీయవాదం– నేషనలిజం – గురించి 'జాగృతి' అంతే శ్రద్ధ చూపించింది. ఇదొక చారిత్రక క్రమంలో, జాతిని నిదురలేపినదని, స్వాతంత్ర్య కాంక్షకు మూలమన్న వాస్తవం మరచిపోరాదు. వామపక్షవాదం మాత్రమే పేదల పక్కన నిలబడుతుందన్న ఒక వికృత వాదన బలంగా ప్రచారంలో ఉన్న కాలంలో, పేదల గురించి దేశీయమైన చింతనతో, వాస్తవికతతో ఆలోచించేది,



వకులాభరణం ఆదినాథ్
జిల్లా కార్యదర్శి, బీజేపీ
ఆదిలాబాద్ జిల్లా

దీపావళి
శుభాకాంక్షలు

వేదవ్యాస్
ప్రధాన పట్టణ కార్యదర్శి, బీజేపీ
ఆదిలాబాద్

NEW

PRAGATHI VIDYALAYAM
HIGH SCHOOL & HOSTEL
English Medium
Shanti Nagar, ADILABAD, 9966262689 / 7386939770

C. RAM REDDY M. HIGH SCHOOL & HOSTEL
Nursery to X (English Medium)
Ravindra Nagar, ADILABAD Contact: 7702907322, 7702907344, 7799118897

అనమానతల నిర్మూలనకు ఉపయోగపడేదీ జాతీయవాదమని 'జాగృతి' తెలియచెప్పింది. వామపక్షవాదం పేదల అనుకూలవాదమని ఎవరైనా అంటే అనవచ్చు. కానీ, జాతీయవాదం కూడా పేదల అభ్యున్నతి కోసమేనన్న సంగతిని గుర్తించాలి. మానవీయ కోణం లేకుండా కొన్ని దేశాలు సాధించిన పురోగతి ఏమైందో మనకి తెలుసు. మానవీయ కోణంతో సర్వేజనాస్సుఖినో భవంతు అనగలదు కాబట్టే 'జాగృతి' జాతీయ వాదానికి ప్రణమిల్లుతుంది.

సిద్ధాంతపరమైన 'అంటరానితనం' లేదు కాబట్టి, 'జాగృతి' సంపాదకునిగా అనేక మందిని కలిశాను. వారిలో అన్ని సిద్ధాంతాల వారూ ఉన్నారు. వాకాటి పాండురంగారావు గారితో, ఆర్ఎస్ సుదర్శనంగారితో ఎంతో సాన్నిహిత్యం ఉండేది. కథకునిగా, చింతనాపరునిగా, పత్రికా రచయితగా ఎంతో సృజనాత్మకత ఉన్న వాకాటి గారిని నేను కలిసేనాటికి ఆయన మీద ఉన్న ముద్ర 'లెఫ్ట్'. విమర్శకునిగా ఖ్యాతి ఉన్న సుదర్శనంగారి మీద ఉన్నదీ అలాంటి ముద్రే. ఇలాంటి వారినీ, జాతీయవాదం మీద విశ్వాసం ఉన్నవారినీ నేను కలిపాను. అభిప్రాయాలు పంచుకున్నారు. ఫలితంగా వారు 'నేషనలిజం' అనే అంశం మీద తమకున్న అభిప్రాయాలను సమీక్షించుకున్నారని చెప్పగలను. చివరికి వాకాటి జాతీయభావాలకీ, అవే అభిప్రాయాలు ఉన్న సంఘ పరివార్‌కీ ఎంతో దగ్గరగా వచ్చారు. జాతీయవాదం సంకుచితం కానేకాదు. అందులో వాస్తవికత ఉంది. సత్యం ఉందనడానికి చరిత్రే సాక్ష్యం. కానీ వామపక్ష వాదానికి గీటురాయి జాతీయవాదాన్ని అవహేళన చేయడమనే పోకడ ప్రబలింది. ఇప్పటికీ పత్రికా రంగాన్ని వామపక్షవాదులు శాసిస్తున్నారు. ఈ నేపథ్యంలో వాస్తవాలను కాపాడే బాధ్యతను స్వీకరించిన పత్రికలలో 'జాగృతి' ఒకటి.

ప్రజల భాష అంటే పడికట్టు పదాల పోహళింపు అన్న భ్రమకు 'జాగృతి 'ఏనాడూ గురికాలేదు. ఎప్పుడూ వ్యావహారికాన్నే ఆశ్రయించింది. అలా అని ప్రమాణాల విషయంలో రాజీ పడలేదు. నవల, కథ, విమర్శ, వ్యాసం, కార్టూన్‌ల విషయంలో తనదైన ప్రత్యేకతను సంతరించుకుంది. ఎన్నో పోటీలు నిర్వహిస్తున్నది. 'జాగృతి' పురస్కారం గర్వకారణం అని రచయితలు భావించే స్థాయికి చేరుకుంది. జాతీయవాదం పునాదిగా సాగే జీవన విధానానికీ; రాజకీయ, సామాజిక దృక్పథాలకీ జాగృతి ఎప్పటికీ శాశ్వత వేదిక.

పి. వేణుగోపాల్‌రెడ్డి, పూర్వ సంపాదకులు

జాగృతి, నేను.. నా సారథ్యంలో జాగృతి



తెలుగుభాషలో సుదీర్ఘకాలం నుండి వెలువడుతున్న వారపత్రికలు రెండు– జమీన్‌రైతు, జాగృతి. మొదటి పత్రిక నెల్లూరు జిల్లాకు పరిమితం. 'జాగృతి' ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలోనేగాక తెలుగు వారు ఎక్కువగా ఉన్న చెన్నై, బెంగళూరు, ఢిల్లీ, ముంబై, బరంపురం, నాగపూర్ వంటి కేంద్రాలకూ చేరుతోంది.

'జాగృతి' డిసెంబర్ 18, 1948న ప్రారంభమైనా, క్లిష్టపరిస్థితులలో రెండు సార్లు నిలిపివేశారు. అయినా పునఃప్రారంభమై, పుంజుకొని సాగుతున్నది. పత్రికను నిలబెట్టడానికి శ్రీయుతులు బుద్ధవరపు వేంకటరత్నం, కీర్తిశేషులు తూములూరి లక్ష్మీనారాయణ, భండారు సదాశివరావు, వడ్లమూడి రామమోహన రావు, ఆర్.ఎస్.కె. మూర్తిలతో పాటు పి.వేణుగోపాల్‌రెడ్డి, భీమసేనరావ్ దేశపాండే, జి.వి.ఎల్. నరసింహారావు, ఘనశ్యామల ప్రసాదరావు, పి.వి. రామారావు వంటివారు చేసిన సేవలు అసాధారణమైనవి. పత్రికకు ఆర్థికపుష్టి చేకూర్చడానికి శ్రీయుతులు గోకవరపు రంగారావు, కొమ్మినేని రామారావు అందించిన, అందిస్తున్న సేవలు ఎన్నదగినవి.

నేను 'జాగృతి'ని 1963–64 సంవత్సరాల నుండి చూస్తున్నాను. దీపావళి ప్రత్యేక సంచిక ముఖ చిత్రాన్ని శివకాశిలో ముద్రించేవారు. శ్రీకృష్ణదేవ రాయల ముఖచిత్రం నాపై చెరగని ముద్రవేసింది. 1970–71 సంవత్సరాలలో అనుకొంటాను. నేను కళాశాల విద్యార్థిగా పంపించిన కవితలను బాక్స్ కట్టి దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించటమేగాక, నాటి సంపాదకులు తూములూరి లక్ష్మీనారాయణ నాకు ఒక జాబు రాసి ప్రోత్సహించారు.

అత్యవసర పరిస్థితిలో ఆగిన పత్రిక 1977 ఆగస్టు నుండి పునఃప్రారంభమైంది. అప్పుడు కొంతకాలం సబ్ ఎడిటర్‌గా పనిచేసి ప్రూఫ్‌లు దిద్దటం, వాక్యాలను సరిదిద్దటం వంటివి ఆర్.ఎస్.కె. మూర్తిగారి దగ్గర నేర్చుకున్నాను. భాగ్యనగరంలో విలేకరిగా ఉంటూ తుమ్మలపల్లి హరిహరశర్మగారితో కలసి మంత్రులు, ప్రతిపక్ష నాయకులతో మాట్లాడడం, సాహితీమూర్తుల ఇంటర్వ్యూలు తీసుకోవటం ఎలాగో గమనించాను. 23 సంవత్సరాల విరామం తర్వాత 2003లో మరల సహ సంపాదకునిగా వచ్చాను. రామమోహనరావు గారిచ్చిన ప్రోత్సాహంతో రచనలు చేయటం, సంక్షిప్తం చేయటం, విషయమంతా నిర్దుష్టంగా ఉందో లేదో చూసుకోవటం, కొత్త రచయితలను ప్రోత్సహించి, పాతవారిని అభ్యర్థించి రచనలు రాబట్టటం వంటి పనులు నిర్వహించాను.

2007 డిసెంబరులో రామమోహనరావుగారు స్వర్గస్థులుకాగా, సంపాదక బాధ్యతలు నాకు ఇచ్చారు. 2014 జూన్ మధ్యవరకు ఆ బాధ్యతలు నిర్వహించాను. 'జాగృతి' పత్రిక తొలినాళ్ల నుండి పాఠకులుగా ఉన్న శ్రీయుతులు జొన్నలగడ్డ లక్ష్మీనారాయణ, మన్నవ గిరిధరరావు, చిట్టా దామోదరశాస్త్రి, ఆచార్య ఎస్.వి. శేషగిరిరావు సహకారం లభిస్తుండేది. కొంపెల్ల లక్ష్మీ సమీరజ, శివల పద్మ, సీమ (కొండపల్లి సీతామహాలక్ష్మి) ప్రభృతులు మహిళాజాగృతికి రచనలు అందజేసేవారు. పాలంకి సత్య, దోరవేటి, కలికివాయి మహంకాళి రావు, చలసాని నరేంద్ర, తంగేడు కుంట హెబ్బార్ నాగేశ్వరరావులు స్తంభలేఖకులుగా ఉండేవారు. ప్రధానోపాధ్యాయునిగా పదవీ విరమణ చేసిన బెల్లంకొండ మల్లారెడ్డి ముఖ్య సహాయకులు.

దాదాపు ఆరు దశాబ్దాలపాటు టాబ్లాయిడ్ పరిమాణంలో వెలువడిన 'జాగృతి '2010 అక్టోబరులో మేగజైన్ రూపానికి వచ్చింది. తొలి సంచికకు తిరుపతి చిత్రకారులు సింగంపల్లి సత్యనారాయణ ముఖచిత్రం కూర్చారు. చందాదారుల సంఖ్య పెరిగింది. దీపావళి ప్రత్యేక సంచికను దృష్టిలో ఉంచుకొని నిర్వహించే కథల పోటీకి స్వర్గీయ వాకాటి పాండురంగారావుగారి కుటుంబ తోడ్పాటు ఆరంభమైంది. ఏటేటా వడ్లమూడి రామమోహనరావుగారి స్మారకోపన్యాసాలు జరిగేవి. భద్రాచలంలో 2009లో కథా రచయితలకు, భాగ్యనగరంలో పత్రికా రచయితలకు కార్యశాలలు నిర్వహించుకున్నాం. ఒక చైతన్యవంతమైన సాహిత్యోద్యమ కేంద్రంగా జాగృతి పత్రికను ఆరున్నర సంవత్సరాల పాటు నడిపే భాగ్యం నాకు కలిగింది. అది నాకు ఒక గుర్తింపు నిచ్చింది.

డా॥ విజయసారథి
పూర్వ సంపాదకులు

డా.రామినేని ఫౌండేషన్



డా॥ అయ్యన్న చౌదరి
1929-2000

దీపావళి శుభాకాంక్షలతో

గుంటూరు జిల్లా, బ్రాహ్మణ కోడూరులోని రైతు కుటుంబంలో **1929** అక్టోబర్ **12**న జన్మించిన డా॥రామినేని అయ్యన్న చౌదరి కాశీ హిందూ విశ్వవిద్యాలయంలో ఎమ్.ఎస్.సి పూర్తి చేసి కొంత కాలం ఉపాధ్యాయునిగా పనిచేశాక ఉన్నత చదువులకై అమెరికా వెళ్లి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్‌ను పొందారు. అక్కడే ప్రొఫెసర్‌గా పనిచేశారు. తరువాత స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసి జీవిత పర్యంతం సామాజిక, సాంస్కృతిక, వ్యాపార రంగాలలో కృషి చేస్తు అనేకమంది పేదల జీవితాలలో వెలుగులు నింపారు. డా॥రామినేని అయ్యన్న చౌదరి **70**వ పుట్టినరోజును పురస్కరించుకొని **1999** అక్టోబర్ **12**న రామినేని ఫౌండేషన్‌ను భారతదేశంలో ప్రారంభించారు. అప్పటినుండి కళ, విజ్ఞాన, మానవీయ శాస్త్రాలలో పేరెన్నికగన్న ప్రముఖులను ఈ ఫౌండేషన్ విశిష్ట పురస్కారాలతో సత్కరిస్తున్నది. ఈ ఫౌండేషన్ ద్వారా కరోన ఉధృతి సమయంలో **1500** మందికి రెండుసార్లు వ్యాక్సిన్ వేయించారు. **2000** సం॥లో ఏప్రిల్ **24**న డా॥రామినేని అయ్యన్న చౌదరి భౌతికంగా దూరమైనప్పటికి తల్లిదండ్రులు ఇచ్చిన సంస్కారంతో వారి కుటుంబ సభ్యులు సమాజ సేవకులను ప్రోత్సహించే దిశగా ఈ పురస్కార కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం యథావిధిగా కొనసాగిస్తుండటం ముదావహం!



పాతూరి నాగభూషణం
కన్వీనర్ - డాక్టర్ రామినేని ఫౌండేషన్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా ఇంచార్జి-బి.జె.పి
+91 98481 27605



రామినేని ధర్మప్రచారక్
చైర్మన్ - డాక్టర్ రామినేని ఫౌండేషన్
+91 98499 96690

అర్ధరాత్రి నియంతృత్వం అత్యవసర పరిస్థితి

- జేపీ ఉద్యమానికి జాగృతి బాసట
- సెన్సార్ కళ్లు కప్పిన జాగృతి
- ఇందిర ముందు మోకరిల్లిన తెలుగు కలాలు
- ఎమర్జెన్సీ విధింపు వెనుక రష్యా?

'జాగృతి'/ 30.6.1975 నాటి సంచిక తొలి పేజీ రెండు చిన్న వార్తలు తప్ప ఎనభైశాతం ఖాళీ. ఈ ఖాళీయే స్వతంత్ర భారతదేశ చరిత్రలో 21 మాసాల పాటు ఆవరించిన పెను చీకటిని సంకేతించగలదు. జూన్ 25, 1975 అర్ధరాత్రి నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆంతరంగిక అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. అత్యవసర పరిస్థితి లేదా ఎమర్జెన్సీ లక్షణమే పత్రికారంగాన్ని ఆంక్షలలో ఉంచడం. ఆ నేపథ్యంలో వెలువడిన సంచిక ఇదే. మాస్ట్‌హెడ్ కింద ఎడిటర్: టిఎల్ నారాయణ పేరు ఉంది. తొలిపేజీలో చోటు చేసుకున్న ఆ రెండు వార్తలు-'ఇందిరకు న్యాయవాదిగా ఉండనని పాల్కీవాలా ప్రకటన', 'కాంగీ నుండి హేమాహేమీల గెంటివేత'. అత్యవసర పరిస్థితి కాలంలో దేశంలోని చాలా పత్రికల పరిస్థితి ఇదే. పది పేజీలతోనే ఈ సంచికను 'జాగృతి' సంపాదకమండలి వెలువరించింది. సంపాదకీయం ఉండవలసిన చోట 'ఖాళీ వదిలేస్తున్నాం, క్షమించండి' (పే.3) అన్న వాక్యం ఉంది. పక్కనే 'పాఠక మహాశయులకు' శీర్షిక (ఇది సంపాదకులు టి. లక్ష్మీనారాయణ వారం వారం నిర్వహించిన శీర్షిక)లో కత్తిరింపులు కనిపిస్తాయి. వ్యవస్థ సంక్షోభంలో ఉన్నప్పుడు, ప్రభుత్వ అణచివేత తారస్థాయికి చేరినప్పుడు మాత్రమే సంపాదకీయం జాగాను సంపాదకులు ఖాళీగా విడిచిపెడతారు. మిగిలిన చోట్ల కనిపించే ఖాళీలు సెన్సార్ అధికారుల నిర్వాకం.

ఆంతరంగిక అత్యవసర పరిస్థితి (జూన్ 25,1975- మార్చి 21, 1977) చరిత్రలోకి వెళ్లడం అంటే స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయాన్ని తడమడమే. అయినా అది చరిత్ర. చీకటియుగమైనా, వెలుగు వైభవమైనా ఆ అధ్యయనానికి ప్రాధాన్యం ఉంటుంది. అది ఆ సంఘటనకు తరువాతి కాలాన్ని ప్రభావితం చేసినదే అయి ఉంటుంది కూడా. 1977 తరువాత కాలం నుంచి భారత రాజకీయాలను అత్యవసర పరిస్థితి విధింపు ఫలితాలు మలుపు తిప్పాయి. దీనికి ప్రబల ఉదాహరణ- జనతా పార్టీ ఆవిర్భావం, జనతా ప్రభుత్వం; జనతా పార్టీ నుంచి ఉద్భవించిన భారతీయ జనతాపార్టీ, దేశ రాజకీయాలలో ఈ పార్టీ ప్రభావం. స్థూలంగా కాంగ్రెస్ పతనానికి బీజం వేసిన ఘటన అత్యవసర పరిస్థితి విధింపు. 1971 నుంచి జరిగిన పరిణామాలు అత్యవసర పరిస్థితి వంటి అసాధారణ చర్య దగ్గర ఆగాయి.



లోక్‌నాయక్ జేపీతో పూజనీయ దేవరస్

నగర్‌వాలా కేసు

ఇప్పుడు చదివినా ఈ ఉదంతం జాతిని దిగ్భ్రాంతికి లోను చేస్తుంది. 'జాగృతి', 21.6.1971 సంచిక ఆ పరిశోధనాత్మక ముఖపత్ర కథనంతో వెలువడింది. ఈ కథనం శీర్షిక '60 లక్షల దగా కేసు: ఐదు నిమిషాల్లో పైస్లా!' సాక్షాత్తు నాటి ఆర్థికమంత్రి వైబి చవాన్ దీనిని 'యమ దగా'(ఫ్రాడ్ ఆఫ్ ది సెంచరీ) అని వ్యాఖ్యానించారు. ఇదీ కథనంలో మొదటి వాక్యం: 'దగా జరిగింది. 60 లక్షల రూపాయిలకు స్టేటుబ్యాంకులో. ప్రధాన మంత్రి పేరిట జరిగింది.' ఇంకా విచిత్రం, 'ఐదే ఐదు నిమిషాలలో విచారణ పైస్లా కావడం.. శిక్ష పడిపోవడం.. ఇత్యాదులు సంభవమా? సంభవమే నంటోంది ఢిల్లీలో ఉదంతం'. ఈ కథనంలో మరొక రెండు అంశాలు: 24.5.1971 మధ్యాహ్నం 11.30లకి ప్రధాని ఇందిర పేరిట టెలిఫోన్ వచ్చిందట స్టేటుబ్యాంకు చీఫ్ క్యాషియర్ మల్‌హోత్రాకు. 60 లక్షలు అర్జంటుగా రహస్యంగా తీసుకురమ్మని. మధ్యాహ్నానికల్లా సొమ్ము అందింది. రెండు గంటల్లో దగా అని తేలింది. సాయంత్రానికల్లా దగా ఆరోపణతో నగర్‌వాలా అనే ఆయన నిర్బంధింపబడ్డాడు.' ఇది నాడు దేశంలో సంచలనం సృష్టించింది. దీనికి జేపీ, వినోబా వంటివారు స్పందించకుండా సాధ్యం కూడా కాదు.

సంపూర్ణ విప్లవం: జేపీ


స్వాతంత్ర్య సమరయోధుడు జయప్రకాశ్ నారాయణ్ (జేపీ) తరువాత ఆచార్య వినోబా భావే సర్వోదయ ఉద్యమంలో భాగస్వాములయ్యారు. విద్యార్థులలో అశాంతి, బిహార్, గుజరాత్ వంటి రాష్ట్రాలలో ఉద్యమాలు, రాజకీయ అవినీతి, ధరల పెరుగుదల (ఆహారధాన్యాలు1972 నాటి ధరలకు రెండున్నర రెట్లు పెరిగాయని కాంగ్రెస్ సభ్యుడు కృష్ణకాంత్ రాజ్యసభలో ప్రస్తావించిన అంశాన్ని 'జాగృతి'/2.9.1974 సంచిక సంపాదకీయంలో చర్చించారు), ఆకలి యాత్రలు చూసి ఆయన మళ్లీ క్రియాశీలక రాజకీయాలలో ప్రవేశించారు. 1973 డిసెంబర్‌లో పౌర ప్రజాస్వామ్య పునరుద్ధరణకు

పిలుపునిచ్చి, ప్రజలను చైతన్యవంతం చేయడానికి దేశవ్యాప్తంగా పర్యటించారు. ఇదే సంపూర్ణ విప్లవం. తన ఉద్యమం ధ్యేయాన్ని వివరిస్తూ 'తరుణ్‌భారత్' (లక్నో)కు ఇచ్చిన ఇంటర్వ్యూను 'జాగృతి' (2.9.1974, పే1) అందించింది. విద్యార్థుల సమస్యలు, మధ్య తరగతి ఇక్కట్లు నివారించడానికి ఈ ఉద్యమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. దీనిని కమ్యూనిస్టులు వ్యతిరేకించారు. 'విప్లవ జ్వాలలు సర్వత్రా రగులుకుంటున్నాయి. కమ్యూనిస్టులు దీన్ని వ్యతిరేకించడంలో ఆశ్చర్యం లేదు. విప్లవాన్ని వ్యతిరేకించడం వారికేమీ కొత్తకాదు. 1942లో వారు చేసిందిదే' అని కూడా చురక వేశారు. అందుకే ఈ వార్తా వ్యాఖ్యకు, 'విప్లవజ్వాలలు రగులుతున్నాయి' అని శీర్షిక పెట్టారు. 'జయప్రకాశ్ ఉద్యమం' పేరుతో 'జాగృతి' / 25.11.1974న అందించిన సంపాదకీయంలో, 'జయప్రకాశ్ ఉద్యమాన్ని బీహారు ఉద్యమం అనే దశ దాటిపోయింది. నేడది ప్రజాస్వామ్య రక్షణకై జరిగే పోరాటదశ చేరింది' అని వ్యాఖ్యానించారు. జేపీ ఆరంభించిన బిహార్ తరహా ఉద్యమాన్ని దేశవ్యాప్తం చేయడానికి రాష్ట్రీయ సంఘర్ష సమితిని ఏర్పాటు చేస్తున్నట్టు జేబీ కృపలానీ ఢిల్లీలో ఇచ్చిన ప్రకటనను అదే సంచిక 1వ పేజీలో ప్రచురించారు. ఈ సమితిలో ఎల్‌కే అద్వానీ (జనసంఘ్ అధ్యక్షుడు), అశోక్ మెహతా (పాత కాంగ్రెస్ అధ్యక్షుడు), పీలూ మోదీ (లోక్‌దళ్), సికిందర్ భక్త్, మెహిందర్ కౌర్ (పాత కాంగ్రెస్), కన్వర్‌లాల్‌గుప్తా, మదన్‌లాల్ ఖురానా (జనసంఘ్) నుచేతా కృపలానీ కూడా జేబీ కృపలానీతో పాటు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. జేపీ, ఇతర కాంగ్రెసేతర పక్షాలు ఆరంభించిన ఈ ఉద్య మాన్ని 'జాగృతి' సమర్థించింది. 'జయ ప్రకాశ్ ఉద్యమానికి, జనసంఘ నిర్ణయానికి, యువశక్తి విజృంభణకు, పార్టీల సమైక్యతకు స్వాగతం, సుస్వాగతం' శీర్షికతో (12.4.1974) 'జాగృతి' (పే1) వార్తావ్యాఖ్య వెలువరించింది. యువకులు ఉద్యమించవలసిన అవసరం గురించి ఇందులో ప్రధానంగా చర్చించారు.

'గాంధీజీ అడుగుజాడల్లో జయప్రకాశ్ ప్రజా ఉద్యమం' (2.12.1974) అని 'జాగృతి' (రచన: గంధర్వ) వ్యాఖ్యానించింది. జేపీకి ఆదిలోనే అధికార పార్టీ నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. ఆయన సభల మీద పోలీసులు, యువజన కాంగ్రెస్ జులుం చేసేవి. వీటిని ఖండిస్తూ అదే సంచికలో 'బీహారు ప్రజా ఉద్యమం యెడ ఇందిర మూర్ఖపు పట్టు' పేరుతో ఒక వ్యాసం (జనవాణి) వెలువరించారు. జేపీ మీద లాఠీచార్జి, అదే సమయంలో నానాజీ దేశ్‌ముఖ్ చేయి విరగడం వంటి అంశాలు ఇందులో ఉన్నాయి.

ఇందిర ఎన్నిక వివాదం

అత్యవసర పరిస్థితి రాకను సూచిస్తూ 1974 లోనే లీలగా ఘంటికలు వినిపించాయి. 'జాగృతి'/ 28.10.1974 సంచిక మొదటి పేజీలోని కీలక వార్తా వ్యాఖ్య, 'ఇందిర ఎన్నిక రద్దు నివారణకు



ఆర్డినెన్సు!' అందుకు సంబంధించినదే. 'ఇందిర ఎన్నిక రద్దును నివారించడానికి ఫక్రుద్దీన్‌చే (ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, నాటి రాష్ట్రపతి) ఆర్డినెన్సు మీద ముద్ర వేయించారు. సుప్రీంకోర్టు తీర్పుకు సున్న చుట్టారు' ఇందిర ఎన్నిక కేసు కోర్టులో ఉంది (1971లో రాయబరేలీ నుంచి ఇందిర లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆమె అక్రమాలకు పాల్పడ్డారని, ఆ ఎన్నిక చెల్లదని సోషలిస్టు నాయకుడు రాజ్‌నారాయణ్ అలహాబాద్ హైకోర్టులో వ్యాజ్యం నడిపారు). అక్రమాల ఆరోపణలతోనే ఢిల్లీ ఎంపీ (కాంగ్రెస్) ఎన్నికను సుప్రీంకోర్టు అప్పటికే కొట్టివేసింది. చాలా చిత్రంగా ఎన్నికలలో అక్రమాలకు సంబంధించి 180 కేసులు విచారణలో ఉన్నాయని, అందులో ఇందిర కేసు కూడా ఒకటి అని నాటి న్యాయశాఖ మంత్రి గోఖలే చెప్పారు. ఇంత జరిగినా అలహాబాద్ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జగ్‌మోహన్‌లాల్ సిన్హా ఇందిర ఎన్నిక చెల్లదనే తీర్పు (జూన్ 12,1975) ఇచ్చారు. దీని మీద స్టే కోరుతూ ఇందిర సుప్రీంకోర్టుకు వెళ్లారు. కానీ వెకేషన్ జడ్జి వీఆర్ కృష్ణయ్యర్ షరతులతోనే స్టే (25.6.1975) ఇచ్చారు. ఆ రాత్రే అత్యవసర పరిస్థితి విధిస్తూ ఇందిరాగాంధీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

అత్యవసర పరిస్థితి: పరిణామాలు

వారపత్రిక కాబట్టి అత్యవసర పరిస్థితి విధించిన తరువాత 30.6.1975న ఆ వివరాలతో 'జాగృతి' వెలువడింది. పైన ఖాళీగా ఉంచారని ఇంతకు ముందే చెప్పుకున్నాం. కింది భాగంలో పాల్కీవాలా ప్రకటన అన్న వార్త: 'తాను శ్రీమతి ఇందిరాగాంధీకి న్యాయవాదిగా ఉండనని శ్రీ ఎన్.ఏ. పాల్కీవాలా ప్రకటించినట్టు పి.టి.ఐ. వార్తను బట్టి తెలుస్తోంది. హేమాహేమీల గెంటివేత వార్త: 'శ్రీయుతులు చంద్రశేఖర్, మోహన్‌ధారియా, రామ్‌ధన్, ఎస్ఎన్ మిశ్రా, కృష్ణకాంత్, శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మలను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ (దేవకాంత్) బారువా సస్పెండు చేశారు.

ఇంకా ఎవరెవరు గెంటివేయబడింది వీరు గాని ఇతరులు మరేమి చేయబడింది వార్తలు అందలేదు'. పాల్కీవాలా తన వకాల్తాను విరమించుకున్నా, సొంత పార్టీ నేతలను నెట్టివేసినా అదంతా అత్యవసర పరిస్థితి విధింపు నిర్ణయంలోని అవాంఛనీయతకు అద్దం పట్టేవే.

కారణాలు ఏమైనా ఈ సంచికలో వలు వ్యాసాలు, వార్తలు సెన్సార్ అధికారుల కళ్లు కప్పి వచ్చాయి. అలాంటి ప్రయత్నం సాహసో పేతమే కూడా. రెండవ పేజీలో 'ప్రధాని పదవి ఊడిపోతే దేశసేవ చేసెదెలా?' (రచన పోగి) నిస్సందేహంగా సెన్సార్ కళ్లు గప్పి వచ్చింది. లేదా కత్తెర చేతబూని తాత్కాలికంగా సెన్సారు అధికారి అవతారం ఎత్తిన ఏ గుమాస్తాయో దీనిని చూసి మురిసి ఉండవచ్చు. కమ్యూనిస్టులు పెట్టుబడి దారులు, శ్రామికులు అని విడదీసినట్టు గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో ఇందిరా గాంధీ దేశసేవకుల కుటుంబాలు, అలాంటి సేవలేమీ ఎరుగని కుటుంబాలు అని దేశాన్ని

NITYA ENT CARE HOSPITAL

CARE YOU CAN TRUST

Advanced ENT Endoscopy Centre

24hr SERVICE EVERYDAY

చెవి చికిత్స

ముక్కు చికిత్స









గొంతు చికిత్స

థైరాయిడ్ చికిత్స

ALL HEALTH INSURANCE CARDS ACCEPTED



Dr. C.S.Chaitanya

M.B.B.S. M.S. ENT

Regd. No. 01445

HELPLINE

9346520678

Mahalaxmi Colony, Housing Board Road, **ARMOOR**, NZB

విడదీశారని అంటారు పోగి. ఇదే కాదు, అలహాబాద్ హైకోర్టు తీర్పు, సుప్రీంకోర్టు షరతులతో కూడిన స్టే వంటి అన్ని అంశాలను ఇందిరాగాంధీ ఎలా అవహేళన చేశారో వ్యంగ్యంగా వివరించారు. దేశసేవ పద్ధతులు తెలిసిన కుటుంబం నుంచి ఇందిరకు ప్రధాని పదవి పోతే సేవ చేయడం సాధ్యం కాదుకదా, దీనిని కోర్టులు గుర్తించి ఉండవలసింది అంటారు పోగి. అలాగే 'ప్రముఖ న్యాయవాది గొట్టిపాటి మురళీమోహన్ రాసిన వ్యాసం ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉండవచ్చునని జడ్జి చెప్పవలసిన అవసరం ఏమి వచ్చింది?' కూడా కన్నుగప్పి వచ్చినదే. 'సుప్రీం కోర్టు షరతులతో కూడిన స్టే మాత్రమే ఇచ్చింది కనుక తన పదవికి రాజీనామా ఇవ్వడం ప్రధానమంత్రి విధి' అంటూ బొంబాయి హైకోర్టు మాజీ న్యాయమూర్తి, విదేశ వ్యవహారాల మాజీమంత్రి ఎంసీ చాగ్లా ప్రకటన కూడా ఇందులో చోటు చేసుకోవడం, అయినా వెలువడడం రెండూ వింతే. ఆరో పేజీలో హరియాణాలో బలవంతపు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ల వార్త, జనసంఘర్ష సమితి నిర్వహిస్తున్న సత్యాగ్రహం పేరుతో 40,000 మంది అరెస్టు కావడానికి ఉత్తరప్రదేశ్‌లో ముందుకు వచ్చినట్టు చెప్పే సమాచారం ఇవన్నీ సెన్సార్ కత్తెర కళ్లు కప్పినవే. శివాజీ గురించి ఆచార్య బిరుదురాజు రామరాజు వ్యాసం ఉంది. అత్యవసర పరిస్థితి ప్రకటించిన మూడో రోజునే సెన్సార్ నిబంధనలు వచ్చాయి.

బిగిసిన పిడికిలి

తరువాత కనిపించే 4.8.1975 సంచికలో రాష్ట్ర, జాతీయ స్థాయి రాజకీయ వార్త ఒక్కటి కూడా లేదు. 'పత్రికా సమస్యల గురించి సంపాదకుల సలహాలకు మంత్రి శ్రీ శుక్లా ఆహ్వానం' అన్నదే పతాక శీర్షిక. ఇటలీ, నైజీరియా పరిణామాలు, గురుపూజ వార్తలు సాధారణ శీర్షికలు ఉన్నాయి. ఈ సంచికలో 'కంటక నిర్మూలనం' పేరుతో సంపాదకీయం వెలువరించారు. అత్యవసర పరిస్థితి కాలంలో స్మగ్లర్లు, బ్లాక్‌మార్కెటీర్లు, లంచగొండులు పనిపడు తున్నట్టు ప్రకటనలు వచ్చేవి. వాటి గురించే నేరుగా కాకుండా, చాణక్యుని పరిభాషలో అంటూ నర్మగర్భంగా రాశారు. వీరంతా అంతా హఠాత్తుగా ఎందుకు గుర్తుకు వచ్చారో అర్థం కాదు.

11.8.1975 సంచికలో తొలిపేజీలో గాంధీజీ, అరవిందుడు, తిలక్, వివేకానంద, గురూజీ ఉల్లేఖనలు ఇచ్చారు. తొలి పేజీలోనే ఇందిర అభిప్రాయాలు కూడా ఇచ్చారు. 'భారత్‌లో ప్రజాస్వామ్యం తప్ప మరేదీ పనిచేయదు', 'అనంతంగా అత్యవసర పరిస్థితి వల్ల అభివృద్ధి సాధ్యమనుకొనడం పొర




పాటు' శీర్షికల కింద ఉన్న వార్తలలో ఆమె మనోభావాలు ఉన్నాయి. ఇలాంటి పలుకులు ఆ కాలంలో ఆమె వలు సందర్భాలలో పలికేవారు. అదే సంచికలో 'ప్రస్తుత ఘట్టం...' పేరుతో రాసిన సంపాదకీయం నాటి రాజకీయ పరిస్థితి అంతా అయోమయమనే భావాన్ని పాఠకులకు ఇస్తుంది. వ్యవస్థ అంతా యాంత్రికంగా మారిందన్న ధ్వని కూడా అందులో ఉంది. 20 సూత్రాల పథకాన్ని గురించి చెబుతూ, కాదనవలసిందీ కాదు, అపూర్వమని చెప్పేదీ కాదని వ్యాఖ్యానించింది. ఎందుకంటే అభివృద్ధిని స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి అన్ని పార్టీలు కోరుతున్నాయని ఇదేమీ కొత్త నినాదం కాదని కూడా పేర్కొన్నారు. ఇందిరాగాంధీ వైదొలగాలన్న ప్రతిపక్ష నినాదానికి సంబంధించిన అంశం కూడా చర్చ జరగాలని ఇదే సంపాదకీయంలో సూచనప్రాయంగా కోరారు.

రష్యన్ల హస్తం

అత్యవసర విధింపు గురించి ఆనాడు అనేక వాదాలు వినిపించేవి. అలాంటి వాదాలలో ఒకదానిని 'జాగృతి'/ 9.9.1977 సంచికలో చదవవచ్చు. అది: 'కెనెడియన్ల భయసందేహాలు: ఎమర్జన్సీ వెనుక రష్యన్ల హస్తం'. భారతదేశంలో ఎమర్జన్సీ విధించడానికి కారణమే ఆర్ఎస్ఎస్ అని అక్కడి భారత రాయబార కార్యాలయం నిరంతరం ప్రచారం చేసేదని ఈ కథనం ద్వారా తెలుస్తుంది (ఇదే అభిప్రాయాన్ని 'క్వెస్ట్ ఫర్ ఫ్రీడమ్: స్టోరీ ఆఫ్ యాన్ ఎస్కేప్'లో పంజాబ్ మాజీ సీఎం సుర్జీత్ సింగ్ బర్నాలా వ్యక్తం చేసిన సంగతిని ఇక్కడ ప్రస్తావించడం అసందర్భం కాదు. అను : 'స్వేచ్ఛ కోసం: ఒక విహంగయాత్ర'/ జె.చెన్నయ్య).

'ఎమర్జెన్సీలో 100 రోజులు : సమీక్షకిది సమయం' (రచయిత మ.రా.వ్యా.) వ్యాసంలో 'జాగృతి' (6.10.1975) కొన్ని విషయాలను సాహసోపేతంగానే ప్రస్తావించింది. ఎమర్జెన్సీలో ఏం జరిగిందో సమీక్షించుకోవడంతో పాటు, ఎన్నికలు జరిగితే ఫిబ్రవరిలో జరగాలి కాబట్టి ఆ ఏర్పాట్ల గురించి చర్చించాలని ఈ వ్యాసంలో ప్రతిపాదించారు. ఇందిర వైదొలగాలి అనే ప్రతిపక్ష నినాదానికి సంబంధించిన చర్చను ఇక్కడ కూడా తీసుకువచ్చారు. దేశంలో పత్రికలు సమగ్రంగా వార్తలు ఇవ్వడం లేదు కాబట్టి విదేశీ పత్రికల మీద జనం ఆధారపడుతున్నారని, అవి నిజాలు చెబుతున్నాయో, అసత్యాలు చెబుతున్నాయో తెలియడం లేదని,



దీనితో రాజకీయంగా గందరగోళ స్థితి ఏర్పడిందని కూడా ఈ వ్యాసంలో పేర్కొనడం విశేషమే. ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది, పథకాలు ప్రవేశపెట్టింది. అవి ఎలా పనిచేస్తున్నాయో సమీక్షించుకోవడానికి కూడా ఇది మంచి తరుణమని ఈ వ్యాసంలో సూచించడం కూడా విశేషమే. ఇదే సంచికలో మొదటి పేజీలోనే 'ఎ.ఐ.ఎన్.ఇ.సి అధ్యక్షునితో 'జాగృతి' ఎడిటర్ గోష్ఠి' కూడా సెన్సార్ నిబంధనలకు ప్రతికూలమైన అంశాలనే చర్చించింది. సెప్టెంబర్ 8న భారత పత్రికా సంపాదకుల సంఘం అధ్యక్షుడు రాజన్‌ను 'జాగృతి' సంపాదకుడు టీఎల్ నారాయణ మద్రాసులో కలుసుకున్నారు. వారి మధ్య జరిగిన సంభాషణల సారమే ఈ వ్యాసం. సెన్సార్‌కు సంబంధించిన సాధక బాధకాల గురించి వీరి ప్రస్తావనకువచ్చింది. ఆ విషయం ఈ వ్యాసంలో రాశారు కూడా. 27.10.1975 సంచిక మొదటి పేజీలో రాజకోటఎన్నికలలో జనసంఘ ఘన విజయంఅన్న వార్త రావడం కూడా విశేషమే. సెన్సార్‌షిప్ ప్రభావం 'జాగృతి' మీద సుస్పష్టం. ఆ కాలంలో చాలా పత్రికల మాదిరిగానే 'జాగృతి' కూడా ప్రచురణను నిలిపివేసింది.

పునర్దర్శనం

12.8.1977సంచికతో 'జాగృతి' మళ్లీ పాఠకుల చేతులలోకి వచ్చింది. 19.6.1976న పత్రిక నిలిచి పోయిందని 12.8.1977 సంచిక సంపాదకీయాన్ని బట్టి తెలుస్తుంది. విజయవాడ దుర్గాభవన్ సభామందిరంలో ఈ సంచికను ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరించారు (ఈ వివరాలు 19.8.1977 సంచికలో ఉన్నాయి). 12.8.1977 సంచిక నుంచే 'అత్యాచారపర్వం' పేరుతో ఎమర్జెన్సీ చరిత్ర, దురాగతాల గురించి ధారావాహికంగా అందించారు. రచయిత శక్తిపుత్ర. లోక్‌సంఘర్ష సమితి పిలుపును అందుకుని హైదరాబాద్‌లో సత్యాగ్రహం ఆరంభించిన తొలి స్వయంసేవక్ అంబాదాస్. ఈయనను అరెస్టు చేసిన సైఫాబాద్ పోలీసులు చిత్రహింసలకు గురి చేశారు.

అత్యవసర పరిస్థితి కాలంలో పత్రికలకు స్వేచ్ఛ లేదు. ఒక సందర్భంలో ఇందిరాగాంధీయే చెప్పినట్టు అత్యవసర పరిస్థితి ఎల్లకాలం కొనసాగదు. అత్యవసర పరిస్థితిని ఎత్తివేసిన తరువాత ప్రధాన స్రవంతి పత్రికల మాదిరిగానే 'జాగృతి' కూడా 1977 తరువాతనే ఆ దుర్మార్గాల గురించి పాఠకులకు అందించింది. 26.8.1977 సంచికలో వెలువడిన 'ఫాసిజంపై ప్రజాపోరాటం' ధారావాహిక వ్యాసావళి అత్యవసర పరిస్థితిని విధించిన తీరుతెన్నులు, తరువాత జరిగిన విపరిణామాల



అత్యవసర పరిస్థితి సమయంలో తెలుగు కవులు కొందరు ఇందిరను పొగడిన తీరు అవమానకరంగా ఉంటుంది. ఆ విషయమే ఇందులో చర్చించారు. వీరంతా ఆధునిక తెలుగు సాహిత్యానికి మార్గదర్శకులమని చెప్పుకున్నవారే. అయితే వారి పేర్లు ఇవ్వకుండా వారి కవితలు మాత్రం ఈ వ్యాసంలో పొందు పరిచారు. 'వీరనారి మన ఇందిర/ విజయశంకమూదిందిరా/ ప్రజా స్వామ్యమును పడద్రోసే/ వారిని అణచి వేసిందిరా' ఇదొక కవి రాసిన పాట.

గురించి వివరించింది. 'నేటికి సరిగ్గా 26 నెలల క్రితం – అనగా 1975, జూన్ 25న ఇందిరాగాంధీ పచ్చి ఫాసిస్టు ధోరణిలో అరవై కోట్ల భారత ప్రజల మీద దుర్మార్గపు యుద్ధాన్ని ప్రకటించింది. వ్యక్తి నియంతృత్వాన్ని నెలకొల్పి ఒక పెద్ద దురాగతాన్ని జరిపించింది. పిడుగు పడింది భారతదేశ ప్రజలపై' అంటూ ఈ వ్యాసం ప్రారంభించారు. 'ఆ దురదృష్టపు రోజు నుండే రెండవ స్వాతంత్ర్య సంగ్రామం అనదగిన ప్రజా ఉద్యమం ప్రారంభించబడింది' అని వ్యాసంలో వ్యాఖ్యానించారు. నాటి ఘటనలను ఈ వ్యాసంలో వివరించారు. అవి: జూన్ 25వ తేదీ రాత్రి పోలీసులు దేశమంతటా దొంగదాడులు జరిపి ప్రముఖ జాతీయ నాయకులందరినీ దొంగిలించుకు పోయారు. ఢిల్లీలో శ్రీయుతులు జయప్రకాశ్ నారాయణ్, మొరార్జీ, చరణ్‌సింగ్, పీలూ మోడీ, రాజ్‌నారాయణ్, అశోక్ మెహతా, మధులిమాయే, పీఎస్ బాదల్ వంటి వారిని రాత్రికి రాత్రే జైళ్లకు తరలించారు. శ్రీయుతులు అద్వానీ, వాజపేయి, యస్‌యస్ మిశ్రా, మధు దండావతే ప్రభృతులను పార్లమెంటరీ కమిటీ సమావేశం కోసం బెంగుళూరు వెళ్లగా అక్కడే వారిని అరెస్టు చేశారు. మన రాష్ట్రంలో (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జూపూడి యజ్ఞనారాయణ, తుమ్మల చౌదరి, గౌతు లచ్చన్న, పీవీఎన్ రాజు, గొట్టిపాటి మురళీమోహన్, యంవీ రామమూర్తి వంటి వారిని కూడా ఆ రోజే అరెస్టు చేశారు. ఎం. వెంకయ్యనాయుడు, సీహెచ్ విద్యాసాగరరావు వంటి ఎందరో యువనాయకులను కూడా అరెస్టు చేశారు. ఆర్ఎస్ఎస్ వంటి సేవాసంస్థలకు చెందిన ప్రముఖులు, కార్యకర్తలనే కాదు, కాంగ్రెస్‌కు చెందిన చంద్రశేఖర్, రామ్‌ధన్, మోహన్ ధారియా వంటి వారిని నియంతృత్వాన్ని నిరసించినందుకు 'మీసా' కింద అరెస్టు చేశారు. అసలు ఇందిర మంత్రి మండలి సభ్యులు జగ్జీవన్‌రామ్, చవాన్, బ్రహ్మానంద రెడ్డి కొద్దిరోజులు గృహ నిర్బంధంలో ఉన్నారని అంటారు. 26వ తేదీ ఉదయం పది గంటలకు అనేక ప్రముఖ పత్రికలు అరెస్టయిన జాతీయ ప్రముఖుల వివరాలు ప్రచురించాయి. పదకొండు గంటలకల్లా సెన్సార్ షిప్ వచ్చింది. జూన్ 24 నుంచి అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా ఉద్యమం మొదలయింది. కేరళలో ఈఎంఎస్ నంబూద్రిపాద్, కర్ణాటకలో కేఎస్ హెగ్డే, పూనాలో మేయర్ వైద్య ఉద్యమం ఆరంభించారు. విజయవాడలో జూన్ 28న భారతీయ జనసంఘ్, మార్క్సిస్టు పార్టీల ఆధ్వర్యంలో హర్తాళ్ జరిగింది. 27న తిరుపతి వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో, వరంగల్ ఆర్ఈసీలలో కూడా నిరసన ప్రదర్శనలు జరిగాయి. 2.9.1977, 9.9.1977 సంచికలలో 'ఫాసిజంపై ప్రజా పోరాటం' రెండు, మూడు భాగాలు వెలువడినాయి. వీటిలో ఉద్యమ గమనం, ఆ ఉదంతంపై వెలువడిన సాహిత్యం గురించి పరిచయం చేశారు.

ఆర్ఎస్ఎస్‌పై నిషేధం

జూలై 4, 1975న ఆర్ఎస్ఎస్‌ను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. మరో 23 సంస్థలు కూడా నిషేధం పరిధిలో ఉన్నాయి. జూన్ 30వ తేదీనే ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ బాలాసాహెబ్ దేవరస్‌ను నిర్బంధించారు. చరిత్రలో ఆర్ఎస్ఎస్‌ను కాంగ్రెస్ నిషేధించడం ఇది రెండోసారి. 1977లో అత్యవసర పరిస్థితిని ఎత్తివేసిన తరువాత ఆర్ఎస్ఎస్ తిరిగి బహిరంగంగా కార్యకలాపాలు ప్రారంభించింది. అత్యవసర పరిస్థితిపై ఉద్యమించి అరెస్టయిన వారు లక్ష నుంచి లక్షా పాతికవేల మంది అని చెబుతారు. ఇందులో స్వయంసేవకులు, జనసంఘ్ వారే ఎక్కువ అని చరిత్ర చెబుతున్న మాట. ఈ సమయంలోను ఆర్ఎస్ఎస్ అగ్నిపరీక్షను ఎదుర్కొని విజయవంతంగా బయటపడింది. ఈ పోరాటంలో మేధావులుగా చెప్పుకునే చాలామంది పలాయనం చిత్తగించారన్న ఆరోపణ ఉంది. అది తెలుగు ప్రాంతాలలోను జరిగింది. 'ఎమర్జన్సీ మళ్లా రాకూడదనుకొంటే...' ఈ అంశాన్ని 'జాగృతి', 19.8.1977 సంచికలో చర్చించారు. దీని ముగింపు ఇది:

QIS COLLEGE OF ENGINEERING & TECHNOLOGY (AUTONOMOUS)

AICTE IDEA Lab | INSTITUTION'S INNOVATION COUNCIL | NBA TIER I | A+ NAAC

Most Reputed Autonomous
Engineering College in the State of Andhra Pradesh / Nadun

nirf NATIONAL INSTITUTIONAL RANKING FRAMEWORK FOR INNOVATION 2023

Ministry of Human Resource Development
Government of India

INDIA RANKING 2023 | RANK BAND - 151-300

QIS COLLEGE OF ENGINEERING& TECHNOLOGY

B.Tech

CSE	- Computer Science and Engineering	480
CSD	- Computer Science and Engineering (Data Science)	240
AID	- Artificial Intelligence and Data Science	180
CSB	- Computer Science and Engineering and Business Systems	60
CSM	- Computer Science and Engineering (Artificial Intelligence and Machine Learning)	60
CIC	- Computer Science and Engineering (IOT and Cyber Security with Block chain Technology)	60
CIT	- Computer Science and Information Technology	60
INF	- Information Technology	120
AI	- Artificial Intelligence	60
ECE	- Electronics and Communication Engineering	360
EVT	- Electronics Engineering (VLSI and Technology)	60
EEE	- Electrical and Electronics Engineering	120
CIV	- Civil Engineering	60
MEC	- Mechanical Engineering	60

QISE

M.Tech

Computer Science and Engineering	18
VLSI and Embedded Systems	18
Transportation Engineering	18
Structural Engineering	18
Power Electronics and Power Systems	18
Thermal Engineering	18

MBA : 90 | MCA : 180 | JNTUK recognised research centers in CSE, ECE, EEE, Mech

QIS COLLEGE OF PHARMACY

ESTD:2006

B.Pharmacy	100
Pharm.D.	30

M.PHARM :

Pharmaceutics	15
Pharmaceutical Analysis	15
Pharmacology	15

COUNSELLING CODE QISP

PLACEMENTS DURING 2022-23
(FURTHER PLACEMENTS IN MNCS IN PROGRESS) TOTAL : 857+

virtusa | Infosys | Mphasis | tcs | ITC INFOTECH | TCS DIGITAL | Capgemini | wipro | HEXAWARE | Persistent | ibs | Web Synchrodyne | apps associates | infomerica | HCL TECHNOLOGIES | HCL | HCL Upgrade | ONEGENE | NPCI | calsoft

Rs.25000/- Salary during internship for calsoft selected students

857+ offers with Average Salary 4 LPA in present academic year still counting

NATIONAL INSTRUMENTS | DASSAULT SYSTEMES | AR

CENTRE OF EXCELLENCE WITH virtusa

200+ On campus offers by IT giant HCl Technologies



Sri N. Nageswara Rao,
B.E., M.I.E.,
Retired Chief Engineer Irrigation Department, A.P.
President of SNES
Cell : 98492 93405



Dr. N.S.Kalyan Chakravarthy,
B.E., M.Tech.(CSE), Ph.D.,
Secretary & Correspondent
Sri Nidamaluri Educational Society
Cell : 99499 99977

Admissions Contact

VENGAMUKKAPALEM, ONGOLE. 92464 19530, 92464 19547, 92464 19545, 92464 19579

'మేధావి వర్గాల వారు.. వీరు సమాజాన్ని వివిధ రంగాల్లో ముందుండి నడిపించ దగినవారు కదా! ఎమర్జన్సీ మళ్లీ రాకూడదనుకుంటే ఈ వర్గాలలో సామాజిక చైతన్యం వెల్లివిరియాలి. సమాజములో తమకుండే బాధ్యత వీరిచే గుర్తింపబడాలి. ఒకసారి చేసిన తప్పు మరొకసారి వీరు చేయకూడదు. ఈ గుర్తింపు వీరిలో రాగలదని ఆశించవచ్చునా?

అత్యవసర పరిస్థితి సమయంలో తెలుగు కవులు కొందరు ఇందిరను పొగడిన తీరు అవమానకరంగా ఉంటుంది. ఆ విషయమే ఇందులో చర్చించారు. వీరంతా ఆధునిక తెలుగు సాహిత్యానికి మార్గదర్శకులమని చెప్పుకున్నవారే. అయితే వారి పేర్లు ఇవ్వకుండా వారి కవితలు మాత్రం ఈ వ్యాసంలో పొందుపరిచారు. 'వీరనారి మన ఇందిర/ విజయ శంకమూదిందిరా/ ప్రజాస్వామ్యమును పడద్రోసే/ వారిని అణచివేసిందిరా' ఇదొక కవి రాసిన పాట. మరొక మేధావి అయితే ఇలా అన్నాడు, 'వాక్ స్వాతంత్ర్యం అన్నం వండిపెట్టదు/ పత్రికా స్వాతంత్ర్యం ప్రాజెక్టులు కట్టదు'. ఇలా సాగాయి కలాలు. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖ 1975 అక్టోబర్‌లో ప్రచురించిన 'దీక్ష' పుస్తకంలోనివి. జనతా ప్రభుత్వంలో సమాచార మంత్రి లాల్‌కృష్ణ అద్వానీ అత్యవసర పరిస్థితిలో కొందరు పత్రికా రచయితల గురించి చేసిన వ్యాఖ్యను కూడా ఈ వ్యాసంలో ఉదహరించారు. 'తలలు వంచమంటే ఏకంగా నేల మీద పాకార'ని నాడు అద్వానీ వ్యాఖ్యానించారు. అత్యవసర పరిస్థితి గాథ స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఒక కీలక ఘట్టం. ఇక్కడ పరిచయం చేసినవి అందులో కొద్ది కోణాలు మాత్రమే. ఈ అంశంమీద 'జాగృతి'లో అనేక వ్యాసాలు వెలువడినాయి. అన్ని వర్గాల నుంచి వందలాది పుస్తకాలు, వ్యాసాలు వెలువడినాయి. వెలువడుతూనే ఉన్నాయి.

అత్యవసర పరిస్థితి తరువాత దేశంలో జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడింది. రెండున్నరేళ్లకే ఆ ప్రభుత్వం అవమానకరంగా కూలిపోవడం కూటమి రాజకీయాలకు గొడ్డలిపెట్టు వంటి పరిణామం. పైగా అత్యవసర పరిస్థితి విధింపు ఫలితాలతో దారుణ పరాజయం పాలైన ఇందిర తిరిగి ప్రధాని కావడం గోరు చుట్టు మీద రోకటి పోటే.అయినా అత్యవసర పరిస్థితి ప్రభావం భారత రాజకీయ చరిత్రలో నగణ్యం అనడం సరైన చారిత్రక దృక్పథం అనిపించుకోలేదు.

డా. గోపరాజు నారాయణరావు
జాగృతి సంపాదకులు

సంబంధం లేని కేసులలో...



జాతీయవాద ప్రేరిత విద్యార్థి సంఘాలకు, విదేశీ సిద్ధాంతాలతో ప్రభావితమైన విద్యార్థులకు మధ్య సైద్ధాంతిక, భౌతిక సంఘర్షణలకు, దాడులకు ఉస్మానియా విశ్వవిద్యాలయం (హైదరాబాద్) వేదిక అయిన కాలమది. వామపక్ష భావజాలానికి ప్రతినిధి, ప్రేరణ, రీసెర్చ్ స్కాలర్ జార్జిరెడ్డి. చదువు పూర్తి అయినప్పటికీ, నియమాలకు విరుద్ధంగా హాస్టళ్లలో ఉంటూ, తన భావజాలం వ్యాప్తికి పాటుపడేవాడు. ఏప్రిల్ 14,1972వ తేదీన కొందరు జార్జిరెడ్డిని హత్యచేశారు. దీనితో వామపక్ష విద్యార్థి సంఘాలు ఆర్ఎస్ఎస్, ఏబీవీపీలపై దుష్ప్రచారం ప్రారంభించాయి. వాస్తవానికి అక్కడ కాంగ్రెస్, కమ్యూనిస్టుల ప్రాభవం తగ్గుతూ రావటం,ఏబీవీపీ పురోగమిస్తుండడంతో, వారు ఈ హత్యోదంతపు మరకను ఆర్ఎస్ఎస్, పరిషత్‌పై రుద్ది, దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేశారు.

నాటి ఏబీవీపీ అఖిలభారత సంఘటనా కార్యదర్శి పిరాట్ల వెంకటేశ్వర్లు జార్జిరెడ్డి హత్యను ఖండిస్తూ, ఆ ఘటనతో ఏబీవీపీకి సంబంధం లేదని విడుదల చేసిన ప్రకటన సహా ఈ హత్యోదంతాన్ని జాగృతి 1972, ఏప్రిల్ 24వ తేదీ సంచికలో ప్రచురించింది. నాటి ఆర్.ఎస్.ఎస్. ప్రాంత సంఘచాలక్ పిన్నమనేని లింగయ్య చౌదరి కూడా ఆహత్యతో తమకు సంబంధంలేదంటూ విడుదల చేసిన పత్రికా ప్రకటనను 5. 6. 1972న జాగృతి ప్రచురించింది.

'నిందితులందరూ నిర్దోషులన్న కోర్టు'

ఈ కేసు విచారణ హైదరాబాద్‌లో మెట్రోపాలిటన్ కోర్టులో జరిగింది. అనేకమంది ఏబీవీపీ కార్యకర్తలు, విద్యార్థులపై ఆరోపణలు మోపారు. అయితే ఈ కేసును సమగ్రంగా విచారణ జరిపిన న్యాయమూర్తి శ్రీ వి.నరసింహారావు 1972 సెప్టెంబర్ 14వ తేదీన తీర్పునిచ్చారు. జార్జిరెడ్డి హత్యకేసులో ఆరోపితులె వరికీ సంబంధం లేదని పేర్కొంటూ న్యాయమూర్తి వారందరినీ నిర్దోషులుగా విడుదల చేశారు. ప్రాసిక్యూషన్ తరఫున సాక్ష్యులు ఇచ్చిన వాఙ్మూలం పరస్పర విరుద్ధంగా ఉందని న్యాయమూర్తి తన తీర్పులో స్పష్టంచేశారు. జాతీయవాదులపై జరుగుతున్న దుష్ప్రచారానికి తెర పడింది. ఈ వార్తను జాగృతి సెప్టెంబర్ 18, 1972 సంచికలో ప్రచురించింది. ఆ హత్య సాకుతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎస్ఎస్‌పై పాక్షికంగా ఆంక్షలు విధించేందుకు ప్రయత్నించింది. అందుకే 1972, మే నెలలో నారాయణగూడలోని 'కేశవ స్మారక విద్యాసంస్థలు' ప్రాంగణంలో జరుగుతున్న సంఘ శిక్షావర్గపై 144 సెక్షన్ విధించింది. అయితే మూడు నాలుగు రోజులలోనే ఆంక్షలు సడలించారు.

హిందూ సంస్థలకు సంబంధం లేదు: వాధ్వా కమిషన్



ఒడిశాను, దేశాన్ని కుదిపేసిన క్రైస్తవ మిషనరీ గ్రాహమ్ స్టెయిన్స్ , ఆయన ఇద్దరు కుమారుల సజీవ దహనం కేసుతో ఆర్ఎస్ఎస్, బజ్రంగ్‌దళ, ఇతర హిందూ సంస్థలకు ఎలాంటి సంబంధం లేదని ఆ హత్యల మీద దర్యాప్తు కోసం నియమించిన వాధ్వా కమిషన్ చెప్పింది (జాగృతి/14.6.1999). వాటి ప్రమేయం ఉన్నట్టు చెప్పడానికి ఒక్క ఆధారం కూడా దొరకలేదని కమిషన్ తరఫు న్యాయవాది గోపాల్ సుబ్రహ్మణి వెల్లడించారు. హత్య గురించి అన్ని పత్రికలు అతిగా ప్రచారం ఇచ్చినప్పటికి ఈ వార్తను మాత్రం హిందూస్తాన్ టైమ్స్ మాత్రమే తొలిపేజీలో వేసింది. ఈ కేసులో విచారణను ఎదుర్కొన్న దారాసింగ్ ఎప్పుడో ఒకసారి శాఖకు వెళ్లినంత మాత్రాన అతడిని సంఘపరివార్ సభ్యుడని చెప్పడం సరికాదని కమిషన్ అభిప్రాయపడింది. ఆస్ట్రేలియా మిషనరీ గ్రాహమ్ స్టూవర్ట్ స్టెయిన్స్, ఆయన కుమారులు ఫిలిప్, తిమోతీలను ఒడిశాలోని కియోన్జర్‌లో దారాసింగ్ జనవరి 23,1999న సజీవదహనం చేశాడు. దారాసింగ్ బజ్రంగ్‌దళ్ సభ్యుడని సెక్యులరిస్టులు రగడ సృష్టించారు.

– భరద్వాజ, 8142136815

Estd 2002

SASI AUTONOMOUS

INSTITUTE OF TECHNOLOGY & ENGINEERING

EAPCET, PGCET
ECET, ICET &
POLYCET CODE
SASI

Accredited by NBA & NAAC with "A" Grade | Approved by AICTE - New Delhi | Permanently Affiliated to JNTUK
Ranked as "A" Grade by Govt. of AP | Recognized by UGC 2(f) & 12 (B) | Rated as 'AAA' Grade by Career 360 degree

TADEPALLIGUDEM, W.G.Dist, AP
✆ 08818-275500, 90002 74766
www.sasi.ac.in

500+ SELECTION OFFERS (TILL DATE)

2023 CAMPUS PLACEMENTS
HIGHEST SALARY PACKAGES


M B SAI PURNA
ECE


K UDAYA LAKSHMI
CSE


K SAI GAYATRI
CSE


B SHARANYA
CSE


D J S SUSHMITHA
CSE

Prolifics with 20 LAKHS PACKAGE


A D L S RESHMA
CSE


ALLAM ADITYA
IT


M MAHITHA JOYCE
CSE

19 LPA
Dream Package Offer
zscaler


ADAPA RENUKA DEVI
EEE


HARSHITHA GANDHAM
IT


GARAPATI VENNELA KUMARI
CSE

With 11.77 LPA
amadeus

With 13 Lakhs Package
CSS CORP



కడదాకా గుణపాఠం నేర్వని ఇందిరాగాంధీ

- పాఠాలు నేర్వకపోగా స్వార్థ పథంలో...
- మారని తీరుతో ప్రాంతీయ పార్టీల ఆవిర్భావం
- పదవులకు విధేయతే కొలబద్ద
- ఉగ్రవాదం భస్మాసుర హస్తం

పాలించలేని జనతా ప్రభుత్వానికి పదవిలో కొనసాగే హక్కులేదనే మిథ్యావాదనలతో, పాలించగల ప్రభుత్వాన్ని ఎన్నుకోండనే విజ్ఞప్తులతో 1980 ఎన్నికల్లో శ్రీమతి ఇందిరాగాంధీ అధికార పగ్గాలు చేపట్టారు. జనతాపార్టీ విచ్ఛిన్నమైంది. తుది విడత మళ్లీ ప్రధాని పదవిలోకి వచ్చిన ఇందిర గతంలో చేసిన తప్పిదాల నుంచి గుణపాఠాలు నేర్చుకోలేదు. పైగా తనకు తిరుగులేదనే అహంకారంతో వ్యవహరించారు. ఆమెకు స్వార్థమే పరమార్థమైంది.

దేశ సమైక్యతా సమగ్రతలను గాలికి వదిలేశారు. పంజాబ్, అస్సాం వంటి రాష్ట్రాలలో తన ప్రాబల్యం కోసం వేర్పాటువాద, విచ్ఛిన్నకర శక్తులను ప్రోత్సహించారు. తాను తిరుగులేని శక్తిగా ఎదగాలన్న దురుద్దేశంతో ఎన్నికల్లో విజయమే పరమావధిగా మతోన్మాదులతో చేతులు కలిపారు. సొంత పార్టీలోని బలమైన నాయకులను నిర్వీర్యం చేశారు. తమ పార్టీ ఏలుబడిలో ఉన్న రాష్ట్రాల్లో తరచూ ముఖ్యమంత్రులను మార్చారు. కీలు బొమ్మలకు పదవులు కట్టబెట్టారు. ఇది కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో అసంతృప్తికి, ఆగ్రహానికి దారితీసి తెలుగుదేశం వంటి ప్రాంతీయ పార్టీల ఆవిర్భావానికి బాటలు వేసింది. చాలా రాష్ట్రాలలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వాలే ఉన్నా, సరిహద్దు సమస్యలూ, నదీజలాల వివాదాలను పరిష్కరించ లేకపోయాయి.

జనతాపార్టీ ప్రభుత్వ హయాంలో ధరలు పెరిగాయని విమర్శించిన ఇందిర తాము ఏలుబడిలోకి వచ్చాక ధరలను నియంత్రించలేక పోయారు. పైగా నిత్యావసర వస్తువుల ధరలు గతంలో కంటే ఎక్కువగా చుక్కలనంటాయి. నిరుద్యోగం పెరిగింది. చివరకు తన స్వార్థ ప్రయోజనాల కోసం పెంచి పోషించిన ఉగ్రవాదమే భస్మాసుర హస్తమై ఇందిర ప్రాణాలనే బలిగొంది. ఇందిర హత్యకు ప్రతీకారంగా ఢిల్లీ, మరికొన్ని నగరాల్లో అమాయక సిక్కులను ఊచకోత కోశారు.

రాజకీయాలంటే పూర్తి విముఖంగా ఉన్న ఇందిర కుమారుడు రాజీవ్ గాంధీ 1984లో జరిగిన ఎన్నికల్లో అత్యంత భారీగా సీట్లు గెలుచుకుని అధికార పగ్గాలు చేపట్టారు. రాజీవ్ భార్య సోనియా ఇటలీ దేశస్థురాలు కావడం, 16 ఏళ్ల పాటు ఆ దేశ పౌరసత్వాన్ని వదులుకోవడానికి సుముఖంగా లేకపోవడం పలు సందేహాలకు తావిచ్చింది. ఏమాత్రం రాజకీయ అనుభవంలేని రాజీవ్ నాయకత్వంలో భారతదేశ భవిష్యత్తు ఏ విధంగా ఉండబోతోందన్న ప్రశ్నలు తలెత్తాయి.

ఈ అన్ని పరిణామాలపై 'జాగృతి' జాతీయ వార పత్రిక విభిన్న కోణాల్లో వార్తా విశ్లేషణలను, సమగ్ర వ్యాసాలను అందిస్తూ వచ్చింది. సమస్యల మూలాల్లోకి వెళ్లి నిశిత పరిశీలనతో, సునిశిత విమర్శలు, వ్యాఖ్యానాలు చేస్తూ వచ్చింది. పాఠకుల మదిలో మెదిలే సందేహాలకు సమాధానాలు అందించడంతో పాటు, జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు అనుసరించాల్సిన మార్గాలపై కూడా వారిని చైతన్యపరిచింది.

జనతా విచ్ఛిత్తిలో విదేశీ శక్తులు

జనతా పార్టీ విచ్ఛిత్తిపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టడంతో పాటు, అసలు కారణాలేమిటో కూడా పతాక శీర్షిక వ్యాసం వెల్లడించింది. 'మతోన్మాదులతో కాంగ్రెస్ కుమ్మక్కు' (10.12.1984) వ్యాసం ఇలా పేర్కొంది. ''ప్రధానమంత్రి పదవి కోసం వృద్ధ జనతా నాయకులు పోటీ పడటం ద్వారా ఆ ప్రభుత్వం పడిపోయిందనే విషయాన్ని ఎవ్వరూ కాదనలేరు. జనతా విచ్ఛిత్తి కావడానికి కేవలం ఈ కీచులాటలే కారణం కాదు. తనకు ప్రధానమంత్రి పదవి దక్కలేదనే కసితో ప్రెసిడెంట్ స్థానంలో కూర్చొని నీలం సంజీవరెడ్డి పన్నిన కుతంత్రాలు, కొన్ని విదేశీ శక్తులు.. ముఖ్యంగా రష్యా రహస్య ఏజెంట్లు, విదేశీ శక్తులకు అమ్ముడుపోయిన కొందరు పత్రికా రచయితలు జనతా ప్రభుత్వాన్ని కూల్చివేశారు. ఈ శక్తులు ఇప్పుడు కూడా చురుగ్గానే పని చేస్తున్నాయి. కాంగీ అధికారంలో ఉండటమే లాభదాయకమని ఈ శక్తులు భావించటంలో అవాస్తవికత ఏమీ లేదు. భారత రాజకీయాల్లో విదేశీశక్తుల ప్రమేయాన్ని అదుపుచెయ్యడానికి కాంగీ ప్రయత్నించదు. ఆ విషయం వాళ్లకు బాగా తెల్సు.''

ఇదే సమయంలో జనతాపార్టీ వైఖరిని విమర్శించటానికి కూడా వెనకాడలేదు. ''సెక్యులర్



డా. గోవిందరాజు చక్రధర్
సీనియర్ జర్నలిస్ట్

MB 83 స్నేహ హస్తం సొసైటీ

(Registered under TS Govt. No. 255 / 2021)
Durga Towers, 5-6-275, Saraswathi Nagar, Nizamabad

Honorary Chairman : S. Srininvasa Chary



1983, క్రికెట్ చరిత్రలో భారతావనికి ప్రపంచ కప్ అందిన సంవత్సరం. అదే సంవత్సరం పదవ తరగతి పూర్తి చేసుకున్న 1983 మాణిక్ భవన్ పాఠశాల పూర్వ విద్యార్థుల హార్థిక, ఆర్థిక, సామాజిక, స్నేహబంధం, తమతో చదివిన స్నేహితుల హితం కోరి, తోబుట్టువులై వారి బాధల్లో, భయాల్లో అవసరాల్లో, కష్టంలో మనసా , వాచా, కర్మణా స్నేహ హస్తం అందించే వారందరి స్నేహ సౌధం " MB 83 స్నేహ హస్తం సొసైటీ, ఇందూరు". వీరిలో కొంతమంది ఔత్సాహిక స్నేహితుల ఆలోచనను ఆచరణ సాధ్యం చేయడానికి మిగతా 80 పై చిలుకు స్నేహితులు ఈ స్నేహ వారధిని పటిష్టపరచి 25- 7-2021 ఊర పండగ రోజు అమ్మ వారి ఆశీర్వచనంతో స్థాపించబడింది. అనతి కాలంలోనే ప్రతి ఒక్క స్నేహితుడి ఆదరణతో ఇప్పటివరకు మూడవ సంవత్సరంలోకి అడుగిడుతూ 9 మంది తోబుట్టువు లాంటి తన ఆత్మీయ స్నేహితులకు స్నేహహస్తం అందించడం విశేషం. ప్రతి ఒక్క 1983 మాణిక్ భవన్ స్నేహితుల కృషి అభినందనీయం. ఈ క్రతువులో ముఖ్య భూమిక వహించి తన దార్శనికతతో ముందుండి స్నేహమార్గం సుగమం చేసిన డాక్టర్ శ్రీనివాసచారి గారు ASSOCIATE DIRECTOR, DRDL HYD మరియు అధ్యక్షులు గానే కాకుండా బాధ్యతతో అందరివాడై సొసైటీకి ఆర్థిక, హార్థిక నేస్తం శ్రీ జాలిగం మధుసూదన్ వర్మ గారు (AROMA KITCHEN, HYD ROAD, NZB) సొసైటీ మూల స్తంభాలు. వీరే కాకుండా పేరుపేరునా ప్రతి ఒక్క స్నేహ హస్తం సొసైటీ సభ్యులు సంపూర్ణంగా ప్రశంసనీయులు.



President :
J.Madhusudan Varma
98852 24325

Secretary:
N.S.N. Swamy
94902 90029

Treasurer:
M Ravinder Rao
94902 09555

అందరి శ్రేయోభిలాషి,
Team MB83,
స్నేహ హస్తం సొసైటీ, ఇందూరు.



'కొంగజపం' చెయ్యడంలో జనతా కూడా వెనకపడలేదు. 'ముస్లిం ఇండియా' అనే పత్రిక పెట్టి ముస్లిం వేర్పాటువాదాన్ని పునరుద్ధరించిన షాబుద్దీన్‌ను కాన్పూర్ నుంచి నిలబెట్టింది.

శుష్క వాగ్దానాలు.. శూన్య హస్తాలు

అధికారంలోకి వచ్చిన ఇందిరాగాంధీ శుష్క వాగ్దానాలు, శూన్య హస్తాలతో ఎలా కాలక్షేపం చేస్తున్నదీ ఆ వందరోజుల పాలనను (19.4.1980) కళ్లకు కట్టించింది. ఇందిర పట్ల ప్రజలకున్న వెర్రి వ్యామోహమే ఆమెకు వ్యక్తిగతంగా వరంగా పరిణమించింది. అవినీతికి, అసమర్థతకు, ఆశ్రిత పక్షపాతానికి ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వాలు నిలయాలని ప్రతి ఒక్కరూ అంగీకరిస్తారు. కానీ ఆమె పార్టీ ప్రభుత్వాలు వేరు, ఆమె వేరనే పిచ్చితనం ప్రజల్లో ప్రబలంగా ఉంది. ఇన్నేళ్లుగా ఆమె ఏమీ చెయ్యకపోయినా, ఆ నమ్మకం సడలక పోవడం విషాదమని ఈ వ్యాసం వ్యాఖ్యానించింది.

పాలించలేని ప్రభుత్వం అంటూ జనతా పార్టీపై దుమ్మెత్తిపోసి అధికారంలోకి వచ్చి వంద రోజులైనా ఎన్నికల వాగ్దానాలలో ఏ ఒక్కదానినీ ఇందిర ప్రభుత్వం అమలు చేయలేకపోయిందని ధ్వజమెత్తింది. "దేశానికి ఇంతవరకు బడ్జెటు లేదు. ప్లానింగు కమిషను నియామకం పూర్తి కాలేదు. మంచి ప్లాను జనతా ప్రభుత్వపు రోలింగ్ ప్లాను రద్దుచేశారు. దాని స్థానంలో మరో ప్లానులేదు.

ధరలు తగ్గకపోగా పెరిగిపోతున్నాయి. పంచదార, సిమెంటు, కిరోసిన్, కూరగాయలు, ఆహారపు దినుసులు, సబ్బులు మొదలైన జీవితావసర వస్తువుల ధరలన్నీ ఈ వందరోజులలో పెరిగాయే కాని తగ్గలేదు. 'ధరలు తగ్గించటం ఇప్పట్లో కుదిరే పని కాద'ని వాణిజ్యమంత్రి పార్లమెంటులో ఒప్పేసుకున్నారు కూడ. పెరగటమే కాదు, అసలీ వస్తువులకే కొరత ఏర్పడింది."

ఎమర్జన్సీనాటి చేదు అనుభవాల నుంచి ఏ మాత్రం గుణపాఠాలు నేర్చుకోని ఇందిర మళ్లీ అధికారంలోకి వచ్చాక అదే బాటలో నడుస్తూ అవే నియంతృత్వ ధోరణులను కొనసాగించటం దురదృష్టకరం. తన పట్టు, ప్రాబల్యం పెంచుకోవటానికి వివిధ రాష్ట్రాల్లో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారు. 'పార్టీ ఫిరాయింపులు ఇందిర తెస్తున్న ప్రమాదం' శీర్షికన (26.1.1980) ప్రచురితమైన మొదటి పేజీ వ్యాసం, రాజకీయ రంగం ఎలా భ్రష్టుపట్టి పోతున్నదో వివరించింది. " శ్రీ భజన్‌లాల్ కాంగ్రెస్ (ఐ) లో కలిసిపోయారు. మరో రెండున్నర సంవత్సరాలు ఏ బెడదా లేకుండా ముఖ్యమంత్రిగా ఉండాలనేదే వీరి లక్ష్యమట. ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ నీలమణి రౌత్రయికి కాంగ్రెస్(ఐ)తో చేతులు కలపడానికి అభ్యంతరం లేదుట".

ఇందిరా కాంగెస్ వివిధ రాష్ట్రాలలో ఇలా రాజకీయపు అవినీతిని ప్రోత్సహించటం ఎందుకో ప్రజలకు అర్థం కావటం లేదు. దేశానికి సుస్థిర ప్రభుత్వాన్ని ఇస్తామనే నినాదంతో ప్రజలను ఆకర్షించి పదవిలోకి వచ్చిన శ్రీమతి గాంధీ స్వయంగా వెళ్లి పార్టీ ఫిరాయించిన హర్యానా ఎమ్మెల్యేలతో ఫోటోలు దిగడమేమిటో అంతుపట్టటం లేదని ఈ వ్యాసం విమర్శించింది.

సమర్థులను పక్కన పెట్టారు

ఫిరాయింపులను ప్రేరేపించటమేగాక సొంత పార్టీలో బలమైన నాయకులను పక్కనపెట్టి, స్వామిభక్తి పరాయణులను అందలమెక్కిస్తూ సంస్థాపరంగా ప్రజాస్వామ్యాన్ని ఎలా నాశనం చేశారో 'ఇందిర శకం నుంచి నేర్చుకోవలసిన పాఠాలు' (3.12.1984) శీర్షికతో ప్రచురితమైన వ్యాసం విశదీకరించింది. "సంస్థాపరంగా ప్రజాస్వామ్యాన్ని నశింపజేసి, నామినేటెడ్ ముఖ్యమంత్రులను ఏర్పాటు చేసి వివిధ కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాలలో ప్రాంతీయ శక్తుల ఆవిర్భావానికి దోహదం చేసింది. మన రాష్ట్రంలో తెలుగుదేశం అవతరణకు కాంగ్రెస్ (ఐ) 1983 ఎన్నికల ఘోర పరాజయానికి శ్రీమతి గాంధీ విధానాలే కారణమైనాయని చెప్పవచ్చు.

స్థానికంగా పలుకుబడి కలిగిన నాయకులను తొలగించి స్వామిభక్తి విధేయతలను కొలతబద్దలుగా అసమర్థులను, అనామకులను అధికారపీఠం ఎక్కించడంలో ప్రాంతీయ, మత, వేర్పాటువాదులు



సంస్కృత సదస్సుపై ప్రత్యేక సంచిక

సంస్కృత విశ్వపరిషత్ మహాసభలు తిరుపతిలో నిర్వహించిన సందర్భంగా వెలువరించిన అనుబంధ వ్యాసాల సంచిక ఇది. నాటక మహర్షి– భాసుడు (ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి), పర్వదినం (సంపాదకీయం), సంస్కృత విశ్వపరిషత్ ఆశయం: వ్యావహారిక భాషగా సంస్కృతమును పునరుద్ధరించుటయే (భ.వర్ణేకర్), మహాకవి కాళిదాసు సౌందర్యోపాసన (సి. కున్హన్‌రాజా), సంస్కృతము–భారతీయత (పిల్లలమఱ్ఱి వేంకటహనుమంతరావు), సంస్కృతము మన నిధి (బాబా సాహెబ్ ఆప్టే), భారతీయ సంస్కృతి (టీఏ వేంకటేశ్వరదీక్షితర్), సంస్కృత భాషా ప్రాముఖ్యం (జటావల్లభుల పురుషోత్తం), ముస్లింలు సంస్కృతం చదవరాదా? (కు.వేం. నారాయణరావు), సంస్కృతం మృతభాష ఎలా అవుతుంది (చింతామణి దేశ్‌ముఖ్) వంటి రచనలు ఈ అంశాన్ని చర్చించాయి. జీవీ మావలంకర్, సర్వేపల్లి రాధాకృష్ణన్, కేఎం మున్షి, చందులాల్ త్రివేది వంటివారి శుభాభినందనలు కూడా ఉన్నాయి. **(11.11.1955)**

మున్నెన్నడులేని తీవ్రస్థాయిలో ఈనాడు దేశ సమగ్రతకు ప్రమాదకరంగా పరిణమించారు.”

తన అధికారానికి ప్రమాదం ఏర్పడుతుందేమో అన్న భయంతో అన్ని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో అగ్రనాయకులైన కాసు బ్రహ్మానందరెడ్డి, మోహన్ లాల్ సుఖడియా వంటి వారిని తొలగించి వారి స్థానే అనామకులను ముఖ్యమంత్రులుగా నియమించడంవల్ల కాంగ్రెస్ జాతీయపార్టీ స్థాయి నుంచి ఒక వ్యక్తి ఒక కుటుంబం సొంత దుకాణం స్థాయికి దిగజారిపోయిందని ఈ వ్యాసం ఆవేదన వ్యక్తం చేసింది. దీని ఫలితంగా సిద్ధాంతాల పట్ల విశ్వాసం, పాలనాదక్షత లేని నాయకులు రాజకీయాలలో ప్రవేశించి అన్ని స్థాయిలను ఆర్జన కేంద్రాలుగా తయారుచేయడం ఆందోళన కలిగించే విషయమని ఈ వ్యాసం ధ్వజమెత్తింది.

దీన్నిబట్టి చూస్తే నేటి రాజకీయరంగంలో అవినీతి ఈ స్థాయిలో ఊడలు దిగటానికి, విలువలు పూర్తిగా దిగజారటానికి ఇందిర నియంతృత్వ ధోరణులు , పెడపోకడలు, నాటిన విషబీజాలే మూల కారణమని అర్థమవుతుంది.

బ్రిటిష్ పాలకుల అడుగుజాడల్లోనే

బ్రిటష్ పాలకుల ‘విభజించు-పాలించు’ సూత్రాన్నే కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తూ వస్తోంది. ఓట్ల రాజకీయం కోసం దేశ సమైక్యతా సమగ్రతలను కూడా పక్కన పెట్టేందుకు వెనకాడడంలేదు. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా అస్సాంలోకి వలస దారులు ప్రవేశిస్తుంటే, ఓటర్ల లిస్టులలో వారిపేర్లు నమోదు అవుతుంటే చివరకు శాసనసభ సభ్యులుగా ఎన్నికవుతుంటే, మరోసారి దేశ విభజనకు దారితీసే సంఘటనలు జరుగుతుంటే చూస్తూ ఊరుకున్నది కాంగ్రెస్ నాయకులే. మైనారిటీ ఓట్లను సంపాదించుకోవాలనే స్వార్థంతో దేశసమగ్రత గురించి ఆలోచించటం లేదన్న చేదు వాస్తవాన్ని ‘జాగృతి’ బలంగా చాటి చెప్పగలిగింది.

పంజాబ్ సమస్య కాంగ్రెస్ విధానాల వైఫల్యానికి ఎలా ఉదాహరణో – ‘దేశ సమగ్రతను మనం మరచిపోవద్దు’ (03.12.1984) శీర్షికతో గల వ్యాసం విశదీకరించింది. ‘‘మతవరమైన విశ్వాసాలను రాజకీయాలకు ఉపయోగించుకోవటం కోసమే గురుద్వారాల నిర్వాహక సమితుల ఎన్నికలలో కాంగ్రెసువారు జోక్యం చేసుకోవటం ప్రారంభించారు. ఆ తర్వాత అకాలీదళ్ ప్రాముఖ్యాన్ని చూసి సహించలేక, దానిని వమ్ము చేయటానికై భింద్రన్ వాలా ఏకు మేకై దేశ సమగ్రతకే హానికరంగా తయారయ్యాడు. చివరకు దేశ ప్రధాని హత్యకు కాంగ్రెస్ పంజాబ్ పట్ల అనుసరిస్తున్న



విధానాలే కారణమయ్యాయి.

తాను పెంచి పోషించిన సిక్కు మిలిటెంట్ భింద్రన్‌వాలా కొరకరాని కొయ్యగా మారడంతో తప్పని పరిస్థితుల్లో ఇందిరాగాంధీ సైనిక చర్యకు ఉపక్రమించవలసి వచ్చింది. అమృతసర్‌లోని స్వర్ణ దేవాలయంలో తలదాచుకున్న భింద్రన్‌వాలాను మట్టుపెట్టేందుకు బ్లూస్టార్ ఆపరేషన్‌కు ఇందిరా గాంధీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 1984 జూన్ 1 నుంచి 10వతేదీవరకు జరిగిన ఈ ఆపరేషన్‌లో భింద్రన్ వాలా మరణించాడు. సిక్కులు ఎంతో పవిత్రంగా చూసుకునే స్వర్ణ దేవాలయానికీ నష్టం వాటిల్లింది. ఈ సైనిక చర్యకు ప్రతీకారంగా ఇద్దరు సిక్కు అంగరక్షకులు సత్వంత్‌సింగ్, బియాంత్ సింగ్‌లు అదే సంవత్సరం అక్టోబర్ 31న ఇందిరపై తూటాల వర్షం కురిపించడంతో ఇందిర నేలకొరి గారు.

దేశమహిళా ప్రధాని సాక్షాత్తు సొంత అంగరక్షకుల చేతిలోనే హతమవడంతో భారత ప్రజానీకం దిగ్భ్రాంతితో తల్లడిల్లింది. దేశంలోని పలు ప్రాంతాల్లో నిరసనలు, అల్లర్లు చెలరేగాయి. మరీ ముఖ్యంగా ఢిల్లీ తదితర నగరాల్లో అమా యక సిక్కులపై ప్రతీకార దాడులకు, ఊచకోతలకు పాల్పడ్డారు.

ఈ పరిణామాలపై ‘మతోన్మాదులతో కాంగ్రెస్ కుమ్మక్కు’ (10.12.1984) శీర్షికన వెలువడిన వ్యాసంలో ... “ప్రకటనల్లో శ్రీరంగనీతులు వల్లించే కాంగీ నేతలు ఇందిరాగాంధీ హత్యను అదనుగా తీసుకొని ఢిల్లీలో సిక్కులపై నాలుగు రోజులపాటు అమానుష హత్యాకాండ, దోపిడీ కొనసాగించారు. గుంపులను హత్యాకాండకు ఉసికొల్పిన ఇద్దరు ప్రముఖ కాంగ్రెస్ నాయకుల పేర్లను ప్రెసిడెంట్ జైల్‌సింగ్ ప్రధానమంత్రికి పంపారని విదేశీ పత్రికలు ప్రకటించాయి. బహుశ రాష్ట్రపతి నిరసనవల్లనే కావచ్చు, సజ్జన్‌కుమార్, ధర్మవీర శాస్త్రిలకు ఢిల్లీ నుంచి కాంగీ టిక్కెట్లు లభించలేదు. హత్యాకాండకు పాల్పడిన నేరస్థులను అరెస్టు చేస్తే ఇప్పటికీ ఈ సెక్యులరిస్టులు విడిపిస్తూనే ఉన్నారు. పోటీలో ఉన్న జగదీశ్ టిట్లర్ కూడా దుర్మార్గులను (తన అనుచరులు) విడిపించుకొంటున్నారు”అని పేర్కొంది.

బి.జె.పి అగ్రనేత ఎల్.కె.అద్వానీ ‘ప్రధానినే రక్షించలేని ప్రభుత్వం దేశాన్ని రక్షిస్తుందా?’ అని రాసిన వ్యాసాన్ని జాగృతి ప్రచురించింది. “జాతి మొత్తానికి సంబంధించిన విషయాల్లో ప్రభుత్వానికి సహకరించడమే మా పార్టీ విధానం, నేను స్వయంగా పంజాబు మీద త్రైపాక్షిక సంభాషణల్లో పాల్గొన్నాను. చాలాసార్లు సమస్యకు పరిష్కారం కుదరబోతోందని పించింది కూడా. కానీ అధికార పక్షపు మొండివైఖరి వల్ల చివరికది అసాధ్యమయిపోయింది. కాంగ్రెస్ (ఐ) పంజాబు ప్రజాజీవితం మీద జర్నయిల్ సింగ్ భింద్రన్‌వాలాను ప్రయోగించిన బాధ్యత నుంచి తప్పించుకోలేదు. 1980 వరకు ఆయన అపరిచిత వ్యక్తి. కనీసం నేనెన్నడూ ఆయన పేరు వినలేదు కాని అధికారపక్షపు ఆశీర్వాదం వల్ల అంతవరకూ ఎరుగని ఒక వ్యక్తి నాలుగేళ్లపాటు పంజాబులో విలయతాండవం చేశాడు. చివరికదే శ్రీమతి ఇందిరాగాందీ హత్యకు దారితీసింది” అని అద్వానీ ఆ వ్యాసంలో పేర్కొన్నారు.

మహాత్మాగాంధీ హత్యకూ, శ్రీమతి ఇందిరా గాంధీ హత్యకూ చాలా పోలికలున్నాయని వివరిస్తోంది- ‘రెండు హత్యల నడుమ ఆవరించిన

RITHWIK
PROJECTS PRIVATE LIMITED

(An ISO 9001 : 2015 Company)

Plot No. 37 & 39, Navodaya Colony, Road No.2, Banjara Hills, HYD-500034. (TS) India
Phone: +91-40-49113333, Mobile: +91-8128806713, narayana.nichenakolla@rithwikprojects.com
Website: www.rithwikprojects.com

Happy Diwali







www.rithwikprojects.com

శూన్యం' (19.12.1984) వ్యాసం. ఆశయ రీత్యా ఆమె సెక్యులరిజాన్ని బోధించినా ఆచరణలో మైనారిటీ మతాలను చేరదీసి మెజారిటీ మైనారిటీ మతాల మధ్య స్పర్ధలు పోషించింది. ఆశయరీత్యా ప్రాంతీయ తత్వాన్ని వ్యతిరేకించినా ఆచరణలో ప్రాంతీయ పార్టీలతో సయోధ్య నెరపింది. మతతత్వ, ప్రాంతీయ తత్వాల నివారణకు ఆచరణలో దేశాధినేతగా ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు.

రాజీవ్ గాంధీ విజయం

హోరాహోరిగా జరిగిన 8వ లోక్‌సభ ఎన్నికల్లో ఊహించని ఘన విజయాన్ని రాజీవ్‌గాంధీ సాధించారు. దేశ సమైక్యత, సమగ్రతల పరిరక్షణే తమ ధ్యేయమంటూ చెప్పిన ఆయన నెహ్రూ కుటుంబానికి చెందిన వాడైనా మొదటి నుంచీ రాజకీయాలకు దూరంగానే ఉంటూ వచ్చారు. తల్లి మరణం కారణంగా ఎన్నికల బరిలో నిలిచి పార్టీని నడిపించక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ఎన్నికల ఫలితాలను 7.1.1985 నాటి సంచిక సంపాదకీయం ఇలా విశ్లేషించింది. "గతంలో ఎన్నడూ రాని సంఖ్యాబలం కాంగ్రెస్‌కు ఈసారి ఎందువలన వచ్చిందన్న ప్రశ్న అందరి మనస్సుల లోను మెదుల్తోంది. చివరికి కాంగీ వారే ఈ సంఖ్యా బలాన్ని చూసి ఆశ్చర్యపోతూ ఉండవచ్చు. అయితే శ్రీమతి ఇందిరాగాంధీ హత్య మూలంగా సానుభూతి బాగా పెరిగి ఉండవచ్చు. దేశంలోని సర్వులూ మాజీ ప్రధాని హత్యను ముక్తకంఠంతో ఖండించారు. సామాన్య పౌరుడు తన సానుభూతిని ఓటు ద్వారా తెలియజేసి ఉండవచ్చు. కానీ ఇదొక్కటే కారణం కాదు. ఇదొక్కటే కారణమైనట్లయితే ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, మిత్రపక్షాలు గెలిచి ఉండేవి కావు. సానుభూతికి తోడు ప్రతివక్షాలలో అనేక లోటుపాట్లు తోడయ్యాయి.




రాజీవ్‌గాంధీ 1987లో శ్రీలంకకు శాంతి పరిరక్షణ దళాలను పంపడంతో తమిళ టైగర్లతో ప్రత్యక్ష సంఘర్షణకు తెరతీసినట్లయింది. 1987 మధ్యలో బోఫోర్స్ శతఘ్నుల కుంభకోణం వెలుగు చూడటంతో రాజీవ్ ప్రతిష్ఠ మసకబారింది. ఇది 1989 ఎన్నికల్లో ఓటమికి దారితీసింది. 1991 ఎన్నికల వరకు రాజీవ్‌గాంధీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడిగానే కొనసాగారు.

ఏ రాజకీయ పక్షానికయినా కార్యకర్తల నిర్మాణం ఎంత అవసరమో ఈ సంపాదకీయం నొక్కి చెప్పింది. "ఒక ఎన్నికల నుంచి మరొక ఎన్నికల దాకా ప్రజల దగ్గరకు వెళ్లి ప్రజల సమస్యలను గురించి పట్టించుకునే రాజకీయ పక్షమేదీ? ప్రజాసమస్యల పరిష్కారానికై నిర్వహించే ప్రజా ఉద్యమాల ద్వారా కార్యకర్తలు తయారవుతారు. కార్యకర్తల ద్వారా ప్రజలు సన్నిహితులవుతారు. అప్పుడు ఎన్నికలు గెలవడం సులభం. లేకపోతే ప్రభంజనం మీదో, గాలి మీదో ఆధారపడి ఎన్నికలలో పోటీ చేయాలి. అలా పోటీ చేస్తే ఫలితం ఎనిమిదవ లోక్‌సభ ఫలితాల మాదిరిగానే ఉంటుంది".

రాజీవ్‌గాంధీ అధికారంలోకి రాగలిగినా భారత్ భవిష్యత్తు మాత్రం ప్రశ్నార్థకంగానే మిగిలే ఉంది. ఇంత పెద్ద దేశాన్ని పాలించగల సమర్థత రాజీవ్‌గాంధీకి ఎంతవరకు ఉందన్నది ఆలోచించవలసిన విషయమని 'రాజీవ్‌చేతిలో భారత్ భవిష్యత్తు' (21.1.1985) వ్యాసం పేర్కొంది.

అరెస్టు కావలసి ఉన్న పారిశ్రామికవేత్త డాక్టర్ జయంతి ధర్మతేజతో సన్నిహిత సంబంధాలు ఉండటం, ఇటలీ దేశస్థురాలైన సోనియాను వివాహం చేసుకోవడం, ఆమె 16 ఏళ్లపాటు ఇటలీ పౌరసత్వాన్ని వదులుకోక పోవడం, అన్ని నిబంధనలను పక్కన పెట్టి ఒక్క ఏడాదిలోనే 137 కాంట్రాక్టులు కట్టబెట్టడం వంటి అనేక వివాదాస్పద విషయాలను ఈ వ్యాసం లేవనెత్తింది.

రాజీవ్‌గాంధీ 1987లో శ్రీలంకకు శాంతి పరిరక్షణ దళాలను పంపడంతో తమిళ టైగర్లతో ప్రత్యక్ష సంఘర్షణకు తెరతీసినట్లయింది. 1987 మధ్యలో బోఫోర్స్ శతఘ్నుల కుంభకోణం వెలుగు చూడటంతో రాజీవ్ ప్రతిష్ఠ మసకబారింది. ఇది 1989 ఎన్నికల్లో ఓటమికి దారితీసింది. 1991 ఎన్నికల వరకు రాజీవ్‌గాంధీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడిగానే కొనసాగారు. ఎన్నికల ప్రచారం కోసం తమిళనాడులోని శ్రీపెరంబుదూరు వెళ్లినప్పుడు తమిళ టైగర్లకు చెందిన ఆత్మాహుతి బాంబర్ చేతిలో హతమయ్యారు. దీంతో నెహ్రూ కుటుంబ వారసత్వ రాజకీయాలకు తాత్కాలికంగా తెరపడింది.



అయోధ్య రథికుడు

- కుహనా లౌకికవాదానికి వ్యతిరేకంగా యాత్ర
- ఉత్తర దక్షిణ భారతాన్ని ఏకం చేసిన లక్ష్యం
- 'జైశ్రీరామ్' నినాదాలతో దద్దరిల్లిన పట్టణాలు
- పదివేల కిలోమీటర్ల యాత్ర



స్వాతంత్ర్యం వచ్చాక సోమనాథ్ ఆలయం సమస్య డా॥ బాబూ రాజేంద్రప్రసాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్, కెఎం మున్షీ వంటివారి చొరవతో పరిష్కారమయింది. మిగతా ఆలయాల సమస్యలు అలాగే ఉండిపోయాయి. వీటిలో అయోధ్య రామజన్మభూమి చరిత్ర ప్రత్యేకమైనది. వందల ఏళ్ల నుంచి ఆ పుణ్యస్థలి విముక్తి కోసం పోరాటం జరుగుతున్నా 1983 నాటి పరిణామాలు పెద్ద మలుపు తిప్పాయి. ఆ సంవత్సరం షాబానో తీర్పును రద్దు చేసి రాజీవ్‌గాంధీ ప్రభుత్వం చేసిన తప్పిదం, ముస్లిం పర్సనల్ లా బోర్డు బ్లాక్‌మెయిలింగ్ మరోసారి హిందూ సమాజంలో కలకలం రేపింది. 'హిందూ చైతన్యం' ఆవశ్యకత మరోసారి ముందుకు వచ్చింది. అయోధ్య ఉద్యమం పతాక స్థాయికి చేరడానికి అవే దోహదం చేశాయి. ఆ క్రమంలోనే 1990 అక్టోబర్‌లో విశ్వహిందూ పరిషత్ తలపెట్టిన కరసేవకు తన వంతుగా నాటి బీజేపీ జాతీయ అధ్యక్షుడు లాల్‌కృష్ణ అడ్వానీ నాయకత్వంలో రథయాత్ర తలపెట్టింది. కుహనా లౌకికవాదానికి వ్యతిరేకంగానే ఈ యాత్ర నిర్వహిస్తున్నట్టు అడ్వానీ చెప్పారు. 'వీపీ సింగ్ ప్రభుత్వం కరసేవను భగ్నం చేయాలని ప్రయత్నిస్తే భారతదేశ చరిత్రలో గతంలో ఎన్నడూ జరగని ప్రజా ఉద్యమం జరుగుతుంది' అని 'పాంచజన్య' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన హెచ్చరించారు. సెప్టెంబర్ 12, 1990న రథయాత్ర గురించి ప్రకటన వెలువడింది. అదే 'సోమనాథ్– అయోధ్య యాత్ర'.



డా.పి.భాస్కరయోగి
సామాజిక రాజకీయ విశ్లేషకులు

జనసంఘ్ వ్యవస్థాపకుల్లో ఒకరైన దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి సెప్టెంబర్ 25వ తేదీన ఆ రథయాత్రను ఆరంభించారు. సోమనాథ్‌లో జ్యోతిర్లింగ పూజతో మొదలైన ఈ 10,000 కిలోమీటర్ల యాత్ర అక్టోబర్ 30, 1990న జరిగే కరసేవ నాటికి అయోధ్య చేరాలి. గుజరాత్, మహారాష్ట్ర, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్తాన్, హరియాణా, ఢిల్లీ వరకు మొదటి దశ యాత్ర. రెండో దశలో బెంగాల్ సరిహద్దుల నుంచి బిహార్, అక్కడ నుంచి ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య చేరుకోవాలని రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. రథయాత్ర ప్రధాన లక్ష్యం, రామమందిరం విషయంలో వాస్తవాలను దేశ ప్రజలకు తెలియజెప్పడం. మందిర నిర్మాణం ఒక జాతీయ స్వాభిమానానికి సంబంధించిన అంశమని వివరించడం! అడ్వానీ రథయాత్ర దేశాన్ని తట్టిలేపింది. ఎక్కడికి వెళ్లినా నీరాజనాలు పలికారు. సాంస్కృతిక జాతీయవాదంతో అయోధ్య మందిర నిర్మాణ ఆవశ్యకతను జోడించి సాగిన అడ్వానీ ఉపన్యాసాలు దేశ ప్రజానీకాన్ని కదిపాయి.

అడ్వానీ రథం మీద ఉండగానే అక్టోబర్ 15,1990న ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో బీజేపీ నేతలు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆలయ నిర్మాణానికి అనుమతి నిరాకరిస్తే వీపీ సింగ్ జనతాదళ్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవాలని నిర్ణయించారు. 'జాగృతి', 22.10.1990 సంచిక ముఖచిత్ర కథనం 'రాజశక్తిపై 'రామబాణం'లో పార్టీ చేసిన మరొక హెచ్చరిక గురించి చెప్పారు. ఇది 18.10.1990న జరిగిన కార్య నిర్వాహక మండలి అత్యవసర సమావేశంలో తీసుకున్న నిర్ణయం. రథయాత్రకు ఆటంకపరిస్తే మద్దతు ఉపసంహరించుకుంటామని ప్రభుత్వానికి బీజేపీ తుది హెచ్చరిక జారీ చేసింది. అక్టోబర్ 21న జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో వివాదాస్పద భూమిని బదలాయించడానికి ఆర్డినెన్స్ తెచ్చారు. కానీ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్, బిహార్ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్ హెచ్చరికతో ఉపసంహరించుకున్నారు. అడ్వానీ రెండో దశ రథయాత్ర ప్రారంభించారు.

రామజన్మభూమి సమస్య ఆధారం మాత్రమే. హిందూ సమాజం పట్ల ఈ దేశంలో జరిగే అమానుష చర్యలను అందరికీ తెలిసేట్లు చేయడమే అడ్వానీ రథయాత్ర ముఖ్యోద్దేశం. ఈ సందర్భంలో ఈ విషయం 'జాగృతి' వారపత్రికలో రాంమాధవ్, శేషాద్రి వంటివారు రాసిన వ్యాసాలలో పేర్కొన్నారు. సెక్యులరిజం పేరుతో హిందూ వ్యతిరేక భావాన్ని రెచ్చగొడుతున్న కుహనా రాజకీయ పక్షాల గుట్టు బట్టబయలు చేసేందుకు కశ్మీర్, పంజాబ్, అస్సాం సమస్యలపై కఠిన వైఖరి అవలంబించాల్సిన అవసరాన్ని గురించి, ఆర్టికల్ 370 రద్దు, ఉమ్మడి పౌరసత్వ చట్టం అవసరం, మానవ హక్కుల సంఘం ఏర్పాటు తదితర ఏర్పాట్లపై పార్టీ వైఖరిని తెలియజేస్తూ రథయాత్ర ఆరంభించారు. ఈ

SAMARTH

a trust - of the people, by the people, for the people



లక్ష్యం

అభివృద్ధి, ప్రతిభ, ఆధ్యాత్మికత

కార్యాచరణ

వ్యక్తిగత అభివృద్ధి ద్వారా దేశం యొక్క పునర్నిర్మాణం కోసం
కావలసినటువంటి పూర్తి వాతావరణం కల్పించడం



మేరా సమర్థ్ భారత్

భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ A.P.J అబ్దుల్ కలామ్ గారి దృక్పథానికి అనుకూలంగా లాభాపేక్ష లేకుండా పనిచేసే సంస్థ. ఈ సంస్థ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మార్పుకోసం ప్రపంచంలోనే పెద్దదైనటువంటి పారదర్శకంగా పనిచేసే సంస్థగా
భారతదేశ అభివృద్ధి కొరకు తోడ్పడుతుంది.

'మేరా సమర్థ్ భారత్' ఉద్యమం జీవిత నైపుణ్యాలు, ఆలోచనా నైపుణ్యాలు, ప్రపంచ నైపుణ్యాలు, సానుకూల దృక్పథం పెంపొందించడానికి విలువలతో కూడిన లక్ష్యాలు, సామాజిక బాధ్యతలు మరియు 10 నుండి 30 సంవత్సరాల వయస్సు గల వారి మస్తిష్కాలను ఆలోచింపచేస్తుంది.
దీని పాఠ్యాంశాలు 6వ తరగతి పై బడిన పిల్లలకు ఉద్దేశింపబడినవి.
దీని ప్రణాళిక ఒక సీనియర్ విద్యార్థి జూనియర్ విద్యార్థికి మార్గదర్శకత్వం వహించే విధంగా, దీర్ఘకాలం కొనసాగే విధంగా ప్రోగ్రామ్ రూపుదిద్దుకుంది.
ఇది చాలా కాలం పాటు పనిచేయవలసి ఉంటుంది.



దీపావళి
శుభాకాంక్షలు..

సరళ కేతినేని (M.D.)

Newway Texknits Industry Pvt Ltd.

98 అమీర్‌పేట్ డివిజన్ కార్పొరేటర్, హైదరాబాద్.

ట్రస్టు బోర్డు మెంబర్, మేరా సమర్థ్ భారత్

అంశాలు ('జాగృతి', 1-7 అక్టోబర్ 1990) సంచికలో ఉన్నాయి.


నిజమే! అప్పటివరకు హిందువులంతా ప్రాంతాలవారీగా పరిస్థితులను బట్టి సంఘటితం అయ్యేవారు. అడ్వానీ చేపట్టిన ఈ రథయాత్ర తూర్పు-పడమరలు, ఉత్తర-దక్షిణాలను ఒక్కటి చేసింది. అంటే దేశాన్ని ఒక్కటి చేసిందన్నమాట. ఇది కేవలం రామమందిరం కోసమే జరగలేదు. ఈ దేశ మూలవాసులైన హిందూ సమాజాన్ని ప్రశ్నార్థకం చేసిన 'సెక్యులరిజం' అనే కృత్రిమ పదాన్ని, దాని వెనుక ఉన్న కుట్రను బయటపెట్టింది. అలాగే సంతుష్టీకరణ ఆధారంగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న 'ఉగ్రవాద ఉద్యమాల'ను ప్రశ్నించింది. హిందూ సమాజం తన అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను సూచించింది.

సంతుష్టీకరణ కుట్రల బట్టబయలు

సంతుష్టీకరణను భారత ప్రజల డిఎన్ఎగా మార్చిన వైనాన్ని ఈ రథయాత్ర సందర్భంగా 'జాగృతి' కూలంకషంగా చర్చించింది. క్రింద ప్రస్తావన చేయబోయే అనేక అంశాలను 'జాగృతి' ఎత్తిచూపింది. శ్రీరామజన్మభూమి విషయంలో కోర్టు తీర్పులకు కట్టుబడి ఉండాలని ఆయాచితంగా సలహాలిచ్చే వర్గం షాబానో కేసులో మాత్రం సంతుష్టీకరణకు లొంగిపోయారు. శ్రీరాముడి జన్మతిథి రోజు సెలవు ఇవ్వలేని సెక్యులర్ ప్రభుత్వాలు ఓ మతంవారి ప్రవక్త జన్మదినాన్ని సెలవుగా ప్రకటించారు. ఈ హిపోక్రసీ బయట పడుతుందని భావించిన 'సెక్యులర్ బూటకపు గుంపు' ఆత్మరక్షణలో పడి హిందూ-ముస్లిం ఐక్యత అంటూ హిందూ సమాజం గొంతు నొక్కే పనిచేసింది. ప్రతిదాన్ని రాజకీయ దృక్కోణంతో చూస్తూ మిగిలిన రాజకీయ పక్షాలు మైనారిటీ ఓట్ల కోసం అర్రులు చాస్తున్న ఆ సందర్భం 'రామజన్మ భూమి' ఉద్యమం ఓ కొత్త వెలుగుదివ్వెగా మారింది. జాతీయ సమైక్యత, ప్రజల సమాయత్తం చేయడానికీ, విచ్ఛిన్నకర శక్తుల మేలిముసుగు తొలగించి ప్రజలకు వాస్తవాల్ని తెలియచేయడం అయోధ్య రథయాత్ర ఉద్దేశం. కానీ బూటకపు సెక్యులర్ వాదులు ఈ రథయాత్ర దేశ ప్రజల్ని రెచ్చగొట్టేందుకు అని ప్రచారం చేశారు. ఈ దుష్ప్రచారానికి మరింత శక్తిని ఇచ్చేందుకు మద్రాసులో 'జాతీయ సమైక్యతా మండలి' సమావేశాలు జరిపారు. ఇవన్నీ హిందుత్వను దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేశాయి. ఈ కథనాలను సవాలు చేస్తూ సాగిన 'రామజన్మ భూమి ఉద్యమం' సంతుష్టీకరణ కుట్రలు బట్ట బయలు చేసింది.

రాముడా? బాబరా?

నిజానికి బాబర్ ఈ దేశంలో పుట్టలేదు, ఇక్కడ చావలేదు. కానీ శ్రీరాముడు ఈ దేశ ప్రజల ఆరాధ్య దైవం. 'రాముడు' అన్న ఒక్క నామం తమిళంలో కంబను, ఉత్తర భారతంలో గోస్వామి తులసీదాసును ప్రభావితం చేసింది. తెలుగులో అనేక రామకథలకు, కేరళలో ఎచ్చుతచ్చన్ రామకథకు ఆధారం అయింది. వీళ్లందరికీ వాల్మీకి రామాయణం మూలం. మనుషుల పేర్లు, ఊర్ల పేర్లు మొదలుకొని రామచిలుక.. రామఫలం అనేవరకు రామ శబ్దం ప్రసరించింది. అయోధ్య హిందువుల ప్రముఖ తీర్థమని బ్రహ్మపురాణం (4.4.91) చెప్పింది. క్రీ.శ. 1574లో ఇదే అయోధ్యలో రామచరిత మానస్‌ను రచించారు. బాబర్ స్మృతిని డిసెంబర్ 6, 1992 నాడు తొలగించాక అందులో కమలం పువ్వు, రాతి స్తంభాలపై హిందూ దేవీ దేవతల విగ్రహాలు, ఇంకెన్నో చారిత్రక ఆధారాలు లభించాయి. భారత పురాతత్వ శాస్త్రవేత్తల త్రవ్వకాల్లో లభించిన అనేక ఆధారాలు అది హిందూ దేవాలయం అని నిర్ధారించాయి. బాబర్ సరయూ నదిని దాటినట్లు





'బాబర్ నామా'లో అతడే చెప్పుకొన్నాడు. ఎందరో విదేశీ చరిత్రకారులు, రచయితలు రాసిన పుస్తకాల్లో అది 'హిందూ నిర్మాణం' అని నిరూపిస్తున్నాయి. సుమారు 265 మందిర అవశేషాలు అందులో లభించాయి. కార్నల్ మార్టిన్ రాసిన రాతల ద్వారానూ ఈ సత్యం రుజువైంది. అక్కడ లభించిన శిలాశాసనం (4.28 మీటర్లు /35 సెంటీమీటర్లు పొడవు) ఆధారంగా ఫైజాబాద్ గజిట్ 1905 పుటలో 172-73 హెచ్ఆర్ నేవిల్ అనే ఐసిఎస్ అధికారి 'అది హిందువుల పూజనీయ స్థలం' అని, బాబర్ దానిని ధ్వంసం చేశాడని పేర్కొన్నారు. ఇన్ని చరిత్ర, ఆధారాలున్న రామమందిరం హిందువుల ఆత్మాభిమానం కాదా? విదేశాల నుండి వచ్చిన బాబర్ అనే దురాక్రమణదారుడు ఈ దేశ ముస్లింలకు ఆత్మగౌరవం అని చెప్పగలరా?

మతం ముసుగు.. రామునికి వెలుగు..

దేశంలో సెక్యులరిజం ముసుగులో జరుగుతున్న తతంగాన్ని 'జాగృతి' తెలుగు ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేసింది. అలాగే తెలుగువారిని చైతన్యపరిచింది. 1978లో తన భర్త నుండి 62 ఏళ్ల షాబానో అనే మహిళ విడాకులు పొందింది. మనోవర్తిగా రూ. 500 చెల్లించమని అడిగితే, భర్త నిరాకరిస్తే, ఆమె సుప్రీంకోర్టు తలుపు తట్టింది. దాంతో సుప్రీంకోర్టు ఆమెకు మనోవర్తి చెల్లించాలని ఆదేశించింది. సుప్రీం తీర్పును నిరాకరిస్తూ ముస్లిం పర్సనల్ లా బోర్డు నేతలు జనవరి 26, 1986 గణతంత్ర ఉత్సవాలను బహిష్కరించేంత సాహసం చేశారు. మొదట కోర్టు తీర్పును స్వాగతించిన నాటి ప్రధాని రాజీవ్‌గాంధీ మంత్రి మండలి సభ్యుడు ఆరిఫ్ మహమ్మద్ ఖాన్(నేటి కేరళ గవర్నర్)తో పార్లమెంటులో గొప్పగా మాట్లాడించారు. అనంతరం మతతత్వ శక్తుల ఒత్తిడులకు లొంగి కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకడుగు వేసింది. పార్లమెంట్ '1986 విడాకులపై హక్కుల పరిరక్షణ చట్టం' ఆమోదించింది. ఆరీఫ్ మహ్మద్ ఖాన్ మాట్లాడిన దానికి భిన్నంగా మరో ముస్లిం మంత్రి జడ్.ఆర్.అన్సారీతో రాజీవ్‌గాంధీయే మాట్లాడించారు. ఆరిఫ్ రాజీనామా చేశారు. దీంతో దేశవ్యాప్తంగా హిందువుల్లో అసహనం మొదలైంది. 1986 జనవరి 19న లక్నోలో హిందూ మత నేతల సదస్సు జరిగింది. అదే జనవరిలో 31న ఫైజాబాద్ కోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం వివాదాస్పద కట్టడం తాళం తెరిపించి హిందువులు లోపలకెళ్లి పూజలు చేసుకునే వీలు కల్పించింది.

1989 నవంబర్‌లో ఏర్పడిన 9వ లోక్‌సభ త్రిశంఖు స్వర్గమే. ఆ డిసెంబర్‌లో వీపీ సింగ్ ప్రధానిగా ఏర్పడిన ప్రభుత్వానికి బీజేపీ, వామపక్షాలు బయటి నుండి మద్దతు ఇచ్చాయి. బీజేపీకి మూలసిద్ధాంతం వంటి రామజన్మభూమి సంగతి తెలిసినా వీపీ సింగ్ మద్దతు కోరారంటే అది ఆయనకీ ఆమోదయోగ్యమే అనుకోవాలి.

'ముందుకు సాగండి' అన్న అద్వానీ అంతరాత్మ పిలుపు మేరకు సోమనాథ్‌లో రథయాత్ర ప్రారంభం అయ్యింది. మహాజన్, మోదీ, విజయరాజే సింధియా, సికిందర్ భక్త్ లాంటి వారంతా మద్దతుగా నిలిచారు. సోమనాథ్ దర్శనం తర్వాత బయట ఉన్న సర్దార్ పటేల్ విగ్రహానికి నివాళి అర్పించి రథం ఎక్కారు అద్వానీ. యాత్రలో "రామ్ నామ్ జాదూ ఐసా రామ్ నామ్ మన్ భాయే – మన్ కీ అయోధ్యా తబ్‌తక్ సూని జూన్ తక్ రామ్ న ఆయే రే" అన్న లతామంగేష్కర్ గీతం ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది.

రథయాత్రకు గుజరాత్ బ్రహ్మరథం పట్టింది. మహాజన్‌తో ఇదే విషయం అద్వానీ ప్రస్తావిస్తే 'ఇది గుజరాత్ కదా! ముందు ముందు చూద్దాం' అన్నారట. కానీ అన్నిచోట్లా విశేష స్పందన లభించింది. గ్రామీణ ప్రాంతాలలో రథాన్ని ప్రజలు పూజించి వెళ్లడం, అద్వానీని పట్టించుకోకుండా

75 వసంతాలు పూర్తి చేసుకున్న జాగృతికి &
జాగృతి పాఠకులకు శుభాకాంక్షలు...

S. UDAYA BHASKAR
- Managing Director
✆+91 9600001494

INDU GRANITES
Regd Office
2-10-1947, Bhagyanagar, KARIMNAGAR, Telangana State


రాముడిని మాత్రమే పట్టించుకోవడం ఆశ్చర్యం కలిగించిందట. అంతేకాకుండా హిందువులకు మతం పట్ల ఉన్న ఆసక్తి ఎలాంటిదో వివేకానందుడు చెప్పిన మాటలు అద్వానీ గుర్తు చేసుకుంటారు. 'మతం భారతదేశం ఆత్మ. మీరు ఏ విషయాన్నైనా భారతీయులకు చెప్పాలనుకొంటే అది మత భాషలో చెబితే వారు మెరుగ్గా అర్థం చేసుకుంటారు' అని స్వామి చెప్పిన మాటలను అద్వానీ రథయాత్ర మొత్తం స్మరించుకున్నారు. ఈ యాత్రలో భారత సాంస్కృతిక, నాగరికతలను తిరస్కరించేందుకు లౌకికవాదాన్ని ఎలా వక్రీకరిస్తున్నారో అద్వానీ వివరిస్తూ పోయారు. ఇది ప్రజలు జాగ్రత్తగా వినడం మొదలుపెట్టారు. "రామ్ భక్తీ సే లోక్ శక్తీ జాగృత్ హో' అన్న నినాదం అందరినీ ఆకట్టుకొంది. గుజరాత్, మహారాష్ట్రలో వచ్చిన స్పందన వల్ల అది అన్ని రాష్ట్రాల ప్రజలనూ ప్రభావితం చేసింది. ఒక్కోసారి తెల్లవారుఝామున 5 గంటలకు చివరి ప్రసంగం కొనసాగింది.

తెలుగు ప్రాంతంలో 'రథంలో రాముడు'..!

అద్వానీ రథయాత్ర అనేక ప్రయాసలకోర్చి దేశ ప్రజలను చైతన్యం చేసేందుకు ఎలా కదిలిందో 'జాగృతి' వారపత్రిక (1-7 అక్టోబర్ 1990) సంచిక తెలిపింది. ప్రధాన పత్రికల్లో అన్నీ వ్యతిరేక వార్తలు వస్తున్న కాలంలో తెలుగు ప్రజల్లో 'రామ జాగృతం' బాధ్యతను 'జాగృతి' పత్రిక తీసుకొంది. అక్టోబర్ 3, 1990 నాడు మహారాష్ట్రలోని ఉమర్‌గావ్ నుండి తెలంగాణలోని జహీరాబాద్‌కు మధ్యాహ్నం 12 గంటలకు ప్రవేశించింది. జహీరాబాద్, సదాశివపేట, సంగారెడ్డి, పటాన్‌చెరువు, కూకట్‌పల్లి వరకు కొనసాగింది. మార్గమధ్యంలో అద్వానీ లఘు ప్రసంగాలు, ప్రజల నీరాజనాలు. సాయంత్రం 5 గంటలకు నిజాం కళాశాలలో ప్రసంగం ఏర్పాటు చేశారు.

రాత్రి హైదరాబాద్‌లో బస చేసి మరుసటి రోజు ఉదయం తూఫ్రాన్, రామాయంపేట్, కామారెడ్డి, నిజామాబాద్, ఆర్మూర్, నిర్మల్, ఇచ్చోడ, ఆదిలాబాద్‌లలో కొనసాగుతూ బస ఏర్పాటైంది. అక్కడి నుంచి నాగపూర్ వెళ్లే విధంగా రథయాత్ర కొనసాగింది.

ముస్లిం సంఘాలు యాత్ర కొనసాగుతుండగా అనేక అడ్డంకులు సృష్టించడం ఒక ఎత్తయితే, సెక్యులర్ నాయకులు మరింతగా దీనిపై ఏడ్పు రాగాలు తీశారు. 'రెచ్చగొడుతున్న నేతలు' పేరుతో 'జాగృతి' (22-28 అక్టోబర్ 1990) సంచికలో నేరుగా ముస్లిం సంఘాలు వేసిన కరపత్రాన్ని ప్రచురించింది. ఇది నిజాం అప్పుడప్పుడు రాసే



కవిత్వంలా ఉంది. 'ఓ ముస్లింలారా! మేలుకొనండి. మీ మసీదులను రామజన్మభూములుగా, కృష్ణజన్మ భూములుగా మార్చేస్తుంటే చూస్తూ ఊరుకొంటామా!!' అనేది దాని సారం. అలాగే అద్వానీ ప్రసంగం ఫోటో వేసి "అశేష జనవాహిని అండగా అద్వానీ సంధించిన పాశుపతాస్త్రం.." అని క్రింద రాశారు. పత్రిక ప్రధాన శీర్షికగా 'రాజశక్తిపై రామబాణం' అనే పెట్టారు. ఇది రాంమాధవ్ రాసిన విశ్లేషణాత్మక వ్యాసం.

నిజమే! అద్వానీ ఆ రోజు విసిరిన ఈ బాణం ఆనాటి కేంద్రంపై యుద్ధమే. వీపీ సింగ్ తానొక చక్రవర్తిగా వ్యవహరిస్తూ నైతిక సూత్రాలను ధిక్కరించారని రాంమాధవ్ పేర్కొన్నారు. వీపీ సింగ్ ఉదాసీన వైఖరితో నితీశ్ కుమార్ లాంటి బిహార్ మంత్రి వెనుకబడిన వర్గాలను ఈ కార్యక్రమానికి దూరంగా ఉంచాలని ప్రయత్నించాడు. ఈ విషయాలన్నీ 'జాగృతి' (అక్టోబర్ 29-4 నవంబర్ 1990) 'రైలు నుండి జైలు వరకు' అనే శీర్షికలో క్షుణ్ణంగా వివరించింది. లాలూప్రసాద్ యాదవ్, నితీశ్‌కుమార్ వంటి 'దళ్' నేతలు యాత్రను అడ్డుకొంటామని ప్రకటించారు. ముళాయంసింగ్ అయోధ్యపై పక్షిని కూడా వాలనివ్వనని చెప్పాడు.

అందుకే బిహార్‌కు బయలుదేరినప్పుడే 'యాత్ర కొనసాగుతుందా!?' అని అద్వానీ అనుమానించారు. రథయాత్రకు బిహార్ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అక్టోబర్ 13,1990న ఢిల్లీ నుండి రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో బయల్దేరిన అద్వానీ మొత్తానికి ప్రారంభించారు. ధన్‌బాద్‌లో రథయాత్ర ఘన స్వాగతంతో పట్టణంలోని గోల్ఫ్ గ్రౌండ్ రెండు లక్షల మందితో 'జై శ్రీరాం' నినాదాలతో మార్మోగింది. బీజేపీ ఎంపీ యదునాథ్ పాండే 'మేం 60 కోట్ల హిందువులం ఉన్నాం, రథయాత్రను అడ్డగిస్తే ఎముకలు ఏరేస్తాం' అన్నాడు. అద్వానీ మాట్లాడుతూ 'నన్ను అరెస్టు చేస్తారో అయోధ్యకు చేరుస్తారో' అనగానే సభ ఉద్వేగపూరితమైంది.

స్టీల్ సిటీ బొకారోలో అలాంటి స్వాగతమే లభించింది. తర్వాత అద్వానీపై బాంబుదాడి చేసే కుట్ర జరిగింది. రెండవరోజు గయ, రామ్‌ఘర్, హజారీబాగ్‌లలో యాత్ర సాగింది. ధన్‌బాద్ నుండి హజారీబాగ్ మధ్యలో అంతా ఆదివాసీలే. వారు పాల్గొనరాదని లాలూ ప్రభుత్వం ఎంత ప్రయత్నం చేసినా కదిలివచ్చారు. అంతేకాకుండా, సాంప్రదాయికంగా విల్లంబులు అద్వానీకి బహూకరించారు. మూడవరోజు రాజగిర్ నుండి పట్నా వరకు జనం వెల్లువగా వెంట నడిచారు. ఇది ఆపేందుకు 'వెనుకబడిన వర్గాల' కార్డు దళ్ మంత్రులు ఉపయోగించినా జనం మరింత పెరిగారు. దాంతో లాలూ ప్రభుత్వం ఓ 'దుస్సాహసం' చేసింది.

ఈ విషయాలు 'జాగృతి' (అక్టోబర్ 29-4 నవంబర్ సంచిక) 'నాటకీయంగా అద్వానీ అరెస్ట్' అనే శీర్షికతో పూసి గ్రుచ్చినట్లు వివరించింది. పట్నాలో సభ ముగించుకుని రాత్రి చాలా ఆలస్యంగా సమస్తిపూర్‌లోని 'సర్క్యూట్ హౌజ్'లో విశ్రమించారాయన. ఉదయం 5 గంటలకు అద్వానీని నిద్రలేపి పోలీసులు అరెస్టు చేస్తున్నామని చెప్పారు. అద్వానీతో పాటు ప్రమోద్ మహాజన్, బిహార్ పార్లమెంట్ సభ్యుడు కైలాస్‌పతి మిశ్రా, యధునాథ్ పాండేలను కూడా అరెస్టు చేశారు. అక్టోబర్ 23,1990వ తేదీ ఉదయం అద్వానీ అరెస్టుతో రథయాత్ర ఆగింది. ప్రజలు శాంతియుతంగా ఉండాలని ప్రజలు సత్యాగ్రహం జరపాలని అద్వానీ పిలుపునిచ్చారు. ఎమర్జెన్సీని మించిన నిబంధనలు విధించి ప్రమోద్ మహాజన్‌ను మేడ పైకి కూడా పోనివ్వలేదు. హెలికాప్టర్‌లో అద్వానీతో పాటు అనుచరులను బిహార్-బెంగాల్ సరిహద్దు వద్ద దుండా జిల్లాలో మీనంజోర్ అతిథి గృహంలో బంధించారు.

ముగింపు

'రామజన్మభూమి ఉద్యమం' అనేది హిందూ స్వాభిమాన ఉద్యమంగా మార్చిన అద్వానీ రథయాత్ర దేశ చరిత్రలో ఓ మైలురాయి. కుహనా సెక్యులర్ రాజకీయ అస్తిత్వాలను తలక్రిందులు చేసి సత్యాన్ని తేటతెల్లంగా ప్రజల ముందు పెట్టింది. ఇదంతా ప్రజలలో సరికొత్త 'స్వాభిమాన ఉద్యమం'గా మారి దేశాన్ని ఇంకో కోణంలో చూపించే ప్రయత్నం జరిగింది. ఇప్పుడు భారతదేశం సాధించిన సరికొత్త రాజకీయ అస్తిత్వానికి 'రథయాత్ర' పునాది వేసింది. ఈ క్రమంలో ప్రధాన స్రవంతి మీడియా జాతీయ వ్యతిరేకతను ప్రదర్శిస్తున్న ఆ తరుణంలో "జాగృతి" లాంటి చిన్న చిన్న పత్రికలు ప్రజలను చైతన్యం చేయడంలో చిన్న 'దీపం'లా పనిచేసి లక్షల జ్యోతులను వెలిగించే ప్రయత్నం చేశాయి.

దొడ్ల పాలు ఆరోగ్యకరం, పాల పదార్థాలు రుచికరం

FOR HEALTHIER LIFE
DODLA DAIRY



DODLA DAIRY LIMITED

TOLL FREE No. 1800 103 1477 | E-mail: customercare@dodladairy.com | Visit us at: www.dodladairy.com



సంఘ సారథులు

- డాక్టర్‌జీ రాజకీయ దృక్పథం ఇచ్చారు
- గురూజీ ఆధ్యాత్మిక దృష్టిని అద్దారు
- దేవరస్ సామాజిక దృక్పథాన్ని అందించారు
- హిందూమత ప్రభుత్వాన్ని నిర్మించాలన్న రజ్జుభయ్యా

నేటి ప్రపంచంలో అత్యంత బలశాలి వ్యవస్థ రాష్ట్రీయ స్వయంసేవక సంఘం. శత వసంతాలకు సమీపంలో ఉన్న ఈ మహా సంస్థకు అధ్యక్షుడే సరసంఘచాలక్. సర్‌సంఘచాలక్ అంటే ఆధునిక హిందూ సమాజానికి ఒక భరోసా. భారతీయ సంస్కృతీ పరిరక్షణ సేనకు ప్రథమ సేనాని. దేశ సమైక్యతకు ఆసరా. ఇలాంటి విశేషణాలతో వారిని ఎవరూ పిలవరు. అలా పిలిపించుకోనంతటి నిరాడంబ రత్వం వారందరిది. కానీ ఇప్పటివరకు ఆ బాధ్యతను స్వీకరించిన వారంతా అహరహం శ్రమిస్తూ, వాటికోసమే జీవితాలను ధారపోశారు. పూజనీయులు, భారతీయ సాంస్కృతిక రాయబారుల గురించి ఈ ప్రత్యేక సంచికలో నాలుగు మాటలు.

డాక్టర్‌జీ 1925-1930; 1931-1940.



బాలాసాహెబ్ దేవరస్

మధ్యలో గాంధీజీ పిలుపు మేరకు అటవీ సత్యాగ్రహంలో పాల్గొనడానికి వెళ్లినప్పుడు లక్ష్మణ్ వాసుదేవ్ పరాంజపే (1930-31) ఆ బాధ్యతలు స్వీకరించారు. గురూజీ (1940-1973), మధుకర దత్తాత్రేయ(బాలాసాహెబ్) దేవరస్ (1973-1994), ప్రొ.రాజేంద్రసింహ (రజ్జుభయ్యా, 1994-2000), కుప్పెనహళ్లి సీతారామయ్య సుదర్శన్ (2000-2009), డాక్టర్ మోహన్‌భాగవత్ (మార్చి 21, 2009-). ముందు అధ్యాయాలలో డాక్టర్‌జీ, గురూజీల గురించి చదివాం. ఇక్కడ పూజనీయ బాలాసాహెబ్ దేవరస్ నుంచి నేడు మార్గదర్శనం చేస్తున్న డాక్టర్ మోహన్‌జీ వరకు చదువుదాం. ప్రతి విజయదశమికి (సంఘ వ్యవస్థాపక దినోత్సవం) సర్‌సంఘచాలక్ ఇచ్చే సందేశం దేశ పరిస్థితులకు, సంఘ్ అంతరంగానికీ కూడా అద్దం పట్టేదిగా ఉంటుంది. అదే 'జాగృతి' దీపావళి సంచికలలో వెలువడుతుంది.

పూజనీయ దేవరస్

'శ్రీ దేవరస్ బాల్యావస్థలోనే స్వయంసేవకులయినట్టివారు. సంఘ సంస్థాపకులు హెడ్గెవార్ శిక్షణలో పెరిగినవారు. డాక్టర్‌జీచే ప్రత్యేక శ్రద్ధతో నేతృత్వమునకు తీర్చిదిద్దబడిన వ్యక్తి శ్రీ బాలాసాహెబ్' సంఘ స్థాపన నుంచి డాక్టర్‌జీ వెన్నంటి ఉన్న అప్పాజీ జోషి అన్న మాటలను 'జాగృతి' (17.12.1973)లో చదువుతాం. ఆయన సర్‌సంఘచాలక్ బాధ్యత స్వీకరించిన సంవత్సరం కూడా అదే. గురూజీ ఆదేశం మేరకు వారు దేహయాత్ర చాలించిన తరువాత అఖిల భారతీయ కార్యకారీ మండలి విజ్ఞప్తి మేరకు దేవరస్ జూన్ 6న బాధ్యతలు చేపట్టారు. ఆ ఏడాది డిసెంబర్ 12న విజయవాడలో నిర్వహించిన సమావేశంలో ప్రసంగించారు. "ఏ జాతికయినా నిజమయిన బలం సువ్యవస్థితమైన సమాజమే కాని కేవలం దాని సైన్యాలు, నాయకులు కాదు. బలమైన సమాజం బలమైన సైన్యాలను ప్రభుత్వాలను సృష్టించ గలుగుతుంది. భారత భూమిలో సువ్యవస్థితము, శక్తిమంతము అయిన సమాజాన్ని నెలకొల్పే కార్యాన్ని ఆర్ఎస్ఎస్ స్వీకరించింది' అని వెల్లడించారు దేవరస్ (జాగృతి/17.12.1973). సంఘం స్వీకరించిన హిందూరాష్ట్ర భావన గురించి ఆ సభలోనే ఇలా అన్నారు. 'హిందూరాష్ట్ర భావన- ఇది ఎవరికి ఏ వర్గానికి వ్యతిరేకాత్మకమైనది కాదు. అది వర్గతత్వం కాదు. ఈ దేశము, ఈ జాతి పరమ ప్రాచీనమని అంగీకరించే వారు ఎవరైనా ఇది హిందూ రాష్ట్రమని అంగీకరించక తప్పదు' అన్నారు. ఇండియన్‌నెస్‌కు అదే ప్రతీక అని కూడా స్పష్టం చేశారు. విజయవాడలోనే ఏర్పాటు చేసిన పురప్రముఖుల సమావేశంలో సంఘ తాత్వికతను జవాబుల రూపంలో ఇచ్చారు. అవి: సంఘం వ్యక్తిని పూజించదు. దేశాన్ని ఆరాధిస్తుంది. ధ్యేయాన్ని సాధించేందుకు పనిచేస్తుంది. హిందువులను సంఘటితపరిచే పనిని కమ్యూనలిజం అంటే మేం అంగీకరించబోం అని ఆయన నిష్కర్షగా చెప్పారు. ఔదార్యం వేరు సంతుష్టీకరణ వేరు అన్నారాయన. హిందూ సమాజం బలపడి మేము సంఘంలోకి ముస్లింలను, అన్యులను కూడా ఆహ్వానించే రోజు ఎప్పుడో ఒకప్పుడు వస్తుందని ఆశిస్తున్నాను అని కూడా చెప్పారు. వేదిక మీద ఉన్న భారతదేశ భౌగోళిక పటంలో బర్మా, పాకిస్తాన్, శ్రీలంక ఉండడాన్ని ఆయన సమర్థించారు. ఆర్ఎస్ఎస్ సాంస్కృతిక సంస్థ

కాబట్టి అవి కూడా ఉండవచ్చునని అన్నారాయన. 1977లో దివిసీమ తుఫాను నేపథ్యంలో ఆయన ఆ ప్రాంతంలో పర్యటించారు. స్వయంసేవకులు సేవ చేయడం సర్వసాధారణమని అన్నారు. 'మానవసేవే మాధవ సేవ' అన్న నానుడి సంఘం ప్రధానంగా నమ్ముతుంది. ఆచరిస్తుంది.

దేశంలో నానాటికీ హిందూ సమాజానికి పెరుగుతున్న సవాళ్ల పట్ల సర్‌సంఘచాలక్‌లు నిశితంగా ఆలోచిస్తారు. మాట్లాడతారు. 'ఈనాడు దేశంలో హిందువులు అల్పసంఖ్యాకులయ్యే ప్రమాదం దాపురించింది. అందుకే హిందూ సంఘటన అవసరం' అని హైదరాబాద్‌లో అన్నారు (జాతికి వెన్నెముక హిందుత్వమే/జాగృతి/ 10.12.1984). భారతదేశ పరిస్థితులు 1992 నాటికి క్లిష్టంగా మారిపోయాయి. ఆ సంవత్సరం దేవరస్ నాగపూర్‌లో ఇచ్చిన విజయదశమి సందేశంలో చాలా కీలకమైన అంశాలను ప్రస్తావించారు. మన ప్రభుత్వం అణ్వస్త్ర నిరోధక ఒప్పందం మీద సంతకం చేయకపోవడం మంచి పరిణామమని ఆయన అన్నారు. అమెరికా వంటి దేశాల వత్తిళ్లకు లొంగిపోకుండా అణ్వస్త్రాలను తయారు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బాలాసాహెబ్‌జీ ఎదుర్కొన్న పెద్ద సవాలు అయోధ్య ఉద్యమం. బాబ్రీ కట్టడం కూలిన తరువాత సంఘాన్ని నిషేధించారు కూడా. 'స్వాభిమానం కలిగిన దేశాలు బానిస చిహ్నాల్ని తుడిచి వేసుకుంటాయి' ('జాగృతి' దీపావళి సంచిక, 1992) అన్నారాయన. అత్యవసర పరిస్థితి (1975) సమయంలో దేశంలో తిరిగి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించే ఉద్యమంలో ఆర్ఎస్ఎస్‌దే కీలకపాత్ర. దేశంలో వచ్చి నియంతృత్వం రాజ్య మేలుతున్న వేళ, హిందూ సంస్థకు నాయకులు దేవరస్‌పై నాటి కాంగ్రెస్ కక్ష కట్టింది. గాంధీజీ హత్య సమయంలో గురూజీ, ఇందిరాగాంధీ ప్రజాస్వామ్యాన్ని హత్య చేసిన వేళ గురూజీ వారసుడు దేవరస్ ఆర్ఎస్ఎస్ పునాదులు కదిలిపోకుండా చూడగలిగారు. నిజానికి ప్రతి సర్ సంఘచాలక్ ఒక అగ్ని పరీక్షను ఎదుర్కొన్నవారే.


బాబ్రీ కూలిన తరువాత దేవరస్ ఇచ్చిన ఒక ఇంటర్వ్యూను జాగృతి ('హిందువులను ఎలా చూస్తామో, ముస్లింలను కూడా అలాగే చూస్తాం'/ 15.2.1993) ప్రచురించింది. ఆ కట్టడం కూలిన మాట నిజమే అయినా, తద్వారా ముస్లింలలో వ్యక్తమైన ఆగ్రహం అర్థం చేసుకోదగినదే అయినా, అంతకు ముందు అక్కడ ఆలయం ఉన్నదన్న వాస్తవాన్ని ఎవరూ విస్మరించరాదన్నారాయన. ఆలయాన్ని ధ్వంసం చేసిన తరువాతే మసీదును నిర్మించిన వాస్తవాన్ని ముస్లింలు ఒప్పుకోవాలని ఆయన అన్నారు. భారతదేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి స్వావలంబనే మార్గమని, 'స్వదేశీ' పాటిస్తే ఆర్థిక సమస్యలు తగ్గుతాయని కూడా ఆయన సూచించారు. నాలుగు దశాబ్దాల పాటు అనారోగ్యంతోనే ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. చివరి ఐదేళ్లు ఆరోగ్యం బాగా పాడైంది. జూన్ 17, 1996న బాలాసాహెబ్‌జీ తుదిశ్వాస విడిచారు. 'హిందూ వీరసేనాని శ్రీ బాలాసాహెబ్' పేరుతో వెలువడిన సంపాదకీయం (24.6.1996) ఘనంగా నివాళి ఘటించింది.

మాననీయ రజ్జుభయ్యా

ఆర్ఎస్ఎస్ ధర్మం, సంస్కృతులతో పాటు దేశభద్రతను సదా గమనిస్తూ ఉంటుంది. అంతర్ బహిర్ శక్తుల కుట్రల గురించి హిందూ సమాజానికి తెలియచేసే పనిని స్వీకరిస్తుంది. ప్రొఫెసర్ రాజేంద్ర సింహ (రజ్జుభయ్యా) ఇచ్చిన పిలుపు ఆధారంగా రాసిన వార్తాకథనం 'హిందూహిత ప్రభుత్వాన్ని నిర్మించండి' 8.4.1996) లో ఇదే ప్రతిఫలించింది. 'నేడు దేశ సమైక్యతా సార్వభౌమాధికారాలకు, భద్రతకు ముప్పు వాటిల్లిందని ఎలాంటి శషభిషలు లేకుండానే ప్రకటించారాయన. 'దేశభక్తి పూరితులైన ప్రజలకు విన్నపం' అంటూ సాగిన ఈ కథనంలో పాకిస్తాన్ నిఘా వ్యవస్థల స్వైరవిహారం, బాంబు పేలుళ్లు, కశ్మీర్ కల్లోలం, బంగ్లా చొరబాటుదారులు, మాదకద్రవ్యాలు పెచ్చుమీరడం గురించి తీవ్ర ఆవేదన కనిపిస్తుంది. విదేశీ చర్చ్ ప్రోద్బలంతో పెరిగిన మతాంతరీకరణల గురించి చెబుతూ రజ్జుభయ్యా, 'యూరప్‌లో క్రైస్తవ ప్రాబల్యం క్షీణిస్తూ ఉండడంతో చర్చ్‌లు భారత్‌ను లక్ష్యంగా చేసుకున్నాయ'ని ఆయన ఆరోపించారు. క్రైస్తవులకు కూడా రిజర్వేషన్‌లు కల్పించాలన్న వాదన దీని ఫలితమేనని ఆయన చెప్పారు. ఇదే అమలు చేస్తే హిందూ సమాజంలోని బడుగువర్గాల మాటేమిటన్నదే ఆయన ప్రశ్న. ప్రసారమాధ్యమాలతో



దూసి రామకృష్ణ
క్షేత్ర సహ సంఘచాలక్ (ఆర్ఎస్ఎస్)
విద్యాభారతి అఖిల భారత అధ్యక్షులు



ప్రొ. రజ్జుభయ్యా

వ్యాపిస్తున్న కలుషిత భావజాలం, స్త్రీని అగౌరవ పరుస్తున్న విధానం, ఆర్థికరంగం మీద విదేశీ సంస్థల ఆధిపత్యం వంటి అన్ని అంశాలను ఆయన గుర్తు చేశారు. ఈ ప్రమాదాల గురించి భారతీయ నిఘా సంస్థలు ఎప్పటి నుంచో హెచ్చరిస్తున్నాయి కూడా. ఈ ప్రలోభాలు, గజిబిజి వల్లనే ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నారని, దాని నుంచి బయటపడి హిందూ హిత ప్రభుత్వానికి ఓటేయాలని ఆయన కోరారు. 'దేశంలో రాజకీయరంగం పూర్తిగా హిందూ జాతీయ భావాల నుండి వేరు పడిపోవడం వల్లనే ఇలాంటి పరిస్థితులు వచ్చాయని ఆయన చెప్పారు.

భారత్ అణ్వస్త్రదేశం కావాలని ముందు నుంచి ఆర్ఎస్ఎస్ స్పష్టం చేస్తోంది. 1998 మేలో పాకిస్తాన్ అణుపరీక్ష నిర్వహించింది. ఆ అంశం మీద రజ్జుభయ్యా మాట్లాడుతూ, 'భారత్ అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకే ఉపయోగిస్తూ వచ్చింది. మన చుట్టూ ఉన్నవారంతా యుద్ధానికి సిద్ధమవుతూ ఉంటే మనం చేతులు ముడుచుకుని కూర్చోలేము. దేశప్రజానీకమంతా ఎలాంటి కష్టాలనైనా సమస్యలనైనా ఎదుర్కొనేందుకు ఒకటిగా నిలుస్తారు' ('అణుపరీక్షలు జాతీయభావాన్ని పెంపొందించాయి/1.6.1998,) అని అన్నారు. ఈ సందర్భంలోనే అణుపరీక్షలు నిర్వహించిన భారత శాస్త్రవేత్తలను ఆయన అభినందించారు. అణుపరీక్షలైనా, అయోధ్య అంశమైనా సుస్పష్టమైన విధానం కలిగి ఉన్నారు రజ్జుభయ్యా. 'అయోధ్య వివాదాన్ని తిరిగి రెచ్చగొట్టడం కాంగ్రెస్‌కే నష్టం'(జాగృతి/ 29.6.1998)ముఖపత్ర కథనంలో ఆయన గొప్ప ధీమాతో మాట్లాడిన సంగతి తెలుస్తుంది. 'అయోధ్యలో రామమందిర నిర్మాణానికి




A WORLD OF EDUCATION & EXCELLENCE

One & Only CBSE affiliated International School@Anantapur District.
Affiliation No: 130497



- Digital Classrooms
- AC campus
- Indoor Games
- Outdoor Games
- Swimming Pool
- Efficient Transportation Services
- Nutritious Food
- Computer Lab
- Transport Facility Available
- Medical Facilities
- Individual Attention to each child
- Variety of Co curricular activities (Music & Dance)
- Well Experienced Faculties
- 24 HOURS CCTV Surveillance
- SMS and Mobile App for the parents
- Residential /semi Residential



VIBRANT 99665 47998

ERA INTERNATIONAL SCHOOL
IGNITE LIFELONG LEARNING

G20 वसुधैव कुटुम्बकम् ONE EARTH • ONE FAMILY • ONE FUTURE

Azadi Ka Amrit Mahotsav

for Admissions Contact :
70953 99991/2/3/4
www.erainternationalschool.in
Bellary Road, Rachanapalli (V)
Anantapur - 515004, AP, India



న్యాయస్థానాల అనుమతి తప్పక లభిస్తుందన్న పూర్తి విశ్వాసం మాకు ఉంది. సత్యం మా పక్షాన ఉంది. బాబ్రీ కట్టడం కూలిన తరువాత లభించిన అవశేషాలు కూడా అక్కడ ఒకప్పుడు దేవాలయం ఉండేదన్న స్పష్టమైన సాక్ష్యాధారాలు లభిస్తున్నాయి. గతంలో మందిరం ఉన్న స్థలంలో మసీదు నిర్మించడం తగదని మక్కాకు చెందిన ఇమాం సైతం భారతదేశం వచ్చి ప్రకటించారు' అని గుర్తు చేశారాయన. 'పాంచజన్య'కు ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూనే 'జాగృతి' ప్రచురించింది. అయితే. 'న్యాయస్థానాల నిర్ణయం వ్యతిరేకంగా ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని వివిధ పార్టీలతో సంప్రదించి పార్లమెంటులో చట్టం తీసుకుని రావడం ద్వారా మందిర నిర్మాణానికి మార్గం ఏర్పరచాలని కూడా ఆయన కచ్చితంగా చెప్పారు. అణుపరీక్షల ద్వారా బీజేపీ ప్రభుత్వానికి లభించిన ప్రతిష్టను మసకబార్చడానికి కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు అయోధ్య వివాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆయన అంచనా వేశారు. జూలై 14,2003న రజ్జుభయ్యా దేహయాత్ర చాలించారు. ఆ సందర్భంగా 'ఒక యుగకర్తకు ఉండాల్సిన లక్షణాలన్నీ వారిలో పుష్కలంగా ఉన్నప్పటికీ వారు తమ జీవితమంతా ఓ పసివాడిలా సరళంగా వినమ్రంగా నిరహంకారంగా అందరితో కలసి మెలసి ఆత్మీయంగా మాట్లాడుతూ నవ్వుతే నవ్విస్తూ ఇతరుల్లోని స్వల్పమైన సద్గుణాలను సైతం అభినందిస్తూ ఉండేవారు. ఇవి డాక్టర్‌జీ గురించి గురూజీ అన్నమాటలు. డాక్టర్‌జీ తరానికి చెందనివారందరికీ ఈ మాటలు అర్థం కావాలంటే రజ్జుభయ్యాని చూడాలి.' (21.7.2003)అని 'జాగృతి' గొప్పగా నివాళి ఘటించింది. 'డాక్టర్‌జీ సంఘానికి రాజకీయ దృక్పథాన్ని ఇచ్చారు. గురూజీ ఆధ్యాత్మిక దృక్పథాన్ని ఇచ్చారు. బాలాసాహెబ్ దేవరస్ సామాజిక దృక్పథాన్ని ఇచ్చారు' అని తన ముందు బాధ్యతలు నిర్వర్తించిన వారి గురించి రజ్జుభయ్యా ఎంతో విలువైన మాటలు చెప్పారు.

పూజ్యశ్రీ కె.ఎస్. సుదర్శన్

అల్పసంఖ్యాకులను విక్టిమ్ కార్డులుగా చూపుతూ, ఒక భ్రమాజనిత కల్లోలాన్ని చూపెడుతూ, వాటి పనుపున హిందూత్వ మీద దాడికి దిగడం కొత్త శతాబ్దం ఆరంభం నుంచి ఊపందుకుంది. 2000 సంవత్సరం విజయదశమి సందేశంలో సుదర్శన్‌జీ ఇదే ప్రమాదం గురించి హిందూ జాతిని హెచ్చరించారు. ఈ సందేశమే 'మైనారిటీల భారతీయకరణ-నేటి ఆవశ్యకత' పేరుతో 'జాగృతి' దీపావళి సంచికలో (23.10.2000) వెలువ


కు. సుదర్శన్

రించింది. ఆర్ఎస్ఎస్ హిందుత్వం ముస్లింలకు, క్రైస్తవులకు వ్యతిరేకమనే ప్రచారం ఎప్పటి నుంచో ఉంది. 'కానీ గత రెండేళ్లుగా విశ్వవ్యాప్తంగా సంఘాన్ని క్రైస్తవ వ్యతిరేక సంస్థగా ప్రచారం చేస్తున్నారు.' అన్నారాయన. రాజ్‌కోటలో బైబిల్ దగ్ధం, వాయినాడ్ చర్చి నుండి బైబిల్ చౌర్యం, అలహాబాద్‌లో అమెరికన్ మిషనరీ దంపతులకు బజ్రంగ్‌దళ్ బెదిరింపు, బిహార్, ఒడిశాల, ఎంపీలలో క్రైస్తవ సన్యాసినులపై అత్యాచారాలు, గ్రాహంస్టెయిన్ హత్య, ఆగ్రాలో మిషన్ పాఠశాల ఫాదర్‌కు బెదిరింపు.. అన్నీ ఆర్ఎస్ఎస్ నిర్వాకమని పత్రికలు దుష్ప్రచారం సాగించాయి. కానీ విచారణ తరువాత కొన్ని కేవలం వదంతులనీ, మిగిలిన వాటితో సంఘ పరివార్ సంస్థలకు సంబంధమే లేదని దర్యాప్తు సంస్థలు నిగ్గు తేల్చాయి. కాబట్టి 'సంఘం ఎవ్వరికీ వ్యతిరేకం కాదు' అన్నారు సుదర్శన్. ఇదే సందర్భంలో చర్చిలు ఈశాన్య భారతంలో హిందువులను తరిమివేస్తున్న సంగతిని ప్రపంచం దృష్టికి తెచ్చారాయన. ముస్లింలలో రెండు శాతంలోపే విదేశీయులనీ, మిగిలిన 98 శాతం మన సోదరులేనని ఆయన ప్రకటించారు. అంటే మతం మారినవారు లేదా మార్పిడికి లోనైనవారు. వీరి ఆరాధనా విధానం మార్చుకోమనో, మరొక విధంగా బెదిరించడమో హిందూత్వ ఆశయం కాదు. వారు వారి ఆరాధనా పద్ధతిని విడువకుండానే భారతీయకరణ చెందాలంటారాయన. భారత్‌లో విద్యావంతులైన ముస్లింలు మౌల్వీలతో విభేదిస్తున్న సంగతిని ఆయన గుర్తు చేశారు కూడా. అదే సమయంలో, 'ఈనాడు భారతదేశంలో పాకిస్తాన్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ కార్యకలాపాలు హద్దు మీరుతున్నాయి. మారణాయుధాలు, ఆర్‌డీఎక్స్ సమకూర్చుకుని పేలుళ్లకు పాల్పడుతున్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా అధికమవుతున్నది. అట్టి విద్రోహుల కార్యకలాపాలను కనిపెట్టి అధికారులకు తెలియచేయాలని దేశభక్తులయిన ముస్లింలతో సహా పౌరులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం' అని సుదర్శన్‌జీ అన్నారు. హిందూధర్మ పునరుద్ధరణ, రక్షణలను ఎంత పవిత్ర కర్తవ్యాలుగా ఆర్ఎస్ఎస్ భావిస్తుందో, దేశభద్రతను అదే విధంగా స్వీకరిస్తుంది.

ఆర్ఎస్ఎస్ విశ్వశాంతి స్థాపనకు తన వంతు కృషి చేయాలనే కోరుతోంది. 'వసుధైవ కుటుంబకం', 'కృణ్వంతో విశ్వమార్యమ్' వంటి ఆర్ష ధర్మ సూత్రాలే ఇందుకు నిదర్శనం. అలాగే ఈ మహోన్నత తాత్వికత ఆధారంగా జనించిన ఆలోచనాధోరణి





ఆగస్ట్ 17న ట్రినిడాడ్‌లో జరిగిన విశ్వహిందూ సమ్మేళనానికి, న్యూజెర్సీలో జరిగిన సిక్కు సంగత్‌కు ఆయన హాజరయ్యారు. 'అందరినీ కలుపుకొని వెళ్లాల్సిన గురుతర బాధ్యత హిందువులపై ఉంది. సామరస్య పూర్వకమైన సహజీవనాన్ని ఆవిష్కరించడం అంత తేలికైన పని కాకపోయినా అది నిర్వహించాల్సింది హిందువులు మాత్రమే'నని పూజ్యశ్రీ సుదర్శన్‌జీ గుర్తు చేశారు.

సర్ సంఘచాలక్‌లు తమ కాలాలకు అనుగుణంగా, మౌలిక విలువలను గౌరవిస్తూనే వ్యాఖ్యానిస్తారు. దానిని స్వయంసేవకులు ఆచరిస్తారు. 'విశ్వశాంతి స్థాపనకు హిందుత్వమే ఆధారం' (18.9.2000) వార్తా కథనంలో దీనిని గమనిస్తాం. పూజ్యశ్రీ సుదర్శన్‌జీ సర్ సంఘచాలక్ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఆగస్ట్ 8-31 మధ్య విదేశాలలో పర్యటించారు. అందుకు సంబంధించినదే ఈ కథనం. సూరినామ్, గయానా, ట్రినిడాడ్, అమెరికా, ఇంగ్లండ్, నెదర్లాండ్స్ వంటి దేశాలకు వెళ్లారు. హిందూ స్వయంసేవక్ సంఘ్, భారత్ స్వయంసేవక్ సంఘ్ పేర్లతో 32 దేశాలలో హిందువులు శాఖలు నిర్వహిస్తున్నారు. వాటి పనితీరు పరిశీలించడమే ఈ యాత్ర ధ్యేయం. ఆగస్ట్ 17న ట్రినిడాడ్‌లో జరిగిన విశ్వహిందూ సమ్మేళనానికి, న్యూజెర్సీలో జరిగిన సిక్కు సంగత్‌కు ఆయన హాజరయ్యారు. 'అందరినీ కలుపుకొని వెళ్లాల్సిన గురుతర బాధ్యత హిందువులపై ఉంది. సామరస్య పూర్వకమైన సహజీవనాన్ని ఆవిష్కరించడం అంత తేలికైన పని కాకపోయినా అది నిర్వహించాల్సింది హిందువులు మాత్రమే'నని గుర్తు చేశారు. పూజ్యశ్రీ సుదర్శన్‌జీ సూరినామ్‌లో రక్షాబంధన్ ఉత్సవంలో పాల్గొన్నారు. ఒక సంస్థ ఆశయం ఎంత వరకు సిద్ధించింది అన్న వాస్తవాన్ని మథింపు చేయడానికి ఎనిమిది దశాబ్దాల ప్రయాణం సరిపోతుంది. ఆర్ఎస్ఎస్ తన ధ్యేయాన్ని సాధించడంలో ఎంత దూరం వచ్చింది అన్న అంశాన్ని సుదర్శన్ 2005 విజయదశమి సందేశంలో వివరించారు. ఇదే ఆ సంవత్సరం జాగృతి దీపావళి సంచిక (31.10.2005/ 'సమాజంలోని అంతర్నిహిత శక్తిని మేల్కొల్పటమే సంఘం చేస్తున్న పని')లో వెలువడింది.

'ఈ సంవత్సరం విజయదశమితో సంఘం 81వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నది. అంటే నాలుగు తరాలు గడచి ఐదోతరంలోకి ప్రవేశిస్తున్నది. సంఘ్ విధానంలో ప్రతితరం వారు తనవంతు కర్తవ్యాన్ని నిర్వహించారు. మొదటి తరంలో డా. కేశవరావ్ బలిరాం హెడ్గెవార్ తాను పనిచేసిన 15 ఏళ్ల స్వల్పకాలంలో కులం, తెగ, భాష మొదలైన భేదభావాలతో సతమతమవుతున్న హిందూ సమాజాన్ని సంఘటితపరచడం సాధ్యమేనని నిరూపించారు. హిందూసమాజం సంఘటనకు సాధ్యమయ్యేది కాదన్న అపప్రథను తొలగించారు. 'చిన్న రూపంలో ఆవిష్కృతమైన హిందూరాష్ట్రాన్ని చూడగలుగుతున్నాను' అని సంతృప్తి వ్యక్తం చేశారాయన.

గురూజీ హయాం సంక్షోభాల, చారిత్రక ఘట్టాల సమాహారం. 1940 నుంచి 47 వరకు కల్లోలమే. క్విట్ ఇండియా, 1946 నాటి ముస్లింలీగ్ ప్రత్యక్ష

B.L Tuff Glass

- Toughened Glass
- Laminated Glass
- Insulating Glass

bltuffglass@gmail.com
www.bltuffglass.co

264/A/1, A.P.I.I.C Industrial Park, Kondapalli,
Vijayawada, Dist - Krishna, A.P., India. Pin - 521228.
Customer Care : + 91 9100 95 9991

చర్య, దేశ విభజన, లక్షల మరణాలు, కాందిశీకులు ఆయన హయాంలోనే సంఘం చూసింది. భారత్‌లో విలీనం కోసం కశ్మీర్ రాజును ఒప్పించడంలో గురూజీ సఫలమయ్యారు. అయినా గాంధీజీ హత్య నిందను మోయవలసి వచ్చింది. 1965లో గోరక్షణోద్యమం, చైనా దురాక్రమణ కుట్రల గురించి కేంద్రాన్ని హెచ్చరించడం కూడా అప్పుడు జరిగాయి. ఏబీవీపీ, భారతీయ జనసంఘ్, వనవాసి కల్యాణాశ్రమం, బీఎంఎస్, విద్యాభారతి ఇవన్నీ ఆ ద్రష్ట సృష్టేనని గుర్తు చేశారు సుదర్శన్‌జీ. గంగామాత, భారతమాత యాత్రలు, అత్యవసర పరిస్థితిపై పోరాటం దేవరస్ హయాంలో జరిగాయి. తరువాత రామరథ యాత్రలు ఆరంభమైనాయి. రజ్జుభయ్యా కాలంలో కార్గిల్ యుద్ధం జరిగింది. ఇస్లామిక్ ఫండమెంటలిజం ఇప్పుడే ఎక్కువైంది. అయినా దేశంలోని 6 లక్షల 35 వేల గ్రామాలకు గాను 4 లక్షల 5 వేల గ్రామాలకు సంఘ సందేశం వెళ్లిందని సుదర్శన్‌జీ సందేశంలో గుర్తు చేశారు. ధర్మానికీ, దేశానికీ చేసిన సేవ ఇదంతా.

డాక్టర్ మోహన్‌జీ

దేశంలో బీజేపీ ఒక బలీయమైన రాజకీయ, సాంస్కృతికశక్తిగా ఆవిర్భవించిన కాలంలో ఆర్ఎస్ఎస్‌ను నడిపిస్తున్నవారు డాక్టర్ మోహన్ భాగవత్. ప్రపంచం మొత్తాన్ని పెను విపత్తులోకి నెట్టి, ఎంతమంది స్వచ్ఛందసేవకులు ఉన్నా చాలనంత పని కల్పించిన కరోనా కాలంలో కూడా ఆయనే సర్‌సంఘచాలక్. భారత్ ఆజాదీ కా అమృత్‌సోవాల వేళ ఆయన హిందూ మహాసంస్థకు నాయకత్వం వహిస్తున్నారు. నూరో సంవత్సరంలోకి ఆయనే తీసుకువెళతారు. ఏ సందేశంలో అయినా డాక్టర్ మోహన్ భాగవత్ చరిత్రలోని ప్రముఖ ఘట్టాలను, వాటికి సంబంధించి వర్తమానం గుర్తు చేసుకునే సందర్భాలను ప్రస్తావిస్తారు. అక్టోబర్ 2018లో ఆయన ఇచ్చిన విజయదశమి సందేశం యథాప్రకారం జాగృతి దీపావళి సంచికలో (5.10.2018) వెలువడింది. అందులోను ఈ సంప్రదాయాన్నే ఆయన కొనసాగించారు. గురునానక్ 550వ ప్రకాశ్‌పర్వ్, గాంధీజీ 150వ జయంతుల గురించి ఆయన గుర్తు చేశారు. 71 ఏళ్లలో ఎంతో సాధించాం, ఇంకా సాధించవలసి ఉన్నదనే వాస్తవాన్ని చెప్పారు కూడా. దేశం సాధించవలసిన దానికి ముందడుగు వేయడానికి మన చరిత్ర మనను నడిపిస్తుందని, ప్రేరణ ఇస్తుందని ఆయన మనసా వాచా నమ్ముతారు. మన చరిత్ర మనను నిరాశ నుంచి విముక్తం చేస్తుందని అంటారాయన. కానీ అభివృద్ధి దృశ్యమానం కావాలంటే జాతీయ అంతర్జాతీయ శాంతిభద్రతలు అత్యవసరమన్న వాస్తవికత దృక్పథాన్ని ఆయన మన

ఏ సందేశంలో అయినా డాక్టర్ మోహన్ భాగవత్ చరిత్రలోని ప్రముఖ ఘట్టాలను, వాటికి సంబంధించి వర్తమానం గుర్తు చేసుకునే సందర్భాలను ప్రస్తావిస్తారు. అక్టోబర్ 2018లో ఆయన ఇచ్చిన విజయదశమి సందేశం యథాప్రకారం జాగృతి దీపావళి సంచికలో (5.10.2018) వెలువడింది. అందులోను ఈ సంప్రదాయాన్నే ఆయన కొనసాగించారు.



Estd:2002

Ph : 9246915909, 9440862825, 9133676706, 9704227080

R.K. GROUP OF COLLEGES

RAMAKRISHNA

(Affilited to TU)

KAMAREDDY - TELANGANA

PG COURSES

M.Sc Physical Science	- Mathematics, Physics, Statistics, Computer Science, Data Science
M.Sc Life Science	- Botany, Zoology, Chemistry, Nutrition, Food Sci. & Technology, Bio Technology, Micro Biology
M.com	- Master of Commerce (General)
M.S.W.	- Master of Social Work
M.A.	- Psychology, History, Economics, Political Science, Telugu, English
M.H.R.M.	- Master of Human Resource Management (Equivalent to MBA HR)

అత్యంత ప్రాముఖ్యత కలిగిన, అద్భుత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిగిన P.G. కోర్సులు ఇప్పుడు కామారెడ్డిలోని మన R.K. RAMAKRISHNA GROUP OF COLLEGES


R.K. DEGREE & P.G. COLLEGE
Nizamsagar Road, Kamareddy.
Cell: 9133676706, 9133620674, 9704227080

SRK DEGREE & P.G. COLLEGE
SRK Commerce & Science College
Cell: 9440862825, 9505062628, 9014154490

VRK DEGREE & P.G. COLLEGE
PRAGNA Bhavan, R.K College Road, Kamareddy
Cell: 9133676706, 9704227080, 9948639152

ముందు ఉంచుతారు. అలాగే అభివృద్ధి ఫలాలు కొందరికే పరిమితం కాకూడదన్న మానవతా దృక్పథం కూడా ఉండాలి. బలహీనవర్గాల ఉద్ధరణ కోసం సానుభూతితో పాటు గౌరవంతో కూడిన స్పందనను అటు ప్రభుత్వం నుంచి ఇటు సమాజం నుంచి కూడా ఉండాలన్నారాయన. భారత్‌ను విచ్ఛిన్నం చేయదలచిన ముఠాలు, రెచ్చగొట్టే ప్రసంగాలతో సామరస్యాన్ని రెచ్చగొట్టే శక్తులు పెరగడం ఆందోళన కల్గిస్తుందన్నారు. అలాగే నక్సల్ సమస్య కూడా సమాజాన్ని సంక్షోభం వైపు నెడుతున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

సంఘం 90వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న 2014 విజయదశమి సందేశం మరిన్ని కీలక అంశాలను దేశం దృష్టికి తీసుకువచ్చింది 'జాగృతి' (20.10.2014). ఈ సందేశంలో కూడా డాక్టర్ భాగవత్, రాజమహేంద్రవరం రాజధానిగా పాలించిన చాళుక్య చక్రవర్తి విజయం సాధించి వేయేళ్లు అయిన సందర్భాన్ని గుర్తు చేశారు. అలాగే మంగళయాన్ ఉపగ్రహ ప్రయోగం, దక్షిణ కొరియాలో జరిగిన ఆసియాడ్‌లో మన క్రీడాకారులు సాధించిన విజయాలను కూడా ప్రస్తావించారు. మరొక ముఖ్య ఘట్టాన్ని కూడా ఆయన గుర్తు చేశారు. అదే– దీనదయాళ్ ఉపాధ్యాయ ఏకాత్మ మానవతా దర్శనాన్ని ఆవిష్కరించి 50 ఏళ్లయింది. వైవిధ్యం ఎంత గొప్పదో చెప్పారు మోహన్‌జీ. నిజంగా ఇదొక గొప్ప ఆవిష్కరణ. 'ప్రపంచంలో అనేక సిద్ధాంతాలు పనిచేస్తున్నాయి. అనేక మత విశ్వాసాలు కూడా ఉన్నాయి. వాటన్నింటి మధ్య మౌధ్యంగా వ్యవహరించకుండా అహింసాయుత


డా. మోహన్ భాగవత్

మార్గంలో రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తూ మధ్యే మార్గంలో ప్రయాణం చేయాలి. తద్వారా ప్రపంచంలోని ప్రజలందరు మానవతా విలువలతో సుఖశాంతులతో సుందర జీవనం గడపటానికి మార్గం మనకు బోధపడుతుంది' అన్నారాయన. ఆ సంవత్సరమే కేంద్రంలో వచ్చిన బీజేపీ ప్రభుత్వాన్ని ఆయన సకారాత్మక పరిణామంగా వ్యాఖ్యానించారు.

నాలుగైదు వందల ఏళ్ల పోరుకు పరాకాష్ట వంటి అయోధ్యపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన సమయంలో ఆర్ఎస్ఎస్ సర్‌సంఘచాలక్‌గా డాక్టర్ మోహన్‌జీ బాధ్యతలు నిర్వర్తించడం చరిత్రాత్మకం. ఆలయ నిర్మాణానికి జరిగిన భూమి పూజలో ఆయన భాగస్వామి కావడం మరొక గొప్ప పరిణామం. ఈ విజయం కోసం హిందూ సమాజం ఎంత శ్రమించిందో ఆయన అక్కడ ఇచ్చిన ఉపన్యాసంలోనే వివరించారు. ఈ విజయం కోసం 20 లేదా 30 ఏళ్లు శ్రమించ వలసి ఉంటుందని బాలాసాహెబ్‌జీ అన్నారని డాక్టర్ భాగవత్ గుర్తు చేసుకున్నారు. 'ప్రతి మనసులోను ఓ రామమందిరం' ఆయన ఉపన్యాసాన్ని 'జాగృతి' (10.8.2020) ప్రచురించింది. ఈ ఉద్యమంతో మమేకమైనవారు, ఆ క్రమంలో ప్రాణాలు కోల్పోయినవారు అందరినీ అక్కడ ఆయన స్మరించడం అపురూపం. ప్రాణాలర్పించిన వారంతా ఇక్కడే సూక్ష్మరూపంలోనే ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు. రథయాత్ర నిర్వహించిన ఎల్‌కె అడ్వాని టీవీలో చూస్తూ ఉండి ఉండవచ్చునని గుర్తు చేసుకున్నారు. వీటిమాట ఎలా ఉన్నా, 'భారత్‌ను స్వావలంబన దేశంగా తయారు చేయడానికి కావలసిన ఆత్మ విశ్వాసం, ఆత్మ జ్ఞానం సగుణ సాకారంగా ప్రతిష్టితమయ్యే శుభారంభం ఈనాడు జరుగుతున్నది' అని ఆయన పలికారు. ఇంతకీ రాముడిని ఎందుకు ఇంతగా ఆరాధిస్తాం? పురుషార్థాలు సాధించడానికి. మనం ఏ ధర్మానికైతే శ్రీరాముడిని మూర్తిగా భావిస్తున్నామో అదే అందరినీ కలుపుతుందని కూడా ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్ చిరకాల సంకల్పం కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కట్టబెడుతున్న ఆర్టికల్ 370 రద్దు కూడా డాక్టర్ మోహన్ హయాంలోనే జరగడం మరొక పెద్ద పరిణామం.

భారతీయతలో భాగమైన ఒక ఆలోచనా ప్రవంతిని భారతీయుల మనసులలో ప్రవేశపెట్టే పనిని ఆర్ఎస్ఎస్ ఎంతో దిగ్విజయంగా చేయ గలుగుతున్నది. దానికే 'స్వ'యంపాలన అని పేరు పెట్టుకున్నారు. భారతదేశంలో వచ్చిన, వస్తున్న సాంస్కృతిక పునరుజ్జీవనం ఆర్ఎస్ఎస్ లక్ష్యాలలో ఒకటి. అది అప్రతిహతంగా సాగవలసిన అవసరం ఉంది. అయినా దేశ పునర్నిర్మాణం, సాంస్కృతిక పునరుజ్జీవన కృషి నిరంతరం సాగవలసినవే. దాదాపు ఎనిమిది వందల ఏళ్ల పరాయి పాలన అలాంటి దుస్థితి తెచ్చింది. దేశంలో త్రివర్ణ పతాకం ఎగుర వేయడం, సరస్వతీ వందనం చేయడం, జైహింద్ అని నిర్భయంగా పలకడం, నేను హిందువును అని సగర్వంగా చెప్పుకోగలగడం ఇవన్నీ ఈ దేశంలో ప్రస్తుత వాతావరణంలో సాధ్యమైనాయంటే అది ఆర్ఎస్ఎస్ కృషి. విద్య, వైద్య, వనవాసి, కార్మిక, మహిళా సమస్యలన్నింటి మీద ఈనాడు ఆర్ఎస్ఎస్ స్పందించగలదు. ఇంతటి నిర్మాణాత్మక ఉద్యమం నిర్వహిస్తున్న ఆ మహాసంస్థను తమ తపస్సుతో సజీవంగా ఉంచుతున్నవారు సర్ సంఘచాలక్‌లు.



సమాజసేవలో ఆర్ఎస్ఎస్ 60 సంవత్సరాలు

సంఘం స్థాపించి 60 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వెలువరించిన ప్రత్యేక సంచిక. 'సంఘం గురించి ఒకప్పుడు ఏమీ పట్టించుకోని సమాజం ఇప్పుడు ఆలోచిస్తున్నది' అన్నారు సంపాదకులు వడ్లమూడి రామమోహనరావు. ఆ ఆలోచనను మరింత విస్తరింప చేయడానికి ఈ ప్రత్యేక సంచిక తీసుకువచ్చారని అనుకోవచ్చు. సంపాదకీయం (సమాజాన్ని శక్తితో నింపండి) మొదలు, ఆంధ్రలో సంఘ కార్యానికి శ్రీకారం, హిందూత్వానికి సవాళ్లు భవిష్యత్ సంకేతాలు (హెచ్‌వీ శేషాద్రి), దేశ రక్షణలో ముందడుగు (శ్యాంప్రకాశ్), దేశ విభజన సమయంలో సంఘం (స్వాతి), నిరాడంబమూర్తి దీనదయాళ్‌జీ, ఆంధ్రలో ఆర్ఎస్ఎస్ ఎదుర్కొన్న రెండు నిషేధాలు, హిందూ సమాజ వైభవమే ఈ దేశ వైభవము (డాక్టర్‌జీ అభిప్రాయాలు) భయ్యాజీ దాణీ, బాబా సాహెబ్ ఆప్టే వంటి వ్యాసాలు ఇందులో ప్రచురించారు.

(విజయదశమి ప్రత్యేకం – 21.10.1985)

గమ్యం చేరే మార్గాలెన్నో ఉంటాయి... సరైన మార్గనిర్దేశం చేయగలిగే విద్యా సంస్థ
"AKVK" ఒక్కటే.

ఆంధ్రకేసరి విద్యాకేంద్రం

జూనియర్, డిగ్రీ & పి.జీ. కళాశాల

(విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్, న్యూఢిల్లీకి అనుబంధము)

ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, అంజయ్య రోడ్, ఒంగోలు. www.akvk.in

ఫోన్ : 08592-233077, 221349, సెల్ : 833104 1187, 833104 1188



... Enter to Learn - Leave to Serve ...

మా ప్రత్యేకతలు

- కళాశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్ గార్ల నిరంతర పర్యవేక్షణలో క్లాసులు, స్టడీ అవర్ నిర్వహణ మరియు ఆన్‌లైన్ క్లాసుల నిర్వహణ.
- నేటి విద్యార్థికి ప్రత్యేకించి అవసరమైన స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్, కంప్యూటర్ బేసిక్స్ తో పాటుగా పోటీ పరీక్షలకు అవసరమైన అర్థమేటిక్, రీజనింగ్ లపై శిక్షణ ఇవ్వబడును.
- విద్య కోసమే కాక తగిన ఉపాధి కోసం కూడా ప్రత్యేకమైన శ్రద్ధతో బోధనను అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్న సంస్థ " ఆంధ్రకేసరి విద్యాకేంద్రం "



బస్సు సౌకర్యం కలదు

హాస్టల్ వసతి కలదు

ఎగ్జిక్యూటివ్ కమిటీ			బనరల్ బాడీ మెంబర్లు	
ప్రెసిడెంట్	:	శ్రీ మండవ నాగేశ్వరరావు	డా॥ కె. నర్సింగ రావు	శ్రీ యస్. సాంబశివ రావు
వైస్ ప్రెసిడెంట్	:	శ్రీ సి.వి. రామకృష్ణారావు	శ్రీ కె. శ్రీరామ శర్మ	శ్రీ పి.వి. రంగనాథం
సెక్రటరీ	:	శ్రీ పి. చెంచు రామయ్య	శ్రీ బి.వి. సుబ్బారావు	శ్రీ టి. హరిప్రసాద్ రావు
జాయింట్ సెక్రటరీ	:	సిఎ తిరువాయు కుమార్	శ్రీ ఎ. నాగేశ్వర రావు	శ్రీ యల్. శివప్రసాద్
ట్రెజరర్	:	శ్రీ పి. ఈశ్వరయ్య	శ్రీ కె. వెంకటేశ్వర రెడ్డి	శ్రీ ఎస్. గోపాల్ రావు
సభ్యులు	:	డా॥ ఎల్. సునీల్ కుమార్ రెడ్డి	శ్రీ డి. తిరుమలయ్య	శ్రీ జ. సుబ్బారావు
		డా॥ ఎ. అమృతవల్లీ దేవి	శ్రీ కె. దశపతిరావు	శ్రీ యం. చంద్రశేఖర్
		సిఎ కొందూరు రాజేష్	శ్రీ బాలు సుబ్బారావు	శ్రీమతి జి.యల్. సుధారాణి
		శ్రీ జ. మహేష్	శ్రీ ఎన్.కె. సూర్యనారాయణ	శ్రీమతి సి.హెచ్. హేమజందు

K. Venkateswara Reddy, M.Sc., Principal
P. Chenchu Ramaiah Secretary & Correspondent
Mandava Nageswara Rao President



తాకట్టులో భారత పసిడి స్వార్థ రాజకీయాల దాడి

- చంద్రశేఖర్‌కు అవకాశవాద మద్దతు
- టన్నులకొద్దీ బంగారం తాకట్టు
- యాదృచ్ఛిక ప్రధాని పీవీ
- కొత్త ఆర్థిక విధానం సంపన్నులకు వరం

అక్టోబర్ 31, 1984 – మే 21,1991 మధ్య భారత రాజకీయ, సామాజిక రంగాలు ఒక కల్లోలాన్ని మరిపిస్తాయి. ప్రధాని పదవిలో ఉన్న ఇందిర, మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్యల మధ్య కాలమది. ఇందిర మరణం తరువాత సానుభూతి పవనాలతో లోక్‌సభలో 402కు పైగా స్థానాలతో పిన్న వయసులోనే రాజీవ్ ప్రధానమంత్రి పదవి చేపట్టారు. బోఫోర్సు కుంభకోణం, షాబానో కేసు, అయోధ్య ఉద్యమం వంటి పరిణామాలతో కాంగ్రెస్ కునారిల్లిపోయింది. అనంతరం నేషనల్ ఫ్రంట్ కూటమి నేతగా విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రధాని అయ్యారు. దేశ ఆర్థిక వ్యవహారాలపై, అంతర్గత వ్యవహారాలపై దృష్టి పెట్టడం కంటే, బుజ్జగింపుతో పదవిలో కొనసాగుదామని కోరుకున్నారాయన. దేవీలాల్‌తో వైరుధ్యాలు, మండల్ కమిషన్, అయోధ్య ఉద్యమం నేపథ్యంలోనే బీజేపీ మద్దతు ఉపసంహరించుకోవడంతో వీపీ సింగ్ ప్రభుత్వం కుప్పకూలింది. ఫ్రంట్ నేతగా వీపీ సింగ్‌ను ఎన్నుకున్న నాడే అసమ్మతి ప్రదర్శించిన చంద్రశేఖర్.. కాంగ్రెస్ మద్దతుతో అధికారంలోకి వచ్చారు. విదేశీ మారకద్రవ్య నిల్వలు కరిగిపోయిన క్రమంలో బంగారాన్ని భౌతికంగా విదేశాలకు తరలించవలసిన దౌర్భాగ్య పరిస్థితి ఈయన హయాంలో ఎదురైంది.

అసలు ప్రపంచమే కల్లోల సాగరంలా ఉంది. 1989 నాటికి కమ్యూనిస్టు రాజ్యాలన్నీ పేక మేడల్లా కుప్పకూలటం ప్రారంభమైంది. సోవియట్ రష్యా పతనానికి సిద్ధంగా ఉన్న సంకేతాలు కనిపించాయి. అమెరికా ఏకైక అగ్రరాజ్యమై ప్రపంచం ఏకధ్రువం వైపు కదిలే ప్రక్రియ మొదలయింది. మారుతున్న అంతర్జాతీయ సమతుల్యతలను అర్థం చేసుకుని భారతీయ ఆర్థిక వ్యవస్థను, సమాజాన్ని సిద్ధం చేయాలన్న దృష్టి నాటి పాలకులకు లేకపోవడం దురదృష్టకరం. విదేశీ మారక ద్రవ్యంపై కానీ, తాము తెచ్చిన రుణాలపై కట్టవలసిన వడ్డీల విషయం నాయకులు పట్టించుకోకుండా, ప్రజలు ఆ విషయాన్ని పసిగట్టకుండా ఉండేందుకు అనేక సామాజిక, రాజకీయ విన్యాసాలు చేయడం కొంపముంచే పరిస్థితిని తెచ్చింది. ఈ పరిణామాలన్నింటినీ జాగృతి నిశితంగా గమనించి, నమోదు చేయడమే కాదు, వాటిని ప్రశ్నించింది కూడా. దేశంలో బంగారాన్ని కుదువపెట్టడం నుంచి నూతన ఆర్థిక సంస్కరణలకు పి.వి. నరసింహారావు తెరలేపిన తీరును, వాటిలోని మంచిని, చెడును జాగృతి సమీక్షించింది. నేడు ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద నాలుగవ ఆర్థికవ్యవస్థగా ఉంటూనే, మూడవ పెద్ద వ్యవస్థగా అవతరించే దిశగా అంగలు వేస్తున్న నేపథ్యంలో గతంలో జరిగిన తప్పిదాలను, వాటిని సరిదిద్దుకునేందుకు చేసిన ప్రయత్నాలను ఒకసారి గుర్తు చేసుకోవడమే ఈ వ్యాసం ప్రయత్నం.

వీపీ సింగ్ ప్రభుత్వం కూలిపోయి, కాంగ్రెస్ మద్దతుతో చంద్రశేఖర్ ప్రభుత్వం ఏర్పడిన సమయంలో డిసెంబర్ 3, 1990న జాగృతి 'ఎంత కాలమీ ప్రభుత్వం?' పేరుతో రాసిన సంపాదకీయంలో పలు అంశాలను లేవనెత్తింది. ముఖ్యంగా, కేవలం అరవైమంది సభ్యులతో అధికారంలో కొనసాగడం ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధం కాదా? అంటూ ప్రశ్నించడమే కాదు, దేశంలో వాతావరణం తనకు అనుకూలంగా ఉందని భావించగానే కాంగ్రెస్ ఈ మద్దతును ఉపసంహరించుకుని, ఎన్నికలను కోరుకుంటుందని అప్పుడే విశ్లేషించింది. ఈ క్రమంలోనే చంద్రశేఖర్ ఔన్నత్యాన్ని గురించి ప్రచారం చేసే ప్రయత్నాన్ని తోసిపుచ్చుతూ, అంతకుముందే వచ్చిన వీపీ సింగ్‌ను కూడా ఇలాగే ప్రశంసించారంటూ గుర్తుచేసింది. అలాగే, బోఫోర్స్ కుంభకోణం గురించి అడిగినప్పుడు అది ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ చూసుకోవలసిన పని అంటూ చంద్రశేఖర్ వ్యాఖ్యానించడాన్ని జాగృతి తన సంపాదకీయంలో ప్రస్తావించింది. వీటన్నింటి నేపథ్యంలో అసలు ఈ ప్రభుత్వం ఏమైనా చేయగలదా? చేయడానికి ప్రయత్నిస్తే బతికి బట్టగలదా? అని ప్రశ్నించింది.

మధ్యంతర ఎన్నికలకు భయపడి రాజీవ్ గాంధీ.. చంద్రశేఖర్ ప్రభుత్వానికి మద్దతునిచ్చినప్పటికీ, అసంతృప్తితో రగిలిపోవడాన్ని గురించి వివరిస్తూ జనవరి 7,1991 సంచికలో 'ఇక రాజీవ్‌కి గడ్డు రోజులు!' అన్న శీర్షికన జాగృతి వ్యాసం ప్రచురించింది. చంద్రశేఖర్‌కు ప్రజాబలం లేకపోయినా, రాజకీయ అనుభవంలో రాజీవ్‌గాంధీ, వీపీ సింగ్‌ల కన్నా ఎన్నో రెట్లు ముందున్న విషయాన్ని గురించి వివరించింది. అలాగే, మధ్యంతర ఎన్నికలకు వెళితే గెలుస్తామన్న నమ్మకంలేని కాంగ్రెస్ ఎంపీలు కూడా కొందరు చంద్రశేఖర్ ప్రభుత్వంలో చేరి మంత్రి పదవులు తీసుకోవాలన్న ప్రతిపాదన రాజీవ్‌కు ఎందుకు రుచించలేదో విశ్లేషించింది. తాను ప్రధాని కాకుండా కాంగ్రెస్ మంత్రివర్గంలో చేరితే చంద్రశేఖర్ ప్రాబల్యం పెరిగి, తన ప్రాబల్యం తగ్గిపోగలదని రాజీవ్‌గాంధీ భయపడ్డారని వ్యాఖ్యానించింది. పైగా చంద్రశేఖర్ జనతాదళ్ (ఎస్)ను కాంగ్రెస్‌లో విలీనంచేసి, తన నాయకత్వానికి ఎసరు పెట్టవచ్చని రాజీవ్ ఆందోళన చెందు తున్నారని చెప్పింది. అంతేకాదు, ఈ సమయంలో రాజీవ్

గాంధీ ఎదుర్కొన్న వింత సందిగ్ధతను గురించి వ్యాస రచయిత ప్రవీణ్ ఇలా పేర్కొన్నారు– 'చంద్రశేఖర్ ఎంతకాలం అధికారంలో కొనసాగితే అంతగా కాంగ్రెస్ పార్టీలో రాజీవ్ ప్రాబల్యం తగ్గుతుందని, అయితే చంద్రశేఖర్‌ను దించి ఎన్నికలను ఎదుర్కొనే ధైర్యం ఆయనకు లేదని, అందుకే రాజీవ్‌కు ఇకపై గడ్డు రోజులే!' అని పేర్కొన్నారు. నాటి పరిస్థితికి ఈ విశ్లేషణ అద్దం పట్టిందనే చెప్పాలి.

ఇక మూడు నెలల కాలంలో ప్రధానమంత్రిగా తీసుకున్న అవివేకపు నిర్ణయాలకు దేశం ఎంత భారీ మూల్యాన్ని చెల్లించవలసి ఉంటుందో 17.6.1991 నాటి జాగృతి విశ్లేషించింది. 'ఆపదలు సృష్టిస్తున్న ఆపద్ధర్మ ప్రభుత్వం' అంటూ ప్రచురించిన ఆ సుదీర్ఘవ్యాసంలో పలు కీలక విధానపరమైన అంశాలపై చంద్రశేఖర్ తీసుకుంటున్న తొందర పాటు నిర్ణయాలు గర్హనీయం అంటూ వ్యాసకర్త రాంమాధవ్ వ్యాఖ్యానించారు. సభా కార్యక్రమాలు నిర్వహించడానికి 1/10 వంతు సభ్యులు కూడా లేని మైనారిటీ వారిదని, 542 మంది సభ్యులు ఉండే లోక్‌సభలో 64 మంది మాత్రమే సభ్యులు గల ఒక పార్టీ ప్రభుత్వాన్ని నడిపించడమనేది ప్రజాస్వామ్యానికే ఒక కళంకం వంటిదనే విషయాన్ని ఎత్తిచూపారు. వాస్తవానికి ఆపద్ధర్మ ప్రధానిగా కేవలం ప్రభుత్వ వ్యవహారాలు స్తంభించిపోకుండా సాగేట్లు చూడడం మాత్రమే చంద్రశేఖర్ పని అని, వివిధ జాతీయ ప్రాధాన్యం గల అంశాలకు సంబంధించి విధాన నిర్ణయాలు చేసేందుకు ఆయనకు నైతిక హక్కులేదని వ్యాఖ్యానించారు. అంతేకాదు, పంజాబ్ ఎన్నికలలో మాన్‌తో ఒప్పందాలు, కుదిరిన బేరాల గురించి కూడా ఈ వ్యాసం బయటపెట్టింది. అలాగే, పంజాబ్‌లోని తీవ్రవాద వర్గాలలో వచ్చిన విబేధాలు, వారు చేసిన దాడులు, హత్యల గురించి రచయిత ఎత్తిచూపారు.

'చంద్ర–రాజీవ్ మధ్య అగాధం' శీర్షికతో 28.01.1991న ప్రచురించిన వ్యాసంలో మాస్టర్ ఫిరాయింపుదారుడు చంద్రశేఖర్‌కు రాజీవ్‌గాంధీ మద్దతు ఇచ్చి మూడు నెలలు కూడా అవకుండానే బెడిసికొట్టడం ఆరంభమైందని, వీరి మధ్య అగాధం నానాటికీ పెరిగిపోతున్న విషయాన్ని వివరించింది. ఇంతబలం ఉండీ అటు ప్రతిపక్షం ఇటు అధికార పక్షం కాకుండా నిస్తేజంగా ఉండడం ఎందుకనే అసహనం చాలామంది కాంగ్రెస్ నాయకులలో ప్రారంభమైందని, ఇంకొందరు ఎంపీల మద్దతును సమకూర్చుకుని తామే ఎందుకు ప్రభుత్వం ఏర్పాటు చేయకూడదని పలువురు కాంగ్రెస్ నాయకులు ఆలోచిస్తున్నారని నాటి పరిస్థితిని ఆ వ్యాసం చక్కగా



వివరించింది. పార్టీ ఫిరాయింపు చట్టం కింద లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోయిన జనతాదళ్ (ఎస్) సభ్యులను, మంత్రులైన ఐదుగురిని రాజీనామా చేయాలంటూ ప్రతిపక్షాలతో పాటు కాంగ్రెస్ కూడా కోరిందని, ఇందుకు ప్రతిగా వారు ఆరు నెలల వరకు కొనసాగవచ్చని, కొనసాగుతారని చంద్రశేఖర్ ప్రకటించడం కాంగ్రెస్ నాయకులకు ఆగ్రహాన్ని కలిగించిన వైనాన్ని అభివర్ణించింది. ఎన్నికలకు భయపడి చంద్రశేఖర్‌ను కొనసాగనిస్తే, కాంగ్రెస్ పార్టీ ఇంకా ఎక్కువ నష్టపోవలసి వస్తుందని చాలా మంది కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారంటూ వ్యాసకర్త పేర్కొన్నారు. ఇన్ని విమర్శలను, ఒత్తిడులను ఎదుర్కొంటున్న చంద్రశేఖర్ ప్రభుత్వానికి చివరి రోజులు వచ్చిన విషయాన్ని జాగృతి 25. 02. 1991 నాటి సంచికలో 'రాజీవ్‌పై చంద్ర రామాస్త్రం' అన్న శీర్షికతో సవివరంగా ప్రచురించింది. చంద్రశేఖర్‌కు మద్దతు ఉపసంహరించుకునేందుకు రాజీవ్ కారణాలను వెతుకుతున్నారంటూ పేర్కొంది. మధ్యంతర ఎన్నికలను ఎదుర్కోవడానికి ధైర్యం చాలక వాటిని దాటవేసి అధికారాన్ని హస్తగతం చేసుకోవాలని చూస్తున్న రాజీవ్ ప్రయత్నాలను వమ్ము చేయాలని చంద్రశేఖర్ ప్రయత్నించడాన్ని, రాజీవ్ తన మద్దతు ఉపసంహరించుకోక ముందే లోక్‌సభ రద్దుకై రాష్ట్రపతికి సిఫార్సు చేసి మధ్యంతర ఎన్నికలు ప్రకటింప చేయాలని చంద్రశేఖర్ నిర్ణయించుకున్నట్టు తెలుస్తోందని కూడా జాగృతి విశ్లేషించింది. ఒకవేళ అదే జరిగితే తాను ఆ పని చేయక తప్పదని రాష్ట్రపతి రాజీవ్‌కు స్పష్టం చేసినట్లు కూడా పేర్కొంది.

చంద్రశేఖర్ ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఎన్నికలకు వెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ సన్నాహాలు, ప్రచారం ప్రారంభించినప్పుడు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని ఎల్‌టీటీఈ ఉగ్రవాదులు దారుణంగా హత్య చేయడం, మళ్లీ సానుభూతి పవనాలు వీచి ఎలాగోల కాంగ్రెస్ అధికారంలోకి రావడం జరిగిపోయాయి. ఆ సమయంలో రాహుల్‌గాంధీ చిన్నవాడు కావడంతో ప్రధానిగా ఎవరు ఉండాలనే విషయంపై సందిగ్ధత ఏర్పడింది. నెహ్రూ– గాంధీ కుటుంబాన్ని తప్ప ఆ పదవిలో చూడలేని కాంగ్రెస్ భజనపరులు రాజీవ్ సతీమణి సోనియాను ఆ స్థానంలో కూర్చోపెట్టాలని భావించినా ఆమె జాతీయత వంటి కారణాల రీత్యా అది కుదరలేదు. దాంతో వివాదాలకు దూరంగా ఉండే స్వాతంత్ర్య సమరయోధుడు, పార్టీలో సీనియర్ నాయకుడు అయిన పీవీ నరసింహారావుకు ప్రధాని బాధ్యతలు అప్పగించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ విషయాలను 24 జూన్, 1991 సంచికలో జాగృతి ప్రస్తావించింది. 'నూతన ప్రధాని పివి నరసింహా రావు' అన్న శీర్షికతో ఆయన రాజకీయ జీవిత పయనంపై వ్యాసాన్ని ప్రచురించింది. పీవీకి ప్రధాని బాధ్యత ఆయన యోగ్యతలను బట్టి కంటే పార్టీలో ఆ పదవి కోసం జరుగుతున్న అంతర్యుద్ధాన్ని నివారించేందుకు జరిగిందని తెలుస్తోందంటూ వ్యాఖ్యానించింది. దేశంలో ప్రస్తుతం ఉన్న సంక్షోభంలో ప్రభుత్వం కొన్ని కఠిన చర్యలు తీసుకోవలసి ఉంటుందన్న విషయాన్ని కూడా ఆ



డా॥ బి. సారంగపాణి
రిటైర్డ్ లెక్చరర్



వ్యాసం పట్టి చూపింది. ఏది ఏమైనా నూతన ప్రధానిగా ఎన్నికైన పీవీ నరసింహారావు దేశ సమస్యల పరిష్కారానికి దృఢచిత్తంతో కృషి చేస్తారని ఆశిద్దాం అని ఆ వ్యాసకర్త పేర్కొన్నారు. ఇక పీవీ నరసింహారావు ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక మంత్రిగా నియమించుకున్నారు. దేశాన్ని ఆర్థిక సంక్షోభం లోంచి బయట పడేసేందుకు వీరిద్దరి నేతృత్వంలోనే నూతన ఆర్థిక విధానాలకు విత్తనాలు పడ్డాయి. సాధారణ ప్రజానీకాన్ని ప్రభావితం చేసే అన్ని విషయాల పట్ల సునిశిత దృష్టితో వ్యవహరించే జాగృతి. 1.7.1991 సంచికలో 'ఆర్థిక సంక్షోభంలో భారతదేశం' శీర్షికతో నాటి ఆర్థిక పరిస్థితులను సమీక్షించింది. 'ఏడు పంచవర్ష ప్రణాళికలను పరికించాం. పారిశ్రామిక ఉత్పత్తులు, ఆహారోత్పత్తులు గత పది సంవత్సరాలలో రెట్టింపు అయ్యాయి. అంతరిక్ష రంగంలో ప్రగతి చెందిన దేశాలతో ధీటుగా నిలబడ్డ భారత్.. సామాన్య భారతీయుడి బ్రతుకు మాత్రం భారంగానే మిగిలి పోయింది. స్వాతంత్ర్యం లభిస్తే సౌభాగ్యం లభిస్తుందన్న కలలు కల్లలుగానే మిగిలిపోయాయి' అంటూ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపింది. 1980-81లో కేవలం

దేశంలో ప్రస్తుతం ఉన్న సంక్షోభంలో ప్రభుత్వం కొన్ని కఠిన చర్యలు తీసుకోవలసి ఉంటుందన్న విషయాన్ని కూడా ఆ వ్యాసం పట్టి చూపింది. ఏది ఏమైనా నూతన ప్రధానిగా ఎన్నికైన పీవీ నరసింహారావు దేశ సమస్యల పరిష్కారానికి దృఢచిత్తంతో కృషి చేస్తారని ఆశిద్దాం అని ఆ వ్యాసకర్త పేర్కొన్నారు.

రూ.1,715 కోట్లుగా ఉన్న ఆర్థిక లోటు 1991 జనవరి నాటికి విదేశీ మారక ద్రవ్య విలువలు రూ.2 వేల కోట్లకు పడిపోయి, ఆ ఏడాదిలో రూ. 10,664 కోట్లు నష్టపోయిన విషయాన్ని పట్టి చూపుతూ, దీనిని పూడ్చుకోకపోతే దేశ రుణ సామర్థ్యం దెబ్బ తింటుందని హెచ్చరించింది. చంద్రశేఖర్ ప్రభుత్వం 20 టన్నుల బంగారాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా స్విట్జర్లాండులో అమ్మకానికి పెట్టి 20 కోట్ల డాలర్ల విదేశీ మారకద్రవ్యాన్ని సంపాదించిన విషయాన్ని గుర్తుచేసింది. అయినా మన సమస్యలలో అది ఎన్నో వంతు అని ప్రశ్నించింది. ఈ సమస్యలు కేవలం నిర్వహణ లోపాలవల్ల సంభవించినవి కావని, విధాన రూపకల్పనలో రూపుదిద్దు కున్నాయంటూ విశ్లేషించింది. కనుక భారతీయ ఆర్థిక వ్యవస్థను ప్రక్షాళనం చేయడం అత్యవసర మంటూ సూచించింది. ఈ పరిస్థితుల్లో కేవలం నివారణో పాయలు వెతికితే లాభం లేదని, అవినీతిమయం, వ్యయభరితం, ఉత్పత్తి శూన్యం అయిన అప్పటి ఆర్థికవ్యవస్థను సంపూర్ణంగా మార్పు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడింది. ప్రభుత్వ రంగంలో గల మొత్తం 843 పరిశ్రమలలో 524 పరిశ్రమలు నష్టాలలో నడుస్తున్నాయని, ఇది వ్యర్థమైన విషయం కనుక ఈ పరిశ్రమలను పూర్తిగా ప్రైవేటు రంగానికి గానీ, లేదా సహకార రంగానికి గానీ బదిలీ చేయడం శ్రేయస్కరమే కాదు, ఆవశ్యకం కూడా అని తేల్చి చెప్పింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఆలోచన మరోలా ఉందని, ఆర్థిక సంక్షోభం నుంచి తాత్కాలికంగా గట్టెక్కితే చాలు అని కాంగ్రెస్ భావిస్తోందని, ఆ దృక్పథంతోనే రూపాయి విలువను తగ్గించారంటూ 8.7.1991వ సంచికలో జాగృతి విమర్శనాస్త్రాలను సంధించింది. ఆర్థిక సంక్షోభం లోంచి బయట పడేందుకు అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి అప్పు సంపాదించేందుకు, అంతర్జాతీయ సంస్థలు విధించిన షరతులకు తలూపాల్సి వస్తుందని

With Best Compliments From :

SRI LAKSHMI

HOME NEEDS

MFRS : STEEL & WOODEN FURNITURE

Spl : Imported Furniture & Interior Works

SERVICE TO SOCIETY
SLHN

Founder
LATE SRI K. VENKATESWARLU, M.Sc. D G L

H.No. 16-11-741/10/D, Opp : Konark Diagnostic Centre,
Dilsukhnagar, **HYDERABAD** - 500 036, T.S.
(O) 040-48599677



పేర్కొంటూ, రూపాయి విలువ తగ్గించడం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించింది. దీనిద్వారా దిగుమతులను తగ్గించి, ఎగుమతులను పెంచవచ్చని ప్రభుత్వం భావిస్తోందని కానీ ఇది వాస్తవ విరుద్ధమైన ఆలోచనంటూ పేర్కొంది. ఇందుకు ఉదాహరణగా, ఇందిర పాలనలో జరిగిన ఉదంతాన్ని వివరించింది. రూపాయి విలువ తగ్గించగానే, ఆర్థిక పరిస్థితి మెరుగుపడదని, జాతీయాదాయం పెరగాలని, వివిధ రంగాలలో ఉత్పత్తులు పెరగాలని, శ్రమ పట్ల ప్రజలలో అభిమానం పెరగాలి, రాజకీయ నాయకుల చిత్తశుద్ధి పెరగాలంటూ ముక్తాయించింది.

ఇక బహుళజాతి సంస్థలు చిన్న చిన్న ఉత్పత్తుల తయారీలోకి కూడా ప్రవేశించి దేశీయ ఉత్పత్తి దారులను, పరిశ్రమలు అణచివేసి, అంతిమంగా దేశాన్నే కబళించే విధంగా ఎలా వ్యవహరిస్తున్నాయో వివరిస్తూ 16.09.1991లో సంచికలో 'భారత్‌ను కబళిస్తున్న బహుళ జాతి సంస్థలు' శీర్షికతో సవివరమైన వ్యాసాన్ని ప్రచురించింది. బ్రిటిష్ కాలం నుంచి నాటి వరకూ దేశంలో వ్యవహరించిన, వ్యవహరిస్తున్న తీరును పట్టి చూపింది. వేర్పాటు వాద, సంఘ విద్రోహశక్తులకు కూడా పరోక్ష స్థావరాలుగా అవి మారుతున్న వైనాన్ని పట్టి చూపింది. దేశ స్వాభిమానం దృష్టితో చూసినా, దేశ ఆర్థిక వ్యవస్థ అప్పుల పాలు కాకుండా కాపాడే దృష్టితో చూసినా, దేశీయ కంపెనీలు, వృత్తి కళాకారుల భుక్తి ఉపాధి దృష్టితో చూసినా ఈ సంస్థల కార్యకలాపాలను అదుపు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొంది. అవసరమైన సాంకేతిక కతను దిగుమతి చేసుకోవడం సమంజసమైనా, నిత్యావసర వస్తువులను కూడా బహుళజాతి కంపెనీల నుంచి కొనుగోలు చేయడం అసమంజసమని పేర్కొంది. ఈ విషయాలు కోట్లాది భారతీయులకు తెలియచేసేందుకు ప్రచారం జరగాలని, ఇటువంటి సంస్థల బండారం బయట పడాలని జాగృతి పేర్కొంది. ప్రతి బాధ్యత గల పౌరుడు ఇందుకు నడుం బిగించగలిగినప్పుడు మాత్రమే ఈ భయంకరమైన ఆర్థిక దాస్యం నుండి బయటపడగలుగుతామని నొక్కి చెప్పింది.

13.01.1992 సంచికలో 'గాట్' ప్రతిపాదనలు – ప్రమాదంలోపడ్డ మన స్వాతంత్ర్యం' అన్న శీర్షికతో, ఆ ప్రతిపాదనలలోని లోటుపాట్లను సవివరంగా చర్చించింది. భారతదేశంపైన తన ఆర్థిక ఉచ్చును బిగించడానికి అమెరికా, దాని జేబు సంస్థ అయిన ఐ.ఎం.ఎఫ్.లు భయంకరమైన కుట్రలు పన్నుతున్నాయంటూ అందుకు కారణాన్ని కూడా వివరించింది. కుప్పకూలుతున్న తమ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకోవాలంటే మూడవ ప్రపంచ దేశాలపై ఆధారపడడం తప్పదని అమెరికాకు అర్థమైందని విశ్లేషించింది. తనను తాను గొప్పదిగా చెప్పుకునే అమెరికా.. ఇతర దేశాలపై ఆధారపడదు కనుక 'పీడించడం' అనే మార్గాన్నే అనుసరిస్తుందని, ప్రస్తుతం ఈ 'పీడింపు' రాజకీయానికి భారతదేశం బలి కాబోతోందంటూ హెచ్చరించింది. ముందూ వెనుకా చూడకుండా ప్రపంచమంతటా మనం చేసిన అప్పులే ఇప్పుడు మన కొంప ముంచబోతున్నాయని, దీనిని అడ్డం పెట్టుకుని మన దేశం నెత్తిన అమెరికన్ ఆర్థిక సామ్రాజ్యవాదానికి సాధనాలైన బహుళజాతి సంస్థలను రుద్దాలని ఐఎంఎఫ్, దాని జేబు సంస్థలు ప్రయత్నిస్తున్నాయంటూ విమర్శించింది. మనం చేసిన అప్పులకు వడ్డీ కూడా కట్టలేని స్థితిని ఆసరాగా తీసుకుని, అమెరికా మన నెత్తిన ఎక్కి నాట్యం చేయాలని యత్నిస్తోందని, జనరల్ అగ్రిమెంట్ ఆన్ ట్రేడ్ అండ్ టారిఫ్స్ (గాట్– జీఏటీటీ) అన్న అంతర్జాతీయ సంస్థ డైరెక్టర్ జనరల్ ఆర్థర్ డంకెల్ భారత ప్రభుత్వం ముందు పెట్టిన ప్రతిపాదనలు

Vamshi's KAKA

Dhanpal Venugopal
Director
+91 9440368111

SRI VAMSHI KRISHNA INDUSTRIES
Vishnupriya Nutrients

RITE CHOICE



Vamshi Chamber, D.No.7-1-73, Opp: Goushla Bhavan, Nizamabad-503 001, Telangana, India
9440338111/ 8462223915, Fax: 8462-231326,
Website: www.riterice.com, Email: vamshi_kbr@yahoo.co.in
GSTIN: 36AABFV8882A1Z1 All Subject to Nizamabad Jurisdiction


ఆ భయానక కుట్రలో భాగమేనంటూ ఆరోపించింది. విదేశీ కంపెనీలను స్వదేశీ కంపెనీలతో సమానంగా చూడాలని, విదేశీ కంపెనీల కోసం ప్రత్యేకంగా రూపొందించిన వాణిజ్య హక్కు చట్టాలను (పేటెంట్ లాస్)ను ఉపసంహరించాలని ఆయన డిమాండ్ చేసిన విషయాన్ని, నేటి వరకూ భారత ప్రభుత్వం చేసిన చట్టాలనూ పేర్కొంది. ముఖ్యంగా, జాతీయ ప్రాధాన్యం గల కొన్ని రంగాలలో తప్ప మిగిలిన చోట్ల వాటికి 51శాతం కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే అధికారం లేకపోవడాన్ని ప్రస్తావించింది. తప్పనిసరి ఎగుమతులు, ముడిసరుకు కొనుగోలు కూడా భారత్‌లోనే చేయాలనే ఆంక్షలు వంటి వాటన్నింటినీ తొలగించాలని డంకెల్ కోరుతున్నారని, ఆ పని చేయడమంటే భారతీయ పారిశ్రామిక రంగాన్ని విదేశీ కంపెనీలకు తాకట్టు పెట్టడమేనని విశ్లేషించింది. ఇది స్వదేశీ కంపెనీల పాలిట మృత్యునంకటం అవుతుందంటూ హెచ్చరించింది. విదేశీ పెట్టుబడుల విషయానికి వస్తే, 40 శాతం వరకూ మాత్రమే పెట్టాలన్న ఆంక్షలను ఆర్థిక మంత్రిగా ఉన్న మన్మోహన్ సింగ్ సడలించి 51 శాతం వరకూ ఉండేలా అంగీకరించారన్న విషయాన్ని ప్రస్తావిస్తూ.. ఎటువంటి ఆంక్షలూ లేకుండా విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు అనుమతించాలని డంకెల్ కోరుతున్నారన్న విషయాన్ని పేర్కొంది. అదే జరిగితే విదేశీ కంపెనీల పెట్టుబడులతో పోటీ పడలేక స్వదేశీ కంపెనీలు మూతపడడం ఖాయమని హెచ్చరించింది. 'గాట్', అమెరికా ఒత్తిడులకు తలవంచవద్దని, ఆర్థిక దురాక్రమణ వాదాన్ని తిప్పి కొట్టాలని, సూపర్ 301, స్పెషల్ 301ల పేరుతో అమెరికా



పీవీ నరసింహారావు

చేస్తున్న బెదిరింపులకు భయపడవద్దని అద్వానీ, వాజపేయి, నంబూద్రిపాద్, ఇంద్రజిత్ గుప్తా తదితర రాజకీయనేతలందరూ ప్రభుత్వానికీ, ముఖ్యంగా ఆర్థికమంత్రికి విజ్ఞప్తి చేశారంటూ, ఈ విజ్ఞప్తులు ఆయన తలకెక్కుతాయా? ఆయన విజ్ఞతతో వ్యవహరిస్తారా! మన ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యానికి భవిష్యత్తు ఉందా? అంటూ జాగృతి ప్రశ్నించింది.

జూన్ 22, 1992 నంచికలో 'రావు నాయకత్వంలో ఒక ఏడాది' అన్న శీర్షికలో పీవీ నరసింహారావు ఏడాది పాలనను సమీక్షిస్తూ జాతీయ సమస్యల పరిష్కారంలో ఇది ఘోర వైఫల్యం అంటూ, పంజాబ్, కశ్మీర్ వంటి క్లిష్ట సమస్యలు తీవ్రరూపాన్ని ధరించడాన్ని పట్టి చూపింది. మండల్ కమిషన్‌ను సమర్థించడం, తిరిగి దానిలో ఆర్థిక ప్రాతిపదికను ప్రవేశపెట్టడం, ప్రార్థనా స్థలాల బిల్లును ప్రవేశ



పెట్టడం, మైనారిటీ కమిషన్‌కు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించడం వంటి చర్యలకు ఆయన సిద్ధపడిన వైనాన్ని వివరించింది. అలాగే, దేశ ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో ఉన్న నేపథ్యంలో దానిని బయట పడేసేందుకు నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ వెతికిన మార్గం-దేశ ఆర్థికవ్యవస్థను, మార్కెట్‌ను అమెరికాకు, వరల్డ్ బ్యాంకుకు తాకట్టు పెట్టేయడమేనని జాగృతి విమర్శించింది. దేశ ఆర్థిక వ్యవస్థ అమ్ముడుపోవడాన్ని నిరసిస్తూ ఇటు బీజేపీ స్వదేశీఉద్యమాన్ని సంధించినా పీవీ తన విధానాలను మార్చుకోవాలని భావించలేదంటూ విమర్శించింది. పీవీ నూతన ఆర్థికవిధానం ధనవంతులైన 10 శాతం మందికి మాత్రమే ఆనందాన్ని తెచ్చిందని, 90 శాతం సాధారణ ప్రజానీక జీవనాన్ని అది దుర్భరం చేసిందంటూ వాస్తవాన్ని బయటపెట్టింది. దేశంలో వివిధ ప్రాంతాలు తీవ్రదుర్భిక్షానికి లోనై ఉన్న సమయంలో కేంద్రం.. రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయాన్ని అందించకపోగా, పైపెచ్చు వివిధ మంత్రిత్వ శాఖలలో కుంభకోణాలు, దుబారా ఖర్చులు చూసి జాగృతి ఆవేదన వ్యక్తం చేసింది.

ఆర్థిక సంక్షోభం నుంచి దేశం బయటపడాలంటే 'స్వదేశీ' విధానాన్ని అవలంబించడం ఉత్తమ మార్గమన్న అభిప్రాయంతో స్వదేశీ విజ్ఞానం, ఆర్థిక విధానం వంటి అంశాలన్నింటినీ కూర్చి 27.07.1992న 'స్వదేశీ పారిశ్రామిక ప్రత్యేక సంచిక'ను జాగృతి వెలువరించింది. ఈ సందర్భంగా వాజపేయిను ఇంటర్వ్యూ చేసిన జాగృతి ఆయన నుంచి పలు అంశాలపై అభిప్రాయాలను రాబట్టింది. జాగృతి వేసిన ప్రశ్నలకు ఆయన చెప్పిన సమాధానాలు ఈ విధంగా ఉన్నాయి-

'ప్రభుత్వం జాతీయ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయింది. ఈ కొత్త ప్రభుత్వం గత కాలపు కాంగ్రెస్ ప్రభుత్వాల కంటే భిన్నంగా వ్యవహరిస్తుందని మేం కూడా ఆశించాం. కానీ మా ఆశలు నెరవేరలేదు' అని వాజపేయి ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే, ఉదారవాద ఆర్థిక విధానాలపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ తాము నేడు కూడా దానిని సమర్థిస్తున్నామని, అయితే ఈ ప్రక్రియ నిజాయతీగా జరగడం లేదని మాత్రమే తామంటున్నామని ఆయన అన్నారు. లిబరలైజేషన్ (ఉదారవాద విధానం) కేవలం ఒక నినాదం కారాదని, దానిని అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నం కూడా జరగాలని ఆయన చెప్పిన విషయాన్ని ప్రచురించింది. అలాగే, స్వదేశీ విధానంపై స్పష్టతను ఇస్తూ, భారతదేశం తన వనరులు, తన స్వంత సామర్థ్యం ఆధారంగానే ప్రగతిని సాధించాలన్నది

30 YEARS CELEBRATIONS

BEKEM
INFRA PROJECTS PVT. LTD.



ఇన్ఫ్రాస్ట్రక్చర్ (నీటిపారుదల, భవనాలు,
రోడ్లు, విద్యుత్ సరఫరా) నిర్మాణాలతో
భారత దేశ పురోగవృద్ధికి తోడ్పడుతున్న
అందరికి అభినందనలు.





Dams & Barrages | Power & Structural | Highways & Bridges | Railways | Tunnels | Defence | Ropeways & Cable Cars | Oil & Refinery

BEKEM Infra Projects Pvt. Ltd.
289, Avenue - 1, Road No. 6, Kakatiya Hills, Madhapur, Hyderabad - 500081
Email: info@bekemprojects.com | Phone: 040-48587234/35/36/37

www.bekem.com

స్వదేశీ సిద్ధాంతపు మూల సూత్రమని, విదేశీ రుణంతోనూ, విదేశీ సాంకేతిక పరిజ్ఞానంతోను మాత్రమే ప్రగతి సాధించగలుగుతామనే భావన ప్రమాదకరమని పేర్కొన్నారు. ప్రభుత్వానికి ఆర్థిక సంస్కరణల విషయంలో స్పష్టత లేదని, వాటిని అమలులోకి తెచ్చే విషయంలో అయితే అసలు చిత్తశుద్ధి లేదని, కానీ, బీజేపీ ప్రతిపాదించే ఆర్థిక సంస్కరణలు అలాంటివి కాదని, తాము డి-రెగ్యులేషన్, డి-కంట్రోల్‌ను సమర్థిస్తామని వాజపేయి చెప్పారు.

అలాగే, మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్టు గురించి 8.03.1993 సంచికలో 'వార్షిక బడ్జెట్టు – దేశప్రగతికి భంగకరం' అన్న శీర్షికన వెలువరించిన సంపాదకీయంలో మన్మోహన్ బడ్జెట్ కారణంగా లాభాన్ని సంపాదించుకునేది బహుళజాతి సంస్థలు మాత్రమేనని, లిబరలైజేషన్ పేరుతో సమకూర్చే ప్రత్యేక సదుపాయాలను బహుళజాతి సంస్థలే ఉపయోగించుకుంటున్న విషయాన్ని పట్టి చూపింది. ఈ బడ్జెట్టు ఉత్పత్తి పెంచే విధంగా లేదని, అటు పట్టణ, ఇటు గ్రామీణాభివృద్ధి కుంటుపడే విధంగా విధానాలు ఉన్నందున రానున్న రోజుల్లో ఉద్యోగావకాశాలు కూడా తగ్గుతాయని విశ్లేషించింది.

మొత్తంగా, 1993-94 ఆర్థిక సంవత్సరానికి మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్టు సామాన్యునిపై మరింత భారం మోపుతోందని, ఆర్థిక బానిసత్వం వైపు దేశాన్ని మళ్లిస్తోందని హెచ్చరించింది. అప్పు ఇస్తున్నారు కదా అని ప్రపంచబ్యాంకు వారు ఆడమన్నట్లు మన ఆర్థిక



పీవీ, మన్మోహన్ సింగ్


మంత్రి ఆడుతున్నారంటూ ఆరోపించింది. ప్రభుత్వం తన మౌలిక విధానాలను మార్చుకోకుండానే లిబరలైజేషన్ ప్రక్రియను కొనసాగించే ప్రయత్నం చేయడంతో దేశ భవిష్యత్తు ప్రమాదకరంగా కనపడుతోందంటూ 19.05.93 సంచికలో 'డంకెల్‌కు మన ప్రభుత్వం దాసోహం?' అన్న శీర్షికతో వ్యాసం ప్రచురించింది. ఇందులో డంకెల్ ప్రతిపాదనలు ప్రపంచానికి అంతిమ ప్యాకేజీగా ప్రతిపాదిస్తున్నారని, ఆ ప్రతిపాదనలను అంగీకరించిన దేశాలకు, వాటికి అనుగుణంగా తమ తమ ఆర్థిక వ్యవస్థలను మార్పు చేసుకోవడం అనివార్యం అవుతుందని, అలాంటి ప్రతిపాదనలను నిజానికి ఏ స్వతంత్ర దేశం అంగీకరించదని స్పష్టం చేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే డంకెల్ ప్రతిపాదనలను అంగీకరించిన మరుక్షణం భారత పార్లమెంటుకు ఇక ఏ అధికారాలు ఉండవని ఆరోపించింది. దానికి కారణం డంకెల్ ప్రతిపాదనలలో పధ్నాలుగు అంశాలలో ఆహార వస్తువులు, మందులు, బట్టలు, వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాలు, పెట్టుబడి రంగాలు, సాంకేతిక రంగం, ఉద్యోగావకాశాల రంగం, పర్యావరణం, సంస్కృతి తదితరాలు ఉన్నాయని అప్రమత్తం చేసింది. అంటే పైఅంశాలన్నింటిలో మన ప్రభుత్వం డంకెల్ ఒత్తిడికి తలొగ్గే సూచనలు కనిపిస్తున్నాయని హెచ్చరించింది. ప్రతి ఏడాదీ మన్మోహన్ సింగ్ నేతృత్వంలో అమలు జరుగుతున్న లిబరల్ పాలసీలోని లోపాలను పట్టి చూపి, ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసే ప్రయత్నాన్ని జాగృతి కొనసాగించింది.

పీవీ హయాంలో జరిగిన అవినీతిని బయట పెడుతూ, జనవరి 29, 1996 సంచికలో 'మూడు కోట్లకు పైగానే ముడుపులు భోంచేసిన ప్రధాని-బట్టబయలైన పీవీ బండారం' అన్న శీర్షికతో బీజేపీ నేత వాజపేయి చేసిన దిగ్భ్రాంతికర వాస్తవాలను 'జాగృతి' వెల్లడించింది. హవాలా మార్గంలో జైన్ సోదరుల నుంచి ప్రధానమంత్రి మూడున్నర కోట్ల రూపాయల ముడుపులు స్వీకరించారని వాజపేయి వెల్లడి చేసిన వాస్తవాలు పీవీ నరసింహారావు అవినీతి చరిత్రకు నూతన అధ్యాయాన్ని జోడించాయని వ్యాఖ్యానించింది. నిలువెల్లా అవినీతితో దుర్గంధ భూయిష్టంగా మారిన తన నిజజీవితాన్ని కప్పిపుచ్చుకునేందుకు పడుతున్న పాట్లలో భాగంగానే ప్రధాని ప్రతిపక్షాలకు చెందిన వారిపైనే గాక, తన పక్షంలోని వారిపైన కూడా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని దీనిని బట్టి స్పష్టమవుతోందని అభిప్రాయపడింది. త్వరలో జరగనున్న ఎన్నికల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రతిపక్షాలను అప్రతిష్టపాలు చేద్దామని పీవీ చేసిన ప్రయత్నం బెడిసికొట్టి ఆయన మెడకే హవాలా ఉరితాడు బిగుసుకునే సూచనలు కనపడుతున్నాయంటూ పేర్కొంది.



డాక్టర్‌జీ 131వ జయంతి ప్రత్యేకం-2020

ఆర్ఎస్ఎస్ వంటి మహా సంస్థను స్థాపించిన మహనీయుడు, ద్రష్ట డాక్టర్ కేశవరావ్ బలీరాం హెడ్గేవార్ పూర్వులది పాత నిజామాబాద్ జిల్లా కందకుర్తి. నిజాం కాలం నాటి అణచివేతను తట్టుకోలేక వారి కుటుంబం నాగపూర్ తరలిపోయింది. ఈ నేపథ్యాన్ని చెప్పే వ్యాసావళి ఇందులో కనిపిస్తుంది. ఈ సంచిక ప్రధాన శీర్షిక 'విత్తు నుంచి విశ్వరూపం'. విశ్వరూప సందర్భనం (సంపాదకీయం), అదిగో కందకుర్తి, మతస్వేచ్ఛను వెతుక్కుంటూ, కష్టాల కౌమారం-స్వేచ్ఛకై సమరం, పల్లె ఎగరేసిన పతాకం, తల్లి దాస్యంలో ఉంటే..' భారతీయులదే భారత్, సామాజిక రూపశిల్పి, ఆయన అజాతశత్రువు, ఆయన ఆదర్శమే కరదీపిక వంటి వ్యాసాలు ఇందులో ఉన్నాయి. కందకుర్తిలో ఇప్పటికీ డాక్టర్‌జీ ఇంటిపేరు వారు ఉన్నారు. వారి ఇల్లు, దర్శించిన ఆలయం కూడా ఉన్నాయి. ఆర్ఎస్ఎస్ పెద్దలు చాలామంది ఆ కుగ్రామాన్ని సందర్శించారు. అదొక స్ఫూర్తి. ఆ అంశమే ఈ వ్యాసాలలో ప్రతిఫలించింది. మూడు నదులు కలసిన ఈ గ్రామం కొన్ని ఆలయాలతోను అలరారుతోంది. గోదావరి తెలుగు ప్రాంతంలో ప్రవేశించేది ఈ గ్రామం నుంచే.


Wishing a Joyful
Diwali
to all our Hindu community
Congratulations
on your Appointment
as the State General Secretary
Bharatiya Janata Party AP
SRI SAGI KASHI VISWANATH RAJU GARU
CO-CONVENOR, AP BJP PRAVAS YOJANA
DILIP VARMA NVS
GENERAL SECRETARY, BJP VISAKHA DIST.
SA RAM MOHAN
M TECH, MBA (IIM-VISAKHAPATNAM)

రాజీవ్ : విఫల విజేత

- అవకాశ వాదంతో దేశం విస్తుపోయింది
- ఆయుధాల ఒప్పందంలో ముడుపులు
- మెజార్టీ మాటున విపరీత పోకడలు
- పోస్టల్ చట్టానికి చుక్కెదురు



అత్యంత పిన్న వయస్సులోనే ప్రధానమంత్రి పదవిని చేపట్టి, తనకూ ఒక కల ఉందంటూ యువతను ఊరించిన రాజీవ్ గాంధీ పదవీ కాలంలో జరిగిన అవినీతిని, అవకాశవాదాన్ని చూసి దేశం విస్తుపోయింది. గాంధీ, నెహ్రూ కుటుంబ వారసునిగా రాజీవ్‌గాంధీకి దేశం సానుభూతితో అత్యధిక మెజారిటీ ఇచ్చి ప్రధాని పీఠంపైకి ఎక్కించింది. తల్లి జీవించి ఉన్న కాలంలో కూడా రాజకీయాలకు దూరంగా ఉన్న వ్యక్తి కనుక అతడిలో తల్లి, తమ్ముడిలా విపరీత పోకడలు ఉండవని ప్రజలు భావించారు. అధికారం వ్యక్తిని అవినీతి వైపు నడిపిస్తుంది, సంపూర్ణాధికారం అతడిని సంపూర్ణంగా అవినీతిమయం చేస్తుందన్న చందంగా పరిస్థితులు నెలకొనడంతో అనతికాలంలో రాజీవ్‌గాంధీ తన ఆకర్షణను కోల్పోవడం ప్రారంభించారు. ఆ క్రమాన్ని జాగృతి ఈ రకంగా నమోదు చేసింది.

కొద్ది సంవత్సరాలుగా చికాకు పెడుతూ వచ్చిన సమస్యలనేకం ఒక్కొక్కటిగా పరిష్కారమవుతూ వస్తున్నాయి. రాజీవ్ ప్రధాని అయిన తరువాత చిత్తశుద్ధితో వాటి పరిష్కారం కోసం చేస్తున్న కృషే అందుకు కారణం. ఆయన విజయం సాధించాడని అందరూ భావిస్తున్నా, సమస్యల పరిష్కారంలో రాజీపడే దృక్పథాన్ని ప్రదర్శిస్తున్నారని కూడా అందరూ అంగీకరిస్తున్నారంటూ, 02 డిసెంబర్ 1985 జాగృతి, 'సరిహద్దు సమస్యల పట్ల రాజీవ్ రాజీ వైఖరి' శీర్షికతో ప్రచురించిన వ్యాసంలో అభిప్రాయపడింది. రాజీవ్ గాంధీ కశ్మీర్ అనేది సమస్యే కాదని ప్రకటించడంలోని ఆంతర్యం ఏమిటి, ఆక్రమిత కశ్మీర్ భాగాన్ని మనం వదులుకున్నట్లా? పాకిస్తాన్ దుడుకు చర్యలకు తల వంచుతున్నట్లా? రాజీవ్ ఇవన్నీ ఆలోచించారా? అంటూ జాగృతి ప్రశ్నించింది.

ఇదే సందర్భంలో, 'కొత్త ముసుగులో ముస్లిం మతతత్వం!' శీర్షికతో వేసిన బాక్స్ ఐటంలో షాబానో కేసుపై సుప్రీం ఇచ్చిన తీర్పు దరిమిలా దేశవ్యాప్తంగా చోటు చేసుకున్న పరిణామాలను వివరించింది. ఈ తీర్పునకు వ్యతిరేకంగా ముస్లింలు జరుపుతున్న ఆందోళనలను నిలిపివేయవలసిందిగా ముస్లిం పర్సనల్ లా బోర్డు కోరినప్పటికీ, వినకుండా దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న వైనాన్ని పేర్కొంది. సుప్రీం కోర్టు తీర్పు మొత్తం భారత దేశ ప్రజలలోనే గాక, ముఖ్యంగా భారతదేశంలోని ముస్లింలలో సంచలనాన్ని కలిగించిందని జాగృతి పేర్కొంది. షరియత్ పేరుతో కొనసాగుతున్న ముస్లిం సాంఘిక దురాచారాల పట్ల వాస్తవాన్ని ఆలోచిస్తూ కాలానుగుణంగా మార్చుకోరే యువకులలో ఆలోచనలు రేకెత్తించిందని, ముస్లిం స్త్రీలలో అధికశాతం సుప్రీం తీర్పు తమ పాలిట వరంగానే భావించడం మొదలుపెట్టారు, అందుచేత తాత్కాలికంగా ఈ తీర్పుపై చర్చలు ఆపటం మంచిదని బోర్డు భావించి ఉండవచ్చు. అయితే, బోర్డు సామర్థ్యం పట్ల చాలామంది ముస్లింలకు అంత విశ్వాసం ఉన్నట్లు లేదు. సుప్రీం కోర్టులో షాబానో కేసులో విఫలం కావడానికి కారణం అదే అంటున్నారు. ఈ క్రమంలోనే ముస్లిం నాయకులతో కూడిన 20 మంది సభ్యులు గల ప్రతినిధి వర్గం సెప్టెంబర్‌లో రాజీవ్ గాంధీని కలిసిందని, షాబానో కేసు విషయంలో విజ్ఞాపన పత్రం సమర్పించిందని, ముస్లిం పర్సనల్ లా విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోబోదు అనే హామీలు చాలవని, బనట్‌వాలా బిల్లు సఫలం కాక పోవచ్చు కాబట్టి ప్రభుత్వమే దానిని బిల్లుగా అయ్యేట్టు చూడాలని, కాని పక్షంలో తరువాత తీసుకోబోయే కార్యక్రమం గూర్చి ఆలోచించాలని ఒక ప్రతినిధి పేర్కొనడాన్ని జాగృతి పట్టి చూపింది.

భోపాల్‌లోని యూనియన్ కార్బైడ్ పరిశ్రమలో 1984 డిసెంబర్ 3న జరిగిన దుర్ఘటన, నేటికి కూడా చూపుతున్న దుష్ప్రభావాలు ఎవరూ విస్మరించలేనివి. దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన ఈ ఘటనపై జాగృతి స్పందిస్తూ ఏప్రిల్ 15, 1985లో 'భోపాల్ దుర్ఘటనకు కాంగీయే కారణం' అన్న శీర్షికతో సవివరమైన వార్తను ప్రచురించింది. యూనియన్ కార్బైడ్‌కు అధికార పార్టీ అయిన కాంగీ పెద్దలకు మధ్య అనేక సంబంధాలున్నాయని, కెనడాలో మూసివేసిన ఫ్యాక్టరీని మన దేశంలో తిరిగి ప్రారంభించడానికి ఎంఎన్ బకే అంగీకరించకపోవడంతో, ప్రభుత్వం బకేనే తొలగించిందంటూ పేర్కొంది. అక్కడ నిరంతరం ప్రమాదాలు జరుగుతూనే ఉండడం గురించి, బొంబాయిలోని ఒక పత్రిక 30 డిసెంబర్ 1982లో ప్రచురించిన ఒక కథనంలో రాత్రి నిద్రకుపక్రమించే భోపాల్ ప్రజలకు తాము మరుసటి రోజు ఉదయం చూడడం అనుమానం అన్న విషయం తెలియదు అంటూ పేర్కొన్న విషయాన్ని వెల్లడించింది. అన్ని రకాల హెచ్చరికలు నిరంతరం అందుతున్నప్పటికీ అర్జున్‌సింగ్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోకపోగా ఫ్యాక్టరీ చుట్టూ కాలనీల నిర్మాణానికి


బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు
దీపావళి
శుభాకాంక్షలు
బూరుగుల శ్యామ్‌సుందర్ గౌడ్
మహంకాళి సికింద్రాబాద్ జిల్లా
బి.జె.పి. అధ్యక్షులు
మేకల సారంగపాణి
ప్రధాన కార్యదర్శి, బీజేపీ మహాంకాళి సికింద్రాబాద్ జిల్లా

అనుమతినిచ్చిందని, అనేక వేల అమాయక ప్రజలను మృత్యువు కౌగిలిలోకి చేర్చిన ఘనత స్వయానా అర్జున్ సింగ్‌దేనంటూ విమర్శించింది.

అలాగే '21వ శతాబ్దానికి రాజీవ్‌తో భారత్ పయనం,' అన్న శీర్షికతో 17.02.1986 జాగృతి ప్రచురించిన వ్యాసంలో దేశంలో నెలకొని ఉన్న పరిస్థితుల్లో 21వ శతాబ్దం గురించి మాట్లాడడంలోని అర్థహీనతను స్పష్టం చేసింది. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా లక్షలాది మంది ఇస్లామీయులు వచ్చివడి, బిహార్‌లోని పూర్ణియా జిల్లాలో స్థిరపడటాన్ని, అసలు ఇది బిహారు, అస్సాం, బెంగాలులో ఎక్కడైనా జరుగుతుండవచ్చని, స్థలం మార్పేగాని కథ ఒక్కటే అంటూ పేర్కొంది. ఈ క్రమంలోనే షాబాను విడాకులు కేసులో సుప్రీం కోర్టు తీర్పును, దానిని రాసిన జడ్జీలను తూర్పారపడుతూ లోక్‌సభను మూడు గంటలసేపు మంత్రి అన్సారీ గడగడలాడించడాన్ని, 7వ శతాబ్దంలో రూపొందించిన షరియత్ చట్టాలను మార్చడానికి వీల్లేదని తెగేసి చెప్తూ, స్వతంత్ర భారత్ ఈ స్వతంత్ర ఆలోచనలను, స్వేచ్ఛావాదులను ఖండించాలి, ఎదిరించి పోరాడాలి, మధ్యయుగపు ఆలోచనల్ని కాపాడాలి, స్వేచ్ఛావాదులు వద్దు బాబూ, మనం మన సనాతన పాత మత గ్రంథాల్లోకి వెళ్లిపోదాం అంటూ ఆయన భారత దేశపు భవిష్యత్తును నిర్ణయించాడని పేర్కొంది.

దీనితో పాటుగా, పంజాబ్‌లో హత్యలు, మధ్య ప్రదేశ్‌లో క్రైస్తవ మిషనరీల కార్యకలాపాలను, నక్సలైట్ల సమస్య, దేశంలో పెరుగుతున్న మాదక ద్రవ్య సమస్యను వ్యంగ్యాత్మకంగా అయినా, వాస్తవిక దృష్టితో వివరించారు. 'వచ్చేస్తోంది మరి 21వ శతాబ్దం' అనే ఉపశీర్షికలో నాయకులు ప్రత్యేక కమెండోల మధ్య, శీతల గదుల్లో క్షేమంగానే ఉంటారని, వీధుల్లో తిరిగేది సామాన్య ప్రజలం మనమే, ఆ వీధులు ఎలా ఉండాలి అని తేల్చుకోవలసింది మనమే అంటూ ప్రజలను అప్రమత్తం చేసే ప్రయత్నం చేశారు.

'బ్రిటీష్ వారి వారసత్వం – భారతీయ పోస్టల్ చట్టం' శీర్షికతో 16 ఫిబ్రవరి 1987న ఆ చట్టం చుట్టూ అల్లుకున్న వివాదాలను, అసలు అది ఏమిటి అన్న విషయాలను జాగృతి సవివరంగా చర్చించి. ఈ బిల్లు వ్యవహారంలో నాడు రాష్ట్రపతిగా ఉన్న జైల్ సింగ్‌కు, ప్రధాని రాజీవ్ గాంధీకి మధ్య అభిప్రాయబేధాలు వెలుగులోకి వచ్చాయి. 1898 నాటి పోస్టల్ చట్టంలోని ప్రజాస్వామ్య వ్యతిరేక అంశాలను అలాగే ఉంచడం మాత్రమే కాక మరింత కఠినమైన నిబంధనలు ఈ సవరణ బిల్లులో చేర్చారని



రాష్ట్రపతి అభిప్రాయపడుతున్నట్టు తెలిసిందంటూ పేర్కొంది. పోస్టాఫీసుల ద్వారా రవాణా అయ్యే ఉత్తరాలను, ఇతర పార్సెళ్ళను చింపి చదవడానికి, పరిశీలించడానికి ఈ సవరణ బిల్లు ద్వారా ప్రభుత్వానికి విచక్షణారహితమైన అపరిమిత అధికారం లభిస్తుంది. అందుకే ఈ బిల్లులో కొన్ని సవరణలు చేయాలని సూచిస్తూ రాష్ట్రపతి తిప్పి పంపిన విషయాన్ని తెలిపింది. వ్యక్తుల ప్రాథమిక హక్కులకు సంబంధించిన ఇలాంటి విషయాలలో తొందరపడి నిర్ణయాలు తీసుకోరాదని రాష్ట్రపతి మంత్రివర్గానికి సూచించినట్టు తెలిసిందని, ఇది ప్రజాస్వామ్య సిద్ధాంతానికి వ్యతిరేకమని ఆయన పేర్కొన్నట్టు తెలిపింది. పార్లమెంటు సభ్యుల ఉత్తరాలను సెన్సారు చేయడం సభా హక్కులకు భంగకరమని 1981లో శ్రీ వాజపేయి అన్న విషయాన్ని, అలా చేయడం వల్ల సభా హక్కులకు భంగమేమీ కలగదని స్పీకర్ బలరామ్ జాకర్ రూలింగ్ ఇవ్వడాన్ని కూడా ప్రస్తావించింది. ఈ క్రమంలో పౌరుల ప్రాథమిక హక్కులను పరిరక్షించడానికై రాష్ట్రపతి, ప్రధానమంత్రి సమావేశమై ఈ వివాదాన్ని పరిష్కరించడం శ్రేయస్కరమని జాగృతి సూచించింది.




కుంటి సురేందర్ కుమార్
ప్రాంత ప్రచార టోలి సభ్యుడు

జాగృతి జూన్ 1, 1987 సంచికలో 'కుంభకోణాల పర్వంలో సూ(పా)త్రధారులు' అన్న శీర్షికతో దాదాపు రెండు నెలలుగా ఫెయిర్‌ఫాక్స్ నియామకం, రాష్ట్రపతి రాజీవ్‌ల లేఖల గొడవ, స్వీడన్ బోఫోర్స్ తుపాకుల కొనుగోలులో లంచావతారం, జర్మనీ జలాంతర్గాముల కొనుగోలులో బల్లకింద చేతుల వ్యవహారం, ప్రధాని సన్నిహితులకు, బంధువులకు ఉన్న స్విట్జర్లాండ్ బ్యాంకుల కాతాలు అన్నీ భారతదేశ రాజకీయ వ్యవస్థను కుదిపివేశాయి. అసలీ గొడవల్లో సూత్రధారులు, పాత్రధారులు ఎవరో అందరికీ తెలిసిందే, అయినా వారి గురించి టూకీగా వివరించే ఆల్బమే ఇది అంటూ, విపి సింగ్, రాజీవ్ గాంధీ, అమితాబ్ బచ్చన్, అజితాబ్ బచ్చన్, రాల్ఫ్ సొర్సైరైడ్ (బోఫోర్స్ అవినీతిని బయటపెట్టిన స్వీడిష్ రేడియో జర్నలిస్టు), గురుమూర్తి (రిలయెన్స్ గుట్టును బయటకు లాగారు), రామ్‌నాథ్ గోయెంకా (ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అధినేత), భూరేలాల్ (ఐఎఎస్ అధికారి), అంబానీ (రిలయన్స్ పరిశ్రమలు), మైఖెల్ జె హెర్ష్‌మన్ (ఫెయిర్ ఫాక్స్ అధ్యక్షుడు)ఫోటోలు, క్లుప్తమైన వివరాలను అందించింది.

బోఫోర్స్ అవినీతిపై జాగృతి నిశితంగానే దృష్టి పెట్టింది. జూన్ 15, 1987 సంచికలో 'రాజీవ్ 'బోఫర్స్'ను నిలదీయగలడా?' అన్న శీర్షికతో మొదటి పేజీ వార్తను ప్రచురించింది. రక్షణ సంబంధమైన ఒప్పందాలలో మధ్యవర్తులు లేకుండానే బోఫర్స్‌తో నేరుగానే వ్యవహరించామని రాజీవ్ గాంధీ పదే పదే చెబుతున్నారని, అయితే ఆయుధాల కొనుగోలు ఒప్పందంలో మధ్యవర్తులకు పెద్ద ఎత్తున ముడుపులు అందాయని స్వీడిష్ రేడియో ప్రకటించిందని పేర్కొంటూ, తొలి నుంచి ఈ వ్యవహారాన్ని దాట వేయడానికి, ఈ ఉదంతంపై విచారణకు ఆదేశించిన వీపీ సింగ్‌ను మంత్రివర్గం నుండి తప్పించడానికి కంగారుతో రాజీవ్ వ్యవహ రించడం చూస్తే కేంద్ర ప్రభుత్వంలోని కీలకమయిన వ్యక్తులకే ఈ ముడువులు అందాయనే అనుమానాలు కలుగుతున్నాయని పేర్కొంది.

రాజీవ్ మరణం

1991 మే నెలలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్య దేశ రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చి వేసింది. రాజీవ్ హత్య దుఃఖ సమాచారాన్ని 'ఈ జాతిని రక్షించు ప్రభూ!' అంటూ జాగృతి తన సంపాదకీయంలో (27.5.1991) ప్రముఖంగా ఖండించింది. ఆనాటి సంఘటనలపై విశ్లేషణాత్మకంగా వివరించింది.


దీపావళి
శుభాకాంక్షలు..
పాయల శంకర్
ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు. బి.జె.పి

అయోధ్య : ఆత్మగౌరవాలయం

- 490 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితం
- దేశాన్ని మోసం చేసిన ఒక వర్గం మీడియా, మేధావులు చరిత్రకారులు
- నెహ్రూ వేయించిన తాళాలను మనుమడు రాజీవ్ తీయించాడు.



'అయోధ్య, ఆగస్టు 5, మధ్యాహ్నం 12.44, అభిజిత్ లగ్నం.

శతాబ్దాల నిరీక్షణ ఫలించిన క్షణమది. ఎంత నిరీక్షణ... అక్షరాలా 491 సంవత్సరాలు. ఇప్పుడు రామమందిరానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ భూమిపూజ చేశారు. దేశం నలుమూలలా, విదేశాలలో ఈ కార్యక్రమాన్ని టీవీ చానళ్లలో కోట్లాదిమంది వీక్షించారు. ప్రధాని పునాదులలో ఉంచినది నలభయ్ కిలోల వెండి ఇటుకే కావచ్చు. కానీ దానితో నెరవేరబోతున్నది మాత్రం కోట్ల భారతీయుల బంగారు కల. అది భారతీయతకూ, బంగారు భవిష్యత్తుకూ వేసిన పునాది కూడా. మూడేళ్లలో అయోధ్యలో భవ్య మందిర నిర్మాణం పూర్తికానున్నది. మూడు దశాబ్దాలుగా గుడారాలలో ఉండిపోయిన ఆ మర్యాదా పురుషోత్తముడికి ఇంతకాలానికి మందిరం సిద్ధమవుతున్నది. ఇది జాతి గుండె గుడి. కాబట్టి అది రాముడి భక్తకోటి కల నెరవేరిన రోజు.' జాగృతి, 10.8.2020 నాటి సంచిక ముఖపత్ర కథనం (జాతి గుండె గుడి) తొలి వాక్యాలు ఇవి.

కొవిడ్ జాడలూ, జాగ్రత్తల నడుమ 175 మంది ఆహ్వానితుల సమక్షంలోనే భూమిపూజ జరిగింది. ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ డాక్టర్ మోహన్‌జీ భాగవత్, అయోధ్య తీర్థక్షేత్ర ట్రస్ట్ అధ్యక్షులు మహంత నృత్యగోపాల్‌దాస్, ఆలయ ధర్మకర్తల మండలి ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ ఆ ఉత్సవంలో ఉన్నారు. తొలి ఆహ్వానం అందుకున్న వారు అయోధ్య వ్యాజ్యంలో ముస్లింల తరఫు కక్షిదారు అన్సారీ. బెళగావి సిద్ధాంతి ఎన్ఆర్ విజయేంద్ర ఆ ముహూర్తం నిశ్చయించారు. ఇది కూడా ఆ వ్యాసం ఇచ్చిన సమాచారమే.

ఈ సందర్భంలో మోదీ ఇచ్చిన ఉద్వేగభరిత, చరిత్రాత్మక ఉపన్యాసంలోని ఒకమాట అద్భుతం. అది-'రాముడు అప్పగించిన బాధ్యతలను పూర్తి చేయకుండా నేనెలా విశ్రమించగలను!' ఈ మాట మోదీ గొంతు నుంచి వచ్చి ఉండవచ్చు. కానీ అది దృఢదీక్షతో, కంకణబద్ధులై రామమందిర నిర్మాణం కోసం అనుక్షణం ఆకాంక్షించిన, అహరహం శ్రమించిన లక్షలాది హిందువుల గుండె చప్పుడే.

జాగృతి, 10.8.2020 సంచిక అయోధ్య మందిర నిర్మాణానికి అడ్డంకులన్నీ తొలగిన తరువాత వెలువడిన ప్రత్యేక (ఆన్‌లైన్) సంచిక. అందుకే భూత భవిష్యత్ వర్తమానాల మీద మందిర నిర్మాణం వేసిన, వేయబోతున్న ప్రభావం గురించి ఆ 'ఇంట్రో' (వ్యాసం ఆరంభంలోని మాటలు)లోనే చెప్పారు. మొగల్ వంశ తొలి పాలకుడు జహరుద్దీన్ మహమ్మద్ బాబర్ సేనాపతి మీర్ బక్షి అయోధ్యలోని రామాలయాన్ని కూల్చి మసీదు నిర్మించిన ఘటన (1528) నుంచి, బీజేపీ ప్రభుత్వ ప్రధాని మోదీ భూమిపూజ నిర్వహించిన ఘట్టం (2020) వరకు ప్రధాన పరిణామాలను అందించారు.

జాగృతి, 11.6.1954 సంచికలో ప్రచురించిన (పే.12) 'అయోధ్యలో మహ్మదీయుల ఆగడం: 89 మంది అరెస్టు', ఆ అంశం మీద ప్రచురించిన మొదటి వార్త కావచ్చు. ఆ వార్త పూర్తి పాఠం: 'అయోధ్యలో శ్రీరామ జన్మభూమి విషయంలో గత కొన్ని సంవత్సరాల నుంచి తగాదా జరుగుతున్నది. దీనిపై కేసు కూడా కోర్టులో నడుస్తున్నది. స్థానిక మహమ్మదీయులు ఈలోగా దౌర్జన్యానికి తలపెట్టి దేవమందిరాన్ని స్వాధీనం చేసుకోవడానికి ఎగబడ్డారు. జిల్లా కలెక్టరు 144 సెక్షను ప్రకటించినా వ్యతిరేకించినందువల్ల 89మందిని ఇంతవరకు నిర్బంధించారు. అయినా వాళ్లింకా తమ దౌర్జన్య పద్ధతిని మానుకోలేదని వార్త.' అయోధ్య విషయంలో ముస్లింల దృక్పథం ఆది నుంచి ఒకే విధంగా ఉందని ఈ వార్త సాక్ష్యం చెబుతుంది. అదే ఆధిపత్య ధోరణి.

1528 (16వ శతాబ్దం)లో ఆలయం కూల్చివేత దుర్ఘటన, 1885 నాటి ఫైజాబాద్ కోర్టులో హిందువుల ఓటమి (19 శతాబ్దం) అయోధ్య చరిత్రలో రెండు మైలురాళ్లు మాత్రమే. ఆ మధ్యకాలమంతా హిందూ సమాజం ఆ అవమానాన్ని మౌనంగా భరిస్తూ ఉండిపోయిందని చెప్పడం తొందరపాటు. అది వెలుగు చూడవలసిన చరిత్ర. ఆ చరిత్రకు సమగ్ర రూపం ఇచ్చే ప్రయత్నం ఇక ఆరంభం కావాలి. 21వ శతాబ్దంలో మోదీ భూమిపూజ చేశారంటే లక్షల మంది ఆకాంక్షే కాదు, వేలాది మంది త్యాగం, వందలాది మంది చేసిన ఆత్మార్పణ దీని వెనుక ఉన్నాయి.

మొగలుల మీద పోరాటం

ఆ పోరాట చరిత్రపై 'వర్తమాన భారతంలో అయోధ్యకాండ' పేరుతో సీనియర్ జర్నలిస్టు వనకల్ల వీరప్ప జాగృతిలో ధారావాహిక వ్యాసాలు ప్రచురించారు. చివరిభాగం 18.11.2019 ప్రత్యేక సంచికలో వెలువడింది. అందుబాటులో ఉన్న ఆ త్యాగాల చరిత్ర క్లుప్తంగా: 'కొంతమంది చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం రామజన్మభూమి విముక్తి కోసం బాబర్ కాలంలోనే సాధుసంతుల నేతృత్వంలో హిందూ సమాజం నాలుగుసార్లు పోరాడింది. హుమాయూన్ కాలంలో పదిసార్లు పోరాడింది. అక్బర్ కాలంలో 20 సార్లు, జహాంగీర్, షాజహాన్ పాలనా కాలాలలోనూ పోరాటాలు జరిగాయి. ఔరంగజేబు కాలంలోనైతే 30 సార్లకు పైగా జన్మభూమి విముక్తికి పోరాటాలు జరిగాయి. లక్నో, అవధ్ నవాబుల ఏలుబడిలోను హిందూ సమాజం పోరుబాటను వదిలి పెట్టలేదు.'

1857 -1858లో

1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో చివరి మొగల్ చక్రవర్తి బహదుర్ షా జఫర్‌ను విప్లవకారులు నాయకునిగా ప్రకటించిన తరువాత, హిందువులు, ముస్లింలు కలసి పోరాడిన ఫలితంగా ఒక సయోధ్య ఏర్పడింది. అమీర్ అలీ అనే విప్లవకారుడి చొరవతో అయోధ్యను బాబా రామచరణ్ దాస్‌కి అప్పగించారు. కానీ ఆ సంగ్రామం విఫలమైంది. సెప్టెంబర్ 20, 1857న ఈస్టిండియా కంపెనీ సేనలు ఢిల్లీ ఎర్రకోటలోకి ప్రవేశించాయి. అయోధ్యను

అప్పగించిన, స్వీకరించిన విప్లవకారులు అమీర్ అలీ, బాబా రామచరణ్‌లను మార్చి 18, 1858న ఈస్టిండియా కంపెనీ సైన్యం జన్మభూమికి సమీపంలోనే చింతచెట్టుకు ఉరితీసింది. అలా అయోధ్య కట్టడం ముస్లింల నుంచి ఆంగ్లేయుల చేతికి వచ్చింది. తర్వాత హిందువులు బాబ్రీ కట్టడం వద్దకు ప్రవేశించకుండా కటకటాలు నిర్మించారు. అప్పటివరకు కట్టడం లోపల హిందువులు పూజలు చేసుకునేవారు. కానీ హిందూ-ముస్లిం వైరుధ్యాలే ఆంగ్లేయుల ఆశయం. బాబ్రీ (మొదట బాబరీ అన్నారు) మసీదు ప్రాంతానికి పక్కనే దేవాలయ నిర్మాణానికి అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతూ మహంత్ రఘుబీర్‌దాస్ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని 1885లో ఫైజాబాద్ న్యాయస్థానం కొట్టివేసింది.

1934లో బ్రిటిష్ ఇండియాలో హిందువులు జన్మభూమి విముక్తి కోసం ఒక ప్రయత్నంగా వేలాది మంది అక్కడికి వచ్చారు. ప్రభుత్వం అటకాయించింది. అయినప్పటికి శ్రీరామజన్మభూమి వేదికను హిందూ సమాజం తమ స్వాధీనంలో ఉంచుకోగలిగింది. 1947లో విదేశీ పాలన నుంచి భారత్ విముక్తమయింది. స్వతంత్ర భారతంలో అయినా విదేశీ దురాక్రమణదారుల చేతుల్లో ధ్వంసమైన ఆలయాల పునర్నిర్మాణం జరుగుతుందని హిందువులు ఆశించారు. అయితే చీదరింపులే ఎదురయ్యాయి. అయినా బానిసత్వానికి చిహ్నంగా ఉన్న శిథిల సోమనాథ్ మందిర స్థానంలో భవ్య మందిరాన్ని నిర్మించాలని గుజరాత్ ప్రజలు సంకల్పించారు. తొలి ప్రధాని నెహ్రూ సెక్యులరిజం పేరుతో వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ అండగా నిలిచారు. సోమ్‌నాథ్ మాదిరిగానే అయోధ్యలో రామమందిరం నిర్మించాలని గోరఖ్‌నాథ్ మఠాధిపతి దిగ్విజయ్‌నాథ్ నేతృత్వంలో హిందువులు మళ్లీ ఆందోళన బాట పట్టారు. స్వతంత్ర భారతంలో అయోధ్య ఉద్యమంలో మొదటి నుంచి కీలక పాత్ర పోషించినది గోరఖ్‌నాథ్ పీఠమే.

ఆలయంలో మళ్లీ విగ్రహాలు

దిగ్విజయ్‌నాథ్ ఉద్యమిస్తున్న కాలంలోనే, డిసెంబర్ 22, 1949న ఆలయంలో బాలరాముని విగ్రహం వెలిసిందని అంటారు. కానీ దిగంబర్ అఖాడా మహంత్ రామచంద్రదాస్ పరమహంస ఆదేశాలతోనే దిగ్విజయ్‌నాథ్, కొంతమంది బైరాగులు బాబ్రీ కట్టడంలోకి ప్రవేశించి రామ్‌లాలా (బాలుడైన రాముడు) విగ్రహం పెట్టారని కొందరు ఆనాడు ఆరోపించారు. ఆ డిసెంబర్ 23న కేసు నమోదయింది. దాదాపు ఐదు నుంచి ఆరువేల మంది సాధువులు కీర్తనలు పాడుకుంటూ వచ్చి పూజలు చేశారని పోలీసులు రికార్డు చేశారు. అప్పటి నుంచి అక్కడ అర్చనలు సాగుతున్నాయని ఈ రికార్డులు చెబుతున్నాయి. హైకోర్టు ఇంజంక్షన్ ఆర్డర్‌ను అమలుపరచడంలో ఆనాటి యూపీ ప్రభుత్వం విఫలమైంది. నెహ్రూ ప్రభుత్వం కూడా రామ్‌లాలా విగ్రహం తొలగించాలని అప్పట్లో స్థానిక ఐపీఎన్ అధికారి కె.కె.నాయర్‌పై వత్తిడి తీసుకువచ్చింది. విగ్రహాలు తొలగిస్తే మతపరమైన అల్లర్లకు దారితీసే ప్రమాదం ఉందని నాయర్ నిరాకరించాడు (ఈ మేరకు నాయర్ డిసెంబర్ 27,1949న, నాటి యూపీ ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి భగవాన్ సాహెబ్‌కు రాసిన లేఖను జాగృతి, 18.11.2019 సంచిక ప్రచురించింది. దీనిని పీవీ నరసింహారావు 'అయోధ్య , డిసెంబర్ 6, 1992' పుస్తకం నుంచి సేకరించారు). భద్రత పేరుతో హిందువులు ప్రవేశించకుండా తాళాలు వేసిన సమయం అదే. మళ్లీ బయట నుంచే అర్చనలు


రాంలాలా

చేసుకోవాలని ఆంక్షలు పెట్టారు. ప్రభుత్వం నియమించిన పూజారిని మాత్రం లోపలికి అనుమతించారు. అయోధ్య-ఫైజాబాద్‌కు చెందిన కొంతమంది ముస్లింలు ఆ నిత్యపూజలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మళ్లీ కోర్టుకు వెళ్లారు. జనవరి 16,1950న కోర్టు తాత్కాలిక ఇంజంక్షన్ ఆర్డర్ ఇచ్చింది. విగ్రహాలను యూపీ ప్రభుత్వం, జిల్లా అధికారులు తొలగించేందుకు వీలులేదని శాసించింది. ముస్లింలు మళ్లీ సివిల్ జడ్జి కోర్టులో దావా వేశారు. కానీ హిందువుల పక్షాన్నే తీర్పు వచ్చింది. దాంతో ముస్లింలు హైకోర్టుకు వెళ్లారు. ఇరుపక్షాల వాదాలు, ఆధారాలు పరిశీలించిన హైకోర్టు డివిజన్ బెంచ్ ఇంటెరిం ఇంజంక్షన్‌ను ధృవ పరిచింది. అంతేకాదు జన్మభూమికి సంబంధించిన దావా మొత్తాన్ని శీఘ్రంగా పరిష్కరించాలని కింది కోర్టుకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. వివాదాస్పద స్థలాన్ని తమకు అప్పగించాలని నిరోహి అఖాడా 1959లో కోర్టును ఆశ్రయించింది. 1961లో వివాదం కొత్త మలుపు తీసుకుంది. డిసెంబర్ 18, 1961న ఉత్తరప్రదేశ్ సున్నీ వక్ఫ్‌బోర్డు ఫైజాబాద్ సివిల్ కోర్టులో శ్రీరామ జన్మభూమి-బాబరి కట్టడాన్ని మసీదుగా ప్రకటించాలని, మొత్తం స్థలాన్ని తమకు అప్పగించాలని మళ్లీ దావా వేసింది. నిజానికి వివాదం ఎన్నటికీ కోర్టులలోనే నలిగిపోవాలన్నది ముస్లింల వ్యూహం. దీనికి నాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వంతపాడాయి.

నెహ్రూ సర్కార్ ఆదేశాలతో అయోధ్య రామమందిరానికి వడిన తాళాలు, ఆయన మనుమడు రాజీవ్‌గాంధీ హయాంలో గాని తీయలేదు. మధ్యలో ఇందిర హయాంలోనే 1984లో ఆధునిక అయోధ్య ఉద్యమ ఘంటికలు మొదలైనాయి. తరువాతి పరిణామాలన్నీ ఇటీవలి తరం హిందువులు సాగించిన ఆఖరి పోరాటం ఫలితాలే.

హిందూదేశ చరిత్రలోను, హిందువుల చరిత్ర అంటూ ప్రత్యేకంగా ఎవరు రాసినా అందులోను, స్వతంత్ర భారతదేశంలోనూ అయోధ్య ఉద్యమం, అందులోని చైతన్యం, అకుంఠితదీక్షతో లక్ష్య సాధన దిశగా హిందూ సమాజం సాగిన వైనం ప్రత్యేక స్థానం సంతరించుకుంటాయి. స్వతంత్ర భారతదేశ చరిత్ర మీద అయోధ్య పరిణామాల ప్రభావం నిరుపమానమైనది. సాంస్కృతిక, సామాజిక, రాజకీయ రంగాల కోణం నుంచి చూస్తే అయోధ్య ఉద్యమానికి ముందుకాలం నాటి భారతదేశం, తరువాతి భారతదేశం అన్న విభజన సుస్పష్టం. ఆ మహోద్యమం భారతదేశంలో హిందువులకు మెజారిటీలమన్న స్పృహను ప్రసాదించింది. జాతిని ఆత్మవిస్మృతి నుంచి తట్టిలేపింది. ధార్మికమైన పంథాలో హిందువుల మధ్య ఐక్యతకు శతాబ్దాల తరువాత శ్రీకారం చుట్టింది. భారతీయ సమాజానికి ఇలాంటి సందేశాన్ని అందించడానికే పుట్టిన జాగృతి అందుకు తగ్గట్టే అయోధ్య ఉద్యమం పట్ల స్పందించింది.

ఆఖరి పోరాటం

ఆధునిక అయోధ్య ఉద్యమ నేపథ్యంలో బహుశా జాగృతి ప్రచురించిన తొలి వ్యాసం, (19.11.1984/ పే.3/ స్వాతి) 'రామరాజ్యంలో రాముడి బందీ.' రామజన్మభూమి, కృష్ణజన్మభూమి, కాశీవిశ్వేశ్వరుని ఆలయాలకు విదేశీ దండయాత్రలవల్ల పట్టిన గ్రహణం వీడకపోవడం, అవి ఆక్రమణలు అని తెలిసినా న్యాయం దక్కకపోవడం గురించి ఈ వ్యాసంలో ఒక ఆవేదన, ఒకింత ఆక్రోశం వ్యక్తమయ్యాయి.

With Best Compliments from



" Many views, many paths - and I have seen them all. But I don't enjoy them any more; they all quarrel..." I have come to the whole and I am a part of Him, that God is the master and I am His servant. Furthermore, I think every now and then that He is I and I am he."

(The Gospel of Sri Ramakrishna, Vol. II Page- 572)

" The Hindu religion alone is the Sanatana Dharma. The various creeds you hear of nowadays have come into existence through the will of god and will disappear again through His will. They will not last forever...The Hindu religion has always existed and will always exist."

(IBID Page - 642)


M/S. GANESH INVESTMENTS

152, Luz Church Road,

Mylapore,

CHENNAI - 600 004

అయోధ్య విముక్తికి జరిగిన తాజా మహోద్యమ నేపథ్యాన్నీ ఆ వ్యాసం వెల్లడించింది: 'యాభయ్‌వేల మంది పాదచారులై ఊరేగింపుగా దాదాపు నూట యాభయ్ మైళ్లు నడిచారు. క్రీ.శ.1528లో రాముడి గుడిని కూల్చి కట్టిన బాబరి మసీదు ఎదురుగా మహాసభ జరిగింది. మహాసభలో పాల్గొన్న 50,000 హిందువులు సరయూ నదిలో స్నానం చేసి దేవాలయ విముక్తికి ప్రతిజ్ఞ చేశారు.' అయోధ్య ఉద్యమాన్ని మొదటినుంచి కొందరు ముస్లింలు వ్యతిరేకిస్తూనే ఉన్నారు. ఆ అంశాన్నీ ఈ వ్యాసం ప్రస్తావించింది: 'సెక్యులరిజం ఛాయల్లో తమ ఆక్రమణ కొనసాగిస్తున్న ముస్లిం సమాజం హిందువుల చైతన్యాన్ని గ్రహించి న్యాయసమ్మతమైన వారి కోరికను సానుభూతితో అర్థం చేసుకుంటారని ఆశించటం జరిగింది. సాధారణ ముస్లిం మనసులో మార్పు వస్తున్నా వారి గొంతులు వినబడనీయని ఉర్దూ పత్రికలు, ముస్లిం నేతలు, ఇస్లాం కాపలాదారులు మాత్రం ఊరుకోలేదు. ప్రధానికి తంతులు పంపారు. జామియత్ ఉల్ ఉలేమా కార్యదర్శి మౌలానా ఇస్రాత్ ఉల్ హక్ ఖాస్మీ ఈ ఉద్యమంలో ఓ 'బ్రహ్మాండమైన కుట్ర' చూశారు. అల్ జమియత్ పత్రికకు రాసిన వ్యాసంలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు కూడా. ఆ పత్రిక ఉత్తరప్రదేశ్‌లో హత్యాకాండలు, రక్తప్రవాహం జరుగనున్నదని జోస్యం చెప్పింది'. అది బాబరి మసీదేనని, హిందువులకు అందులో ఎలాంటి హక్కు లేదని కూడా తానే తీర్పు చెప్పేసింది అల్ జమియత్. చాలా ఉర్దూ పత్రికలది ఇదే ధోరణి. కానీ బాబరీ మసీదు పేరుతో చాలాకాలం పిలిచిన ఆ స్థలం ముస్లింలు ఆక్రమించిన హిందూ పుణ్యస్థలాలేనని చెప్పడానికి చాలా చారిత్రక ఆధారాలున్నాయి. 'బాబర్ ఆత్మ చరిత్ర బాబర్ నామా, 173వ పేజీలో స్పష్టంగా వ్రాయబడి ఉంది. "హజరత్ ఇ కుల్ అబ్బాస్ మూసా అషిఖాన్ ఖిలందర్ సాహిబ్ గారి అనుమతితో నేను (రామ)జన్మభూమిని ధ్వంసం చేశాను. ఆ ధ్వంసిత స్థలంలో అదేచోట మసీదును నిర్మింపచేశాను" అని. అటు తర్వాత ఏ హిందువు అయోధ్యలో అడుగుపెట్టరాదనే నిబంధన కూడా విధించబడ్డది. ఔరంగజేబ్ పాలనలో తిరిగి ఆ స్థలాన్ని హిందువులు ఆక్రమించారు. కాని క్రీ.శ. 1624లో ఔరంగజేబ్ సైన్యాలు దాన్ని మరల ఆక్రమించాయి.' 20 వ శతాబ్దం నాటి హిందువు మానసిక స్థితి ఏమిటో కూడా ఈ వ్యాసం ప్రకటించింది– 'పదితరాలుగా జరుగుతున్న అన్యాయాలను గుర్తించిన హిందువు ఇక మీదట సహించడు'.



మూడో కన్ను తెరిచిన సాధుసంతులు

శతాబ్దాల తరబడి వివాదం కోర్టులలోనే ఉండిపోవడం, అందుకోసం వరుస కేసులు వేస్తూ ముస్లింలు అడ్డుపడడం హిందూ సమాజ సహనాన్ని పరీక్షించింది. ఈ ధోరణికి వ్యతిరేకంగా ఉద్యమించాలని హిందూ ధర్మాచార్యులు 1984లో ఆదేశించారు. వారి నిర్ణయం మేరకు విశ్వహిందూ పరిషత్ సరికొత్త ఉద్యమ కార్యాచరణకు సిద్ధమైంది. 1984 ఏప్రిల్ 7,8, తేదీలలో న్యూఢిల్లీలోని విజ్ఞానభవన్‌లో హిందూ ధర్మసంసద్ నిర్వహించారు. అయోధ్య రామజన్మ భూమి, కాశీ విశ్వనాథ మందిరాన్ని, మధుర శ్రీకృష్ణజన్మభూమిని అప్పగించాలని తీర్మానం చేశారు. గోరఖ్‌నాథ్ పీఠం మహంత్ అవైద్యనాథ్ అధ్యక్షులుగా శ్రీరామ జన్మభూమి ముక్తి యజ్ఞ సమితిని ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 25, 1984న బిహార్ లోని సీతామర్హి నుంచి శ్రీరామజానకి రథయాత్ర నిర్వహించి ఆయన ప్రజలను జాగృతం చేసే పనిని మొదలు పెట్టారు. ఆంజనేయస్వామి పేరుతో యువజన సంఘాన్ని ఏర్పాటుచేయాలని ధర్మసంసద్ నిర్ణయించింది. భజరంగ్ దళ్ ఏర్పాటుతో లక్షల సంఖ్యలో యువకులు ఈ సంఘటన యజ్ఞంలో చేరడం మొదలు పెట్టారు.

1985 అక్టోబర్ 31, నవంబర్ 1న రెండు రోజులు ఉడిపిలో పూజ్య పెజావర్ స్వామీజీ అధ్యక్షతన హిందూ ధర్మసంసద్ సమ్మేళనం జరిగింది. మార్చి 8, 1986 శివరాత్రికి శ్రీరామ జన్మభూమిని హిందూ సమాజానికి దత్తం చేయకపోతే దేశమంతటా సత్యాగ్రహం చేయాలని తీర్మానించారు. రామ జన్మభూమిని స్వాధీనం చేయకపోతే ఆత్మాహుతి చేసుకుంటానని అయోధ్య లోని దిగంబర్ అఖాడాకు చెందిన మహంత్ శ్రీరామచంద్రదాస్ (1950 నుంచి ఫైజాబాద్ సివిల్ కోర్టులో న్యాయపోరాటం చేసినవారు) అప్పుడే ప్రకటించారు. అప్పటికి ఆయన వయసు 75 సంవత్సరాలు.

తెరుచుకున్న తాళాలు

ఈ పరిణామాలతో అయోధ్య జాతీయ ప్రాముఖ్యం కలిగిన అంశంగా మారింది. నాటి యూపీ ముఖ్యమంత్రి వీర బహదూర్ సింగ్ అయోధ్యకు వెళ్లాడు. ఆయన్ను కలిసిన విశ్వహిందూ పరిషత్ పెద్దలు జన్మభూమి ద్వారానికి అక్రమంగా తాళం వేశారని ఇది చట్టవిరుద్ధమని సింగ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయం తెలిసిన న్యాయవాది అశోక్ చంద్రపాండే శ్రీరామజన్మభూమి కట్టడం తాళాలు తెరిపించాలని కోరుతూ ఫిబ్రవరి 1,1986న ఫైజాబాద్ జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 1949లో తాళాలు ఎవరు వేశారు? వేయాలని ఎవరు ఆదేశించారు వంటి విషయాలకు సంబంధించి యూపీ ప్రభుత్వం వద్ద ఎలాంటి రికార్డులు లేవని తెలియడంతో జిల్లా సెషన్స్ జడ్జి కె.ఎం.పాండే వెంటనే తాళాలు తెరవాలని ఆదేశించారు. అయితే జిల్లా పోలీసులు తాళాలు తెరిచేందుకు ముందుకు రాలేదు. శ్రీరామజన్మభూమి ట్రస్ట్ సభ్యులు సత్యాగ్రహానికి దిగుతామని హెచ్చరించడంతో చివరకు తాళాలు తెరిచారు.

చాలా సంక్లిష్ట పరిస్థితుల మధ్య, ఇంకా చెప్పాలంటే చాలా అనివార్యతల నడుమ ఫిబ్రవరి 1, 1986న అయోధ్య రామయ్యను దర్శించుకునే అవకాశం హిందువులకు వచ్చింది. 'ఎన్నేళ్ల కల నేటికి ఫలించింది!' (10.2.1986/పే.1/ సిరి) శీర్షికతో ఆ శుభవార్తను జాగృతి వెలువరించింది. ఇలా సాగింది వార్త: 'భారతదేశంలోని హిందువులందరికీ ఈ నెల ఒకటో తేదీ నిజంగా పర్వదినం. ఆనాడు శ్రీరామ జన్మభూమి విముక్తమయింది. అవతారమూర్తి, ఆజానుబాహువు, సప్తాశ్వరథారూఢ సూర్యోపాసకుడు రామచంద్రుడు జన్మించిన ఆ పవిత్ర స్థలాన్ని దర్శించే హక్కు, అవకాశం గత 32 సంవత్సరాలుగా హిందువులకు లేకుండా పోయింది. ఆ హక్కు మరల హిందువులు సాధించుకున్న తేదీ ఈ నెల మొదటి తేదీ.' ఈ వ్యాసంలో హిందువులకు ఒక హెచ్చరిక, జరిగిన పరిణామం పట్ల కొంత సంతృప్తి కనిపిస్తాయి.

ఇంకా, '...ప్రస్తుతం విశ్వహిందూ పరిషత్ నాయకులు తమ ఆందోళనలు, యజ్ఞాలు ఫలించినందుకు సంతృప్తి ప్రకటించారు. అయితే ఆ స్థలంపై యాజమాన్యపు హక్కు ఎవరిదన్న అంశం ఇంకా కోర్టు నిర్ధారించవలసి ఉంది. ఆ హక్కు కూడా మనకు లభించినపుడే మరింత పర్వదినం.


సాధించినదానితో తృప్తిపడక, సాధించవలసినదే కొండంత ఉందని హైందవులంతా గుర్తుంచుకోవాల్సి ఉంది.' అంటూ అసలు కర్తవ్యం గురించి గుర్తు చేసింది.

ఇంతవరకు వరిణామాలను గమనిస్తే ముస్లింలలో పేరుకుపోయిన ఒక విచిత్ర ధోరణి, మధ్యయుగాల నాటి మానసికస్థితి వర్తమాన సామాజిక పరిస్థితులలో ఒడిదుడుకులకు కారణమని అర్థమవుతుంది. బాబ్రీ వివాదంలోని సాగతీతకు ఇదే మూలం. 'బాబ్రీ మసీదు కాకిగోల' శీర్షికతో (జాగృతి, 28.10.1991) ప్రఖ్యాత పత్రికా రచయిత ఎంవీ కామత్ రాసిన వ్యాసంలో ఇదే వ్యక్తమయింది. ప్రపంచ యుద్ధాలలో కొన్ని దేశాల నాయకులు, సైన్యాలు చేసిన అకృత్యాలకు తరువాత వారి వారసులు క్షమాపణలు చెప్పారు. భారత్‌లోని ముస్లిం పాలకులు కూడా హిందువుల పట్ల అమానుషంగా ప్రవర్తించారు. 'అయితే భారతదేశంలోని ముస్లిం నాయకులు ఎవ్వరూ కూడా గతంలో తమ పూర్వులు ఇక్కడ సాగించిన అమానుషకాండకు క్షమాపణలు చెప్పడం సబబని ఆలోచించడం లేదు' అన్నారు కామత్. అంతేకాదు, 'హిందువులు తమపై సాగిన అరాచకాలను పెద్ద మనసుతో మరచిపోవాలని వారు (ముస్లింలు) కోరుతున్నారు. క్షమాగుణం బాధితులే కలిగి ఉండాలన్నది వారి సిద్ధాంతం. బాగుంది' అన్నారు కామత్. నిజానికి మధ్య యుగాల మనస్తత్వం కలిగిన ముస్లింల సిద్ధాంతం మాత్రమే కాదు, బుజ్జగింపు ధోరణితో ఉన్న పార్టీల కోరిక కూడా ఇదే. అదే సమస్యను పరిష్కారం వైపు సాగకుండా చేసింది.

ఆ సమయంలో కేంద్రంలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం అధికారంలో ఉంది. షాబానో కేసులో సుప్రీం తీర్పును నీరుగార్చే విధంగా రాజీవ్‌గాంధీ పూర్తిగా ముస్లింలకు వంతపాడారనే ప్రచారం జరగడంతో ఆయన ప్రభుత్వమే తెరవెనుక ఉండి అయోధ్య తాళాలు తెరిపించిందనే వారూ లేకపోలేదు! తాళాలు తెరిపించారనే వార్తలతో కొంతమంది ముస్లింలను రెచ్చగొట్టారు. కశ్మీర్‌లో హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయి. 1986 డిసెంబర్‌లో ముస్లిం ఎంపీలందరూ ఏకమయ్యారు. జనవరి 26,1987 రిపబ్లిక్ డేను బహిష్కరిస్తామంటూ హెచ్చరికలు చేశారు. వీరికి కుహనా రాజకీయ పార్టీలు తోడయ్యాయి. కానీ తాళాలు తెరవడంతో హిందూ సమాజంలో ఉత్సాహం ఉప్పొంగింది. ఫిబ్రవరి 1, 1986న అయోధ్యలో సమావేశమైన హిందూ ధర్మాచార్యులు, సాధుసంతులు శ్రీరామజన్మభూమి దేవాలయంతో పాటు, పరిసర ప్రాంతాలను పునరుద్ధరించి అభివృద్ధి చేసేందుకు శ్రీరామజన్మభూమి ట్రస్టును ఏర్పాటు చేశారు. సమాజంలో శాంతిని కాపాడు కుంటూనే ఉద్యమాన్ని ముందుకు తీసుకెళతామని విశ్వహిందూ పరిషత్ నేత అశోక్‌సింఘాల్ ప్రకటించారు.

నవంబర్ 9,1989న అయోధ్యలో రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన- శిలాన్యాసం జరిగింది. కరసేవ అని పిలవకపోయినా రామ భక్తులు అయోధ్యకు వెల్లువెత్తిన తొలి ఘటన ఇది. రాజీవ్ ప్రభుత్వం చూసీచూడనట్లుగా వ్యవహరించింది. అంతలోనే బోఫోర్స్ వ్యవహారం దేశాన్ని కుదిపివేసింది. దానికి తోడు 1989 డిసెంబర్‌లో తొమ్మిదో లోక్‌సభకు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. కేంద్రంలో వీపీ సింగ్ నేతృత్వంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీనికి బీజేపీ బయట నుంచి మద్దతు ఇచ్చింది.

శిలాన్యాసం జరిగిన కొద్దిరోజులకే రామభక్తులతో 1990 ఫిబ్రవరిలో కరసేవ నిర్వహించాలని వీహెచ్‌పీ పెద్దలు భావించారు. కానీ వీపీ సింగ్ ప్రభుత్వం సమస్య పరిష్కారానికి నాలుగు





నెలల సమయం అడగటంతో కరసేవ నిర్ణయాన్ని వాయిదా వేశారు. ఈ వ్యవధిలో వీపీ సింగ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోలేదు. చర్చలకు రాబోమని బాబ్రీ యాక్షన్ కమిటీ తెగేసి చెప్పడంతో మళ్లీ సమస్య మొదటికి వచ్చింది.

కరసేవ తేదీ ఖరారు

వీపీ సింగ్ ప్రభుత్వం కోరిన, లేదా విశ్వహిందూ పరిషత్ విధించిన నాలుగు నెలల గడువు ముగింపునకు వచ్చింది. 1990 జూన్ 23-24 తేదీల్లో హరిద్వార్‌లో సమావేశమైన సాధుసంతులు తాజా రాజకీయ పరిస్థితులను కూలంకషంగా చర్చించి అక్టోబర్ 30, 1990 వ తేదీన కరసేవ ప్రారంభించాలని ఆదేశించారు. కరసేవ అంటే మందిర నిర్మాణమే లక్ష్యంగా పనిచేయడం! ఉద్యమంలో భాగంగా 1990 సెప్టెంబర్‌లో నిర్వహించిన శ్రీరామజ్యోతి కార్యక్రమం... అటక్ నుంచి కటక్ వరకు, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జాతిని సమైక్యం చేసింది. సెప్టెంబర్ 18, 1990న అయోధ్యలో తమ ప్రయాణాలను ఆరంభించిన శ్రీరామజ్యోతులు సరిగ్గా నెల తర్వాత అక్టోబర్ 18వ తేదీ దీపావళి పర్వదినాన లక్షలాది గ్రామాల్లోని కోట్లాది మంది హిందూ గృహాలకు చేరాయి. ప్రతి గ్రామం నుంచి కరసేవ కోసం ప్రతినిధులు కదిలారు.

అడ్వానీ రథయాత్ర

అయోధ్య ఉద్యమాన్ని పెను తుపానుగా మార్చిన ఘనత ఈ రథయాత్రదే. జాగృతి, 18.11.2019 నాటి ప్రత్యేక సంచికలో 'అయోధ్య రథికుడు' (క్రాంతిదేవ్ రచన) వ్యాసం ఈ విషయాలను చర్చించింది. షాబానో మనోవర్తి కేసు విషయంలో ముస్లింలను సంతృప్తి పరిచేందుకు చట్టాన్నే మార్చిన నాటి ప్రధాని రాజీవ్‌గాంధీ లొంగుబాటు ధోరణి తనను ఆలోచింప చేసినట్టు ఆత్మకథ 'నా దేశం నా జీవితం'లో అడ్వానీ రాసుకున్న సంగతిని క్రాంతి ఉదహరించారు. అలాగే రామమందిరం విషయంలో హిందువుల మనోభావాలకు సంబంధించిన న్యాయమైన డిమాండ్‌ను ముస్లింలు వ్యతిరేకించడం కూడా అడ్వానీని ఆలోచింప చేసిందని ఈ వ్యాసంలో పేర్కొన్నారు. 1986లో ఊపందుకుని, 1989 నాటి రామశిల కార్యక్రమంతో వేడెక్కిన అయోధ్య ఉద్యమం నుంచి బీజేపీ దూరంగా ఉండలేని పరిస్థితిని కల్పించాయి. 1989 జూన్‌లో పాలంపూర్ (హిమాచల్‌ప్రదేశ్)లో జరిగిన బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశం రామజన్మభూమి ఉద్యమానికి పూర్తి మద్దతు ప్రకటించింది. అక్టోబర్ 30న విశ్వహిందూ పరిషత్ తలపెట్టిన కరసేవకు తమ వంతుగా ప్రజలను సమాయత్తం చేయడానికి అడ్వానీ రథయాత్రకు సంకల్పించారు. అక్టోబర్ 23న బిహార్‌లోనే సమస్తిపూర్ వద్ద రథయాత్రను ఆపి, అడ్వానీని అరెస్టు చేసి దుమ్కాలోని నీటి పారుదల శాఖ అతిథిగృహంలో నిర్బంధించారు. మరుక్షణమే వీపీ సింగ్ ప్రభుత్వానికి బీజేపీ మద్దతు ఉపసంహరించుకుంది. ప్రభుత్వం పడిపోయింది. వీపీసింగ్ తరువాత చంద్రశేఖర్ ప్రధాని అయ్యారు. 'సింగ్ పతనానికి కారకులెవ్వరు?' పేరుతో 'ముక్కంటి' రాసిన వ్యాసం (జాగృతి, 19.11.1990) కొన్ని ఆసక్తికర విషయాలు చెప్పింది. సింగ్ ప్రకటించినట్టు సెక్యులరిజం పరిరక్షణకే రథయాత్రను నిలిపివేయించారా? కానీ సింగ్ సెక్యులరిజంలో ఎంత నిజాయితీ ఉన్నదో అరుణ్‌శౌరీ రాశారు. 'అసలక్కడ మసీదే లేదు. మీరంతా ఒక్కొక్క ఇటుక పీక్కుపోతే ఏమీ ఉండదు' అని సింగ్ వ్యాఖ్యానించినట్టు శౌరీ రాశారు. ఈ మాట బయట పెట్టినందుకే ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకునిగా ఆయన రాజీనామా చేయవలసి వచ్చిందని కూడా ఈ వ్యాసంలో



పేర్కొన్నారు. ఈ వ్యాసంలో వేసిన ప్రశ్న- 'శాంతియుతంగా సాగుతున్న రథయాత్రను సింగ్ ఎందుకు ఆపివేయించినట్టు?' ఇందుకు సంబంధించిన సలహా బీజేపీతో పాటు మరొక పక్క ఊతకర్రగా ఉన్న కమ్యూనిస్టులు ఇచ్చారని ఈ వ్యాసం విశ్లేషించింది. అయోధ్య ఉద్యమ తీవ్రతను, హిందువుల పట్టుదలను, బీజేపీ నిబద్ధతను వీరంతా కలసి తక్కువ అంచనా వేశారు.

అక్టోబర్ 30, 1990

అద్వానీ రథయాత్రను ఆపినా, అక్టోబర్ 30 నాటి కరసేవ ఆగలేదు. కానీ దీనిని నిరోధించడానికి 24వ తేదీ నుంచి యూపీలోని వేలాదిమంది ఆర్ఎస్ఎస్, బీజేపీ, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల అరెస్టులు మొదలైనాయి. 24వ తేదీన దాదాపు లక్షన్నర మందిని యూపీ ప్రభుత్వం అరెస్టు చేసి తాత్కాలికంగా ఏర్పాటు చేసిన జైళ్లకు తరలించింది. 29వ తేదీనాటికి (దేశంలో) అరెస్టైనవారి సంఖ్య ఏడున్నర లక్షలు. ఆజ్, స్వతంత్ర భారత్, దైనిక్ జాగరణ్ మొదలైన వార్తాపత్రికలు ప్రజలకు చేరకుండా పోలీసులే అడ్డుకునేవారు. చాలామంది విలేకర్లను సైతం జైళ్లలో పెట్టింది ప్రభుత్వం! యూపీలోని రెండువేల పాఠశాలలు, కళాశాలలు, సత్రాలు అన్ని తాత్కాలిక కారాగారాలుగా మారాయి. వేలాది మందితో వస్తున్న జోతిష్యపీఠం శంకరాచార్యులను పావపావ్ వద్ద అక్టోబర్ 24వ తేదీన పోలీసులు నిర్బంధించారు. ఈ అరెస్టు మొదట పోలీసులకు అలవిగాని పని అయింది. దాంతో యూపీ పోలీసులు లాఠీచార్జీ చేశారు. మహిళలు సహా అనేకమంది తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల పాలయ్యారు.

అక్టోబర్ 27 తేదీ నాటికి ఢిల్లీ, హరియాణా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బిహార్‌ల నుంచి వెల్లువలా కరసేవకులు యూపీలోకి ప్రవేశించారు. ఆ రోజున విశ్వహిందూ పరిషత్ అగ్రనాయకులు అందర్ని రాష్ట్రంలో అరెస్టు చేసింది యూపీ ప్రభుత్వం. ఘజియాబాద్ నుంచి వేలాది మంది కరసేవకులతో వస్తున్న బీజేపీ నేత మదన్‌లాల్ ఖురానాను అరెస్టు చేసింది. అదే రోజున బిహార్ నుంచి పార్లమెంట్ సభ్యుడు సుశీల్ మోదీ (తరువాత బిహార్ ఉప ముఖ్యమంత్రి), బీజేపీ యువనేత అశ్వనీ కుమార్ నాయకత్వంలో అయోధ్యకు బయలుదేరిన 15వేల మంది కరసేవకులపై బిహార్ పోలీసులు దమనకాండకు పాల్పడ్డారు. అక్టోబర్ 28వ తేదీన మధ్యప్రదేశ్‌లోని చిత్రకూట్ వద్ద బీజేపీ నేత రాజమాత విజయరాజె సింధియాను అరెస్టు చేశారు. ఆమె నేతృత్వంలో 50 వేల మంది కరసేవకులు బయలుదేరి యూపీలో ప్రవేశించారు. బీజేపీ అగ్రనేత అటల్ బిహార్ వాజ్‌పేయి, కేదార్‌నాథ్ సహానీలు విమానంలో లక్నోకు చేరుకోగానే వారిని పోలీసులు అరెస్టు చేశారు. దక్షిణ భారతం నుంచి వచ్చిన కరసేవకులకు బీజేపీ నేత ఏ. నరేంద్ర నాయకత్వం వహించారు. ఆయన నాయకత్వంలో దాదాపు 50 వేలమందికిపైగా కరసేవకులు యూపీలో ప్రవేశించారు. అక్టోబర్ 29న 2 వేల మంది కరసేవకులు కర్ఫ్యూను ధిక్కరించి అయోధ్యలో ప్రవేశించేసరికి ములాయం ప్రభుత్వం ఉలిక్కిపడింది. ఇది కరసేవకుల మొదటి విజయం!

ఉద్యమనేత, విశ్వహిందూ పరిషత్ నాయకుడు అశోక్ సింఘాల్ పోలీసులు, గూఢచారుల కళ్లుగప్పి అయోధ్యలో ప్రవేశించినట్లు వర్తమానం అందడంతో అంతా మళ్లీ ఉలిక్కిపడ్డారు.



కరసేవ

అక్టోబర్ 30 ఉదయం 9.44 నుంచి 11.44 మధ్య కరసేవకు మూహూర్తంగా నిర్ణయించారు. కరసేవకులు, భద్రతాదళాల మధ్య మొదటి పోరాటం ఆ తెల్లవారు జామున 3 గంటల వేళ సరయూ వంతెన వద్ద ప్రారంభమైంది. గోండా జిల్లా నుంచి వేల సంఖ్యలో కరసేవకులు ఆ వంతెన వద్దకు రాసాగారు. ఆరు గంటలు అయ్యేసరికి 30 వేల మందికి పైగా చేరుకున్నారు. వారిని నిలువరించడం పోలీసులకు అసాధ్యమైంది. అరెస్టుల పర్వం కొనసాగించారు. లాఠీచార్జీ చేశారు. ఆ తర్వాత కాల్పులు జరిగాయి. చాలామంది కరసేవకులు సరయూలో దూకారు. వారిలో కొంతమంది మహిళలు. నదిలో పడవలపై ఉన్న పోలీసులు ఆ నీటిలోనే మళ్లీ కొట్టారు. కొందరు మునిగిపోయారు. కొందరు ఈదుకుంటూ ఒడ్డుకు చేరారు. మూడు గంటల భీకర సంగ్రామం. ఎంతమంది కరసేవకులు మరణించారో ఎవరు లెక్క చెప్పలేకపోయారు. ఆ రోజంతా నదిలో శవాలు దొరుకుతూనే ఉన్నాయి!

విశాల హిందూ జనవాహిని మధ్యలో విశ్వహిందూ పరిషత్ నేతలు అశోక్ సింఘాల్, మరో నేత యూపీ మాజీ డీజీపీ శిరీశ్‌చంద్ర దీక్షిత్, సంత్ వామదేవ్‌జీ మహరాజ్ ఉన్నారు. వీరిని అరెస్టు చేసేందుకు యూపీ ప్రభుత్వం 10 రోజులుగా విఫలయత్నమే చేసింది. కరసేవ మూహూర్తం సమీపిస్తుండటంతో కరసేవకులు సింఘాల్ నేతృత్వంలో జైశ్రీరాం నినాదాలు చేస్తూ రామ జన్మస్థాన్ వైపునకు కదిలారు. ఒక్క ఉదుటన పోలీసులు సింఘాల్‌పై పడ్డారు. ఆయన తలపై లాఠీ దెబ్బ పడడంతో రక్తం ధారకట్టింది. దెబ్బలు పడుతున్నా ముందుకే కదులుతుండటంతో పోలీసులు అరెస్ట్ చేసి ఫైజాబాద్ ఆసుపత్రికి తరలించారు.

ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు వేలాది మంది కరసేవకులు కర్ఫ్యూను ధిక్కరించి చిన్న చిన్న సందులు గుండా పోలీసులతో పోరాడుతూ హనుమాన్ గఢీ వద్దకు చేరుకున్నారు. ఈ సమాచారం జిల్లా మేజిస్ట్రేట్ రామశరణ్ శ్రీవాస్తవకు చేరింది. కరసేవకులను వెనక్కి వెళ్లాలని బెదిరించాడు. కరసేవకులు తగ్గలేదు. జన్మభూమికి వెళ్లే చిట్టచివరి బారికేడ్‌ను సైతం ధ్వంసం చేశారు. శ్రీరామ జన్మభూమికి-కరసేవకులకు మధ్య సరిహద్దు భద్రతాదళాలు, సీఆర్పీఎఫ్ అడ్డుగోడగా నిలిచాయి.

జిల్లా మేజిస్ట్రేట్ శ్రీవాస్తవ కరసేవకులపై కాల్పులు జరపాలని BSF సైనికులను ఆదేశించారు. నిరాయుధులైన కరసేవకులు, ఇంకా వృద్ధులపై కాల్పులు జరపడానికి BSF అంగీకరించ లేదు. దాంతో కరసేవకులు ముందుకు దూకారు. శ్రీవాస్తవ మరోసారి ఫైరింగ్ ఆదేశాలు ఇచ్చాడు. ఈసారి CRPF జవాన్లు కాల్పులు ప్రారంభించారు. మొదటి వరుసలోని 12 మంది కరసేవకులు అక్కడే కుప్పకూలి అసువులు బాశారు. సహచరులు బలి అవ్వడం చూసిన మిగిలిన కరసేవకులు చొక్కా గుండీలు విప్పి ఛాతిని చూపిస్తూ ముందుకు దూకారు. కొందరు కాల్పులకు ఆదేశాలిచ్చిన జిల్లా మేజిస్ట్రేట్ శ్రీవాస్తవ వైపుకు ఊరికారు. అటు ఇళ్లపై నుంచి కాల్పుల మోత విన్న అయోధ్య ప్రజలు కూడా పోలీసులపై రాళ్ల వర్షం కురిపించారు. ఈ మధ్యలో అక్కడి నుంచి శ్రీవాస్తవ పలాయనం చిత్తగించాడు.

మధ్యాహ్నం సరిగ్గా 12 గంటలకు దాదాపు వెయ్యి మందికి పైగా కరసేవకులు అన్ని అడ్డంకులు తొలగించుకుని బాబ్రీ కట్టడం-రామ జన్మభూమి వద్దకు చేరుకున్నారు. నాలుగు నిమిషాల్లో ఆలయం తలుపులు తెరుచుకున్నాయి. రామ్‌లాలా హమ్ ఆయే హై.... అంటూ ఆనందోత్సాహాలతో జన్మస్థాన్‌పై సాష్టాంగపడ్డారు. లేచి కరసేవను ప్రారంభించారు. అక్కడ కొద్దిగా మట్టి తవ్వి

SRI SARASWATHI VIDYAMANDIR
HIGH SCHOOL- KAMAREDDY

English Medium- Nursery to 10th Class

Affiliated to Vidya Bharathi - New Delhi

Pre IIT Foundation Classes for 6th to 10th Students

OUR SPECIAL FEATURES



- ☆ Participating regular Science & Maths fair at District, State & National Level.
- ☆ Well experienced, dedicated faculty who can serve for social cause.
- ☆ Providing Basic Computer Knowledge.
- ☆ Healthy Teacher Student Ratio.
- ☆ Personality Development classes by eminent personalities.
- ☆ Transport facility in and around Kamareddy.
- ☆ Huge Library and Science Lab facilities.
- ☆ Pre-primary Education through learning by doing method.
- ☆ The best Choice for Olympiad Aspirants.



Science Fair



Ganitha Vignana Mela



Bathukamma Celebrations



Science experiment demonstration.



Pre-Primary Play School



Acharya Prasikshana Varga


Kakatiya Nagar Colony - Kamareddy

Cont : 8099106669 / 9490567960 / 9440030305

e-mail : sssmhskmr15@gmail.com | fb : Sri Saraswathi Vidyamandir Kamareddy

సంకేతరూపంలో పునాది వేయడమే కరసేవ! వారి వద్ద ఎలాంటి ఉపకరణాలు లేవు. బారికేడ్‌లను ఛేదించుకుని వచ్చిన సమయంలో దొరికిన ఇనుపరాడ్లే కరసేవకు పనిముట్లు. యువకులు ఒకరి భుజాలపై ఒకరు ఎక్కి గోపురాలపైకి చేరుకున్నారు. జాతికే కళంకమైన బాబ్రీ కట్టడాన్ని తొలగించే పనిని ప్రారంభించారు. అది కూడా ప్రతీకాత్మకంగానే! మరికొందరు యువ కరసేవకులు భగవ జెండాలను ఎగురవేశారు. అది చూసి కరసేవకులు, అయోధ్య పట్టణ ప్రజలు ఆనందంతో రోడ్లపై నాట్యాలు చేశారు. కొందరైతే భద్రతా దళాలకు దండం పెట్టారు. దాదాపు 20 నిమిషాలపాటు బాబ్రీపై కరసేవకుల పెత్తనం నడిచింది.

విశ్వహింద్ పరిషత్ నాయకుడు, యూపీ మాజీ డీజీపీ ఎస్సీ దీక్షిత్‌ను కొందరు పోలీసు అధికారులు జన్మస్థాన్ వద్దకు తీసుకువచ్చారు. లక్ష్యం నెరవేరింది,



వెనక్కి రమ్మని ఆయన కరసేవకులకు విజ్ఞప్తి చేశాడు. చాలామంది వెనక్కి మరలి వస్తున్నారు కూడా. అప్పుడే ఒక హెలికాప్టర్ తక్కువ ఎత్తులో ఎగురుతూ బాబ్రీ కట్టడం వద్దకు వచ్చింది. అందులో ఉన్న ములాయం సింగ్ యాదవ్, మంత్రి మహమ్మద్ ఆజం ఖాన్‌ను కరసేవకులు గుర్తుపట్టారు. కరసేవ జరిగిందని అర్థం చేసుకున్న ములాయం, భద్రతా దళాలకు రెడ్ అలర్ట్ సందేశాలు ఇచ్చాడు. వెంటనే ఒక అధికారి మందిరంలోపల కరసేవకులపై కాల్పులకు ఆదేశాలు ఇచ్చాడు. మళ్లీ CRPF జవాన్లే కాల్పులకు తెగబడ్డారు. ఇది ఆ రోజున నిరాయుధులైన కరసేవకులపై కాల్పులకు తెగబడిన మూడో ఘటన. ఇద్దరు మరణించారు. ఒకరు సాధువు. రెండోవారు 14 సంవత్సరాల రాజేంద్ర కుమార్‌యాదవ్. ఈ బాలుడే మొదటి సారిగా బాబ్రీ కట్టడం గోపురంపైకి ఎక్కి భగవావతాకాన్ని ఎగురవేశాడు. ఆ విధంగా శ్రీరామజన్మ భూమిలో అమరుడైన మొట్టమొదటి కరసేవకుడిగా రాజేంద్ర కుమార్ నిలిచారు. సరయూ వంతెనపై జరిగిన కాల్పులకు ఎంతమంది మరణించారో లెక్కలేదు. హనుమాన్ గఢీ వద్ద, ఆ తర్వాత జన్మభూమి వద్ద జరిగిన కాల్పుల్లో 20మందికి పైగానే కరసేవకులు రామకార్యంలో బలిదానమయ్యారు!

నవంబర్ 2, 1990

అక్టోబర్ 30 నాటి పరిణామాలతో గుండె బరువెక్కినా, 31, నవంబర్ 1వ తేదీలలో అయోధ్యలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్ని ఉన్నా పరిస్థితి ప్రశాంతంగానే ఉంది. 30వ తేదీ నాటి కరసేవకు చేరుకోలేకపోయిన వేలాదిమంది వచ్చి చేరారు. ఇంతలో పోలీసుల కస్టడి నుంచి తప్పించుకున్న అశోక్ సింఘాల్, ఎస్సీ దీక్షిత్‌లు నవంబర్ 1వ తేదీ సాయంత్రానికి మహంత్ నృత్యగోపాల్ దాస్ నివాసం మణిరాం ఛావనీ చేరుకున్నారు. మరోసారి శాంతియుతంగా మందిర ప్రవేశానికి ప్రయత్నిం చాలని నవంబర్ 2న మరోసారి ఊరేగింపుగా బయలుదేరారు. ఉదయం మణిరాం చావనీ నుంచి రెండు దిశలలో యాత్రలు ప్రారంభమయ్యాయి. కొద్ది దూరం వెళ్లగానే భద్రతా దళాలు ఎదురుపడ్డాయి. వెంటనే కరసేవకులు రోడ్డుపైనే బైఠాయించి రామనామ జవం మొదలు పెట్టారు. తనను గుర్తుపట్టకుండా తల నీలాలు సమర్పించుకున్న సాధ్వి ఉమాభారతి హిండాల్‌కో వసతిగృహం నుంచి తప్పించుకుని అయోధ్య చేరుకున్నారు. ఆమె నాయకత్వంలో ఉత్తర భారతానికి చెందిన వందలాది కరసేవకులు మరో మార్గం గుండా ముందుకు కదిలారు. మొత్తం మూడు మార్గాల్లో కరసేవకులు రోడ్లపైన ఉన్నారు. కొద్దిదూరం రాగానే మొదట ఉమాభారతిని పోలీసులు అరెస్టు చేశారు. దాంతో కరసేవకులు రోడ్డుపై పాకుతూ రామభజన చేసుకుంటూ కదిలారు.

ఇంతలో ఎక్కడి నుంచి ఆదేశాలు వచ్చాయో తెలియదు. మూడు మార్గాల్లో పాకుతూ వస్తున్న కరసేవకులపై పోలీసులు ఒక్కసారిగా బాష్పవాయు గోళాలు ప్రయోగించారు. తుపాకులను కాళ్లకు కాకుండా తలలకు గురిపెట్టారు. ఇండ్లలో తలదాచుకున్న వారిని బైటకు ఈడ్చి కాల్చారు. కరసేవకుల మృతదేహాలను తీసుకుని పోవడానికి వచ్చిన వారిని సైతం కాల్చారు. అయినా కూడా కొంతమంది కరసేవకులు ముందుకే కదిలారు.

మరణించిన కరసేవకుల్లో కలకత్తాకు చెందిన రామ్‌కొఠారీ, శరత్‌కొఠారీ అనే యువకులు ఉన్నారు. ఇద్దరు కూడా 30వ తేదీన గోపురాలపై మొట్టమొదట ఎక్కిన బృందంలో ఉన్నారు. ఈ అన్నదమ్ములను పోలీసులు పాయింట్ బ్లాంక్ రేంజిలో కాల్చి చంపారు. కరసేవకుల బలిదానం చూసి కన్నీళ్లు పెట్టుకున్న పోలీసులు కూడా ఉన్నారు. నవంబర్ 2న జరిగిన కాల్పుల ఘటనపై అయోధ్య ప్రజలు ఆగ్రహంతో ఊగిపోయారు. ఆ రోజు సాయంత్రం కనిపించిన పోలీసునల్లా రాళ్లతో కొట్టారు. బీజేపీ, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సంతాప సభలు, తిలాంజలి కార్యక్రమాలు నిర్వహించారు. వాటిలో కోట్లాది హిందూ సోదరులు పాల్గొన్నారు.

జలియన్‌వాలా బాగ్‌ను మరిపించేలా సాగిన ములాయంసింగ్ ప్రభుత్వ దమనకాండ, పోలీసుల దౌర్జన్యం, కాల్పులతో నవంబర్ 2న మరణించిన కరసేవకుల సంఖ్య జెప్పడం కష్టం! కరసేవకుల మృతదేహాలను భద్రతాదళాలు మాయం చేశాయి. 'నవంబర్ 3వ తేదీ సమాచారం బట్టి 147 మంది కరసేవకులు తుపాకీ గుండ్లకు బలి అయ్యారు' (జాగృతి, 5.11.1990). జాగృతి, 12.11.1990 సంచికలో కూడా 'ఇదీ కరసేవ గాథ', జాగృతి, 19, 11.1990 సంచికలో 'మందిర నిర్మాణం తథ్యం' పేరుతో కథనాలు ఇచ్చారు. వీటిలో వనకళ్ల వీరప్ప ఇవ్వని అదనపు సమాచారం ఉంది. 1990 అక్టోబర్ 30, నవంబర్ 2న జరిగిన కరసేవ భారత జాతి మొత్తాన్ని సమైక్యపరిచింది. దేశం నలువైపుల నుంచి భాష, ప్రాంత, కుల, వర్గ రాజకీయ విభేదాలన్నీ పక్కన పెట్టి ప్రజలందరూ హైందవ శంఖారావం పూరించారు. వీరిలో ధనికులు – పేదవారు, హరిజనులు–గిరిజనులు, బీసీలు అనే తేడా లేకుండా హిందువులందరూ ఒక్కటయ్యారు! మేమంతా హిందువులమని గర్వంగా చాటారు.

మూడో కరసేవ డిసెంబర్ 6, 1992లో జరిగింది. పెద్ద సంఖ్యలోనే కరసేవకులు హాజరయ్యారు. ఉదయం కూడా వాతావరణం ప్రశాంతంగానే ఉంది. రామకథా కుంజ్‌లో సభ ఏర్పాటు చేశారు. ఆ సభకు 70,000 మంది వచ్చారు. స్థలం వద్ద దాదాపు ఐదు వందల మంది సాధువులు పై భాగాన పూజలు చేయడానికి వెళ్లారు. కుంజ్‌లో ప్రసంగాలు సాగుతూ ఉండగానే కొందరు బయటకు వెళ్లారు. అక్కడ పోలీసులతో ఘర్షణ జరిగింది. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో దాదాపు ఎనభైమంది కట్టడం పైకి ఎక్కి గుమ్మటాలను ధ్వంసం చేసే పని మొదలుపెట్టారు. కట్టడం నేల మట్టమైంది. ప్రధానమంత్రి పీవీ నరసింహారావు చేత

SRI VIJNANA VIHARA

(REGD. NO. 247/1983)

SATYANARAYANAPURAM, VIJAYAWADA - 520 011.

(AFFILIATED TO VIDYA BHARATI - ANDHRA PRADESH)

దీపావళి శుభాకాంక్షలు

SRI VIJNANA VIHARA ENGLISH MEDIUM HIGH SCHOOL

SATYANARAYANAPURAM, VIJAYAWADA. Phone : 0866-2533634

SRI VIJNANA VIHARA ENGLISH MEDIUM SCHOOL

ENIKEPADU, Vijayawada. Phone : 0866 - 2842298

SRI VIJNANA VIHARA ENGLISH MEDIUM SCHOOL

BHAVANIPURAM, Vijayawada. Phone : 9391454525

SRI JAYARAMA VIJNANA VIHARA ENGLISH MEDIUM HIGH SCHOOL

UNGUTURU, Krishna District. Phone : 08676-284344

SRI AUROBINDO VIJNANA VIHARA ENGLISH MEDIUM HIGH SCHOOL

ADDADA, Krishna District. Phone : 9912102589

SRI VIJNANA VIHARA ENGLISH MEDIUM SCHOOL

AVANIGADDA, Krishna District. Phone : 08671-273457

SRI GUTTA SRI RAMA RAO & SMT. LAKSHMI NARASAMMA MEMORIAL VIJNANA VIHARA ENGLISH MEDIUM SCHOOL,

ELURU, Eluru District. Phone : 8555071877

NIVEDITA GURUKULAM (commencing soon)

UNGUTURU, Krishna District (For Girls only) Phone : 08676-284344

Salient features of our schools

- Value based and Stress free Education
- Conceptual and Activity based Education
- Qualified and Experienced Faculty
- Promoting culture and tradition
- Along with regular curriculum 5 Angled Education
  (Sareerak, Yoga, Music, Sanskrit, Naithika Adhyathmika)
- Student Centric Education
- Opportunity to participate in all India level competitions.

కొందరు కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు నాలుగు బీజేపీ పాలిత రాష్ట్రాలు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లలో ప్రభుత్వాలను వెంటనే రద్దు చేయించారు. ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్‌లను నిషేధించారు. కాంగ్రెస్ ఆర్ఎస్ఎస్‌ను నిషేధించడం అది మూడో సారి. అయితే ఈ నిషేధం చెల్లదంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును జాగృతి, 24.5.1993 సంచికలోను, నిషేధం చట్ట విరుద్ధమంటూ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు వివరాలను జాగృతి,7.6.1993 సంచికలోను విశ్లేషణలు వెలువరించారు.

గోధ్రా దురంతం

1989, 1990, 1992–ఈ మూడు సంవత్సరాలలోను రామభక్తులు అయోధ్యకు వెళ్లారు. నాల్గవసారి కూడా యాత్ర నిర్వహించారు. అప్పుడు



తవ్వకాల్లో బయటపడ్డ అయోధ్య ఆలయ అవశేషాలు

జరిగిన ఘోర దురంతమే గోధ్రాలో కరసేవకులు ప్రయాణిస్తున్న సబర్మతి ఎక్స్‌ప్రెస్ రైలు బోగీని దుండగులు దగ్ధం చేయడం. 'పట్టువదలని రామ సేవకుల సాహసయాత్ర: చలో అయోధ్య' (జాగృతి 4.3.2002/సీత) వ్యాసంలో ఆ వివరాలు పొందుపరిచారు. మాఘ శుద్ధ పంచమి (ఫిబ్రవరి 17, 2002) నాడు అయోధ్యలోని కరసేవాపురంలో రామజప యజ్ఞ పూర్ణాహుతి ప్రారంభమైంది. దీని తరువాత మార్చి 15న మందిరం కోసం చెక్కిన శిల్పాలను వివాదాస్పద స్థలానికి తరలించే కార్యక్రమం నిర్ణయించారు. అప్పటివరకు పూర్ణాహుతి కార్యక్రమం జరుగుతుంది. దీనికి కూడా రావాలని ధర్మాచార్యులు పిలుపునిచ్చారు. ఈ యజ్ఞవిధిలో పాల్గొని తిరిగివెళుతున్న రామ సేవకులను గుజరాత్‌లోని గోధ్రా స్టేషన్‌లో సజీవ దహనం చేశారు. నిజానికి ఆ సమయంలో కరసేవకులు అయోధ్య చేరకుండా స్టేషన్‌లలో వారిని దింపేశారు. కడప, విజయవాడ, వరంగల్‌లలో కూడా ఇది జరిగింది. సబర్మతి రైలు బోగీ దహనం తరువాత గుజరాత్ అల్లర్లు చెలరేగాయి. ఈ అంశాల మీద జాగృతి, 11.3.2002, సంచికలో సంపాదకీయం (అయోధ్య దోషులు: కాంగ్రెస్, ముస్లింలు), 'మరిన్ని గోధ్రాలు మనకొద్దు' వ్యాసం ప్రచురించారు. గోధ్రా దురంతం ముందస్తు ప్రణాళిక మేరకేనని ఈ వ్యాసంలో వ్యాఖ్యానించారు. గోధ్రా అనంతర దుర్ఘటనలు దేశాన్ని కుదిపివేశాయి. అప్పటికి కొత్తగా ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీని బాధ్యులను చేయడానికి ప్రపంచవ్యాప్తంగా కుట్ర జరిగింది. మొత్తం ప్రపంచాన్ని కుదిపిన గుజరాత్ అల్లర్ల గురించి, ఆ వివాదం గురించి, వక్రీకరణల గురించి జాగృతిలో కొన్ని వారాలపాటు చర్చ జరిగింది. 'గుజరాత్ వాస్తవాలు' (వీఆర్ రావు), 'ఇస్లామిక్ మతమౌఢ్యానికి ఆజ్యం పోస్తున్న మీడియా' (సరస్వతి) (6.5.2002), 'గుజరాత్ అల్లర్లు, మీడియా వైఖరి'(13.5.2002) కొన్ని ఉదాహరణలు. అయితే 'గుజరాత్‌లో జరిగిన సంఘటనలకు ముఖ్యమంత్రి నరేంద్ర మోదీది ఏమీ బాధ్యత లేదని మైనారిటీ కమిషన్ వైస్ చైర్మన్ త్రిలోచన్ సింగ్ లండన్‌లో ఒక సమావేశంలో చెప్పిన' నంగతి జాగృతి, 24.6.2002 సంచికలో (గుజరాత్‌పై మైనారిటీ కమిషన్ క్లీన్‌చిట్/ పే 13) ప్రచురించారు.

అయోధ్య, హిందువుల మధ్య మానసిక, ఆధ్యాత్మిక, నైతిక బంధం ఉంది. ఇది ప్రాచీనమైనది. తమ ఆరాధ్యదైవం శ్రీరామచంద్ర ప్రభువు అక్కడే జన్మించాడని వారి విశ్వాసం. ఈ విశ్వాసాన్ని తృణీకరించే, అవమా నించే పరిస్థితులు స్పైర విహారం చేస్తుంటే హిందూ సమాజం సహజంగానే మేల్కొన్నది. హిందు వులు మేల్కొంటే దానిని హిందూ మతోన్మాదంగా చిత్రించడం వారిని ఆలోచింప చేసింది. పురాణాల ప్రకారం అయోధ్య హిందూ ధార్మిక కేంద్రం. తరువాత అక్కడ రామాల యాన్ని కూల్చి మసీదు కట్టారని చారిత్రకాధారాలు చెబుతున్నాయి. అలహాబాద్ పురావస్తు ప్రదర్శనశాల సంచాలకుడు డాక్టర్ ఎస్‌పీ గుప్తా అందించిన, 'రామ జన్మభూమిపై పురాతత్వ ముద్ర' వ్యాసం (జాగృతి, 29.1.1990) ఈ అంశాలను చర్చించింది. పురాణ, చారిత్రక ఆధారాలు రెండింటిని డాక్టర్ గుప్తా చర్చించారు. వాల్మీకి రామాయణం ప్రకారం 'సరయూ నది తీరంలో ఉన్న అయోధ్య నగరం కోసల రాజధాని. ఈ నగరంలో కోసల రాజు (దశరథుడు) పెద్ద భార్య కౌసల్య శ్రీరాముని కన్నది. రాముడికి సీతతో పెళ్లయింది. దశరథునికీ ఆయన చిన్న భార్య కైకేయికీ మధ్య చెలరేగిన వివాదం ఫలితంగా రాముడు 14 ఏళ్లు వనవాసం చేయవలసి వచ్చింది' అని అందరికీ తెలిసిన సమాచారం ఇస్తూనే అయోధ్యలో మసీదు సంగతిని కూడా చెప్పారాయన. అది: 'అయోధ్యలో ముస్లింల మసీదు ఒకటి ఉంది. మధ్య ఆసియాలోని ఫర్ఘనా ప్రాంతం నుంచి వచ్చి మనదేశంపై దురాక్రమణ జరిపిన బాబర్ కాలంలో ఈ మసీదును కట్టినట్టు మసీదులో పారసీ భాషలో చెక్కిన రెండు వ్రాతలవల్ల తెలుస్తోంది. ఈ వ్రాతలు అసమగ్ర మైనవి. అసంపూర్ణమైనవి. ఈ నిర్మాణం హిజరి 935 సంవత్సరం (క్రీ.శ. 1528) జరిగినట్టు ఈ వ్రాతల వల్ల తెలుస్తోంది. నిజానికి దీన్ని నిర్మించినవాడు మీర్ బకి అని కొన్ని రాతల వల్ల తెలుస్తున్నది. బహుశా ఇతడు బాబర్ సేనాధిపతులలో ఒకడై ఉండవచ్చును' అని ఒక నిజమైన చరిత్రకారునిగా చర్చించారు. తరువాతి వారం కూడా అందించిన సమాచారం ప్రకారం ఈ కట్టడం మీద హిందూ ముద్ర ఉన్నదనే. 'ఈ మసీదులో 14 నల్లరాతి స్తంభాలు ఉన్నాయి. ఈ స్తంభాలపై అందమైన చిత్ర, శిల్పకళ ఉంది. అయితే అనేకచోట్ల శిల్పకళలను చెరిపివేయడానికి ప్రయత్నం జరిగింది' అని (జాగృతి,12.2.1990) పేర్కొన్నారాయన. పలువురు చరిత్రకారులు ఇప్పుడు అయోధ్యగా పిలుస్తున్న ప్రాంతం అసలు అయోధ్యేకాదంటూ వాదన ముందుకు తెస్తున్నారు. ఇది సరికాదనే డాక్టర్ గుప్తా అభిప్రాయపడ్డారు. 'బౌద్ధసాహిత్యంలో కూడా అనేకచోట్ల అయోధ్య అని వాడారు' అని గుర్తు చేశారు. కొందరు చరిత్రకారులు, కాంగ్రెస్ కలసి బ్రిటిష్ విభజించి పాలించు విధానంతో సమస్యను జటిలం చేశారని జాగృతి,18.11.2019 నాటి సంచిక సంపాదకీయం ఆరోపించింది. 'ఆంగ్లేయులు వేలుపెట్టేదాకా అయోధ్య హిందూ–ముస్లిం సమస్య కానేకాదు. బాబరు సేనాని మీర్ బకీ అయోధ్యలోని రామమందిరాన్ని కూల్చి దాని శిథిలాలపైన మసీదు నిర్మించాడనేది చరిత్ర. ఇస్లామిక్ దండయాత్రల ఫలితంగా కూలిపోయి మసీదులుగా మారిన అనేక దేవాలయాల్లో అయోధ్య రామ జన్మభూమి మందిరం కూడా ఒకటి. 1857లో హిందువులు, ముస్లిములు ఏకమై ఆంగ్ల పాలకులమీద తిరుగుబాటు చేయడంతో క్రైస్తవులైన ఆంగ్లేయులు ఉలిక్కిపడ్డారు. హిందువులను ముస్లిములను విడదీస్తే ఆంగ్లేయులు తమ రాజకీయ లక్ష్యాలు నెరవేర్చుకోవచ్చనే కుట్రలో భాగంగా అయోధ్య వివాదంగా మారింది.' అని వ్యాఖ్యానించిందీ సంపాదకీయం.

చరిత్ర వక్రీకరణ, అది ప్రధానంగా హిందువు

EMPOWER WOMEN IMPACT THE WORLD

STANLEY

COLLEGE OF ENGINEERING & TECHNOLOGY FOR WOMEN

A UGC AUTONOMOUS INSTITUTION

Estd. 2008



ISTE National Award for *"THE BEST WOMEN ENGINEERING COLLEGE"*

Atal Ranking *"BAND PERFORMER"* By Ministry of Education, Govt of India

Careers 360 - AAA+ GRADE

Times of India Ranking:
All India Rank - 97th, All Private College Rank - 90th
Telangana State Overall Rank - 10th
Telangana Placement Rank-9th, Research Ranking - 8th

COURSES OFFERED

BE AI & DS I CME I CSE I CSE (AI & ML) I IT I ECE I EEE

PG M.Tech- CSE I ME-ES I MBA

Code: STLW

Placements	
Company	Package (LPA)
Mu Sigma	30
Fractal Analytics	22
Hewlett Packarde	17.5
Trellix	14.5
Flipkart	13.52
Publicis Sapient	12.47
EPAM	12
Brillio	10
Model N	9.3
Demand Base	9
DBS	9
LG Soft	9
Deltax	8.5
Salesforce	8.25
Accenture	6.5
Cognizant	6.75
TTec Digital	6.3
PWC	6
Total :	1000 + Offers

WHY STANLEY

- ✓Osmania University recognized research centres For CSE & ECE
- ✓33 University Rank Holders
- ✓ 15 -Patents Published
- ✓ NPTEL recognized as an ACTIVE Local Chapter
- ✓ Faculty: 40 Ph D holders, 30 Pursuing Ph.D
  2 Pursuing Post Doctorate
- ✓ 2 Sponsored Projects MODROBS
- ✓MOUs with IIIT Hyderabad (Virtual Labs)
  IIT Bombay (Spoken Tutorials)
  IIT Madras (NPTEL)
  IIT Warangal (NMEICT)
  Institutions Innovation Council - MHRD, Govt of India
  Lincoln University College, Malaysia
- ✓Dr. G. Karthik, Associate Professor, ECE Dept, Received Research Grant of 47.6 lacs from DST, Govt. of India

Chapel Road, Abids, Hyderabad 7997186939, 7997117733 www.stanley.edu.in



K. Krishna Rao
Secretary & Correspondent
STLW & METH

METHODIST

COLLEGE OF ENGINEERING & TECHNOLOGY

A UGC AUTONOMOUS INSTITUTION

Estd. 2008

Careers 360 - AAA GRADE | TIMES RANKING - 137 All India Rank

COURSES OFFERED ATAL RANKING: BAND – PROMISING

Code: METH

BE AI & DS I CSE I CSE (AI & ML) I ECE I EEE I ME I CIVIL

PG MBA I ME - CAD/ CAM

Highest Package: 28 LPA
700+ Placements

WHY METHODIST:

- ✓ Osmania University recognized research centres for the Mechanical Engineering
- ✓ 10 University Rank holders
- ✓ 61 Patents published by students and faculty
- ✓ In-House learning Management System to monitor teaching-student mentoring process
- ✓ Dedicated mentoring with a mentor mentee ratio of 1:19
- ✓ MOUs with IIT Bombay (Spoken Tutorials)
  IIT Madras (NPTEL), ICT Academy
  Institution's Innovation Council
  Lincoln University College, Malaysia and Companies like
  Oracle, WDP and OS Crop Technologies etc……..
- ✓ Faculty : 34+ Ph D holders.
- ✓ Institutional membership in CII, ISTE, IEEE,
  ICT, IEI, IAStructE, IGBC, CSI, IETE, and HMA.



8886989522, 8886989722 Abids, Hyderabad www.methodist.edu.in


పరాశరన్

లకు అవమానకర ధోరణిలో జరగడం గురించి ఇటీవల వాదనలు వెల్లువెత్తుతున్నాయి. తుది తీర్పు వెలువడిన సందర్భంలో వెలువరించిన ప్రత్యేక సంచిక (జాగృతి, 18.11.2019/'అయోధ్య: ఓర్పు గెలిచింది, తీర్పు వరించింది') ముఖపత్ర కథనంలో ఆ చర్చ ఉంది. 'చరిత్ర వక్రీకరణ అంటే ఏదో కళాశాలలకీ, పాఠ్యపుస్తకాలకీ సంబంధించిన అంశం అనుకుంటే పొరపాటు. ఈ దేశంలో మొత్తం హిందువుల ఉనికిని ప్రశ్నించే కుట్రతో సాగిన వక్రీకరణ అది' అని విమర్శించిందీ కథనం. ఇంకా: 'ఇప్పుడు ఉత్తరప్రదేశ్‌లో ఉన్న అయోధ్య, వాల్మీకి పేర్కొన్న అయోధ్య ఒకటి కాదని రొమిలా థాపర్ అనే చరిత్ర వేధావి వాదన తీసుకువచ్చారు. మసీదు కింద హిందూ కట్టడపు స్తంభాలు బయటపడినాయి. వాటిని ఎవరో పట్టుకు వచ్చి తరువాతి కాలాలలో అక్కడ పాతిపెట్టారని ఇంకొకరు వాదించారు'. అసలు అయోధ్య వివాదం తారస్థాయికి చేరక ముందే అక్కడ హిందూ ఆలయ కట్టడ అవశేషాలు బయటపడిన మాట నిజం. రెండోసారి అలహాబాద్ హైకోర్టు ధర్మాసనం పర్యవేక్షణలో జరిగాయి. ఈ రెండు తవ్వకాలను బీబీ లాల్ అనే పురావస్తు శాస్త్రవేత్త నిర్వహించారు. నిజానికి అయోధ్య అవశేషాల విషయంలో ఈ వర్గం చరిత్రకారుల ధోరణిని 'సుప్రీంకోర్టు కూడా తప్పు పట్టింది'. మరొక ప్రముఖ పురావస్తు శాస్త్రవేత్త కెకె మహమ్మద్ 'ఇలాంటి చరిత్రకారుల ఉచ్చులో ముస్లిం సమాజం చిక్కుకున్నద'ని తేల్చి చెప్పారు. అక్టోబర్ 1, నవంబర్ 10 తేదీలలో డాక్టర్ మహమ్మద్ టైమ్స్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూలను జాగృతి 18.11.2019 సంచికలో వెలువరించారు. ఆ ముఖాముఖీ శీర్షిక 'ఆలయ ఆనవాళ్లు నిజం: వామపక్ష చరిత్రకారుల మోసం'. 1976,77 సంవత్సరాలలో అయోధ్యలో జరిపిన తొలి తవ్వకాలలో ఆయన కూడా ఉన్నారు. అయోధ్యలో మొదట ఉన్నది రామాలయమేనని బలంగా చాటిన మరొక ప్రఖ్యాత చరిత్రకారిణి డాక్టర్ మీనాక్షి జైన్. ఆమె రచనలు 'రామ అండ్ అయోధ్య', 'ది బ్యాటిల్ ఫర్ రామా' పుస్తకాలు ఎంతో ప్రసిద్ధమైనవి (జాగృతి, 18.11.2019).

అయోధ్య వివాదం ఇంత పెద్ద సమస్యగా మారడానికి కుహనా సెక్యులరిస్టులు కారణమని సంఘ పరివార్‌తో పాటు జాగృతి కూడా మొదటి నుంచి వాదించింది. నిజానికి ఈ వక్రీకరణను మొదటి నుంచి జరిగిన దుశ్చర్యలో భాగంగానే జాగృతి పరిగణించింది. 'కుహనా సెక్యులరిస్టు చరిత్రకారులు' (22.2.1993) పేరుతో రాసిన సంపాదకీయం ఇదే చర్చించింది. ఇది వరంగల్‌లో అప్పుడు జరిగిన హిస్టరీ కాంగ్రెస్ చర్చల ఆధారంగా రాశారు. చరిత్రకారుల పేరుతో ఇక్కడ చేరినవారు కమ్యూనిస్టు మేధావులని జాగృతి ఆరోపణ. రామ జన్మభూమి వివాదాన్ని తమ పార్టీ దృక్కోణానికి అనుకూలంగా మార్చుకోటానికి ప్రయత్నించారని

SINCE 1969
GAJANAN®
COMMITTED TO QUALITY
GAJANAN RICE

Shree Gajanan Industries

53 YEARS OF QUALITY & ETHICS

A Tradition Of Cultivating Rice and Earning Your Trust Since 1969

Reg. Off.
6-26-285, Gajanan Lane, Near Railway Gate,
Nizamabad - 503002, Telangana, India.
Ph no: +91 8462 220680, 221090; Fax: 232080
Email: info@gajanan.net Web: www.gajanan.net




విమర్శించింది. అయోధ్య తవ్వకాలలో బయటపడిన స్తంభాలన్నీ ఎవరో తెచ్చిపెట్టిన వంటూ చరిత్రకారుడు డాక్టర్ ఆర్ఎస్ శర్మ చేసిన వాదనను ఈ సంపాదకీయ వ్యాఖ్య తప్పు పట్టింది. 'అయోధ్యలో లభించిన సాక్ష్యాలన్నీ బయట నుంచి తెచ్చి పెట్టినవట. అసలు ఆయన సాక్ష్యాలను పరిశీలించనే లేదు. కానీ తీర్పు మాత్రం చెప్పారు. పురాతత్వ సర్వేక్షణ శాఖ కూడా విశ్వహిందూ పరిషత్ ప్రభావానికి లోనయిందట.' ఇలాంటి వాదనలు మేధావులు చేయవలసినవి కాదు.

అంతిమ తీర్పు

వివాదాస్పద కట్టడం కూలిన తరువాత తలెత్తిన సమస్య అక్కడి 2.77 ఎకరాల స్థలం మీద యాజమాన్యపు హక్కు ఎవరిది అన్నదే. దీని మీదే నవంబర్ 9, 2019న భారత అత్యున్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పును వెలువరించి, 130 ఏళ్ల న్యాయపోరాటాన్ని సుఖాంతం చేసింది. జాగృతి 18.11.2019న వెలువరించిన ప్రత్యేక సంచికలో 'అయోధ్య శ్రీరామచంద్రుడిదే' అన్న శీర్షికతో ఈ అంశాలను పాఠకులకు అందించింది. 1045 పేజీల ఈ తీర్పును ధర్మాసనం ఏకగ్రీవంగా వెలువరించింది. సున్నీ వక్ఫ్ బోర్డు, హిందూ సంస్థలు నిర్మోహి అఖాడా, రామలల్లా విరాజమాన్ అనే మూడు పక్షాల మధ్య స్థల వివాదంగానే సుప్రీంకోర్టు తీసుకుని తీర్పు చెప్పింది. ఇది రామ్‌లల్లాకే చెందుతుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్, జస్టిస్ ఏఎస్ బోబ్డె, జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ అబ్దుల్ నజీర్‌లతో కూడిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పు ప్రకటించింది. ఆ భూఖండాన్ని మూడు ముక్కలు చేయాలంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పు (2010) సమస్యను పరిష్కరించేది కాదని అభిప్రాయపడింది. ఆ తీర్పు మీదే 14 అప్పీళ్లు దాఖలైనాయి. అయోధ్య హిందువులదని చెప్పడానికే ఎక్కువ ఆధారాలు ఉన్నాయని కూడా ధర్మాసనం తేల్చింది. మసీదు నిర్మించుకోవడానికి ఐదెకరాల స్థలాన్ని అయోధ్యలోనే ఇవ్వాలని కూడా సూచించింది. 40 రోజుల పాటు ఏకబిగిన విచారించి సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. ఇందుకు పురావస్తు శాఖ ఇచ్చిన నివేదికను పరిగణనలోనికి తీసుకుంది. శతాబ్దాలుగా హిందువులు ఆ స్థలంలో పూజాదికాలు చేసుకుంటున్న వాస్తవాన్ని మన్నించింది. ఇది స్థిరాస్థికి సంబంధించిన వివాదంగానే పరిగణిస్తూ విశ్వాసాలు, నమ్మకాల ఆధారంగా కాకుండా సాక్ష్యాల ప్రాతిపదికన కేసును పరిష్కరిస్తున్నట్టు పేర్కొన్నది. ఈ కేసులో రామలల్లా తరఫున మనకాలంలో న్యాయశాస్త్ర పితామహులుగా చెప్పదగిన పరాశరన్ వాదించారు. 92 ఏళ్ల వయసులోను ఈ అసమాన న్యాయపోరాటానికి వారే నాయకత్వం వహించారు. గెలిపించారు. 'కర్మయోగి పరాశరన్' శీర్షికతో జాగృతి, 18.11.2019 నాటి సంచికలో రాజనాల బాలకృష్ణ ఆ వివరాలతో రాసిన వ్యాసం హృదయాన్ని ఉప్పొంగేలా చేస్తుంది. 40 రోజులు వాదనలు సాగితే పరాశరన్ నిలబడే రాముడి వ్యాజ్యాన్ని వాదించారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గొగొయ్ కూర్చుని వాదించమని కోరినా పరాశరన్ వృత్తి ధర్మాన్ని మనసా వాచా పాటించారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు తరఫున వాదిస్తున్న రాజీవ్ ధావన్ అసహనంతో కొన్నిసార్లు పుస్తకాలు విసిరేసినా పరాశరన్ ఏనాడూ సహనం కోల్పోలేదు. తీర్పు వెలువడిన తరువాత ధావన్‌ను ఆలింగనం చేసుకున్నారు కూడా. తరువాత పద్మ విభూషణ్ పరాశరన్ ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ నుంచి అందుకున్న కానుక ఒక శ్రీరాముడి ప్రతిమ.

అయోధ్య ఉద్యమం అంటే ఇంత సుదీర్ఘ





చరిత్రలో హిందువులు సమైక్యంగా జరిపిన తొలి సాంస్కృతిక పోరాటం. విజయం సాధించిన ఉద్యమం కూడా ఇదే అనుకోవచ్చు. అయోధ్య ఉద్యమాన్ని తక్కువ అంచనా వేసినందుకు కేంద్రంలో విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ ప్రభుత్వం కూలింది. కట్టడం పతనమైన తరువాత నాలుగు బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాలను కాంగ్రెస్ కూల్చింది. అంటే ఐదు ప్రభుత్వాలు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ రాజకీయాలలో దాదాపు సగభాగాన్ని అయోధ్య అంశమే శాసించిందంటే అతిశయోక్తి కాదు. ఇందులో మహిళ పాత్ర ప్రత్యేకమైనది. పరాయి పాలకుల మీద భారతీయులు సాధించిన చాలా విజయాలను మరుగున పెట్టినట్టే, ఈ ఉద్యమాన్ని కూడా కుహనా చరిత్రకారులు, మేధావులు మరుగున పెట్టే ప్రయత్నం చాలాకాలం చేశారు. కానీ సాగలేదు. ఎన్ని దశలు! ఎన్ని మలుపులు! ఎన్ని విన్యాసాలు! వాటిని జాగృతి నమోదు చేయగలిగింది. వ్యాసాలు, వార్తలు, విశ్లేషణలు, ఇంటర్వ్యూలు వందలలో వెలువరించింది. ఈ అంశం గురించి గళమెత్తని సంఘ పరివార్ సభ్యుడే లేరు. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా స్పందించని హిందువులు కూడా లేరనే చెప్పవచ్చు. ఆయా అంశాల మీద వెలువడిన కొన్ని వ్యాసాల గురించి ప్రస్తావించాలి.

'అయోధ్యలో రామాలయం, జాతి ఆత్మగౌర వాలయం: పూజ్య బాలాసాహెబ్ దేవరస్' (22.10.1990), 'మసీదును 3 కి.మీ. లోపల నిర్మిస్తే మేం ఒప్పుకోం: రజ్జుభయ్యా' ('21.12.1992), 'రథచక్రాల కింద రాజా' (22.10.1990), 'సింగ్ పతనానికి కారకులెవ్వరు? (19.11.1990)'బిహార్‌లో రథయాత్ర' (అడ్వాని అరెస్టు సంఘటన/ 29.10.1990), 'కరసేవకుల ఘనవిజయం', 'జాతి గర్వించదగిన రోజు' (సంపాదకీయం), ములాయం రక్తదాహం: అయోధ్యలో అమానుషం', 'కరసేవ అంటే?', 'కరసేవ కొన్ని విశేషాలు' (ఇవన్నీ 5.11.1990 సంచికలోనివి), 'కరసేవకుల అనుభవాలు' (31.12.1990), 'కరసేవ స్ఫూర్తిజ్యోతులు మహిళలు' (26.11.1990), 'అయోధ్యలో కదను తొక్కిన స్త్రీశక్తి' (21.12.1992), 'అయోధ్య రామాలయం జాతీయ గౌరవచిహ్నం' (స్వపన్‌దాస్ గుప్తా), అయోధ్య దిగ్రేట్‌బెట్రే స్క్రామ్ (బ్రిట్జ్ నుంచి) (ఈ రెండు 21.12.1992 సంచికలో), 'అయోధ్య ఘటనలు: ప్రభుత్వ వైఖరికి ప్రజల సమాధానం: గోవిందాచార్య'(11.1.1993), 'జనజాగృతికే అద్వానీ యాత్ర' (1.10.1990), 'రామమందిర ఉద్యమంలో ఆంధ్రదే అగ్రస్థానం', (25.2.2002/ ప్రవీణ్ తొగాడియాతో జాగృతి ముఖాముఖి), 'ఐదు గంటల ఆవేశం'(21.12.1992), 'రామమందిర నిర్మాణం: నమీపిస్తున్న శుభఘడియలు' (14.10.1991), 'అయోధ్య పరిణామాలు కారణ మీమాంస', (4.1.1993), 'అవిస్మరణీయ అయోధ్య' (11.1.1993/ ధారావాహిక/నేమాని), 'జాతీయ వాదంపై ప్రజాస్వామ్యాల దాడి' (25.1.1993/ బీజేపీ ప్రభుత్వాల రద్దు అంశం), 'జాతీయాదర్శాలకు ప్రతీక శ్రీరాముడు'(25.1.1993/రాంమాధవ్), 'సాధుసంతుల సమరశంఖం: దిక్కుతోచని కేంద్ర ప్రభుత్వం' (1.2.1993), 'అయోధ్య పరిణామాల అనంతరం' (23.3.1993), 'అయోధ్యపై అమెరికా వైఖరి' (29.3.1993/ఇందుశేఖర్), 'అవును! మేం చరిత్రను మార్చుతాం' (12.4.1993/పి.సతీశ్), 'రామమందిర నిర్మాణం ధర్మాచార్యుల పాత్ర' (సంపాదకీయం/5.7.1993), 'శంకరాచార్యులు మార్గదర్శకులు మాత్రమే'(12.7.1993/హెచ్‌వీ శేషాద్రి), 'నవశకానికి శంకుస్థాపన' (24.8.2020/ డా. మన్మోహన్ వైద్య), 'దురాక్రమణదారుల అవశేషాలు అవమానకరమే' (వి. భాగయ్య/10.8.2020) 'హిందూ జాగృతికి శ్రీకారం' (24.8.2020/రామహరిత), 'భారతీయతకు అద్దం పట్టిన తీర్పు' (సంపాదకీయం), 'జన్మభూమితో హిందువులకు జ్ఞానోదయం (స్వామి కమలానంద భారతి ముఖాముఖి), 'సాంస్కృతిక జాతీయవాదం, స్వాభిమానం' (ఆచార్య ముదిగొండ శివప్రసాద్), 'సుదీర్ఘ పోరాటం ఫలించింది' (వీహెచ్‌పీ తెలంగాణ అధ్యక్షుడు రామరాజు ముఖాముఖీ), 'అయోధ్య ఉద్యమానికి ఊపిరిలూదిన మఠం', 'చెక్కుచెదరని దీక్ష, సంకల్పం'(మంచెన గుండేరావు, వీహెచ్‌పీ), 'కరసేవాకాండ' 'లాఠీల మోత, తూటాల గర్జన, కరసేవకుల ఆక్రందన ఇప్పటికీ చెవులలో మార్మోగుతాయి' (రాజా విజయరఘురామ్ పటేల్), 'ముందు తెలుగువారే ఉన్నారు' (పివిఎస్‌వి ప్రసాద రావు, వీహెచ్‌పీ),'ఎంతో ఆనందంగా ఉంది'(పి. సౌభాగ్యవతి), 'లాఠీ దెబ్బలు, బుల్లెట్ గాయాలు' (రవిశంకర్ భార్గవ) (ఇవన్నీ 18.11.2019 ప్రత్యేక సంచికలోని రచనలు). 'శిల్ప సుందరం.. శిలబంధురం' (ఆలయ శిల్పకళ), 'ప్రతిమనసులోను ఒక మందిరం' (డాక్టర్ మోహన్ భాగవత్) (ఇవి 10.8.2020 ప్రత్యేక సంచికలోనివి).

కొసమెరుపు:

'వచ్చే జనవరి 26 తరువాత అయోధ్యలో దర్శనాలు: వందరోజులలో రామమందిరం సిద్ధం' అన్న చిన్న వార్తను జాగృతి,9.10.2023 సంచికలో ప్రచురించారు. ప్రతిష్ట కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతారని, తరువాత దర్శనాలు ప్రారంభమవుతాయని రామమందిర నిర్మాణ సంఘం అధ్యక్షుడు ఏఎన్ఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పిన వివరాలు ఇవి. ఇది హిందూ సమాజం సాధించిన అజరామరమైన విజయం.

కొసమెరుపు 1:ఇంతకీ అయోధ్యలో నిర్మించే కొత్త మసీదు పేరు ఏమిటి? కూలిన కట్టడానికి గుర్తుగా అదే పేరు-బాబ్రీ పేరు పెట్టారా? లేదు. ఆ మసీదు పేరు మహమ్మద్ బిన్ అబ్దుల్లా మసీద్ మాత్రమే. జాగృతి 30.10.2023 సంచికలో ప్రచురించిన చిన్న వార్త ఈ విషయం వెల్లడిస్తున్నది. ఈ మసీదును అరబ్ వాస్తుతో నిర్మించబోతున్నారు. 'కూలక ముందు బాబ్రీ మసీదు అలాగే ఉండాలని వాదించినవారూ, కూలిన తరువాత బాబ్రీని తిరిగి నిర్మించాలని వీరంగం వేసినవారూ అంతా ఏమయ్యారు? బాబర్ పేరున మసీదు ఉండడం వారికి ఇష్టం లేకపోతే స్వాగతించదగినదే. కానీ హిందువులు అంత పోరాటం చేస్తున్నా, బాబరీయే ఉండాలని పట్టుబట్టినవారు కొత్త మసీదుకు పాత పేరు ఎందుకు పెట్టలేదు. అయితే అప్పుడు చేసిన హంగామా అంతా మతకోణంతో చేసిన రాజకీయ మేనా?' అని వ్యాసంలో ప్రశ్నించడం సబబే.

జై శ్రీరామ్



దువ్వూరు యుగంధర్
ఆం.ప్ర., ప్రాంత సహకార్యవాహ, ఆర్ఎస్ఎస్

With Best Compliments From :



Satish kumar
Rahul Jhaveri

H VITHALDAS JEWELLERS

Somajiguda-Hyderabad



"Vithaldas Chambers" # 6-3-1090/2, Raj Bhavan Road,
Somajiguda, Hyderabad - 500 082. T.S.
Ph : 040-66103079, Cell : +91 8309116023 / 9391077403

Email : vithaldasjewellers@gmail.com
Instagram id : Vithaldasjewellers.h
Facebook : Vithaldasjewellers

"అమ్మమ్మా ...ఎప్పుడూ ఇలా రాస్తూనే ఉంటావు. నీకు బోర్ కొట్టదా?" రామకోటి రాయడంలో మునిగి ఉన్న అమ్మమ్మని అడుగుతున్నాడు జిష్ణు.

"ఎన్నిసార్లు గెలిచినా, ఇంకెన్ని సార్లు ఓడినా ఆ వీడియో గేమ్స్ ఆడుతూ ఉంటావు కదా...నీకు బోర్ కొట్టదా?" 'శ్రీ ఆకారంలో రామకోటి రాస్తున్న అమ్మమ్మ అంది వాడితో.

"బోర్ కొడుతోంది కాబట్టి, రకరకాల గేమ్స్ ఆడతాను. నువ్వేమో ఎప్పుడు చూసినా శ్రీరామ అనే మాటే రాస్తావు. 'శ్రీరామ జయరామ జయ జయ రామ' అంటూ హమ్ చేస్తూ ఉంటావు. ఎందుకలా?"

"ఎన్నిసార్లు అన్నా, ఎన్నిసార్లు విన్నా విసుగు రానిది రామ నామం నాన్నా...! ఆ రుచి నేనేం చెప్పగలను? రామదాసుగారంటారు, 'కదళీ ఖర్జూరాది ఫలముల కధికమౌ శ్రీరామ నీ నామమేమి రుచిరా!' అని. శ్రీరామా అంటే, ఆయన్ని పిలవడం, జయరామ అంటే ఆయన్ని స్తుతించడం. రాముడి కన్నా కూడా రామనామం శక్తిగలది... తెలుసా?"

"అదేంటి?" అమ్మమ్మ ఆనుకుని సెటిల్ అయిపోయాడు.

జిష్ణుకి అనుమానం వచ్చిందంటే, అది తీర్చాల్సిందే! లేకపోతే, వేపుకు తింటాడు. అమ్మమ్మ ఏం చెప్తుందా అని ఓ చెవి అటేసి పని చేసుకుంటున్నాను. రాఘవగారు కూడా చూస్తున్న టీవీ మ్యూట్‌లో పెట్టి మరీ వినడం గమనించాన్నేను.

"చెప్పేదా మరి...! విను... రాములవారు రావణవధ తర్వాత అయోధ్యకొచ్చి పట్టాభిషేకం చేసుకున్నారు కదా...! ఒకరోజు ఆయన నిండు కొలువులో సీతా సమేతంగా కూర్చున్నారు. పరివారమంతా ఉన్నారు. ఆంజనేయస్వామి గబగబా రాజమందిరానికి వస్తుండగా, నారద ముని ఎదురొచ్చి, 'హనుమా... ఈ రోజు దర్బారులోకి విశ్వామిత్రులవారొస్తున్నారు. నువ్వు మాత్రం ఆయనకి నమస్కారం చెయ్యొద్దు' అంటాడు.

" ఆమ్మో... విశ్వామిత్రుడు కోపిష్టి మాష్టారు కదమ్మమ్మా..! శాపం ఇచ్చేస్తాడు కదా... ఎలా అమ్మమ్మా...? హనుమంతుడు నా ఫేవరేట్ గాడ్.... చెప్పు... చెప్పు...!" అదేదో తన ఎదురుగా



జరుగుతున్నట్లు వాడి అనుభూతి.

"ఎలా ఏముంది? హనుమ విశ్వామిత్రుడికి వందనం చేయలేదు. విశ్వామిత్రుడికి రానే వచ్చింది కోపం.' శ్రీ రామా...నీ భక్తుడిని అని ఈ మారుతికి గర్వం పెరిగిపోయింది. నీ గురువునైన నన్ను అవమానించాడు కాబట్టి నువ్వు రేపు సాయం సంధ్య లోపు, హనుమని సంహరించాలి..ఇది నా ఆజ్ఞ!"



అనేశాడు.”

పని ఆపేసి నేనూ, టీవీ కట్టేసి రాఘవా అమ్మ దగ్గరకొచ్చేసాం. బిక్క మొహం వేసుకుని చూస్తున్నాడు జిష్ణు.

“అప్పుడేమైందంటే, ‘నారదమునీంద్రా... ఇదేంటయ్యా...? నా కొంప ముంచేశావు కదయ్యా.! నా రాముడి చేతిలో పోవడంకన్నా అదృష్టమే ముందిలే కానీ, నేనేమో రాముడిని విడిచి ఉండలేను. ఆయనేమో, తండ్రి ఆజ్ఞ, గురువు ఆజ్ఞ మీరలేదు. ఇప్పుడేదో మార్గం నువ్వే చెప్పు!” అనడుగుతాడు హనుమ. అప్పుడేమో, ‘హనుమా... నీకు తెలుసు కదా, నేనేం చేసినా లోక కళ్యాణం కోసమే అని! రేపు బ్రాహ్మీ ముహూర్తంలో సరయూ నదిలో నడుము దాకా మునిగి ఉండి, ఆగకుండా రామనామం జపిస్తూనే ఉండు. అంతా రాముడే చూసుకుంటాడు,’ అని చెప్పి నారదముని కాస్తా మాయమైపోయాడు.”

“అప్పుడు?”

“ చెప్తానాగు... రాముడికి బోలెడు బాధేసింది. సీతమ్మకైతే ఏడుపాగలేదు. అందరూ దిగులు



పడిపోసాగారు. ‘హనుమని ఏమీ చేయొద్దు’ అని, రాముడిని బ్రతిమిలాడసాగారు. కానీ, అక్కడున్నది విశ్వామిత్రుడు. కళ్లెర్రచేసాడంటే, నిమిషాల్లో వినాశనం చెయ్యగలడు. పాపం రామయ్య ఏమీ చేయలేక, మర్నాడే హనుమకు మరణశిక్ష అని ప్రకటించి, కొలువు చాలించాడు,” ఆగింది అమ్మ.

ఉద్విగ్నంగా వింటున్నాం అందరం.

“మరి అంజనేయుడు ఊరుకుంటాడా? ఇదిగో ఈ సరయులో మునిగి ఒక్క లిప్తపాటు కూడా ఆపకుండా, ‘శ్రీరామ శ్రీరామ’ అంటూ జపం చేస్తూనే ఉన్నాడు. సీతారాములు, పరివారము, అందరూ సరయూ తీరానికి చేరారు. విశ్వామి త్రుడు సైగ చేయగానే, అంజనేయుడి మీదికి, రాముడు బాణం వదిలాడు.”

“అప్పుడేమయింది అమ్మమ్మా...?” ఏడుపొచ్చేస్తోంది జిష్ణుకి.

‘‘ఏమవుతుంది? వద్దాలుగువేలమంది రాక్షసుల్ని, ఆఖరికి రావణాసురుడిని కూడా చంప గలిగిన రామబాణం హనుమని ఏమీ చేయలేక ఆయన్ని అలా తాకి, పువ్వు రాలినట్లు రాలి నీటిలోకి జారిపోయింది.”

“వెరీ నైస్....అప్పుడు....?”

“రాముడు బాణాలు వేస్తూనే ఉన్నాడు, అవన్నీ హనుమని తాకడం పువ్వుల్లా రాలడం, అందరికీ ఆశ్చర్యమే..! అప్పుడన్నాడు నారదుడు ‘శ్రీరాముని కన్నా ఆయన నామమే శక్తిమంతమైనది’ ఇది నిరూపించడానికే ఇలా చేయాల్సి వచ్చింది అని.”

కథతో పాటు రామకోటి రాయడం కూడా ముగించింది అమ్మ.

నా చిన్నప్పటినుంచీ చూస్తున్నా, అమ్మకి రామాయణం చాలా ఇష్టం. అయోధ్యకి వెళ్లాలని చిరకాల కోరిక. ఎప్పుడూ ఏదీ కోరని అమ్మ ‘బాల రాముడిని చూడాలని ఉందే, నాన్నకి కూడా ఉండేదీ ఆశ. తీరనే లేదు.’ చాలా సార్లు అంది. అందుకే, ఎలాగోలాగ, అయోధ్యకి వెళ్లడానికి తీరిక కుదుర్చుకోవాలని ఇప్పటికిప్పుడే నిర్ణయించుకున్నాను.

* * *

అయోధ్య!

ఒళ్లు, మనసు పులకితమైపోతోంది ఆ పేరు వింటేనే. సాక్షాత్తూ శ్రీ రామచంద్రుడు ముగ్గురమ్మల మురిపాలు పంచుకుని, దశరథులవారి చేయి పట్టి అడుగులు నేర్చి, తమ్ముళ్లతో పరుగులు తీసి, సరయూ తీరాన సీతమ్మతో విహారాలు చేసిన పునీతమైన నేల. కష్టాలకోర్చి, కమనీయమైన పాలననందించిన రామరాజ్యం.

“పిబరే రామ రసం. రసనే పిబరే రామరసం” అమ్మ సరయూ జలాలలో తృప్తి తీరా స్నానం చేస్తూ పాడుతున్న పాట నిశ్శబ్ద ప్రకృతిలో ప్రతిధ్వనించింది. తీరంలో కొలువున్న ప్రతి రాయి రామనామాన్ని జపిస్తున్న మునిలా అగుపిస్తూంటే, రాఘవగారు నీటిలో నడుము దాకా మునిగేలా కూర్చుని ప్రాతఃసంధ్యా వందనాన్ని చేసుకోసాగారు. అలల సవ్వడిలో జిష్ణుకి తన వేణువు విన్పిస్తున్నట్లుంది, ఒడ్డున ఇసుకలో కూర్చుని స్వరాలను గణించుకుంటున్నాడు. సంతోషం. వాడి పోని వైభవాలను గుర్తు చేస్తున్న ట్లున్న పక్షుల కిలకిలారావాలు. నేను నేను కానట్లు, మనసు మబ్బుల్లో తేలిపోతున్నట్లు అనుభవించడం తప్ప మాటల్లో చెప్పలేని ఆనందం కలుగుతోంది.

“మాజీ...మాజీ...బందర్...ఆప్ కా మొబైల్ లేకే గయా....!” ఎవరో పిల్లవాడి గొంతు విని ఉలిక్కిపడి

వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది

వెనక్కి చూసాను. దూరంగా పున్నాగ పూల చెట్టు కొమ్మల్లో కూర్చుని నా మొబైల్ ఫోన్‌ని కొరికి కొరికి రుచి చూస్తోందో కోతి. ఎప్పుడొచ్చిందో, నా హ్యాండ్ బాగ్‌లో నుంచి ఎత్తుకు పోయినట్లుంది. కంగారుగా అరుస్తూ, అటు వైపు పరుగెత్తాను. పల్లికిలించి, నన్ను భయపెట్టిందది.

ఎప్పుడొచ్చిందో అమ్మ, “ష్...ఏమనకు. తన స్వామి దగ్గరికొచ్చి, తినడానికేమీ ఇవ్వకపోతే ఊరుకుంటాడా మారుతి?” అంటూ సంచీలో దాచిన జామకాయలు చూపించింది. ఏమనుకుందో ఏమో, కొమ్మ ఉయ్యాల మీదినుంచీ దూకి, జాగ్రత్తగా అమ్మ ముందు నా ఫోన్‌ని పెట్టేసి, జామకాయ అందుకుంది కోతి. బిలబిలమంటూ చేరాయి ఇంకొన్ని. సంచీ బోర్లించింది అమ్మ. తలా ఒకటీ ఎత్తుకుపోయాక, దుస్తులు మార్చుకుని రామ్ లాలా దర్శనానికి నడక మొదలెట్టాం.

రాబోయే భవ్య మందిర నమూనా ముచ్చట గొల్పుతోంది. కట్టడ నిర్మాణానికి వాడుతున్న ప్రతి ఇటుక పైనా రామ నామం చెక్కి ఉంది. సన్నగా రామ భజన సాగుతోంది. రామాలయ నిర్మాణం మొదలైనప్పటి నుంచీ రామ నామం అహర్నిశలూ సాగుతూనే ఉందట. సతీ, సోదర సమేతంగా కొలువై ఉన్న రామయ్య సుందర స్వరూపం మనసున ముద్రించుకున్నాం. స్వామిని హృదయంలో నిలుపు కున్న హనుమ కోవెలను, రామకథను అజరామరం చేసిన వాల్మీకి మందిరాన్ని దర్శించాం. వాల్మీకి మహర్షితో కుశలవులున్న ఆలయమది.

“సీతమ్మకి అమ్మా, నాన్న ఈ మహర్షే అయి పురుడు పోశారు. చూడు...! పొత్తిళ్లలో ఉన్న కవలలను ఎంత ఆర్తిగా చూస్తున్నారో తాతగారు!” రామాయణంలోని ముఖ్య ఘట్టాలను చిత్రించిన కుడ్యాలను చూస్తూ అంది అమ్మ.

‘‘అమ్మమ్మా...తొమ్మిదివేల సంవత్సరాల మునుపు నిర్మించిన నగరమట ఈ అయోధ్య. కోసల దేశానికి రాజధాని ఇది. ఎవరూ, ఎప్పుడూ యుద్ధంలో ఓడించలేకపోయారట, అందుకే దీన్ని

అయోధ్య అంటారుట," చెప్పాడు జిష్ణు, వాడి సంస్కృతం మాష్టారు చెప్పిన దాన్ని గుర్తు చేసుకుంటూ.

" పట్టాభిషేకం తరువాత రామచంద్రుడు తనకు సాయం చేసిన వారందరికీ కానుకలిచ్చారట. ఆత్మీయుడైన హనుమంతునికి తన నివాసానికంటే ఎత్తైన ప్రదేశంలో స్థలం ఇచ్చాడని అంటారు. 'హనుమదాలయం' మెట్లెక్కుతూ అన్నారు రాఘవ.

వడివడిగా నడిచి రాములవారి దర్శనం వరుసలో నిల్చున్నాం. అయోధ్య క్యూ కాంప్లెక్స్ అంతా మూడంచెల రక్షణతో ఉంది. మెష్‌కి అవతల నుంచి వందలాది కోతులు. వాటికి ఏమైనా ఇద్దామంటే మా చేతుల్లో డబ్బున్న పర్సు తప్ప మరేదీ లేదు. భద్రతా కారణాల వలన, అన్నింటినీ డిపాజిట్ చేసుకున్నారు ఆలయ నిర్వాహకులు.

"పళ్ల చెట్లున్నా బావుండేది, వాటితో కడుపు నింపుకునేవి. ఏమిటో, అన్నీ పిచ్చి చెట్లే!" కోతులు ఆశగా ఇనుప కంచెలు సందుల్లోంచి చేతులు చాపుతూంటే బాధనిపించింది రాఘవగారికి.

ఇంకొంత ముందుకు వెళ్లాం. బంగారు మంట పంలో కొలువై ఉన్నారు కమనీయ దంపతులు. మనసారా సీతా, లక్ష్మణ సమేత శ్రీరాముల వారిని చూసాం. చిరునవ్వులు చిందిస్తున్న చిన్నారి విగ్రహాలు. అంతటి అయోధ్యానగరంలో, ఇంత చిన్న విగ్రహాలేంటీ అనిపించింది నాకు. ఇచ్చిన ప్రసాదం తింటూ, మావాడు అనేశాడు కూడా ఆ మాట.

"బాలకాండ అంతా అయోధ్యలోనే కనుక, బాల రాముడి గుడి ఇది. పదండి.. అక్కడేదో మరో ఆలయం ఉంది," దారి తీసింది అమ్మ.

అది దశరథుల వారికి, కౌసల్యా దేవికి కట్టిన గుడి. వారి సన్నిధిలో చిన్నారి రామయ్య వేంచేసి ఉన్నాడు. మనసారా వారికి దండం పెట్టుకుని దర్శిస్తూంటే, అరణ్యానికి వెళ్లడానికి అనుమతి నీయమని కౌసల్యకి నమస్కరిస్తున్న సీతా రాముల వర్ణ చిత్రం కనిపించింది.

"ఆ తల్లి బాధ వర్ణనాతీతం," అన్న అమ్మ మాటలకి అడ్డొచ్చారు రాఘవ గారు.

"తల్లే అనేముందత్తయ్యగారూ? తండ్రికి మాత్రం ఉండదా, తెల్లవారితే పట్టాభిషిక్తుడు అవ్వాల్సిన కొడుకును పద్నాలుగేళ్లపాటు కీకారణ్యాలకు పంపడం, దశరథుడికి మాత్రం సంతోషం కల్గించే విషయమా?"

"కాదనను, కానీ ఆ తల్లి పరిస్థితి వేరు రాఘవ! భర్త ప్రేమకు కౌసల్య ఏనాడో దూరమైంది. ఎన్నాళ్లో ఎదురు చూసిన సోముల పంట, 'తన' అనుకున్న ఒక్కగానొక్క కొడుకు తిరిగి వస్తాడో, రాడో



అది దశరథుల వారికి, కౌసల్యా దేవికి కట్టిన గుడి. వారి సన్నిధిలో చిన్నారి రామయ్య వేంచేసి ఉన్నాడు. మనసారా వారికి దండం పెట్టుకుని దర్శిస్తూంటే, అరణ్యానికి వెళ్లడానికి అనుమతి నీయమని కౌసల్యకి నమస్కరిస్తున్న సీతా రాముల వర్ణ చిత్రం కనిపించింది.

తెలియదామెకి. వచ్చినా అప్పటికి తానుంటుందో ఉండదో తెలియదు. ఎండ కన్నెరుగని కోడలు 'నేను సైతం' అంటూ కానలకేగుతానంటోంది. కైకమ్మ కొడుకు ఏలే రాజ్యం రాబోతోందని అర్థమవుతోంది. ప్రాణానికి ప్రాణమైన బిడ్డకొచ్చిన కష్టాన్ని తానే భరిస్తానంటుంది కౌసల్య. రాముడితోపాటు తానూ అరణ్యవాసం చేస్తానంటుంది. తల్లి కదా! రేపనేది ప్రశ్నగా మారినపుడు ఆ మనుగడ నిండా కడగండ్లేనయ్యా!" అమ్మ గొంతుకలో జీర.

" పద అమ్మమ్మా.... కనక మహల్ కి వెళదాం," జిష్ణు టాపిక్ మార్చాడు.

" ఆగరా...ఇక్కడేదో వ్రాసి ఉంది. చదువుదాం. 'వివాహానంతరం అయోధ్యలో ప్రవేశించిన తరువాత కైకేయీ, దశరథులు వివాహ కానుకగా సీతారాములకు ఈ భవనం ఇచ్చారని నమ్మకం. ప్రస్తుత భవనం విక్రమాదిత్యుడు నిర్మించాడనే కథ ప్రచారంలో ఉంది. విక్రమాదిత్యుడు సరయూ నదిలో స్నానమాచరించి అయోధ్యా నగరంలో ప్రవేశించిన తరువాత ఆయనకు ఇక్కడ గతంలో ఉన్న భవనాలు కళ్లకు కట్టినట్లు గోచరమయ్యాయని, తరువాత విక్రమాదిత్యుడు ఇక్కడ ఆలయాలు, భవనాలు నిర్మించాడని ప్రజల విశ్వాసం.' ఇక పదండి. చూద్దాం." రాఘవగారు చదివి చెప్పాక ముందుకు కదిలి, అయోధ్య యాత్ర సంతృప్తిగా పూర్తి చేసుకుని కాశీ ప్రయాణం కట్టాం.

* * *

"మీ మావగారు సంతోషించే ఉంటారు రాఘవ! చక్కగా జరిగింది యాత్ర. కాశీలో ఆయన తిథి, గంగలో తర్పణాలు, గయలో పిండ ప్రదానం, నైమిశారణ్యంలో గోమతీ స్నానం, చక్రతీర్థ దర్శనం, ప్రయాగలో త్రివేణీ సంగమంలో పూజ అన్నీ సక్రమంగా జరిపించావు." వారణాసి ఎయిర్‌పోర్ట్‌కి క్యాబ్‌లో వస్తూంటే అమ్మ రాఘవగారితో అంది.

''మనదేముందండీ? పైవాడి దయ. మావయ్యగారి ఆశీర్వాద బలం." అంటూ ఉండగానే జరిగిందది.


ఆక్సిడెంట్.

రాంగ్ సైడ్ నుంచీ వస్తున్న అంబులెన్సుని ఢీ కొట్టింది మా క్యాబ్. కనురెప్ప పాటులో జరిగిపోయింది. డ్రైవర్‌కి దెబ్బలు తగిలాయో లేదో తెలియదు, దూకి పారిపోయాడు. అతని ప్రక్కన కూర్చున్న జిష్ణుకి ముఖం మీద గాయాలయ్యాయి. అదృష్టవశాత్తూ పైపైకి దెబ్బలే కనుక త్వరగా రియాక్ట్ అయ్యాడు. తండ్రి సాయంతో అమ్మని, నన్నూ క్రిందికి దింపేసాడు. వెనుక ఉన్న మా ముగ్గురిలో, అమ్మ కుడి చేయి వంకరపోయింది. విరిగిందని తెలుస్తూనే ఉంది. అమ్మ నుదురు రక్తసి క్తమైంది. దాదాపుగా స్పృహ కోల్పోతోంది. మా కేకలకు అందరూ పోగయ్యారు. రెండు వాహనాలకూ ముందు వైపు ఛిద్రమైంది. చకచకా అమ్మ ముఖాన నీరు చల్లి, క్రిందికి దింపాక తెప్పరిల్లింది అమ్మ.

"సీతా...మీకేం కాలేదు కదూ...! రాఘవ... మీకేం తగల లేదుగా? చిన్నా!...ఏమిట్రా అది? పన్ను ఊడినట్లుందిరా...!" చేయి కదపలేని స్థితిలో ఉన్నా అమ్మ ఆలోచన, ఆందోళన మా గురించే. "కోయీ ధిక్కృత్ నహీ హై మాజీ...! ఇంత ఆక్సిడెంట్ అయినా, మీ వాళ్లకేమీ కాలేదంటే, రావలసి ఉన్న కొండంత ఆపదని ఆ పైవాడు గోటితో సరిపుచ్చాడు. కట్టు కట్టించాలి మీకు... లేవండమ్మా...!" ఎవరో ఆపద్బాంధవుడు అమ్మకి చేయి అందించాడు.

"వద్దు. ఇక్కడొద్దు. నాకేం కాలేదులే రాఘవా...! కాదు కూడా...! మీకేం కాలేదు...అది చాలు నాకు. అయోధ్య రాముడు, కాశీ విశ్వనాథుడు ఒకరికి ఇద్దరు కాపాడుతున్నారు. సరయూ, గంగమ్మ రెండింట్లో పవిత్రమైన మన దేహాలకి ఏమీ కాదు. పదండి పోదాం . మన ఊరెళ్లాకే వైద్యం. ఆ షాల్ చుట్టేయండి నా చేతికి. మరో మాటొద్దు. విమానం అందుకోవాలి మనం. బాబూ...మరో కారు మాట్లాడండి! వెళ్లిపోతాం" వాళ్లతో స్థిరంగా అంది అమ్మ.

విమానం ఎక్కేముందే చేతిని షాల్తో చుట్టేసి, నమిలేస్తున్న నొప్పిని భరించలేక ఉబికి వస్తున్న కన్నీటిని బిగపట్టి ప్రయాణం చేసింది అమ్మ. హైదరాబాద్ వచ్చేదాకా కిక్కురుమంటే ఒట్టు. 'అంత బాధ ఎలా ఓర్చుకున్నావమ్మా?' అన్నవాళ్లందరికీ 'రామ నామ మహిమ' అన్నదే అమ్మ సమాధానం. అన్నట్లు, అమ్మ పేరు చెప్పనే లేదు కదూ... కౌసల్య.


आज़ादी का अमृत महोत्सव
G20
सीसीएल CCL
हमारा प्रयास : गरीब, ग्रामीणों एवं श्रमिकों का सर्वांगीण विकास
Energizing Nation
CENTRAL COALFIELDS LIMITED
(A Subsidiary of Coal India Limited)
Darbhanga House, Ranchi - 834001 (Jharkhand)
CCLRanchi
CentralCoalfieldsLtd
centralcoalfieldsltd
Central Coalfields Limited



జాతిని జాగృతం చేసే సంపాదకీయాలు

- దేశాన్ని విభజించడం తిరుగులేని తప్పు
- కశ్మీర్‌పై నెహ్రూ విధానం లోపభూయిష్టం
- నీళ్లు నమలకుండా వ్యాఖ్యానించే సంపాదకీయాలు
- చారిత్రక దృక్పథంతో సాగే వ్యాఖ్యానాలు

సంపాదకీయం అంటే ఏమిటి? ఒక దిన పత్రిక లేదా వారపత్రిక లేదా మాసపత్రిక సంపాదక మండలి అభిప్రాయం. సమాజంలో సంభవిస్తున్న రాజకీయ, సామాజిక, నైతిక, తదితర అంశాలపైన బాధ్యతాయుతంగా, సమ్యక్ దృష్టితో, అధ్యయన శీలంతో, ప్రజాసంక్షేమం గమనంలో పెట్టుకొని వ్యాఖ్యానించడం. అది సర్వసాధారణంగా సదరు పత్రిక ప్రాపంచిక దృష్టిపైనా, సామాజికచింతనపైనా, ఆధ్యాత్మికధోరణిపైనా అధారపడి ఉంటుంది. 'జాగృతి'కి మతం, సమాజం, రాజకీయం, లౌకిక వాదం గురించి నిర్దిష్టమైన అభిప్రాయాలు ఉన్నాయి. ఈ అభిప్రాయాలను మనసులో పెట్టుకొని 'జాగృతి' సంపాదక మండలి వర్తమాన పరిణామాల పైన గతానుభవం దృష్ట్యా, భావి బౌద్ధిక దృశ్యాన్ని పరిగణనలో ఉంచుకొని వ్యాఖ్యానిస్తుంది. ఏ పత్రికైనా సంపాదకీయాలలో చేసే పని ఇదే. ఫక్తు వ్యాపార దృష్టితో నడిచే పత్రికలకు మతైక విషయాల పైనా, సామాజికాంశాల పైనా అంతగా పట్టింపు ఉండదు. 'జాగృతి' వంటి పత్రికను నిర్వహించడం అసిధారావ్రతం. ప్రతిపరిణామాన్నీ జాగ్రత్తగా అధ్యయనం చేయాలి. నిర్దిష్టమైన భావజాలాన్ని దృష్టిలో పెట్టుకొని పరిశీలించాలి. గతంలో ఇదే పత్రిక ఏ పరిణామాలపైన ఏమని వ్యాఖ్యానించిందో గుర్తుపెట్టుకొని వర్తమానంలో అందుకు తగిన విధంగా స్పందించాలి. ఇది కత్తిమీద సాము.



కె. రామచంద్రమూర్తి
ప్రముఖ సంపాదకులు

'జాగృతి' భావజాలంలో మతానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. రాజకీయాలకూ, మతానికీ సంబంధం ఉంది. హిందూ మతానికి హానికరమైన రాజకీయాలను ఖండించడం, దోహదం చేసే రాజకీయాలను ప్రోత్సహించడం ఈ పత్రిక నిర్వర్తించవలసిన విధానం. భారతదేశానికి స్వాతంత్ర్యం ఇచ్చే ముందు బ్రిటిష్‌వారు దేశాన్ని విభజించడం, అందుకు నెహ్రూ ప్రభృతులు అంగీకరించడం ఒక తిరుగులేని తప్పు. కశ్మీర్ సమస్యను పరిష్కరించడంలో పండిట్ నెహ్రూ అవలంబించిన విధానం కూడా లోప భూయిష్టం. చైనా పట్ల ఆయన వైఖరి ప్రశ్నార్థకం. ఈ విధంగా దేశాన్ని సుదీర్ఘకాలం పరిపాలించిన తొలి ప్రధాని పట్ల అనేక ఆక్షేపణలు ఉన్నాయి. మహాత్మాగాంధీ హత్యానంతరం ఆర్ఎస్ఎస్‌ను నిషేధించడం, సర్‌సంఘచాలక్ గోళ్వాల్కర్ సహా వేలాదిమంది స్వయంసేవకులను నిర్బంధించడం, ఆర్ఎస్ఎస్‌ను నమ్మేది లేదంటూ నెహ్రూ ప్రకటించడం వంటి అంశాలపైన నీళ్లు నమలకుండా నూటిగా, నిర్మొహమాటంగా, నిర్ద్వంద్వంగా చెప్పవలసింది చెప్పడం మనకు ఈ సంపాదకీయా లలో స్పష్టంగా కనిపిస్తుంది. కాంగ్రెస్ పట్ల వ్యతిరేక భావం, ఆర్ఎస్ఎస్, జనసంఘ్, బీజేపీ పట్ల సానుకూల భావన సరేసరి. అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వం ఏర్పడినప్పుడూ, నరేంద్రమోదీ సర్కార్ నిర్మాణం జరిగినప్పుడూ 'జాగృతి' సంపాదకీయాలు హృద్యంగా, సకారాత్మకంగా, ఆశాజనకంగా ఉన్నాయి. అధికార భాష గురించి, ప్రాంతీయ భాషల గురించీ స్పష్టమైన అభిప్రాయాలు వెలువరించింది ఈ పత్రిక. హిందీ భాషను జాతీయ స్థాయిలో అధికారభాషగా పెంపొందించాలనీ, ఇంగ్లీషు పరాయి భాష అనీ, దాని స్థానం హిందీ తర్వాతనే ఉండాలనీ వాదించింది. సెక్యులరిజం అనే భావజాలం అర్థం లేనిదనీ, సెక్యులరిజం పేరు మీద మైనారిటీలను బుజ్జగించి, మంచి చేసుకోవడానికి అడ్డదారులు తొక్కడం క్షంతవ్యం కాదనీ అభిప్రాయం. గాంధీజీ పట్ల నిండైన గౌరవంతో సంపాదకీయాలు ఉన్నాయి.

విదేశాంగ విధానం పట్ల అభ్యంతరాలు, సూచనలు ఉన్నాయి. సోవియెట్ యూనియన్‌తో భారత్ అంటకాగడాన్ని 'జాగృతి' ఆక్షేపించింది. భారత కమ్యూనిస్టు పార్టీలు సోవియెట్ యూనియన్‌కో, చైనాకో మానసపుత్రికల వలె వ్యవహరించడాన్ని తప్పుపట్టింది. వియత్నాం యుద్ధం నిలిపివేయాలన్న అమెరికా నిర్ణయాన్ని స్వాగతించింది.

జాతీయ భావనకు పట్టం కట్టడం ప్రధాన బాధ్యతగా 'జాగృతి' అక్షరయజ్ఞం సాగుతోంది. భారత్ అజేయశక్తిగా ఎదగాలనీ, విశ్వగురువుగా పరిగణన పొందాలనీ ఆకాంక్ష. రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల నిబద్ధత కనిపిస్తుంది.

ప్రజాతంత్రం స్థాపించిన దివ్యముహూర్తం

ఇది ప్రజాతంత్రయుగం. భారత దేశంలో కూడా ప్రజాతంత్రం స్థాపింపబడే దివ్య ముహూర్తం సమీపిస్తున్నది. కొన్ని శతాబ్దాల దాస్యం నుంచి విముక్తి పొందిన భారతీయులకు ఇది ఒక నూతనమైన విశేషంగా కనిపిస్తూన్నది. శాసన పద్ధతులలో ప్రజాతంత్రమే ఉత్తమమయినదని

మానవ సమాజం అనేక యుగాల చరిత్రలోని అనుభవాలవల్ల గ్రహించింది. కానీ ప్రజాతంత్ర సాఫల్యానికి ప్రజల లౌకిక దాస్యాన్నుంచే కాక, మానసిక దాస్యాన్నుంచి కూడా విముక్తి పొంది స్వతంత్రులై ఉండడం చాలా ఆవశ్యకం. సమాజాన్ని అభ్యుదయ మార్గంలో నడిపే నాయకులలో ఈ గుణం తప్పక కన్పించాలి. ఇది సంభవం కాని పక్షంలో ప్రజాతంత్రం కాక, వారి అవినీతికి ఏర్పడ్డ తంత్రంగా మారడం తథ్యం" అంటూ ప్రజాతంత్ర వ్యవస్థకు నంకల్పం చెప్పుకుంటూనే కొన్ని హెచ్చరికలు చేసింది 'జాగృతి'. "దేశహితాన్ని కోరి, సమాజహితాన్ని కోరి, మాతృదేవిని సేవించే ప్రతిసంస్థకూ తగు అవకాశం ఇచ్చి తద్వారా ఏకత్వాన్ని సాధించడమే ప్రజా తంత్రానికి ప్రముఖ లక్షణమని గ్రహించడమని ప్రముఖులకు మా మనవి" అంటూ 'ప్రజాతంత్రము' (22.1.1949) అనే శీర్షికతో ప్రచురించిన సంపాదకీయం ముక్తాయించింది.

స్వయంసేవకుల నిర్బంధం

గాంధీ హత్య దరిమిలా రా.స్వ.సం.ను నిషేధించి, ఆ నంత్ర నాయకులనూ, స్వయంసేవకులనూ వేల సంఖ్యలో అరెస్టు చేయడం పట్ల 'జాగృతి' సహజంగానే ఘాటుగా స్పందించింది. అనవసరంగా రా.స్వ.సం.పైన నిందలు వేయడాన్నీ, నిషేధం విధించడాన్నీ, నిర్బంధకాండనీ నిర్ద్వంద్వంగా విమర్శించింది. ఇతర పత్రికల వైఖరి పట్ల అభ్యంతరాలు ఉండేవి. 'సముచిత నిర్ణయం' (29.1.1949) అనే సంపాద కీయంలో పత్రికలు వాస్తవ పరిస్థితులను తమ ఇష్టం వచ్చినట్లు చిత్రించడాన్ని తప్పుపట్టారు. "రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం వారు గత నెల నుంచి సాగిస్తున్న సత్యాగ్ర హోద్యమాన్ని గతవారంనుండి తాత్కాలికంగా విరమించారు. ఈ నెలా పదిహేను రోజులలోనూ యావద్భారత వర్షంలో సుమారు లక్షకు పైగా నిర్బంధాలు జరిగి ఉండవచ్చు. నిర్బంధింప బడినవారిలో, వక్రదృష్టితో కొన్ని వత్రికా ప్రకటనలలో వలె కేవలం విద్యార్థులేగాక అనేకమంది పెద్దలు, ప్రభుత్వోద్యోగులు, మంత్రులు, గవర్నరులు మొదలగువారి బంధువులు ఉన్నారు. ఇంకా విచిత్రం ఏమిటంటే స్త్రీ సభ్యత్వం లేని రా.స్వ.సం. ఉద్యమ సందర్భంలో అనేకమంది స్త్రీలు కూడా నిర్బంధింప బడ్డారు. ప్రభుత్వాన్ని భయపెట్టడం వీరి సత్యాగ్రహం లోని ఆంతర్యం కాకపోయినా మన దేశనాయకులు ఈ సత్యాగ్రహం వల్ల క్షోభించినట్లు (చెప్పడానికి) వారి (కాంగ్రెస్ వారి) జయపూర్ ఉపన్యాసాలే ప్రబల నిదర్శనాలు.

ఇలా దేశంలో వీరింత ఆందోళన తీసుకువచ్చినా వీరి వైఖరిని వివిధ పత్రికలు సమగ్రంగా కాకుండా తమ యిష్టం వచ్చినట్లు సుముఖంగాను, విముఖంగాను చిత్రించాయి" అంటూ సంపాద కీయం ఫిర్యాదు చేసింది. రా.స్వ.సం. వారు చెప్పే విషయాలను చూస్తే వారి వాంఛలు న్యాయమైనవిగానే కన్పిస్తాయి. తమ మీద ప్రభుత్వం ఆరోపించిన నేరాలను బహిరంగంగా రుజువు చేయాలనీ, లేకుండా బేషరతుగా నిషేధాన్ని తొలగించమనీ శ్రీ గురూజీ ప్రభుత్వాన్ని అర్థించడంలో తప్పేముంది?" అంటూ రా.స్వ.సం. నాయకత్వ వైఖరిని సమర్థించింది. "ఇటీవలి వార్తలను పరిశీలిస్తే ప్రభుత్వం రా.స్వ.సం.పై నిషేధం తొలగించడం విషయంలో తిరిగి రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలు తీసుకుంటున్నట్లు, బంధితులైన రా.స్వ.సం. సభ్యులను క్రమక్రమంగా విడిచి పెట్టడానికి తలపెట్టినట్లు తెలుస్తోంది. ఏది ఎట్లున్నా త్యాగశీలురు, కర్మయోగులు అయిన యువకులు గల రా.స్వ.సం. సహకారంతో నేటి మన కాంగ్రెసు ప్రభుత్వం మహాత్ముడు బోధించిన ప్రేమ, అహింస, సత్యము అనే దివ్యసూత్రాలపై అచిరకాలంలోనే ధర్మ సంస్థాపన చేయగలదని ఆశిస్తున్నాము" అనే ఆశాభావాన్ని నిర్మాణాత్మకంగానూ, సహకార దృష్టితోనూ వెలిబుచ్చింది.

'సంధి గడియలు' (9.4.1949) సంపాద కీయంలో జైళ్లలో సంఘీయులు పడుతున్న అవస్థలను ప్రస్తావించారు. "జైళ్లలో పరిస్థితి బాగులేదని సంఘీయులు ఘోషిస్తున్నారు. సాధారణ నేరస్థులపట్ల చూపించే ఆదరణ కూడా చూపడం లేదు. తిండి సరిగా లేనందున డయేరియా, డిసెంట్రీ వ్యాధులకు ఎందరో గురి అవుతున్నారు. నిమోనియాకు ఎందరో బలి అయినారు. విద్యావంతులు, నాగరికులు, విశుద్ధ జాతీయ భావాలతో దేశసేవ చేస్తూన్న వారు సంఘీయులు. వారిపట్ల ప్రదర్శించవలసిన ఆచరణ ఇదేనా?" అంటూ ప్రశ్నించింది.

'గొర్రెపిల్ల: తోడేలు' (19.3.1949) అనే శీర్షికతో వెలువడిన సంపాదకీయంలో రా.స్వ.సం. పెద్దలపైన ప్రభుత్వం మోపిన నేరాలు నిరాధారమైనవని ప్రజలు నమ్ముతున్నారని వ్యాఖ్యానించింది. "రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం మీద మోపబడ్డ నేరాలు, హింసాయుతమైన కార్యక్రమాలు సాగిస్తున్నారనీ, దోపిడీ, హత్య, గృహదహనాది కిరాత కృత్యాలను చేస్తున్నారనీ, తుదకు వీరి కృత్యాలు మహాత్ముని హత్యకు దారితీశాయనీ ఆరోపించారు. తత్ఫలితంగా 4 ఫిబ్రవరి 1948వ తేదీన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం నిషేధింప బడింది. వెంటనే వేలాది యువకులతో జైళ్లు నింపడ మారంభమైంది. ప్రజలవ్వట్లో దుఃఖం వల్ల కొంతవరకీ విషయాన్ని నమ్మారు. కానీ అటు తరువాత అవన్నీ కేవలం కల్పితాలనీ, బూటకాలనీ ప్రజలకు పూర్తిగా తెలిసిపోయింది. ఈ (గాంధీ) హత్యలో రా.స్వ. సంఘానికి సంబంధం లేదని ప్రజలు గ్రహించ గలిగారు" అనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. చివరగా ప్రభుత్వం తెగేవరకూ లాగదనీ, వివేకంతో వ్యవహరించి నిషేధాన్ని తొలగిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. "ప్రభుత్వం ఇప్పట్లో తమ చాతుర్యాన్ని ప్రకటించి, సదాసద్వివేకంతో మేలుకొరకు పనిచేస్తుందనీ, నిషేధాన్ని తొలగిస్తుందనీ విశ్వసించాలి. గొర్రెపిల్ల తోడేలు కథలో తోడేలు పాత్ర వహిస్తుందని మాత్రం అపోహ పడనక్కరలేదు. ప్రభుత్వం కూడా ఇది గుర్తిస్తుందని మా ఆశయం" అనడంలో సంయమనం, సద్భావం, పట్టువిడుపులు కనిపిస్తాయి.

"వివిధ సంఘ నాయకుల ఆమోదాన్నీ, దేశమంతటా ప్రఖ్యాతిని గడించిన పెద్దల ప్రశంసని పొందిన రా.స్వ.సంఘ ప్రణాళిక గత మాసంతో శ్రీ గురూజీ వ్రాసిన లేఖతో జతపరచబడి శ్రీ టి.ఆర్. వెంకట్రామశాస్త్రి ద్వారా భారత ప్రభుత్వ గృహశాఖ మంత్రికి పంపించడం జరిగింది... ఉభయత్రా సుహృద్భావం, సహకారం వుండాలని శ్రీ గురూజీ పెద్దల మాటలను విశ్వసించి సత్యాగ్రహం ఆవవలసిందిగా తమ అనుచరులకు నలహా యివ్వడం, యావద్భారతంలోనూ స్వయంసేవకులు ప్రశాంతతనూ, విశేషమైన క్రమశిక్షణనూ ప్రకటించి తమ నాయకుని సూచ నలను అక్షరాలా

పాటించడం మనంచూశాం" అని 'ఇంకేం కావాలి?' (30.4.1949) అనే శీర్షికతో సంపాదకీయం వెలువడింది. ప్రభుత్వానికి ఇంకేం కావాలనీ, రా.స్వ.సం. నాయకులను నిర్బంధం నుంచి విముక్తి చేసి న్యాయం ప్రసాదించాలనీ విజ్ఞప్తి చేసింది. విడుదల చేసిన తర్వాత 'సత్యమేవ జయతే' (24.7.1949) అనే సంపాదకీయంలో బేషరతుగా నిషేధాన్ని తొలగించడాన్ని రా.స్వ.సం. విజయంగా అభివర్ణించింది. "కాంగ్రెస్ ప్రభుత్వం కండ్లు విప్పింది. వదునెన్మిది నెలలుగా రాష్ట్రీయ స్వయంసేవక సంఘం మీద ఉంచిన నిషేధాన్ని షరతులు వినా తొలగించి ఇన్నాళ్ళు చేసిన దురంతాలకు కొంతవరకు ప్రాయశ్చిత్తం కావించుకొన్నది... మేరుశిఖరంలా, మహాజ్యోతిలా తమ మార్గంలో దృఢవ్రతులై నిల్చి, లక్షలాది తమ అనుయాయులకు వెల్గుచూపి 18 నెలల అగ్నిపరీక్షలో మేలు బంగారుగా భాసించబోతున్న సంఘ నాయకులు శ్రీమాధవరావ్ సదాశివ గోళ్వాల్కర్‌కు మా స్వాగతం, మా ప్రణామాంజలులు" అంటూ రా.స్వ.సం. అధినేతకు స్వాగతం చెప్పింది. స్వయంసేవకుల నిర్బంధ సమయంలో రాసిన సంపాదకీయాలలో సమత ల్యత, సంఘం పట్ల గౌరవాభిమానాలూ, కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సంశయాలూ వెలిబుచ్చడం విశేషం.

"సంఘేశక్తిః కలౌయుగే" (13.10.1949) అనే శీర్షికతో వెలువడిన సంపాదకీయం గురూజీ గోళ్వాల్కర్ వ్యాఖ్యను ఉటంకించింది. సంఘంలో ఎట్టి మార్పూ రాలేదనీ, సంఘం ఎట్టి హామీ యివ్వలేదనీ ప్రభుత్వం తనంతట తాను నిషేధాన్ని తొలగించిందనీ శ్రీ గురూజీ స్పష్టం చేశారంటూ వెల్లడించింది. రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు కాంగ్రెస్‌లో చేరవచ్చునని కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించింది. తీర్మానాన్ని సమర్థిస్తూ కొందరు, ఖండిస్తూ మరికొందరు తమ తమ అభిప్రాయాలను కూడా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ భోగరాజు సీతారామయ్య కాన్పూర్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో కొందరు వేసిన ప్రశ్నలకు సమాధానమిస్తూ "ఆర్ఎస్ఎస్ ముస్లింలీగ్, హిందూమహాసభల వంటి మతసంస్థకాదు. రాజకీయాలతో ఏ మాత్రం సంబంధంలేని సంస్థ" అని స్పష్టీకరించిన వైనాన్ని సంపాదకీయం పేర్కొన్నది. "కాంగ్రెస్‌కు శత్రువు రాష్ట్రీయ స్వయంసేవక సంఘం కాదు. కాంగ్రెస్‌లో ఉంటూ అంతఃకలహాలలో మునిగి తేలుతున్న భిన్నభిన్న వర్గాలే" అని కూడా ఆయన (పట్టాభి) విమర్శించారు." అంతఃకలహాలు కాంగ్రెస్‌కు ఇప్పుడే కాదు,



"సంఘేశక్తిః కలౌయుగే" (13.10.1949) అనే శీర్షికతో వెలువడిన సంపాదకీయం గురూజీ గోళ్వాల్కర్ వ్యాఖ్యను ఉటంకించింది. సంఘంలో ఎట్టి మార్పూ రాలేదనీ, సంఘం ఎట్టి హామీ యివ్వలేదనీ ప్రభుత్వం తనంతట తాను నిషేధాన్ని తొలగించిందనీ శ్రీ గురూజీ స్పష్టం చేశారంటూ వెల్లడించింది.

అప్పట్లో కూడా ఉండేవని ఇది నిరూపిస్తున్నది. "సంఘం కాంగ్రెస్‌ను ఎన్నడూ ద్వేషించలేదు. స్వయంగా డాక్టర్ పట్టాభి అంగీకరించినట్టు 'ఎవరో కాంగ్రెసును విమర్శిస్తున్నారని అన్నంత మాత్రాన ప్రయోజనం లేదు. కాంగ్రెసు వారే తమ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రతిరోజూ పరస్పరం నిందించుకుంటున్నారు" అని గుర్తు చేసింది.

తాను శ్రీ గోళ్వాల్కర్‌ను కలుసుకొని తమ రహస్య కార్యక్రమాలకు స్వస్తి చెప్పి, భారత రాజ్యధ్వజాన్ని గౌరవిస్తూ, భారత రాజ్యాంగం పట్ల భక్తిశ్రద్ధలు కలిగి ఉండమని ఉపదేశించినట్లు, తమ నియమావళిని ప్రకటించమని చెప్పినట్లు, దానికి సంఘ నాయకులు నిరాకరించినట్లు సర్దార్ వల్లభభాయ్ పటేల్ చెన్నైలోని రాజాజీ హాలు ప్రవేశంలో అన్నట్టు 'ఏదో తేల్చాలి...' (5.3.1949) అనే శీర్షికతో వెలువడిన సంపాదకీయం పేర్కొన్నది. ఒక పత్రికా ప్రకటనలో శ్రీ గోళ్వాల్కర్ ఇలా అన్నారు: "రా.స్వ. సం. రాజ్య ధ్వజాన్ని గౌరవించదని ఒట్టి భ్రమను వ్యాపింప జేయుచున్నారు. రాజ్యాంగపరిషత్తు మన దేశానికి యీ ధ్వజం ఉండాలని నిర్ణయించింది. స్వతంత్ర భారతం దీన్ని అంగీకరించింది. అందువల్ల ప్రతి పౌరుడూ దీన్ని శ్రద్ధా భక్తుల్తో గౌరవించాలి. రాష్ట్రీయ స్వయంసేవక సంఘం భారతదేశంలో జన్మించి భారత హితైక దృష్టితో పనిచేస్తున్నది కాబట్టి ధ్వజం పట్ల శ్రద్ధాభక్తుల్ని తప్పక కలిగి ఉంటుంది. ఇంతే కాదు, దురాక్రమణలనుంచి ఈ ధ్వజాన్ని రక్షించడానికి ప్రతి స్వయంసేవకుడూ తన ప్రాణాన్ని సైతం అర్పించడానికి సిద్ధంగా ఉంటాడు... భారత రాజ్యంగం లౌకిక (సెక్యులర్) సాంప్రదాయాన్ని అనుసరిస్తున్నది. మా సంస్థ హిందూ సంఘటన కొరకు ఏర్పడింది గాని మతరాజ్యమని స్ఫురించదు. అందువల్ల లౌకిక రాజ్యం అందరివలె మాకూ కూడా శ్రద్ధాభాజనమే... ఏ సంస్థ అయినా అభ్యుదయాన్ని పొందాలంటే రహస్యంగా పని చేయజాలదు. ...సంవత్సరాలబట్టి సంఘం హిందూప్రజల్లో సాంస్కృతిక చైతన్యాన్ని తీసుకు రావాలని ప్రయత్నిస్తున్నది. ఇన్ని సంవత్సరాలుగా కృషి చేస్తూ దేశంలో మూలమూలలా వ్యాపించిన యీ సంస్థను రహస్య సంస్థ అని అనడం ఉచితం కాదు" అని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర ధ్వజం, రాజ్యాంగం, ప్రజాతంత్ర సూత్రాల పట్ల సంపూర్ణ విశ్వాసాన్ని శ్రీ గోళ్వాల్కర్ వెల్లడించారు.

అయితే, ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ తన పార్టీ అధ్యక్షుడు పట్టాభి సీతారామయ్యతో ఏకీభవించలేదు. "తాను పట్టిన కుందేటికి..." (4.9.1949) అనే శీర్షికతో ప్రచురించిన సంపాదకీయంలో "రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘాన్ని మేం నమ్మం. వారినీ, వారి కార్యక్రమాలనూ ఎప్పుడూ ఒక కంట కనిపెడుతూ ఉంటాం" అన్న నెహ్రూను ఉటంకించింది. ఇదీ సంఘంపైన నిషేధం తొలగింపబడ్డ తర్వాత తొలిసారిగా సంఘాన్ని గూర్చి వెలువడ్డ పండిట్ నెహ్రూ వ్యాఖ్య. "భారతదేశం సంఘ్ పంథాను అవలంబించి ఉంటే ఏనాడో నశించి ఉండేది" అని పండిట్ నెహ్రూ అన్నారు. సంఘ్ గురించి నెహ్రూ చేసిన అనేక ప్రతికూలవ్యాఖ్యలను సంపాదకీయం ఉటంకిం చింది. పండిట్ నెహ్రూ తన ఉపన్యాసాలలో సూచించినట్లు ప్రభుత్వాధికారుల్లో అవినీతి, లంచగొండితనం, అశ్రద్ధా మితిమీరుతున్నాయి. కాంగ్రెస్ వాదుల్లో పదవీవ్యామోహం పెచ్చు పెరుగుతోంది. ఈ దుస్థితి నుండి దేశాన్ని రక్షించాలంటే పార్టీ సంకుచితత్వాన్నీ, పదవీ వ్యామోహాన్నీ అధిగమించి దేశభక్తినే ప్రప్రధానంగా ఎంచుకొనే త్యాగభావం ప్రతి భారతీయునిలోనూ పెంపొందాలి. భారతీయ సంస్కృతికి అనుగుణమైన ఈ మహదాశయాన్ని సిద్ధింపజేయాలనే వజ్రసంకల్పంతోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం కృషి చేస్తోంది. ఇట్టి పవిత్ర కార్యక్రమాన్ని భారతీయ సంస్కృతికి విరుద్ధమనడం కంటే నగ్నసత్యాలను గుర్తింప నిరాకరించే భారత ప్రధాని దృక్పథమే భారతీయ సంస్కృతికి విరుద్ధమనడం ఉచితమేమో!" అనే నిశిత విమర్శతో సంపాదకీయాన్ని ముగించింది.

"కాంగ్రెస్‌లో ఆర్ఎస్ఎస్ సభ్యులు చేరవచ్చు" అంటూ కాంగ్రెస్ కార్యవర్గం తీర్మానించడం పట్ల ఆర్ఎస్ఎస్ అభ్యంతరం చెప్పడమే కాకుండా కాంగ్రెస్ నాయకులలో విభేదాలు ఉన్నాయని



శుభమ్ కలుగుగాక







విదేశీ రంగుల వెలుగుల కన్నా మట్టి ప్రమిదల కాంతులు మిన్న
సంప్రదాయ దీపాల వెలుగులతో ఐశ్వర్య లక్ష్మీకి స్వాగతం పలుకుదాం...
దీపావళి శుభాకాంక్షలు




"అగ్రనాయకులలో విభేదాలు" (27.11.1949) అనే శీర్షికతో సంపాదకీయం ప్రచురించింది.

చైనాతో యుద్ధం, నెహ్రూ విధానాలపైన శరసంధానం

స్వతంత్ర భారతదేశంలో చైనాతో యుద్ధం ఒక మైలు రాయి. నెహ్రూ ప్రభుత్వం దారుణంగా విఫలమైన సందర్భం. రక్షణ మంత్రిగా కృష్ణమీనన్ నేల విడిచి సాముచేసిన వైనం దేశాన్ని నివ్వెర పరచింది. 'రక్షణ చర్యలు' (6.11.1959) అనే శీర్షికతో ప్రచురించిన సంపాదకీయంలో "చైనా దురాక్రమణకు సంబంధించి ప్రధానమంత్రి స్వరంలో స్పష్టమైన మార్పు కానవస్తోందని అంగీకరించాలి. తన పాత విధానాన్ని సమర్థించుకోవడం ఈనాటికీ మానకపోయినా (అది కష్టం అనుకోండి) మొత్తం మీద మాటల సరళిలో తేడా ఉంది. కానీ రాజకీయవేత్తల మాటలను బట్టి మనం ఉబ్బిపోవలసింది ఏమీలేదు. మరి మూడు రోజులకు పాకిస్తాన్ ఇవ్వబడుతుందనగా నెహ్రూగారూ, జిన్నాగారు కలలుగనే పాకిస్తాన్ వెయ్యేండ్లకైనా ఏర్పడదని గంభీరోపన్యాసం చేశారు. అందువల్ల నెహ్రూ మాటలకూ, చేతలకూ చాలాదూరం ఉండడం సాంప్రదాయకంగా వస్తున్నదే. కనుక మనం పరిశీలించవలసింది ఆయన చేతలను. ప్రస్తుతం కొన్ని భూభాగాలు చైనా ఆక్రమణలో ఉన్నాయి. కొందరు మనవారు వారి చేతుల్లో ఉన్నారు. కొందరు వారి చేతుల్లో హతమైనారు. ఈ విషయంలో ఆయనేమి చేయదలిచారో ప్రజలకు స్పష్టం చేయాలి" అని అడిగింది సంపాదకీయం. "రెండవది రక్షణమంత్రిని మార్చే సమస్య. చైనా దురాక్రమణ సందర్భంలో ఇది ఒక అత్యవసర విషయం. ఆ రక్షణ మంత్రినీ, పాత రక్షణ విధానాలనీ మార్చివేయాలి. సరిహద్దు మొత్తాన్ని సైన్యానికి అప్పగించాలి. ఒకటి: రక్షణ కోసం. రెండు: సైనిక నిర్మాణాల కోసం. ఈ పని చేసే విషయం ప్రధానమంత్రి అంగీకరిస్తారా?" అంటూ సూచనలు చేసింది. అందుకు అనుగుణంగానే రక్షణ మంత్రి పదవికి కృష్ణమీనన్ రాజీనామా చేశారు లేదా ఆయన చేత రాజీనామా చేయించారు.

గత పన్నెండేండ్లలో నెహ్రూ నాయకత్వాన కాంగ్రెస్ అనేకమైన మిథ్యా విధానాలను లేవదీస్తూ వచ్చింది. ప్రభుత్వ విదేశాంగ విధానంలోనూ, ఆంతరంగిక విధానంలోనూ కలిగిన పరాజయాలను కప్పిపుచ్చుకోవడానికీ, దేశం ప్రగతి పథాన పురోగమిస్తోందనే భ్రమను అమాయక ప్రజలలో కల్పించడానికీ, తద్వారా ఎన్నికలలో విజయాలను సాధించడానికీ ఈ నినాదాలు దానికి ఉపయోగ పడ్డాయి. ఐతే వీటివల్ల ప్రజలు ఎంతటి దుర్భ్రమలకు లోనౌతున్నదీ, ఈ నినాదాలు ఎట్టి వెఱ్ఱితలలు వేస్తున్నదీ పరిశీలించడం, వీటివల్ల ఏర్పడిన కలుషిత వాతావరణాన్ని ఛేదించడం దేశ ప్రజల శ్రేయస్సు దృష్ట్యా అత్యవసరమనిపిస్తోంది. అట్టి నినాదాలలో 'హిందీ-చీనీ భాయా-భాయీ' అనేది ప్రముఖమైన వాటిలో ఒకటి. చైనాను సాయుధ విప్లవం ద్వారా కమ్యూనిస్టులు హస్తగతం చేసుకున్న తరవాతనే ఇది వెలుగులోకి వచ్చింది..." 'అంటూ హిందీ-చీనీ భాయా-భాయీ' (17.7.1959) అనే శీర్షికతో ప్రచురించిన సంపాదకీయంలో నూటిగా వ్యాఖ్యానించింది.



"ఉన్నట్టుండి మనం ఉభయులం చెరి పన్నెండున్నర మైళ్ళు వెనక్కుపోదాం. చర్చలకు, శాంతికి ఇది చాలా మంచిది" అన్నది (చైనా ప్రధాని) చౌ-ఎన్-లై మనకిచ్చిన బంగారు సలహా. మన గుండెల మీద కాలు మోపిన పెద్దమనిషి కాలు తీసేందుకు కండిషన్లు పెడుతున్నాడు! సలహాలిస్తున్నాడు!! ఇప్పటికి 50 మైళ్ళు లోపలికి వచ్చి తిష్ఠ వేశాడు. ఇప్పుడు చెరి పన్నెండున్నర మైళ్ళు వెనక్కు తగ్గాలట. లాభమెంత? నష్టమెంత? లాభమెవరికి? నష్ట మెవరికి? ఈ సూచన మన గణితశాస్త్ర ప్రావీణ్యానికి పరీక్ష కాదుకదా! దురాక్రమణతో దాదాపు నలభై మైళ్ళు కాజేసి పైగా 50 మైళ్ళను అనగా కొన్ని వేల చదరపు మైళ్ళను చర్చల్లోకి లాగే తుంటరితనంగా తప్ప దీనినెలా భావించాలి?" అంటూ 'చైనా పాచిక' (13.11.1959) అనే సంపాదకీయంలో ప్రశ్నించింది.

అయితే, నెహ్రూ వైఖరిలో మార్పు వచ్చినప్పుడు ఆ సంగతి గుర్తించింది. "చైనా సమస్య విషయంలో ప్రజాభిప్రాయాన్ని ప్రక్క నుంచి తన స్వంత విధానాన్ని నిలవదొక్కేందుకు, ప్రతిపక్షనాయకుల నేతృత్వం తన నేతృత్వాన్ని ప్రభావితం చేయకుండా ఉండేందుకు మొదట ఎన్నికల ఎత్తుగడలు వేసినా, వేయవలసి వచ్చినా, మొన్న లోక్ సభలో చర్చను సమాప్తం చేస్తూ శ్రీ నెహ్రూ చేసిన ప్రసంగం నూతన పంథా త్రొక్కింది. దాని స్వరంలో ప్రజాభిప్రాయ ప్రభావం, ప్రతిపక్ష వాదన ప్రభావం కానవస్తుంది. చైనాకు తాను చేసిన ప్రతిపాదనలు అన్యుల భావాలతో ఎక్కువ నిమిత్తం లేకుండా చేసినవే అయినా, వానిపై చెలరేగిన దుమారం ఫలితంగా నైతేనేమి, ప్రతిపక్షాలన్నీ కలిసి నెహ్రూ విధానంపై తెచ్చిన సవరణ తీర్మానంవల్లనైతేనేమి ఆ ప్రసంగంలో శ్రీ నెహ్రూ అన్యుల భావాలను ప్రతిబింబించేందుకు ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నం వారికీ, ప్రజలకు కూడా మహత్తర ఉపకారం చేసిందనాలి"అంటూ "ప్రజాభీష్వం ప్రభావం" (4.12.1959) సంపాదకీయంలో ప్రశంసించింది.

రాబర్ట్ కెన్నడీ హత్య

అమెరికా అధ్యక్ష పదవికి పోటీ పడుతున్న రాబర్ట్ కెన్నడీని ఆగంతకులు తుపాకితో కాల్చిచంపడాన్ని ఖండిస్తూ రాసిన సంపాదకీయం 'హింసాతత్వానికి బలి.' (10.6.1968)"సెనెటర్ రాబర్ట్ కెన్నడీ దారుణ హత్య ప్రపంచ ప్రజలందరినీ దిగ్భ్రాంతిలో ముంచివేసింది. లాస్ ఏంజెలెస్ ఎన్నికలో విజయానికి ఉత్సవం జరుపుకుంటూన్న సమయంలోనే, ప్రపంచంలోని పదవులలో అత్యంత


NDCCB
NIZAMABAD
నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు
ప్రధాన కార్యాలయం - నిజామాబాద్
Nizamabad District Co-operative Central Bank Ltd. Main Branch - Nizamabad
హిందూ బంధువులందరికి...
దీపావళి శుభాకాంక్షలు..
K.RAMESH REDDY
District Cooperative Central Bank
Vice Chairman, Nizamabad,
Ph: 08462-238028, Cell: 9440090501
H.No.11-1-866, New NGO's Colony,
Subhash Nagar, Nizamabad - 503 002



భారత కమ్యూనిష్టు పార్టీనీ, సోవియెట్ కమ్యూనిష్టు పార్టీ వ్యవహారాలనూ, నెహ్రూ విదేశాంగ నీతినీ 'జాగృతి' ఒక కంట కనిపెడుతూనే ఉన్నది. "తన విదేశాంగ విధానాన్ని అక్షరాలా అమలు జరపడానికి తన చెప్పుచేతలలో ఉండే పార్టీలు వివిధ దేశాలలో పనిచేస్తూ ఉండడం రష్యాకు (చైనాకు కూడా) ప్రపంచంలో మరే దేశానికీ లేని ఒక పెద్ద సౌకర్యం.

ప్రముఖంగా పరిగణించబడుతున్న అమెరికా అధ్యక్ష పదవికి తాను ఎన్నిక కావడం సంభవమనే వాతావరణం వ్యాపించి ఉన్న తరుణంలోనే ఆయన హంతకుడి తుపాకి గుండుకు గురి కావడం ప్రపంచమంతటిలో అలముకొన్న విషాద ఛాయలను ద్విగుణీకృతం చేసింది. సెనెటర్ కెన్నడీ సాహసోపేతమైన ఉదారవాది, దూరదృష్టి గల రాజకీయవేత్త, శాంతికి, సమానత్వానికీ, సహనానికీ కృషి చేసిన మానవతావాది. అమెరికాలోని పేద ప్రజల ఆదరాభిమానాలను, నీగ్రోల విశ్వాసాన్ని చూరగొన్న విశాల హృదయుడు.... అహింసావాది, శాంతియోధుడు అయిన నీగ్రో నాయకుడు మార్టిన్ లూథర్ కింగ్ హత్య జరిగిన రెండే రెండు నెలలకు, ఆ హృదయవిదారక సంఘటన స్మృతులు చెక్కు చెదరక పూర్వమే జరిగిన ఈ హత్య అమెరికా ప్రజల మనస్సులలో తీవ్ర సంక్షోభాన్ని కలిగిస్తోంది" అంటూ సంపాదకీయం సాగింది.

సోవియెట్ యూనియన్‌తో అంటకాగడం పట్ల ఆక్షేపణ

భారత కమ్యూనిష్టపార్టీనీ, సోవియెట్ కమ్యూనిష్టపార్టీ వ్యవహారాలనూ, నెహ్రూ విదేశాంగ నీతినీ 'జాగృతి' ఒక కంట కనిపెడుతూనే ఉన్నది. "తన విదేశాంగ విధానాన్ని అక్షరాలా అమలు జరపడానికి తన చెప్పుచేతలలో ఉండే పార్టీలు వివిధ దేశాలలో పనిచేస్తూ ఉండడం రష్యాకు (చైనాకు కూడా) ప్రపంచంలో మరే దేశానికీ లేని ఒక పెద్ద సౌకర్యం. ప్రజాస్వామ్యం పేరిట ఇట్టి విషకన్యలకు వివిధ దేశాలు స్వేచ్ఛలు, సౌకర్యాలు కల్పించడం, ఏదైనా ఒక దేశం భద్రత దృష్ట్యా తన కమ్యూనిస్టు ప్రతినిధులు మాస్కో కాంగ్రెస్‌కు వెళ్ళకూడదని అంటే కమ్యూనిస్టు దేశాలన్నీ మానవహక్కులకే ఏదో మహాపచారం జరిగి పోయినట్లు గావుకేకలు పెట్టడం, వేధావులమని విర్రవీగేవారు 'అయ్యోపాపం' అని వారికి సానుభూతి చూపడం ప్రజాస్వామ్యవాదుల ప్రమత్తతకు నిదర్శనంగా తరచు కానవస్తూ ఉంటుంది.... ఇక భారత కమ్యూనిస్టు పార్టీ (రష్యా) అధ్యక్షుడు డాంగే రష్యాలో జరిగిన అక్టోబర్ విప్లవం భారత స్వాతంత్ర్యానికి దోహదం చేసిందనీ, ఇటీవల స్వాతంత్ర్యం పొందిన దేశాలు రష్యా ప్రజలకు తామెంతగా రుణపడి ఉన్నవో మరువలేవనీ, రష్యా భారత్‌కు అతి నిస్వార్థంగా ఇచ్చిన సహాయానికి తాను రష్యాకు ధన్యవాదాలు తెలుపుతున్నాననీ, కోసిగిన్ ఆధ్వర్యాన జరిగిన తాష్కెంటు ఒప్పందం భారత్‌ను తన 'నవ సామ్రాజ్య వాద' కూటమిలోకి లాగాలని అమెరికా చేస్తున్న ప్రయత్నాలను వమ్ము చేసిందనీ పితృదేశం రష్యాకు

With best compliments from :

AP RERA APPROVED

SRI HARI KOUSTUBHAM HOMES

PREMIUM 38HK GATED COMMUNITY APARTMENTS

... a gated community project from



ESR CONSTRUCTIONS

Flat No. 103, Vijayadurga Towers,
Mahathma Gandhi Inner Ring Road,
Reddypalem, Guntur, Andhra Pradesh.
Eda Sambi Reddy : 94402 61732, 98663 37933
Eda Srikanth Reddy : 73823 55577

Site Address:
Sri Hari KOUSTUBHAM HOMES
Sy.No. 167, Guntur Canal Road, Ippatam,
Tadepalli, Guntur, Andhra pradesh - 522 502.

స్తోత్రపాఠాలు పలకడంలో ఆశ్చర్యం లేదు" అంటూ 'కృశ్చేవ్ వారసత్వం' (11.4.1966) అనే శీర్షికతో ప్రచురించిన సంపాదకీయం ఆక్షేపించింది.

కమ్యూనిస్టు పార్టీ పట్ల తన ప్రతికూలతను దాచుకునే ప్రయత్నం 'జాగృతి' చేయలేదు. "ఇంతవరకూ కమ్యూనిస్టులను నడిపిస్తోంది రష్యా. అందువల్ల వారి విదేశాంగ విధానం వీరికెప్పుడూ శిరోధార్యమే. శ్రీ నెహ్రూ విధానం కాకతాళీయంగా గాని, అన్యంగాగాని రష్యా విధానానికి అనుకూలంగా ఉన్నప్పుడు, కమ్యూనిష్టులు దాననుసరించకేం చేస్తారు?" అని 'కమ్యూనిస్టుల్లో మార్పు' (8.7.1955) అనే శీర్షికతో వచ్చిన సంపాదకీయం ప్రశ్నించింది. వారు (కమ్యూనిష్టులు) నెహ్రూ విదేశాంగ విధానాన్ని సమర్థిస్తారట. స్వదేశీ విధానాన్ని సమర్థించరట. కాని 'ప్రణాళికల్తో' సహకరిస్తారట. "నెహ్రూ దేశీయ విధానం పట్ల వీరి వైఖరి వ్యతిరేకంగా ఉండటమే నహజం. ఎందువల్లనంటే కాంగ్రెసు విధానాలే అన్ని రంగాలలోనూ కమ్యూనిష్టులకు సమ్మతమైతే ఇక కమ్యూనిష్ట పార్టీ ఆవశ్యకత ఏమిటి? అనే ప్రశ్న వస్తుంది. ఇంతవరకూ గుర్తించని ప్రణాళికలను ఇప్పుడు గుర్తించడం కూడా రష్యాతో పెనవేసుకునే ఉన్నది" అంటూ విమర్శించింది.

1964 అక్టోబరులో అధికారం నుండి తొలగించబడిన తర్వాత కూడా నామమాత్రంగా సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రసంఘంలో సభ్యుడుగా ఉంటూ వచ్చిన కృశ్చేవ్‌కు 25వ కాంగ్రెసులో ఆ సభ్యత్వం తొలగించబడింది. దీనితో కృశ్చేవ్ పూర్తిగా జీవచ్ఛవం అయ్యాడు. రష్యన్ సమాజంలో పదవిలో ఉన్న కృశ్చేవ్‌కు గల స్థానాన్ని, పదవీచ్యుతుడైన కృశ్చేవ్‌కు గల స్థానాన్ని పోల్చి చూసినప్పుడు ప్రణాళికల వెనుక, సమసమాజపు నినాదాల వెనుక, ప్రచారాల వెనుక దాగి ఉన్న ఆ సమాజపు వికృత స్వరూపం వెలికి వస్తుంది. రష్యా సమాజంలో పదవిపోయిన తర్వాత కృశ్చేవ్ బ్రతికి ఉండడమే ఉదారతకు చిహ్నంగా పరిగణించ బడింది'' అంటూ రష్యా సమాజ స్వరూప స్వభావాలను సంపాదకీయం ఎండగట్టింది. కృశ్చేవ్ స్థానాన్ని బ్రెజ్నేవ్ ఆక్రమించాడు.

వియత్నాం యుద్ధాన్ని శాంతియుతంగా పరిష్కరించేందుకు బేషరతుగా చర్చలు జరపడానికి అమెరికా సంసిద్ధంగా ఉన్నదనే శ్రీజాన్సన్ ప్రకటన– ఆ యుద్ధం విస్తృతమయ్యే ప్రమాదం శంకించ బడుతూన్న నేటి తరుణంలో – శుభసూచకంగా పరిగణించబడడం నిస్సంశయము....శ్రీ జాన్సన్ సూచన నిర్మాణాత్మకమనీ, రాజనీతిజ్ఞతకు నిదర్శనమనీ, చాలా ప్రయోజనకరం కాగలదనీ శ్రీయుథాంట్ (ఐక్యరాజ్య సమితి ఉన్నత కార్యదర్శి) చేసిన వ్యాఖ్య సకారణము, సమర్థనీయము అనిపిస్తుంది..."మేము సంప్రదింపులు జరపడానికి భయపడం, అయితే భయపడి మాత్రం సంప్ర దింపులు జరపం" అన్న శ్రీ జాన్ ఎఫ్ కెన్నడీ ప్రఖ్యాత సూత్రాన్ని శ్రీ జాన్సన్ అక్షరాలా పాటించారని చెప్పవచ్చు. ఈ విధంగా అమెరికా అధ్యక్షుడి నిర్ణయాన్ని ప్రశంసిస్తూ సాగింది 'శుభసూచకం' (12.4.1965) అనే సంపాదకీయం.

గాంధీజీ పట్ల గౌరవం

'గాంధీజీ శతజయంతి' (7.10.1968) అనే శీర్షికతో ఒక సంపాదకీయం ప్రచురించారు. ''గాంధీజీ జయంతి ఆరంభమైంది. గాంధీజీ సంస్మరణ దినాలివి. వాస్తవానికి గాంధీజీకి విస్మరణ దినాలయినాయి. గాంధీజానికి పూర్తి వ్యతిరేక తత్వాలను ఆరాధించేవారు, గాంధేయ జీవన దృక్పథంతో విభేదించేవారు, తమ మనోభావాలను గాంధీజం అంటూ ప్రజల నెత్తిన రుద్దడం హృదయాన్ని రంపపు కోతపెట్టే విషయం. గాంధీజీ



ప్రధానంగా ఆధ్యాత్మికవాది. ఆధ్యాత్మికత, దైవం ఆయన తత్వానికి, జీవన దృక్పథానికి ఆధారం. ఆయన అహింసా సిద్ధాంతానికి ఆధారం అదే. ఈ జాతి ఆధ్యాత్మికం. ఆయన ఆధ్యాత్మికుడు. కనుకనే సాంఘికంగా ఆయన దృక్పథం ప్రచలితమైయున్న సంప్రదాయాలకు విరుద్ధమైనా జాతి ఆయనను హర్షించింది. గాంధీజీ మరణించిన మరుక్షణమే అవకాశం చేజిక్కించుకున్న సెక్యూలరిస్టులు ఆధ్యాత్మిక ఆదర్శాలన్నీ త్రోసిరాజని, సెక్యూలరిజం ఆదర్శంగా జాతి ముందుంచారు. ఈ సెక్యూల రిజానికి కూడా గాంధీజీ పేరే తగిలించారు. గాంధీజీ ఆధ్యాత్మికతలోని సర్వమత సమానత్వ భావన పేరుమీద ఈ సెక్యూలరిజాన్ని ప్రజల నెత్తిన ఉంచారు" అంటూ గాంధీజీ ఆధ్యాత్మికత పట్ల ఆమోదాన్నీ, సెక్యూలరిజంపట్ల వ్యతిరేకతనూ వెలిబుచ్చింది సంపాదకీయం. అంతమాత్రాన గాందీజీని పూర్తిగా ఆమోదించలేదు. కొన్ని విధానాల పట్ల భేదాభిప్రాయాలు ఉన్నాయి. "గాంధీజీ రాజనీతి గురించి విపరీతమైన విమర్శకు అవకాశం ఉన్నది. నిర్దిష్ట పరిస్థితులలో అహింసనొక విధానంగా స్వీకరించడానికి సంబంధించీ భిన్నాభిప్రాయాలుండ వచ్చు" అంటూ అదే సంపాదకీయంలో నొక్కి చెప్పింది.

పాకిస్తాన్‌తో 1965లో యుద్ధం జరుగుతున్న సమయంలో 'ప్రధాని శాస్త్రికి పరీక్షా సమయం' (6.9.1965)అన్న శీర్షికతో సంపాదకీయం రాశారు. "యుద్ధరంగంలో పాకిస్తాన్ వ్యూహాన్ని భగ్నం చేయడంలో సర్వస్వమూ ఒడ్డి ఘనవిజయాలు సాధిస్తూన్న సైన్యం ఉజ్వలమైన తన సంప్రదాయాన్ని నిలబెట్టుకున్నది. భారత ప్రజల కృతజ్ఞతకు పాత్రమయింది. అయితే, సాహసోపేతమైన ఈ సైన్యం ద్వారా జాతి సాధించవలసిన లక్ష్యాన్ని నిర్ణయించడంలో, లక్ష్యం పూర్తి పర్యంతం ఎట్టి వత్తిడులకూ లొంగబోమనీ, విశ్రమించబోమనీ నిశ్చయించడంలోనూ దేశ నాయకత్వం ఇంతవరకూ ప్రదర్శించిన దిటవును నిలుపుకుంటుందా? అనే ప్రశ్న గతచరిత్ర దృష్ట్యా ప్రజలలో కలుగుతోంది" అనే సందేహం వెలిబుచ్చింది. "పాటం టాంకులతో, యుద్ధ విమానాల మద్దతుతో చాంద్ రంగంలో దాడి చేసిన పాకిస్తాన్ సైన్యాలను మన జవాన్‌లు ప్రాణాలు బలిచేసి నిరోధిస్తున్నారు. మన వైమానిక దళం వారికి అండగా నిలచి శత్రువిమానాలను తరిమి కొట్టింది" అంటూ సంపాదకీయంలో యుద్ధ వివరాలు ప్రచురించింది. 'కొత్త మలుపు' (3.1.1966) అనే శీర్షికతో ప్రచురించిన సంపాదకీయం "స్వతంత్ర భారతం యుద్ధరంగంలో తొలిసారిగా విజయం సాధించిన ఏడాదిగా, దేశంలోని ప్రజలు తమ ప్రాముఖ్యాన్ని చాటిచెప్పిన ఏడాదిగా, ప్రభుత్వ విధానాల్లో వాస్తవికత అంకురించిన ఏడాదిగా 1965ను వర్ణించవచ్చు" అంటూ పరోక్షంగా లాల్ బహద్దూర్ శాస్త్రి ప్రభుత్వాన్ని ప్రశంసించింది. అయూబ్ ఖాన్‌తో శిఖరాగ్ర సమావేశానికి సోవియెట్ ప్రధాని కోసిగిన్ అహ్వానంపైన తాష్కెంట్ వెళ్ళిన ప్రధాని శాస్త్రి విగతజీవుడై తిరిగి వచ్చాడు. "విచారకరమైన ఈ ఘడియలలో. తాష్కెంట్ సంయుక్త ప్రకటన గురించి విషయ ప్రధానంగా, నిర్మోహమాటంగా చర్చించడం క్లిష్టమూ, బాధా కరమునైన విషయం" అంటూ ప్రారంభించి, ప్రకటన నష్టదాయకంగా ఉన్నదనీ, అమలు చేయడానికి యోగ్యంగా లేదని 'జాగృతి' 'తాష్కెంట్' (17.1.1966) అనే శీర్షికతో ప్రచురించిన సంపాదకీయంలో వ్యాఖ్యానించింది.

1971 రాష్ట్రపతి ఎన్నికలో నీలం సంజీవరెడ్డి పైన ఇందిరాగాంధీ అభ్యర్థి వివి గిరి విజయం సాధించడంపైన హర్షం ప్రకటించింది. నూతన రాష్ట్రపతి (25.8.1969) 'శ్రీ గిరి అంతరాత్మ ప్రబోధానికి ప్రాముఖ్యం ఇచ్చేవారని ఆయన నెరిగినవారు చెప్తారు. కాకతాళీయమే కావచ్చు, సహజ పరిణామమే కావచ్చు - ఈ రాష్ట్రపతి ఎన్నికలో కూడా 'ఓటింగ్ స్వేచ్ఛ' ఒక ముఖ్యాంశమైంది' అని వివరిస్తూనే కమ్యూనిస్టులు కూడా గిరి అభ్యర్థిత్వాన్ని సమర్థించడాన్ని అవహేళన చేసింది.

'భుట్టోకు సమాధానం' అనే సంపాదకీయంలో భద్రతాసమితిలో పాకిస్తాన్ ప్రతినిధి జుల్ఫికర్ అలీ భుట్టో నీచంగా ప్రసంగించిన తర్వాత భారత ప్రతినిధి వర్గం నాయకుడు విదేశాంగమంత్రి స్వర్ణసింగ్ సభను బహిష్కరించాలని తీసుకున్న నిర్ణయాన్ని 'జాగృతి' ప్రశంసించింది. "పాకిస్తాన్ నాయకులలో భారతదేశాన్ని సర్వనాశనం చేయాలన్న కోరిక.. పాక్ అవతరణకు పూర్వం, అనంతరం కూడా వారిలో వున్న మనస్తత్వమే. ఈ దేశము అనగా వారి భావన కేవలం హిందూజాతి. ఈ జాతి అల్పము, హీనము, శక్తిహీనము, దుర్గంధ భూయిష్టము, దానిపై అధికారం చెలాయించడం తమ అధికారం. దాన్ని నాశనం చేయడం తమ కర్తవ్యం ఇదీ వారి దృఢమైన వైఖరి. దీనికి మన వారి జవాబేమిటన్నదే ప్రశ్న" అంటూ కొనసాగింది సంపాదకీయం.

గిరి విజయం

1971 రాష్ట్రపతి ఎన్నికలో నీలం సంజీవరెడ్డి పైన ఇందిరాగాంధీ అభ్యర్థి వివి గిరి విజయం సాధించడంపైన హర్షం ప్రకటించింది. నూతన రాష్ట్రపతి (25.8.1969) 'శ్రీ గిరి అంతరాత్మ ప్రబోధానికి ప్రాముఖ్యం ఇచ్చేవారని ఆయన నెరిగినవారు చెప్తారు. కాకతాళీయమే కావచ్చు, సహజ పరిణామమే కావచ్చు - ఈ రాష్ట్రపతి ఎన్నికలో కూడా 'ఓటింగ్ స్వేచ్ఛ' ఒక ముఖ్యాంశ మైంది' అని వివరిస్తూనే కమ్యూనిస్టులు కూడా గిరి అభ్యర్థిత్వాన్ని సమర్థించడాన్ని అవహేళన చేసింది. 'గిరికి ఒక ఖ్యాతి ఉంది. కార్మికరంగంలో వివాదాలు వస్తే ఆయన కార్మికులవైపో, యజమానులవైపో గాక న్యాయం వైపు మొగ్గుతారనీ, కార్మికరంగాన్ని పార్టీ రాజకీయాలకు స్థావరం చేయరని ఖ్యాతి' అంటూ వ్యాఖ్యానించింది.

గరీబీ హటావో, బ్యాంకుల జాతీయీకరణ, ఇరవై సూత్రాల పథకంతో ఇందిరాగాంధీ ప్రభుత్వం పేదలకు సహాయం చేస్తున్నదని చెప్పుకుంటున్న తరుణంలో 'ఉపేక్షిత వర్గాలు' (6.9.1971) సంపాదకీయంలో చేస్తున్న దానికన్నా ప్రభుత్వం చెప్పుకోవడం ఎక్కువైందని ఆక్షేపించింది. శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు చాలాకాలం క్రితం ఒక రచనలో-కాణి ఖర్చులేదు కనుక హరిజన దేవాలయ ప్రవేశం అన్నారు. ఇతరత్రా వారి అభివృద్ధి మాటేమిటనే ప్రశ్న లేవదీశారు. అవును. ఆలయ ప్రవేశాధికారం బాగానే ఉంది. తిండి, గుడ్డ, ఇల్లు మాటేమిటి? భక్తి, జ్ఞానము, ఆధ్యాత్మిక వికానముల మాటేమిటి? అందుకు జరుగుతున్నదేమిటనేది ప్రశ్న" అంటూ వాదించింది.

అధికార భాష

అధికార భాషపైన 'జాగృతి'కి స్పష్టమైన అవగాహన, అభిప్రాయం ఉన్నాయి. "వివిధ భాషలు వివిధ ప్రాంతాలలో అధికార భాషలు అయ్యేవరకూ, సామాన్య పదజాలంతో దేశ సామాన్య భాషగా హిందీ రూపొందేవరకూ ఆంగ్లాన్నే అధికార భాషగా ఉంచాలని కొందరు వాదించడం కద్దు. కాని జాతీయ భాషలకు అధికారస్థానం కల్పించి, ఆంగ్లం వైదొలగనున్న భాష అనేది స్పష్టంగా ప్రకటించి నప్పుడు శీఘ్రగతిని జాతీయ భాషల వికాసం జరిగి నట్లుగా, ఆంగ్లాన్నే అధికారంలో ఉంచి, జాతీయ భాషలను అలా గాలికి వదిలేసినప్పుడు దేశ భాషల శీఘ్ర వికాసం జరగదు. అందువల్ల 26 జనవరి 1965 నుంచి హిందీకి అధికార భాషా ప్రతిపత్తి

/MaangalyaShoppingMall

చరిత్రలో.. ఫ్యాషన్ మైలురాయి..
కంప్లీట్ ఫ్యామిలీ
ఫ్యాషన్ మాల్..



మాంగళ్య®
షాపింగ్ మాల్
Women | Men | Kids

• TELANGANA
• ANDHRA PRADESH



Ganta Ravi Kumar
Founder & Chairman
Hind Ratan Young Entrepreneur Awardee

SATYAM©
COMPUTER EDUCATION

22 years of excellence

COURSES OFFERED

PGDCA | CPCS | DTP | TALLY
HARDWARE | PHOTOSHOP | C, C++
JAVA ORACLE | TESTING TOOLS | AUTOCAD
GRAPHIC DESIGNING | ETHICAL HACKING

A SATYAM Product
Golden Oak
SCHOOL
Nursery to Grade X

ADMISSIONS OPEN

Regd. Office: # 8-9-144, JPN Road, Warangal, Telangana - 506 002. India.
Ph : 0870-2440465. e-mail: info@satyamskills.com | website : www.satyamskills.com

Our Group of COMPANIES
SATYAM | Golden Oak SCHOOL | SUN Skills | AGK | GRK

Br.1 - Warangal : 7396877044 | Br.2 - Naimnagar : 9059981526 | Br.3 - Subedari : 7396966225 | Br.4 - Kishanpura : 8522834072 | Br.5 - MG Road : 8008055532
Br.6 - Mahabubabad : 9000970985 | Br.7 - Karimnagar : 9000022733 | Br.8 - Vavilalapally : 8008202340 | Br.9 - Mancherial : 9100530536

కల్పించడం అత్యంత సమర్థనీయం" అంటూ 'స్వభాషల వికాసం' (8.2.1965) శీర్షికతో ప్రచురించిన సంపాదకీయం నొక్కి వక్కాణించింది. "ఎట్టకేలకు పరాభవ నామ సంవత్సరం ప్రవేశించిన మరునాటికి (24 మార్చి 1966) ఆంధ్ర ప్రభుత్వం ఆంధ్రమును అధికార భాష చేసే బిల్లును ప్రవేశపెట్టింది" అంటూ సమైక్య ఆంధ్రప్రదేశ్ పరిణామంపైన 'జాగృతి' వ్యాఖ్యానించింది.

అదే సమయంలో డిఎంకె భాషారాజకీయాలను తెగనాడింది. 'డి.ఎం.కె. భాషారాజకీయాలు' (29.1.1968) అనే శీర్షికతో ప్రచురించిన సంపాదకీయంలో "దేశంలో చెలరేగింపజేయబడిన భాషా వివాదానికి సంబంధించి ఉన్న పరిస్థితిలో సమన్వయ పూర్వకమూ, ప్రశాంత సాధనమైన విధానాన్ని కేరళ జనసంఘం మహాసభల్లో ప్రతిపాదించారు. ఆ వెంటనే మద్రాసులో డి.ఎం.కె. వారు శాసనసభలో భాషా సంబంధంగా ఐక్యతా విచ్ఛేదకర తీర్మానం ఒకటి చేశారు. దాని ప్రకారం మద్రాసులో తమిళం అన్ని ప్రాంతాలలో అధికార భాషగానూ విద్యా బోధనా భాషగానూ ఉండాలనీ, ఇక అన్యవిషయాలలో అధికార భాషగా ఆంగ్లమే ఉండాలనీ, హిందీకి ఉన్న స్థానమునంతను తొలగించి, మరేదైనా విదేశీభాషను నేర్పాలని దాని సారాంశం... దీనినొక భాషానంబంధమైన తీర్మానంగా పలువురు భావించడం జరుగుతున్నది. కాని వాస్తవానికి ఇది అంతకన్న లోతైన రాజకీయాలతో కూడినట్టిది. ద్రవిడకజగం తమిళనాడును వేరు చేయాలనేది దాని ప్రతిపాదిత సిద్ధాంతం...." అంటూ డి.ఎం.కె. ప్రభుత్వ వైఖరిని ఖండించింది.

ఆంధ్ర రాష్ట్రావతరణ

'జాగృతి' తెలుగు పత్రిక కనుక కాబోలు తెలుగు రాజకీయాలపైన ప్రత్యేక దృష్టి కనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు పూర్వం ఫజలాలీ కమిషన్ నివేదికను మంచిచెడ్డల కలగాపులగంగా 'ఫజలాలీ నంఘ నివేదిక' (14.10.1955) అనే సంపాదకీయంలో వ్యాఖ్యానించింది. కేరళ రాష్ట్రం ఏర్పాటును వ్యతిరేకించింది. "ఈ ప్రాంతం విదేశీ శక్తులకు ఆటపట్టుగా ఉంది. కీలక ప్రాంతం. కొచ్చిన్ వంటి ముఖ్యమైన రేవూ ఇక్కడే ఉంది. దీనిని విడిగా మననీయడం అంత శ్రేయస్కరం కాదు. దీని నానుకొని ఉన్న తమిళ ప్రాంతం కూడా జాతీయ విచ్ఛిన్నకర శక్తులకు నిలయంగా ఉంది. ఈ స్థితిలో ఈ రెండు ప్రాంతాలనూ ఏకం చేసి, విచ్ఛిన్నకర శక్తులన్నిటిని ఎదుర్కోగల ఒక పటిష్ఠమైన ప్రాంతాన్ని స్థాపించడం ఉచితమేమో అనిపిస్తుంది" అనే అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. అదే విధంగా "మనం దేశభద్రత దృష్టికి ప్రాధాన్యం ఇవ్వాలి. అస్సాం, త్రిపుర, మణిపూర్, నేఫా వగైరాలను ఒకే ప్రాంతంగా ఉంచడం అన్ని విధాలా శ్రేయస్కరం, అవసరం అనే నిర్ణయానికి వస్తాం" అంటూ అప్పుడున్న అస్సాంను ఏక ఖండంగా కొనసాగించాలని సలహా చెప్పింది. భాషాప్రయుక్త రాష్ట్రాల ప్రాంతీయతత్వానికి దారితీస్తాయేమో, అది జాతీయతాభావనకు హానికర మేమో అన్న సంశయాన్ని సైతం సంపాదకీయం వెలిబుచ్చింది.

ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఆంధ్ర శాసనసభాధ్యక్షులుగా శ్రీ వల్లంపాటి వెంకట్రామయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ పసల సూర్యచంద్రరావు గారు ఎన్నిక కావడాన్ని వివిధ పక్షాలవారు ఎలా వ్యాఖ్యానించినా ప్రజల దృష్ట్యా ఆంధ్ర శాసనసభకు వీరు ప్రథమ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు. ఆంధ్ర ప్రాంతం ఈనాడు రాజకీయ కల్లోలాలలో చిక్కుకుని ఉన్నది. అందువల్ల సమర్థులైన వారి అధ్వర్యాన శాసనసభా కార్యక్రమాలు జరగవలసిన అవసరం ఎంతైనా ఉన్నది అంటూ 'అభినందనలు' అనే శీర్షికతో ప్రచురించిన సంపాదకీయం వ్యాఖ్యానించింది. ఆంధ్ర రాష్ట్రాన్ని రాజధాని సమస్య ఇప్పటి లాగానే అప్పుడూ (1953లోనూ) వేధించింది. "రాజధాని విషయంలో ప్రజలలో వ్యాపించియున్న వివిధ అభిప్రాయాలను సమన్వయం చేసుకొని, ఒక నిర్దుష్టమైన నిర్ణయానికి ఈ (శాసన)సభ వారు రాగలరనీ, ఈ నిర్ణయం మంచి చెడ్డలను ఐక్య కంఠంతో ప్రజలకు వివరించి, వారిలో నూత నోత్సాహాన్ని కలుగ జేసి, భవిష్యదాంధ్రకు పునాదులు నిర్మించగలరనీ సామాన్యులందరూ ఆశించారు. సభావ్యవహారాలూ, ప్రజల మనస్సులూ, అన్నీ ఈ ఒక్క విషయం మీదనే కేంద్రీక రించబడ్డాయి. కాని ఫలితం మాత్రం శూన్యం. ఎట్టి నిర్ణయమూ చేయకపోవడంతో సమస్య అలాగే ఉండిపోయింది... ప్రస్తుతానికి కర్నూలే రాజధానిగా వ్యవహారాలు సాగుతాయి... చాలామంది హైదరాబాద్ మనకు వస్తుందనే ఆశిస్తున్నారు. అప్పుడు అక్కడే శాశ్వత రాజధానిని నిర్ణయించు కోవాలనడంలో తగినంత సమైక్యత కనిపిస్తోంది" అంటూ అప్పటి పరిస్థితిపైన వ్యాఖ్యానించింది. సమైక్య అంధ్రప్రదేశ్ విషయంలో త్వరలో నిర్ణయం తీసుకోవాలని పత్రిక సూచించింది.



"కర్నూలు మోటారు ట్రాన్సుపోర్టు కేసులో సుప్రీంకోర్టు ముఖ్యమంత్రి (నీలం సంజీవరెడ్డి)కి సంబంధించి అన్న వాక్యాలు సంజీవరెడ్డి వ్యక్తిత్వం లోని కళంకమునకు సూచనగా దానిపై ఆయన చేసిన నిర్ణయం, నిర్ణయంతోపాటు చేసిన ప్రకటన ఆయన కిరీటంలోని ఒక చక్కని తురాయి అవుతోంది" న్యాయస్థానం తప్పు పట్టిన కారణంగా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన సంజీవరెడ్డిని 'జాగృతి' సంపాదకీయం 'శ్రీ సంజీవ రెడ్డి నిర్ణయం' (3.6.1964) అభినందించింది.

"కర్నూలు మోటారు ట్రాన్సుపోర్టు కేసులో సుప్రీంకోర్టు ముఖ్యమంత్రి (నీలం సంజీవరెడ్డి)కి సంబంధించి అన్న వాక్యాలు సంజీవరెడ్డి వ్యక్తిత్వం లోని కళంకమునకు సూచనగా దానిపై ఆయన చేసిన నిర్ణయం, నిర్ణయంతోపాటు చేసిన ప్రకటన ఆయన కిరీటంలోని ఒక చక్కని తురాయి అవుతోంది" న్యాయస్థానం తప్పు పట్టిన కారణంగా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన సంజీవరెడ్డిని 'జాగృతి' సంపాదకీయం 'శ్రీ సంజీవ రెడ్డి నిర్ణయం' (3.6.1964) అభినందించింది.

"కర్నూలు మోటారు ట్రాన్సుపోర్టు కేసులో సుప్రీంకోర్టు ముఖ్యమంత్రి (నీలం సంజీవరెడ్డి)కి సంబంధించి అన్న వాక్యాలు సంజీవరెడ్డి వ్యక్తిత్వం లోని కళంకమునకు సూచనగా దానిపై ఆయన చేసిన నిర్ణయం, నిర్ణయంతోపాటు చేసిన ప్రకటన ఆయన కిరీటంలోని ఒక చక్కని తురాయి అవుతోంది" న్యాయస్థానం తప్పు పట్టిన కారణంగా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన సంజీవరెడ్డిని 'జాగృతి' సంపాదకీయం 'శ్రీ సంజీవ రెడ్డి నిర్ణయం' (3.6.1964) అభినందించింది.

విశాఖపట్టణం ఉక్కు ఫ్యాక్టరీ కోసం శ్రీఅమృతరావు ఆమరణ నిరశన దీక్ష వహించడం పైన ఈ పత్రిక వ్యాఖ్యానించింది. "ఒక పార్టీ గాని, ప్రబల అనుచర ప్రజావర్గంగాని లేని ఒక వ్యక్తికి ఇదే (నిరశన దీక్ష) పదునైన సాధనంగా కనిపిస్తే అందు విపరీతమూ లేదు, విమర్శనీయమూ లేదు. దాని లక్ష్యం సమర్థనీయం. ఆ లక్ష్య సాధనకు అనువైన మార్గాన్ని ఏర్పరిచే బాధ్యత అన్ని పార్టీలది, ప్రజలందరిదీ అవుతుంది. వారు ప్రారంభించిన నిరశన వ్రతం దృష్ట్యా, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అంగీకారయోగ్యమైన నిర్ణయాన్ని ప్రకటించి దీక్షను విరమింపజేయాలి" అంటూ "విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నమన్య: కాంగ్రెసుకు సరియైన జవాబు" (24.10.1966) అనే శీర్షికతో ప్రచురించిన సంపాదకీయం వ్యాఖ్యానించింది.

జాతీయతావాదం ప్రధానం

ప్రాంతీయతత్వం వల్ల జాతీయతాభావానికి ప్రమాదమని 'జాగృతి' ఈ జాతిని సదా హెచ్చరిస్తూనే ఉన్నది. 'జనవరి 26' (27.1.1956) అనే సంపాదకీయంలో "కాలచక్రం మరొక చుట్టు తిరిగింది. మళ్ళీ



జనవరి 26 వచ్చింది. ఆరు సంవత్సరాల ఫెడరల్ రాజ్య అనుభవం తర్వాత (1956లో) మనమే స్థితిలో ఉన్నాము? నేడు దేశమందంతటా ప్రాంతీయ తత్వం పైశాచిక నృత్యం చేస్తోంది. ఈ 23న కాంగ్రెస్ కార్య వర్గము చేసిన తీర్మానపు పదజాలంలో చెప్పాలంటే 'ఈనాడు మళ్ళీ స్వాతంత్ర్యానికి కొత్త ముప్పు వచ్చింది. అది అన్యులవల్ల వచ్చింది కాదు. అంతరంగిక దౌర్భల్యాల వల్ల వచ్చింది. భారతదేశం భవిష్యత్తుకూ భారతీయుల భవిష్యత్తుకూ ప్రమాదం ఏర్పడుతున్నది... స్వదేశాభిమానం గల ఏ భారతీయుడు గాని ఈ పరిస్థితికి తీవ్రమైన ఆందోళన చెందక మానడు.' ఇది నేటి వాస్తవిక స్థితి" అంటూ వ్యాఖ్యానించింది.

దేశవిభజనకు పండిట్ నెహ్రూ చేసిన రెండు తప్పిదాలు కారణమని మౌలానా ఆజాద్ ఆత్మకథ 'ఇండియా విన్స్ ఫ్రీడమ్'ను ప్రస్తావిస్తూ వ్యాఖ్యానించింది. 'దేశవిభజన : కాంగ్రెస్' (13.2.1959) అనే సంపాదకీయంలో, "ఈ విషయమై పత్రికా విలేఖరుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ శ్రీ నెహ్రూ, దేశం ఒకటిగా ఉండటంవల్ల తాత్కాలిక ప్రభుత్వంలో ఏర్పడిన వైమనస్యాలు తొలగవనీ, కేంద్రం బలహీనంగా ఉండటం వల్ల అది సరిగా పని చేయలేదనీ, ప్రభావవంతమైన ఆర్థిక విధానాలను అమలు జరుపలేదనీ రెండు కారణాల వల్ల తాము దేశ విభజనకు అంగీకరించామనీ అన్నారు. దేశ విభజన తర్వాత ఈ హత్యాకాండ జరుగుతుందని మాలో ఏ ఒక్కడూ ఎప్పుడూ భావించలేదు. ఎందువల్లనంటే ఈ హత్యాకాండను నివారించడానికి ఒక విధంగా మేము దేశవిభజనకు అంగీకరించము. కనుక మేము దానికై రెట్టింపు ధర (మూల్యం) చెల్లించాము – మొదటిది రాజకీయంగాను, ఆదర్శాల దృష్ట్యాను, రెండవది మేము నివారింప దలచినదే ప్రత్యక్షంగా జరగడం అని ఆయన పేర్కొన్నారు" అని వివరించింది. "నాటి పరిస్థితులలో గత్యంతరం లేక దేశవిభజనకు అంగీకరించామని శ్రీ నెహ్రూ అన్నారు. అయితే, నేడు (ఫిబ్రవరి1959) ఈ రెండు దేశాలూ తిరిగి ఏకం కావాలని ప్రయత్నించడానికి ఆయన ఎందుకు అంగీకరించారో అర్థం కాదు" అని వ్యాఖ్యానించింది. దేశాన్ని ముక్కలు చేయడానికి అంగీకరిస్తూ కాంగ్రెస్ చేసిన తీర్మానంలోనే ఇలా పేర్కొనబడింది: "భూగోళస్థితి, పర్వతాలు, సముద్రము ఈ గడ్డను భారతదేశంగా రూపొందించాయి. ఆ స్వరూపాన్ని నిలపడానికి కాని, ఆమె యొక్క అంతిమ లక్ష్యాన్ని చేరుకోవటానికి గాని ఏ మానవశక్తి కూడా అడ్డురాలేదు. ఆర్థిక పరిస్థితులు, అంతర్జాతీయ వ్యవహారాల ఒత్తిడి భారతదేశ ఐక్యత మరింత ఆవశ్యకమని సూచిస్తున్నాయి. మేము ఏ భారత దేశ స్వరూపాన్ని ప్రేమించడం నేర్చుకున్నామో అది మా మనస్సులలో, మా హృదయాలలో నిలిచి ఉంటుంది" అంటూ సంపాదకీయం నడిచింది.

"అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన అయోధ్య వివాద పరిష్కారఘట్టం ప్రశాంతంగా ముగియడంతో యావత్ భారతావని హాయిగా ఊపిరి పీల్చుకున్నది. నూటాయాభై ఏళ్ళకు పైగా సాగిన ఈ వివాదానికి ఈ నవంబర్ తొమ్మిది (2019) శనివారం సుప్రీంకోర్టు తీర్పుతో తెరపడింది. భారత సర్వోన్నత న్యాయస్థానం రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా వెలువరించిన తీర్పుతో ఈ వివాదం సంపూర్ణంగా ముగిసిందనుకోవచ్చు" అంటూ 'భారతీయ ధార్మికతకు అద్దం పట్టిన తీర్పు' (18.11.2019)అనే శీర్షికతో ప్రచురించిన సంపాదకీయం వ్యాఖ్యానించింది.

సనాతన ధర్మాన్ని తుదముట్టించాలని పిలుపు నిచ్చిన తమిళనాడు మంత్రి, కరుణానిధి మనుమడు, ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడు ఉదయనిధిని అక్షర శరాఘాతాలతో తీవ్రంగా గాయపరిచారు. "ఆ బూట్లు నాకిన వారసత్వం కదా!" (11.9.2023) శీర్షికతో ప్రచురించిన సంపాదకీయం ఘాటుగా, నిర్ద్వంద్వంగా ఉన్నది. 'దేశంలో సనాతన ధర్మాన్నే పాటించే వారు 80 శాతం ఉన్నారు. వారందరినీ మూకుమ్మడి చంపాలన్నదే ఈ వెండితెర గంధోళిగాడి ఆంతర్యమని చాలామంది నిశ్చితాభిప్రాయం' అంటూ భగ్గుమన్నారు.

26 సోమవారం త్రయోదశి ఏ విధంగా చారిత్రక దినం కాబోతున్నదో వివరిస్తూ మే 2014లో 'జాగృతి' సంపాదకీయం '26 సోమవారం' (28.1.1955) త్రయోదశి–చారిత్రక దినం కాబోతున్నది!' శీర్షికతో వెలువడింది. మూడువందల నలభై సంవత్సరాల కిందట(2014కి) మండు వేసవిలో ఒక త్రయోదశినాడు (జ్యేష్ఠశుద్ధ త్రయోదశి) పడమటి కనుమలలోని రాయగఢ్ కోటలో శివాజీ పట్టభద్రుడైనాడు. 64 సంవత్సరాల క్రిందట ఒక 26వ తేదీన భారతదేశం సర్వసత్తాక గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించింది. ఏటేటా జనవరి 26వ తేదీన ఆ పండుగను నిర్వహించు కుంటున్నాం. ఈ రెండు చారిత్రక ఘట్టాలతో పోల్చదగినదిగా చరిత్రలో నిలిచిపోయే రోజు కాబోతున్నది జయనామ సంవత్సర వైశాఖ బహుళ త్రయోదశి, 2014 మే 26వ తేదీ. ఆ రోజు సాయంత్రం ఆరు గంటలకు రాష్ట్రపతి భవన ప్రాంగణంలో దేశవిదేశాల నుండి వచ్చిన ప్రముఖుల సమక్షంలో భారతదేశ నూతన ప్రధానమంత్రిగా శ్రీ నరేంద్ర మోదీ ప్రమాణస్వీకారం చేయబోతున్నారు" అంటూ ప్రధానిగా నరేంద్రమోదీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని చారిత్రక ఘట్టంగా 'జాగృతి' అభివర్ణించింది. "సుస్థిర ప్రభుత్వాలేర్పడటమే చాలదు, సుపరిపాలనకు హామీ ఉండాలి" (19.5.2014) అనే శీర్షికతో వెలువరించిన సంపాదకీయంలో "గడచిన నెల రోజులలో జరిగిన ఎన్నికలు భారత దేశపు భవిష్యత్తు దృష్ట్యానే గాక ఆంధ్రప్రదేశ్ పునర్వవ్యస్థీకరణ ద్వారా ఏర్పడుతున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు దృష్ట్యా కూడా ఎంతో కీలకమైనవి. మంచిమాట ముందుగా చెప్పుకోవటం సముచితంగా ఉంటుంది. మూడు చోట్లా సుస్థిరమైన ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి" అంటూ తెలుగు రాష్ట్రాల ప్రస్తావనతో ఈ సంపాదకీయం సాగింది. సుస్థిరత, సుపరిపాలనా రెండూ ముఖ్యమే.

మాజీ ప్రధాని పాములపర్తి వేంకట నరసింహారావుని తొలి బీజేపీ ప్రధానిగా అభివర్ణించిన రాజీవ్ భక్తుడు మణిశంకర్ అయ్యర్ తెంపరితనాన్ని నిష్కర్షగా ఎండగట్టింది 'జాగృతి'. "కాంగ్రెస్ మణిపూస" (4.9.2023) అంటూ మణిశంకర్‌ను అవహేళన చేయడంతో పాటు బాబరీ మసీదు కూల్చివేత విషయంలో 'మా కుటుంబమే కనుక అధికారంలో ఉంటే అయోధ్య కట్టడం కూలేది కాదు' అంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యానాన్ని వాగాడంబరంగా తీర్మానించారు.

సనాతన ధర్మాన్ని తుదముట్టించాలని పిలుపు నిచ్చిన తమిళనాడు మంత్రి, కరుణానిధి మనుమడు, ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడు ఉదయనిధిని అక్షర శరాఘాతాలతో తీవ్రంగా గాయపరిచారు. "ఆ బూట్లు నాకిన వారసత్వం కదా!" (11.9.2023) శీర్షికతో ప్రచురించిన సంపాదకీయం ఘాటుగా, నిర్ద్వంద్వంగా ఉన్నది. 'దేశంలో సనాతన ధర్మాన్నే పాటించేవారు 80 శాతం ఉన్నారు. వారందరినీ మూకుమ్మడిగా చంపాలన్నదే ఈ వెండితెర గంధోళిగాడి ఆంతర్యమని చాలామంది నిశ్చితాభిప్రాయం' అంటూ భగ్గుమన్నారు.

'జాగృతి' భావజాలానికి అనుగుణంగా, కాలమాన పరిస్థితులను బేరీజు వేస్తూ, వర్తమాన పరిణామాలపైన సందర్భోచితంగా, నిర్మాణాత్మకంగా, సకారాత్మకంగా, ఆశాజనకంగా, విమర్శనాత్మకంగా, గంభీరంగా, చారిత్రక దృక్పథంతో వ్యాఖ్యానిస్తూ సాగిన సంపాదకీయాలు ఈ పత్రికకు శిరోధార్యం. పాఠకులకు వెలుగుదివ్వెలు.

మీకు, మీ కుటుంబ సభ్యులకు

దీపావళి శుభాకాంక్షలు

RT

RAHUL TRADERS

TURMERIC EXPORTER & COMMISSION AGENT



KAMAL KISHORE INNANI

Secretary : The Nizamabad Merchants Association

Secretary : Sri Gowshala Committee, Nizamabad

Innani Complex, Gandhi Gunj, NIZAMABAD.

E-Mail : rahultradersnzb@yahoo.in, Ph : 08462 - 233848, Cell : 9399973799.

చరిత్రను మార్చిన మూడు ప్రభుత్వాలు

- ప్రధాని పదవి చేపట్టిన తొలి స్వయంసేవక్ వాజపేయి
- వ్యవస్థకు కొత్త రూపునిచ్చిన ఆరేళ్ల పాలన
- విశిష్ట విదేశాంగ విధానం.. రాజీలేని దేశభద్రత
- కార్గిల్ సంఘర్షణలో మరొకసారి పాక్‌కు పరాజయం



'ఇలాంటి స్థితిలో జనసంఘ్ కార్యదర్శి, ప్రఖ్యాత వక్త, రచయిత, కవి, యువకుడు, మేధావి, విద్యాధికుడు అయిన శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయ్ బలరామ్‌పూర్ నియోజక వర్గం నుంచి ఎన్నిక కావడం జాతీయ ప్రజాస్వామ్య ప్రియులందరినీ ఆనందసాగరంలో ముంచెత్తడం సహజం. లోక్‌సభకొక అమూల్యాభరణం అనదగు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయ్ నుంచి దేశం చాలా ఆశిస్తోంది. డాక్టర్ (శ్యామాప్రసాద్) ముఖర్జీ లేని లోపం ఈయన ద్వారా కొంతవరకైనా పూరింపబడాలని ఆశిస్తోంది' జాగృతి/1.4.1957 సంచికలో (పే2) కనిపించిన వాక్యాలివి.

'ఇలాంటి స్థితి అంటే!' తొలి లోక్‌సభలో (1952) కొందరు ప్రతిపక్ష నాయకులంటూ ఉన్నారు. కానీ 1957లో జరిగిన ఎన్నికలలో దాదాపు వారంతా ఓడిపోయారు. కొత్త పార్లమెంటులో మేధస్సే కరవవుతుందా అనే అనుమానం కల్గింది. అశోక్ మెహతా, హెచ్‌వి కామత్, సిబ్బన్‌లాల్ సక్సేనా, రామ్‌మనోహర్ లోహియా అంతా ఓడిపోయిన సందర్భమది. ఏకే గోపాలన్ (వామపక్షం) గెలిచినా ఆయన వాకౌట్ లీడర్ మాత్రమే. డాంగే గెలిచినా 'వీలైతే రాజ్యాంగం, లేకపోతే తుపాకీ' అంటారట. అందుకే వాజపేయి ఎన్నిక ఈ సభకు ప్రత్యేకం అని వ్యాఖ్యానించింది జాగృతి. తొలి ఎన్నిక నుంచే భారత రాజకీయ చరిత్రలో వాజపేయి సంపాదించుకోబోతున్న స్థానాన్ని జాగృతి అంచనా వేసిన తీరు ప్రశంసనీయం. ఈ అంచనా అక్షరశ: రుజువైంది కూడా. అందుకే జాగృతి/27.8.2018 ముఖపత్ర కథనం, 'ఆర్ఎస్ఎస్ అందించిన రాజనీతిజ్ఞుడు'లో ఇలా వ్యాఖ్యానించింది: '[ప్రజాస్వామిక వ్యవస్థలకి మకుటాయమానం భారత్. అలాంటి భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికే మకుటాయమానమైన వ్యక్తి అటల్‌జీ'. ఇది ఆ మహనీయుడు కన్నుమూసినప్పుడు వెలువరించిన నంచిక. పార్లమెంటులో, వెలుపలా, సొంత పార్టీ జనసంఘ్ తరువాత బీజేపీలలో ఎందరు నేతలు వచ్చినా ఎంత వెలుగు వెలిగినా వాజపేయి స్థానం ఎప్పుడూ మారలేదు. నెహ్రూ, లాల్ బహదూర్‌శాస్త్రి, మొరార్జీ దేశాయ్, వైబీ చవాన్, ఇందిర, హిరేన్ ముఖర్జీ, పీలూ మోడీ, చంద్రశేఖర్, సొంత పార్టీలో దీనదయాళ్ ఉపాధ్యాయ, బలరాజ్ మధోక్, మౌళిచంద్ర శర్మ ఎంతమంది వచ్చినా వాజపేయి వ్యక్తిత్వం, వాణి సుస్థిరంగా కొనసాగాయి.

'ఆర్ఎస్ఎస్ అందించిన రాజనీతిజ్ఞుడు' అనే శీర్షిక వాజపేయి జీవిత చిత్రంలోని అనేక ఛాయలను ఆవిష్కరిస్తుంది. ఆయన నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వాన్ని తొలి హిందూత్వ ప్రభుత్వంగా కూడా చెప్పినవారు ఉన్నారు. అదే బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం. 'రైట్ మ్యాన్ ఇన్ ది రాంగ్ పార్టీ' అని ముద్దుగా అంతా పిలుచుకునే వాజపేయి మాత్రమే ఆ సమయంలో ఆ పదవిని అలంకరించగల ఒక ప్రత్యేక వాతావరణం ఏర్పడింది.

బీజేపీ ఆవిర్భావం

అత్యవసర పరిస్థితి తరువాత జనతా పార్టీలో భారతీయ జనసంఘ్ విలీనమైంది. కానీ ద్వంద్వ సభ్యత్వం కారణంగా జనతా నుంచి పాత జనసంఘ్ సభ్యులు బయటకు వచ్చి ఏప్రిల్ 6, 1980న భారతీయ జనతా పార్టీని (బీజేపీ) స్థాపించారు. తొలి అధ్యక్షుడు వాజపేయి. తొలినాటి జనసంఘ్ తరువాతి రూపం బీజేపీలకు ప్రేరణ, ఆధారం ఆర్ఎస్ఎస్, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలే. ఇందులో ఎలాంటి దాపరికం లేదు. పార్టీ ఆవిర్భవించిన తరువాత 1984లో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో కేవలం ఇద్దరు బీజేపీ సభ్యులే నెగ్గారు. ఆ ఎన్నికలలో వాజపేయి ఓడిపోయారు. 1957 నుంచి పార్లమెంట్ సభ్యునిగా, జనతా ప్రభుత్వంలో విదేశ వ్యవహారాల శాఖ మంత్రిగా విశేష ఖ్యాతినార్జించిన వాజపేయి, ఆయన ప్రభుత్వం దేశం మీద తిరుగులేని ముద్ర వేసింది. క్రమశిక్షణ, దేశభద్రత పట్ల నిబద్ధత, కాంగ్రెస్, కమ్యూనిస్టు వ్యతిరేకత, భారతీయ విలువల పట్ల ఆదరణ బీజేపీ బాహాటంగానే ప్రదర్శించింది. ఇందుకు ఎంతో మూల్యం చెల్లించింది.


చరిత్రలో వాజపేయి స్థానం

జవహర్ లాల్ నెహ్రూ స్వతంత్ర భారత తొలి ప్రధాని మాత్రమే కాదు.. ప్రజలు ఎన్నుకోని ప్రప్రథమ ప్రధాని (first non elected Prime Minister) కూడా. ఆయనను ప్రజలే కాదు, పార్టీ

కూడా ఎన్నుకోలేదు. అయినా, ఆయన 'స్వతంత్ర భారత తొలి ప్రధాని'గా చరిత్ర పుటల్లో చేరిపోయారు. ఒక్క ఓటు లేకుండా ప్రధాని పదవిని అలంకరించడం నెహ్రూ ప్రత్యేకత అయితే, ఒకే ఒక్క ఓటు తేడాతో ప్రధాని పదవిని వదులుకోవడం పదవ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి ప్రత్యేకత. ఆయన ప్రప్రథమ కాంగ్రెస్సేతర ప్రధానిగా చరిత్ర కెక్కారు. జాతీయవాద ప్రభుత్వానికీ, సాంస్కృతిక జాతీయవాద ప్రగతి ప్రస్థానానికీ తొలి సంతకమై నిలిచారు. ఆయన కంటే ముందు కాంగ్రెస్సేతర జనతా, జనతాదళ్, యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాల కాలంలో మొరార్జీ దేశాయ్ చరణ్‌సింగ్, చంద్రశేఖర్, వీపీ సింగ్, దేవెగౌడ, ఐకే గుజ్రాల్ ప్రధాని పదవిని చేపట్టారు. వారంతా కాంగ్రెస్‌లో పుట్టి కాంగ్రెస్‌లో పెరిగినవారే. వాజపేయి 11మార్లు లోక్‌సభ సభ్యునిగా, రెండుసార్లు రాజ్యసభ సభ్యునిగా పనిచేశారు. సుదీర్ఘకాలం పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రస్థానానికి ప్రత్యక్ష సాక్షి. కాబట్టే తొలి బీజేపీ ప్రభుత్వం ఏర్పడడానికీ, వాజపేయి అనుభవానికీ, వ్యక్తిత్వానికీ అవినాభావ సంబంధం కనిపిస్తుంది.

వాజపేయి భరతమాత ముద్దుబిడ్డ. వాజపేయి అంటే భారత ప్రధాని పీఠం అధిష్ఠించిన తొలి స్వయంసేవక్. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆయనను తీర్చిదిద్ది, సంస్కారం అందించి తిరిగి దేశసేవకు అందించింది. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో ఆయన ప్రచారక్. ఒక సందర్భంలో ఆయనే చెప్పుకున్నారు కూడా, 'నా ఆత్మ ఆర్ఎస్ఎస్' అని. కత్తిరించిన ఒత్తులే దివ్యంగా వెలుగుతాయి. స్వయంసేవక్‌గా, రాజకీయ వేత్తగా, పార్లమెంట్ సభ్యునిగా, ప్రధానమంత్రిగా వాజపేయి మెలిగిన కాలం ఏవీ కూడా ఆయనకు అనుకూలం కాదు. అయినా ఆయన నిరాశ పడలేదు. ఆ కాలాన్ని నిందించలేదు. ఆ కాలం లక్షణమదేనన్న వాస్తవాన్ని మాత్రం గుర్తించారు.

వాజపేయి కేవలం రాజకీయ నాయకుడే కాదు... రాజనీతిజ్ఞుడు. మహా వక్త. 1996లో, విశ్వాస తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానంగా ఆయన చేసిన ప్రసంగం భారత పార్లమెంట్ చరిత్రలో కనీవినీ ఎరుగని మహోపన్యాసంగా నిలిచిపోయింది. 'చనిపోయిన తర్వాత గంగానదిలో కలసిన తమ అస్థికలు కూడా.. భారతమాతకు జై కొడతాయ'ని కవితాత్మకంగా చెప్పిన జాతీయవాద ద్రష్ట. దేశం కోసం జీవితాన్ని త్యాగం చేసిన రాజకీయ రుషి. ఆయన పేరుకు ఏ విశేషణం చేర్చినా, అతికినట్లు అనిపించే మహోన్నత ఆదర్శమూర్తి వాజపేయి.



అద్వానీ ప్రతిపాదించిన అభ్యర్థి

'శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ మన భావి ప్రధానమంత్రి' అంటూ శ్రీ అద్వానీ, 'రేపు ఎన్నికైన పార్లమెంటు సభ్యులు కోరితే శ్రీ అద్వానీయే ప్రధాని అవుతారు' అంటూ వాజపేయి పార్టీ మహాధివేశన్ సందర్భంగా 20.11.1995న శివాజీ పార్క్ మైదానంలో (బొంబాయి) ఏర్పాటైన బహిరంగ సభలో ఒకరినొకరు భావి ప్రధానులుగా అభివర్ణించుకున్న ఘట్టాన్ని 'జాగృతి' (ఢిల్లీ పీఠం కోసం బిజెపి అశ్వమేధం'/22.11.1995) ప్రచురించింది. మరుసటి సంవత్సరం మే మాసంలో పూర్తయిన ఎన్నికలలో బీజేపీయే మెజారిటీ స్థానాలు సంపాదించింది. నాటి రాష్ట్రపతి శంకర్‌దయాళ్ శర్మ ప్రమాణ స్వీకారం చేయించారు. మంత్రివర్గం గ్రూప్ ఫోటో వేసి జాగృతి (20.5.1996) సంచికలో ముఖపత్ర కథనం ప్రచురించింది. అదే, 'కేంద్రంలో తొలి బిజెపి ప్రభుత్వం.' రాజకీయాలలోకి వచ్చిన కొత్తలో వాజపేయి ఒక కవితలో ఇలా రాశారు: 'మన గమ్యం కేవలం అధికార పీఠాలను అధిరోహించడం కాదు. సమాజం మొత్తాన్ని మన వెంట ప్రగతిపథంలో నడిపించడమే లక్ష్యం'. ఈ పంక్తులనే ఆ కథనానికి ఇంట్రోగా ఇచ్చారు. రాజ్యాధికారం అనుభవించడానికి కాదు, సమాజాన్ని సేవించడానికి అని కూడా ఆయన విశ్వసించారు. నిజానికి ఇవన్నీ వాజపేయి 1993లో మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో బీజేపీ ఎంపీల, ఎమ్మెల్యేల శిక్షణ తరుగతుల ముగింపు సమావేశంలో చెప్పినవి. అప్పుడు ఆయన రంతిదేవుని వాక్యాలు గుర్తు చేశారు. అవి: నాకు రాజ్యం వద్దు. పునర్జన్మ లేని మోక్షం కూడా వద్దు. దు:ఖితులు దీనులైన ప్రజలకు సేవ చేసే భాగ్యమే నాకు కావలసింది.' అధికారం, పరిపాలన గురించి బీజేపీకీ, తొలిసారి ప్రధాని అవుతున్న వాజపేయికి దేశీయమైన దృష్టి ఉంది. నాయకుడు నిరాడంబరంగా ఉండాలన్న సిద్ధాంతాన్ని ఆయన చక్కగా పాటించారు. పాలనలో కూడా ఆ నిరాడంబరత్వాన్ని తీసుకువచ్చే యత్నం చేశారు. ఇవి చెప్పడం ఆ వార్త కథనం ఉద్దేశం.

మూడు ప్రభుత్వాలు, పరిపాలన

11వ లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల ఫలితాలతో ఏర్పడిన బీజేపీ ప్రభుత్వం గురించి జాగృతి ఇలా వ్యాఖ్యానించింది–'1996 మే 16 స్వతంత్ర భారత రాజకీయ చరిత్రలో అత్యంత ప్రాముఖ్యత గల దినం. కేంద్రంలో మొట్టమొదటిసారిగా నిజమైన కాంగ్రెసేతర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దినమది'. అదే సంచికలో సంపాదకీయం ('సురాజ్యాన్ని స్వాగతిద్దాం')లో 'తొలిసారిగా స్వచ్ఛమైన కాంగ్రెసేతర ప్రధానిగా భారతీయ జనతాపార్టీ స్థాపక అధ్యక్షులు, గత లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయి 16వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు ప్రమాణ స్వీకారం చేసి భారతదేశ చరిత్రలో నూతన శకానికి నాంది పలికారు' అని పేర్కొంది. ఇది కేవలం జాగృతి అంతరంగం కాదు. దేశంలో అశేష జనవాహిని మనోవాంఛ కూడా.

10వ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసి 13 రోజులలోనే విశ్వాస పరీక్షలో ఓడిన వైనాన్ని, 'ఓడి గెలిచిన బిజెపి' అన్న పతాకశీర్షికతో (3.6.1996) 'జాగృతి' ప్రచురించింది. ఇదే అంశంపై 'మరోసారి భారత ప్రజాస్వామ్యం అపహాస్యానికి గురవుతోంది' అన్న శీర్షికతో అదే సంచికలో సంపాదకీయాన్ని ప్రచురించింది. 'ఏది ఏమైనా ఈసారి ఎన్నికల ఫలితంగా దేశంలో పార్టీల ధృవీకరణ జరుగుతోంది. రాబోయే ఎన్నికలలో అవి ఎప్పుడు జరిగినా దీని


చీకటిపై వెలుగు విజయమే
దీపావళి పండుగ
దుష్టశక్తులను పారద్రోలి
కొంగ్రొత్త జీవితానికి
స్వాగతం పలికే వెలుగుల రోజే
దీపావళి పండుగ
మీకు, మీ కుటుంబ సభ్యులకు
దీపావళి
శుభాకాంక్షలు..
సి. ఆదినారాయణ రెడ్డి
మాజీ మంత్రివర్యులు
రాష్ట్ర ఉపాధ్యక్షులు, భాజపా, ఆంధ్రప్రదేశ్

ప్రభావం వలన జాతీయవాద శక్తులు విజయాన్ని పొందే అవకాశాలు పెరుగుతున్నాయని' ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.

13 రోజులకే ప్రభుత్వం పతనమైనా, దేశ ప్రజల హృదయాలలో తనదైన వ్యక్తిత్వాన్ని నిలపడంలో గొప్ప ప్రతిభ చూపారు వాజపేయి. తన మాతృసంస్థ మీద పడిన మచ్చను చెరిపివేయడానికి పార్ల మెంటులో ఆ విధంగా తనకు వచ్చిన అవకాశాన్ని అద్భుతంగా ఉపయోగించుకున్నారు.'ఈ చర్చలో కొన్ని సంస్థల్ని అనవసరంగా ఈడ్చారు. అవి స్వతంత్ర సంస్థలు. అవి దేశ నిర్మాణంలో తమ వంతు పాత్రను నిర్వహిస్తున్నాయి. నేను ఆరెస్సెస్ గురించి చెబుతున్నాను. ఆరెస్సెస్ ఆలోచనా విధానాల పట్ల అభిప్రాయ భేదాలుండవచ్చు. కానీ ఇక్కడ వచ్చిన ఆరోపణలలో అర్థం లేదు. ఆరెస్సెస్ నిర్వహిస్తున్న రచనాత్మక కార్యక్రమాలను కాంగ్రెస్, ఫ్రంట్ నేతలు సైతం ప్రశంసించారు. వనవాసి, వెనుకబడ్డ ప్రాంతాల్లో వారు చేస్తున్న సేవలను ప్రశంసించాలి. రేపు ప్రధాని కాబోతున్న దేవగౌడ సైతం ఆరెస్సెస్‌ను (గతంలో) ప్రశంసించారు.... 1962లో చైనా దురాక్రమణ తర్వాత నెహ్రూ ఆరెస్సెస్‌ను రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనేందుకు ఆహ్వానించారు. అందులో కమ్యూనిస్టులను పిలవలేదు. 1965లో లాల్ బహదూర్ శాస్త్రి పిలుపు మేరకు ట్రాఫిక్ రెగ్యులేషన్ ఆరెస్సెస్ చేసింది. ఎమర్జెన్సీలో ఆరెస్సెస్ పాత్రను దేవగౌడ సైతం ప్రశంసించారు. జూన్ 26,1995న బెంగళూరులో ఆరెస్సెస్‌ను ఆయన ఎలాంటి మచ్చలేని సంస్థ అని ప్రశంసించారు.' అంటూ పేపర్ కటింగ్ చూపారు వాజపేయి. అయితే ఆర్ఎస్ఎస్ పేరు ఎత్తినప్పుడు సభలో పెద్ద గోలే రేగింది. నిజానికి నాటి వాజపేయి ప్రసంగంతో దేశంలో ఒక ఆరోగ్యకరమైన చర్చకు వాతావరణం ఏర్పడింది. అది భారతీయత ఆధారంగా రాజకీయాలూ, బుజ్జగింపు రాజకీయాలే కేంద్రంగా సెక్యులరిజం పేరిట దేశాన్ని సంక్షోభం



రాజనాల బాలకృష్ణ
సీనియర్ జర్నలిస్ట్



ప్రజలు బీజేపీని అదరించి అతి పెద్ద పార్టీగా స్థానాలు ఇచ్చినా, కాంగ్రెస్, ప్రాంతీయ, కుటుంబ పార్టీలు జట్టు కట్టి ప్రజా తీర్పును వమ్ము చేసిన ఫలితంగా వాజపేయి తొలి, మలి ప్రభుత్వాలు '13' దగ్గరే ఆగిపోయాయి. అయితే అప్పుడే వాజపేయి భవిష్యవాణి వినిపిస్తూ, 'భారతీయ జనతా పార్టీ ఈరోజు కాకుంటే రేపు ప్రజల ఆశీస్సులతో సంపూర్ణ మెజారిటీ' సాధించి తిరిగి అధికారంలోకి వస్తుందని పార్లమెంట్ సాక్షిగా ప్రకటించారు.

వైపు తీసుకుపోతున్న రాజకీయాలకూ మధ్య సిద్ధాంతపరమైన చర్చ అది. అంతిమంగా ఈ దేశంలో జాతీయవాద శక్తులదే విజయం అన్న తీర్పుకు అది దారి చూపింది.

ప్రజలు బీజేపీని అదరించి అతి పెద్ద పార్టీగా స్థానాలు ఇచ్చినా, కాంగ్రెస్, ప్రాంతీయ, కుటుంబ పార్టీలు జట్టు కట్టి ప్రజా తీర్పును వమ్ము చేసిన ఫలితంగా వాజపేయి తొలి, మలి ప్రభుత్వాలు '13' దగ్గరే ఆగిపోయాయి. అయితే అప్పుడే వాజపేయి భవిష్యవాణి వినిపిస్తూ, 'భారతీయ జనతా పార్టీ ఈరోజు కాకుంటే రేపు ప్రజల ఆశీస్సులతో సంపూర్ణ మెజారిటీ' సాధించి తిరిగి అధికారంలోకి వస్తుందని పార్లమెంట్ సాక్షిగా ప్రకటించారు. అంతే కాదు, '2021.. మాదే' అని విశ్వాసం వ్యక్తపరిచారు. ఆయన, ఆశించిన విధంగానే, 1984లో రెండు స్థానాలతో(హనుమకొండ/ చందుపట్ల జంగారెడ్డి, మెహసనా/ డా.ఏకే పటేల్) ప్రస్థానం ప్రారంభించిన బీజేపీ 2019 నాటికి 303కు చేరుకుంది.

అనుభవం నుంచి పాఠాలు

మూడు పర్యాయాలు ప్రధాని పదవిని చేపట్టినా, తొలిసారి 13 రోజులు (1996 మే 16 నుంచి జూన్ 01 వరకు), రెండవసారి 13 నెలలు(1998 మార్చి 19 నుంచి 1999 ఏప్రిల్ 17వరకు) మాత్రమే అధికారంలోఉన్నారు. 1999 అక్టోబర్ 13న మూడవసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసి (కొన్ని మాసాలు తక్కువగా) పూర్తికాలం కొనసాగారు. కాంగ్రెస్సేతర పార్టీల ప్రభుత్వాలు సుస్థిర ప్రభుత్వాన్ని ఇవ్వలేవన్న కాంగ్రెస్ పార్టీ అతి విశ్వాసాన్ని వమ్ము చేశారు. 23 పార్టీల సంకీర్ణ ప్రభుత్వ సారథిగా ఐదేళ్ల సుస్థిర, సుపరిపాలనను అందించారు. అందుకే, ఆయన పుట్టిన రోజు డిసెంబర్ 25ను కేంద్ర ప్రభుత్వం 'సుపరిపాలన దినోత్సవం'గా పాటిస్తోంది. ఆ ఆరేళ్లలోనే ఆయన చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. అవి ప్రస్తుత మోదీ పాలనకు, నడుస్తున్న చరిత్రకు కూడా మార్గదర్శకంగా నిలిచాయి. విదేశీ వలస పాలకుల వాసనలను పూర్తిగా తుడిచేస్తూ, సాంస్కృతిక జాతీయవాద ప్రస్థానానికి వాజపేయి ఆనాడే అంకురార్పణ చేశారు.

దేశీయాంగ విధానం


వాజపేయి అంతర్గత భద్రతకు ప్రాధాన్యం ఇచ్చారు. దేశభద్రతకు ప్రాధాన్యం ఇచ్చారు. నిజానికి ఆయన తొలిసారి లోక్‌సభలో అడుగుపెట్టినప్పుడే సైన్యాన్ని ఆధునీకరించవలసిన అవసరం గురించి మాట్లాడారు (జాగృతి/ 16.8.1957). మన సైన్యాలను పూర్తిగా భారతీయకరణ చేయాలని ఆయన ఆ ఉపన్యాసంలో చెప్పారు. మన సైన్యంలోని వారు దేశభక్తి అనుమానాలకు అతీతంగా ఉండాలని ఆయన సూచించారు. అప్పటికి భారతీయ రేవులలో 11,000 మంది విదేశీయులు పనిలో కొనసాగడం మంచిది కాదనే ఆయన చెప్పారు. బ్రిటిష్ పాలన అంతమైపోయినప్పటికీ కులాల వారీ సైనిక పటాలాల నిర్మాణం ఆగడం లేదని విమర్శించారు. తాను ప్రధాని అయిన తరువాత రక్షణ మంత్రి జార్జ్ ఫెర్నాండజ్ సహకారంతో సైన్యం ఆధునీకరణకు తన వంతు ప్రయత్నం చేశారు.

సుస్థిర అభివృద్ధి బాటలో

వాజపేయి సుస్థిర ప్రభుత్వం, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా సుపరిపాలనకు ప్రాధాన్యం ఇచ్చారు. మాటల్లో కాదు, చేతల్లో మార్పును చూపించారు. ముఖ్యంగా దీర్ఘకాల ప్రయోజనాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా నేషనల్ హైవే డెవలప్‌మెంటు ప్రాజెక్టు, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన వంటి మౌలిక సదుపాయాల పథకాలకు జన్మనిచ్చారు. జల రవాణా అభివృద్ధి దిశగా అడుగులు వేశారు. అంత్యోదయ మార్గంలో సంక్షేమ పథకాల రూపకల్పన చేశారు. కులమతాలకు అతీతంగా నిజమైన పేదలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా నిర్ణయాలు తీసుకున్నారు. ఆర్థికంగా వెనకబడిన, ఉన్నత కులాలకు ఇవ్వాల్టి 10 రిజర్వేషన్‌లు, సబ్ కే సాథ్ ..సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' మంత్రానికి

దీపావళి శుభాకాంక్షలు...

గోమాత విశ్వమాత



అజంతా

సుగంధ వక్కపలుకులు

సంప్రదాయ తాంబూల వక్కపలుకులు

AJANTHA
SUGANTHI SUPARI

TRADITIONALTHAMBULA BETEL NUTS

அஜந்தா
சுகந்த பாக்கு

சம்பிரதாய தாம்பூல பாக்கு

నాడే బీజాలు వేశారు.

పోఖ్రాన్-2 అణు పరీక్షలు


ఇందిర తరువాత మళ్లీ వాజపేయి అణుపరీక్షలు నిర్వహించారు. ఇదొక సంచలనాత్మక, చరిత్రాత్మక నిర్ణయం. నిజానికి ఆది నుంచి ఆర్ఎస్ఎస్, జనసంఘ్, తరువాత బీజేపీ కూడా భారత్ అణుశక్తి దేశం కావాలనే విధానాన్ని సమర్థిస్తున్నాయి. చుట్టూ ఉన్నవి అణు పాటవ దేశాలు అవుతుంటే మనమెందుకు చేతులు కట్టుకు కూర్చోవాలనే ప్రశ్నించాయి. 'నేను ఒక సంక్షిప్త ప్రకటన చేస్తున్నాను. ఈ రోజు మధ్యాహ్నం 3.45 నిమిషాలకు పోఖ్రాన్ రేంజ్‌లో (రాజస్థాన్) భారత్ మూడు అణు పరీక్షలను నిర్వహించింది.' అని (జాగృతి/18.5.1998) చెప్పారు. ఇది అత్యంత గోప్యంగా జరిగింది. వెంటనే అమెరికా ఆంక్షలు విధించింది.

వాజపేయి పదవిని చేపట్టిన కొన్ని వారాలకే 1998 మే నెలలో ఇండియన్ ఆర్మీ ఆధ్వర్యాన అణు పరీక్షలు దిగ్విజయంగా జరిగాయి. భారత్ అణు పరీక్షలను రష్యా, ఫ్రాన్స్ తదితర దేశాలు సమర్థించాయి. యుఎస్, కెనడా, జపాన్ తదితర దేశాలు సహాయ నిరాకరణ చేసినా వాజపేయి రాజకీయ చతురత, సమర్థ పాలన వల్ల దార్లోకి రాకతప్పలేదు. జాగృతి/18.5.1998 సంచిక సంపాదకీయం 'భారత్ అణుపరీక్షలు జాతికే గర్వకారణం', వాటిని స్వతంత్ర భారత చరిత్రలో సువర్ణపుటను ఆవిష్కరించాయని వ్యాఖ్యానించింది. ఇంతకీ అమెరికాకు అంత ఆగ్రహం ఎందుకు వచ్చింది? 'పోఖ్రాన్‌లో విజయవంతంగా నిర్వహించిన అణుపరీక్షలు ప్రపంచంలో భారత్‌ను ఒక అణ్వస్త్ర శక్తిగా సాక్షాత్కరింపచేయడంలో వర్ధమాన దేశాలపై తన ఆధిపత్యాన్ని చెలాయిస్తున్న అగ్రరాజ్యాలకు, వారికి వంత పాడుతూ జీవించే దేశాలకు సహించరాని విషయమయింది. పాకిస్తాన్, చైనాలను సమర్థిస్తూ భారత్‌ను తన మార్కెట్‌గా చేసుకోజూస్తున్న అమెరికా అహంకారం దెబ్బతింది'. అగ్రరాజ్యం ఆగ్రహం ఇందుకే. ఇంతకూ మన అణ్వస్త్ర పరీక్షల గురించి ప్రశ్నించడానికి అమెరికాకు ఉన్న అర్హత ఏమిటి అని కూడా ఈ సంపాదకీయం ప్రశ్నించింది. జపాన్ మీద రెండుసార్లు అణుబాంబులు వేసిన దేశం ఎదుటివారికి నీతులెలా చెబుతుంది? భారత్ పొరుగున ఉన్న చైనా అమెరికా ఆదేశాలను ధిక్కరించి కూడా అణు పరీక్షలు నిర్వహించిన సంగతి అమెరికా మరచిపోవడమే వింత. భారత్ భయాలు అబద్ధం కావని నిరూపిస్తూ, మే 18, 1998వ తేదీనే పాకిస్తాన్ అణు పరీక్షలు నిర్వహించింది. అణుపరీక్షలు, వాదనల గురించి జాగృతిలో విశేషమైన చర్చ జరిగింది.

నిజానికి, అణు పరీక్షలు నిర్వహించాలనేది, ఒక్క బీజేపీ/ బీజేఎస్ ఆకాంక్ష మాత్రమే కాదు. పార్టీలతో ప్రమేయం లేకుండా జాతీయవాదులందరి చిరకాల ఆకాంక్ష. అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వం జాతీయవాదుల ఆకాంక్షలను నెరవేర్చింది. అగ్రరాజ్యాలు విధించిన ఆంక్షలు ఆరు నెలల తర్వాత తొలగి పోయాయి. అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్, భారత దేశం పర్యటనకు వచ్చారు. భారత ప్రభుత్వంతో అనేక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. 22 యేళ్లలో భారతదేశాన్ని సందర్శించిన మొట్టమొదటి అధ్యక్షుడు ఆయన కావడం మరో విశేషం.

మరో వంక అణుపరీక్షలను నిర్వహించినందుకు కాంగ్రెస్, సహా కొన్ని భారత ప్రతిపక్షాలు వాజపేయి ప్రభుత్వాన్ని విమర్శించాయి. శరద్ పవార్ సహా మరి కొందరు కాంగ్రెస్ నాయకులు మొదట అణు

Design & Manufacturing
Space, Defence & Aerospace Systems & MRO
69 YEARS











Product Range
- Fully integrated airborne systems.
- Maraging Steel airframes/ Rocket motor casings.
- Mobile launchers and air borne launchers.
- Armoured defence vehicles and vehicle enhancements.
- Special purpose equipment viz. Propellant Mixers, Baro - vacuum chambers etc.
- Custom engineered solutions (defence and aerospace).
- MIL grade EMI/ EMC Shelters • Simulators & Electronic sub - assemblies.
- Aft end closures. • SITVC • Crew escape module.

Export Products
- UAV shipping containers. • UAV refueling carts and Ground data terminals.
- Critical assemblies for Submarine systems.
- Mechanical assemblies for large Radars.

MRO for Military Aircraft
- Life extension of AN-32 aircraft & Rear fuselage construction of Dornier aircraft.

- **Preferred partner to DCNS, France, for naval systems**
- **Technology associate: IntelliTech, Israel.**

(Founded in 1954)
SEC INDUSTRIES PVT LTD
6-25, Opp. IDPL Project, Balanagar, Hyderabad-500037, INDIA.
Ph: +91-40-23773520 / 21 | Fax : +91-40-2377 3613
e-mail: mail@secindustries.com | www.secindustries.com
Contact : Mr. L. R. Subba Rao, Mobile : +91 99490 92959

AS 9100:2016 | ISO 9001:2015 | ISO 14001:2015 | ISO 27001:2013 | ISO 45001:2018



పరీక్షలకు జేజేలు పలికారు. పది రోజుల తర్వాత కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ, మణిశంకర్ అయ్యర్ వంటి పాకిస్తాన్ అనుకూల శక్తుల వత్తిళ్లకు తలొగ్గారో ఏమో కానీ, అణు పరీక్షల నిర్వహణను ఖండించారు (జాతీయ స్థాయికి ఎదగని ప్రతిపక్ష నాయకులు, జాగృతి/ 15.6.1998). 'నిజమైన శక్తి, శక్తి ప్రదర్శనలో కాదు, సంయమనంలోనే ఉంద'ని సూక్తి ముక్తావళి వినిపించారు. అయితే, అగ్రరాజ్యం అమెరికా సహా అనేక దేశాలు ఆంక్షలు విధించినా, విపక్షాలు విమర్శించినా దేశ ప్రజలు అణు పరీక్షలకు హారతులిచ్చారు. ప్రధాని వాజపేయి ఇచ్చిన 'జై విజ్ఞాన్' నినాదాన్ని స్వాగతించారు. అప్పటి నుంచి, పోఖ్రాన్ అణుపరీక్షలు విజయవంతమైన మే 11 (1998)వ తేదీని, భారత ప్రభుత్వం జాతీయ టెక్నాలజీ దినోత్సవంగా ప్రకటించింది. అప్పటి నుంచి ఏటా మే11న అధికారికంగా జాతీయ టెక్నాలజీ దినోత్సవం ఘనంగా నిర్వహించుకుంటున్నారు.

అటల్ బిహారీ వాజపేయి పాలనలో దేశం ఇంకా ఎన్నో మైలురాళ్లను దాటింది. ఢిల్లీ–లాహోర్ బస్సు సర్వీస్, లాహోర్ శిఖరాగ్ర సదస్సు, కార్గిల్ యుద్ధం అందులో ఉన్నాయి. పార్లమెంట్‌పై ఉగ్రవాదుల దాడి, గోధ్రాలో కరసేవకుల సజీవ దహనం, తదనంతర పరిణామాలు వంటి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రభావం చూపే/ చూపిన అనేక సంఘటనలు వాజపేయి పరిపాలన కాలంలో చోటు చేసుకున్నాయి. ఇందులో ప్రతి అంశాన్నీ జాగృతి సవివరంగా పాఠకులకు అందించింది.

కార్గిల్ యుద్ధం


పాకిస్తాన్ తన కుయుక్తులను ప్రదర్శించిన ఫలితమే కార్గిల్ సంఘర్షణ. 1999 మే–జూలై మధ్య భారత్–పాకిస్తాన్ మధ్య కార్గిల్ యుద్ధం జరిగింది. పాక్ సైనికులు, కశ్మీరీ తీవ్రవాదులు ఎల్ఓసీని దాటి దేశంలోకి చొరబడ్డారు. ఇది కశ్మీరీ తిరుగుబాటు దారుల చర్య అని పాక్ చెప్పినా వాజపేయి నాయకత్వంలోని ప్రభుత్వం దీటుగా సమాధానం ఇచ్చింది. వాస్తవాధీనరేఖ దాటి పాక్ ఆక్రమించుకున్న ప్రదేశాలను భారత్ సైన్యం స్వాధీనం చేసుకుంది. భారత్, అలాగే అంతర్జాతీయ ఒత్తిళ్లను తట్టుకోలేక పాకిస్తాన్ వెనుదిరిగింది ('పాక్ చొరబాటుదారులకు దీటైన జవాబు', జాగృతి/ 31.5.1999). 'నాడు గిల్గిత్‌ను కాపాడుకుని ఉంటే నేడు కార్గిల్ కడగండ్లు తప్పి ఉండేవి' (సూర్యపుత్ర), కార్గిల్ కదనరంగంలో బలిదానాల పరంపర (జాగృతి, 7.6.1999, ప్రభాత్), 'కార్గిల్‌పై కర్తవ్యాన్ని విస్మరిస్తున్న విపక్షాలు' (ప్రభాత్) వంటి లోతైన విశ్లేషణలు జాగృతిలో కనిపిస్తాయి.

మూడు కొత్త రాష్ట్రాల ఏర్పాటు

వాజపేయి ప్రభుత్వ హయాంలోనే దేశంలో కొత్తగా మూడు రాష్ట్రాలు ఆవిర్భవించాయి. చత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, జార్ఖండ్ 2000 నవంబర్ 1, 9, 15వ తేదీల్లో ఏర్పాటయ్యాయి. దీంతో అప్పటి వరకూ 25 రాష్ట్రాలుండగా కొత్త రాష్ట్రాల ఏర్పాటుతో ఆ సంఖ్య 28కి చేరింది. మధ్యప్రదేశ్ నుంచి చత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్ నుంచి ఉత్తరాఖండ్, బిహార్ నుంచి జార్ఖండ్ ఆవిర్భవించాయి. వీటిని ఏర్పాటు చేయడంలో వాజపేయి చూపించిన సమ్యమనం అద్భుతం. లాలూ ప్రసాద్ ఎంత తీవ్రంగా వ్యతిరేకించినప్పటికి ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ వాజపేయి బిహార్‌తో పాటు మిగిలిన రెండు రాష్ట్రాలను విడగొట్టారు.

గుజరాత్ అల్లర్లు

గుజరాత్‌లో అల్లర్లు వాజపేయి ప్రభుత్వానికి అగ్ని పరీక్షగా నిలిచాయి. హిందూ–ముస్లింల మధ్య



జరిగిన హింసలో వేలాదిమంది చనిపోయారు. 2002లో ఈ ఘటన చోటుచేసుకుంది. హింసను ప్రేరేపిస్తున్న వారిని ఉపేక్షించేది లేదని ప్రధాని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. అయితే అల్లర్లను అదుపు చేయడంలో తమ వైఫల్యం ఉందని ఒప్పుకోవడం వాజపేయికున్న నిజాయితీకి నిదర్శనం. దీనిని పత్రికలు, కుహనా మేధావులు వినియోగించుకోవడానికి చూశారు. అన్ని మతాల పట్ల ముఖ్యమంత్రి సమన్వయ దృష్టితో ఉండాలని వాజపేయి పత్రికల వారి సమావేశంలో అన్నారు. నేను అదే చేస్తున్నాను సార్! అని నేటి ప్రధాని, నాటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ముఖ్యమంత్రి చేస్తున్నది అదే అని వాజపేయి చెప్పారు. దీనిని చాలా పత్రికలు, పత్రికా రచయితలు ఇప్పటికీ వక్రీకరించి రాస్తున్నారు. ప్రజలు పట్టించుకున్నారో లేదో వారికి అక్కరలేదు.

పార్లమెంట్‌పై ముష్కర దాడి

డిసెంబర్ 13, 2001న మన పొరుగు దేశం పాకిస్తాన్ దుర్మార్గానికి ఒడిగట్టింది. దుస్సాహసానికి పాల్పడింది. ఈ విషయాన్ని 'బీభత్సం... పాకిస్థాన్ ప్రతిరూపం – పార్లమెంటుపై దాడి' అన్న శీర్షికతో దుర్ఘటనకు సంబంధించిన వివరాలందించింది జాగృతి (24.12.2001). అదే సంచికలో, 'జాతీయ విపత్తు– విజ్ఞత ప్రదర్శించని ప్రతిపక్షాలు' అన్న శీర్షికతో ప్రతిపక్షాల ప్రతికూల వైఖరిని తప్పుపట్టింది. భారత ప్రధానమంత్రి సహా, అధికార, విపక్ష అగ్రనేతలు అందరినీ, హతమార్చే లక్ష్యంలో ఉగ్రవాద మానవబాంబులతో భారత పార్లమెంట్‌పై సాయుధ దాడి చేశారు. అయితే పాక్ ముష్కరులు ఐదుగురిని, పార్లమెంట్ గడప తొక్కక ముందే,



పార్లమెంట్ ప్రాంగణంలోనే మన భద్రతాదళాలు మట్టు పెట్టాయి. ఈ దాడిలో జిహాదీ మూకలు విచాక్షణారహితంగా జరిపిన కాల్పులలో, అరుగురు భద్రతా సిబ్బందితో సహా తొమ్మిదిమంది అసువులు బాశారు. మరో 16మంది క్షతగాత్రులయ్యారు. అంతకు కొద్దిరోజుల ముందు అక్టోబర్ 1న జమ్మూ–కశ్మీర్ శాసనసభ భవనం పై దాడి చేసి 32 మందిని పొట్టన పెట్టుకున్న పాక్ ఉగ్రవాదులు, ఇంతలోనే ఏకంగా భారత పార్లమెంట్‌పై సాయుధ దాడికి పాల్పడ్డారు. నిజానికి, పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు దేశంలో ఎప్పటికప్పుడు బీభత్సం సృష్టించడం కొత్త విషయం కాదు. కానీ, ఏకంగా భారత ప్రజాస్వామ్య సౌధం పార్లమెంట్‌నే టార్గెట్ చేయడం, సాధారణ విషయం కాదు. ప్రభుత్వం ఎలా స్పందించాలో, అలాగే స్పందించింది. పార్లమెంట్ పై దాడికి పాల్పడిన ఉగ్రవాదులను చట్టం పరిధిలో శిక్షించేందుకు అవసరమైన తక్షణ చర్యలు తీసుకుంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్‌పై మరో యుద్ధానికి అయినా సిద్ధమనే సంకేతాలు ఇచ్చింది. సరిహద్దులలో సైన్యాన్ని సిద్ధం చేసింది. ప్రపంచం ముందు పాక్‌ను దోషిగా నిలిపింది. ప్రస్తుతం పాకిస్తాన్ అనుభవిస్తున్న దుర్భర పరిస్థితులకు, ఆ రోజు వాజపేయి మొదలుపెట్టి, ఈరోజు మోదీ ప్రభుత్వం కొనసాగిస్తున్న వ్యూహాత్మక ఎత్తుగడలు కూడా కారణం.

ఈ మొత్తం వ్యవహారంలో విషాదం ఏమంటే, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఏకంగా పార్లమెంట్‌పై దాడికి తెగబడినా, కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలు, ప్రాంతీయ కుటుంబ పార్టీలు అప్పుడు ఇప్పుడు కూడా, ఉగ్రవాదాన్ని,ఉగ్రవాదులను ప్రత్యక్షంగా, పరోక్షంగా సమర్థిస్తూనే ఉన్నారు. ఉగ్రదాడి సమయంలో, తమ ప్రాణాలను పణంగాపెట్టి ముష్కర దాడి నుంచి పార్లమెంట్ సభ్యుల ప్రాణాలను కాపాడిన భద్రతా సిబ్బంది చితిమంటలు చల్లారక ముందే కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీల నేతలు, ప్రభుత్వ వైఫల్యం, భద్రతా లోపం, నిఘా విభాగాల వైఫల్యం అంటూ నిస్సిగ్గుగా విమర్శలకు దిగారు.

ఒక విధంగా చూస్తే పార్లమెంట్'పై దాడి దేశం ఉలిక్కి పడేలా చేసినా, పరోక్షంగా మేలు చేసింది. ఉగ్రవాదంపై పోరుకు, మరింత దృఢ సంకల్పంతో ముందడుగు వేయాలనే జాగురూకతను తెచ్చింది. జాతి యావత్తు ఇస్లామిక్ ఉగ్రవాదం లక్ష్యాలను, తీవ్రతను గ్రహించేలా చేసింది. మరోవంక, ఉగ్రదాడి నేపథ్యంగా జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని వాజపేయి,'ఉగ్రవాదులు విసిరిన సవాలును స్వీకరించడానికి వంద కోట్ల భారతీయులు సిద్ధంగా ఉన్నారు. సమీప భవిష్యత్‌లోనే ఉగ్రవాదాన్ని సమూలంగా తుడిచివేస్తాం' అని ప్రకటించారు. అలాగే, హోం మంత్రి అద్వానీ, 'ఉగ్రవాదులు, ఉగ్రవాద పోషకులు ఎవరైనా, ఎక్కడున్నా అంతం చేస్తాం' అని ప్రకటించారు.

అక్కడితో ఆగి పోలేదు, ఉగ్రదాడికి పాల్పడిన పాత్రధారులు, ఉగ్రవాదులను మన భద్రతా సిబ్బంది సశేషంగా చంపిపడేస్తే, మన పోలీసు యంత్రాంగం 48 గంటలు తిరగకుండానే దాడి వెనక దాగున్న అసలు సూత్రధారుల గుట్టు రట్టు చేసింది. ఢిల్లీ పోలీసులు, ఉగ్రదాడి ప్రధాన సూత్రదారి అఫ్జల్‌గురు, ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఏఆర్ జిలాని, మరో ఇద్దరు, అఫ్సాన్ గురు, ఆమె భర్త షౌకత్ హుస్సేన్‌ను అదుపులోకి తీసుకుని విచారించింది. ఇంచుమించుగా ఒక పుష్కరకాలానికి పైగా సాగిన పోలీసు, న్యాయవిచారణ, రివ్యూ పిటీషన్లు, క్షమాభిక్ష పిటీషన్ల తతంగం అంతా ముగిసి, సుప్రీం కోర్టు మరణ శిక్ష విధించిన అఫ్జల్‌గురును ఫిబ్రవరి 9, 2013న తీహార్ జైల్లో ఉరి తీశారు.

ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం హైజాక్

1999 డిసెంబర్‌లో తాలిబన్ ఉగ్రవాదులు ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్



దీపావళి: అజ్ఞాత సైనికుడి కోసం సంచిక 1986

ఈ సంచిక అపురూపమైనది. నీ స్మృత్యర్థం పేరుతో ఇచ్చిన సంచిక వివరంలో చక్కని మాటలు రాశారు. పురుషోత్తముని కాలంలో నీపేరేమిటి? అని అడిగిందా చిన్న వ్యాసం. అతడే అజ్ఞాత సైనికుడు. వారి గురించి కొన్ని గాథలే ఇందులో వ్యాసాలుగా కనిపిస్తాయి. అలెగ్జాండరును ఆపాడు పురుషోత్తముడు, దేశరక్షకుడే దైవం, వేదకాలంలోని యుద్ధాల్లో గణ విభజన, అలనాటి భారత్‌లో మోగాయి యుద్ధభేరీలు, పృథ్వీరాజు ప్రతిఘటన, హల్దీఘాట్ విజయం, పానిపట్టు యుద్ధం హిందువులే గెలవాల్సింది, గురుగోవింద్ సింగ్ రణనీతిజ్ఞత, కదనరంగంలో కొదమసింహం నాగోజీ, అద్భుత సాహసాన్ని ప్రదర్శించిన వేలుతంబి, ఝాన్సీరాణి, క్రాంతివీరుడు జతీన్, ఉద్దామ్‌సింగ్, భారతీయ సైన్యం, హైందవీకరణ, రెండో ప్రపంచ సంగ్రామంలో హిందూ సైనికుల వీరగాథలు, నౌకాదళ విజయగాథ వంటి స్ఫూర్తిదాయకమైన వ్యాసాలు ఉన్నాయి. హిందువులు ప్రతియుద్ధంలోను ఓడిపోయారు, తప్పటడుగులు వేశారన్న అపవాదుకు సమాధానంగా ఈ సంచిక వెలువరించినట్టు కనిపిస్తుంది.

AURORA HIGHER EDUCATION AND RESEARCH ACADEMY | DEEMED TO-BE UNIVERSITY

aurora.edu.in



FIRST UNIVERSITY IN THE COUNTRY INTRODUCING REFLECTIVE TEACHING-LEARNING METHODOLOGY AND REFLECTIVE ASSESSMENT WITH NO EXAMINATIONS

Reflective learning encourages critical thinking and enhances the enduring competencies of individuals. Our reflective assessment methods evaluate meta-cognitive skills through customized tools and allow students to take ownership of their learning and personal growth. Through an emphasis on reflective learning and assessment, we cultivate an educational environment that encourages self-awareness and active participation. This approach nurtures a learning experience that equips students with the necessary skills to thrive in real-world settings.

FIRST UNIVERSITY IN THE COUNTRY INTRODUCING MULTI-LAYER INTEGRATED PROGRAM FRAMEWORK WITH CORE, LANGUAGES, RESEARCH, EXTERNAL CERTIFICATIONS AND TALENT & ENRICHMENT LAYERS

Our multi-layer integrated program framework provides students with a comprehensive education that prepares them for the 21st-century challenges, offering flexible learning opportunities catering to their diverse interests, needs and career aspirations. Through this, students not only gain discipline-specific knowledge but also develop communication skills, Indian and Foreign language proficiency and essential skills for industry readiness. Research is made an integral component at all levels to foster intellectual curiosity and explore areas of interest more deeply.

FIRST UNIVERSITY IN THE COUNTRY INTRODUCING RESEARCH EDUCATION CONSISTING OF RESEARCH LEARNING, RESEARCH PRACTICE AND RESEARCH DISSEMINATION

Research education is designed to enhance students' research skills, foster intellectual curiosity and provide them with a platform to explore areas of interest more deeply. Through this, students can undertake research, develop technical writing abilities, work on research projects, conduct experiments and collaborate with both faculty and peers. It offers independent or group research projects tailored to academic goals, providing an exceptional opportunity for students to enhance their critical thinking and analytical abilities.

FIRST UNIVERSITY IN THE COUNTRY INTRODUCING QUARTER SYSTEM CALENDAR WITH UG CLASS STRENGTH 30 AND PG 15

The 10-week quarter system calendar offers greater flexibility, allowing students to enroll in 25% additional specialized courses at various times throughout the year, enabling them to customize their academic schedules and align them with their personal and professional commitments. It empowers students to take charge of their learning, embrace challenges and achieve their academic & career goals with confidence. The smaller class size creates an enriched learning environment that allows for greater focus on each individual student's needs and progress.

PROGRAMS OFFERED

B.Tech | BCA | BBA | B.S | B.Com | BA | LLB
M.Tech | MCA | MBA | M.S | M.Com | MA | LLM
Ph.D in Engg | Comp App | Mgmt | Sciences | Commerce | Arts | Law

CAMPUSES
Uppal, Hyderabad, Telangana
Bhongir, Yadadri, Telangana

CORPORATE OFFICE
St No.12, Chikkadpally, Hyderabad
Telangana, India - 500020

COMMUNICATION
+91 9100 123456
www.aurora.edu.in

చేసినప్పుడు వాజపేయి ప్రభుత్వం సమయోచితంగా వ్యవహరించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడింది. ఖాట్మండు నుంచి ఢిల్లీ వస్తున్న ఐసీ 814 విమానాన్ని ఐదుగురు ఉగ్రవాదులు హైజాక్ చేసి ఆఫ్గన్‌లోని కాందహార్‌కు మళ్లించారు. భారత్ బందీగా ఉన్న మసూద్ అజర్ సహా పలువురు ఉగ్రవాదులను విడిచిపెట్టాలన్నది తాలిబన్ డిమాండ్. అనేక ఒత్తిళ్లు, చర్చల తరువాత ఉగ్రవాది మసూద్‌ను అప్పగించి ప్రయాణికులకు విముక్తి కల్పించారు.

పోటా

ప్రపంచానికే ముప్పుగా పరిణమించిన ఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపే లక్ష్యంతో, వాజపేయి ప్రభుత్వం, 2002లో ఉగ్రవాద నిరోధక చట్టం (పోటా) తెచ్చింది. అయితే, వాజపేయి ప్రభుత్వం, ఉగ్రవాదం పట్ల ఏమాత్రం ఉపేక్ష వహించేది లేదని స్పష్టంచేస్తూ తెచ్చిన (జీరో టాలరెన్సు) చట్టాలకు, విధానాలకు, 2004లో వచ్చిన మన్మోహన్ సింగ్ కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పొడించింది. ముస్లిం ఓటు బ్యాంకు కోసం ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదులను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సమర్థించింది, సమర్థిస్తోంది.

విదేశాంగ విధానం

'అటల్ బిహారీ వాజపేయి బలమైన విదేశాంగ విధానానికి పునాదులు వేశారు. సహజమైన వ్యూహకర్త, సమన్వయకర్త, ప్రజాస్వామ్యవాది వంటి ప్రశంసలకు తగినట్టుగానే ఆయన సంకీర్ణ సంకెళ్లలో ఉండి కూడా అనేక సాహ సోపేత విదేశాంగ విధాన నిర్ణయాలు తీసుకున్నారు. దేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప చేశారు. 1977లో మొరార్జీ దేశాయ్ కేబినెట్‌లో విదేశాంగ




మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించినప్పటి నుంచి వాజపేయి వ్యూహాత్మక దృక్పథం వెలుగులోకి వచ్చింది. ఐక్య రాజ్య సమితి సమావేశంలో చేసిన హిందీ ప్రసంగం ఆయనకంటూ ప్రత్యేక గుర్తింపును తేవడమే కాక అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి విశిష్ట నాగరిక దేశంగా పేరు తెచ్చింది' (రామహరిత/ జాగృతి,27.8.2018). అయితే ఇది నెహ్రూ విదేశాంగ విధానానికి భిన్నమైనది. నెహ్రూ విదేశాంగ విధానాన్ని ఆయన ఎదుటే పార్లమెంటులో వాజపేయి విమర్శించారు, 'కొందరు మిత్రులు (నెహ్రూ) విదేశాంగ విధాన సాఫల్యతను గూర్చి ప్రశంసించారు. నేను వారితో ఏకీభవించలేక పోతున్నందుకు విచారిస్తున్నాను. మన విదేశ నీతి ఉద్దేశం మనం ఏ రాజ్యకూటమిలోనూ చేరరాదనీ, విశ్వశాంతి కోసం ప్రయత్నించాలనీ. కానీ ఈ నీతి ఎంత వివేకవంతంగా (అమలు) చేశామంటే యుద్ధ ప్రమాదం మన వాకిటి ముందుకే వచ్చింది. పైగా మనం ఏదో ఒక రాజ్య కూటమిలో చేరిపోవడం కన్న గత్యంతరం లేని స్థితి దాపురించింది. ఇదే విదేశ నీతి సఫలత్వమైతే మరి విఫలత్వమనేది ఏమిటి? ఇది నాకు బోధపడడం లేదు. ఇక విఫలత్వం అనే మాటనే నిఘంటువు నుండి తీసివేయాలేమో! (జాగృతి/24.5.1957).


క్లింటన్ పర్యటన.. ఓ మైలు రాయి

2000 మార్చిలో అప్పటి అమెరికా అధ్యక్షుడు, బిల్ క్లింటన్ అధికారిక పర్యటనపై భారతదేశాన్ని సందర్శించారు. 22యేళ్లలో భారతదేశాన్ని సందర్శించిన మొట్టమొదటి అధ్యక్షుడు ఆయనే. అమెరికా అధ్యక్షుడు భారతదేశాన్ని సందర్శించడం ఇరు దేశాల మధ్య సంబంధాల పురోగతికి ముఖ్యమైన మైలురాయిగా చెప్పవచ్చు. ఈ సందర్శనకు ముందు రెండు సంవత్సరాల క్రితమే భారత్ పోఖ్రాన్ అణు పరీక్షలు నిర్వహించి ఉండటం, సంవత్సరం ముందే కార్గిల్ యుద్ధం జరిగి ఉండటం, తదనంతరం పాకిస్తాన్ సైనికపాలనలోకి వెళ్లటం వంటి సంఘటనల పూర్వరంగంతో జరిగిన ఈ పర్యటన, ప్రచ్ఛన్న యుద్ధం తర్వాత అమెరికా విదేశాంగ విధానంలో చోటుచేసుకున్న పెనుమార్పులను ప్రతిబింబించింది. భారత ప్రధానమంత్రి, అమెరికా అధ్యక్షుడు వ్యూహాత్మక సమస్యలపై చర్చలు జరిపారు. ఈ చర్చల ప్రధాన ఫలితం, ద్వైపాక్షిక వాణిజ్య, ఆర్థిక సంబంధాలు గణనీయంగా విస్తరించాయి. ఈ పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య భవిష్యత్తు సంబంధాల అభివృద్ధికి అవలంబించవలసిన మార్గంపై, ప్రధాని వాజపేయి, అధ్యక్షుడు క్లింటన్ చారిత్రక విజన్ డాక్యుమెంట్ పై సంతకం చేశారు.

లాహోర్ బస్సు యాత్ర

విదేశాంగ వ్యవహారాలలో వాజపేయిది ప్రత్యేక ముద్ర. పొరుగును మార్చుకోలేం అన్నది ఆయన సిద్ధాంతం. అందుకే పాకిస్తాన్‌తో దృఢంగా ఉంటూనే మంచి సంబంధాలకు ఆయన ప్రయత్నించారు. వాజపేయిని శ్యామాప్రసాద్ ముఖర్జీ కొద్దికాలం తన కార్యదర్శిగా నియమించుకున్నారు. శ్యామాప్రసాద్ ముఖర్జీదీ, కశ్మీర్ సమస్యదీ తిరుగులేని బంధం. కశ్మీర్ విముక్తికోసం ఆ బెంగాలీ దేశభక్తుడు నిర్బంధంలో ఉండగానే మరణించారు. వాజపేయి తొలిసారి లోక్‌సభలో అడుగుపెట్టినప్పుడే ఈ అంశం మీద మాట్లాడుతూ, డాక్టర్ ముఖర్జీ విధానాన్నే తామూ అనుసరిస్తామని స్పష్టం చేశారు (జాగృతి/ 24.5.1957/ నేతి నేతి ఇదే ప్రభుత్వ నీతి). 'ఈ సభలో భారతీయ జనసంఘ సభ్యుల సంఖ్య చాలా తక్కువ. కాని మా ఎదుట స్వర్గీయ డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆదర్శం ఉంది. వారిని అనుసరించి రాష్ట్ర నిర్మాణ యజ్ఞంలో పాత్ర వహించేందుకు ప్రయత్నిస్తాం.... డాక్టర్ ముఖర్జీ స్మరణ రాగానే నాకు కాశ్మీర్ విషయం స్మరణకు




కమలం గుర్తుకు
మన ఓటు
తెలంగాణలో
బిజెపి జెండా
సకల జనులకు అండ
• అవినీతి, కుటుంబ పాలకుల నుండి తెలంగాణను విముక్తి చేద్దాం
• బిజెపితో సకల జనుల ఆకాంక్షలు సాకారం చేద్దాం
భారతీయ జనతా పార్టీ – తెలంగాణ

పాకిస్తాన్ కవ్వింపుచర్యలకు పాల్పడుతున్నప్పటికీ పూర్తిస్థాయి దౌత్య చర్యలు ప్రారంభించారాయన. ఫలితంగా 1999లో ఢిల్లీ-లాహౌర్ మధ్య బస్సు సర్వీస్ ప్రారంభమైంది. పాకిస్తాన్‌తో నూతన ఒప్పందం కోసం ఆ దేశాన్ని చర్చలకు ఆహ్వానించారు. లాహోర్ ఒప్పందం, ద్వైపాక్షిక సంబంధాలు కొనసాగించాలని, వర్తక సంబంధాలు విస్తృతం కావాలని ఆకాంక్షించి ఆ దిశగా కార్యాచరణ చేపట్టారు.1999లో చేసుకున్న లాహౌర్ ఒప్పందం ఇరు దేశాలకే కాకుండా దక్షిణాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను తొలగించింది.

వస్తుంది. కాశ్మీర్ విషయం స్మరణకు రాగానే ఎక్కడ పోలీసు పహరాలో దేశ ఐక్యత కోసం ముఖర్జీ బలిదానం చేయవలసి వచ్చిందో ఆ శ్రీనగర్ స్మరణకు వస్తోంది. వారు మరణించి నాలుగేండ్ల యింది. కాని వారి మరణ ఉదంతంపై వేయబడ్డ పరదా ఇంతవరకు తొలగింపబడలేదు.' అని ప్రభుత్వాన్ని విమర్శిస్తూనే కశ్మీర్‌పై తన విధానాన్ని ఇలా ప్రకటించారాయన: 'కాశ్మీర్ విషయంలో ప్రభుత్వ విధానం దుర్బలంగాను అస్తవ్యస్తంగాను ఉంది. మనం భద్రతాసమితికి పితూరీ చేశాం. కాని ప్రారంభం నుంచి పాక్ దురాక్రమణ విషయాన్ని నొక్కి చెప్పలేదు. మన సైన్యాలు దురాక్రమణ దారులను వెంటబడి తరుముతూ దురాక్రమణదార్లు కాలికి బుద్ధి చెప్పి పారిపోతున్న సమయంలో మనం మన సైన్యాలకు యుద్ధ విరమణ బంధాలు వేశాం. యుద్ధ మైదానంలో మనం సాధించినది కాస్తా ఢిల్లీ దర్బారులో పోగొట్టేశాం. మనం యుద్ధంలో జయించాం. కానీ సంధిలో ఓడిపోయాం.' కాబట్టే వాజపేయి విదేశాంగ విధానంలో కశ్మీర్ ఆధారిత పాకిస్తాన్ సంబంధాలకు చాలా ప్రాధాన్యం కనిపిస్తుంది.

పాకిస్తాన్ కవ్వింపుచర్యలకు పాల్పడుతున్నప్పటికీ పూర్తిస్థాయి దౌత్య చర్యలు ప్రారంభించారాయన. ఫలితంగా 1999లో ఢిల్లీ-లాహౌర్ మధ్య బస్సు సర్వీస్ ప్రారంభమైంది. పాకిస్తాన్‌తో నూతన ఒప్పందం కోసం ఆ దేశాన్ని చర్చలకు ఆహ్వానించారు. లాహోర్ ఒప్పందం, ద్వైపాక్షిక సంబంధాలు కొనసాగించాలని, వర్తక సంబంధాలు విస్తృతం కావాలని ఆకాంక్షించి ఆ దిశగా కార్యాచరణ చేపట్టారు. 1999లో చేసుకున్న లాహౌర్ ఒప్పదం ఇరు దేశాలకే కాకుండా దక్షిణాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను తొలగించింది.

ఆగ్రా శిఖరాగ్ర సమావేశం

దాయాది దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నడలించేందుకు వాజపేయి అనేక చర్యలు తీసుకున్నారు. అందులో ఆగ్రా శిఖరాగ్ర సమావేశం ఒకటి. 2001 జూలై నెలలో ఇరుదేశాల మధ్య సమావేశం జరిగింది. రెండు రోజుల పాటు ఆగ్రాలో జరిగిన కీలక సమావేశంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న కశ్మీర్ సమస్యతోపాటు అణ్వాయుధాలను తగ్గించుకోవాలన్న అంశాలపై చర్చలు సాగాయి. పాకిస్తాన్ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్‌తో ప్రధాని వాజపేయి చర్చలు పలు దశల్లో సాగాయి. అయితే ముషారఫ్‌కు చిత్తశుద్ధి కొరవడడంతో చర్చల ప్రక్రియకు విఘాతం కలిగింది. ఎలాంటి ఒప్పందం లేకుండానే అర్ధంత రంగా ఆగిపోయాయి. అయితే పాక్ దుర్నీతిని





ఎండగట్టడంలో వాజపేయి ప్రభుత్వం సఫలమైంది.

కాంగ్రెస్ విధానాలను, ప్రధానంగా విదేశాంగ విధానాన్ని వాజపేయి ఏనాడూ ఆమోదించక పోయినా దేశ ప్రయోజనాల విషయంలో సహకరించారు. అందుకే కశ్మీర్ సమస్యను అంతర్జాతీయ వివాదం చేసేందుకు పాకిస్తాన్ జెనీవాను వేదికను చేసుకున్నప్పుడు సమాధానం ఇవ్వడానికి వెళుతున్న బృందానికి నాయకత్వం వహించవలసిందిగా వాజపేయిని నాటి ప్రధాని పీవీ నరసింహారావు కోరారు. నిజానికి ఆనాడు సల్మాన్ ఖుర్షీద్ విదేశ వ్యవహారాల మంత్రి. ఖుర్షీద్, జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఫారుక్ అబ్దుల్లా తదితరులు వాజపేయి నాయకత్వంలోనే జెనీవా వెళ్లి పాకిస్తాన్ పన్నాగాన్ని బట్టబయలు చేశారు. తరువాత మన పార్లమెంట్ కశ్మీర్ అంశంలో విదేశీ జోక్యాన్ని సహించబోమని ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. కశ్మీర్ భారత్‌లో అవిభాజ్యమని ప్రకటించింది. ఇక మిగిలినది పాక్ ఆక్రమణలో ఉన్న భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడమేనని కూడా తీర్మానంలో పేర్కొన్నది. ఇలాంటి చరిత్రాత్మక తీర్మానం రావడం వెనుక వాజపేయి కృషి సుస్పష్టం. ఇంతేకాదు, తాను ప్రధాని అయిన తరువాత కశ్మీరీల మనసులు గెలవడానికి ఆయన నిజాయితీగా ప్రయత్నించారు. డోగ్రీ భాషను రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూలులో చేర్పించారు. జమ్ము-కట్రా-కాజీగుండ్-బారాముల్లా రైల్వే లైనుకు 2003లో జాతీయ ప్రాజెక్టు హోదా ఇచ్చారు. ఇలాంటివే ఇంకొన్ని పథకాలు ప్రకటించి తన నిబద్ధతను నిరూపించుకున్నారు. కశ్మీర్ సమస్య పరిష్కారానికి వాజపేయి చేసిన కృషికి చరిత్రలో ఒక స్థానం వచ్చింది కూడా.

దేశసేవలో తరించిన పరిపూర్ణ జీవితం భారతరత్న అటల్ బిహారీ వాజపేయిది (డిసెంబర్ 25,1924-ఆగస్ట్ 16,2018). భారతీయమైన చింతనతో దేశానికి నడవడిక నేర్పడానికి ప్రయత్నించింది ఆయన పాలన. జాగృతి, 27.8.2018 సంచిక ఇలా వ్యాఖ్యానించింది. 'పుట్టిన వానికి మరణం తప్పదు. కానీ ఒక దేశాన్ని దు:ఖసాగరంలో ముంచెత్తిన మరణం, జాతి జనులందరి చేత నిట్టూర్పు విడిచేటట్టు చేసిన మరణం ఆ మనీషి జీవితం ఎలాంటిదో చెబుతుంది. ఆ కాలం ఆయనను ఎంత ఆరాధించిందో అదే ప్రకటిస్తుంది. అటల్ బిహారీ వాజపేయి జీవితం, మరణం అలాంటివే.'


నేనడుగలేదు నా జన్మను



అటల్ బిహారీ వాజపేయి

నేనడుగ లేదు నా జన్మను
కాని అడుగుతాను నా మరణము
ఎన్నిమారులో బ్రతికినాను
జనన మరణముల రాకపోకలో
ఎన్నడింతగా భయపడలేదు
అంతులేని ఈ చీకటికోసం
ఎంతకని నే జ్యోతిని వెతకను!
నేనడుగలేదు నా జన్మను
కాని అడుగుతాను నా మరణము
నా బాల్యం నా యౌవన వృద్ధాప్యాలు
దశాబ్దాలలో అవుతాయంతం
మాటిమాటికీ చావుబ్రతుకుల
విపశమా ఇది! ఇష్టమా ఇది!
పూర్వజన్మలో ప్రాప్తించిన
ఆ పుణ్యమునె పూజిస్తాను
నేనడుగలేదు ఈ జన్మను
కాని, అడుగుతాను మరణము

అను: చిలుకమారి సంజీవ,
(జాగృతి/ 4.2.2002)





AVN Reddy MLC

CHAIRMAN OF AVN GROUP OF INSTITUTIONS

భారత్ అణుధ్వని – జాగృతిలో ప్రతిధ్వని



- 1974, 1998 పోఖ్రాన్ అణుపరీక్షల విజయాలపై జాగృతి సమీక్ష
- అణుపరీక్షలో అగ్రదేశాల సరసన భారత్
- పోఖ్రాన్ విజయంతో ఖండాంతర కీర్తి
- విదేశాల ఆర్థిక ఆంక్షలు భారత్ స్వావలంబనకు సోపానాలు

"బలం బలాన్ని మాత్రమే గౌరవిస్తుంది. బలహీనతనుగాదు" – ఇది డా॥ కలామ్ మాట. ఆయన బలమైన భారతదేశాన్ని కోరుకున్నారు. దేశానికి అణ్వస్త్రాలు, ఆ అస్త్రాలను ప్రయోగించే బహు దూరంపోయే క్షిపణుల రూపకర్త డా॥ కలామ్.

భారత్ 1988లో మే 11-13 మధ్య ఐదు అణ్వస్త్ర పరీక్షలను జరిపింది. మొదటి మూడు ఒకేసారి 3.45 గం॥కు మే 11 పోఖ్రాన్ వద్ద జరిపారు. ఇందులో థర్మోన్యూక్లియర్, విచ్ఛిత్తి, కిలోటన్‌కి తక్కువవున్న అణుపరీక్షలు ఉన్నాయి. మే 13న 12.21 గం॥కు మళ్లీ కిలోటన్ కంటే తక్కువ అణుపరీక్షలు జరిపారు. కిలోటన్ కంటే తక్కువ పరీక్షలు ప్రయోగపూర్వకంగా డాటా కోసం దానిద్వారా కంప్యూటర్ కోడ్ సిమ్యులేషన్ మోడల్‌ను వృద్ధి పరుచుకోవటం కోసం జరిపారు. ఐదవ పరీక్ష ఉపయోగించదగ్గ అణ్వస్త్ర స్థాయికి చెందినది. ఈ పరీక్షల ద్వారా భారత్ అణ్వస్త్ర పాటవం, ప్రయోగించదగిన అణ్వస్త్రాలు కలిగిన దేశంగా ప్రపంచంలో గుర్తింపు వచ్చింది. ఈ పరీక్షలు ఎంతో రహస్యంగా, మూడో కంటికి తెలియకుండా అగ్ర రాజ్యాల నిఘా కళ్లు కప్పి, ఎంతో లాఘవంగా జరిగాయి. ప్రపంచ దేశాలు ఒక్కసారిగా దిగ్భ్రమతో భారత బలాన్ని, శక్తిని కీర్తించాయి. అందుకే ఈ పరీక్షలను 'ఆపరేషన్ శక్తి' గా నామకరణం చేసారు ఆనాటి భారత్ ప్రధాని అటల్ బిహారి వాజపేయి. అప్పటినుండి మే 11ను 'జాతీయ టెక్నాలజీ దినం'గా జరుపుకుంటున్నాం. ఆ తర్వాత అగ్రరాజ్యాలు విధించిన ఆంక్షలను ఆ పరీక్షల స్ఫూర్తితో అధిగమించి, భారత్ బలీయమైన దేశంగా, స్వశక్తితో ఎదిగింది. శత్రుదేశాలు ఏ దుశ్చర్యలకు పాల్పడ కుండా తన శక్తిని చాటుతూ నిలిచింది.



జి. నరసింహారావు
విశ్రాంత శాస్త్రవేత్త

భారత్ ఇంతవరకు రెండు దఫాలుగా అణుపరీక్షలు నిర్వహించింది. మొదటిసారి 1974 మేలో నిర్వహించిన అణుపరీక్ష రాజస్థాన్‌లోని జై సల్మేర్ జిల్లా పోఖ్రాన్ ఎడారిలో జరిగింది. దీనిని పోఖ్రాన్-1 అణుపరీక్షలుగా పేర్కొంటారు. రెండవ సారి 1998లో మళ్లీ పోఖ్రాన్ వద్దనే అణుపరీక్షలు నిర్వహించారు. వీటిని పోఖ్రాన్-2 అణుపరీక్షలు అంటారు.

ఈ సంఘటనకు జాగృతి ఎలా స్పందించిందో, పాఠకులకు ఏ విధంగా వివరించిందో ఇప్పుడు చూద్దాం.

'సరిగ్గా 24ఏళ్ళ క్రితం, 1974 మే 18న భారత తొలి అణ్వస్త్ర పరీక్ష నిర్వహించింది. ఆ రోజును చారిత్రిక దినంగా, భారత్ శక్తియుక్త దేశమని శ్లాఘించారు. జాతికి కొత్త ప్రతిష్ఠ, శక్తి, విశ్వాసం ప్రపంచంలో కొత్త స్థానం సిద్ధించాలని 10 జూన్ 1974 జాగృతి సంపాదకీయంలో అభిలషించారు.

అదే సంవత్సరం జూన్ 18 సంచికలో 'అణుశక్తిని ఆర్థిక, సైనిక ప్రయోజనాలకు వాడాలి' అనే శీర్షికలో జనసంఘ్ తీర్మానాన్ని ప్రచురించారు. 18 మే 1974న భారత్ అణు యుగంలోకి ప్రవేశించడాన్ని స్వాగతిస్తూ, మహత్తర విజయాన్ని సాధించిన, భారత్‌ను ప్రపంచ అణుశక్తి దేశాల వరుసలో చేర్చిన భారత్ శాస్త్రవేత్తల నాయకుడు డా॥ సేత్నాకు జనసంఘ్ నివాళులు అర్పించింది. అణు పరీక్ష జరపాలనే నిర్ణయం సరైన చర్య అని, అయితే దేశ ఆర్థికాభివృద్ధికి అణుశక్తిని వినియోగిస్తూ, దేశ స్వాతంత్ర్యాన్ని రక్షించటానికి సమర్థవంతమైన అణునిరోధం ఏర్పాటు అణ్వాయుధాల నిర్మాణం జరపాలని తీర్మానించింది.

ధర్మమూర్తి ఆయుధ పాణి అయితే ఎవరూ కంగారు పడాల్సిన పనిలేదంటూ, విమర్శకుల నోళ్లు మూయించారు. ఈ విజయంలో ఇంటా – బయటా భారత్ బాధ్యతలు పెరిగాయని, అణుపరీక్షలకు వెచ్చించిన ప్రజాధనం, అన్నం, వస్త్రం, పరిశ్రమ, విద్యా, వైద్యం తదితర రూపాల్లో అనేక రెట్లు ప్రయోజనంతో ప్రజలకు తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అణుశక్తిని నిర్మించి తీరాలని నిరంతర పోరాటం జరిపిన జనసంఘ్ అభినందనలు తెలిపింది. అణుపరీక్ష విజయానికి పాటుపడిన శాస్త్రవేత్తలను, ప్రయోగ సమయంలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని అభినందిస్తూ, ఆ రోజును చరిత్రలో ఆమెకు పేరు తెచ్చే ఘట్టంగా అభివర్ణించింది (జాగృతి సంపాదకీయం 1974 జూన్ 10న).

'భారత అణుపరీక్షలు జాతికే గర్వ కారణం' అన్న శీర్షికతో మే 18, 1998 సంచికలో జాగృతి సంపాదకీయం ప్రచురితం అయ్యింది. ఈ పరీక్షలు భారత శాస్త్రవేత్తల శక్తి సామర్థ్యాలను, దేశ స్వాతంత్ర్య పరిరక్షణలో వాజ్‌పాయి ప్రభుత్వ దృఢ నిశ్చయాన్ని ప్రపంచానికి చాటాయని ప్రశంసించింది. అగ్రరాజ్యాల ఒత్తిడిని అధిగమించి, భారత్ జరిపిన ఈ అణుపరీక్షలు దేశాన్ని ఆవరించిన బానిస మనస్తత్వాన్ని పటాపంచలు చేశాయని శ్లాఘించింది. అంతవరకు భారత్ అగ్రరాజ్యాల ఆంక్షలకు



భయపడుతూ, వారి ఆగ్రహానికి గురి కావలసి వస్తుందని రక్షణరంగం సహా అనేక రంగాలలో గల అద్భుతమైన శక్తి సామర్థ్యాలను ప్రదర్శించడానికి సాహసించలేదని, అంతవరకు ప్రభుత్వాలు పెంచి పోషించిన బానిస మనస్తత్వాన్ని ఎండ గట్టింది. అమెరికాతోపాటు, జర్మనీ, జపాన్, డెన్మార్క్ దేశాలు విధించిన ఆర్థిక ఆంక్షలకు భయపడేది లేదని ఆనాటి కేంద్ర మానవ వనరుల మంత్రి శ్రీ మురళీ మనోహర్ జోషి చేసిన ప్రకటనను ఉటంకించింది. ఈ ఆంక్షలు భారత స్వావలంబనకు తోడ్పడతాయని, అంతకుముందే సూపర్ కంప్యూటర్లు, క్రయోజనిక్ ఇంజన్ సరఫరాలపై అమెరికా సృష్టించిన అవరోధాలు నిరూపించాయని ప్రముఖులు చేసిన ప్రకటనలను ప్రచురించింది. ఈనాడు మనం ఆనాటి జాగృతి మాటల నిజమవటం చూస్తున్నాం. ఆ వ్యాఖ్యలన్నీ ఆనాడు భారతదేశ ప్రజలలో ఉప్పొంగిన ఆత్మవిశ్వాసం, ఆత్మాభిమానాలకు అద్దం పడుతున్నాయని శ్లాఘించింది. ధర్మరక్షణకు, స్వాతంత్ర్య పోరాటాలకు ఈ జాతిని సిద్ధంచేసి, జీవింపచేసిన భగవానుని అమృత వాక్కు "ఉత్తిష్ఠ కౌన్తేయ యుద్ధాయ కృతనిశ్చయః"లను ఉటంకిస్తూ ఆనాటి సంపాదకీయం 'భారత్ నిష్క్రియతను విడనాడి ఉద్యమించవలసిన ఆనాటి విషమ పరిస్థితులలో, దేశభక్తి, జాతీయాభిమానంతో, జాతికి ప్రేరణ ఇస్తూ వాజపేయి ప్రభుత్వం అణుపాటవ పరీక్షలు నిర్వహించి నూతన యుగానికి ఆహ్వానం పలకడాన్ని' హర్షించింది.

అదే సంచికలో "అణ్వస్త్ర శక్తిగా భారత్" పతాక శీర్షికతో అణుపరీక్షల వివరాలను తెలియజేసారు. అణ్వస్త్ర పరీక్షలను ప్రకటిస్తున్న నాటి ప్రధాని శ్రీ వాజ్‌పేయీ పతాక శీర్షిక ఫోటోగా ప్రచురితమైంది. పతాక శీర్షిక పేజీలో 'భారత ప్రజలు ఏమంటున్నారు' అన్న శీర్షికతో ఇండియన్ మార్కెట్ రీసెర్చ్ బ్యూరో నిర్వహించిన సర్వేలో ప్రజలు అణుపరీక్షలపై వెల్లడించిన అభిప్రాయాలను తెలిపారు. 91% ప్రజలు అణుపరీక్షల పట్ల తమ సంతోషాన్ని, అంగీకారాన్ని వ్యక్తం చేయటం గమనార్హం. ఆ పేజీలోనే, 'జాతీయ భద్రతకే అణు పరీక్షలు' శీర్షికతో, మా॥ సుదర్శన్‌జీ అదే సమయంలో హైద్రాబాద్‌లో జరిగిన శిక్షావర్గలో, అణుపరీక్షలపై పాత్రికేయులతో ముచ్చటించిన విషయాలను ప్రముఖంగా ప్రచురించింది. ఆయన మాట్లాడుతూ భారత్ అణు బాంబు కలిగి ఉండాలని రాష్ట్రీయ స్వయంసేవక సంఘం చాలా సంవత్సరాలుగా హెచ్చరిస్తున్నదని, బి.జె.పి. కూడా తమ ఎన్నికల ప్రణాళికలో తమ ప్రభుత్వ అణు కార్యక్రమం గురించి స్పష్టంగానే వివరించిందని తెలిపారు. అమెరికా, జపాన్ తదితర దేశాలు ఆంక్షలు విధించడంపై ఆందోళన చెందవలసిన అవసరం లేదని, దేశ గౌరవ ప్రతిష్టల విషయానికి సంబంధించిన వాటిని ఎదుర్కొనడానికి జాతి సంసిద్ధం కావాలని హెచ్చరించారు. ఇంకా ఆయన చైనా, ఫ్రాన్స్ వంటి దేశాలు అణుపరీక్షలు నిర్వహించినపుడు నోరెత్తని అమెరికా, ఇప్పుడు భారత్ అణుపరీక్షలపై ఆగ్రహించడం విచిత్రంగా ఉందని అన్నారు. అణ్వస్త్ర నిర్మాణంలో భారత్ విజయం సాధించడం వల్ల ప్రపంచంలోని దేశాల మధ్య అణ్వస్త్ర పాటవ సమతుల్యం ఏర్పడగలదని, అది బాధలను నివారించడానికి తోడ్పడగలదని అంటూ ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా, భారత్ శక్తివంతంగా ఎదిగిన ఈ తరుణంలో భారత్‌పై యుద్ధానికి సాహసించారని అన్నారు.

అదే సంవత్సరం జాగృతి వారపత్రిక మే 25-31 సంచికలో, 'నేటి రాజకీయం', కాలంలో శ్రీ టి.హనుమాన్ చౌదరిగారు వ్రాసిన "అణ్వస్త్ర దేశం భారత్" శీర్షికన ప్రత్యేక అంశాన్ని ప్రచురించింది. భారత్ తన స్వంత శక్తి సామర్థ్యాలతో అణ్వస్త్రాలను, మిసైళ్ళను రూపొందించుకుంటే, పాకిస్థాన్‌కి ఇతర దేశాలు రహస్యంగా తమ సహాయసహకారాలు అందిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. అమెరికా ప్రతిస్పందన వల్ల కలిగే పరిణామాలు ఏమిటి, వాటిని ఎలా ఎదుర్కోవాలి అనేది ప్రతి భారతీయుడు ఆలోచించదగిన విషయాలని ఆయన రాశారు. నాటోలోని మిత్రదేశాలు అమెరికా, బ్రిటన్ సమకూర్చే అణు ఛత్రంలో, ఫ్రాన్స్ సంతృప్తి చెంది నిశ్చింతగా ఉండకుండా, అప్పటి ఫ్రాన్స్ అధ్యక్షుడు జనరల్ డిగాలే స్వయంగా అణ్వస్త్రాలను, హైడ్రోజెన్ బాంబుని తయారు చేసుకోవాలని ప్రకటించాడని చెప్పారు. 'రష్యా గనుక ఫ్రాన్స్‌పై అణ్వస్త్ర దాడికి పూనుకుంటే అమెరికా అడ్డుపడే అవకాశం ఉందా? శక్తి లేని ఫ్రాన్స్‌ని రక్షించడానికి, అమెరికా ప్రజలు రష్యా బాంబులకు బలి అవడానికి సిద్ధపడతారా?' అని ఫ్రాన్స్ అధ్యక్షుడు అన్నట్లు ఆయన చెప్పారు. అమెరికా, బ్రిటన్‌లు ఫ్రాన్స్ కోసం రష్యాతో తలపడడానికి సిద్ధంగా లేవు అని తేల్చిచెప్పి, స్వంత అణ్వస్త్రాల కొరకు నాటోనుండి వైదొలగటానికి కూడా ఫ్రాన్స్ సిద్ధపడ్డదని తెలియజేశారు. ఇంకా ఇజ్రాయిల్ ఉదాహరణ ఇస్తూ, అమెరికాకు ఇష్టం ఉన్నా లేకపోయినా, తమ రక్షణ వ్యవస్థని పటిష్టంగా రూపొందించుకోవాలని నిశ్చయమే, ఇజ్రాయిల్‌ను కాపాడుతూ వచ్చిందని నొక్కి చెప్పారు.


ఆ విషయాన్ని మే 25, 1998 జాగృతి సంచికలోని సంపాదకీయం 'అణు విజయం జాతి విజయమనే' శీర్షికతో వెలువడింది. ప్రధాని వాజ్‌పాయ్ అప్పుడు కొజికోడ్‌లో నిర్వహించిన




PAIDI
RAKESH REDDY
FOUNDATION
PAIDI RAKESH REDDY
FOUNDATION
ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
గోరంత సాయం...
కొండంత ధైర్యం...
దీపావళి
శుభాకాంక్షలు
కుమార్తె
సుచరిత రెడ్డి గారు

బి.జె.పి. రాష్ట్రస్థాయి కార్యకర్తల సదస్సులో చేసిన ప్రసంగంలో అణు పరీక్షలు విజయవంతం కావడానికి కారణం తన గొప్పతనం ఎంతమాత్రం కాదని, శాస్త్రవేత్తల అకుంఠిత కృషే ప్రధాన కారణమని, వారిని ప్రశంసిస్తూ, ఇది జాతీయ విజయమని, ఈ విజయానికి అన్ని పార్టీల కృషి ఉందని, దీనిని బి.జె.పి. తనకు అనుకూలంగా మలచుకోవడం లేదని స్పష్టం చేయడం గమనార్హం. అమెరికా తదితర దేశాల ఆంక్షలను విధిస్తున్న ఆ తరుణంలో, దేశ ప్రజానీకం అంతా ఆంక్షల విధింపు వల్ల ఉత్పన్నమయ్యే పరిణామాలను ఎదుర్కొనడానికి సంసిద్ధమయ్యే ధోరణి వ్యక్తపరుస్తుండగా, రాజకీయ పార్టీని మాత్రం సంకుచితత్వంతో ప్రధానిని ప్రశంసించి తమ ఉదాత్తతను చాటుకునే స్థాయికి ఎదగలేకపోవడాన్ని ఎండగట్టింది. సంపాదకీయం, అణ్వస్త్ర పరీక్షల ద్వారా జి.జె.పి. ప్రభుత్వం పాకిస్థాన్, చైనాలను రెచ్చగొట్టినట్లయిందని, సీపీఎం నేత హరికిషన్ సూర్జిత్ చేసిన ప్రకటనను విమర్శించి, భారత అణుపరీక్షల విజయం వామపక్షాలకు మింగుడు పడటంలేదని వేలెత్తి చూపింది.

పోఖ్రాన్ విజయంపై ఇదే 25-31 మే సంచికలో ప్రత్యేక వ్యాసంగా 'కంస మామల ప్రపంచంలో కన్నయ్య పుట్టాడు' అన్న శీర్షికతో ప్రచురించారు. నిజానికి పోఖ్రాన్‌లో జరిగిన పరీక్షలు ప్రపంచ చరిత్ర గతిని మార్చేస్తాయని, కంసమామల పరమాణు ప్రపంచంలో చిన్ని కన్నయ్య పుట్టాడని, ఇక ఏ ఒక్క దేశమో ప్రపంచం మీద పెత్తనం సాగించడాన్ని మిగతా ప్రపంచదేశాలు సహించవని భావస్ఫోరకంగా పేర్కొన్నారు. ఆసియాఖండంలో పసుపుపచ్చ భూతం చైనా ఆగడాలు, ఆక్రమణవాదం ఇక చెల్లదని ఈ పరీక్షలు నిరూపించాయని అభిప్రాయపడ్డారు. ఇదే వ్యాసంలో 'పాక్ పీటముడి నుంచి బయటపడ్డ భారత్' శీర్షికతో ఈ అణు పరీక్షలు పాకిస్తాన్ తయారుచేసిన 'ఘోరీ గజనీ" క్షిపణులకు జవాబుగా కాక, తన ప్రత్యేక భద్రతా అవసరాల దృష్ట్యా సమగ్ర అధ్యయనం తర్వాత భారత్ ఈ పరీక్షలు చేసినట్లు వాజ్‌పాయ్ ప్రభుత్వం ప్రకటించడాన్ని ఉటంకించింది. నిజానికి భారత్‌కు ముప్పు పాకిస్తాన్ నుంచి కాదు, చైనా నుంచి అని ఆనాటి ప్రభుత్వం ప్రకటించడంవల్ల అంతర్జాతీయ పరిస్థితులలో గుణాత్మకమైన మార్పులు తీసుకు వచ్చాయని వ్రాసింది. ఈనాటి ప్రపంచ రాజకీయ పరిణామాలు, ఆనాటి భారత్ అణుపరీక్షలు తీసుకువచ్చిన పెనుమార్పులకు అద్దం పడుతున్నాయి. అదే సంచికలో పై శీర్షిక క్రింద వ్యాసంలో 'అటల్ బిహార్ కాదు ఆటం బాంబురోయ్' శీర్షికలో బాక్స్ ఐటంలో ఆసక్తికరమైన వార్తలు ప్రచురించారు. అమెరికన్ ప్రకటనల సంస్థలు, బహుళ జాతి సంస్థలు 'మోర్ టెస్ట్స్ మోర్ పెప్సీ' అంటూ పెప్సీ సంస్థ ప్రకటిస్తే కోకోకోలా, 'ఆల్వేస్ సూపర్ పవర్ – ఆల్వేస్ కోకోకోలా', అని ప్రకటనలు గుప్పించింది. దేశీయ అమూల్ 'హిందీ చీనా బై బై' అనే ప్రకటనతో చైనా ద్వంద్వ ప్రమాణాలను ఎద్దేవా చేసింది. ఒక బ్రిటిష్ పత్రిక నాటి భారత ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పాయ్ పేరులోని పొడి అక్షరాలకు సరికొత్త అర్థంతో, ఎ.బి.వాజ్‌పాయ్ అంటే, 'ఆటంబాంబ్ వాజ్‌పాయ్' అని చెప్పిందని ఆటంబాంబుతో హాస్యాన్ని పుట్టించారు. ఎయిర్ ఇండియా కూడా, అమెరికాను ఆట పట్టిస్తూ, 'నేను చెప్పినట్టు చెయ్యి, చేసినట్టు చెయ్యకు' అంటూ అమెరికా భారత్‌ను ఆదేశిస్తున్నట్లు ఓ పెద్ద సైజ్ బోర్డ్‌ను పెట్టిందని వ్రాశారు.



'నాటి పేపర్ బాయ్ నేటి బాంబుల 'బ్రహ్మ' శీర్షికలో, అదే పేజీలో అబ్దుల్ కలాంపై బాక్స్ ఐటంను ప్రచురించారు. అబ్దుల్ కలాం బ్రహ్మచారే! అటల్ బిహారీ కూడా బ్రహ్మచారే! బ్రహ్మచారీ, బ్రహ్మచారీ 'రాసుకుంటే' రాలేది పరమాణు బాంబు లేనని ఓ తుంటరి చమత్కారాన్ని కూడా చమక్కుమని పించారు.

'వంచిక నేర్చుకున్న వాజ్‌పేయ్' శీర్షికలో అమెరికన్ నిఘా సంస్థ సి.ఐ.ఏ. కళ్ళు గప్పి భారత్ అణుపరీక్షలు నిర్వహించడంపై అటు అమెరికన్లు, ఇటు కమ్యూనిష్టులూ ఎలా తర్జన భర్జనలు పడుతున్నారో వైవిధ్యంగా వివరించారు.

'పెళ్ళి పెద్దగారే పోఖ్రాన్ విజేత' శీర్షికలో మరో బాక్స్ ఐటంగా, ఆనాటి అణుశక్తి కమీషన్ ఛైర్మన్ ఆర్.చిదంబరం, అణు పరీక్షలకు ముందు సరిగా పది రోజుల్లో తన కుమార్తె పెళ్ళి ఏర్పాట్లలో ఎంతో బిజీగా తిరుగుతున్న చిదంబరం గుండెల్లో 'అణుబాంబు చిదంబర రహస్యం' దాగున్నదని ఆయన భార్య సైతం పసిగట్టలేకపోవడం గురించిన ఆసక్తికరమైన కథనాన్ని ఇచ్చారు.

పోఖ్రాన్ పరీక్షలుగా చెప్పబడుతున్న, భారత్ అణుపరీక్షలు నిజానికి, జైసల్మేర్ జిల్లాలోని పోఖ్రాన్ పొరుగున ఉన్న ఖేతోలాయ్ గ్రామ పరిధిలో జరిగాయి. ఈ వార్తను ఆ గ్రామ ప్రజల ప్రతిక్రియను మరో బాక్స్ ఐటంగా అదే పేజీలో ఇచ్చారు. 'మరో హల్దీఘాటీ మా ఖేతొలాయ్' అనే శీర్షికలో అణు పరీక్షలకు ముందు ఆ గ్రామ ప్రజలను సైన్యం సురక్షిత స్థానాలకు తరలించిన విషయాన్ని, విస్ఫోటనంవల్ల ఖేతొలాయ్‌లో ఇళ్ళు పగుళ్ళు చూపడాన్ని, ఇళ్ళ కప్పులు కూలిపోవడాన్ని గురించి వివరించారు. వీటన్నింటివల్లా, స్థానికులలో ఈ ప్రయోగాల పట్ల ఏమైనా వ్యతిరేకత ఉంటుందేమో నని ఆశించి, అత్యుత్సాహంతో అక్కడికి వెళ్ళిన కొందరు విలేఖరులు, గ్రామ ప్రజలు మిఠాయిలు పంచుకొని, ఆనందోత్సాహాలు జరుపుకోవడం చూసి, నిరాశతో తిరిగివచ్చిన వైనాన్ని వివరించారు. ఖేతొలాయ్ గ్రామస్తులు వార్తల్లో పోఖ్రాన్ పేరు కాకుండా తమ గ్రామం పేరు రావాలని ఫిర్యాదు చేయటం, వాదించటం ఒక ముచ్చట 'రాజపుత్ర వీరత్వానికి ప్రతీక'.

'అణు రాజకీయం' శీర్షికతో అంతర్జాతీయంగా, జాతీయంగా దేశం ఎదుర్కొన్న వివిధ రాజకీయ ఒత్తిళ్ళు, విమర్శలపై 1998 మే 25 సంచికలో 'చాణక్య' వివరంగా చర్చించారు. అంతర్జాతీయంగా అమెరికా, రష్యా, ఫ్రాన్స్‌లు వందలాది అణు పరీక్షలు జరిపాయని, భారత్ రెండు మాత్రమే జరిపిందని, దీనికే అందరూ గగ్గోలు పెట్టడం ఆశ్చర్యకరం అంటూ వ్యాఖ్యానించారు. పోఖ్రాన్ -2 అంటున్న 1980 మే నాటి అణుపరీక్షల వివరాలు తెలిసినవారు

ఎవరు అని వివరాలు ఇచ్చారు. వివిధ వార్తా పత్రికలలో వీరేంద్రకపూర్, కె. కైలాష్, గొల్లపూడి మారుతీరావు, తదితరులు రాసిన వాటి సారాంశం ఈ విధంగా ఉంది. 'చైనా వరుసగా అణుపరీక్షలు నిర్వహించినపుడు అమెరికా తదితర దేశాలు పలు ఆంక్షలు విధించాయి. అయినా చైనా వీటిని ఏ మాత్రం ఖాతరు చేయకుండా తన అంగబలాన్ని పెంచుకుంది. తన దేశభద్రతావసరాలను దృష్టిలో పెట్టుకుని ఒక అణ్వాస్త్ర పరీక్షలు నిర్వహించి అపారమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకుంది. పెద్ద ఎత్తున అణ్వాస్త్రాలను తయారుచేసి, వినియోగానికి సిద్ధంగా ఉంచింది. చైనాకూడా భారత్ వంటి దేశమే. పేదరికం, జనాభా విషయాలలో, ఇతర పలు అంశాలలో కూడా రెండు దేశాల మధ్య సారూప్యత ఉంది. ఈ రోజున చైనా అంతర్జాతీయ రాజకీయాలలో ప్రముఖపాత్ర వహించడానికి కారణం, తన అంగబలం పెంచుకోవడమే. పొరుగు దేశాలైన పాకిస్థాన్, చైనాలు ఆధునిక ఆయుధాలను నిల్వచేసుకుంటే, మనం మడిగట్టుకుని కూర్చోవటం చారిత్రాత్మిక తప్పిదం అవుతుంది. ఇవాళ ప్రపంచ శాంతికి మూల సూత్రం, రెండు దేశాల మిత్రభావం కాదు. సమఉజ్జీలో ఉన్న రెండు దేశాల మధ్య తటస్థం ఇవాళ శాంతికి అర్థం.

రాబిన్ సన్ క్రూసో సినిమాలో పట్టుబడిన బానిస, తెల్లదొరని 'నీవే ఎందుకు యజమానివి' అని అడుగుతాడు. తెల్లదొర కాసేపు తెల్లబోయి, 'నా దగ్గర తుపాకి ఉంది గనుక నేనే యజమానిని' అంటాడు. ఎంత నిజం! ఇవ్వాళ అంతర్జాతీయంగా శాంతికి నిదర్శనం ఇద్దరికీ, ఇద్దరినీ ధ్వంసం చేసుకునే శక్తి ఉందని నిరూపించుకోవడం. ఈనాటి ఉక్రెయిన్ యుద్ధం ఈ నిజాన్ని కళ్ళకు కట్టినట్టు చూపుతున్నది. ఒకవేళ ఉక్రెయిన్ వద్ద అణ్వాయుధాలు ఉంటే పరిస్థితి వేరే విధంగా ఉండేది. ఆ సామర్థ్యం సాధించుకోక ముందే రష్యా దిగింది.

రాబిన్ సన్ క్రూసో సినిమాలో పట్టుబడిన బానిస, తెల్లదొరని 'నీవే ఎందుకు యజమానివి' అని అడుగుతాడు. తెల్లదొర కాసేపు తెల్లబోయి, 'నా దగ్గర తుపాకి ఉంది గనుక నేనే యజమానిని' అంటాడు. ఎంత నిజం! ఇవ్వాళ అంతర్జాతీయంగా శాంతికి నిదర్శనం ఇద్దరికీ, ఇద్దరినీ ధ్వంసం చేసుకునే శక్తి ఉందని నిరూపించుకోవడం. ఈనాటి ఉక్రెయిన్ యుద్ధం ఈ నిజాన్ని కళ్ళకు కట్టినట్టు చూపుతున్నది.

1998, మే 25 సంచికలోనే అణుశక్తిపై సాంకేతికవరమైన అంశాలను వివరిస్తూ 'అణుధ్వని-ప్రతిధ్వని' శీర్షికతో ప్రత్యేక వ్యాసం అందించారు 'స్వాతి'. ఆనాటి భారత రాష్ట్రపతి కె.ఆర్.నారాయణ వ్యాఖ్యలను ఉటంకిస్తూ, 'జాతీయ భద్రత విషయంలో ఇదో ముఖ్య ఘట్టం. ఈ పనిని సుసాధ్యం చేసిన శాస్త్రవేత్తలకు, సాంకేతిక నిపుణులకు నా శుభాకాంక్షలు భారత్ మీవల్ల గర్విస్తున్నది' అని పేర్కొన్నారు. 'తన హక్కుల పరిధిలో భారత్ ఈ పని చేసింది, చేసిన వాగ్దానాలనేమీ భంగం చేయలేదు' అంటూ జెనివాలోని అంతర్జాతీయ అణుశక్తి అధికారి మాటగా రాసారు. అణు పరిజ్ఞానం, అణ్వాయుధాల వల్ల వాటిల్లే ముప్పు, దుష్ప్రభావాలు, ప్రమాదాలు, ఉపయోగాలు అన్నింటినీ ఎంతో విపులంగా చర్చించారు ఈ వ్యాసంలో. సామాన్య పాఠకుడికి అణుశక్తి, అణ్వస్త్రాలు, టెక్నాలజీ, అనుకూల, ప్రతికూల ఫలితాల గురించి ఎంతో ఆసక్తికరంగా తెలియజేసింది. అణుశక్తికి మూలమైన ప్లుటోనియం, థోరియం ఖనిజాలు మన కేరళ తీరం ఇసుకలో ఉన్నాయని జర్మనీ శాస్త్రవేత్తలు కనుగొన్న వైనాన్ని ఆసక్తికరంగా తెలియజేసారు. కురుక్షేత్ర సంగ్రామంలో అణుబాంబులు వాడినట్లు ఆనవాళ్లు ఉన్నాయని 1984 ప్రాంతంలో ప్రచురితమైన ఆంగ్ల శాస్త్రవేత్తల పరిశోధన ఫలితాలను ఉటంకిస్తూ ఎంతో ఆశ్చర్యకరమైన వార్తను కూడా ఈ వ్యాసంలో ప్రచురించారు. మన దేశ శాస్త్రవేత్తలు ఎందుకనో ఈ రకం పరిశోధనలు చేయరు. విదేశీయులే మన ఘనత కనుక్కున్నా మనం నమ్మం. మనం ఏమీ తెలుసుకోలేమన్న మన అంధ విశ్వాసాన్ని, పోఖ్రాన్ అణుపరీక్షలు పటా పంచలుచేసి, దేశీయ వైజ్ఞానికుల్లో కొత్త ఉత్సాహాన్ని, ధైర్యాన్ని, ఆత్మ విశ్వాసాన్ని నింపాయనటంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.

1999 జాగృతి మే 31 సంచికలో, పోఖ్రాన్-2 పరీక్షలు జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా వామపక్ష మేధావుల వ్యాఖ్యాలను ఉటంకిస్తూ, 'పోఖ్రాన్ ఉత్సవాలపై కమ్యూనిస్టు మేధావుల వక్ర వ్యాఖ్యలు', అనే శీర్షికతో బాక్స్ ఐటం ప్రచురించారు. ఈ సందర్భంగా ఉత్సవాలు జరుపుకోవాల్సిన అవసరం లేదని సెక్యూలర్, లెఫ్ట్ మేధావి, ఫ్రంట్ లైన్ పత్రికా సంపాదకుడు ఎన్. రామ్ ఉద్ఘాటించినట్టు వచ్చిన వార్తను విశ్లేషించారు. సీతారాంఏచూరి, అరుంధతీ రాయ్, కులదీప్ నయ్యర్ తదితరులు పాల్గొన్న ఆ సమావేశంలో రాయ్ తన పూర్వ అభిప్రాయాలనే మళ్ళీ పునరుద్ఘాటించారని, వామపక్ష మేధావుల పట్టుదల వెనకటికి భావకవి చెప్పిన "నవ్వి పోదురుగాక, నాకేటి సిగ్గు" అన్న చందంలో కన్పిస్తున్నదని పేర్కొన్నారు. పోఖ్రాన్ అణుపరీక్షల విజయానికి యావత్‌జాతి గర్వించింది, ప్రవాస భారతీయులు తమ ఆవాసాల్లో తల ఎత్తుకు తిరిగారు. రాజస్థాన్ మారుమూల పల్లెలో జరిగిన అణుపాటవ పరీక్షల విజయం అటు తమిళనాడు చివరి నుండి, అస్సాం కొసదాకా ఆనందవర్షాన్ని సృష్టిస్తే, భారతీయ కమ్యూనిస్టులు మాత్రం, 'మాకు బాంబులు వద్దు, అన్నం కావాలి' అంటూ ఎప్పటిలాగానే వీధి ప్రదర్శనలు చేసిన విషయాన్ని పట్టి చూపారు. అయినా ఏడాది క్రితంలాగానే ఏచూరి, బర్ధన్ ప్రభృతుల మాటలు ఎవ్వరూ పట్టించుకోలేదంటూ ముగించారు.

1998 తర్వాత మారిన దేశం తీరే దీనికి ఉదాహరణ. ఇంకా మారాలని కోరుకుందాం.

నదుల మీద ప్రత్యేక సంచిక



భారతదేశ నదుల ప్రత్యేక సంచికగా వెలువడింది. 250 పేజీలతో వెలువడిన ఈ సంచికలో 'మన నదులు- మన సంస్కృతి' (డా. కసిరెడ్డి), 'మన నదులు-సమైక్య భావన' (సి.సంగారెడ్డి), ప్రపంచ నదీతీరాల్లో భారతీయ సంస్కృతి (డా. ముదిగొండ శివప్రసాద్), 'కావ్యాలలో నదులు' (డా. కె.బి. గోపాలం), 'అతివృష్టికి అనావృష్టికి శాశ్వత పరిష్కారం (డా. యలమంచిలి శివాజీ), 'కృష్ణవేణీ తీరాన పరిఢవిల్లిన కూచిపూడి నాట్యం' (జొన్నలగడ్డ అనురాధ), 'నదీ తీరాల్లో దేవాలయాలు' (డా. ఎస్.బి. రఘునాథాచార్యులు), 'పుష్కరాలు-పుణ్యతీర్థాలు'(పి. వెంకటరామశాస్త్రి), 'భారత నదులు', 'సింధూనది నాగరికత', 'బ్రహ్మపుత్ర' (కొమాండూరి), 'వేదంలా ఘోషించే గోదావరి (సరస్వతి), తుంగభద్ర, కావేరి, 'నదులు-ప్రాజెక్టులు' వంటి వ్యాసాలు ఇందులో ఉన్నాయి.'ప్రతి నదికి ఒక మహత్తరమైన స్వీయ చరిత్ర ఉంది. ప్రతి నది మానవాళికి అందించే ఒక దివ్య సందేశం ఉంది. ఈ సందేశంలో తపస్సు, త్యాగం, సేవాభావం, ఉన్నాయి.' అన్నారు సంపాదకీయంలో. అంతేకాదు, నదీజల కాలుష్యం వల్ల ఉత్పన్నమయ్యే తీవ్ర పరిణామాలు గురించి ఇపుడు తెలుసుకుంటున్నాడు మనిషి' అని కూడా వ్యాఖ్యానించారు. **(దీపావళి: 23.10.1989)**

With Best Compliments from





EVERSUN
MARINE TRADE PVT. LTD.

Flat No: 301, Oakwood, Jasti Square, Pandurangapuram, Visakhapatnam-530003

విశ్వకల్యాణానికే భారత పునరుత్థానం



సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో లక్ష్యాలను సాధించేందుకు స్వయంసేవకులు కృషి చేస్తారు:

– డా. భాగవత్

24 అక్టోబర్ 2023
విజయదశమి సందర్భంగా
పరమపూజనీయ
సర్‌సంఘచాలక్
డా॥ మోహన్‌జీ భాగవత్ సందేశం

నేటి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ శంకర్ మహదేవన్‌జీ, గౌరవనీయ సర్‌కార్యవాహజీ, విదర్భ ప్రాంత గౌరవనీయ సంఘచాలక్, నాగ్‌పూర్ మహానగర సహ సంఘ్‌చాలక్, ఆర్ఎస్ఎస్ ఇతర అధికారులు, సోదర సోదరీ మణులు, తల్లులు, ప్రియమైన స్వయంసేవకులారా..

మనం ప్రతి ఏడాదీ విజయదశమి ఉత్సవాన్ని రాక్షసత్వంపై మానవాళి సంపూర్ణ విజయానికి సంకేతంగా, శక్తి-పర్వంగా జరుపుకుంటాం. ఈ ఏడాది, ఈ పండుగ మనందరికీ ప్రేరణదాయకంగా ఉండే ఘటనలను, సంతోషాన్ని, ఆత్మగౌరవాన్ని, సంతృప్తిని తీసుకువచ్చింది.

గత ఏడాదిగా, జి-20గా పిలిచే ప్రధాన దేశాల సమూహానికి భారత్ అధ్యక్షురాలిగా, అతిథేయిగా ఉన్నది. ఏడాది పొడవునా, భారతదేశ వ్యాప్తంగా సభ్యదేశాల అధినేతలు, మంత్రులు, ప్రభుత్వాధికారులు, మేధావులతో పలు కార్యక్రమాలను నిర్వహించింది. ప్రజలు ఆప్యాయంగా ఇచ్చిన ఆతిథ్యపు అనుభూతి, భారత్ ఘనమైన గతాన్ని, ప్రస్తుతం అభివృద్ధి పథంలో దాని ప్రయాణం అనివార్యంగా అన్ని భాగస్వామ్య దేశాల నుంచి పాలుపంచుకున్న వారిని విశేషంగా ఆకట్టుకుంది.

భారత్ వాస్తవ సద్భావనను, ప్రతిష్ఠాత్మక జి-20లో ఆఫ్రికన్ యూనియన్‌ను ఆమోదించేలా చేయడంలో అది చూపిన దౌత్యపరమైన నేర్పును, ఈ ఏడాది సెప్టెంబర్‌లో న్యూఢిల్లీలో నిర్వహించిన సదస్సు తొలి రోజునే తీర్మాన ప్రకటనను ఉమ్మడిగా ఆమోదింప చేయడాన్ని అందరూ వీక్షించారు. భారత్ విస్పష్టమైన ఆలోచనలు, దార్శనికత కారణంగా మనకు మార్గదర్శక సూత్రమైన 'వసుధైవ కుటుంబకం'ను ప్రపంచ తాత్వికతలో ఇప్పుడు పొందుపరచారు. ఆర్థిక కేంద్రిత భావనతో సాగే జి-20 ఇప్పుడు మానవ కేంద్రితంగా పరివర్తన చెందింది. ఇందుకోసమై భారత్ చేసిన కృషికి కృతజ్ఞతలు చెప్పుకోవలసిందే. జి-20 సదస్సును విజయవంతంగా నిర్వహించడం ద్వారా మన నాయకత్వం ప్రపంచ వేదికపై భారత్‌ను ఒక ప్రధాన దేశంగా స్థిరంగా నిలిపే ప్రశంసనీయమైన కార్యాన్ని నిర్వర్తించింది.

ఇటీవలే మన క్రీడాకారులు ఆసియా క్రీడలలో తొలిసారి 100 మార్కును దాటి 107 పతకాలను (28 స్వర్ణం, 38 రజతం, 41 కాంస్యం)ను గెలుచుకుని దేశానికి గొప్ప ఆనందాన్ని, గౌరవాన్ని తెచ్చిపెట్టారు. చంద్రయాన్ మిషన్ కూడా పునరుత్థాన భారత్ బలాన్ని, మేధస్సును, నేర్పును ప్రతిష్ఠాత్మకంగా, ఘనంగా ప్రదర్శించింది. మన శాస్త్రవేత్తల శాస్త్రీయ జ్ఞానం, సాంకేతిక నైపుణ్యంతో ఎటువంటి ఆటంకాలు లేకుండా దేశ నాయకత్వ సంకల్పం మిళితమైంది. అంతరిక్ష యుగపు చరిత్రలో తొలిసారి చంద్రుడి దక్షిణ ధృవంపై భారత్‌కు చెందిన విక్రమ్ లాండర్ దిగింది. ఈ అసాధారణ కార్యాన్ని సాధించి మనందరి, వారికి తోడ్పడిన నాయకత్వపు ఆత్మగౌరవాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంచిన శాస్త్రవేత్తలను దేశ వ్యాప్తంగా ప్రజలు అభినందిస్తున్నారు.

ఒకదేశం చేసే ప్రయత్నాలు, కృషి ఆ దేశ అంతర్జాతీయ ప్రయోజనాలను నెరవేర్చే దేశీయ ఆదర్శాలతో ప్రేరితమవుతాయి. కనుక, మూల రాజ్యాంగం కాపీపై చిత్రించిన శ్రీరామ్‌లాలా కోసం అయోధ్యలో ఆలయాన్ని నిర్మిస్తున్నారు. శ్రీరామ్ లాలా విగ్రహాన్ని జనవరి 22,2024న గర్భగుడిలో ప్రతిష్ఠించనున్నట్టు ప్రకటించారు. ఆచరణాత్మక ఇబ్బందులు, భద్రతాపరమైన కారణాల చేత పరిమిత సంఖ్యలో వ్యక్తులు మాత్రమే ఈ శుభసందర్భానికి హాజరవుతారు. మన ప్రాచీన దేశ గౌరవ ప్రవర్తనకు ప్రతిరూపంగా, కర్తవ్యం, ధర్మమే సారాంశంగా, ప్రేమ, దయలకు సంకేతంగా శ్రీరాముడు నిలుస్తాడు. మన మన ప్రాంతాలలో అటువంటి వాతావరణాన్నే సృష్టించాలి. రామలాలా ప్రతిష్ఠ సందర్భంగా, వివిధ ప్రదేశాలలో మనం ఈ కార్యక్రమాన్ని చిన్న స్థాయిలో నిర్వహించాలి. ఇది ప్రతి ఒక్కరి హృదయాలలో, మెదడులో ఉన్న రాముడిని జాగృతం చేసి, మనస్సు అనే అయోధ్యను అలంకరించి, సమాజంలో ప్రేమ, బాధ్యత, సద్భావన అనే వాతావరణాన్ని సృష్టిస్తుంది.

శతాబ్దాల సంక్షోభాలతో పోరాడి మరింత శక్తిమంతంగా భారత్ ఆవిర్భవించింది. ఇప్పుడు మన దేశం కచ్చితంగా భౌతిక, ఆధ్యాత్మిక పథంలో ముందుకు సాగుతోంది. భారత్ అప్రతిహత పురోగమనాన్ని సూచించే, ఘటనలను, కార్యక్రమాలను వీక్షించే అవకాశం కలగడం మనందరి భాగ్యం.

తన ఆదర్శనీయ జీవితంతో మొత్తం ప్రపంచానికి అహింస, దయ, నైతికత మార్గాన్ని చూపిన శ్రీ మహావీర స్వామి 2550వ నిర్వాణ సంవత్సర సంస్మరణ ఉత్సవాన్ని మనం జరుపుకుంటున్నాం. న్యాయం, ప్రజా సంక్షేమం ఆధారంగా హైందవీ స్వరాజ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా 350 ఏళ్ల విదేశీ దాస్యం నుంచి మనకు విముక్తి మార్గం చూపిన ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం జరిగిన 350వ సంవత్సరం కూడా. ఇది, బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు సత్యార్థ ప్రకాష్ ద్వారా ప్రజలకు స్పష్టమైన, నిజమైన 'స్వ' లేదా ఆత్మ దార్శనికతను ఇచ్చిన మహర్షి దయానంద సరస్వతి 200వ జయంతి కూడా.

రానున్న సంవత్సరం కూడా మన జాతీయ కృషి, ప్రయత్నాలకు శాశ్వత స్ఫూర్తిగా ఉండే రెండు గొప్ప వ్యక్తిత్వాలను స్మరించుకోవలసిన ఏడాది. అస్తిత్వం, స్వాతంత్ర్యం కోసం అత్యున్నత త్యాగం చేసిన శక్తిమంతమైన రాణి దుర్గావతి 500వ జయంతి అవుతుంది. ఆమె గొప్ప ధైర్య సాహసాలు, ఓరిమి, తెలివి, బలం, శౌర్యానికే కాదు, ఆమె పాలనాపరమైన నైపుణ్యాలకు, తన ప్రజల సంక్షేమం పట్ల శ్రద్ధకు గుర్తుంచుకోవలసిన గొప్ప చారిత్రిక వ్యక్తి. ఆమె భారత మహిళల జ్వాజ్వలమైన దేశభక్తికి, మచ్చలేని శీలానికి, నాయకత్వానికి, సామర్థ్యానికీ తిరుగులేని ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ఏడాది తన సంక్షేమ దార్శనికత, పాలనావరమైన చాతుర్యంతో సామాజిక అసమానతలను కూకటివేళ్లతో పెకిలించేందుకు అంకితమైన కొల్హాపూర్ (మహారాష్ట్ర) పాలకుడైన ఛత్రపతి సాహూజీ మహరాజ్ 150వ జయంతి కూడా.

అంతేకాదు, తన యౌవన కాలం నుంచే దేశ స్వాతంత్ర్యం కోసం ప్రజలను జాగృతం చేయడం ప్రారంభించిన తమిళ సాధువు శ్రీమద్ రామలింగ వల్లలార్ 200వ జయంతి ఉత్సవాలను పూర్తి చేసుకున్నాం. అన్నదానం కోసం ఆయన వెలిగించిన పొయ్యి ఇంకా తమిళనాడులో వెలుగుతూనే ఉన్నది. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన పోరాటంతో పాటుగా భారత ఆధ్యాత్మిక, సాంస్కృతిక జాగృతితో పాటుగా సామాజిక అసమానతలను పూర్తిగా రూపుమాపడం కోసం పట్టువిడవకుండా కృషి చేశారు.

బ్రిటిష్ వలస పాలన నుంచి భారత స్వాతంత్ర్య అమృత మహోత్సవాన్ని పూర్తి చేసుకుంటున్న సందర్భంలో స్ఫూర్తిదాయకమైన వ్యక్తిత్వాలను కలిగిన ఈ విశిష్ట వ్యక్తులను జ్ఞాపకం చేసుకోవడం అన్నది మనకు 'స్వ' లేదా స్వీయ అస్తిత్వాన్ని కాపాడుకోవడం, సామాజిక సమానత, ఐక్యత, సమగ్రతల సందేశాన్ని ఇస్తుంది. తన స్వీయ అస్తిత్వం లేక స్వను పరిరక్షించుకునేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేయాలన్నది మానవుడి సహజ కోరిక. చకితపరిచే వేగంతో ప్రపంచం సన్నిహితంగా వస్తున్నప్పుడు, తమ స్వీయ అస్తిత్వాలు, తమ స్వ లేక స్వీయభావన గురించి దేశాలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నాయి. మొత్తం ప్రపంచానికి ఒకే రంగు పులిమాలన్న ప్రయత్నాలు, ఏకరూపతను సాధించాలన్న యత్నాలు ఇప్పటివరకూ విజయవంతం కాలేదు, భవిష్యత్తులో కాలేవు కూడా.

కనుక భారత అస్తిత్వాన్ని, హిందూ సమాజ అస్తిత్వాన్ని పరిరక్షించాలన్న కోరిక సహజమైనదే. సమకాలీన అవసరాలు, ప్రపంచ సవాళ్లను ఎదుర్కొనేందుకు కాలానుగుణంగా, తన స్వంత విలువల వ్యవస్థ ఆధారంగా, నూతన దార్శనికతతో భారత్ ఉద్భవించాలని సంక్షోభాలతో కునారిల్లుతున్న ప్రపంచం ఆశించడంలో ఆశ్చర్యం లేదు. ప్రపంచం ప్రస్తుతం మత విద్వేషం నుంచి ఉద్భవిస్తున్న హిస్టీరియా, అహంకారం, మతోన్మాదపు రుగ్మతను ఎదుర్కొంటున్నది. ప్రయోజనాల ఘర్షణ, తీవ్రవాదం కారణంగా తలెత్తిన ఉక్రెయిన్ యుద్ధం లేదా గాజా పట్టీ వంటి సంఘర్షణలకు పరిష్కారం అనేది అస్పష్టం, అంతుచిక్కనిది. నిస్సంకోచమైన వినియోగ వాదం నడుమ, ప్రకృతికి అనుగుణంగా లేని జీవన శైలి కొత్త భౌతిక, మానసిక ఆరోగ్య సమస్యలను ఉత్పత్తి చేస్తోంది. దుర్గుణాలు, నేరపూరిత ఘటనలు



పెరుగుతున్నాయి. సమాజంలో వ్యక్తిగతవాదం పాతుకుపోతున్న క్రమంలో కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయి. కాలుష్యం, ఉష్ణోగ్రతలు పెరిగిపోవడం, రుతుచక్రాలలో అసమతౌల్యం ఫలితంగా సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాలూ అన్నీ అన్యాయంగా సహజ వనరులను దోపిడీ చేస్తున్న ఫలితంగా పెరుగుతున్నాయి. విధ్వంసాన్ని సృష్టించేందుకు తీవ్రవాదం, దోపిడీ, నిరంకుశత్వాలకు స్వేచ్ఛ లభిస్తోంది. ఈ ప్రపంచం తన అసమగ్ర దృష్టికోణంతో ఈ సమస్యలను ఎదుర్కొన లేదని విస్పష్టమైంది. కనుక, తనవైన సనాతన (శాశ్వత) విలువలు, సంస్కారాల ఆధారంగా శాంతి, సౌభాగ్యాలకు నూతన పథాన్ని చూపడానికి ఆదర్శ నాయకత్వాన్ని వహించాలని ప్రపంచం భారత్ వైపు ఆశగా చూస్తోంది.

పైన పేర్కొన అంశాలలో కొన్ని చిన్న స్థాయిలో అయినా భారత్‌లో కూడా చూడవచ్చు. ఉదాహరణకు మనం హిమాలయ ప్రాంతంలో, హిమాచల్, ఉత్తరాఖండ్ నుంచి సిక్కిం వరకు ఇటీవలి కాలంలో అనేక విధ్వంసకర ప్రకృతి విపత్తులను వీక్షించాం. ఈ ఘటనలు భవిష్యత్తుకు సంబంధించిన భారీ సంక్షోభానికి సంకేతాలని ఇప్పటికే భయపడుతున్నారు. భారత ఉత్తర సరిహద్దులు కలిగిన ఈ ప్రాంతం దేశ సరిహద్దు భద్రతకు, నీటి భద్రతకు, పర్యావరణం ఆరోగ్యానికీ అత్యంత కీలకమైంది. కనుక దీనిని ఎట్టి పరిస్థితుల్లోనైనా కాపాడాలి. భద్రత, పర్యావరణం, జనాభా, అభివృద్ధి కోణాలనుంచి హిమాలయ ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా, సంపూర్ణంగా భావించాలి. సహజమైన ప్రకృతి సౌందర్యం కలిగిన ఈ ప్రాంతం, భూతత్వశాస్త్ర పరంగా కొత్తగా, ఇంకా ఏర్పడుతున్నది కనుక అస్థిరంగా ఉంది. ఆ ప్రాంతం



జల వనరులు, జీవవైవిధ్యం, భూతత్వశాస్త్రం, నైసర్గిక స్వరూపం, ఉపరితల ప్రకృతి లక్షణాలను పూర్తిగా అర్థం చేసుకోకుండా అనియంత్రిత అభివృద్ధి పథకాలను అమలు చేశారు. ఈ అస్తవ్యస్త, అరాచకం ఫలితంగా, ఈ ప్రాంతం, మొత్తంగా దేశం కూడా సంక్షోభం అంచులకు చేరుకుంటోంది. భారత్ సహా తూర్పు, ఆగ్నేయాసియా దేశాలకు నీటిని సరఫరా చేసేది ఈ ప్రాంతమే అని మనకు తెలుసు. భారత్ ఉత్తర సరిహద్దులలో చైనా ఉనికి గురించి కూడా మనకు ఎప్పటి నుంచో తెలుసు. కనుక, ఈ ప్రాంతం ప్రత్యేక భూతత్వశాస్త్ర సంబంధిత, భౌగోళిక వ్యూహాత్మక, భౌగోళిక రాజకీయ ప్రాముఖ్యం సంతరించుకుంది. ఈ విషయాన్ని మనసులో ఉంచుకుని, ఈ ప్రాంతాన్ని మరొక దృష్టికోణం నుంచి చూడవలసిన అవసరం ఉంది.

ఈ సహజ విపత్తులు అన్నీ ఎక్కువగా హిమాలయ ప్రాంతంలో సంభవిస్తున్నప్పటికీ, అవి ఉన్న వాటిని కాలానుగుణంగా, సముచితంగా ఉండేలా చేస్తూ, మనదైన స్వ ఆధారిత స్వదేశీ అభివృద్ధి మార్గాన్ని అనుసరించాలి. ఈ అభివృద్ధి పథంలోని విశేష దృష్టికోణంతో మమేకమయ్యేలా కొన్ని విధానపరమైన మార్పులను చేసినట్టు తెలుస్తోంది. విస్తృత సమాజంలో కూడా, వ్యవసాయం, పరిశ్రమలు, వ్యాపార సంబంధిత సేవలు, సహకార సంఘాలు, స్వయం ఉపాధి వంటి రంగాలలో విజయవంతమైన నూతన ప్రయోగాలు, ఆవిష్కరణల సంఖ్య పెరుగుతోంది. అయితే మానవ కార్యకలాపాలలోని వివిధ రంగాల దిశను, దార్శనికతను మలిచే మేధావులలో, పాలనా క్షేత్రంలో ఇటువంటి జాగృతి రావలసిన అవసరం ఎక్కువగా ఉంది. స్వ ఆధారిత, కాలానుగుణ ప్రభుత్వ విధానం, పాలనారంగ తక్షణ, స్థిరమైన, ప్రజా ప్రయోజనమే ఆధారంగా పని చేయడం, ఆలోచనలు, మాటలు చర్యల ద్వారా సమాజం సహకరించి, తోడ్పడినప్పుడు



యావత్ దేశానికీ చెందిన స్పష్టమైన సందేశంతో ఉన్నాయి. అసమగ్రమైన, అతి భౌతికవాద, వినియోగదారు దృష్టికోణం ఆధారంగా ఉన్న అభివృద్ధి పథాల వల్ల మానవాళి, ప్రకృతి మెల్లగా అయినా కచ్చితంగా విధ్వంసం దిశగా పయనిస్తున్నాయి. దీని గురించి ప్రపంచవ్యాప్తంగా ఆందోళన పెరుగుతోంది. భారత్ కూడా ఆ పరాజిత మార్గాలను వదిలాలి లేక క్రమంగా వెనుదిరిగి, భారత సమగ్ర, ఏకీకృత దృష్టికోణం, భారతీయ విలువల ఆధారంగా కాలానికి అనుగుణంగా తనదైన ప్రత్యేక అభివృద్ధి పథాన్ని సృష్టించుకోవాలి. అటువంటి అభివృద్ధి నమూనా భారత్‌కు సరైనది, తగినది అవడమే కాదు, మొత్తం ప్రపంచానికీ ఆదర్శంగా నిలుస్తుంది. పాత, విజయవంతం కాని పథాలకు, గుడ్డి అనుకరణ, జడత్వం, పిడివాదానికి అంటిపెట్టుకుని ఉండే వైఖరిని విసర్జించాలి.

మనం వలసవాద మనస్తత్వం నుంచి బయటపడి, మన దేశానికి తగినదానిని మాత్రమే బయటి ప్రపంచం నుంచి స్వీకరించాలి. ప్రస్తుత తక్షణ అవసరం, దేశంలో ఇప్పటికే అందుబాటులో

మనం వలసవాద మనస్తత్వం నుంచి బయటపడి, మన దేశానికి తగినదానిని మాత్రమే బయటి ప్రపంచం నుంచి స్వీకరించాలి. ప్రస్తుత తక్షణ అవసరం, దేశంలో ఇప్పటికే అందుబాటులో ఉన్న వాటిని కాలానుగుణంగా, సముచితంగా ఉండేలా చేస్తూ, మనదైన స్వ ఆధారిత స్వదేశీ అభివృద్ధి మార్గాన్ని అనుసరించాలి.

మాత్రమే భారత్ అర్థవంతంగా పరివర్తన చెందుతుంది.

కాగా, సామాజిక సమరసత, ఐక్యతలను విచ్ఛిన్నం చేసి, సంఘర్షణలను పెంచుతూ ఈ పరివర్తనకు అడ్డువడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మన అజ్ఞానం, అజాగ్రత్త, పరస్పర విశ్వాసం లేకపోవడం లేదా నిర్లక్ష్యం కారణంగా ఇలాంటి అవాంతరాలు, విభజనలు సమాజంలో అక్కడక్కడ పెరగడాన్ని చూస్తున్నాం. భారత్ పునరుత్థాన ప్రయోజనం ఎప్పుడూ ప్రపంచ సంక్షేమమే. అయితే అభివృద్ధి సహజ పరిణామంగా తమ వర్గపు ప్రయోజనాలను మాత్రమే కోరే స్వార్థపర, వివక్షపూరిత, మోసపూరిత శక్తులు నిబంధనలకు లోబడి అదుపులో ఉండవలసి వస్తుంది. కనుకనే, వారి నుంచి నిరంతర వ్యతిరేకత వస్తున్నది. ఈ శక్తులు ఏదో ఒక సైద్ధాంతిక ముసుగో, మరొకటో వేసుకుని, ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు పని చేస్తున్నామని చెప్పుకున్నా, వారి వాస్తవ లక్ష్యాలు వేరే. అటువంటి విధ్వంసకర, మోసపూరిత శక్తులకు విశ్వసనీయత కలిగి, ఏ పని చేసినా, వారి సిద్ధాంతమేదైనా నిస్వార్థంగా నిజంగా పనిచేసే వ్యక్తులకు ఆటంకంగా పరిణమిస్తారు. అన్నింటినీ కబళించే ఈ విధ్వంసకర శక్తులు తమను తాము సాంస్కృతిక మార్క్సిస్టులు లేదా వోక్ లేదా చైతన్యవంతులుగా పిలుచుకుంటాయి. కానీ వారు మార్క్స్‌ను 1920 నుంచే మరచిపోయారు. వారు ప్రపంచంలో అన్నిరకాల క్రమబద్ధతలకు, నైతికతకు, ఉదారతకు, సంస్కృతి, గౌరవం, కట్టుబాట్లకు వ్యతిరేకం. మొత్తం మానవజాతిపై పూర్తి నియంత్రణ కలిగి ఉండేందుకు కొద్దిమంది వ్యక్తులు అరాచకత్వాన్ని, విచక్షణా రాహిత్యాన్ని వ్యాప్తి చేసి, ప్రోత్సహించి అందలం ఎక్కిస్తారు. వారి కార్యాచరణ ప్రణాళిక– మీడియా, విద్యాసంస్థలపై నియంత్రణను కలిగి ఉండి, విద్య, సంస్కృతి, రాజకీయాలు, సామాజిక వాతావరణాన్ని అయోమయం, గందరగోళం, అవినీతిలో ముంచడం. ఇటువంటి వాతావరణం భయం, ద్వేషం వంటి విషపూరిత వలయాలను సృష్టించేందుకు తోడ్పడు తుంది. పరస్పర సంఘర్షణలు, అయోమయాలలో చిక్కుకుని చీలిపోయిన సమాజం బలహీనపడి, అన్ని చోట్లా తమ ఆధిపత్యాన్ని కోరుకుంటున్న విధ్వంసక శక్తులకు తేలికగా, తెలియకుండానే బలైపోతుంది. భారతీయ సంప్రదాయంలో, నిర్దిష్ట దేశ ప్రజల మధ్య అవిశ్వాసాన్ని, అయోమయాన్ని, పరస్పర విద్వేషాన్ని సృష్టించే విధంగా పని చేసే తీరును మంత్ర విప్లవం

MARRI EDUCATIONAL SOCIETY'S

SREEVEDA INSTITUTE OF AYURVEDA MEDICAL SCIENCES

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో అతిపెద్ద ఆయుర్వేద హాస్పిటల్

120 Beds Ayurveda Hospital

మా సంస్థ 9వ వార్షికోత్సవము మరియు ప్రపంచ ఆయుర్వేద డే సందర్భంగా
విశ్వ ఆయుర్వేద పరిషత్‌తో కలిసి ఈ నెల రోజులు (15-12-2023 వరకు)
ఉచిత కన్సల్టేషన్, పంచకర్మ & క్షారసూత్ర చికిత్సలు చేయబడును.

గమనిక : ప్రతిరోజు మొదటి 50 మందికి మాత్రమే ఈ సౌలభ్యం కలదు.

జీర్ణ సంబంధ వ్యాధులు



మలబద్ధకం
ఫైల్స్, పిషర్స్
ఫిస్టులా

కీళ్ళ , నరాల వ్యాధులు



కీళ్ళ వాతం
మెడ నొప్పి
స్పాండిలైటిస్, సయాటికా

చర్మ సంబంధ వ్యాధులు



సోరియాసిస్
(చర్మ వ్యాధులు)
మొటిమలు
జుట్టు రాలుట

శ్వాస సంబంధ ఎలర్జీలు



మైగ్రేన్ (తలనొప్పి)
ఆస్తమా
సైనసైటిస్

దీర్ఘకాలిక వ్యాధులు



క్యాన్సర్, కిడ్నీ సమస్యలు
డయాబెటిక్ పుండ్లు,
నరాల సమస్యలు &
దీర్ఘకాలిక వ్యాధులు

స్త్రీల వ్యాధులు



హార్మోన్ సమస్యలు
థైరాయిడ్, సంతాన లేమి,
పి.సి.ఒ.డి, ఫైబ్రాయిడ్స్

మగవారిలో వచ్చు సమస్యలు : శుక్రకణాల సంఖ్య తక్కువగా ఉండి సంతానం కలుగకపోవుట, లైంగిక సమస్యలు
చిన్న పిల్లల వ్యాధులు : పక్కతడుపుట, నడక, మాట ఆలస్యంగా వచ్చుట, తోటి పిల్లలతో కలవకపోవటం



Nadergul, Saroornagar (M), Hyderabad - 501 510-TS, Cell: 93477 38787

అంటారు.

సంకుచిత రాజకీయ లబ్ధులను సాధించేందుకు, రాజకీయ ప్రత్యర్థులను ఓడించేందుకు దేశంలోని ఈ అవాంఛనీయ శక్తులతో కూటములను కట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది అవివేకమే కాదు, దేశానికి హానికరం కూడా. ఇప్పటికే సమాజం మందబుద్ధిగా మారడమే కాకుండా అన్ని రకాల చీలికలతో ధ్వంసమై, అసూయ, ద్వేషాలలో కూరుకుపోయిన స్వార్థపూరిత ప్రయోజనాల వెనుక పరుగులు తీస్తోంది. అందుకే, ఈ రాక్షస శక్తులకు దేశాన్నీ, సమాజాన్నీ విచ్ఛిన్నం చేయాలనుకుంటున్న అంతర్గత, బాహ్యశక్తుల నుంచి తోడ్పాటు లభిస్తోంది.

మణిపూర్ ప్రస్తుత పరిస్థితిని పరిశీలించినప్పుడు ఈ విషయం మనకు స్పష్టమవుతుంది. దాదాపు ఒక దశాబ్దకాలంగా ప్రశాంతంగా ఉన్న మణిపూర్‌లో ఈ పరస్పర ద్వేషం, అపనమ్మకాలు హఠాత్తుగా ఎలా విరుచుకుపడ్డాయి? హింసకు పాల్పడిన వారిలో సరిహద్దులు దాటి వచ్చిన తీవ్రవాదులు కూడా ఉన్నారా? తమ మనుగడ గురించి ఆందోళన చెందుతున్న మణిపురి మైతీ, కూకీ వర్గాల మధ్య సంఘర్షణకు మతపరమైన రంగు పూసేందుకు ప్రయత్నం ఎప్పుడు, ఎవరు, ఎందుకు చేశారు? ఈ దురదృష్ట సంఘటనలోకి ఎన్నో ఏళ్లుగా ఎటువంటి వివక్ష లేకుండా అందరికీ సేవలందించడంలో మునిగి ఉన్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వంటి సంస్థలను ఏ కారణం లేకుండా ఇందులోకి లాగేందుకు ప్రయత్నించడంలో ఎవరి స్వార్థ ప్రయోజనాలు ఉన్నాయి? ఈ సరిహద్దు ప్రాంతంలో నాగభూమి, మిజోరం మధ్యన ఉన్న మణిపూర్‌లో అశాంతి, అస్థిరతల నుంచి లబ్ధి పొందడం పట్ల ఏ విదేశీ శక్తులకు ఆసక్తి ఉండి ఉంటుంది? ఆగ్నేయాసియా జియోపాలిటిక్స్‌కు ఈ ఘటనలలో పాత్ర ఉన్నదా? దేశంలో బలమైన ప్రభుత్వం ఉన్నప్పటికీ, అన్ని రోజులపాటు ఈ హింస ఎవరి బలం, ప్రోద్బలంతో కొనసాగింది? తొమ్మిదేళ్లుగా ఉన్న శాంతిని కొనసాగించాలనుకునే రాష్ట్ర ప్రభుత్వం ఉన్నప్పటికీ హింస ఎలా రాజుకుని, కొనసాగింది? సంఘర్షణ పడుతున్న రెండు పక్షాలకు చెందిన వ్యక్తులందరూ శాంతిని కోరుకుంటున్నప్పటికీ, ఆ దిశగా ఒక్క సానుకూల అడుగుపడిన వెంటనే ఒక దుర్ఘటనకు పాల్పడి తిరిగి ద్వేషాన్ని, హింసను పెంచుతున్న శక్తులు ఏవి? ఈ సంక్లిష్టమైన సమస్యను పరిష్కరించేందుకు బహుముఖీయమైన కృషి అవసరం. వేధిస్తున్న ఈ సమస్యను పరిష్కరించేందుకు మనకు బలమైన రాజకీయ సంకల్పం, ఏకకాలంలో సమాంతరంగా చర్యలు, సామర్థ్యం అవసరం. దానితోపాటుగా, సమాజంలోని మేధావివర్గం, గురువులు కూడా ఇరువర్గాల మధ్య దురదృష్టకర పరిస్థితి కారణంగా నెలకొన్న పరస్పర అవిశ్వసనీయతను రూపుమాపేందుకు ప్రత్యేక పాత్ర పోషించవలసి ఉంటుంది. సంఘ్‌కు చెందిన స్వయంసేవకులు ప్రతి ఒక్కరికీ అంకిత భావంతో సేవలు అందిస్తూ, సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తూ, శాంతిని నెలకొల్పే వలసిందిగా సమాజంలోని సానుకూల, ప్రభావవంతమైన వ్యక్తులకు విజ్ఞప్తి చేస్తున్నారు. అందుకోసం గొప్ప త్యాగాలు చేయవలసి వచ్చినా సిద్ధపడి, ప్రతి ఒక్కరినీ తమ వారిగా భావిస్తూ సురక్షితంగా, సంఘటితంగా, సమైక్యంగా, శాంతిపూర్వకంగా ఉంచాలని సంఘ్ కృషి చేస్తోంది. మణిపూర్‌లో ఇంతటి గందరగోళ, భయంకర పరిస్థితిలో కూడా అందరికీ ప్రశాంతంగా, నిగ్రహంతో సాయపడేందుకు గొప్ప కృషి చేస్తున్న మన స్వయంసేవకులను, కార్యకర్తలను అభినందిస్తున్నాను.

ఈ మంత్ర విప్లవానికి నరైన జవాబు

నిన్నటి స్వప్నం... నేటి నిజం... ఇదే చాణక్య విజయం...

అల్లోల చిన్నమ్మ నారాయణ రెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి విద్యా సంస్థలు

తండ్రిలాంటి శిక్షణ - తల్లిలాంటి రక్షణ

CHANAKYA

JUNIOR & DEGREE COLLEGE

(RC.NO.1004/E4-3/1996-97)

DAY & RESIDENTIAL (E/M & T/M)

Mini Tank Bund, Beside Area Hospital, NIRMAL

Cell: 9963467664, 8179172178



Chairman

Allola Indrakaran Reddy

Minister of Endowments, Law, Forest & Environment and Science & Technology



B. Janardhan Reddy

M.Sc. B.Ed

Principal Degree College

9963467664



R. Govardhan

M.Sc. B.Ed

Principal Junior College

8179172178



P. Narsa Reddy

Correspondent

9866368778

DEGREE COURSES :

(E/M & T/M)

B.Sc : BZC, MPC, MPCS

B.Com : CA & General

B.A : CA & EHP

INTER COURSES :

(E/M & T/M)

MPC , BiPC, MEC


CEC, HEC



సమాజంలో ఐక్యత ద్వారానే కనుగొనగలుగుతాం. ఈ సమాజ మనస్సాక్షిని మేల్కొలిపి ఉంచే కీలక అంశం విఫలం కాని స్థిరమైన, సమైక్యతా భావన. మనందరం ఈ మానసిక, ఉద్వేగపరమైన ఐక్యతను సాధించాలని మన రాజ్యాంగం ఆదేశిక సూత్రాలలో ఉద్బోధిస్తుంది. ప్రతి దేశంలోనూ ఈ ఐక్యతా భావనను సృష్టించే క్షేత్ర స్థాయి పరిస్థితులు భిన్నంగా, ప్రత్యేకంగా ఉంటాయి. అది ఆ దేశ భాష కావచ్చు, అందరూ కలసి ప్రార్థించడం లేదా విశ్వాసాల వ్యవస్థ, సామాన్య వ్యాపార ప్రయోజనాలు లేదా ఆ దేశ ప్రజలను కలిపి ఉంచే కేంద్ర శక్తితో బలమైన బంధం కావచ్చు. వ్యక్తులు నిర్మించిన కృత్రిమ వ్యవస్థలు లేదా సామాన్య స్వార్థప్రయోజనంపై నిర్మించిన ఐక్యత నిలకడైనది కాదన్న విషయం గుర్తు పెట్టుకోవాలి. మన దేశంలోని వైవిధ్యం మెదడుకు ఎంతగా పదును పెడుతుందంటే, ఒక జాతిగా ఈ దేశం ఉనికిలో ఉండటాన్ని అర్థం చేసుకోవడానికి వ్యక్తులకు సమయం పడుతుంది. కానీ, మన ఈ దేశం ప్రపంచ చరిత్రలోనే అనేక ఒడుదుడుకులను ఎదుర్కొన్న తర్వాత కూడా తన ఘనమైన గతంతో లంకెను తెగిపోనివ్వకుండా ఒక జాతిగా, నమాజంగా మనుగడసాగిన్తూ అభివృద్ధి చెందుతోంది.

బయటివారి మనసులను కదలించడమే కాదు, వారిని ఆకర్షించే ఐక్యతా సంప్రదాయాన్ని వారసత్వంగా పొందడం మన అదృష్టం. అటువంటి ఐక్యత వెనుక ఉన్న రహస్యమేమిటి? అది మన కలుపుకుపోయే, సమ్మిళిత సంస్కృతి అని వేరే చెప్పనవసరం లేదు. మన జీవనశైలి, ప్రవర్తన అన్నవి ప్రార్థనలో, సంప్రదాయంలో, భాషలో, ప్రాంతం, కులం తదితరాలలో ఉన్న తేడాలను అధిగమించడమే కాక మన బంధుత్వాన్ని కేవలం మన కుటుంబం నుంచి విశ్వకుటుంబానికి విస్తరింపచేస్తుంది. మన తాతముత్తాతలు ఐక్యతతో జీవించాలన్న సత్యాన్ని తెలుసుకున్నారు. ఆ రకంగా వారు మన శరీరం, మనసు, బుద్ధి పురోగమించేందుకు ఇంధనంగా ఉంటూ అర్థ, కామాలను సమతుల్యం చేయడం ద్వారా మోక్షానికి దారి తీసే ధర్మ సూత్రాలను తెలుసుకున్నారు. ఆ సాక్షాత్కారం ఆధారంగా, శాశ్వత ధర్మతత్వ విలువలు (సత్యం, దయ, స్వచ్ఛత, తపస్సు) నాలుగింటిని అమలు చేసే సంస్కృతిని రూపొందించారు. అన్ని వైపుల నుంచి సుసంపన్నం, సురక్షితం అయిన మన మాతృభూమి ఔదార్యం వల్లే ఇది సాధ్యం అయింది. ఎందుకంటే, మన మాతృభూమి అందించిన ఆహారం, నీరు, గాలివల్ల, అన్ని వైపుల నుంచి సురక్షితం, సుసంపన్నం కావడం వల్ల. అందువల్లే భరతభూమిని, మన విలువలకు అధిష్ఠాన దేవతగా భావించి పూజిస్తాం. ఇటీవలే మన 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య పోరాటానికి చెందిన గొప్ప వ్యక్తులను గౌరవపూర్వకంగా సంస్మరించుకున్నాం. మన మతాన్ని, సంస్కృతిని, సమాజాన్ని, దేశాన్ని పరిరక్షించిన ఆ మహా వ్యక్తులు , కాలానుగుణంగా అవసరమైన మార్పులను చేసుకుంటూ తమ గొప్పదనాన్ని పెంచుకున్నారో, వారే మనందరి ఆత్మగౌరవానికి మూలమైన, సంకల్పసిద్ధిగల పూర్వీకులు. ఈ మూడు అంశాలు (మాతృదేశం పట్ల అంకితభావం, పూర్వికుల పట్ల గౌరవం, సామాన్య సంస్కృతి) అన్నవి భాష, ప్రాంతం, కులం, ఉపకులం తదితర వైవిధ్యాలను కలిపి ఉంచుతూ మనం ఒకే జాతి అని సగర్వంగా నిలబడేలా చేసే తెగిపోని దారంలా కొనసాగుతున్నాయి.

సమాజంలో శాశ్వత ఐక్యత అన్నది మనం అనే భావన నుంచి పుడుతుంది తప్ప స్వార్థపూరిత ప్రయోజనాల నుంచి కాదు. మనది విశేషమైన



వైవిధ్యం కలిగిన అత్యంత భారీ సమాజం. కాలక్రమంలో విదేశాల నుంచి కొన్ని ఉగ్రమైన, హింసాత్మక సంప్రదాయాలు మన దేశంలోకి చొచ్చుకువచ్చాయి. అయినప్పటికీ మన సమాజం ఈ మూడు అంశాల ఆధారంగానే నిలిచింది. మనం ఐక్యత గురించి మాట్లాడినప్పుడు, ఈ ఐక్యతను ఏ లావాదేవీలు లేదా ఒప్పందాల ద్వారా సాధించలేమన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. శక్తిని ప్రయోగించడం ద్వారా ఈ ఐక్యతను సాధిస్తే, అది మళ్లీ మళ్లీ భగ్నమవుతుంది. నేటి వాతావరణంలో, సమాజంలో విద్వేషాన్ని సృష్టించేందుకు జరుగుతున్న కృషిని చూసి వ్యక్తులు సహజంగానే ఆందోళనకు లోనవుతున్నారు. తమ ప్రార్థనా పద్ధతుల కారణంగా తమను తాము హిందువులుగా, ముస్లింలు, క్రిస్టియన్లుగా గుర్తించుకునే వ్యక్తులను చూస్తాం. అసమ్మతి, కలహాలు, హింసను పక్కన పెట్టి– సయోధ్య, భద్రత, శాంతిలను అనుసరించడం మంచిదని వారు భావిస్తారు. ఈ చర్చల్లో గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన అంశం ఏమిటంటే, అది అనుకోకుండా భిన్న సమూహాలు ఒక భూభాగంపై ఒకరికి ఒకరు దగ్గరై ఒకరు కావడం గురించి కాదనే విషయం. మనం పూర్వికుల సామాన్య వారసులం. ఒకే మాతృభూమి బిడ్డలమే కాదు, ఒక సంస్కృతికి వారసులం. కానీ, మన పరస్పర, స్వాభావిక ఐక్యతను మరచిపోయాం. మనం మన స్వాభావిక ఐక్యతను అర్థం చేసుకుని, దాని ఆధారంగా తిరిగి అనుసంధానం కావాలి.

మనలో మనకి సమస్యలు లేవా? మన అభివృద్ధి కోసం అవసరాలు, ఆశలూ లేవా? అభివృద్ధి సాధించేందుకు మనలో మనం పోటీ పడమా? ఏకాత్మతాభావన, మాటలు, చర్యలనే సూత్రాలను అనుసరిస్తూనే మనందరం ప్రవర్తిస్తున్నామా? అందరూ ఇలా ఉండరని మనకు తెలుసు. కానీ ఐక్యత సాధించాలని కోరుకునేవారు, ఐక్యత గురించి మనం ఆలోచించే ముందే అన్ని సమస్యలూ, ప్రశ్నలూ పరిష్కారం కావాలని ఆశించలేరు, పట్టు బట్టలేరు. 'మన' అన్న భావన ను అంగీకరించడం ద్వారా మన ప్రవర్తనను మార్చుకుంటే, సమస్యలకు పరిష్కారాలు ఉద్భవిస్తాయని అర్థం చేసుకోవడం తేలిక. అక్కడక్కడా అడపాదడపా జరిగే సంఘటనలకు మనం చలించకుండా మనం శాంతియుతంగా, సంయమనంతో పనిచేయాలి. సమస్యలు వాస్తవం. కానీ ఒక కులానికో, వర్గానికో మాత్రమే అవి పరిమితం కావు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడంతో పాటు, ఐక్యత, అనుబంధం, నిబద్ధతతో కూడిన భావనను కూడా సృష్టించాలి. సమాజంలో అటువంటి శాశ్వత ఐక్యతను తీసుకొచ్చేందుకు, మనం బాధితులమన్న భావనను విడనాడాలి. ఒకరినొకరు అనుమానంతో చూసుకోవడం మాని, రాజకీయ ఆధిపత్యం కోసం వ్యూహాలను నివారించాలి. విషాదం ఏమిటంటే, అటువంటి ఉన్నతమైన చొరవలకు రాజకీయాలు ఆటంకం కారాదు మనం ప్రజలను తాము బాధితులమన్న భావనను విడనాడమని లేదా, పరస్పర అవిశ్వాసాన్ని విడనాడమని కోరినప్పుడు అది లొంగిపోవడమో లేక నిర్బంధానికో రూపం కాదు. యుద్ధంలో ఉన్న రెండు పక్షాలను కాల్పుల విరమణ చేయమంటూ ఇచ్చిన పిలుపు కాదు. ఈ దేశపు విస్తృత వైవిధ్యాల మధ్యన సాగే సాంస్కృతిక కొనసాగింపు, ఐక్యతలకు సంబంధించిన దారాన్ని గుర్తించమన్న ఉద్బోధ. మన స్వతంత్ర భారత రాజ్యాంగ 75వ ఆవిర్భావ సంవత్సరం ఇది. ఆ రాజ్యాంగం కూడా ఇదే దిశను సూచిస్తుంది. రాజ్యాంగాన్ని అందించేటప్పుడు రాజ్యాంగ సభలో గౌరవనీయ డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన రెండు ఉపన్యాసాలను మనం శ్రద్ధగా ఆలకిస్తే, అప్పుడు మనం సాంస్కృతిక కొనసాగింపు, ఐక్యత అన్న అదే సారాంశాన్ని తెలుసుకుంటాం. ఇది ఒక్క రాత్రిలో సాధించగలిగే పని కాదు. పాత ఘర్షణల తాలూకు చేదు జ్ఞాపకాలు సామూహిక చేతనను ఇంకా పీడిస్తున్నాయి. భారతదేశ విభజనకు సంబంధించిన భయానక ఘట్టాల గాయాలు లోతుగా ఉన్నాయి. ఆ భయానక విభజన సందర్భంగా జరిగిన ఘటనలు, వాటి ప్రతిస్పందనల కారణంగా మనసులో ఏర్పడిన ఆగ్రహం తరచుగా మాటలలో, ప్రవర్తనలో వ్యక్తమవుతూ ఉంటుంది. ఒకరి ప్రాంతంలో ఒకరికి ఇల్లు దొరక్కపోవడం నుంచి పరస్పర ధిక్కారం వరకు అనేక చేదు అనుభవాలు ఉన్నాయి. హింస, అల్లర్లు, వేధింపులు తదితర ఘటనలపై బురదజల్లుకోవడం ప్రారంభం అవుతుంది. ఒక వ్యక్తి చేసిన చెడుపనులను, ఆ మొత్తం సమాజానికి ఆపాదించడం వల్ల మాటల యుద్ధం ప్రారంభమై అనంతరం, రెచ్చగొట్టే చర్యలకు పిలుపు ఉంటుంది. మనలో మనకు గొడవలు పెట్టడం ద్వారా దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనుకునే శక్తులు ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుంటాయి. అందువల్లే, చిన్న ఘటన కూడా చిలువలు పలవలై, నాటకీయంగా ప్రచారం పొందడాన్ని మనం తరచుగా చూస్తూనే ఉన్నాం. దేశంలో నుంచి, విదేశాల నుంచి హెచ్చరికల ప్రకటనలు వెలువడుతుంటాయి. హింసను రెచ్చగొట్టే టూల్ కిట్లు క్రియాశీలం అవుతాయి, ఇలా పరస్పర అవిశ్వాసం, ద్వేషం అనేవి మరింత గాఢం అవుతాయి.



సమాజంలో సమైక్యతను కోరుకునే వారందరూ ఇటువంటి దుర్మార్గపు వ్యూహాల పట్ల అప్రమత్తతతో ఉండాలి. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం క్రమంగా ఉద్భవిస్తుంది. కానీ, అది జరిగేందుకు దేశంలో విశ్వాసం, సామరస్య వాతావరణం తప్పనిసరి. ప్రశాంతమైన, స్థిరమైన మనసుతో మనం పరస్పరం చర్చించుకుని, ఒకరి విశ్వాసాల పట్ల మరొకరు గౌరవాన్ని పెంచుకోవడం కీలకం. అన్నింటినీ మించి మనం సామరస్యానికి కృషి చేయాలి. దేశంలో సామాజిక సంయోగం, ఐక్యత అనే ఉన్నత లక్ష్యానికి మన మాటలు, చేతలు అనుగుణంగా ఉండాలి.

మనం క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని అనుసరించి పనిచేయాలి తప్ప ప్రచారం లేదా మన భావనలు, ఊహలకి లోబడి కాదు. దీర్ఘకాలం మన కృషి సహనం, సంయమనం, శాంతితో, తీవ్రవాదాన్ని, ఆగ్రహాన్ని, మాటల్లో, చేతల్లో భయాన్ని

GOOD EXECUTION
GIVES POWERFUL IDEAS
THE LEGS TO RUN !

Sarala
An ISO 9001:2008 Certified Company


Sarala Project Works Private Limited
D No. 6-3-1186/5/A, 3rd Floor, Amogh Plaza, Begumpet,
Hyderabad -500016Telangana, India.Tel. No.040-23408864







Chheligadda Tunnel, Orissa



Aqueduct on Tumkur Branch Canal in Karnataka length 525 Mts



Subarnarekha Main Canal length 30 km bed width 12 mtrs.



Aqueduct of Jambira Left Main Canal by well sinking foundation with "Double D"









Karnataka State Highway Project Pkg-5 at Raichur, Karnataka


Tunneling work under progress at Ramban J&K


Deeg Nagar Drinking Water Scheme in Bharatpur, Rajasthan


Baitarani Left Bank Canal length 4.5 km bed width 25 mtrs.


Benching work under progress at Panthyal, Banihal J&K


Tunnel Support Works under progress



తిరస్కరించి, వట్టుదలతో, దృఢసంకల్పంతో ముందుకు సాగడం ఉచితం. స్వచ్ఛమైన హృదయంతో చేసిన వాస్తవ సంకల్పాలు సిద్ధిస్తాయి.

రెచ్చగొట్టే చర్యలు, మాటలతో సంబంధం లేకుండా శాంతి భద్రతలను అనుసరిస్తూ, రాజ్యాంగానికి కట్టుబడి క్రమశిక్షణతో మెలగడం తప్పనిసరి. ఒక స్వతంత్ర దేశంలో ఇటువంటి ప్రవర్తనను దేశభక్తి వ్యక్తీకరణగా పరిగణిస్తారు. మీడియాను ఉపయోగించుకొని చేసే దుష్ప్రచారంలో, ఆ తర్వాత వచ్చే ఆరోపణలు, ప్రత్యారోపణలలో చిక్కుకుని, ఆవేశపడడం అఖిలషణీయం కాదు. సమాజంలో సత్యాన్ని, సామరస్యాన్ని ప్రచారం చేసేందుకు మీడియాను ఉపయోగించాలి. హింస, దౌర్జన్యాన్ని ఎదుర్కొనేందుకు సరైన పరిష్కారం కోసం సమాజం ఒక వ్యవస్థీకృత శక్తిగా ఆవిర్భవించి, శాంతిభద్రతలను పరిరక్షించేందుకు చొరవ తీసుకుని, ప్రభుత్వానికి, పాలనా సిబ్బందికి తగిన మద్దతును అందించాలి.

దేశంలో 2024 తొలినాళ్లలో లోక్‌సభకు ఎన్నికలను నిర్వహించనున్నారు. ఉద్వేగాలను రెచ్చగొట్టడం ద్వారా ఓట్లను రాబట్టే ప్రయత్నాలు వాంఛనీయం కాకపోయినప్పటికీ, అవి జరుగుతూనే ఉన్నాయి. అవి సమాజంలోని ఐక్యతను దెబ్బ తీస్తాయి కనుక మనం వీటిని నివారిద్దాం. ఓటు వేయడం అన్నది ప్రతి పౌరుడి బాధ్యత, మనం దానిని నిర్వర్తించాలి. దేశ అభివృద్ధి, అస్తిత్వం, సమగ్రత, ఐక్యత వంటి కీలక అంశాలను మనసులో పెట్టుకుని ఓటు వేయండి.

2025 నుంచి 2026వ సంవత్సరం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న ఏడాది. తమ లక్ష్యాలను సాధించేందుకు స్వయం సేవకులు కృషి చేస్తారు. అందుకు సన్నాహాలు సాగుతున్నాయి. మన మాటలు చేతలు, దేశం పట్ల ప్రేమను మరింత బలోపేతం చేసి, లోతైన సామాజిక ఐక్యతను, మనం అనే భావనను పెంపొందించాలి. దేవాలయం, నీరు లేదా స్మశానంలోకి ప్రవేశించేందుకు, వినియోగించేందుకు ఆటంకంగా ఏదైనా వివక్ష ఇంకా కొనసాగుతుంటే అది అంతం కావాలి. గౌరవప్రదమైన, సంస్కార వంతమైన ప్రవర్తనను ప్రదర్శిస్తూ, ప్రేమతో కూడిన సంబంధాన్ని కొనసాగిస్తూ, ప్రతిరోజూ సౌహార్ద్రపూరిత చర్చలను కుటుంబ సభ్యులు కొనసాగించడం కీలకం. వారంతా ఐక్యంగా ఉండి, సమాజానికి సేవ చేయడాన్ని కొనసాగించాలి.

నీటి పొదుపు, ప్లాస్టిక్‌ను నివారించడం, మన ఇంట్లో, చుట్టూ పచ్చదనాన్ని పెంచడం ద్వారా ప్రకృతితో మన సంబంధాలను గాఢతరం చేసుకోవాలి. స్వదేశీ ద్వారా స్వ లేదా స్వీయపై బలంగా ఆధారపడదాం. వృథా ఖర్చులు తప్పనిసరిగా ఆగాలి. దేశంలో ఉపాధి అవకాశాలు పెరగాలి, ధనం (పెట్టుబడి)ని అంతర్గతంగా, దేశ ప్రయోజనాల కోసం వినియోగించాలి. కనుక స్వదేశీ ఆచరణ అన్నది ఇంటి నుంచే ప్రారంభం కావాలి. శాంతి భద్రతలు కాపాడుకోవటం పౌరునిగా బాధ్యతలను అందరూ అనుసరించాలి. సమాజంలో సహకారం, సమరసతలతో కూడిన వాతావరణం ఉండాలి. ఈ ఐదు ప్రవర్తనాత్మక అంశాలూ వాస్తవం కావాలని ప్రతి ఒక్కరూ ఆశిస్తారు. చిన్న విషయాలతో ప్రారంభించి, వాటిని నిత్యం సాధన చేయడాన్ని మన స్వభావంలో భాగం చేసుకుని, నిరంతరం కృషి చేయడం అవసరం. సమాజంలో పేదలకు సేవ చేయడమే కాక, స్వయంసేవకులు రానున్న రోజుల్లో ఈ ఐదురకాల సామాజిక చొరవలను నిర్వహించడం ద్వారా సమాజాన్ని భాగస్వామిగా, మిత్రపక్షంగా మార్చేందుకు కృషి చేస్తారు. ఎప్పటిలాగే స్వయంసేవకులు ప్రభుత్వం, పాలనాసిబ్బంది, ప్రజా సేవా స్ఫూర్తి గల సభ్యులు సమాజ ప్రయోజనాల కోసం చేస్తున్న, చేయబోతున్న కృషికి సహకరించి, దోహదం చేస్తారు.



సమాజం ఐక్యతతో, అప్రమత్తతతో ఉండి, మానవ తత్పరతకు సంబంధించిన అన్ని రంగాలలో నిస్వార్థ కృషి చేసినప్పుడు మాత్రమే ఆ దేశం సుసంపన్నం అవుతుంది, అభివృద్ధి చెందుతుంది. 'స్వ' ఆదర్శాల ఆధారంగా నిలకడైన సహకారంతో ముందుకు వెళ్లే ప్రజాకేంద్రిత పాలన, సంక్షేమ దృక్పథం కలిగిన పరిపాలన ఉన్నప్పుడే ఏ దేశమైనా యశస్సును, తేజస్సును పొందుతుంది. ఒక దేశం పరిపుష్టిని, వైభవాన్ని కలిగి ఉండి, అందరినీ తన కుటుంబంగా ఆలింగనం చేసుకుని, అంధకారం నుంచి వెలుగులోకి, అసత్యం నుంచి సత్యానికి, అశాశ్వతం నుంచి అర్థవంతమైన అమరత్వానికి మార్గదర్శనం చేసే భారత్ వంటి సనాతన సంస్కృతిని కలిగి ఉంటే, అప్పుడు ఆ దేశం విశ్వం కోల్పోయిన సమతుల్యతను పునరుద్ధరించి, ప్రపంచానికి ఆనందం, శాంతితో కూడిన నూతన జీవనాన్ని అందిస్తుంది. ప్రస్తుత కాలంలో భారత్ పునరుజ్జీవన నిజ ఉద్దేశం ఇదే.


దీపావళి
శుభాకాంక్షలు
మీ...
సత్యమూర్తి వామరాజు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, బి.జె.పి.
సంపాదకుడు కమలవాణి

పదేళ్ల పాలన: సంచలనాలకు చిరునామా

- జాతీయవాదమే ఊపిరిగా సేవలు
- ఆర్టికల్ 370 రద్దు సంచలన నిర్ణయం
- విదేశాంగ విధానంలో సమూల మార్పులు
- మోదీ ఇవాళ్టి ప్రపంచ నేత: సర్వే

సోపానాలను కళ్లకద్దుకుంటూ పార్లమెంట్ భవంతిలోకి భారత 14వ ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోదీ అడుగు పెట్టడం జాతి ఏనాటికీ విస్మరించలేదు. గోధ్రా అల్లర్ల సాకుతో ఆయనను నిలువరించాలనుకున్నప్పటికీ ఆ పని చేయలేక పోయిన విపక్షాలు ఆ తరువాత కూడా ఆయన అప్రతిహత ప్రస్థానాన్ని ఆపేందుకు తలకిందులుగా తపస్సు చేశాయి. అవార్డు వాపసీ, షాహిన్‌బాగ్‌లో ముస్లిం మహిళల పేరుతో మతోన్మాద మూకల బైఠాయింపులు,ెగోరక్షకుల అరాచకాలు, రైతుల పేరిట ఖలిస్తాన్‌వాదుల ఢిల్లీ అల్లర్లు ఏవీ ఆయనను నిరోధించలేకపోయాయి. నెత్తుటి కలల బేహారి అంటూ, టీ అమ్ముకునే మనిషి అంటూ కాంగ్రెస్ చేసిన వ్యక్తిగత నీచ ఆరోపణలు ఏమీ పనిచేయలేదు. అగ్రరాజ్యంలోకి అడుగు పెట్టనిచ్చేది లేదన్న అమెరికాయే ఆయనను ఆప్తమిత్రునిగా ఎర్రతివాచీ పరిచి, ఆలింగనం చేసుకుంటున్నది. ఇప్పుడు ఆయన నిస్సందేహంగా ప్రపంచ నేత. ప్రపంచంలోనే ప్రజాదరణ కలిగిన నేతలలో ప్రథముడని సర్వేలు ఘోషిస్తున్నాయి.

అప్పటివరకూ అవినీతి అంధకారంలో కొట్టుమిట్టాడుతూ, 'తమసోమా జ్యోతిర్గమయ' అంటూ అల్లాడుతున్న ప్రజల కోరికను నెరవేర్చేందుకు ప్రధానమంత్రి నరేంద్ర దామోదరదాస్ మోదీ నడుం కట్టారు. 2014లో భారతీయ జనతా పార్టీ తరుపున ప్రధాన అభ్యర్థిగా ముందుకు వచ్చిన మోదీ ఎన్నికల ప్రచార సభలలో చేసిన ప్రసంగాలు, ఇచ్చిన హామీలలోని నిజాయితీని గమనించిన ప్రజలు ప్రభంజనంలా ఉద్యమించారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను, స్పష్టతను గమనించిన ప్రజలు ఇక సంకీర్ణ ప్రభుత్వాలకు తావులేకుండా, పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తమ ఓట్ల శక్తిని ఉపయోగించారు. అంతే, భారతదేశ ఆధునిక చరిత్రే ఒక మలుపు తిరిగింది. అభివృద్ధి చెందుతున్న దేశమంటూ ముద్రవేసి, విదేశీ ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థల పేరుతో సోరోస్ వంటి వ్యక్తులు చేసుకునే జోక్యాలు తగ్గాయి. అంతర్జాతీయంగా భారత్ కీర్తి ప్రతిష్ఠలు ఆకాశాన్ని అంటుతున్నాయి. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల పెత్తనం నుంచి అభివృద్ధి చెందుతున్న దేశాలను తప్పిస్తూ, 'గ్లోబల్ సౌత్'కు భారత్ బలమైన నాయకత్వాన్ని అందించడం చాలామంది కంటగింపైంది. ఇటు దేశంలోనూ, అటు విదేశాలలోను దూషణ, భూషణలకు చలించకుండా తనదైన 'స్థిత ప్రజ్ఞత'తో నరేంద్ర మోదీ సాగిస్తున్న పాలన భారత్‌ను త్వరలోనే ప్రపంచంలోనే అతిపెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా మలిచే దిశగా ప్రయాణాన్ని సాగిస్తోంది. దేశంలో మనమంతా పట్టించుకోని, అతి స్వల్పమని భావించే సమస్య దగ్గర నుంచి మన జీవితాలను శాసించే ఆర్థిక అంశాల వరకూ అన్నింటి గురించీ ఆలోచించి, మోదీ దీర్ఘకాలంలో ప్రజలకు ప్రయోజనం కలిగించేలా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా, 'కొవిడ్ -19 మహమ్మారి' సమయంలో వ్యవస్థలను నిర్వహించిన తీరు, లాక్‌డౌన్ల కారణంతో ఇంటికే పరిమితమై రాబడి లేక అల్లాడుతున్న ప్రజలకు ఉచితంగా బియ్యాన్ని, ఇతర దినుసులను అందించి వారి ఆకలిని తీర్చిన వైనం, అభివృద్ధి చెందిన దేశాలకన్నా ముందే వాక్సిన్‌ను కనుగొనడమే కాదు, అది భారతీయులకే కాక అడిగిన దేశానికి కాదనకుండా వాటిని అందించిన సాయపడిన క్రమం చిరస్మరణీయమైనవి.



నరేంద్ర మోదీ ప్రధానిగా అధికారం చేపట్టిన ఘట్టం నుంచి ప్రస్తుతం వరకూ ప్రతి అంశంలోని ఆయన కార్యశైలిని 'జాగృతి' పత్రిక పాఠకులకు అందించే ప్రయత్నం చేసింది. 'జాగృతి' పుట్టి 75 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సమయంలో వివిధ అంశాల పట్ల వచ్చిన ప్రతిస్పందనలు, వ్యాఖ్యలు, వ్యాసాలు... వంటివాటన్నింటినీ పునశ్చరణ చేసుకునేందుకే ఈ వ్యాసం.

అవినీతి వంకిలంలో కూరుకుపోయి యూపీఏను వదిలించుకుని నీతిమంతమైన, విలువలు కలిగిన ప్రత్యామ్నాయ పార్టీని, నాయకుడిని ప్రజలు కోరుకుంటున్నప్పుడు, భారతీయ జనతాపార్టీ తరుపున ప్రధాని అభ్యర్థిగా పోటీ చేసి నరేంద్ర మోదీ సునామీని సృష్టించారు. ఇతర పార్టీలతో సంకీర్ణం కాకుండా స్వంత బలంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన మెజారిటీని ప్రజలు 2014లో బీజేపీకి కట్టబెట్టారు. ఈ ఎన్నికలలో బీజేపీ 282 స్థానాలలో విజయాన్ని సాధించింది. ఈ ఎన్నికల ఫలితాలను గురించి 19.05.2014లో 'జన సునామీ' శీర్షికన ప్రచురించిన వ్యాసంలో జాగృతి ఈ విజయాన్ని యావద్భారతాన్నీ కదిలించిన మహోదృమంగా అభివర్ణించింది. మతతత్వవాది అంటూ ముద్రవేసి రాజకీయ అంటరానితనాన్ని పాటించిన పార్టీలు పత్తా లేకుండా పోయిన వైనాన్ని కూడా పట్టి

చూపింది.

తన ప్రచార కాలమంతా కూడా నరేంద్ర మోదీ తాను ఒక జాతీయవాదిని, హిందువును అని చెప్పడానికి గానీ, నిరుపేద కుటుంబం నుంచి వచ్చినవాడినని చెప్పుకోవడానికి ఏమాత్రం అవమానపడలేదు. ఆయనలోని ఆ స్పష్టత, కపటం లేకపోవడం అన్నవి భారత ప్రజలకు నచ్చాయి. ఈ విషయాలను ప్రస్తావిస్తూ , 02.06.2014న 'భారత జాతి కుండలినీ శక్తి మేల్కొంటున్నది' అన్న శీర్షికతో వీరేంద్ర పారేఖ్ రాసిన వ్యాసంలో ఈ మెజారిటీ కారణంగా, తన స్వంత పార్టీ సభ్యుల బలం ఆధారంగా ప్రధానిగా మోదీ స్వతంత్రంగా వ్యవహరించగలడనే జోస్యం చెప్పారు. నిజానికి ఆయన అన్న మాటలు అబద్ధం కాలేదని వర్తమానంలో మనం చూస్తున్న విషయమే. నాటివరకూ సుషుప్తావస్థలో ఉన్న ఒక మహాకాయ జాతిలోని అంతర్గత శక్తులను ఈ ఎన్నికలు విడుదల చేసాయంటూ ఆయన పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వ విజయాన్ని ప్రకటించిన రోజును చరిత్రలో ద్వితీయ స్వాతంత్ర్య దినంగా పరిగణనలోకి వస్తుందంటూ పేర్కొన్న మాటలు అక్షర సత్యాలే. దేశాన్ని ఒక్క కుదుపు కుదిపి, తన కాళ్లపై నిలబడేందుకు మోదీ చేసిన, చేస్తున్న ప్రయత్నాల కారణంగానే మనం ఇంత దూరం వచ్చామన్నది వాస్తవం.

నరేంద్ర మోదీ తాను ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునేందుకు, దేశాన్ని పురోగమన పథంలో పరుగులు పెట్టించేందుకు అవిశ్రాంతంగా శ్రమించడం నేటికీ ఆపలేదు. మోదీ ప్రధానిగా బాధ్యతలను చేపట్టిన 30 రోజులకు ఆయన పాలనను జాగృతి 23.06.2014 సంచికలో 'శ్రేష్ఠ భారత్' సాధనకు మహా సంకల్పం – దూసుకు పోతున్న మోదీ సర్కార్' అన్న శీర్షికతో ప్రచురించిన వ్యాసంలో సమీక్షించింది. నెలరోజుల పాలనలో ఆయన తీసుకున్న కీలక నిర్ణయాలను వివరించింది. ముఖ్యంగా నల్లధనంపై సమరంలో భాగంగా సిట్ ఏర్పాటుకు తొలి కేబినెట్ సమావేశంలోనే నిర్ణయాన్ని తీసుకోవడం, పార్లమెంటునుద్దేశించి నాటి రాష్ట్రపతి చేసిన ప్రసంగంలో స్వచ్ఛభారత్, స్కిల్ ఇండియా వంటి ప్రభుత్వ లక్ష్యాలను వివరించి, దీనిని ఒక శుభారంభంగా అభివర్ణించింది.

సబ్ కా సాథ్ సబ్‌కా వికాస్..
తొలి నాలుగేళ్ల సమీక్ష

అధికారాన్ని చేపట్టిన రెండు నెలల్లోనే మోదీ సర్కారు పవిత్ర గంగానది ప్రక్షాళనకు నడుం కట్టడంపై 07.07.2014 సంచికలో జాగృతి 'జీవనది పునరుజ్జీవనానికి కదలిన మోదీ' అన్న శీర్షికతో గంగా నదిని కాలుష్యం నుండి విముక్తి చేసేందుకు పూనుకున్న వైనాన్ని వివరించింది. పవిత్ర గంగానది ఎలా కలుషితం అవుతోంది, దాని ప్రక్షాళన కోసం జరిగిన ఉద్యమాలు, అత్యున్నత న్యాయ స్థానం జోక్యం, క్లీన్ గంగ మిషన్ కోసం ఒక మంత్రిత్వ శాఖను సృష్టించడం గురించి సవివరంగా తెలిపింది. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ అన్న నరేంద్ర మోదీ నినాదం సమ్మిళిత వృద్ధి పట్ల ఆయన నిబద్ధతను పట్టి చూపుతుంది. ఆ దిశగా ఆయన వేస్తున్న అడుగులు, దానికి వస్తున్న సత్ఫలితాలను వివరిస్తూ, జాగృతి 21.08.2018 సంచికలో 'వృద్ధి అభివృద్ధి దేశాభివృద్ధి.. అదే ఎన్‌డిఎ లక్ష్యం' అన్న శీర్షికతో నాలుగేళ్ల మోదీ పాలనా కాలంలో బహుముఖీయ వృద్ధి గురించి ఆర్.సి. రెడ్డి ఉప్పల వ్యాసాన్ని ప్రచురించింది. ఇందులో రచయిత 'జన్‌ధన్ యోజన, స్వచ్ఛ భారత్, మేకిన్ ఇండియా, నమామి గంగే, రైతులకు బీమా' సహా దౌత్యనీతిలో చూపిన పరిణితి గురించి చక్కటి విశ్లేషణ అందించారు. ప్రజాకర్షక పథకాలతో ప్రజల సంపదను దుబారా చేయకుండా దేశ భవిష్యత్తుకు గట్టి పునాదులు వేసిన సంగతిని ప్రస్తావిస్తూ 2019లో 300కు పైగా స్థానాలను సాధించి తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరుకున్నారు. తన తొలి ఐదేళ్ల కాలంలో ప్రధానిగా మోదీ చేపట్టిన సాహసోపేత చర్యలలో 'జీఎస్‌టీ'ని ప్రవేశపెట్టడం ఒకటి. పెద్ద నోట్ల రద్దు, తర్వాతి పరిణామాలను ఉప్పల విశ్లేషించారు. ఒకే దేశం ఒకే పన్ను, ఒకే మార్కెట్ పేరుతో జులై 1, 2017న జీఎస్‌టీని ప్రవేశపెట్టిన తర్వాత పన్ను వసూళ్లు ఎలా పెరిగాయి, ఎగవేతలు ఎలా తగ్గాయో వివరించే వ్యాసాన్ని 11.6.2018 సంచికలో 'ముందుంది మరింత సుఖం' శీర్షికతో జాగృతి ప్రచురించింది. జీఎస్‌టీ రాకవల్ల వ్యాపారులు రకరకాల పన్నులు కట్టాల్సిన అవసరం లేకపోవడంతో ఊరట పొందుతున్నారు. జీఎస్‌టీ వల్ల వ్యాపారులు పన్ను కట్టకుండా ఎగ్గొట్టే



డి. అరుణ
జాగృతి ఎడిటోరియల్ కన్సల్టెంట్



అవకాశం లేకపోవడమే కాదు, ఆయా శాఖల్లో అవినీతి తగ్గింది. అంతేకాదు, ఎక్కడికక్కడ జీఎస్‌టీ ప్రాంతీయ అధికారులు అప్రమత్తతతో వ్యవహరిస్తూ నకిలీ రసీదులు అందించి, పన్ను ఎగవేసే వారిని పట్టుకుంటున్నారు. దీనిరాకతో, పన్నుల వ్యవస్థ ఒకరకంగా క్రమబద్ధీకరణ దిశగా పయనిస్తోందని చెప్పాలి.

మోదీ ప్రధానిగా ఉన్న సమయంలోనే రాజనీతిజ్ఞుడు, బిజెపి మాజీ ప్రధానిగా వ్యవహరించిన అటల్ బిహారీ వాజ్‌పేయి మరణం సందర్భంగా బిజెపి స్పందిం చిన తీరు అపూర్వం అని చెప్పకతప్పదు. చోటు చేసుకున్నది విషాదమే అయినా, తమ కుటుంబ సభ్యుడి మరణం పట్ల స్పందించిన రీతిలోనే స్పందించి, గౌరవించారు. అంతిమయాత్రలో నాడు ప్రధానిగా ఉన్న మోదీ ఏడు కిలోమీటర్లూ వాజ్‌పేయి భౌతిక కాయం ఉంచిన వాహనంలో ఎక్కి కూర్చోకుండా, దాని ముందు సామాన్యునిలా నడిచిన వైనం ఆయనకు తన సీనియర్ల పట్ల గల ప్రేమ, గౌరవాన్ని పట్టి చూపాయి. ఇతర పార్టీలలో ఇటువంటి తీరు కనిపించదు. నాయకులు తమ వాహనాలలో స్మశానవాటికకు రావడమో లేదా వాహనం ఎక్కి కుటుంబ సభ్యులతో కలిసి కూర్చోవడమో కనిపిస్తుందే తప్ప ఒక మాజీ ప్రధానిని ఆ రీతిలో గౌరవించడం మనకు కనిపించదు. ముఖ్యంగా, పి.వి. నరసింహారావు వంటి సీనియర్, రాజనీతిజ్ఞుడు మరణిస్తే, ఆయన భౌతిక కాయాన్ని కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఢిల్లీలోని గాంధీ భవన్‌లో ఉంచడానికి అనుమతించని వైనాన్ని దేశ ప్రజలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు పోల్చుకుని, బిజెపిపై ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా జాగృతి, మాజీ ప్రధాని వాజ్‌పేయి పై 'ఆర్ఎస్ఎస్ అందించిన రాజనీతిజ్ఞుడు' అన్న శీర్షికతో ముఖపత్ర కథనాన్ని ప్రచురించి, ఆయన రాజకీయాలలో అడుగు పెట్టినప్పటి నుంచీ

ప్రధానమంత్రి వరకూ ఆయన దేశానికి చేసిన సేవలను, విజయాలను స్మరించుకుంది.

ప్రజారోగ్యం

నేడు చిన్నపాటి జ్వరం వస్తేనే వైద్యానికి జేబులు ఖాళీ అయ్యే పరిస్థితి. ఇక పెద్ద వ్యాధులు వస్తే కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స కోసం ఆస్తులు అమ్ముకుని రోడ్డున పడే పరిస్థితి ఉంది. దీనికి కారణం లేకపోలేదు, ప్రభుత్వ ఆసుపత్రులను ప్రతి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. దీనితో ఎవరైనా, అక్కడికే పోక తప్పనిసరి పరిస్థితి. సామాన్యులు, పేదల జీవితాలు, వారికి ఎదరయ్యే సమస్యల పట్ల ప్రధానమంత్రి మోదీకి ఉన్నంత లోతైన అవగాహన ఇతర ప్రధానులకు లేనట్టే కనిపిస్తుంది. ఆయన చిన్నతనంలో తన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, ఇతరులకు ఆ సమస్యలు రాకూడదన్నట్టు వ్యవహరిస్తుంటారు. అధికారం చేజిక్కించుకోగానే, గతాన్ని మరచి, రాజసాన్ని వెలగబెట్టే వ్యక్తి కాదు మన ప్రధాని. అందుకే, పేదల కోసం 'ఆయుష్మాన్ భారత్' పథకాన్ని ప్రవేశపెట్టారు. దేశ పౌరులు ఆరోగ్యంగా ఉంటేనే దేశం కూడా ఆరోగ్యంగా ముందడుగు వేయగలుగుతుంది. ఇదే ఇతివృత్తంగా ప్రారంభమైన ఈ పథకంపై జాగృతి, 2018, నవంబర్ 05 నాటి దీపావళి సంచికలో, 'పేదలపాలిటి సంజీవని ఆయుష్మాన్ భారత్' శీర్షికతో ప్రత్యేక వ్యాసాన్ని ప్రకటించింది. 'హంసిని' రచించిన ఈ వ్యాసంలో ఆ పథకాన్ని విపులంగా వివరించారు. అందులో గల 1,354 ఆరోగ్య ప్యాకేజీల గురించి, ఎవరు అర్హులు, ఇందుకు కేంద్రంతో ఎంఒయులు చేసుకున్న రాష్ట్రాల వివరాలు, తెలంగాణ తిరస్కరించిన విషయం, దీని ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం ఎలా అందుతుందన్న విషయాలను సంపూర్ణంగా వివరించారు. ఈ వ్యాసాన్ని చదివిన ఎవరికైనా, ఈ పథకంపై సందేహాలు తీర్చుకోవడానికి మరొకరి దగ్గరకు వెళ్ళనవసరం లేదు.

ప్రజావసరాలను తీర్చేందుకు పథకాలను రూపొందించి, అమలు చేసి మన్ననలు పొందడమే కాదు, అంతర్జాతీయ వేదికలపై భారత్ గళాన్ని సుస్పష్టంగా వినిపించడం మోదీలో కనిపిస్తుంది. నిన్న మొన్నటి వరకూ ముప్పై ఐదు మార్కులు తెచ్చుకునే సగటు విద్యార్థిలా నట్టుతూ, నానుతూ మాట్లాడిన భారత్, మోదీ నాయకత్వంలో ఆత్మ విశ్వాసంతో తన వైఖరిని చాటుతూనే, ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలతోనూ సత్సంబంధాలను ఏర్పరచుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. నాటి వాజపేయి ప్రభుత్వం ఇందుకు వేసిన పునాదులపై యూపీఏ ప్రభుత్వం నడిచేందుకు యత్నించినా, ఆత్మవిశ్వాసంతో కొరవడడంతో ప్రాధాన్యం సంతరించుకోలేదు. అంతర్జాతీయ వేదికలపై భారత్ గళం గురించి జాగృతి, 5.11.2018, దీపావళి సంచికలో డా।। రామహరిత, 'స్ఫుటంగా వినిపిస్తున్న భారత గళం' పేరుతో రాసిన వ్యాసంలో చర్చించారు. 'సార్క్, ఆసియాన్, బిమ్‌స్టెక్, పసిఫిక్ దీవులు, జీ20, బ్రిక్స్, షాంఘాయ్ సహకార సంస్థ, భారత్– ఆఫ్రికా ఫోరం, సౌరశక్తి కూటమి... ఇలా పలు రకాల సంస్థలలో భారత్ తన ప్రత్యేకతను నిలుపుకుంటున్న వైనాన్ని వివరించారు. ఈ సమావేశాలలో ప్రధాని మోదీ ప్రసంగంలో చోటు చేసుకున్న అంశాలు కూడా అందరికీ మేలు చేసేవే. తొలిసారి ప్రధాని అయిన తరువాత (2014) ఆస్ట్రేలియాలో ఆయన పాల్గొన్న ఒక సమావేశంలో ఉద్యోగావకాశాలు లేని అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు, నల్లధనాన్ని అరికట్టడంలో అంతర్జాతీయ సహకారం వంటి కీలక అంశాలు ప్రస్తావించారు. 2015లో టర్కీలో జరిగిన



జీ20 సమావేశంలో మాట్లాడుతూ, తీవ్రవాదాన్ని అదుపు చేయడంలో పరస్పర సహాయ సహకారాల గురించి ప్రస్తావించడమే కాకుండా, పర్యావరణ మార్పు, నల్లధనాన్ని వెలికితీయడం, సిరియా సంక్షోభాల గురించి భారత వైఖరిని వెల్లడించారు. అంతర్జాతీయ వేదికలపై మోదీ చేసిన ప్రసంగాలలో ప్రస్తావించిన పరస్పర సహాయ సహకారులు, తీవ్రవాద నిర్మూలన, నల్లధనం, పర్యావరణ పరిరక్షణ వరకూ వాటిని ఏ దేశమూ తిరస్కరించ లేనివే. వాటి అమలుకు భారత్ స్వయంగా ముందుకు రావడమే కాక, ఇతర దేశాలను కూడా కలుపుకుపోవాలన్న ప్రయత్నం అంతర్జాతీయంగా ప్రధాని మోదీ మాటలకు ప్రాధాన్యం కల్పించాయి. ఇటీవలే న్యూఢిల్లీలో జీ20 విజయవంతంగా నిర్వహించి పెద్దన్నలా వ్యవహరించారంటే, అందుకు కారణం, తాను తొలిసారి ప్రధాని అయినప్పటి నుంచీ అంతర్జాతీయ స్థాయిలో ఆయన వైఖరీ, వ్యవహారాలే. అందుకే, 2018 నాటికే అంతర్జాతీయ శక్తిగా భారత్ గుర్తింపునకు నోచుకుంటున్నది.

చెట్లనూ, పుట్లనూ కూడా పూజిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం భారత సంప్రదాయం. కాలక్రమంలో అభివృద్ధి పేరుతో ప్రజలు చెట్లను నరకడం నుంచి ప్లాస్టిక్ వాడకం, రహదారులపై వాహనాలు, ఇళ్లల్లో అనవసరంగా అయినా ఏసీలు, ఫ్రిజ్‌ల వరకూ ఉపయోగించడం, పారిశ్రామిక వ్యర్థాలతో నదులను కలుషితం చేస్తూ పర్యావరణానికి చేసిన చేటుకు విరుగుడుగా మోదీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. నమామి గంగే నుంచి, ప్రత్యామ్నాయ ఇంధనాల వరకూ, ప్లాస్టిక్ నిషేధం నుంచి స్వచ్ఛభారత్ మిషన్ వరకూ చేపట్టిన పథకాల కారణంగా, ఐక్యరాజ్య సమితి అందించే అత్యున్నత పర్యావరణోద్యమ నాయకత్వ అవార్డును 2018లో మోదీ అందుకున్నారు. అలాంటి ప్రయత్నాలు చేసిన నాయకులుగా ప్రపంచం గుర్తించిన ఆరుగురిలో మోదీ ఒకరు. ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, జాగృతి, 11.5.2018, దీపావళి సంచికలో పర్యావరణవేత్త దుగ్గరాజు శ్రీనివాసరావు తన 'దేశాన్ని అద్దంలా ఉంచుదాం' వ్యాసంలో వివరించారు. ఈ వ్యాసంలో రచయిత స్వచ్ఛభారత్, నదుల ప్రక్షాళన, కాగితం వినియోగం తగ్గింపు, ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగం కోసం ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, అమలును వివరించారు. అభివృద్ధి అంటే విధ్వంసం కాదన్న విషయాన్ని సుస్పష్టంగా ప్రజల ముందు పెట్టి, వారిచేత అంగీకరింపచేసి, ప్రభుత్వ పథకాలను అనుసరించేలా చేస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానిదే. ఇదే విషయాన్నే సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ (సి.ఎస్.ఇ., ఢిల్లీ) అంగీకరించిన సంగతిని ఇదే వ్యాసంలో ప్రస్తావించారు.

ట్రిపుల్ తలాక్ - సుప్రీం కోర్టు

మైనారిటీల మతం, మనోభావాలను భారతదేశంలో అత్యంత సున్నితమైన అంశాలుగా మార్చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు వారిని బుజ్జగిస్తూ, తాయిలాలు ఇస్తూ వారి డిమాండ్లన్నింటినీ కాదనకుండా తలొగ్గి నెరవేరుస్తుంటారు. వాస్తవానికి ఏ మత సంప్రదాయాన్నయినా గౌరవించవలసిందే. కానీ, అది ఆ వర్గానికంతకూ మేలు చేయాలి. వివక్షకు తావుండకూడదు. ముస్లిం సమాజంలోని ట్రిపుల్ తలాక్ సంప్రదాయం మహిళలను అగౌరవపరచడమే కాదు, అన్యాయం చేసేదే. ఇస్లాంలో వివాహం ఒక ఒప్పందం కావడం, పురుషులు దానిని ఎప్పుడు కావాలంటే అప్పుడు ఉల్లంఘించి.. తలాక్.. తలాక్.. తలాక్ అంటూ మూడుసార్లు చెప్పి ఆ మహిళను వదిలివేసే అవకాశాన్ని వారి పవిత్ర గ్రంథం కల్పిస్తోంది. అసలు మహిళల అభిప్రాయం పరిగణనలోకి తీసుకోని





ఎం.జి వేణుగోపాల్ పరివారం : కామారెడ్డి

సత్య సిద్ధాంతంపై ఆధారపడి, జాతీయతే ఊపిరిగా
జాగృతి వారపత్రిక 75 వసంతాలు (వజ్రోత్సవాలు)
పూర్తి చేసుకుంటున్న సందర్భంగా

పాఠకులకు దీపావళి శుభాకాంక్షలు

తలాక్ వల్ల మహిళలు ఎంతో నష్టపోతున్నారు. చిత్రం ఏమిటంటే, పాకిస్తాన్ సహా చాలా ముస్లిం దేశాలు నిషేధించిన ఈ దురాచారాన్ని భారత దేశంలో తొలగించడానికి ఏడు దశాబ్దాలు పట్టడం. ఆ సాహసం మోదీ ప్రభుత్వం మాత్రమే చేయగలిగింది.

తలాక్ మీద ఉద్యమం కొత్తది కాదు. ఎనభయ్యో దశకంలో షాబానో కేసుతోనే ఇది మొదలయింది. దానికి కొనసాగింపుగా తలాక్ తరహా విడాకులు చెల్లవని ఆదేశించవలసిందిగా కోరుతూ 2016లో ఒక మహిళ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. స్త్రీపురుష వివక్ష లేని రీతిలో అవకాశాలు కల్పించాలన్న ఆశయం కలిగిన ప్రధాని మోదీ ప్రభుత్వం కోర్టు ఆదేశాలతో దీనిపై చర్యలకు ఉపక్రమించింది. మత పెద్దలు, బుజ్జగింపు రాజకీయాలు సాగించే నాయకులూ దానిని వారి వ్యక్తిగత వ్యవహారంగా పేర్కొంటూ మోకాలడ్డే ప్రయత్నం చేసినా, మోదీ ప్రభుత్వం వెనక్కి తగ్గలేదు. మరు ఏడాదే ముస్లిం మహిళల (వివాహ హక్కుల రక్షణ) బిల్లు 2017ను నరేంద్ర మోదీ ప్రవేశపెట్టడం, అదే సమయంలో సుప్రీం కోర్టు ట్రిపుల్ తలాక్ రాజ్యాంగ విరుద్ధమని తీర్పును ఇవ్వడం జరిగి పోయాయి. ఈ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందినా రాజ్యసభలో పొందలేక పోయింది. కుల, మత, వర్గ వివక్ష లేకుండా దేశంలో ప్రతి మహిళకూ న్యాయం జరగాలన్న దృఢ సంకల్పంతో పని చేస్తున్న మోదీ ప్రభుత్వం సెప్టెంబర్ 19, 2018న తలాక్‌ను శిక్షార్హమైన నేరంగా ప్రకటిస్తూ ఆర్డినెన్స్ జారీ చేసింది.

జాగృతి, 5.11.2018, దీపావళి సంచికలో రఘువంశీ దశిక, తాడిమళ్ల భాస్కర్‌లు ఈ పరిణామాలు, నేపథ్యం, ముస్లిం మతాచారాలు, అవి రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ఉల్లంఘిస్తున్న తీరు, అసలు ట్రిపుల్ తలాక్ అంటే ఏమిటి వంటి విషయాలే కాకుండా, ఐదుగురు సభ్యుల సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తలాక్‌పై ఇచ్చిన తీర్పు వంటి అంశాలను విశ్లేషించారు. ఆ ధర్మాసనంలో ఉన్న జస్టిస్ ఖేహర్, జస్టిస్ అబ్దుల్ నజీర్ వంటి వారు ట్రిపుల్ తలాక్ రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించకుండానే, ఈ ఆనవాయితీని ఆరునెలలు తాత్కాలికంగా నిలిపివేసి ఒక చట్టాన్ని ఇందుకోసం రూపొందించవలసిందిగా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేశారు. ఒకవైపు ఇలా చట్టసవరణలు చేయమని చెప్పి ఆదేశించే అధికారం తమకు లేదని అంగీకరిస్తూనే, ప్రస్తుత పరిస్థితుల్లో ఆదేశించవలసి వచ్చిందని జస్టిస్ ఖేహర్ చెప్పిన మాటలను తమ వ్యాసంలో సవివరంగా ప్రస్తావించడం గమనార్హం. అలాగే ధర్మాసనంలో ఉన్న జస్టిస్ కురియన్ తన తోటి న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పులో కొన్ని అంశాలతో ఏకీభవించినప్పటికీ, ఒకటి రెండు అంశాలలో విబేధించిన విషయాన్ని ప్రస్తావించారు. అలాగే, జస్టిస్ రోహింగ్టన్ నారిమన్, జస్టిస్ లలిత్ తమ తీర్పులో పేర్కొన్న అంశాలను ప్రగతిశీలమైనవిగా రచయితలు అభిప్రాయపడ్డారు. ప్రస్తుత న్యాయస్థానం ముందు ఉన్న ఏకైక సమస్య, 'ట్రిపుల్ తలాక్ అనేది తప్పా ఒప్పా?' అన్న ప్రశ్న. మిగిలిన తలాక్ పద్ధతులు, వాటి చట్టబద్ధత గురించి సవాలు చేయలేదని ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయ మూర్తుల అభిప్రాయాలలో కొంత భిన్నత్వం ఉన్నప్పటికీ 3:2 మెజారిటీతో 'తలాక్-ఇ-బిద్దత్' - ట్రిపుల్ తలాక్ అనే మత ఆచారాన్ని రద్దు చేశారంటూ, న్యాయమూర్తులు తమ అభిప్రాయాలను వేరుగా వ్యక్త పరిచినా, కొందరు తప్పనీ వ్యాఖ్యానించినా, ఎప్పటి నుంచో అధార్మికంగా,



అనైతికంగా మతం పేరుతో వివక్షకు గురవుతున్న మహిళల వేదన తీర్చేటువంటి తీర్పు ఇదని సుప్రీం కోర్టులో న్యాయవాదులైన వ్యాసకర్తలు వ్యక్తం చేసిన అభిప్రాయంతో ఏకీభవించాల్సిందే.

ఆర్థిక వృద్ధికి ప్రోత్సాహం, కఠిన నిర్ణయాలు

ప్రధాని మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రగతి వేగానికి అడ్డంకిగా ఉన్న అత్యంత సున్నితమైన అంశాల నుంచి భారీ సమస్యల వరకూ ప్రతి విషయంపై దృష్టి కేంద్రీకరించింది. విపక్షాలకు భయపడో, ఓటు బ్యాంకు రాజకీయాల కోసమో గత ప్రభుత్వాల మాదిరిగా యథాతథ స్థితిని కొనసాగించడానికి మోదీ సిద్ధంగా లేరు. మోదీ భారత ప్రగతి చిత్రాన్ని జాగృతి, 11.5.2018, దీపావళి సంచిక అందించింది. ఆయన తన ఏ నిర్ణయాన్ని ఎన్నికల కోసం వాయిదా వేయలేదు. లేదా ముందుకు తేలేదు. అందుకు నిదర్శనం ఆర్థిక రంగంలో, పన్నుల వ్యవస్థలో తెచ్చిన మార్పులు. ఈ అంశాన్నీ, పెద్ద నోట్ల రద్దును సమీక్షిస్తూ, 'రాతిరథాన్ని కదిలించిన యోధుడు' శీర్షికతో ఆర్థిక నిపుణులు సాయిప్రసాద్ వ్యాసం ఆ సంచికలో ప్రచురించారు. కొన్ని వాదోపవాదాలు ఉన్నా అధికార పగ్గాలు మోదీ చేపట్టిన తర్వాత ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారత్ కూడా చేరడం ఒక వాస్తవం. వాస్తవానికి జీఎస్‌టీ (వస్తువులు, సేవల పన్ను) ప్రతిపాదన, రూపకల్పన యూపీఏ హయాంలో జరిగాయి. ఈ పన్ను అమలు ప్రస్తావన వచ్చినప్పటి నుంచీ ఎన్నో అపోహలు, అనుమానాలను రాజకీయ నాయకులు సహా పలు వర్గాల నాయకులు వ్యక్తం చేశారు. వాటన్నింటినీ అధిగమించి దీనిని అమలు చేయడం ఒక మలుపు. ఇది వాస్తవంగా, న్యాయబద్ధంగా పన్ను చెల్లించే వినియోగదారులకు ఊరట అంటూ వ్యాసకర్త పేర్కొనడంలోని సామంజస్యాన్ని కాదనలేం. ఈ పన్ను అమలువల్ల న్యాయబద్ధంగా పన్నులు చెల్లిస్తూ, వ్యాపారం చేసుకునే వారి సంఖ్య నేటికీ పెరుగుతోంది. భారతదేశంలో వాణిజ్యం చేయడం చాలా సులభతరం అని ఇటువంటి విధానాల వల్ల భారత్‌కు కూడా గుర్తింపు వస్తోంది. పన్ను రేట్లు తక్కువ కావడంతో, వినియోగదారులు ఎక్కువ వస్తువులను కొనడం అన్నది మన స్థూల జాతీయోత్పత్తిని ఎలా పెంచుతున్నదో రచయిత వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పెరుగుతున్న సమన్వయం, వ్యాపారులకు అధికారుల నుంచి వేధింపులు తగ్గడం, సరుకు రవాణాలో తగ్గిన ఖర్చులు వంటి ఎన్నో లాభాలు జీఎస్‌టీ వల్ల కలిగిన వైనాన్ని రచయిత చెప్పారు.

పెద్ద నోట్ల రద్దు

మోదీ ప్రభుత్వం తీసుకున్న అత్యంత సాహసోపేతమైన నిర్ణయం పెద్ద నోట్ల రద్దు. మంత్రిమండలికి కూడా తెలియకుండా పెద్ద నోట్లను రద్దు చేస్తున్నామంటూ ప్రధాని మోదీ చేసిన ప్రకటన తర్వాత ఒక దుమారమే లేచింది. ప్రతిపక్షాల వ్యతిరేకత, బూటకపు ప్రచారాలు, ఒకటేమిటి... మోదీ ప్రభావాన్ని తగ్గించే సదవకాశం వచ్చి చేతిలోపడ్డట్టు భావించారు. అయితే ఈ నిర్ణయంతో ప్రభావితమైన వర్గం తక్కువగా ఉండడంతో రాజకీయ నాయకులు ఆశించిన స్థాయిలో ప్రతిస్పందన రాలేదు. పైగా, ప్రజలకు ఆన్‌లైన్ లావాదేవీలు అలవాటయ్యాయి. పెద్ద నోట్ల రద్దుతో ప్రభుత్వం సాధించిందేం లేదనే ప్రచారాన్ని రాజకీయ పక్షాలు అవకాశం దొరికిన ప్రతిసారీ నేటికీ చేస్తున్నాయి. అయితే, ఈ నిర్ణయం వల్ల ఎక్కడా ప్రగతి కుంటుపడిన వైనం ప్రజలకు కనిపించలేదు. పన్నులు ఎగ్గొట్టడం, అవినీతితో సంపాదించిన డబ్బును పెద్ద ఎత్తున ఇళ్లలో, బ్యాంకులలో దాచుకొని, జల్సా జీవితాల వారికి ఏమైనా ఇబ్బంది

కలిగిందేమో కానీ సామాన్యులు ఇబ్బంది పడలేదు. అందుకే నోట్ల రద్దు వల్ల ఏం జరిగిందో తెలుసుకోవాలంటే, కొన్ని గణాంకాలను చెప్పుకోవాలంటూ వివరించారు– నోట్ల రద్దుతో బ్యాంకులలో జమైన మొత్తం నగదులో 22.6 శాతం నగదు కార్పొరేట్ సంస్థల నుంచి వచ్చింది. ఈ సంస్థలు సగటున రూ. 1.37 కోట్లు తమ ఖాతాలలో జమచేశాయని, కొందరు వ్యక్తులు జమ చేసిన డబ్బు మొత్తం జమ అయిన డిపాజిట్లలో 50 శాతం వరకు ఉన్నదని పరిశోధనల్లో తేలిందని రచయిత విశ్లేషించారు. కేవలం 16 లక్షల మంది తమ ఖాతాలలో మొత్తం రద్దైన నోట్ల డిపాజిట్లలో 50 శాతం డిపాజిట్ చేశారు. ఇప్పుడు వీరందరి వివరాలూ ప్రభుత్వ సంస్థల వద్ద ఉన్న విషయం వ్యాసం ప్రస్తావించింది. అలాగే, ఆదాయపు పన్ను శాఖ 17.92 లక్షల మందికి నోటీసులు జారీ చేయడాన్ని, అందులో 13.33 లక్షలమంది తాము జమచేసిన రూ. 3 లక్షల కోట్లకు సంబంధించిన వివరాలను సమర్పించడానికి సతమతమవుతున్న వైనాన్ని పేర్కొంది. పెద్ద నోట్ల రద్దు వల్ల ప్రభుత్వ ప్రత్యక్ష పరోక్ష పన్నుల ఆదాయం పెరగడం, కార్డుల వాడకం, డిజిటల్ చెల్లింపులు పెరిగాయి.

ట్విన్ బాలెన్స్‌షీట్ సమస్యకు పరిష్కారం

ఆర్థిక రంగానికి సంబంధించి ప్రధాని మోదీ ప్రభుత్వం తీసుకున్న మరొక సాహసోపేత నిర్ణయం 'ట్విన్ బాలెన్స్‌షీట్' సమస్యకు పరిష్కారం. గత పాలకులు ఎవరూ తాకడానికి ఇష్టపడని ఈ అంశానికి పరిష్కారం కనుగొని, బ్యాంకింగ్ రంగాన్ని కాపాడే ప్రయత్నం మోదీ ప్రభుత్వం చేసింది. పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు లేని ఆస్తులు ఉన్నట్టుగా, చేయని వ్యాపారం చేసినట్టుగా చూపి బ్యాంకుల నుంచి పెద్ద మొత్తంలో అప్పులు చేసి, వాటిని పక్కదారి పట్టించి, తిరిగి తీర్చలేక అవస్థలు పడడంతో మొండి బకాయిల భారం తీవ్రమైంది. బ్యాంకులు కూడా అప్పులు ఇవ్వడమే తప్ప వాటిని తిరిగిరాబట్టేందుకు పెద్దగా చర్యలు తీసుకోకుండా తమ పనితీరుకు మేకప్ వేసి, తామేదో ఘనమైన వారమన్నట్టు చూపుకున్నాయి. అయితే ఈ సమస్యను పరిష్కరించి తీరాలన్న పట్టుదలతో 2016లో మోదీ ప్రభుత్వం 'ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టీ కోడ్ 2016' విధానాన్ని అమలు చేసి, బ్యాంకులను నిలబెట్టడమే కాక డిపాజిటర్ల డబ్బుకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మన స్థానాన్ని మెరుగుపరచటానికి చేపట్టిన చర్యలను కూడా రచయిత అందించారు. దీనితో పాటుగా, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పెంపు, మేకిన్ ఇండియా వల్ల ఉపాధి అవకాశాల సృష్టి, మౌలిక సదుపాయాల కల్పన, గ్యాస్ కనెక్షన్లు, పక్కా ఇళ్లు వంటి అనేక సంక్షేమ పథకాలు మోదీ ప్రభుత్వ విజయాలకు తార్కాణంగా నిలుస్తాయంటూ రచయిత వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని కాదనలేం.



స్వతంత్ర విదేశాంగ విధానం

ప్రధాని నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశం పుంజుకున్న వేగం, చురుకుదనం, స్పష్టత, ప్రదర్శిస్తున్న ఆత్మవిశ్వాసం అన్నీ కూడా చరిత్రాత్మకమైనవే. శరీరం మారినా, ఆత్మ శాశ్వతం అన్నట్టుగా విదేశాంగ విధానంలో ఎక్కువ శాతం అలానే కొనసాగుతూ ఉంటుందన్నది వాస్తవం. ఆ విధానంలో ఒక్కసారిగా మార్పులు తెచ్చి వైఖరులు మార్చుకుంటే ఇతర దేశాలతో ఉండే సంబంధాలు దెబ్బతిని, అంతర్జాతీయ సమతౌల్యం దెబ్బతినే అవకాశం ఉంటుంది. అంతర్జాతీయ సంబంధాలలో ఉండనివి, ఉండకూడనివి ఉద్వేగ పూరిత నిర్ణయాలు.

వర్తమాన భారత విదేశాంగ విధానం సాహసవంతంగా, క్రియాశీలంగా, వినూత్నంగా ప్రతిష్ఠాత్మకంగా ఎలా రూపాంతరం చెందిందో 'విదేశాంగ విధానంలో పంచామృతం' 5.11.2018 జాగృతిలోని వ్యాసం వివరించింది. నాటి భాజపా ప్రధాన కార్యదర్శిగా రామ్‌మాధవ్ ఇండియా ఫౌండేషన్(ఢిల్లీ) నిర్వహించిన ఓ కార్యశాలలో విదేశాంగ విధానంపై చేసిన ప్రసంగానికి ఇది వ్యాసరూపం. దేశ ప్రతిష్ఠ, సమగ్రతలకు నేటి విదేశాంగ విధానంలో రాజీలేని వైఖరి కనిపిస్తుందంటారాయన. పాకిస్తాన్‌తో సంబంధాల విషయంలో ప్రభుత్వం ఎంత దృఢంగా వ్యవహరిస్తున్నది, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ న్యూఢిల్లీ పర్యటనకు వచ్చినప్పుడు, డోక్లామ్‌లో ప్రతిష్టంభన సమయంలోనూ మోదీ ప్రభుత్వం అవసరమైన దృఢత్వాన్ని ప్రదర్శించి పొరుగు దేశాలకు గట్టి సందేశాన్ని ఇచ్చిన వైనాన్ని ప్రస్తావించారు.

అంతర్జాతీయ వ్యవహారాల్లో భారతదేశాన్ని ఒకప్పుడు సంపద్రాయవాదిగా, మితభాషిగా పరిగణించేవారని, ఇప్పుడు దానిని క్రియాశీలమైన దేశంగా గుర్తిస్తున్నారనే విషయాన్ని పట్టి చూపారు. ఆ దృఢవైఖరితోనే పారిస్ వాతావరణ ఒప్పందాన్ని సాధించడంలో భారత్ కీలక పాత్ర పోషించిన విషయాన్ని, ఆసియాన్ దేశాలతో సంబంధాలను పెంపొందించుకుంటున్న వైనాన్ని, జీ-20 వరుస సమావేశాల్లో పోషించిన క్రియాశీలక పాత్రను ఆయన ప్రస్తావిస్తూ, నేడు మనం మౌన ప్రేక్షక పాత్రకు పరిమితం కాకుండా ప్రస్ఫుటమైన క్రియాశీలక వైఖరితో ఎలా ముందుకుపోతున్నామో ఇవి సూచిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. అలాగే, ఇజ్రాయెల్, పాలస్తీనా సంబంధాల విషయానికి వస్తే, 2014లోనే ప్రధాని మోదీ ఇజ్రాయెల్ ప్రధానిని కలిసిన ప్రతిసారీ పాలస్తీనా నేతలతో సమావేశం కావాలన్న సంప్రదాయానికి స్వస్తి పలికారు. అమెరికా వంటి అగ్రదేశాలు ఒకప్పుడు భారత్‌కు వస్తే తప్పనిసరిగా ముందో, వెనుకో పాకిస్తాన్ నేతలను కలవడం సంప్రదాయం. నేడు ఆ కర్మకాండ కనుమరుగవుతోందంటూ వ్యాసంలో వ్యాఖ్యానించారు.

మన విదేశాంగ విధానం ఎంత ఆత్మవిశ్వాసంతో, క్రియాశీలకంగా మారిందో మనమంతా గమనిస్తున్నాం. ప్రస్తుత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఐరోపా దేశాలు సహా అభివృద్ధి చెందిన దేశాలకు కూడా కీలెరిగి వాతపెడుతున్న ఘట్టాలకు కూడా సాక్షులుగా ఉన్నాం. ఆర్థిక ప్రయోజనాలు, జాతీయ భద్రత అనే రెండు అంశాలపై ఆధారపడి ఉండే విదేశాంగ విధానానికి 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మూడు అంశాలను జోడించింది. నేటి విదేశాంగ విధానానికి 'పంచామృత'లనే ఈ అయిదు మూలస్తంభాలు మార్గదర్శకంగా ఉన్నాయని ఆయన వివరించారు. జాతీయ భద్రత, ఆర్థిక ప్రయోజనాలతో పాటుగా మూడవ స్తంభంగా దేశ గౌరవం, ప్రతిష్ఠలను పెంపొందించడం అన్నది వచ్చి చేరింది. దేశంలో నివసించే పౌరులతో పాటుగా ప్రవాస భారతీయుల భద్రతను, గౌరవాన్ని కాపాడటం, దేశ ఆత్మ గౌరవం, ప్రతిష్ఠలను పెంపొందించడం ప్రభుత్వ బాధ్యత. ఈ విషయంలో

నాటి విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ విదేశీ వ్యవహారాల అధికారులు, భారత దౌత్య కార్యాలయాల సమష్టి కృషి ఫలితంగా మోదీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ప్రవాస భారతీయులు తమ అస్తిత్వం పట్ల ఎంతగా గర్వపడుతున్నారనే విషయం, మోదీ విదేశాలకు వెళ్లిన ప్రతిసారీ మనకు దర్శనమిస్తుంది.

నాలుగవ స్తంభం–'సంవాదం', అంటే మరింత మందితో మాట్లాడుతూ ఉండడం. నాయకులు విదేశాలకు వెళ్ళినప్పుడు నేతలు, అధికారులనే కాకుండా భారత్ పట్ల ఆసక్తి కలిగిన వారిని కూడా కలుస్తుండటం. ప్రధాని మోదీ సహా పలువురు మంత్రులు విదేశాలకు వెళ్లినప్పుడు ప్రవాస భారతీయులు, సహా వివిధ వర్గాల వారితో సమావేశం అవుతుండడం నేడు నిత్యకృత్యంగా మారింది.

అయిదవ స్తంభం అత్యంత ముఖ్యమైనది. అదే 'సంస్కృతి'. ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన దేశంగా, తన సంస్కృతిని నిరాటంకంగా నిలుపుకుంటున్న భారత్ తన సాంస్కృతిక, నాగరికపరమైన సంబంధాలను విదేశాంగ విధానంలో పనిముట్లుగా ఉపయోగించడం వల్ల ఇది మరొక మూలస్తంభమయింది. ఇటీవలే న్యూఢిల్లీలో ముగిసిన జీ20 సమావేశాలలో ఆహారం నుంచి ఆహార్యం వరకు భారతీయ సాంస్కృతిక వైభవాన్ని ఏ స్థాయిలో ప్రదర్శించారో మనకు తెలుసు. భారతీయులు విశ్వసించి, ఆచరించే 'వసుధైక కుటుంబం' ఈ సమావేశాలకు ఇతివృత్తమైంది. ఈ అంశాన్ని ఉపయోగించుకోవడం పట్ల గత ప్రభుత్వాలు ప్రదర్శించిన నిరాసక్తతను మోదీ ప్రభుత్వం పటాపంచలు చేసి, వాటినే పని ముట్లుగా మార్చుకుంది. భారత పర్యటనకు వచ్చిన ప్రతి దేశాధ్యక్షుడు, లేక ప్రధానికి మన సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించడం అన్నది విదేశాంగ విధానంలో ఒక కీలక అంశంగా మారింది.

వీటన్నింటితో పాటుగా, ఇరుగుపొరుగు దేశాలను కలుపుకుపోతూ, కలిసి అభివృద్ధి సాధించడం ద్వారా ఆసియాలోని ఈ ప్రాంతాన్ని సుసంపన్నం చేయాలన్న ప్రధాని మోదీ సంకల్పం గురించి కూడా రచయిత ప్రస్తావించారు. పొరుగున ఉన్న భూటాన్, నేపాల్, బాంగ్లాదేశ్‌లలో, వారిని సమాన భాగస్వాములుగా పరిగణిస్తూ, 'కలిసి ఎదుగుదాం' అనే సందేశాన్ని ప్రధాని స్వయంగా ఇవ్వడాన్ని ప్రస్తావించారు. అలాగే, డిసెంబర్ 2017లో నేపాల్‌కు, గుజరాత్ శాసనసభ ఎన్నికలు ఒకే సమయంలో జరుగుతున్న సందర్భంగా నేపాల్‌లోని ఓ సీనియర్ నాయకుడు తనతో అన్నమాటలను రామ్‌మాధవ్ ప్రస్తావించారు– "ఒకవేళ నేను గుజరాత్ వెళ్లి మోదీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తే బహుశ అక్కడి ప్రజలు నాపై రాళ్లు వేస్తారు. అదే మోదీ నేపాల్‌లో నా నియోజకవర్గానికి వచ్చి నాకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే నేను ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోతాను. మా దేశంలోని సామాన్య ప్రజలపై మీ ప్రధాని మోదీ ప్రభావం చాలా ఉంది." ఆయన ఈ మాటలు అనటానికి కారణం, 'మనం కలిసి ఎదుగుదాం' అంటూ ఉమ్మడి పయనంపై మోదీ ఇచ్చిన భరోసా ఫలితమేనని రచయిత అభిప్రాయపడ్డారు.

నేడు భారత దేశ విధానం 'లుక్ ఈస్ట్' నుంచి 'యాక్ట్ ఈస్ట్'గా పరిణిత చెందడాన్ని ప్రస్తావిస్తూ, 'యాక్ట్ ఈస్ట్' విధానానికి భారతదేశం ఇస్తున్న ప్రాధాన్యం కారణంగా పశ్చిమ దేశాలు సైతం ప్రపంచ రాజకీయాలలో హిందూ మహా సముద్ర ప్రాంతాన్ని కేంద్రబిందువుగా గుర్తిస్తున్న వైనాన్ని , ఆసియా– పసిఫిక్ స్థానంలో ఇండో – పసిఫిక్ అనే పదాన్ని పాశ్చాత్య దేశాలు ప్రయోగించడాన్ని





ప్రస్తావించారు. నేటి భారత విదేశాంగ విధానం సాహసవంతంగా, క్రియా శీలంగా, ఆశయ సిద్ధి లక్ష్యంగా, వినూత్నంగా పరిణితి చెందిందని నిస్సందేహంగా చెప్పవచ్చన్నది కేవలం రచయిత అభిప్రాయమే కాదు భారత పౌరుల, అంతర్జాతీయ సమాజ అభిప్రాయం కూడా అనడం అబద్ధం కాదేమో.

అంతా ఊహించినట్టే రెండవ పర్యాయం బీజేపీ 303 స్థానాలను స్వయంగా సాధించి అధికారంలోకి వచ్చింది. ప్రతిపక్ష పార్టీలు సూటు బూటు సర్కార్ అని, రఫేల్ ఒప్పందంలో అవినీతి జరిగిందని కాలికి బలపం కట్టుకుని తిరుగుతూ ప్రచారం చేసినప్పటికీ ప్రజలు విశ్వసించలేదు. ఈ చారిత్రక ఘట్టాన్ని 27.5.2019/ జాగృతి 'మోదీ 2.0' అన్న శీర్షికతో ఆవిష్కరించింది. మోదీ మళ్లీ ఎన్నిక కావడం ఇప్పుడొక ప్రపంచ వార్త అని, ఈ విజయం భారతీయులదేనని మోదీ వినమ్రంగా చెప్పినా, అదొక విభ్రాంతికర ఘటనల చయనిక అంటూ రచయిత అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ చెప్పినట్లు ఇది జాతీయ, దేశభక్తి శక్తుల అద్భుత విజయమే.

ఈ విజయానికి దారి తీసిన కారణాలను వ్యాసంలో రచయిత విశ్లేషించారు. మోదీ ప్రవేశపెట్టిన పథకాలు ఎలా విజయవంతం అయ్యాయో, ప్రజలు, ఓటర్లు నిన్నటి వరకూ వామపక్షవాదులు, కుటుంబ పాలకులు, సామాజిక న్యాయం పేరుతో జరుగుతున్న అనాచారాలన్నింటినీ గుర్తించి ఎలా తిరస్కరించారో ఈ వ్యాసం చూపుతుంది. తన మొదటి విడత పాలనలో ప్రవేశపెట్టిన పెద్ద నోట్ల రద్దు నుంచి వస్తు సేవల పన్ను చట్టం వంటివాటి పట్ల అవి ప్రవేశపెట్టిన మొదట్లో మధ్య తరగతి వర్గాలలో కొంత అసంతృప్తి వ్యక్తం అయినప్పటికీ, ఆ పథకాలు దీర్ఘకాలంలో ఎంతటి ఉపయోగకరమో వారు గుర్తించారు.

అందుకే, మోదీ తొలిసారి అధికారాన్ని చేపట్టి చేపట్టగానే ప్రవేశపెట్టిన 'స్వచ్ఛ భారత్' పథకం స్ఫూర్తితో ప్రజలు ప్రతిపక్షాలను పక్కకి ఊడ్చేశారు. నిజానికి ప్రజాస్వామిక దేశాలలో ప్రతిపక్షాలకు విశిష్టమైన పాత్ర ఉంటుంది. కానీ, భారతదేశంలోని ప్రతిపక్షాలు తమ బాధ్యతను గుర్తించలేదు. అధికారపక్షం ఏం చేసినా తప్పే అంటే, ప్రజలు నమ్మరు. ఎందుకంటే, ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి విధానం, పథకం ప్రత్యక్షంగా లేక పరోక్షంగా ప్రజలకే మేలో, కీడో చేస్తుంది. కనుక, ప్రజలు తమ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాలను ఎన్నుకుంటారు. ఈ విషయాన్ని ప్రతిపక్షాలు విస్మరించి నిరంతరం విమర్శలు చేయడం, తమ అనుకూల మీడియా సంస్థల ద్వారా దుష్ప్రచారం చేయించి కష్టపడ్డాయి. దేశంలో నిరక్షరాస్యులు ఎక్కువ సంఖ్యలో ఉంటే ఉండవచ్చు గాక, క్షేత్రస్థాయిలో వారికి గల రాజకీయ పరిజ్ఞానం పెద్ద పెద్ద విద్యావంతులకి కూడా ఉండదనడం అతిశయోక్తి కాబోదు. అందుకే వారు తిరిగి మోదీనే ఎంచుకున్నారు.

2019లో సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగిన రాష్ట్ర ఎన్నికలలో రెండింటిలో బీజేపీ పరాజయం పాలుకావడం ప్రతిపక్షాలకు ఎలా ఆత్మవిశ్వాసాన్ని కలిగిం చిందీ, లోక్‌సభ ఎన్నికలలో అది ఎలా కొట్టుకుపోయిందో వ్యాసం వివరించింది. ఈ సార్వత్రిక ఎన్నికలలో బీజేపీ ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో ఫలితాలను ఎంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నది, దాని ఫలితాలు ఎలా ఉన్నాయన్న విషయాన్ని వ్యాసం వివరించింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్య చుట్టూ బీజేపీ జయాలు, అపజయాలు ఎలా పరిభ్రమిస్తూ ఉంటాయి, ఆ పార్టీ బలానికి అది ఎలా కేంద్ర బిందువు అనే విషయాన్ని వ్యాసంలో ప్రస్తావించారు. రాష్ట్ర ఎన్నికలలో 300

Cell : 98480 93432
Ph : 040-29803692

NANI
TRANSFORMERS

NANI ELECTRO
TECHNICS PVT. LTD.

Global MCS | QAC

AN ISO 9001 : 2008 CERTIFIED COMPANY

Manufacturing & Repairs of
Distribution, Power, Furnace and Special type
Transformers Range upto 132 kv class

Managing Director : RAGHAVENDRA RAO SURAPANENI

OFFICE :
HIG - 187, Flat No. 501, 1st Phase,
Near Dhanalakshmi Centre, K.P.H.B.Colony, Kukatpally,
HYDERABAD - 500085
Ph : 040 - 29803692
Email : nanitransformers@gmail.com,
info@nanitransformers.com
website : www.nanitransformers.com

Factory :
Plot No. 39/16 to 20. Sy. No. 177,
Vani Enclave,
Near Coco-Cola Bottling Co.,
Miyapur to IDA Bollaram Road,
Ameenpur (V),
Patancheru(M), Medak Dt.
Pincode : 502032

పై చిలుకు స్థానాలు సాధించినప్పటికీ, తర్వాత ఉప ఎన్నికలలో పరాజయం కావడం, దానితోపాటుగా పార్టీపై దాడి పెరగడంతో బీజేపీ అప్రమత్తమైంది. వీటికి తోడు, ఎస్పీ, బీఎస్పి పొత్తు పెట్టుకొని, 'మహాఘట్ బంధన్'గా ఉప ఎన్నికల్లో కొన్ని విజయాలను నమోదు చేయడంతో, బీజేపీ వ్యతిరేక ఎన్నికల విశ్లేషకులు ఆ గోరంత కూటమిని కొండంతగా ఊహించి, అంచనాలు వేశారు. సర్వే సంస్థలు కూడా బీజేపీకి స్థానాలను భారీగా తగ్గించి చూపాయి. కానీ, ఉత్తర్ ప్రదేశ్‌లో సర్వేల అంచనాలు దయనీయంగా విఫలమైన వైనాన్ని వ్యాసంలో వివరించారు. క్షేత్రస్థాయి కార్యకర్తల ఆశయాలను, ఆకాంక్షలను ఈ సర్వేలు సౌకర్యంగా విస్మరించిన విషయాన్ని వ్యాసంలో పట్టి చూపారు.

అలాగే, 80 స్థానాలు ఉన్న ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రంలో 60కి పైగా స్థానాలను సంపాదించడం కూడా స్వీప్ చేయడం కిందే లెక్కేనని, బీజేపీ తన పట్టు నిలుపుకుందని వ్యాసం పేర్కొంది. ఇక కాంగ్రెస్ పిల్ల చేష్టల గురించి చెప్పుకోవాలంటూ, యూపీని కైవసం చేసుకోవడానికి నెహ్రూ– గాంధీ రాజవంశం ఎలా కదిలింది, ఆ పార్టీ కార్యకర్తల సురుచిర స్వప్నాన్ని పాక్షికంగా సాకారం చేస్తూ ప్రియాంకా గాంధీని ఎలా రంగంలోకి దింపి, ఎన్నికల వ్యవహారాల విభాగానికి అధిపతిని చేసిన వైనాన్ని పేర్కొంటూ, దీనిని గొప్ప వ్యూహంగా ఎలా ప్రచారం చేశారో వివరించింది. అమేథీ, రాయ్‌బరేలీకి ఇన్‌ఛార్జిగా ఉన్న ప్రియాంకతో విలేకరులు అమేథీ నుంచి పోటీ చేస్తున్న స్మృతి ఇరానీ గురించి ప్రస్తావించినప్పుడు, 'ఆవిడెవరు?' అంటూ ప్రియాంక తిరుగు ప్రశ్న వేయడాన్ని ప్రస్తావిస్తూ, ఇప్పుడు స్మృతి ఎవరో తప్పక తెలిసే ఉంటుంది అంటూ వ్యానరచయిత వ్యాఖ్యానించారు. ఎందుకంటే, ఆమెతో పోటీపడే సోదరుడు రాహుల్ గాంధీ ఘోర పరాజయం పాలయ్యాడు మరి!

ఇదే సమయంలో పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలంటే రక్తపాతం జరుగవలసిందే. అవి స్థానిక సంస్థల ఎన్నికలయినా, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలయినా షరా మామూలే! ఇంత క్లిష్టపరిస్థితుల్లో కూడా 18 ఎంపీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం పెద్ద విన్యాసమే.

సాధారణంగా, తాము చేస్తే నీతి, ఎదుటివారు అయితే అవినీతి అన్న చందంగా ప్రతిపక్షాలు మాట్లాడుతుంటాయి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో అయితే, తాము విజయం సాధిస్తే, ఎన్నికల కమిషన్ పక్షపాతరహితంగా వ్యవహరించినట్టు, తమ ప్రత్యర్థులు గెలిస్తే మాత్రం పక్షపాతంతో వ్యవహరించిందని ఆరోపణలు చేసి, అల్లరి చేయడం ఆనవాయితీ. ఎన్నికల తీర్పు వెలువడకుండా ఓటింగ్ యంత్రాలలోనే దానిని నొక్కి పెట్టి ఉంచాలనే ప్రతిపక్షాలు పన్నిన కుట్ర గురించి, చంద్రబాబు నాయుడు రాజకీయ విన్యాసాల గురించి వ్యాసం ప్రస్తావించింది.

దీనితో పాటుగా టుక్‌డే టుక్‌డే గ్యాంగ్ నాయకుల్లో ఒకడైన కన్హయ్య కుమార్ (జేఎన్‌యు విద్యార్థి) బిహార్‌లోని బెగుసరాయ్ నుంచి పోటీ చేసి, కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ చేతిలో దారుణంగా ఓడిపోవడం గురించి, అలాగే సినీ నటుడు ప్రకాశ్‌రాజ్ పోటీ చేసి ఘోరంగా ఓడి, మూడవ స్థానంలో నిలిచిన వైనాన్ని వ్యాసం వివరించింది. వీరంతా నిరంతరం మోదీ దూషణలోనే ఉంటారు. దీనితోపాటుగా 'నోటా'ను వినియోగించిన వారి శాతం తగ్గిన విషయాన్ని వ్యాసం పట్టి చూపింది. 2014లో 1.08 శాతం నోటాను వినియోగించుకోగా, 2019లో అది 1.04 శాతానికి తగ్గిన వైనాన్ని చూపింది. ఈ గణాంకాలను గమనించి నప్పుడు చాలా స్వల్ప తేడా అనిపించినా, ప్రజలు ఎలా నిర్ణయాత్మకంగా ఓటు వేస్తున్నారన్న విషయానికి ఒక తార్కాణం. అది కూడా సానుకూల పరిణామంగానే భావించాలి. ఈ దేశంలో ప్రజాస్వామ్యం నిలబడాలి, అందుకే కటువుగా కొన్ని వాస్తవాలను గుర్తు చేయక తప్పదంటూ వ్యాసకర్త వ్యక్తం చేసిన అభిప్రాయాన్ని ఎవరూ కాదనలేరు.



కొవిడ్ 19 మహమ్మారి, లాక్‌డౌన్లు

భాజపా ప్రభుత్వం రెండవ పర్యాయం అధికారాన్ని చేపట్టి ఏడాది కూడా తిరక్కుండానే, కొవిడ్ 19 మహమ్మారి ప్రధాని మోదీ సామర్థ్యానికి సవాలు విసిరింది. అనూహ్యంగా విజృంభించి, ప్రపంచాన్ని చుట్టుముట్టి జనహననానికి కారణమైన కరోనా వైరస్ నుంచి భారత ప్రజలను కాపాడాలన్న దృఢ సంకల్పంతో ప్రధాని మోదీ తీసుకున్న సానుకూల చర్యల కారణంగా, ప్రపంచంలోనే కరోనా నిర్వహణలో ఒక రోల్‌మోడల్‌గా భారత్ నిలిచింది. ముఖ్యంగా, భారత్ వాక్సిన్‌ను తయారు చేయడం, ప్రజలందరికీ టీకాకరణ చేసే బృహత్ కార్యాన్ని చేపట్టడం, పేద, చిన్న దేశాలకు ఉచితంగా దాన్ని సరఫరా చేయడం ద్వారా వసుధైక కుటుంబ భావనను అందరికీ తెలియచేయడం ఇవన్నీ సంచలనాత్మకమైనవే.

కరోనా వైరస్ ఎంత ప్రమాదకరమైందో ప్రజలు గుర్తించే ముందే, ప్రభుత్వం గుర్తించింది. అందుకే, ప్రధాని మోదీ 14గంటల జనతా కర్ఫ్యూను మార్చి 22, 2020న ప్రకటించారు. ప్రజలకు విషయం పూర్తిగా అర్థం కాకపోయినా, చెప్పింది మోదీ కనుక వెంటనే చేశారు. తర్వాత రెండు రోజుల్లోనే దేశవ్యాప్తంగా 21 రోజుల లాక్‌డౌన్‌ను ప్రకటించారు. ఈ సమయంలో ప్రజలకు ఇబ్బంది కలుగ కుండా నిత్యావసర వస్తువుల దుకాణాలు, మందుల దుకాణాలు, పారిశుద్ధ్య కార్మికులు, పోలీసులు, ఆసుపత్రులు, వాటి సిబ్బంది మాత్రమే పని చేసేందుకు అనుమతించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మన్ కీ బాత్‌లో మాట్లాడుతూ, కొవిడ్ 19 మీద సాగుతున్న పోరాటంలో మనం గెలవాలి... గెలుస్తాం, అంటూ చేసిన ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ, మార్చి 30, 2020 సంచికలో 'కొవిడ్ 19 మీద యుద్ధంలో గెలుద్దాం!' అన్న శీర్షికతో వ్యాసాన్ని ప్రచురించింది. నాడు ప్రపంచవ్యాప్తంగా నమోదైన కరోనా వైరస్ పాజిటివ్ గణాంకాలను (మార్చి 30, సాయంత్రం 4.30 గంటలవరకు), అమెరికా, స్పెయిన్, ఇటలీ, ఫ్రాన్స్ దేశాలలో పరిస్థితిని వివరించింది. అమెరికా స్వీయ నియంత్రణను ఏప్రిల్ 30 వరకు పొడిగించడాన్ని, అక్కడ మరణాల సంఖ్య పెరుగుతాయని దేశాధ్యక్షుడు ట్రంప్ స్వయంగా ఒప్పుకున్న విషయాన్ని వెల్లడించింది. అలాగే, మార్చి 30 సాయంత్రం నాటికి భారతదేశం పరిస్థితి, దానికి సంబంధించిన గణాంకాలను పేర్కొన్నది. ఆ సమయానికి ఇంకా వాక్సిన్‌ను కనుగొనకపోవడంతో వివిధ దేశాలలో వాడుతున్న మందులను గురించి, పరిశోధనలు ఏ దశ వరకూ వచ్చాయో వివరించింది. ఇందులోనే ఉపాధిని కోల్పోయిన వారికి, నిరుపేదలకు ఆర్ఎస్ఎస్ చేసిన ఏర్పాట్ల గురించి, సర్ కార్యవాహ డా॥ కృష్ణ గోపాల్ 'ఏకమై ఎదుర్కొందాం! అని ఇచ్చిన పిలుపు గురించీ, టిటిడి, పలు గురుద్వారాలు అందిస్తున్న ఆహార వితరణ గురించి కూడా జాగృతి ప్రచురించింది.

లాక్‌డౌన్‌లో దీపసందేశాలు

కొవిడ్ మహమ్మారి కారణంగా లాక్‌డౌన్లు విధించినప్పటికీ, ఎప్పటికప్పుడు దీనికి సంబంధించిన వార్తలను జాగృతి ప్రచురిస్తూ వచ్చింది.

ఉన్నత విద్య ! పరిపూర్ణ వ్యక్తిత్వం !!

KSHATRIYA

A PLACE OF VALUES

GROUP OF INSTITUTIONS

DAY CUM RESIDENTIAL
NURSERY TO X CLASS
NH-63, CHEPUR - ARMOOR.
Website: www.kshatriyaschool.in
Email:kshatriyaschool19@gmail.com
Cell: 7569333187, 7569335576





NURSERY TO VII CLASS
RECOGNISED BY TS GOVT.
TEACHER'S COLONY, ARMOOR
Cell: 9059323543,9491726644
Email: kshatriyaschool23@gmail.com



COURSES OFFERED:
EAMCET/JEE(Mains)/NEET/CA-CPT
MPC: IPE+JEE+EAMCET
BiPC: IPE+NEET+EAMCET
MEC, CEC: IPE+CA-CPT
NH-63, CHEPUR - ARMOOR. Cell: 9059892289 , 9849028898



COURSES OFFERED:
B.Tech:- CIV/CSE/ECE/EEE/MEC
MBA
Polytechnic:- CIV/CSE/ECE/EEE/MEC
NH-63 CHEPUR - ARMOOR. DIST: Nizamabad.
website: www.kcea.ac.in ,
Email:kcea_engg@yahoo.com
Cell: 9989288829,7780238595,9848030860

EAMCET, ICET,PGECET & POLYCET CODE:
KCEA

Note: Separate Hostel for Boys & Girls



Secretary & Correspondent :
Aljapur Devender
B.A., LL.M.

Vice - Chairman
Aljapur Laxminarayana

Treasurer:
Aljapur Gangadhar

ప్రధాని మోదీ దేశాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు దృశ్య మాధ్యమం ద్వారా సందేశాలు ఇస్తూ ప్రేరణ కల్పించే ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో లాక్‌డౌన్ సమయంలో ఒక రోజు రాత్రి తొమ్మిది గంటలకు తొమ్మిది నిమిషాల పాటు దీపాలు, కొవ్వొత్తులు, టార్చ్‌లు, సెల్‌ఫోన్ లైట్లు వెలిగించవలసిందిగా ప్రధాని చేసిన సూచనను, దాని వెనుక ఉన్న అంతరార్థాన్ని వివరిస్తూ ఏప్రిల్ 6, 2020 సంచికలో 'దీపసందేశం'' పేరుతో ముఖచిత్ర కథనాన్ని ప్రచురించింది.అరాచకాన్ని వెద్దజల్లడమే పనిగా పెట్టుకున్న ఉగ్రవాద సంస్థల ఏజెంట్లని భారతీయులు పరిగణనలోకి తీసుకోరు. మిషనరీలు పడేసే కిరాయితో నడిచే టీవీ ఛానళ్ళ మాటలు భారతీయులకు గడ్డిపోచలతో సమానమని స్పష్టం చేసింది. అంతేనా, ఇందుకు కోటి కోటి రుజువులు... ఐదో తేదీ నిశివేళ దేశమంతటా సామాన్య భారతీయులు వెలిగించిన కోట్లాది దీపాలు... భారతమాతకు జై, జైహింద్ అంటూ వారు చేసిన నినాదాలను ప్రస్తావిస్తూ ముగించింది.

మోదీ ఏడాది పాలనను సమీక్షిస్తూ కొవిడ్ 19 మహమ్మారి సందర్భంగా, దేశ ఆర్థిక ప్రగతికి కలిగిన విఘాతాన్ని జాగృతి వెల్లడించింది. మోదీ రెండవ విడత పాలన ఆరంభమైన రెండు మాసాలలోనే ఆర్థిక మందగమనం కనిపించడం వల్ల భవిష్యత్తులో కష్టాలు తప్పవన్న ఒక అంచనా ఉందంటూ పేర్కొన్నది. ఏమైనా ఇది ఆర్థిక వ్యవస్థకు పరీక్షా సమయం కనుకనే మోదీ తీవ్రమైన విమర్శలు ఎదుర్కొనవలసి వస్తున్నదంటూ వివరించింది.

కొవిడ్ 19 వ్యతిరేక పోరాటంలో మోదీ చేసిన కృషిని ప్రపంచం శ్లాఘిస్తున్న వైనాన్ని వివరించారు. ఇదే సమయంలో సరిహద్దుల వద్ద గందరగోళం సృష్టించి, చైనా లబ్ధి పొందాలని చూస్తున్నదంటూ వ్యాసం ప్రస్తావించింది. ఇరు దేశాల మధ్య 18 రోజుల అష్టదిగ్బంధనం ఏర్పడటాన్ని పేర్కొంటూ, జాతీయ భద్రత కోణం నుంచి చైనాతో భారత్‌కు అనునిత్యం సమస్యగానే ఉంటుందని పేర్కొంది. తాజాగా, వాస్తవాధీన రేఖ దగ్గర ఉద్రిక్తతలు పెరగడంతో లడ్డాక్ తూర్పు ప్రాంతంలో ఇరు దేశాల సేనలు వేలలో మోహరించి ఉన్నాయి.

సిఎఎ ఎన్ఆర్‌సి, వ్యవసాయ చట్టాలు

ప్రధాని మోదీ చేసిన ప్రయత్నాలలో కాస్త వెనక్కిపోయింది ఏదైనా ఉంటే అది పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), ఎన్ఆర్‌సీ. తాము వలస వెళ్లిన లేదా నివాసం ఉంటున్న దేశాలలో (పాకిస్తాన్, బాంగ్లాదేశ్, అఫ్ఘానిస్తాన్) మత వివక్షను ఎదుర్కొంటున్న హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, క్రైస్తవులకు భారత పౌరసత్వం ఇవ్వడానికి ఉద్దేశించిన చట్టమిది. దీనితో ప్రస్తుతం దేశంలో ఉం టున్న ఏ ఒక్కరి పౌరసత్వం రద్దు కాదని వివరించింది. కాగా, దేశంలోని ముస్లిం మతోన్మాదులు, దొంగ సెక్యులరిస్టులు చేయించిన అల్లర్లను విమర్శించింది. షాహిన్‌బాగ్‌లో చట్టవ్యతిరేకంగా కొన్నివేల మంది ముస్లిం మహిళలు రోడ్డు ఆక్రమించడాన్ని ప్రస్తావిస్తూ, తమ హక్కే తప్ప ఇతరుల హక్కులతో తమకు పని లేదన్న వాస్తవాన్ని రాజధాని నడిబొడ్డున నిలబడి నిరూపించారంటూ విమర్శించింది. లాక్‌డౌన్ ప్రకటించిన తర్వాత కానీ షాహిన్‌బాగ్ శిబిరాన్ని తొలగించడం సాధ్యకాలేదన్న వాస్తవాన్ని పట్టి చూపింది.



అయోధ్యలో భవ్య మందిర నిర్మాణం కోసం ప్రధాని మోదీ భూమి పూజను చేయడం గురించి జాగృతి 'జాతి గుండె గుడి' శీర్షికతో ముఖచిత్ర కథనాన్ని ప్రచురించింది. శతాబ్దాల నిరీక్షణ ఫలించిన క్షణమది... దాదాపు 491 సంవత్సరాల నిరీక్షణ అనంతరం ఇప్పుడు రామమందిరానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ భూమి పూజ చేశారని, దేశవిదేశాలలో ఛానళ్ల ద్వారా ఈ భవ్య కార్యక్రమాన్ని కోట్లాదిమంది వీక్షించిన విషయాన్ని వెల్లడించింది.

రామమందిరానికి పునాది

అయోధ్యలో భవ్య మందిర నిర్మాణం కోసం ప్రధాని మోదీ భూమి పూజను చేయడం గురించి జాగృతి 'జాతి గుండె గుడి' శీర్షికతో ముఖచిత్ర కథనాన్ని ప్రచురించింది. శతాబ్దాల నిరీక్షణ ఫలించిన క్షణమది... దాదాపు 491 సంవత్సరాల నిరీక్షణ అనంతరం ఇప్పుడు రామమందిరానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ భూమి పూజ చేశారని, దేశవిదేశాలలో ఛానళ్ల ద్వారా ఈ భవ్య కార్యక్రమాన్ని కోట్లాదిమంది వీక్షించిన విషయాన్ని వెల్లడించింది. అది భారతీ యతకూ, బంగారు భవిష్యత్తుకూ వేసిన పునాది కూడా అంటూ వ్యాఖ్యానించింది. మూడు దశాబ్దాలుగా గుడారంలో ఉండిపోయిన ఆ మర్యాదా పురుషోత్తముడికి ఇంతకాలానికి మందిరం సిద్ధమవుతున్నది. ఇది ఈ జాతి గుండె గుడి. కాబట్టి అది రాముడి భక్తకోటి కల నెరవేరిన రోజంటూ ఉద్వేగపూరితంగా ఈ సందర్భాన్ని స్మరించుకుంది. మొన్న మొన్నటి వరకూ అయోధ్య అంశాన్ని చూపుతూ, బీజేపీని మతతత్వ పార్టీగా వామపక్షులు, ప్రతిపక్షులు ముద్రవేసి, రాజకీయ అస్పృశ్యతను పాటించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ, బీజేపీ మాత్రం తన రామ జన్మభూమి నిర్మాణ హామీని ఉపసంహరించుకోలేదు. 1992లో వివాదాస్పదంగా ఉన్న కట్టడాన్ని కూల్చి వేసినప్పటి నుంచీ 2019లో సుప్రీం కోర్టు తీర్పును ఇచ్చే వరకు ఎన్నడూ బీజేపీ ఈ విషయంలో అస్పష్టతను ప్రదర్శించలేదు. 2019లో సుప్రీం కోర్టు తీర్పును ఇచ్చిన తర్వాత రామ మందిర నిర్మాణం కోసం మోదీ ఒక ట్రస్టును ఏర్పాటు చేస్తున్నట్టుగా 2020 ఫిబ్రవరి 5వ తేదీన పార్లమెంటులో ప్రకటించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, రాముని పేరుతో ఓట్లు దండుకోవడమే పనిగా బీజేపీ పనిగా పెట్టుకుందని కుహనా సెక్యులరిస్టులు, కాంగ్రెస్ చేస్తున్న విష్రచారాలకు అడ్డుకట్ట వేయగలిగారని అభిప్రాయపడింది.

మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి బీజేపీ నూతన రాజకీయ ఒరవడిని సృష్టించింది. తన మూల విలువల నుంచి పక్కకు తొలగకుండా, సమయానికి తగినట్టుగా అందరికీ సమంజసంగా అనిపించే నిర్ణయాలు తీసుకుంటూ అందరినీ, ఒప్పించి మెప్పించి ముందుకు సాగుతున్నది. పార్టీ ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేరుస్తూ, జాతీయంగా, అంతర్జాతీయంగా గొప్ప నాయకుడిగా ప్రధాని మోదీ తాను వ్యక్తిగత కీర్తిని ఆర్జించడం పక్కన పెడితే భారత్ కీర్తి పతాకాన్ని అనూహ్యమైన ఎత్తులలో ఎగురవేశారు. కాలానుగుణంగా మార్పులను స్వీకరిస్తూ, బీజేపీ ఛాందస పార్టీ అనే ముద్రను చెరిపివేసి, నేటి తరంలో జాతీయతా భావాన్ని నింపి, తాము భారతీయుల మైనందుకు గర్వపడేలా చేస్తున్నది. ఈ ఐతిహాసిక ఘట్టాలన్నింటికీ ప్రధాని మోదీ నేతృత్వం వహించడం ఆయన రాజనీతిజ్ఞతకు, నాయకత్వ పటిమకు అద్దం పడుతుందన్నది నిర్వివా దాంశం.మోదీ తన పదవీకాలంలో జాతిని నిర్మించిన తీరు అద్భుతమే. అదెంత దేశీయమో, మట్టి వాసన కలిగినదో సెప్టెంబర్ 19, 2023న జాతికి అంకితమైన కొత్త పార్లమెంట్ భవనంలో ప్రతిబింబించింది.

Kishore
+91 99013 88884
kishore@bhuvirealtech.com

BHUVI
REALTECH

BHUVI
REALTECH

1-92/1/24/A17, Plot No. 17,Matha Bhuvaneswari Layout,
Khanamet, Hitech City Main Road, Madhapur, Telangana - 500 081.

'రాజతరంగిణి' కొత్త అధ్యాయం

- కశ్మీర్ విలీనాన్ని నెహ్రూ ఆలస్యం చేశారు
- శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదానం పట్టని కాంగ్రెస్
- సంపూర్ణ విలీనం కోసం ఆర్.ఎస్.ఎస్., జనసంఘ్, హిందూ సంస్థల పోరాటం

కశ్మీర్ అందించిన చరిత్రకారుడు కల్హణుడు. అక్కడి రాజవంశీకుల చరిత్రలతో ఆయన రాసినదే 'రాజతరంగిణి'. విద్రోహచింతనతో, విజాతీయతతో, మతోన్మాదంతో అంతకు మించి ముస్లిమేతరులపై హింసతో నిండి ఉన్న నేటి కశ్మీర్ పరిణామాలు కూడా ఆ గ్రంథంలో ఒక అధ్యాయమైతే అది తరంగంలా కాకుండా ఒక నెత్తిటి వెల్లువగా మాత్రమే కనిపిస్తుంది. మంచుకొండల కశ్మీరం పరాయి పాలకులతో అగ్నిగుండమైంది. స్వతంత్ర భారత తొలి ప్రభుత్వాలు ఆ అగ్నిగుండం ఆరిపోకుండా చూశాయి. భారత జాతీయ కాంగ్రెస్ దేశ విభజనకు అంగీకరిస్తే, అందుకు కొసరు అన్నట్టు విడిపోయిన పాకిస్తాన్ కశ్మీర్‌ను ఖండిం లచింది. ఆ గాయం ఆరకుండా చూస్తోంది ఐక్యరాజ్యసమితి. ఉగ్రవాదం, పండిత్‌ల ఊచకోత, కుటుంబ పార్టీల మతోన్మాదం, హురియత్ కాన్ఫరెన్స్ తాటాకు చప్పుళ్లు, రాళ్ల రువ్వే కిరాయి మూకల ఆగడాలు వంటివన్నీ రాజ్యాంగంలోని 370,35ఎ అధికరణాల రద్దుతోనే 75 ఏళ్ల తరువాత జమ్ముకశ్మీర్ తెరిపిన పడింది.

చారిత్రక, సాంస్కృతిక, వైజ్ఞానిక నేపథ్యాల ఆధారంగా కశ్మీర్ భరతఖండంలో అవిభాజ్యమని, శిఖరాయమానమైనదని త్రికరణ శుద్ధిగా నమ్మినవి ఆర్ఎస్ఎస్, భారతీయ జనసంఘ్, వీటి అనుబంధ సంస్థలు మాత్రమే. అందుకు అనుగుణంగానే "జాగృతి" 75 ఏళ్లుగా కశ్మీర్ పరిణామాలన్నింటిని జాతీయ భావనతో వ్యాఖ్యానిస్తూ తెలుగువారికి అందించింది. 'శ్యామాప్రసాద్ ముఖర్జీకి కీర్తి తెచ్చే ఎట్టి పనిని నేను చేయబోను' అని ప్రథమ ప్రధాని నెహ్రూ పార్లమెంట్‌లో ప్రకటించారు ('జాగృతి', 5.2.1954). జనసంఘ్ వ్యవస్థాపకుడు డా॥ శ్యామాప్రసాద్ ముఖర్జీ (జూలై 6,1901–జూన్ 23,1953) కశ్మీర్ సంపూర్ణ విలీనాన్ని కోరుతూ కశ్మీర్ ప్రభుత్వ నిర్బంధంలో అనుమానాస్పదంగా కన్ను మూశారు. జనసంఘ్‌కీ, జవాహర్ లాల్‌కీ మధ్య వైరుధ్యం ఇదే. పాలకుడి ప్రథమ కర్తవ్యం దేశ సరిహద్దులను పటిష్టపరచటం. పొరుగు దేశం శత్రువైఖరితో ఉంటే మరింత అప్రమత్తత కావాలి. దురదృష్టవశాత్తు నెహ్రూ ఆ రెండు అంశాలలోనూ విఫలమయ్యారు.



దుగ్గరాజు శ్రీనివాసరావు
సీనియర్ జర్నలిస్ట్

ఏడున్నర దశాబ్దాల సమస్య

'ఆగస్ట్ 15,1947న దేశంలోని 565కిపైగా సంస్థానాలకు కూడా స్వతంత్రం లభించింది. ఒకటి రెండు మినహా మిగిలినవాటిని సామదాన భేద దండోపాయంతో సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారత్‌లో విలీనం చేశారు. కశ్మీర్ రాజు హరిసింగ్ అనిశ్చిత కారణంగా కశ్మీర్ అలాగే ఉండిపోయింది... పాక్ సైన్యాలు శ్రీనగర్‌ను సమీపిస్తుండగా హరిసింగ్ భారత్‌ను శరణు వేడుకున్నాడు. సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేస్తున్నట్టు అక్టోబర్ 26,1947లో ఒప్పందం మీద సంతకం చేశాడు' ('జాగృతి',12.8.2019, సంపాదకీయం, 'ప్రగతి పథాన కశ్మీర్ పరుగులెత్తాలి'). తరువాత ఏర్పడిన తాత్కాలిక పాలనాయంత్రాంగానికి అధిపతిగా షేక్ అబ్దుల్లాను నియమించారు. ఇదీ నెహ్రూ జోక్యంతోనే అంటారు. కశ్మీర్‌ని కూడా భారత్‌లో సంపూర్ణంగా విలీనం చేసుకోవాల్సిన సమయంలో, హరిసింగ్ మీద వ్యక్తిగత కక్షతో, ఉద్యమ నేత షేక్ అబ్దుల్లా మాయ, మత్తులోపడి, కశ్మీరు విలీనాన్ని నెహ్రూ ఆలస్యం చేశారు. హరిసింగ్ అంటే నెహ్రూకు కక్ష. షేక్ అబ్దుల్లా అంటే పాకిస్తాన్ వ్యవస్థాపకుడు జిన్నాకు మంట. ఇదే పెద్ద చారిత్రక వైచిత్రి. మూడింట రెండువంతుల కశ్మీర్ భూభాగం ఆక్రమిత పాకిస్తాన్‌గా మారిన తర్వాత కూడా జాతీయవాద సంస్థల మాటలు పెడచెవిన పెడుతూ జమ్ముకశ్మీర్‌కి ప్రత్యేక హోదా ఇచ్చే ఆర్టికల్ 370ని రాజ్యాంగంలో చొప్పించారు నెహ్రూ.

అట్లీ, ట్రూమన్ సూచన

'భద్రతా సమితి పంపిన కాశ్మీర్ విచారణ సంఘం వారు ఢిల్లీ చేరుకున్నారు..' అన్న సమాచారంతో ఇచ్చిన చిన్నవార్త (12.2.1949/



శీర్షిక, కాశ్మీర్) బహుశా 'జాగృతి' ఇచ్చిన మొదటి వార్త. కానీ కశ్మీర్ పరిష్కారం కోసం అంతర్జాతీయ సంస్థలు వైపు చూడరాదన్నదే మొదటి నుంచి 'జాగృతి' స్థిరాభిప్రాయం. అయినా విదేశీ జోక్యం ఆదిలోనే కనిపిస్తుంది. 'జాగృతి'/ 4.9.1949న వెలువరించిన కథనం చూడండి! శీర్షిక: 'కమిషన్ కొత్త ప్రతిపాదనలకు ఇండియా, పాకిస్థాన్ ఆమోదించాలి: అట్లీ, ట్రూమన్ అభ్యర్థన'. కశ్మీర్ సమస్యను అంతర్జాతీయ సమస్యగా ఆ ఇద్దరు తమ లేఖలలో పేర్కొనడం విశేషం.'ప్రపంచ శాంతి దృష్ట్యా త్వరలో కాశ్మీర్ వివాదాన్ని అంతమొందించండని భారత ప్రధాని నెహ్రూకూ, పాకిస్థాన్ ప్రధాని లియాఖత్ అలీఖాన్‌కూ అమెరికా అధ్యక్షుడు హ్యారీ

ట్రూమన్, బ్రిటన్ ప్రధాని క్లెమెంట్ అట్లీ లేఖలు రాశారు'. అప్పుడే చర్చలలో ప్రతిష్టంభనల సంస్కృతి మొదలయింది. కశ్మీర్ కమిషన్ సంవత్సరం పాటు పరిశీలించి ఇచ్చిన నివేదికను ప్రపంచం ఎదుట పెట్టకపోవడం వల్ల ప్రతిష్టంభన ఏర్పడిందని మన దేశం వాదన. దీనితో భారత్, పాక్, కమిషన్‌ల మధ్య జరగవలసిన చర్చలు రద్దయ్యాయి.

జమ్ము, లఢక్ అభిప్రాయం

కశ్మీర్ సమస్య అంటే లోయ వరకే చూస్తారు. కానీ జమ్ము, లఢక్ ప్రజలు ఏమన్నారు? దీనిని సంఘ్ పత్రికలే పట్టించుకున్నాయి. 'కాశ్మీర్ లోయను గురించి మాత్రమే షేక్ అబ్దుల్లాకు మాట్లాడే అవకాశం ఉంది. లోయ ఇండియన్ యూనియన్‌లో చేరకున్నా, జమ్ము, లఢక్ చేరతాయి' అని జమ్ము పౌరసభ ఆనాడే చెప్పింది' (జమ్మూపై షేక్ అబ్దుల్లా అధికారం నాస్తి, 5.6.1949,పే1). 'లఢక్‌ను భారతదేశంలో విలీనం చేయాలని, ఈ విషయమై తాను భారతదేశంతో రెండు సంవత్సరాల నుంచి సంప్రతింపులు జరుపుతున్నానని' లఢక్ ప్రజా నాయకుడు కైలాస్ బాకూలా తన ఢిల్లీ, కలకత్తా పర్యటనలలో వెల్లడించారు' అంతేకాదు. తమను జమ్ములో లేదా, పంజాబ్‌లో కలపమని కోరారు. లేకుంటే టిబెట్‌లో చేర్చమని అర్థించాడు' (ఈ టిబెట్ భాగాన్ని 1834లో గులాబ్‌సింగ్ ఓడించి కశ్మీర్ సంస్థానంలో కలిపాడు.'జాగృతి'/ 19.3.1950, లఢక్ ప్రజల కోర్కెను గౌరవించాలి).



జమ్మూ-కశ్మీర్ సమస్యను జటిలం చేస్తున్నా వంటూ రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ నెహ్రూను హెచ్చరించింది. నాడు పాకిస్తాన్ మూకల ఆక్రమణ సమయంలో మంచుతో నిండిన శ్రీనగర్ విమానా శ్రయ రన్‌వేని తెరిపించే కీలక కార్యక్రమంలో స్వయంసేవకులు చూపిన త్యాగనిరతి తెలిసి కూడా నెహ్రూ ఆ నంస్థ నమ్మక సొంత విధానం పాటించారు. సమస్యను అంతర్జాతీయం చేస్తూ యుఎన్ఓ ముందు పెట్టారు. '1989 నుంచి లోయలో 47,000 మంది హింసాత్మక ఘటనలలో చనిపోయారని సాక్షాత్తు ఆ రాష్ట్ర అసెంబ్లీయే ప్రకటించింది' ('జాగృతి', 12.8.2019,'కశ్మీర్‌కు మరోజన్మ', ముఖపత్ర కథనం). అంతకు ముందు ఎందరో? లక్షల కోట్లు సరిహద్దుల రక్షణకు పెట్టాల్సివచ్చింది.

షేక్ అబ్దుల్లా కశ్మీర్‌లో ఒకరకంగా, బయట ఒకరకంగా మాట్లాడేవారు. 'జాగృతి', 26.2.1949 ప్రచురించిన వ్యాసం 'కాశ్మీర్ భవితవ్యాన్ని జనవాక్యం ఎలా నిర్ధారించబోతోంది?' (రచన శార్వరీయ) చాలా కీలక విషయాలు వెల్లడించింది. జనవరి1,1949న భద్రతాసమితి తీర్మానం ప్రకారం కాశ్మీర్‌లో యుద్ధవిరమణ జరిగింది. అయినా కాశ్మీర్ భారత్‌లో ఉంటుందా అనేది ప్రశ్నార్థకమే. షేక్ అబ్దుల్లా ఉపన్యాసాలే ఇందుకు కారణం' అని చెప్పిందీ వ్యాసం. కానీ బొంబాయిలో అబ్దుల్లా విలేకరులతో మాట్లాడిన మాటలు వేరుగా ఉన్నాయి.'కాశ్మీర్‌లో ఉన్న మేమంతా ముస్లింల గనుక తప్పకుండా పాకిస్తాన్‌లో చేరతామని అనుకుంటు న్నారు. అది పొరపాటు.' అన్నాడు. అదే సమావేశంలో మళ్లీ, 'ఏ విధంగానైనా మహా రాజాకు కాశ్మీర్‌లో అధికారం ఉన్నట్లయితే ప్రజలు దానిని సహించరు,' అని ఆయనే అన్నాడు. అప్పుడే కశ్మీర్ సంపూర్ణ విలీనీకరణ కోసం జనసంఘ్ ఉద్యమం ఆరంభించింది. ఇది జమ్ము కేంద్రంగా జమ్ము ప్రజాపరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్నా అబ్దుల్లా సహించలేదు. ఆ ఉద్యమానికి ప్రేమ్‌నాథ్ డోగ్రా నాయకుడు. ఆ ఉద్యమం పట్ల అబ్దుల్లా తాత్కాలిక ప్రభుత్వం ఎంత దారుణంగా వ్యవహ రించిందో 'జమ్ముకశ్మీర్ ప్రజాపరిషత్తు సత్యాగ్రహంపై అత్యాచారాలు', 'స్త్రీలపై కాశ్మీర్ ప్రభుత్వం అత్యాచారాలు' ('జాగృతి' 21.8.1949, 7.8.1949 సంచికలు) అనే వార్తలు వెల్లడిస్తాయి. కాశ్మీర్ భారత్‌లో సంపూర్ణంగా విలీనమవ్వాల్సిందే నని ఢిల్లీలో జరిగిన సంప్రదింపులలో గట్టిగా వాదించిన జనసంఘం, జమ్ముకశ్మీర్ ప్రజాపరిషత్‌ల సలహాలను 'మతోన్మాదం'గా చిత్రించారు నెహ్రూ.

శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదానం

'ఒకే దేశానికి రెండు రాజ్యాంగాలు, రెండు జాతీయ చిహ్నాలు, ఇద్దరు ప్రధానులు సాగనివ్వం' అంటూ కశ్మీర్ ప్రభుత్వ నిర్బంధంలో చనిపోవడానికి చాలాముందే జనసంఘ్ నేత డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ అన్న మాటలు ఇవి. 370 అధికరణ రద్దు తరువాత వెలువరించిన ప్రత్యేక సంచికలో 'జాగృతి' ఆ వివరాలు ఇచ్చింది. కశ్మీర్‌లో ఆనాటికి ఉన్న ఆ


హరిసింగ్


డా.కరణ్‌సింగ్


నెహ్రూ

పరిస్థితి వేర్పాటువాదాన్ని పెంచేదే. డాక్టర్ ముఖర్జీ స్వతంత్ర భారత తొలి మంత్రివర్గ సభ్యులు. కశ్మీర్‌తో పాటు అనేక అంశాలలో విభేదించి పదవికి రాజీనామా చేశారు. లియాఖత్-నెహ్రూ ఒప్పందాన్ని వ్యతిరేకించారు. అక్టోబర్ 21,1951న భారతీయ జనసంఘ్‌ను స్థాపించి భారతీయత, జాతీయ సమగ్రత కోసం పాటుపడ్డారు. 370 అధికరణం జాతీయ సమగ్రతకు గొడ్డలిపెట్టు వంటిదని ఆనాడే ఆయన చెప్పారు. జూన్ 26,1952న లోక్‌సభలో ఇదే హెచ్చరించారు. ఇది జనసంఘ్ లేదా ఆర్ఎస్ఎస్ అభిప్రాయం మాత్రమే అనుకుంటే పొరపాటు. 370 అధికరణను డాక్టర్ అంబేద్కర్ కూడా వ్యతిరేకించిన సంగతిని ఈ సంచికలోనే ('జాగృతి' 12.8.2019) తెలియచేశారు. సోషలిస్టు నాయకుడు రామ్‌మనోహర్ లోహియా కూడా ఈ అధికరణం గురించి నెహ్రూను విమర్శించేవారని నేటితరం కాంగ్రెస్ నాయకుడు జనార్దన్ ద్వివేది చెప్పిన సంగతిని కూడా అదే సంచికలో (పే13) ఇచ్చారు.

ఒకప్పుడు తను అధ్యక్షునిగా పనిచేసిన హిందూ మహాసభ, జమ్ము ప్రజాపరిషత్, జనసంఘ్‌లతో కలసి ఆయన 370 అధికరణకు వ్యతిరేకంగా జాతీయ స్థాయి ఉద్యమం నిర్మించారు. ఉద్యమంలో భాగంగా ఆయన కశ్మీర్‌లో ప్రవేశించాలని అనుకున్నారు. మే11,1953న అందుకు ప్రయత్నించిన డాక్టర్ ముఖర్జీని, మరొక ఇద్దరిని లఖన్‌పూర్ దగ్గర అరెస్టు చేశారు. శ్రీనగర్ శివార్లలోనే ఒక కాటేజ్‌లో ఉంచారు. జూన్ 19,20 తేదీలలో ఆయన ఆరోగ్యం పాడైంది. ప్రభుత్వ వైద్యుడు అలీ మహమ్మద్ స్ట్రెప్టో మైసిన్ ఇంజెక్షన్ ఇచ్చాడు. అది ఉపయోగించవద్దని



డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ

డాక్టర్ ముఖర్జీ చెప్పినా వినలేదు. 22న ఆరోగ్యం విషమించింది. 23న కన్నుమూశారు. ఈ మరణం మీద దర్యాప్తు చేయించాలని డాక్టర్ ముఖర్జీ తల్లి జోగమాయాదేవి నెహ్రూకు లేఖ రాశారు. ఆయన ఖాతరు చేయలేదు. తరువాత అది కుట్ర ఫలితమేనని ఆనాడు ఆసుపత్రిలో విధులు నిర్వహించిన నర్సు రాజ్‌దులారీ టికు మాటలతో తెలిసింది. అటల్ బిహారీవాజపేయి కూడా డాక్టర్ ముఖర్జీ అరెస్టు నెహ్రూ కుట్రేనని ఆనాడు నిర్ద్వంద్వంగా చెప్పారు. ఈ ఉద్యమం కోసం ముఖర్జీ ఇచ్చిన పిలుపునకు ఆంధ్రప్రదేశ్ కూడా స్పందించింది. 'జాగృతి'/ 30.9.2019 ఈ వివరాలు అందించింది. 'కశ్మీరం.. కృష్ణాతీరం' శీర్షికతో దుగ్గరాజు శ్రీనివాసరావు ఈ కథనం అందించారు. 'ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ చలేగా' అన్న నినాదంతో త్రివర్ణ ప్రతాకాలతో కశ్మీర్‌లో ప్రవేశించడమే ఈ ఉద్యమం లక్ష్యం. ఆంధ్రప్రాంతం నుంచి 12 మంది రెండు జట్లుగా వెళ్లారు. రెండవ జట్టులోని ఆర్గురు సభ్యులలో సీతా రామయ్య, జమలయ్య (స్వయంసేవకులు) ఉన్నారు. సీతారామయ్య కృష్ణాజిల్లా మైలవరం వాస్తవ్యులు. ఈ జట్టుకు పైడిమళ్ల సుబ్బరామశాస్త్రి నాయకుడు. గుంటూరు నుంచి వీరగంట సూర్యనారాయణ, అప్పట్ల భద్రాద్రి మిగిలిన సభ్యులు. వీరందరిని పఠాన్‌కోట్‌లో అరెస్టు చేసి, ఢిల్లీ తీసుకువెళ్లారు. కోర్టు నెల రోజులు శిక్ష విధించింది. యూపీలోని రాంపూర్ కేంద్ర కారాగారంలో ఉంచారు. అక్కడ ఉండగానే డాక్టర్ ముఖర్జీ మరణవార్త వీరికి తెలిసింది.

కాశ్మీర్ దురాక్రమణ మతపరం కన్నా ఆర్థిక కోణంతోనే పాకిస్తాన్ చేస్తున్నది అని చెప్పే కథనం ('జాగృతి'/ 5.3.1949) 'పాకిస్థాను కాశ్మీరు సమస్యపై ఎందువల్ల ఇంత వ్యామోహాన్ని కలిగి ఉంది?' పాకిస్తాన్‌కు వ్యవసాయం తక్కువ. అక్కడి నదుల మూలాలు కశ్మీర్ లోయలో ఉన్నాయి. అది లేకుంటే పాకిస్తాన్ బతుకు బట్టబయలే. హైడ్రో ఎలక్ట్రిసిటీ పథకాలు కాగితాల మీదే ఉంటాయి. ఈ ఆర్థికాంశాలకే 'ముస్లిం రక్షణ అనే బిరుదు పట్టాను, తగిలించుకుని పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నదని' 1949లోనే చెప్పిన ఈ కథనం అక్షరసత్యమని తర్వాతి ఘటనలు నిరూపించాయి.

షేక్ అబ్దుల్లా అనునరించే విధానాలు "కాశ్మీరీయులను పాకిస్తాన్‌వైపు మొగ్గు చూపేలా వున్నాయని – 'దీని వెనుక నేషనల్ కాన్ఫరెన్స్ కుట్ర వుందన్న హెచ్చరికను 'జాగృతి' 5.6.1949లోనే చేసింది. షేక్ అబ్దుల్లా కుట్రదారుడు అనే విషయం నెహ్రూ అంగీకరించక 1953 వరకు పాముకు పాలుపోసి పెంచిన తీరున పోషించాడు. మెజారిటీ లేనందున ఆగస్ట్ 8, 1953న రాజ్యాంగాధిపతి (డా. కరణ్‌సింగ్) అబ్దుల్లాను డిస్మిస్ చేసి, ఆయన మంత్రివర్గ సభ్యుడు బక్షిని ముఖ్యమంత్రిగా నియమించారు. వెంటనే కశ్మీర్ కుట్ర కేసు బయటపడింది.అబ్దుల్లా మరో 21మందిని అరెస్టు చేశారు. అబ్దుల్లాకు 11 ఏళ్లు శిక్ష విధించారు. కానీ 1960లోనే విడుదలయ్యాడు. ఇది అవాంఛనీయమని జమ్ము ప్రజాపరిషత్ నిరసించింది. మళ్లీ 1965-66 మధ్య కూడా జైలులో ఉంచారు.

జమ్ము-కాశ్మీర్ అంశంమీద ఢిల్లీలో ఎన్ని దఫాలు చర్చలు జరిపినా, ఆ చ ర్చల్లో అంగీకరించిన అంశాలను జమ్ము-కాశ్మీర్‌లో అధికారంలో ఉన్న



దీపావళి: కథల ప్రత్యేక సంచిక 1991

సంపాదకీయంలో చెప్పుకున్నట్టు ఇదొక ప్రత్యేక సంచిక. ఇతర అంశాలకూ చోటు కల్పించినా ఆధునిక రచయితల మంచి కథలదే అగ్రతాంబూలం. పుట్టుమచ్చ (ఇచ్ఛాపురం జగన్నాథరావు), అన్యాయానికి అంతేముందని! (అవసరాల రామకృష్ణారావు), జాగృతి (బలివాడ కాంతారావు), అబద్దాల తేనెపట్టు (కె. రామలక్ష్మి), పెళ్ళిచూపులు (వాసిరెడ్డి సీతాదేవి), షోకేసులో బొమ్మ (హితశ్రీ), కొమరయ్య చచ్చిపోయాడు (ఇల్లిందల సరస్వతీదేవి), ఓటమి (తురగా జానకిరాణి), చిక్కని చుక్క (ఇసుకపల్లి దక్షిణామూర్తి), అసమంజసుడు (డా.లత), చదువు (గంధం యాజ్ఞవల్క్యశర్మ) రష్యాకి జలుబు చేసింది (పురాణం సుబ్రహ్మణ్యశర్మ), సామాజిక స్నేహ (మాలతీచందూర్),తాతతండ్రుల దేశం (మంజుశ్రీ), పేరు మరచిన ఈగ (మధురాంతకం రాజారాం) కథలు ఇందులో ఉన్నాయి. అయోధ్యపై కల్యాణ్‌సింగ్ (యూపీ మాజీ సీఎం) ఇంటర్వ్యూ, ఎంవీ కామత్ వ్యాసం కూడా ఉన్నాయి.

WITH BEST COMPLIMENTS FROM :

VIZAG SEAPORT PRIVATE LIMITED

S-4 GALLARY

PORT AREA

VISAKHAPATNAM - 5300035



షేక్ అబ్దుల్లా అయినా ఆ తర్వాత నియమితుడైన బక్షీగులాలు 'వింత వైఖరినే ప్రదర్శించారు' అంటుంది 'జాగృతి' 23.10.1953 సంచిక కథనం. ఆ హిమాలయ రాష్ట్రంలో 'హిందువులపై జరిగిన దాడులపై విచారణ నిర్వహించని' వైనాన్ని వివరించారు. పైగా వామపక్ష భావజాలమున్న 'ఫ్రెండ్స్ ఆఫ్ న్యూ కాశ్మీర్' సంస్థ షేక్ అబ్దుల్లా కోసం పనిచేస్తున్నది. ఆ సంస్థలో సభ్యురాలు మృదులా నరాభాయ్ షేక్ అబ్దుల్లా గృహ నిర్బంధానికి కల్లనీళ్ల పెట్టుకున్న విషయం కూడా 'జాగృతి'లో నమోదు అయింది.


1962లో చైనా దురాక్రమణ చేసింది. అక్సాయిచిన్‌ని ఆక్రమించింది. అది హఠాత్పరిణామం కాదు. ఆ ముప్పు పొంచి వుందని 'కాశ్మీర్ ఈశాన్య సరిహద్దులో చైనా దాదాపుగా పదిలక్షల సైన్యాన్ని సమీకరించారని' 'జాగృతి' 4.12.1953 సంచికలో హెచ్చరించింది. చైనా విస్తరణ గురించి జాతీయవాద పత్రికలు 9 ఏళ్లముందే చెప్పినా నెహ్రూకు చీమకుట్టినట్లు కూడా అనిపించలేదు.

జమ్ము-కశ్మీర్ విషయంలో పాకిస్తాన్ సాగిస్తున్న విషపూరిత ప్రచారానికి, అది లేవనెత్తుతున్న స్వయం నిర్ణయ హక్కు కాశ్మీరీలది అనే వాదనకు తగు రీతిలో సమాధానం భారతప్రభుత్వం ఇవ్వని వేళ దేశ వ్యాప్తంగా వున్న ఆర్ఎస్ఎస్ పత్రికలు మాత్రమే ప్రతివాదనను అద్భుతంగా చేశాయి. 1964లో మరోసారి స్వయం నిర్ణయహక్కు గురించి పాకిస్తాన్ లేవనెత్తినపుడు 'కాశ్మీర్‌లో ఇప్పటికి మూడుసార్లు ఎన్నికలు జరిగి, ఓటర్లు ప్రజాస్వామ్య భారతలో భాగంగా ఓటువేసిన తర్వాత స్వయం నిర్ణయం అనే ప్రస్తావన కుదరదు' అంటూ అంతర్జాతీయ నిపుణుల



అభిప్రాయాలు, ఉదాహరణలతో కూడిన వ్యాసాలను "జాగృతి" అందించింది. ఆక్రమిత్ కాశ్మీర్‌ని వెనక్కి తీసుకుని, ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే అవకాశం 1965, 1971 యుద్ధ విజయాల తర్వాత భారత్‌కి దక్కింది. కాని నాటి కాంగ్రెస్ నాయకులు ఆ రెండు అవకాశాలను వదిలేశారు. 1965 యుద్ధంలో లాహోర్ వరకు చేరాయి భారత సేనలు. 1971లో పాకిస్తాన్‌ని ఓడించి 90వేల సైనికులను బందీగా పట్టుకున్నాం. అయినా ఆక్రమిత కాశ్మీర్‌ని వదిలితేనే మేము వెనక్కి తగ్గుతాం అనే వాదన చేయలేకపోవటం భారత్ బలహీనత, పైగా కాంగ్రెస్‌పార్టీ 1971లో జరిగిన సిమ్లా ఒప్పందం చాలా ఘనమైనదిగా చెప్పుకోవటంలోని డొల్లతనాన్ని ఎత్తి చూసినది 'జాగృతి'.

10.7.72 సంచిక సంపాదకీయం సిమ్లా ఒప్పందాన్ని 'తప్పుదారిలో మరో తప్పటడుగు'గా వర్ణించింది. 'ఆక్రమిత కాశ్మీర్ గురించి భారత్ నోరు విప్పడానికి వీలు లేని విధంగా రూపొందించిన సిమ్లా ఒప్పందం వెనుక ఇందిర – భుట్టో– అబ్దుల్లాల మధ్య మూజువాణీ అంగీకారాలేమైనా జరిగాయా' అనే వాజపేయి సందేహం ఆ సంపాదకీయంలో



ఊటంకించారు.పాకిస్తాన్ ధోరణి మారుతుందని నాటి ప్రభుత్వం ఎలా భావించిందో అర్థం కావటంలేదు అన్న 'జాగృతి' మాటే నిజమైంది. 1980 చివరి నుండి 1990 మధ్యలో వరకు జరిగిన కాశ్మీరీ పండిట్ల ఊచకోత మూలాలు సిమ్లా ఒప్పందంలోని లోపాలు, వ్యక్తిగత ప్రచారం, రాజకీయ లబ్ధి కోసం ఇందిరాగాంధీ కాశ్మీరీ పండిట్ల ప్రాణాలకు మరణ శాసనమైన ఆ ఒప్పందం మీద సంతకం చేసింది.

లోయలో పరిస్థితులను అదుపులోకి తెచ్చేందుకు జగ్‌మోహన్‌ని గవర్నర్‌గా పంపించారు. అక్కడి పరిస్థితులు అధ్యయనం చేసి, పరిష్కారం దిశగా పావులు, భద్రతా బలగాలు కదులు తున్న దశలో జగ్‌మోహన్‌ని గవర్నర్ పదవి నుండి తప్పించింది వి.పి.సింగ్ ప్రభుత్వం, నాటి హోంమంత్రి ముఫ్తీ మహమ్మద్ సయీద్. ముస్లిం మూకలు సృష్టించిన విధ్వంసం, పండిట్ల మారణ కాండకు మూలం జగమోహన్ అనే కొత్త సిద్ధాంతాన్ని ముఫ్తీ ప్రచారం చేశాడు.

జగ్‌మోహన్ లేఖలో కాంగ్రెస్, కశ్మీర్‌ల నిజరూపం

కశ్మీర్‌కు గవర్నర్‌గా పనిచేసిన జగ్‌మోహన్ (1984–1989) రాజీవ్‌గాంధీకి రాసిన బహిరంగ లేఖ ఆ కల్లోలాన్ని కళ్లకు కడుతుంది. నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్‌ల అక్రమ బంధాన్ని వెల్లడిస్తుంది. ఈ లేఖను 'జాగృతి', 6.5.1991 సంచికలో వెలువరించారు:

భారతదేశం నిజాలను భరించే శక్తి కోల్పో యిందని రాజీవ్‌గాంధీ, అలాంటి వారూ అను కుంటున్నారని ఆరోపిస్తూ ఆయన లేఖ సంధించారు. 'నిజాయితీగా వ్యవహరించేవాడిని మతతత్వవాదిగా ముద్రించారు. కాశ్మీర్ పండితుల సంగతే ఇందుకు సాక్ష్యం' అన్నారాయన. సెప్టెంబర్ 14,1989న హైకోర్టు న్యాయవాది, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు తిలక్‌లాల్ టప్లూ (కశ్మీరీ పండిత్)ను నడిరోడ్డు మీద కాల్చిచంపారు. ఇది జరిగిన కొద్దిరోజులకే నీలకంఠ గంజూ అనే న్యాయమూర్తిని చంపారు. కశ్మీర్‌లో ఈ రీతిన ముప్పు ముంచుకొస్తున్నట్టు 1988 నుంచి హెచ్చరించిన సంగతిని జగ్‌మోహన్ గుర్తు చేశారు. మీరూ, మీ స్నేహితుడు ఫారూక్ అబ్దుల్లా లాంటి వారూ దేశానికి తప్పుడు సమాచారం ఇస్తున్నారని ఆరోపించారు మాజీ గవర్నర్. కశ్మీర్ పరిస్థితిని కేంద్రం ఎంతగా నిర్లక్ష్యం చేసిందో కూడా ఆయన చెప్పారు.

'రూబియా సయీద్ కిడ్నాప్ (డిసెంబర్ 8,1989)కు ముందే 11 నెలల్లో 351 బాంబు

పేలుళ్లు సహా, 1600 హింసాత్మక ఘటనలు జరిగాయి. 91 సాయుధ దాడులు, 114 బాంబు పేలుళ్లు 112 లూటీలు, 73 మూకుమ్మడి హింసా కాండలు జరిగాయి. నవంబర్ 23, 1989న జరిగిన ఎన్నికలప్పుడు పోలింగ్ బూత్‌ల దగ్గర ఓటేసిన వారికి ఇవే కానుకలు అంటూ ఉగ్రవాదులు శవపేటికలు ఉంచారు. వీటిని కూడా తొలగించడానికి ఫారూక్ ప్రభుత్వానికి ధైర్యం చాలలేదు. తీవ్రవాదులు ప్రభుత్వ సర్వీసులలోకి చొచ్చుకు పోతున్నప్పుడు, పత్రికలు వేర్పాటువాద పథకాలను ప్రచురిస్తున్నప్పుడు ఫారూక్ అబ్దుల్లా విదేశీయాత్రలకు వెళ్లారు. 370 అధికరణం గురించి జగ్‌మోహన్ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. అది న్యాయంలేని రాజ్యాన్ని ఇస్తుందనీ, వేర్పాటువాద క్రిములకు అది ఆహారంగా పనిచేస్తుందనీ, ద్విజాతి సిద్ధాంతాన్ని పరిరక్షిస్తూ ఉంటుందనీ అన్నారాయన.

ముస్లిం ఉగ్రవాదానికి చిరునామా

కశ్మీర్ ఉగ్రవాదానిది దాదాపు ఐదు దశాబ్దాల చరిత్ర. గిల్గిత్ ప్రాంతీయుడు అమానుల్లాఖాన్ 1960లోనే మక్బూల్‌భట్‌తో కలసి జమ్ముకశ్మీర్ విమోచన సంస్థను స్థాపించాడు. ఇదే తరువాత అనేక ఘోరాలకు పాల్పడింది. కిడ్నాప్‌లు, హైజాక్‌ల వరకు పోయింది. ఆక్రమిత కశ్మీర్ కేంద్రంగా పనిచేసిన ఈ సంస్థ శ్రీనగర్‌లోని హజ్రత్‌బాల్ మసీదులో ప్రవక్త వెంట్రుక మాయమైపోయిందంటూ వదంతి వచ్చినప్పుడు జరిగిన అల్లర్లకు కారణం. భట్‌కు తరువాత ఉరిశిక్ష పడింది. కానీ తప్పించుకుని పాకిస్థాన్ పారిపోయాడు. (ఎవరీ అమానుల్లా ఖాన్, 'జాగృతి', 7.5.1990). షేక్ అబ్దుల్లా 1976లో జైలు నుంచి వచ్చి ముఖ్యమంత్రి అయినప్పుడు తిరిగి వచ్చాడు (కశ్మీర్ సమస్యకు పునాదులు, ధారావాహిక, మే, జూన్, 1990). 1987 ఎన్నికల తరువాత లోయ తీవ్రవాదులకు అడ్డాగా మారిపోయింది. ఈ ఎన్నికలలో షేక్ అబ్దుల్లా కొడుకు ఫారూక్ కాంగ్రెస్‌తో కలసి పోటీ చేశాడు. కొందరు శాసనసభ్యులే ఉగ్రవాద ముఠాలు కట్టారు. 1989లో జేకేఎల్ఎఫ్ రెచ్చిపోయింది. ఆరు మాసాలలో వందమందికిపైగా అధికారులను, నిఘా విభాగం వారిని చంపింది. కేంద్ర హోంమంత్రి ముఫ్తీ మహమ్మద్ సయీద్ కుమార్తె రూబియాను కిడ్నాప్ చేసి నలుగురు ఉగ్రవాదులను విడిపించారు. దీనితో లోయలో సంబరాలు జరిగాయి ('జాగృతి'/ 28.5.1990, కశ్మీర్ లోయను సైన్యానికి అప్పగించండి!: ఏబీవీపీ నిజనిర్ధారణ కమిటీ). జేకేఎల్ఎఫ్ హిందువులను లోయ నుంచి తరిమేసే కుట్ర ఆరంభించింది. ఐదు లక్షల మంది పండిత్‌లు పారిపోయారు. స్వదేశంలోనే శరణార్థులయ్యారు. శిబిరాలలో బతికారు. కశ్మీర్‌లో ప్రాణాలతో ఉండాలంటే మతం మారాలి. లేకపోతే వెళ్లిపోవాలి, ఆడవాళ్లని ఇక్కడ వదిలేయాలి వంటి నినాదాలు ఇచ్చింది. ఇక్కడి ప్రజల హక్కులు ఖురాన్ ప్రకారమే దక్కుతాయని ప్రకటించింది. ఆఖరికి భారత సైన్యం రంగంలోకి దిగింది. ఆపరేషన్ సర్ప వినాశ్ జరిపింది. జేకేఎల్ఎఫ్‌కి తోడుగా తరువాత లష్కరే తాయిబా, హర్కత్ ఉల్ జిహాద్ ఇ ఇస్లామి, అల్ బదర్, జైష్ ఎ మహమ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలు కశ్మీర్ వచ్చాయి. అల్ బకర్, పీపుల్స్ లీగ్, వాహదత్ ఎ ఇస్లాం, అల్లా టైగర్స్ వంటివి కూడా వచ్చి బాలికల మీద ఆంక్షలు ప్రకటించాయి.



భారత ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ జమ్మూ-కశ్మీర్‌లోని వాస్తవాలను అధ్యయనం చేసేందుకు 2011లో ఆర్ఎస్ఎస్ ఏర్పాటు చేసిందే జమ్మూ-కాశ్మీర్ అధ్యయన కేంద్రం. ఆ రాష్ట్రానికి ప్రత్యక హోదా ఎందుకు అవసరం లేదో వివరిస్తూ, అక్కడి వాస్తవాలను బయట పెడుతూ దేశవ్యాప్తంగా అవగాహన పెంచే కార్యక్రమాన్ని ఆ కేంద్రం చేసింది. దశాబ్దం పాటు ఆ సంస్థ నిర్వహించిన కార్యక్రమాలు, విడుదల చేసిన సాహిత్యం ఆర్టికల్ 370 రద్దు వైపు ప్రజా భిప్రాయాన్ని మళ్లించగలిగాయి. స్వదేశంలో కాందిశీకులుగా మారిన కాశ్మీరీ పండిట్ల ఇక్కట్లపై 'జాగృతి' ఎన్నో కథనాలు అందించింది. వారి కోసం నిధులు సేకరించటంలోనూ 'జాగృతి' పాత్ర ఉంది. కశ్మీరీ హిందువుల దుస్థితి గురించి బయటి ప్రపంచానికి తెలియచెప్పినది 'జాగృతి' వంటి 'సంఘ' ప్రచురణలే. 'కాంగ్రెస్ అనుసరించిన ముస్లిం సంతుష్టీకరణ విధాన పరిణామాలే నేటి కాశ్మీర్ విపత్కార పరిస్థితికి కారణం' అంటూ 'జాగృతి' 19.3.1990 సంచిక ముఖపత్ర కథనం 'కాశ్మీర్‌లో హిందువుల దుస్థితి'ని వివరించింది.

దేశ స్వాతంత్ర సమయంలో ఆర్ఎస్ఎస్


మోదీ


అమిత్‌షా



సీతారామయ్య



జమలయ్య

ఎటువంటి హెచ్చరికలు ప్రభుత్వానికి చేసిందో అవన్ని నిజమయ్యాయి. సమస్యలను జటిలం చెయ్యటం తప్పించి, పరిష్కరించటం చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వాల అంతం కోసం దేశం ఎదురు చూసింది. ఆరు దశాబ్దాల పైచిలుకు వారి ఎదురుచూపులకు 2014 ఎన్నికల ఫలితాల ద్వారా ఫలించాయి. 1950 దశకం నుంచి కశ్మీర్ సమస్యపై ప్రత్యేక దృష్టిపెట్టినది జనసంఘ్, ఆర్ఎస్ఎస్. తరువాత బీజేపీ. బీజేపీ నరేంద్ర మోదీ నాయకత్వంలో రెండవసారి అధికారంలోకి రాగానే తమ పెద్ద ఆశయాన్ని నెరవేర్చేందుకు వేగంగా అడుగులు వేసింది.

అధికరణం 370 రద్దు

ఆగష్ట 5, 2019న కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని కాలగర్భంలో కలపి దేశ మంతా ఒక్కటే, భారతీయు లంతా ఒక్కటేనని నిరూపిం చింది. జాతీయ శక్తులు ఆశించిన ఏకీకరణ యజ్ఞం ఆ విధంగా పూర్తయిందని 'జాగృతి' 12.8.2019 సంచిక వ్యాఖ్యానించింది. 'సంఘ' చేపట్టిన ఏ అంశమైన కదదాకా పోరాడి సాధిస్తుందని రుజువు చేసింది. విముక్త కశ్మీరాన్ని దేశపటంమీద ఆవిష్కరించిన ఆ రోజు లోయలో ఏదేదో జరుగు తుందని ఆశించాయి ముస్లిం సంతుష్టీకరణ విధాన పార్టీలు. ఎటువంటి అలజడులు లేవు. ముష్కరు లను ముందే కటకటాల వెనక్కి పంపారు. శాంతిని కోరుకునే కశ్మీర్ మెజారిటీ ఆనందోత్సా హాలను ప్రదర్శించింది. ఆ ముఖపత్ర కథనం, 'జమ్ముకు మరో జన్మ' ఈ వాక్యాలతో మొదల యింది. 'గొప్ప చారిత్రక పరిణామాలను స్ఫురణకు తెచ్చే తేదీలతో పాటే భారతజాతి స్మరించుకోవడానికి మరో తేదీ కాలపటం మీద అవతరించింది. అదే ఆగస్ట్ 5,2019. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కట్టబెట్టే ఆర్టికల్ 370ను కాల గర్భంలోకి నెట్టేసిన రోజు. దేశపటం రూపు మార్చుకున్న రోజు. పందొమ్మిదో శతాబ్దం నాటి ఇటలీ (1815-1871), జర్మనీ ఏకీకరణ (1848-1871) ఘట్టాలతో పాటు గుర్తుకొచ్చే రోజు. దీర్ఘకాలంగా జాతీయ శక్తులు ఆకాంక్షిస్తున్న స్వతంత్ర భారత ఏకీకరణ యజ్ఞం దాదాపు పూర్తయిందనిపించిన రోజు. 370 ఆర్టికల్ ఇక గతం.' నరేంద్ర మోదీ నాయకత్వంలో, హోంమంత్రి అమిత్‌షా ఇందుకు సంబంధించిన బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి వెంటనే ఆమోదం పొందేలా చేశారు. మరోమారు ప్రత్యేకహోదా గురించి మరే పార్టీ మాట్లాడలేనంత పకడ్బందీగా పరిష్కారం తీసుకువచ్చింది మోదీ ప్రభుత్వం. దేశ విభజన సృష్టించిన ఒక సమస్యకు ఇప్పటికి పరిష్కారం దొరికింది. ఈ ఐక్యతా యజ్ఞంలో ఎందరో 'సంఘ్' కార్యకర్తలు సమిధలయ్యారు. వారి బలిదానానికి అంకితం విముక్త కశ్మీర్ భారతపటం.

కశ్మీర్ సర్వభ్రష్టమైన తరువాత నెహ్రూ కూడా ఈ అధికరణను తొలగించాలని కోరుకున్నారని

జాగృతి అమృతోత్సవాల (75 సం.ల) సందర్భంగా

జాగృతి పాఠకులకు

దీపావళి శుభాకాంక్షలు

సుధాకర్ రెడ్డి

గుంతకల్



అంటారు ప్రముఖ కాలమిస్ట్, తుగ్లక్ పత్రిక సంపాదకుడు ఎస్ గురుమూర్తి. ఆయన రాసిన 'నెహ్రూ అనుకున్నారు, మోదీ చేసి చూపారు' ('జాగృతి'/18.8.2019)లో ఈ ఆసక్తికరమైన విషయం వెల్లడించారు. 'కశ్మీర్‌లో అమలులో ఉన్న, అవసరం లేని ఆర్టికల్ 370 రద్దయింది. కశ్మీర్ మూర్తిగా భారత్‌లో కలసిపోయింది' అని పార్లమెంటులో నెహ్రూ ప్రగల్భాలు పలికాడు. కానీ చేయలేదు. దీనిని ఎలా అర్థం చేసుకోవాలి?

370 అధికరణం రద్దయిన తరువాత కాశ్మీరీలను కలుసుకుని వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు తొమ్మిదిమంది జాతీయవాదుల బృందం నవంబర్ 2019లో వెళ్లాం. ఇతర పార్టీలు వల్లించిన ఆందోళనలు లేనే లేవు. తొమ్మిది రోజుల్లో కాశ్మీర్‌లోని 10 జిల్లాలలో ఎటువంటి అభ్యంతరం, నిరసనలు లేకుండా పర్యటించగలిగాం. మా వాహనాలు నడిపినవారు స్థానిక ముస్లింలు. మాకు ఆతిథ్యం ఇచ్చినవారు ముస్లింలు. వారంతా తెలుగునాడు నుండి తమ మనోగతాలను తెలుసుకునేందుకు వచ్చినందుకు సంతోషించి, ఆదరించారు. జనాభాలో అధిక శాతానికి 370 రద్దు ఒక సమస్యే కాదు. ఆర్టికల్ 35ఏ తొలగింపును మహిళలు స్వాగతించారు.

కశ్మీర్‌ను చూడాలన్నది ఎందరికో కల. స్వతంత్రం వచ్చిన 75 ఏళ్ల తరువాత ఇప్పుడు చాలామంది స్వప్నం సాకారం అవుతున్నట్టు కనిపిస్తున్నది. ఈ జనవరి నుంచి అక్టోబర్ రెండోవారం వరకు కోటీ 62 లక్షల మంది పర్యాటకులు మన భూతలస్వర్గాన్ని సందర్శించారు. ఆర్టికల్ 370ని తొలగించిన తరువాత కనిపిస్తున్న గొప్ప పరిణామం '

మతోన్మాదంతో మనసు నిండిన వారు 2-3 శాతం మించి లేరు. మిగిలిన వారిలో మహారాజు పాలన కోరుకున్నవారే. స్వతంత్ర దేశంగా కశ్మీర్ అనే ఆలోచన కొందరిలో ఉన్నప్ప టికి, మొత్తంమీద పరిస్థితి చక్కబడి తమ పిల్లలకు చదువులు, ఉపాధి, ఉద్యోగాలు కావాలనుకుంటు న్నారు. కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి పాలన వెళ్లటంతో వారికి తేడా తెలుస్తున్నది. స్థానిక 'గుప్కార్ గ్యాంగ్' తమను భావోద్వేగాలతో ఎంతలా దోచుకుని, తమ కుటుంబాల సంపద పెంచుకున్నది అర్థం చేసుకున్నామన్నారు.

'కశ్మీర్‌ను చూడాలన్నది ఎందరికో కల. స్వతంత్రం వచ్చిన 75 ఏళ్ల తరువాత ఇప్పుడు చాలామంది స్వప్నం సాకారం అవుతున్నట్టు కనిపిస్తున్నది. ఈ జనవరి నుంచి అక్టోబర్ రెండోవారం వరకు కోటీ 62 లక్షల మంది పర్యాటకులు మన భూతలస్వర్గాన్ని సందర్శించారు. ఆర్టికల్ 370ని తొలగించిన తరువాత కనిపిస్తున్న గొప్ప పరిణామం ' ('జాగృతి', 14.11.2022). అలా అని ఉగ్రవాదుల దాడులు లేవని చెప్పడం అతిశయోక్తి. అడపాదడపా మాత్రమే జరుగు తున్నాయి. కానీ హిందువులు వీధులలో వచ్చి నిరసన ప్రదర్శనలు చేయగలుగుతున్నారు.

ఇక మిగిలివున్నది పాక్ ఆక్రమిత కశ్మీర్ విమోచన. ప్రజాభిప్రాయాన్ని ఆ దిశగా తీసుకువెళ్లి, పాక్ చెరలోని కశ్మీర్ భూభాగాన్ని, శారదమాత నిలయంలో సమాజానికి ప్రదర్శించే బాధ్యతను నరేంద్రమోదీ ప్రభుత్వం చేపట్టాలని 'సంఘ్' పత్రిక "జాగృతి" కోరిక.

With Best Compliments From :

DEEPAK GENERAL TRADERS

Ganesh Market
VIJAYAWADA - 520 001
(Off) 2421060 (Res) 2433887


With Best Compliments From :

ESVEE CONSTRUCTIONS

(Engineers, Contractors & Builders)
Partners : Y. Venkatachalam & Y. Ramakrishna
New 12, (Old 33/1), Mahalakshmi Street, T. Nagar, **CHENNAI** - 600 017
Tele-Fax : 24344445 (O) | 28344690 (R), 24333623 (R) | E-Mail : esveecon@gmail.com

మంత్ర ప్రశ్నం

యం. సూర్యప్రసాదరావు



"అయ్యగారూ... నమస్కారం!" శివాలయంలో శివపురాణం చదువుతున్న నేను తల ఎత్తి చూశాను! ఎదురుగా ఆలయ ప్రధాన ధర్మకర్త బుచ్చయ్యగారు కనిపించారు.

"కూర్చోండి! ఏ పనిమీద వచ్చారో చెప్పండి!" నేను కూర్చున్న చాపనే చూపాను.

అప్పుడు తనతోబాటు తీసుకువచ్చిన పదేళ్ల కుర్రవాడిని చూపించారు.

"ఈ పిల్లవాడు పౌరోహిత్యం నేర్చుకోవాలను కుంటున్నాడు! అందుకని తీసుకువచ్చాను" క్షణం విరామమిచ్చి అన్నారు.

"వీడో అనాథ! తల్లీదండ్రీ, కులంగోత్రం తెలియనివాడు. అక్కడక్కడా బిచ్చమెత్తుకుంటుంటే వీడి స్పష్టమైన గొంతు విని, వాచకం విని, ఏం చేస్తావని అడిగాను. పౌరోహిత్యం నేర్చుకోవాలని ఉందని అన్నాడు. మీకేమీ అభ్యంతరం లేదుగా! అభ్యంతరముంటే తీసుకువెళ్లిపోతాను" సందేహంగా అన్నారు.

"అభ్యంతరమేమీ లేదండి! వీడికి ఉపనయనం చేసి స్మార్త విద్యాభ్యాసం మొదలు పెడతాను.!" అని చేయబోయే కార్యాచరణ వివరించాను.

అది విని ధర్మకర్తగారు నన్ను మరపురాని జ్ఞాపకాలలోకి తీసుకు వెళ్లారు.

"మీకు జ్ఞాపకముందో లేదో.... సరిగ్గా పాతిక సంవత్సరాల క్రితం ఇలాగే ఒక బాలుడిని మీకు అప్పగించాను. మంచి మార్కులతో, మంచి చదువులతో ఇప్పటికి గొప్పవాడై ఉండాలి! చాలా సంవత్సరాలైంది అతన్ని చూసి!" ఇప్పుడెలా ఉన్నాడో... ఎక్కడ ఉన్నాడో.... ఏమి చేస్తున్నాడో వివరాలేమైనా తెలిశాయా!" అని అడిగారు.

నా ముఖంలోకి దీక్షగా ప్రశ్నార్థకంగా చూస్తున్న బుచ్చయ్యగారికి వెంటనే సమాధానం చెప్పాను.

"అవును బుచ్చయ్యగారూ! వాడి పేరు రాజా! మన స్కూల్లో టెంత్ క్లాస్లో స్కూల్ ఫస్ట్గా వచ్చాడు. పట్టణంలో ఇంటర్ చదువుతూ అప్పుడప్పుడూ వచ్చేవాడు. తరువాత కనిపించలేదు!" జ్ఞాపకాల పుటలను తిరగవేయడం ప్రారంభించాను. బుచ్చయ్యగారే నాకూ, వాడికీ జీవితం ప్రసాదించారు. ఎక్కడో ఓ మారుమూల కుగ్రామంలో ఉపాదానం చేసుకుంటూ జీవనోపాధి ఇవ్వని ఓ శివాలయంలో అర్చకత్వం చేసుకుంటూ ఓ ఇంటిముందు 'భవతీ భిక్షాం దేహి' అని నిలబడి యాయవారం చేసుకుంటున్నాను. తిథి, వార, నక్షత్ర, వర్జ్యం, దుర్ముహూర్త, రాహుకాల, యమగండాల గురించి ఆశువుగా వివరించడం చూసి, నన్నాదరించి బుచ్చయ్య గారే వారి ఊరి శివాలయానికి రప్పించారు.

"అయ్యగారూ! ఇది ఐదెకరాల స్థలంలో నిర్మించబడిన అతిపురాతన శివాలయం! ఈ గుడికి వ్యవసాయ ఫలసాయం ఉంది. అతీగతీ పట్టించుకునే వారు, నిత్య ధూపదీపనైవేద్యాలు పెట్టేవారు లేక శిథిలావస్థకు చేరుకుంది. దీనిపై సంపూర్ణ అధికారాలు మీకు తప్పగిస్తాను. కావలసిన సదుపాయాలన్నీ సమకూరుస్తాను. ఈ గుడికి ఉన్నత స్థితి కల్పించండి! మాలో భక్తిభావం పెంపొందించండి. సంప్రదాయ సంస్కారాల విలువలు తెలియజెప్పండి! ఆధ్యాత్మిక ఆలోచనలు కలిగించండని!" బుచ్చయ్యగారు గుడితాళం చెవులు, ఒక వనిమనిషిని, ఒక తోటమాలిని నాకు అప్పగించారు.

చప్పున నా జాతకచక్రం జ్ఞప్తికి వచ్చింది. అప్పుడే కేతు మహర్దశ ప్రారంభమైంది.

భక్తిభావంతో, అర్చనతో నా జీవనోపాధికి భుక్తి లభిస్తుందని అర్థమైంది. అదే పరమార్థంగా భావించితే జీవన్ముక్తి లభిస్తుందని గ్రహించాను. దేవాలయ ప్రాంగణంలోనే ఔట్ హౌస్లో నివాసమేర్పరచుకొని, పరిసరాలను, దేవాలయాన్ని పూజాదికాలకు సిద్ధం చేయడానికి వారం రోజులు పట్టింది.

ఓ శుభముహూర్తాన ధర్మకర్తల మండలి

సమక్షంలో భ్రమరాంబసమేత మల్లిఖార్జునస్వామి వారి నిత్య అర్చన ప్రారంభించాను. విఘ్నేశ్వర పూజతో నిర్విఘ్నంగా పునరుద్ధరణ ప్రారంభమైంది. అప్పటికి నా వయస్సు నలభై ఏళ్లు. మా ఆవిడకు ముప్పై ఏడేళ్లు!


మాకు సంతానం కలుగలేదు. ఇద్దరం శివార్పణతోనే కడతేరాలనుకున్నాము.

ఓ రోజు పూజాదికాలు పూర్తైన సమయంలో బుచ్చయ్యగారు పదేళ్ల పిల్లవాడిని వెంట బెట్టుకు వచ్చారు.

"అయ్యగారూ! ఈ మధ్యనే వీడి అమ్మ చనిపోయింది. తండ్రి ఇల్లు వదిలిపెట్టి ఎటో వెళ్లిపోయాడు. వీడి అన్న కూలిపని కోసం పట్నం వెళ్లిపోయాడు. వీడికి చదువుకోవాలని ఉంది. మంచి మార్కులు వస్తాయి. అన్నం లేకపోయినా చదువు ఉంటే చాలు! వీడిని గుడిలో ఉండనివ్వండి! మీరు పెట్టే ప్రసాదం తిని చదువుకుంటాడు. మీకు చేదోడువాదోడుగా ఉంటాడు. ఆలయ నిర్వహణలో సహాయ సహకారాలు అందిస్తాడు!" బుచ్చయ్యగారు వివరించారు.

ట్రంక్ పెట్టెతో వచ్చినవాడు గుడిలో ఓ మూల సర్దుకున్నాడు.

మాతోబాటే తెల్లవారు జామునే నిద్రలేచేవాడు. తోటమాలికి సాయ పడేవాడు. బావి దగ్గర తలారాస్నానం చేసి బట్టలు ఉతుక్కునేవాడు. తడి బట్టలతోనే ప్రదక్షిణలు చేసేవాడు. దీపారాధన మొదలు పెట్టి పూజాదికాలు ఆరంభించే సరికి ప్రథమ భక్తుడిగా పరమేశ్వరుని కొలిచేవాడు.



సంకల్పం చెప్పడం రెండు మూడు రోజుల నుండి దీక్షగా వింటున్నాడేమో... నాతోబాటు... అంటూ స్వరం కలిపేవాడు. స్పష్టమైన ఉచ్చారణతో, చక్కని గాత్రంతో వాడు చదువుకుంటే మంత్రాలు కూడా మనోహరంగా శ్రవణానందకరంగా వినిపించేవి!

వాడు ఏకసంథాగ్రాహియని గ్రహించగలిగాను. ఒక్కసారి జాగ్రత్తగా వింటే ఏ మంత్రమైనా

వాకాటి పాండురంగరావు స్మారక దీపావళి కథల పోటీకి ఎంపికైనది

జ్ఞాపకముంచుకోగలిగే ధారణాశక్తి వాడికి ఉంది! ఉదయం పూట ప్రసాదం, మధ్యాహ్నం స్కూల్లో భోజనం, రాత్రిపూట ప్రసాదాలతో కడుపు నింపుకునే వాడు. రాత్రి పదివరకూ చదువుకునేవాడు.

ఓరోజు "నాకు మంత్రాలు నేర్పండి! మీలాగా పరమేశ్వరుని సేవ చేసుకుంటాను!" అని ఆశగా అడిగాడు. వాడికి ఉపనయనం చేసి మంత్రోపదేశం చేశాను.

అది మొదలు వాడు నాతోపాటు అనేక మంత్రాలు చదవడం ప్రారంభించాడు. నమక చమకాలు నేర్చుకున్నాడు. అభిషేక నిర్వహణలో మెలకువలు తెలుసు కున్నాడు. వాడి భక్తిభావాల చొరవ వలన అష్టాదశ శక్తిపీఠ వివరాలు, ద్వాదశ జ్యోతిర్లింగ శ్లోకములు గుడి గోడలనలంకరించాయి.

శివస్తోత్ర, దుర్గా స్తోత్రములు భక్తుల కందుబాటులోకి వచ్చి, భక్తుల చేత పారాయణం ప్రారంభింపచేశాయి. వాడు వచ్చిన తరువాతే దేవాలయ ప్రాంగణంలో నవగ్రహ విగ్రహాలు ప్రతిష్ఠింపబడ్డాయి.

నవగ్రహ స్తోత్రాలు దర్శనమిచ్చాయి. దేవాలయానికో మైక్‌సెట్టు రావడంతో శివస్తోత్రాలకు, సంబంధించిన కీర్తనలు, పాటలు.. అలా భక్తి భావనాతరంగాలను సుదూర ప్రాంతాలకు వీనులవిందుగా ప్రసారం చేయసాగాయి. ఫలితంగా భక్తులు విపరీతంగా ఆకర్షితులయ్యారు. హుండీ ఆదాయం, విరాళాల వెల్లువ పెరిగింది. ఆదివారం, సెలవురోజుల్లో వాడికి మధ్యాహ్న భోజనం దొరికేది కాదు! ప్రసాదాలతోనే వాడు కడుపు నింపుకునేవాడు.

"వాడూ మన బిడ్డలాంటి వాడు కదండీ! అన్ని విషయాలలోనూ మీకు వాడు చేదోడువాదోడుగా ఉంటున్నాడు గదా! వాడికి ఇంత అన్నప్రసాదం పెడితే బాగుంటుందని నాకనిపిస్తుందండీ!" శ్రీమతి ఆవేదన వ్యక్తం చేసింది.

నేను వాడి కోసం అడుగుదామనుకున్న వరాన్ని ఆమే వాడికి స్వయంగా ఇస్తానంటే... నేనెందుకు కాదంటాను! అప్పటి నుండీ వాడికి భోజనం

పెట్టేవాళ్లం! మాతోబాటు వాడు కూడా గుప్పెడు మెతుకులు తింటున్నాడు. వాడి ధారణాశక్తి వలన, ఏకాగ్రత వలన, కఠోర దీక్ష వలన పదవ తరగతిలో స్కూల్ ఫస్ట్ ర్యాంక్ సాధించాడు.

ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న పట్టణంలో ఓ గవర్నమెంటు జూనియర్ కాలేజీలో, సునాయసంగా అడ్మిషన్ సాధించగలిగాడు. తల్లిదండ్రుల సామాజిక స్థితి కారణంగా రిజర్వేషన్ సౌకర్యం లభ్యమై ఓ సాంఘిక సంక్షేమ హాస్టల్లో వసతి, భోజన సదుపాయాలు అందుకోగలిగాడు. దీంతో కడుపునిండా తినగలిగే అవకాశం చేజిక్కించుకున్నాడు.

నిర్విఘ్నంగా చదువు కొనసాగించాడు. పట్టణం నుండి వారానికో పదిహేను రోజులకోసారి దేవాలయ దర్శనం చేసుకునేవాడు. ప్రసాదం తిని ఓ రాత్రి హాయిగా నిద్ర చేసేవాడు. ఆ సమయంలోనే అనేక ఆధ్యాత్మిక, సంస్కృతీ సంప్రదాయాలకు సంబంధించిన పుస్తకాలు తెచ్చేవాడు.

"దేవాలయ దర్శనంలో నిక్షిప్తమైన అర్థాలను, అర్చన పూజాదికాలలోని అంతర్గత పరమార్థాలను నేను తెలుసుకుని భక్తులకు తెలిపే అపూర్వ అవకాశాల నెన్నింటినో అందించేవాడు! ఆత్మప్రదక్షిణ వలన, గర్భగుడిలో శక్తికి కేంద్రమైన దైవంచుట్టూ ప్రదక్షిణలు చేయడం వలన గతిశక్తి కలుగుతుందని, శరీరము, ఆత్మ చైతన్యవంతమౌతాయని" గ్రహించగలిగాను.

దైవం ముందు దీపారాధన చేయడం వలన అజ్ఞాన అంధకారం నుండి విముక్తి లభించి జ్ఞానజ్యోతి వెలుగుతుందని తెల్సుకున్నాను. మూడు వత్తులతో చేసే దీపారాధన మూడు లోకాలలోని చీకట్లను పారద్రోలుతుందని, ప్రతి దినము చేయవలసిన నిత్యాగ్నిహోత్ర ఆరాధనకు దీపారాధన ప్రత్యామ్నాయమని" పదిమందికి చెప్పగలిగాను.

కర్పూరానికి అలనటను దూరం చేసే తత్త్వముంది. దైవం చుట్టూ కర్పూరం వెలిగించి హారతి రూపంలో వర్తులాకారంలో త్రిప్పడం వలన వృత్తాకారములో విడుదలైన శక్తి నాలుగు దిశలకూ కాంతి తరంగాల రూపంలో విస్తరిస్తుంది. అరచేతులతో మనం హారతి తీసుకోవడం వలన శక్తి తరంగాలు శరీరంలోకి ప్రవేశించి చైతన్యపరుస్తాయని గ్రహించగలిగాను.

ధ్యాన కేంద్రానికి "పిరమిడ్" రూపాంతరంగా భావిస్తారు. పిరమిడ్ ఆకారము లోనున్న శఠకోపం తలపై ఉంచడం వలన ఆత్మజ్ఞానానికి ప్రతీకమైన సహస్రార చక్రం చైతన్యవంతమౌతుంది. మానసిక ప్రశాంతత కలుగుతుందని శారీరక శాంతి



'భక్తితో కూడిన ఆహారం' ప్రసాదమౌతుంది! భక్తితో గూడిన జలం తీర్థం అవుతుంది. భక్తితోగూడిన ఆకలి 'ఉపవాస'మౌతుంది. భక్తి ఉంటే సంగీతం కీర్తన అవుతుంది. భక్తి ఉంటే ప్రయాణం తీర్థయాత్ర అవుతుంది! భక్తి ఉంటే పని 'కర్మ' అవుతుంది. భక్తి ఉంటే ఇల్లు దేవాలయం అవుతుంది. భక్తి ఉంటే మనిషి భక్తుడిగా పిలవబడతాడు!"

సిద్ధిస్తుందని గ్రహించాను.

వాడు అందించిన అమూల్య సాహిత్య పఠనం వలన దైవత్వానికి మానవత్వానికి అవినాభావ సంబంధముందని గ్రహించి త్రికరణ శుద్ధిగా ప్రచారం చేయగలిగాను.

'భక్తితో కూడిన ఆహారం' ప్రసాదమౌతుంది! భక్తితో గూడిన జలం తీర్థం అవుతుంది. భక్తితో గూడిన ఆకలి 'ఉపవాస'మౌతుంది. భక్తి ఉంటే సంగీతం కీర్తన అవుతుంది. భక్తి ఉంటే ప్రయాణం తీర్థయాత్ర అవుతుంది! భక్తి ఉంటే పని 'కర్మ' అవుతుంది. భక్తి ఉంటే ఇల్లు దేవాలయం అవుతుంది. భక్తి ఉంటే మనిషి భక్తుడిగా పిలవబడతాడు!"

డిగ్రీ ఫస్ట్ ఇయర్ సమ్మర్ హాలిడేస్‌కు వచ్చినవాడు మళ్లీ కనిపించలేదు. వాడి వివరాలు తెలియలేదు. ఎక్కడో గొప్పవాడై, గొప్ప చదువు చదివి, గొప్ప పదవినలంకరించి ఉంటాడని నా ప్రగాఢ నమ్మకం. తప్పక ఎప్పుడో ఒకప్పుడు శివాలయానికి వస్తాడనే అద్భుతమైన ఊహతో వాడి వివరాల గురించి తర్కించ దలచలేదు.

నాకు అరవై ఐదు సంవత్సరాలు వచ్చేశాయి. భగవంతుని సేవలో పాతికేళ్లు పాతికరోజుల్లా గడిచిపోయాయి. బుచ్చయ్యగారు జ్ఞాపకం చేయడంతో రాజా మళ్లీ జ్ఞాపకమొచ్చాడు. ఎక్కడ ఉన్నాడో? ఎలా ఉన్నాడో? ఏం చేస్తున్నాడో?

మూడు రోజుల తరువాత ఓ సాయంత్రం ఐదు గంటల సమయంలో దేవాలయం ముందు మూడు కారులాగాయి. అందులో నుండి బుచ్చయ్య గారు, హైస్కూలు హెడ్మాస్టరు, కొందరు టీచర్లు, గ్రామ ముఖ్యులు, స్ఫురద్రూపం గల నడివయస్సున్న భార్యాభర్తలు, ఇద్దరు కుమారులతో గుడిమెట్లు ఎక్కి వచ్చారు.

శివానందలహరి చదువుకుంటున్న నేను తల ఎత్తి చూశాను.

"నమస్కారం... అయ్యగారూ!" బుచ్చయ్యగారు అభివాదం చేశారు.

"శివార్పణం!" యధాలాపంగా అనేశాను.

"వీరు...మన యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్! సతీ సమేతంగా శివార్చన చేయించుకుందామని వచ్చారు!" వచ్చిన వారిని పరిచయం చేశారు.

తెల్లని లాల్చీ పైజమాలో, చామనఛాయలో, చురుకైన చూపులతో విశాలమైన ఫాలభాగంతో విజ్ఞాన ఖనిలా కనిపిస్తున్నాడు. భార్య కంచిపట్టు చీరలో ఆహ్లాదంగా కనిపించింది.

కుమారులిద్దరూ రూపంలో వస్త్రధారణలో వారి జీవనశైలి ప్రతిబింబిస్తున్నారు.

"అయ్యగారూ! నమస్కారం! నా పేరు రాజేంద్రప్రసాద్! ఈమె నా శ్రీమతి, వీరు ఇద్దరూ మా కుమారులు!" వైస్‌ఛాన్సలర్ గారు తమ కుటుంబ సభ్యులను పరిచయం చేశారు.


ఆకుపచ్చ చీరలో ఆమె వనదేవతలా ఉంది. కుమారులు పులుగడిగిన ముత్యాల్లా ఉన్నారు. వారు తెచ్చిన పూజాసామాగ్రి అందుకొని అభిషేకం, అర్చన ప్రారంభించాను.

"ఇంటిపేరు... గోత్రనామాదులు చెప్పండి బాబూ!" వారి వంశగోత్రాదుల వివరాలడిగాను.

ఆయన చెబుతుంటే బాగా పరిచయమున్న గోత్రనామాదులనిపించాయి. ఆ కంఠస్వరం కూడా సుపరిచితమైన గొంతులా ఉంది. అష్టోత్తర శతనామావళి చెబుతుంటే ఆయన స్వరం నన్ను అనుసరించడం గమనించాను.

అంత స్పష్టంగా, తప్పులు లేకుండా చదవడం అసాధ్యం! అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తున్న అతని మొహం చిన్నతనంలో తన దగ్గరే పెరిగిన అనుభూతి బలపడుతోంది. అతని మంత్రపుష్ప పఠనం అందరినీ ఆశ్చర్యచకితులను చేస్తుంది.

అతడు కనులు మూసుకొనే ఏకాగ్రతగా ధ్యానంలో ఉన్నట్లున్నాడు. పూజ పూర్తయింది. ఇక


कोल इण्डिया
Coal India
बीसीसीएल
BCCL
Bharat Coking Coal Limited
आज़ादी का अमृत महोत्सव
Empowering India
Nurturing Nature
Enabling Life
The Largest Coking Coal Producer of the Nation
G20
भारत 2023 INDIA
वसुधैव कुटुम्बकम्
ONE EARTH • ONE FAMILY • ONE FUTURE
Bharat Coking Coal Limited
A Miniratna Company
(A Subsidiary of Coal India Limited)
Follow /BCCLOFFICIAL
Koyla Bhawan, Koyla Nagar, Dhanbad, Jharkhand-826005, www.bcclweb.in

మంత్రపుష్ప పఠనం మిగిలి ఉంది. అందరి చేతుల్లో పుష్పములు ఉంచాను. మంత్ర పఠనం ప్రారంభించాను.

"రాజాధిరాజాయ ప్రసహ్యసాహినే..."

నా కంటే హెచ్చు స్వరంతో, శృతి లయబద్ధంగా కోయిల గానంలా మంత్ర పుష్ప పఠనం ఆయన నోట వింటుంటే... నా కళ్లను నేనే నమ్మలేక పోయాను...

సందేహం లేదు! వాడు.. రాజానే!... నా రాజానే! నిర్ధారణ జరిగిపోయింది.

ఆత్మనివేదన పూర్తయిన వెంటనే వాడు కళ్లు తెరిచాడు. నన్ను చూశాడు.

"ఒరేయ్! రాజా... నా రాజా!.. నువ్వేనా... నువ్వేనా నా రాజా!" ఆనందం పట్టలేక గట్టిగా అరిచి గర్భగుడిలోంచి హారతి పళ్లెంతో వెలుపలికి వచ్చాను.

"అవును నేనే... అయ్యగారూ! నేనే... నేనే మీ రాజాను! ఐదు సంవత్సరాలు మీ ప్రసాదంతోనే కడుపు నింపుకున్నవాడిని... ఈ శివాలయంలోనే జీవితం సాగించిన వాడిని.. ఈ ఆలయం అణువు అణువునా.. అంతర్భాగమైన వాడిని!... నేనే అయ్యగారూ నేనే... ఆ రాజాను!... మీ రాజాను!" దగ్గరగా వచ్చేశాడు.

అంత పెద్ద మనిషి పాదాభివందనం చేయబోయాడు.

"శివార్పణమస్తు!" అంటూ భుజాలు పట్టి పైకి లేపి గుండెలకు హత్తుకున్నాను.

"అయ్యగారూ! అయ్యగారూ!" చిన్న పిల్లవాడిలా నన్ను ఆబగా అల్లుకుపోయాడు.

"రాజా! రాజా! ఎన్నాళ్లకు చూడగలిగాను! ఎంత గొప్పవాడివైనావురా!" ఆనందబాష్పాలతో వాడి లాల్చీ తడిచిపోతే వాడి కన్నీళ్లతో నా ఉత్తరీయం తడిసిపోయింది. 'పుత్రాధిచ్ఛేత్ పరాజయం' పుత్ర పరిష్వంగంలో నేను, పితృగాఢ పరిష్వంగంలో వాడుండిపోయాం! సమయం చూసుకోలేదు.

ముందుగా నేనే తేరుకున్నాను.

"వీడే... బుచ్చయ్యగారూ! రాజా! సరిగ్గా పాతికేళ్ల క్రితం మీరు నాకు అప్పగించిన అనాథ బాలుడు రాజా.. వీడే! చూడండి! ఎంత గొప్పవాడైనాడో? చూడండి! వీడేనండీ. నేడు... మన యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్!" గర్వంగా అందరికీ పరిచయం చేశాను.

"రాజానా! మన రాజానా!.. మన రాజాయేనా ఈ వైస్ ఛాన్సలర్!" బుచ్చయ్య గారు ఆనందంగా కళ్లు తుడుచుకున్నారు?

''అవునండి! నేనే. మీ రాజాను! మీరే అయ్యగారికి నన్ను అప్పగించారు. పాతిక సంవత్సరాల క్రితం ఈ శివాలయాన్ని నివాసం చేయించారు. డిగ్రీ మొదటి సంవత్సరం చివరి వరకూ ఇక్కడికి వచ్చేవాడిని! తరువాత వీలు వడలేదు'' క్షణం విరామమిచ్చి వివరణ కొనసాగించాడు.

"పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవడంతో కుదిరేది కాదు. ఎమ్.ఏ.లో గోల్డ్ మెడల్ సంపాదించాను. పి.హెచ్.డీలో మరో బంగారు వతకం అందుకున్నాను. అతి చిన్నవయస్సులో వైస్ ఛాన్సలర్ పదవి అందుకునే అదృష్టాన్ని దక్కించుకున్నాను. దానికి కారణం అయ్యగారు ప్రసాదించిన మంత్రపఠనం, ధారణశక్తి, జ్ఞాపకశక్తి... నన్ను ఇంతవాడిని చేశాయి! అంతా మీ చలువే! మీరు పెట్టిన భిక్ష!'' చిన్న పిల్లవాడిలా కళ్లు తుడుచుకున్నాడు.

భార్యాపిల్లలూ నాకు నమస్కరిస్తుంటే... 'ఇష్టకామ్యార్థ ఫలసిద్ధిరస్తు' దీవించాను.

రాజా దేవాలయమంతా అందరినీ త్రిప్పి చూపించాడు. ఎక్కడ తినేదీ... ఎక్కడ పడుకునేది... ఎక్కడ చదువుకునేదీ... ఎక్కడెక్కడ ఏ ఏ పనులు చేసేవాడో అణువణువునూ చూపించాడు. ఆనందం అంబరమైంది. అనురాగం అర్ణవమైంది. సంతోషం నా అణువణువునూ ఆవహించి లేని ఓపిక తెచ్చిపెట్టింది.

అంతా సంధ్యా సమయం దీపారాధన చేసేంత వరకూ ఉన్నారు. హారతి పళ్లెంలో రాజా పదివేల రూపాయల దక్షిణ వేసి నమస్కరించాడు.

"అయ్యగారూ! ఇది హుండీలో వేయకండి! నాలాంటి ఎందరో అభాగ్యుల కడుపు నింపే ప్రసాదానికి వినియోగించండి! అధిక పోషకాహార విలువలు ఉన్న గుప్పెడు ప్రసాదం అనాథ ఆకలి తప్పకుండా తీరుస్తుంది. సంవత్సరానికోసారి నేను కూడా ఈ ప్రసాదం ఆరగిస్తాను. విరాళమిస్తాను!" గద్గద స్వరంతో అన్నాడు. రెండు నిమిషాలాగి మరో పదివేల రూపాయలు హెడ్మాస్టర్ గారికందించాడు.

"హెడ్‌మాస్టర్ గారూ! మన హైస్కూల్‌కు కూడా పదివేల రూపాయల విరాళం ఇస్తున్నాను. నాలో విజ్ఞానకాంతులు నింపి మరో జన్మ ప్రసాదించిన బడిలో ఎందరో అభాగ్యులు తమ ఉజ్జ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి! ప్రతీ ఏటా నా రెండు దేవాలయాలకు పదివేల రూపాయలు ఉడతా భక్తి సహాయమిస్తాను. గుడి అనే ఈ ఆలయం ఒకటి... బడి అనే ఆ ఆలయం రెండవది!" అని వినయంగా అన్నాడు.

రాజా నిర్ణయానికి అందరూ హర్షధ్వానాలు చేశారు.

"నా ఒక్క కోర్కె తీర్చరా... రాజా!" ఆర్తిగా అన్న నావైపు చూసి "ఆజ్ఞాపించండి అయ్యగారూ!" అని అన్నాడు. "ఒక్కసారి మంత్రపుష్పం చదవరా! నీ స్వరం వినాలని ఉంది! అర్చన పూర్తిచేస్తానని" నెమ్మదిగా అన్నాను. మీరు ఆదేశిస్తే "తప్పకుండా చదువుతాను అయ్యగారూ!" తన్మయంగా తలాడించి ప్రారంభించబోయాడు. పూజాది కార్యక్రమాలు పూర్తిచేసి అందరి చేతుల్లో పుష్పములుంచాను.

వాడు కళ్లు మూసుకున్నాడు. రెండు చేతులు కట్టుకున్నాడు. సుస్వరంగా, శ్రుతిలయ తాళగతులు తప్పకుండా... హాయిగా... కమ్మగా... వీనుల విందుగా.. వీచే మలయ మారుతంలా మంత్రపుష్ప పఠనం ప్రారంభించాడు. 'రాజాధి రాజాయ ప్రహ్య సాహినే నమోనమః వైశ్రవణాయ కూర్మహే!'

'ప్రాప్తే వసంతేతి కాలికే.. పలికే కుహుగీతికా... రాగ నరసీరుహ మాలికా' అనిపించే కోయిల గానంలా వాడు చదువుతున్న మంత్రపుష్పానికి అంతా మంత్ర ముగ్ధులమైపోయాం!!



"నా ఒక్క కోర్కె తీర్చరా... రాజా!" ఆర్తిగా అన్న నావైపు చూసి ఆజ్ఞాపించండి అయ్యగారూ!" అని అన్నాడు. "ఒక్కసారి మంత్రపుష్పం చదవరా! నీ స్వరం వినాలని ఉంది! అర్చన పూర్తిచేస్తానని" నెమ్మదిగా అన్నాను. మీరు ఆదేశిస్తే "తప్పకుండా చదువుతాను అయ్యగారూ!" తన్మయంగా తలాడించి ప్రారంభించ బోయాడు. పూజాది కార్యక్రమాలు పూర్తిచేసి అందరి చేతుల్లో పుష్పములుంచాను.



NEDFi



Celebrating 28 glorious years of supporting entrepreneurship development in the Northeast !

Providing credit to Industries

Capacity Building and market linkages

Advisory and Consultancy Services

For investment opportunities in the North East, please contact us.

NORTH EASTERN DEVELOPMENT FINANCE CORPORATION LIMITED

नॉर्थ ईस्टर्न डेवलपमेंट फायनेंस कॉर्पोरेशन लिमिटेड

www.nedfi.com ☎ 0361 2222200




- విశ్వవ్యాప్తం భారతీయ సంస్కృతి
- పండుగలు జాతీయ జీవన ప్రతీకలు
- అయినా.. 'స్వజనం'లో చిన్న చూపు
- సనాతన ధర్మంపై 'వాచాలత్వం'
- ధార్మిక రక్షణకు జ్వలించే 'జాగృతి'

ఆధ్యాత్మిక క్షీరాబ్ధి 'జాగృతి'

మనదైన సంస్కృతిని తక్కువ చేసి మాట్లాడడం, పురాణాలను, సనాతన ధర్మాన్ని హేళనచేయడం, పండుగలను ఆషామాషీగా పరిగణించడం మామూలైనప్పటి నుంచి వాటి విశిష్టతను చాటి చెప్పేందుకు తన వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తోంది 'జాగృతి' జాతీయ వారపత్రిక. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను, వేదం, వైదికధర్మాన్ని పరి రక్షించాలనే తపన తన ప్రత్యక్షరంలో గోచరిస్తుంది. 'మన సంస్కృతి, చరిత్రలను తక్కువగా చిత్రించి మన స్వాభిమానాన్ని నాశనం చేయడమే లక్ష్యముగా పాశ్చాత్యులు చాలా కృషి చేశారనేది కాదనలేని సత్యం' ('నేటికి గుర్తింపరాని మన వేదకాలం'/ అన్నదానం చిదంబరశాస్త్రి/1.9. 1979). శతాబ్దాల నాటి వారి దుశ్చర్యలను నేడు కొందరు స్వదేశీయులు వారసత్వంగా అందిపుచ్చుకుని 'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి' అంటూ వాచలత్వం ప్రదర్శిస్తున్నారు. ప్రశ్నించి, ప్రశ్నించుకున్న 'జాగృతి' ఏడున్నర దశాబ్దాల అక్షర ప్రస్థానంలో అనేక అంశాలను విశ్లేషణ పూర్వకంగా వివరించింది, వివరిస్తోంది.

సంస్కృతి అంటే ఉత్తమమైన ఆచరణ('సమ్యక్ కృతే సంస్కృతి') అని సాధారణ అర్థమని పూర్వికులు నిర్వచించారు. అందులోనూ భారతీయ సంస్కృతి ఎన్నో విశిష్టతల కలబోత అని పాశ్చాత్యులు అనేకులు కొనియాడారు. 'సంస్కృతి శబ్దం సంస్కృత వ్యాకరణం ప్రకారం, 'సం' ఉపసర్గ, 'కృ'ధాతువు, 'కీన్' ప్రత్యాయం కలయిటచేత ఏర్పడింది. ఈ శబ్దం అవయవార్థాలపై (ఉత్పత్తి అర్థం) ధ్యాసపెట్టి ఆలోచిస్తే దానిలోని గంభీర భావన, దాని ఆచరణ యొక్క ఆవశ్యకత గోచరిస్తుంది. మన హైందవ సంస్కృతిలో లౌకిక సంబంధమైన, పరలోక సంబంధమైన ధార్మిక, ఆధ్యాత్మిక ఆర్థిక రాజకీయ నైతిక విలువలకు సంబంధించిన తత్వజ్ఞానం కూడా నియంతృత్వ పోకడలతో ధార్మికతను, ధార్మిక శక్తిని, సనాతన ధర్మాన్ని అణచివేసే, అణచివేతకు యత్నించే భావ పరంపరగల వారంతా అసుర లక్షణాలు కలవారేనని పెద్దలు వ్యాఖ్యానించారు. అలాంటి లక్షణాలు గల వారి పట్ల సజ్జనశక్తి జాగృతం కావాలి.



భారతీయ నాగరికత, సంస్కృతి శతాబ్దాల క్రితమే విశ్వవ్యాప్తమై, ఎన్నో పాశ్చాత్య దేశాల ప్రశంసలను అందుకోవడమే కాక వారికీ అనుసరణీయమైంది. అలాగే నానాటికి మొక్కుబడి తంతుగా మారుతున్న మన పండుగలు, ఉత్సవాలు జాతి సంస్కృతికి, జాతీయ జీవనానికి ప్రతీకలు, స్ఫూర్తిదాయకాలు. లోక కల్యాణం కోసం మన రుషులు, మహనీయులు రుతుధర్మం, నక్షత్ర గమనాన్ని బట్టి, ధర్మాన్ని అనుసరించి పర్వదినాలను ఏర్పరిచారు. 'భారత జాతికి ఇంత చరిత్ర, దివ్యమైన జ్ఞానసంపద ఉన్నా ఎందుకిలా పరాభవ పరంపరలకు గురికావలసి వచ్చింది? విదేశీయులు తెరతెరలుగా, అలలు అలలుగా పైబడి మన గౌరవ కేంద్రాలను నాశనం చేసినా, మన దేశాన్ని దోచినా, మనను శతాబ్దాల తరబడి బానిసలుగా ఉంచినా ఎందుకు ప్రతిక్రియ జరగలేదు? ఇది మన ఆదర్శలోపమా? లేక మన అవగాహన లోపమా?' (1.9.1979) అని ఉంది ('నేటి అంధకారానికి ఆశాజ్యోతి భారతీయ సంస్కృతి'/ప్రకాశ్/11.10.1957) అని 'జాగృతి' పేర్కొంది.

'ఒకనాడు ఈ దేశ సామాన్య మానవుడు ఇతర భూములలోని సామాన్య మానవుని కన్నా పోలికకందనంత ఉన్నత స్థాయిలో ఉన్నాడని ఆనాటి విదేశీ చరిత్రకారులు ,యాత్రికులు జరిపిన తులనాత్మక అధ్యయనం తెలియ చేస్తోంది' (సామాన్యుని స్థాయి / గురూజీ... 11.9.1995) అన్న పరమ పూజ్య గురూజీ మాటలను బట్టి మన చరిత్ర, సంస్కృతుల విశిష్టత అవగతమవుతోది. 'ఆనాటి మన రాష్ట్రీయ నాయకులు సమాజంలోని అన్ని స్థాయుల్లోనూ మన సాంస్కృతిక సంస్కారాలను అలవరించేందుకు చేసిన నిరంతరమైన తీవ్ర యత్నమే అందుకు స్పష్టమైన కారణం. అందుచేతనే మన సమాజంలోని ప్రతి వర్గం నుంచి విద్య విజ్ఞానాభివృద్ధికి అంకితమైన వారితో మొదలుకొని రైతు, సాలె, చర్మకారుడు, పాకి-అందరిలో కూడా మహాత్ములు, వీరులు ఉద్భవించారు. వారి ఆలోచనలు, ఆచరణలు, పాటలు, ప్రవచనాలు పైకి కనిపించే అడ్డుగోడలన్నిటిని అధిగమించి మన జాతీయులనందరిని ఉత్తేజపరిచాయి' (సామాన్యుని స్థాయి..) అని పేర్కొన్నారు పరమ పూజ్య డాక్టర్‌జీ.

దీపావళి శుభాకాంక్షలతో..

SREE SAI RAM SAI VANI | Group



B.SUGUNAKAR RAO
9849999502



B. SANTOSH RAO



B. ANURAG



SPECIAL CLASS CONTRACTOR (SPECIALIST IN B.T. WORKS)

SREE SAI RAM ENTERPRISES
Jagtial, Jagtial District, Telangana State

SREE SAI RAM INFRA PROJECTS
Gajwel, Siddipet District. Telangana State.



RMC - SPECIALIST IN READYMIX CONCRETE PRODUCTS

SREE SAI RAM RMC	- Nizamabad
SREE READYMIX CONCRETE	- Karimnagar
SAI VANI CONSTRUCTIONS	- Hanumakonda
SAI VANI CONCRETE PRODUCTS	- Siddipet
SAI VANI RMC	- Mancherial
SAI VANI RMC	- Jagityal
SAI VANI RMC	- Gajwel



Quality Is The Best Business Plan

6-3-1099/1,2&3/A/1010-B, Pearl Creek Apartments, Somajiguda, Hyderabad - 82, T.S.
Phone No. 23323303, Email - accssre@gmail.com, ssipgawel@gmail.com

'భారతదేశం ప్రాచీన కాలం నుండి తన విశిష్ట సభ్యతా సంస్కృతులను పెంపొందించుకొనుచూ, మానవ మేధోవికాస విలసనముతో ప్రముఖ పాత్ర వహించినది. అయితే భారతీయుల ప్రాచీన చరిత్రను, ప్రశస్తిని వ్రాయునప్పుడు పాశ్చాత్య విద్వాంసులు కొన్ని యెడల సవతి తల్లి ప్రేమను జూపినారు' (ఇండోనేషియాపై భారతీయ సంస్కృతి ప్రభావం/'మహేష్'/22.4.1968) అనడంలో ఆవేదన వ్యక్తమవుతోంది. మరోవంక, 'మానవ జాతిలో నాల్గవ వంతుకు పైగా ప్రజానీకం నేల నాలుగు చెఱగులనున్న దేశములు అనాదిగా భారతీయ సభ్యతా సంస్కృతులను, ఆచార విచారములను, విజ్ఞానమును వంట బట్టించుకొని వృద్ధిలోకి వచ్చినవే. మానవ నాగరికత నిర్మాణంలో భారతదేశం ప్రధాన పాత్ర వహించినదను నంశమును ప్రపంచము గుర్తించవలసి యున్నదని 'సిల్వియన్ లెవీ' అనే ఫ్రెంచ్ పరిశోధకుడు వక్కాణించెను' (యూరప్‌పై భారతీయ సంస్కృతి ప్రభావం/వరాశరం గోపాలకృష్ణమూర్తి/6.11.1967) అని 'వికర్ణుడు'లాంటి పాశ్చాత్య పరిశోధకుడు చెప్పినా స్వదేశీయులు అంతగా స్పందించకపోవడం 'పెరటి చెట్టు మందు..' అన్న సామెత లాంటిదే అని భావించవలంటారు.

ఇక్కడి సంస్కృతితో ఎన్నో విదేశాలు ప్రభావిత మయ్యాయి అనడానికి ఇండోనేషియాలోని బలి ద్వీపాన్ని ఉదాహరణగా చెబుతారు. రెండు వేల సంవత్సరాలకుపైగా పాదుకున్న భారతీయ సంస్కృతి 'బలి'లోని దేవాలయాలలోనూ, పూజోత్సవాల్లో, ఆచారాల్లో, నృత్యాలు, కళలలో స్ఫటికంలా వివరమవుతుంది' (ఇండోనేషియాపై భారతీయ సంస్కృతి ప్రభావం/22.4. 1968). అక్కడ 10వ శతాబ్దం నాటి 'వైశాఖి' ఆలయం బయటపడి బలి ద్వీపం ప్రాచీన సంస్కృతి సంబంధ చిహ్నంగా నిలిచింది. రెండు శతాబ్దాలకు ఒకసారి భారీఎత్తున జరిపే రుషియజ్ఞాన్ని 1961లో నిర్వహించారు. దానికి



డాక్టర్ ఆరవల్లి జగన్నాథస్వామి
జాగృతి ఎడిటోరియల్ కన్సల్టెంట్

దాదాపు 150 మంది శైవ, బౌద్ధ మతాచార్యులు హాజరయ్యారని నాటి విశేషాలను 'జాగృతి' వివరించింది.

సాధారణ శకం ఏడవ శతాబ్దానికి ముందు చైనా దేవ బౌద్ధ మతస్తులు భారతదేశాన్ని పవిత్రదేశంగా భావించేవారట. మన దేశ సందర్శనం కోసం ముందుగా ఇండోనేషియా వెళ్లి బౌద్ధ మత విద్యాలయాల్లో పాండిత్యం సంపా దించుకునేవారట. భారతదేశ సహకారంతో ఇండోనేషియాలో నలందా, విక్రమశిల విశ్వవిద్యాలయాలతో పోటీ పడగల అనేక విద్యా సంస్థలను ఆనాడు నిర్మించారు.

అశేష ప్రాచీన శిల్ప కళానిర్మాణాలకు మధ్య జావా కాణాచి కాగా, అక్కడి ప్రజలు రామాయణ, భారత పురాణ గ్రంథాల్లోని ఘట్టాల్ని నృత్యనాటకాల



ద్వారా శ్రద్ధగా తిలకిస్తారు. కాలక్రమంలో రాజకీయ మార్పుల కారణంగా అక్కడి వారు ఇస్లాం మతం స్వీకరించినా, అలవాట్లు, వేషభాషలు, అభిరుచుల్లో భారతీయత కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని ఈ వ్యాసం పేర్కొంది.'ం

'నమస్కారం' భారతీయ సంస్కృతీ సంప్రదాయా లకు ప్రతీక. పగవాడు దరిచేరినా నమస్కరించి ఆహ్వానించడం మన సంస్కృతి. 'నమస్కారానికి ప్రతి నమస్కారం సంస్కారం' అంటారు పెద్దలు. కానీ.. రానురాను ఆ సంప్రదాయం కనుమరుగవుతూ 'హాయ్, హలో' లాంటి పిలుపు చోటుచేసుకునే వేళ నమస్కార, ప్రతి నమస్కారాలకు ఆస్కారం ఎక్కడ? 'పాశ్చాత్య నలామలకు గులాములైన మన విద్యాధికులకు పునఃపరిశీలనార్హం' అంటూ 'హైందవ నంప్రదాయమున నమస్కార లక్షణము' (19.5.1961/చంద్రమౌళి), 'వందనం'... అభివందనం' (28.9.2020/డా.ఆరవల్లి జగన్నాథ స్వామి) వ్యాసాలు... నమస్కారం విశిష్టతలను అందులోని రకాలను సమగ్రంగా వివరించాయి

తత్వచింతనకు వేదం మూలం

వేద విజ్ఞానం అనంతమయం. వేదకాలం అనిర్వచనీయం. కాలప్రమాణాన్ని చెప్పవలసి వస్తే 'వేదకాలం నాటి'ది అని అనడం పరిపాటి. 'వేదం భారతీయ ఆధ్యాత్మిక శక్తికి మూలం. 'వేద విజ్ఞానమే భారతీయ తత్వచింతనకు ఆధారం' (భండారు సదాశివరావు/8.11.1993). అపౌరుషేయాలు అయిన వేదాలు మానవులకు ఆదర్శవంతమైన జీవన విధానాన్ని ఏర్పరచాయి. మనిషిగా పుట్టినందుకు మానవతా విలువలు మరువకుండా జీవించాలని వేదం మానవాళికి ఇచ్చే మహా దివ్యసందేశం. మానవత్వమే ముక్తికి మార్గమని, ప్రేమ, దయ, జాలి, కరుణ అనే గుణాలను అలవరచుకుంటే ముక్తి సహజసిద్ధంగానే లభిస్తుందని వేదం చెబుతోంది. మానవులు నిత్యం వేదం విని, ఆచరించి పారమార్థిక జీవనాన్ని కొనసాగించాలని పెద్దలు సూచించారు. వేదం చదవలేని వారు కనీసం వేదార్థ సారమైన రామాయణ, భారత, భాగవతాలన్నా చదవాలన్నారు. ఆ కోణంలోనే అనేకానేక వ్యాసాలను 'జాగృతి' పాఠకలోకానికి అందించింది, అంది స్తోంది. అలాగే ఉపనిషత్తులు ధర్మాచరణకు మార్గదర్శకాలు. వాటివల్ల మానవాళికి చేయవలసిన, చేయకూడనివి తెలుస్తాయి.

పాశ్చాత్యులు ఎందరో మన వేదవిజ్ఞాన నేపథ్యంలో ఎన్నెన్నో నూతన ఆవిష్కరణలు చేస్తుండగా, భారతీయులు అంతగా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తమవుతోంది. వేదాధ్యయనం అటుంచి వేదకాలాన్ని నిర్దిష్టంగా గుర్తించలేక పోయారు. 'ప్రాచ్య పాశ్చాత్య పండితులెందరు ప్రయత్నించినా ఇప్పటి వరకు వేదకాలం ఇదమిత్థంగా గుర్తించబడలేదు. అటువంటి అమోఘము, ప్రపంచ మునసే ఏకైకము అయిన జ్ఞానసంపద మనదై కూడా దానిని నిల్పుకొనుటలో కృషి కాని, దానిపై పరిశోధనలు కాని, కనీసం దాని గొప్పతనాన్ని తెలిసికొని ఆనందించే యోగ్యత కాని మనకు లేకపోతుందంటే అది మన తక్కువతనానికి నిదర్శనం. ఈ జ్ఞానసంపద కొన్ని దేశాలలో ఉండి ఉంటే ఆ దేశాలిప్పటికే దేవామృతాన్ని స్వీకరించి నట్లు దాని ప్రయోజనాన్ని స్వీకరించి ఉండేవి' (నేటికి గుర్తింప రాని మన వేదకాలం/అన్నదానం... 1979 అని వ్యాఖ్యానించింది.

'వేదం ఎప్పుడు పుట్టింది? అసలు పుట్టిందా? ఎవరు రాశారు? అసలు వారు రాశారా? సంగ్రహించారా?అని మునురుకుంటున్న ప్రశ్నలకు సమాధానాలను ఉన్నంతవరకు పరిశీలిస్తే

VASAVI GROUP

ATLANTIS

@ NARSINGI, Near Financial District

Connected to ORR 400mtr.

8 Towers | 45 Floors | 1,20,000 sft. 2 Clubhouse | 70% Open Space

Price Starts from 1.9Cr*.



Scan to Download the Brochure

2, 3 & 4 BHK Premium Apartments & Sky Villas

+91 95335 14444

www.vasaviatlantis.com | TS RERA NO. : P02400003398

T & C apply



మనకాశ్చర్యం కలగడమే కాదు. వేదాలపై విశ్వాసం కూడా కలుగుతుంది' అని ఆ వ్యాసం అభిప్రాయ పడింది.

వేద విభజన

ఆదిలో ఒక్కటిగా ఉన్న వేదరాశి తరువాత మూడుగా, ఆ పిదప నాలుగుగా విభజితమైంది. వేదాధ్యయనానికి జీవిత కాలం సరిపోయేది కాదు. ఆ పరిస్థితుల్లో వ్యాసమహర్షి వేదాల్లోని రుక్కులను, ఋగ్ సంహితాలు, యజుస్సంహితాలు, సామ సంహితాలు, అధర్వ సంహితాలు అని విభజించారు. యజుర్వేదాన్ని కృష్ణ, శుక్ల యజుర్వేదాలుగా విగడించి, మిగిలిన మూడు వేదాలను అలానే ఉంచడంతో అవి మొత్తం అయిదుగా పరిగణనలోకి వచ్చాయి. చతుర్వేదాలలో 11(4)31 శాఖలు ఉన్నాయని, అందులో ఋగ్వేదానికి 31 శాఖలు, యజుర్వేదానికి 101, సామవేదానికి వెయ్యి, అధర్వణ వేదానికి 9 శాఖలు ఉన్నట్లు 'జాగృతి' (హిందూ సంస్కృతికి ఆధారములు/పురాణపండ రాధాకృష్ణమూర్తి/15.1.1968) సరళంగా విపులీకరించింది.

భోగవాదం నుండి మానవాళి విముక్తికి రాజమార్గం 'వైదిక ధర్మ ప్రభోదం'(మారిషస్ ప్రధాన మంత్రి డాక్టర్ సర్ శివసాగర్ రామ్‌గులామ్/26.6.1972), 'హిందూ ధర్మప్రతిష్ఠానం' (సంపాదకీయం/12.5.1969) తదితర వ్యాసాలలో వేద, వైదిక విశిష్టతలను తెలియచెప్పింది. 'హిందూధర్మంలో ఇందరు దేవతలెందుకు?' (శ్రీతిలక్‌స్వామీజీ... కొలబో రేడియో ప్రసంగం/9.6.1969)అని ఎదురయ్యే సాధారణ ప్రశ్నకు ఆయా దేవతావతారాల ఆవశ్యకత, విశిష్టతలను, ఫలశ్రుతిని వివరించింది. 'విశ్వసేవయే మానవ ధర్మం కాని ప్రపంచ పరిత్యాగం కాదు' (పండిత సాత్వలేకర్/25.10.1957) వ్యాసం 'ఇది మానవాళికి వేదాలొసగే మహత్తర సందేశం'–అని స్పష్టీకరించింది. 'వేదావిర్భావం అంశం అటుంచి, భారతేతిహాసమున స్వర్ణయుగమని ప్రసిద్ధినొందిన గుప్త సామ్రాజ్య కాలముననే వేద భాష్య రచన ప్రారంభమైనది. వేదస్వరూపం, వేదార్థం, వేదాశయము పండిత సామాన్యమున కందుబాటులో నుండుటకు గాను మొదట వేదభాష్య నిర్మాణమునకు శ్రీ స్కందస్వామి పూనుకున్నారు' అంటూ ఆ విషయంలో విశేష కృషిచేసిన ఇతర మహనీయులను ప్రస్తావించడం ఈ తరం వారికి గొప్ప 'ప్రమాణ పత్రం/ఉల్లేఖనం'గా భావించవచ్చు.

'హిందూ వివాహమొక పవిత్ర సంస్కారం' (మానికొండ సత్యనారాయణ శాస్త్రి/10.4.1967), 'కామప్రవృత్తిని ఉదాత్తమొనరించే పవిత్ర సంస్కారం హిందూ వివాహం' (మానికొండ సత్యనారాయణ శాస్త్రి/10.4.1967) అని, అయితే 'పరకట్న దురాచారం దానికొక తీరని కళంకం' అని ఉన్నతమైన వివాహ వ్యవస్థ నానాటికి దిగజారుతున్న తీరును వివరించారు. నేటి సమాజంలో తిష్ఠ వేసుకున్న పరిస్థితులను ఈ వ్యాసాలు అటుఇటుగా దాదాపు ఆరు దశాబ్దాల క్రితమే వెల్లడించాయి. సకాలంలో పెళ్లిళ్లు కాక/చేయక 'ఆర్షసంప్రదాయాలకు దూరమైన నేటి వివాహాలు' (మానికొండ సత్యనారాయణశాస్త్రి /9.10.1967)వ్యాసం నా(నే)టి పరిస్థితిని కళ్లకు కట్టిస్తుంది. 'భారతీయ వివాహ ధర్మము..ధర్మ, అర్థ, కామ మోక్షములనబడు నాలుగు పురుషార్థముల సాధనమై యుండగా, నేడు (35ఏండ్ల క్రిందట ఇండియా గవర్నమెంట్ వారు చేసిన శారదా చట్టము పుణ్యమాయని) ఈ నాలుగు పురుషార్థములు దాదాపు ఎగరగొట్టవేసి కేవలం పశు సంపర్కమైన ఉంపుడుకత్తెల నుంచుకొను వ్యాపారము క్రిందికి దిగజారిపోయినది' అని ఈ వ్యాసాలు కాస్త కటువుగానే వ్యాఖ్యానించాయి.

ADVT
kalajyoti



అయితే ఇది ధర్మాగ్రహమే తప్ప మరోటి కాదని గ్రహించాలి, గ్రహించారు. పసితనంలో పెళ్లిళ్ల వల్ల ఏవో చిక్కులు ఏర్పడతాయని మూడున్నర దశాబ్దాల క్రితం వచ్చిన శారదా చట్టాన్ని సమర్థించిన వారు ఇప్పుడు వెనుదిరిగి చూడగా 'కన్నుపోయే కాటుక'గా తయారైనట్లు రుజువైందని, పెళ్లి సంబంధాల విషయంలో పెద్దల ప్రమేయం తగ్గిపోవడం, యువతీయువకుల్లో స్వతంత్ర వైఖరి, ఆరేళ్ల ప్రాయంలో కావలసిన ఉపనయన సంస్కారం వయసు అయిదు రెట్లు దాటక, లేదా వివాహానికి ఒక రోజు ముందుకు చేరుతున్నాయని, వేదికలపై నీతులు చెప్పే ప్రజాప్రతినిధులు వరకట్నం కోసం పట్టుబడుతున్నారని తదితర అంశాలను పేర్కొంటూ, ఇవన్నీ 'సంఘ పెద్దలూ, పీఠాధిపతులూ సంస్కరించ దగిన దురాచారాలు' అని వినయపూర్వక సూచన చేసింది.

పురాణాలు

'పురాణాలు పుక్కిట పురాణాలని, కల్పితాలని ఆంగ్లేయులు దుష్ప్రచారం చేశారు. నిజానికి పురాణాలు వేద విజ్ఞానపు ప్రతీకలు. వేద విజ్ఞానాన్ని సులభమైన రీతిలో తెలియజెప్పడానికి చేసిన ప్రయత్నమే పురాణాలు. ('పురాణ కథల నిగూఢజ్ఞానం..'/డాక్టర్ తిరుమల రామచంద్ర/ దీపావళి ప్రత్యేక సంచిక/1993) అని నిర్దిష్టంగా పేర్కొన్నారు. అష్టాదశ మహాపురాణాలను, అష్టాదశ ఉపపురాణాలను వ్యాసమహర్షి రాశారని మన సంప్రదాయం. అయితే, ఆయన వాటిని సంకలనం చేశారని మరి కొందరి భావన. కానీ ఆయన రాశారనడంలో అసంభవం అనిపించదు అంటారు రచయిత. '19వ శతాబ్దంలో ఫ్రెంచి రచయిత బాల్జాక్ లక్షల పుటలు కల్పనా సాహిత్యం సృజించినప్పుడు, విల్ డ్యూరెంట్ ప్రపంచ విజ్ఞానాన్ని వంద సంపుటాల వరకు సేకరించినప్పుడు, మన సమకాలీనులు రాహుల్ సాంకృత్యాయన్ లక్షల పుటలు వ్రాసినప్పుడు, తెలుగువారైన విశ్వనాథ సత్యనారాయణ సుమారు లక్షన్నర పుటల సాహిత్యం రచించినప్పుడు వ్యాసుడు అష్టాదశపురాణాలను చెప్పడం ఆశ్చర్యకరం కాదనుకుంటాను' అని వ్యాసం అభిప్రాయపడింది.

పుక్కిటి పురాణాలుగా అపహేళన పాలవుతున్నవే కాలపరీక్షకు నిలుస్తున్నాయనడానికి అనేక రుజువులు కనిపిస్తున్నాయి. 'ఇంద్రుడికి వేషాండాలు తగిలించడం, గర్భనిరోధక పద్ధతులు తెలిపే వైదిక పురాణ కథలు శాస్త్రీయమైన వని నేటి పరిశోధనల వల్ల నిరూపితమయ్యాయి. వినాయకుడికి సంబంధించిన కథలో గుప్తమైన ఖగోళ విషయాలను ఆచార్య విస్సా అప్పారావుగారు వివరించారు' ('పురాణ కథల నిగూఢజ్ఞానం../ డాక్టర్ తిరుమల రామచంద్ర/ దీపావళి ప్రత్యేక సంచిక/1993')అనే వివరణ 'అన్నీ వేదాల్లోనే ఉన్నాయష' అని వ్యంగ్యోక్తులాడే వారికి గట్టి సమాధానంగా భావించవచ్చు. అయినా తాను చెప్పిందే (ప్రచురించిందే) పరమ ప్రమాణమని 'జాగృతి' సమర్థించుకోలేదు. ఇలాంటి సమన్వయాలను కనుగొనేందుకు అధ్యయనం అవసరమని, ఇతర జాతుల పురాణాలు...ముఖ్యంగా గ్రీకు, సుమేరు పురాణగాథల తులనాత్మక పరిశీలన జరగాలనీ అభిప్రాయపడింది.

పండుగలు

ఒక జాతి విజ్ఞానం, మతం, నాగరికత, ఆచార వ్యవహారాలు, సభ్యత, రీతులు మొదలైన వాటి గూర్చి తెలుసుకునేందుకు పండుగలు ఎంతో ఉపకరిస్తాయి. అయితే సుమారు వెయ్యేళ్ల విదేశీయుల పాలనలో హిందువుల పండుగలు, ఉత్సవాలను కూడా సరిగా చేసుకోలేకపోయారని, వాటిని కేవలం బాహ్య చారాలుగానే పరిగణించారని చరిత్ర చెప్పే సత్యం. 'వేయి సంవత్సరములు బానిసత్వము కారణమున

Mansaram Rameshchand

You require quality Turmeric round the year?

Introducing our Strategic Sourcing Programme

ALLOW US TO HELP YOU

M/s Mansaram Rameshchand
Godown Road, Nizamabad-503001
+91 9010992255 / +91 9848220021
www.mansarams.com


ఆత్మ విస్మృతినంది జడప్రాయమై భౌతికమైన జీవన మున మాత్రమే లగ్నమైన మన హిందూ సమాజము గూడా తన ఉత్సవములను, పండుగలను బాహ్యాచారములకు మాత్రమే పరిమితమైనవిగా పరి గణించి కొత్త బట్టలు కట్టుకొనుట, పిండివంటలు భుజించుట ఇత్యాది ప్రక్రియల తోనే సంతృప్తినందు చున్నది. ఈ పరిస్థితి మారనిచో మనలను, మనమింకనూ దిగజారిదీయు స్థితిలోనికి తీసికొని పోవుదుము' అనీ హెచ్చరించింది. ఇకనైనా ఆ విధానం మారాలని, తమవైన సంస్కృతీ సంప్ర దాయాలను కాపాడుకుంటూ పండుగలు జరుపుకోవాలని (నవతకు నాంది-యువతకు క్రాంతి మరక సంక్రాంతి/'ఘనశ్యామల'/13.1.1969), 'నేను హిందువునని నగర్వంగా గర్జించు' (సంపాదకీయం/24.2.1969) అని స్వామి దయానంద పిలుపునిచ్చారు.

పండుగ అంటే కేవలం విందు వినోదాలు కావు. ప్రతి పండుగ వెనుక జీవకోటికి ఉపయోగపడే చక్కటి సందేశం ఉంటుంది. మానవ సంబంధాల పటిష్టతకు, జాతీయ సమైక్యతకు, సమష్టి జీవితానికి శక్తిమంతమైన సాధనాలు పండుగలు. వాటిని జరుపుకోవడంలో ఆధ్యాత్మికత పాటు సామాజిక బాధ్యత, ప్రకృతి ధర్మాలు ఇమిడి ఉన్నాయి. ముఖ్యంగా విదేశీయుల దాడులను సమర్థంగా ఎదుర్కొనేందుకు, స్వరాజ్య సాధన సందర్భంలోనూ ప్రజలను సంఘటితంచేసి, చైతన్యపరిచేందుకు బాలగంగాధర్ తిలక్ లాంటి నాటి జాతీయ నాయ కులు వసంత, గణపతి, శరన్నవరాత్రి ఉత్సవాలను ఆలంబనగా చేసుకున్నారు.

అయితే కాలక్రమంలో వాటిని మొక్కుబడిగానో, వినోదం కోసమో అన్నట్లు పరిగణిస్తున్న వేళ 'జాగృతి' ఏటా ఉగాది నుంచి మహాశివరాత్రి పర్వదినం వరకు వాటి విశేష, విశిష్టతలను వివరిస్తూ వైవిధ్యమైన వ్యాసాలను అందిస్తోంది.

వినాయక ఆవిర్భవ వృత్తాంతాన్ని ఉదాహరణగా తీసుకుంటే, పార్వతీదేవి మంగళస్నానం వేళ నలుగుపిండి 'బొమ్మ'గా అవతరించి, ప్రాణం పోసుకున్నాడని ప్రముఖంగా ప్రచారంలో ఉన్న గాథ. అయితే లింగపురాణం తదితర వాటిలో వినాయకుడి పుట్టుక గురించి ఎన్నో గాథలు ఉన్నాయని 'జాగృతి' లోని 'వినాయకుడి విశేషాలు' (ఆచార్య అరుణశ్రీ/17.8.1954), 'మహదొడ్డ నాయకుడు మన వినాయకుడు' (పఠానేని శ్రీశైల భ్రమరాంబ/31.8.1962) వ్యాసాలు వివరిస్తున్నాయి.

'శ్రీకృష్ణ పరమాత్మ నరకాసురుని సంహరించిన సందర్భంగా జరుపుకున్న పండుగ ఇది. నరక


విశ్వనాథ

చతుర్దశి అనే పేరుకు కూడా ఇదే ఆధారం...అనే ఒక అభిప్రాయం ప్రాచుర్యంలో ఉంది. అంతేకాదు.. నరకాసురుని సత్యభామ సంహరించింది.. అని కూడా చాలామంది భావిస్తారు. కానీ పై అభిప్రాయాలు కేవలం కల్పితాలే. శ్రీకృష్ణునికి పూర్వం కూడా దీపరాత్రి, నరక చతుర్దశి అనే నామాలు న్నాయి. మృత్యువు, కాలం-ఈ రెండింటికీ అధిపతి యైన యముని ఆరాధించడం, యమ తర్పణాలు-ఈ పర్వదినంలో ముఖ్య విధులు. అందుకే 'నరక' శబ్దం కూడా ఈ పర్వంతో ముడిపడి ఉంది' (భారతీయ కాంతిపర్వం దీపావళి / సామవేదం షణ్ముఖశర్మ/5.11.2018) అని 'దీపావళి'పై ఆసక్తికర అంశాన్ని ఆవిష్కరించారు.

ఆధ్యాత్మికాన్ని ఆ కోణంలోనే కాకుండా వర్తమాన, సామాజిక అంశాలతో అన్వయిస్తూ చెప్పడం 'జాగృతి' మరో ప్రత్యేకత. మచ్చుకు కొన్ని సంపాదకీయాలను పరిశీలిస్తే...'దురాక్రమణను, అన్యాయాన్ని ఎదిరించి పోరాడడమే మనచరిత్ర... మన భూభాగంలో ఒక అంగుళం మేర భూమినైనా బలవంతంగా వదులుకోవలసి వచ్చే పరిస్థితిని ఏ శక్తీ తెచ్చిపెట్టజాలదు' అని నాటి ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి విజయదశమి సందర్భంగా చేసిన ప్రసంగానికి 'జాగృతి' స్పందించింది. 'ఆయుధ పూజ' (11.10.1965) సంపాదకీయంలో 'ఆయుధపూజ జరుపుకుంటూన్న శుభసమయంలో మన సైన్యాన్ని సర్వాయుధ సంపన్నం చేయాలనే నిర్ణయం తీసుకోవడం అత్యవసరం. దేశ,ధర్మముల రక్షణకు సాధనములుగా ఆయుధాలను పూజించే సంప్రదాయం ఆది నుంచీ కలిగియున్న మన జాతి,ఇద్దరు శత్రువులు దేశంపై దురాక్రమణ వ్యూహాలు పన్నుతూన్న ఈ తరుణంలో అణ్వాయు ధాలు తయారు చేసే నిర్ణయాన్ని తీసుకోవడం సముచితము, సమయోచితము కాగలదు' అని మద్దతు పలికింది.

'ఏ యుద్ధమో వస్తుంది. అక్రమ లాభార్జన పరులందరు సంఘం కట్టేస్తారు. ఏ ఉప్పెనో వస్తుంది. పైరవీలు, దళారులు సమరోత్సాహంతో సమీకృత మవుతారు. ఏ రాజకీయ సంక్షోభమో వస్తుంది. 75 ఘోరమో, 79 దుర్మార్గమో సంభవిస్తుంది. స్వార్థపరశక్తులన్నీ చురుకుగా సంఘటితమవుతాయి. ఈ స్థితిలో సమాజం యావత్తు మహాకాళి రూపం ధరించ వలసిన అవసరం నేడేతెంచింది' ('విజయద శమి'/సంపాదకీయం/29.9.1979) అని పిలుపునిచ్చింది. 'అపరాజితా దేవిని ఆరాధించి జాతి సాధించిన ఘన విజయాల దివ్యస్మృతులతో నవ్యో త్సాహాన్ని ప్రసాదించే పండుగా విజయదశమి. ఆ విజయాలకు ఈ ఏడాది నవకుసుమాన్ని చేరుస్తూ రావడం విశేషం' అని వ్యాఖ్యానించింది.

'మహిషాసురుడిని నిర్జించే శక్తి ఏ ఒక్కరిలోనూ లేదని త్రిమూర్తులు, సమస్త దేవతలు తమ అంతఃశక్తులను వెలువరించగా మహాకాళి అవతరిం చింది, అసురుడిని దునుమాడింది. నాటి హిట్లరును, నిన్నటి ఎమర్జన్సీ కర్తలను లోకం నిర్జించింది. యిట్లా సమష్టి వ్యూహంతో సమైక్యశక్తితోనే గదా?' (విజయదశమి' /10.10.1981/సంపాదకీయం..) అని పురాణగాథకు వర్తమానానికి ముడిపెట్టి చెప్పడంలో 'సమష్టి'భావం ప్రధానంగా ధ్వనిస్తుంది.

'బతుకమ్మ' ప్రకృతిని ఆరాధించే అతి పెద్ద పండుగ. 'పూలతో దేవతలను అర్చించడం సహజం. కానీ పూవులనే దేవతగా సంభావించడం ఈ పండుగ లోని ప్రత్యేకత. ఆ కాలంలో లభించే రకరకాల పూలను సేకరించి బతుకమ్మను తయారు చేస్తారు. ఈ పండుగ తెలంగాణా సంస్కృతీ సంప్రదాయాలకు అద్దంపట్టేది. ధనిక-పేద, చిన్న-పెద్ద భేదం లేకుండా కలసికట్టుగా పాటలతో జరుపుకునే వేడుక. (ప్రకృతి పరిరక్షణి 'బతుకమ్మ/డా.ఆరవల్లి జగన్నాథస్వామి/9.10.2023)'అని ఈ వ్యాసం మానవ జీవనానికి ప్రకృతితో గల అవినాభవ సంబంధాన్ని ఆవిష్కరించింది.

'భారతదేశంలో వైదిక సంస్కృతి ప్రాచీనమైనది. భారతజాతి కంతటికి ఒక ఉన్నతమైన సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు ఉన్నాయి. ఇవి 'ధర్మం' నుంచి జనిస్తున్నాయి. (భారతీయ సంస్కృతిలో విజయదశమి ప్రాముఖ్యం/డా.గండ వరం విద్యాధరి/11.10.1999) అన్న 'జాగృతి' పలుకుల స్ఫూర్తితో వాటి పరిరక్షణకు పునరంకితులం కావడమే ఈ పత్రిక అమృతోత్సవ్ సందర్భంగా ఘటించే అక్షరాంజలి.

గంగాధరరావు మెమోరియల్

దుర్గా

నర్సింగ్ హోమ్

ప్రసూతి & కంటి హాస్పిటల్

అంజయ్యరోడ్, ఒంగోలు - 523 002, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ : 9100680399, 93988 66788
E-mail : durganursinghome@yahoo.com

రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన హాస్పిటల్

ప్రసూతి వైద్య విభాగము

డా॥ యం.శైలజ M.D. (Ob & Gynaec)

డా॥ యం.ప్రత్యూష M.B.B.S,DNB (Ob & Gynaec)

టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్

డా॥ యం.శైలజ M.D. (Ob & Gynaec)

కంటి వైద్య విభాగము

డా॥ జె.దుర్గా ప్రసాద్ M.B.B.S., D.O.

డా॥ జి.సీతారామాంజనేయులు M.B.B.S., D.O

డా॥ సుమయఖాన్ M.B.B.S.,D.O



మరియు జనరల్, పిల్లల,
రెటీనా & లాసిక్ వైద్యం

కంటి వైద్య విభాగము నందు

* రాష్ట్ర ప్రభుత్వ మరియు రిటైర్డు ఉద్యోగులు వారిపై ఆధారపడిన వారికి EHS ద్వారా క్యాష్‌లెస్ సౌకర్యం కలదు.

అన్ని వైద్య విభాగములందు


* ప్రముఖ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీల కార్డు హోల్డర్‌లకు క్యాష్‌లెస్ సదుపాయం కలదు.

వివరములకు మేనేజ్‌మెంట్ రూము నందు సంప్రదించండి.
ఫోన్ : 08592-233666. సెల్ : 9908834545.



నిష్కల్మషులే... నిష్క్రియాపరులు కాదు

- నామ మాత్రపు చట్టాలు లొసుగులమయం
- అడవి బిడ్డలపై సామ్రాజ్యవాద దాష్టీకం
- విప్లవ తపస్వి అల్లూరి
- మతం మారిన వారికి రిజర్వేషన్లు





సోమయాజులు
మార్గదర్శకులు, అఖిల భారతీయ వనవాసీ కల్యాణాశ్రమం

దేశ జనాభాలో గిరిజనులు సంఖ్యాపరంగా ప్రస్తుతం 8.6 శాతం ఉన్నప్పటికీ స్వాతంత్ర్య సమరంలోనూ, దేశ ప్రగతిలోనూ వారి భూమిక విశేషమైనదే. కానీ వారి అమాయకత్వం మాటున దోపిడీ కొనసాగుతూనే ఉంది. వారికి ఉద్దేశించిన సంక్షేమ ఫలాలు సక్రమంగా అందడం లేదని నాలగవ రాష్ట్రపతి వరహగిరి వెంకటగిరి అయిదున్నర దశాబ్దాల క్రితమే స్వయంగా అంగీకరించారు. తమకు జరుగుతున్న అన్యాయాలపై మన్యంవాసులు ఆనాడే బ్రిటిష్ పాలకులపై తిరుగుబాటు చేసినప్పుడు వారిని శాంతపరిచేందుకు నాటి ప్రభుత్వం చట్టాలు చేసింది. అయితే అవి లొసుగులమయమని తేలింది. గిరిజనులకు సంబంధించిన ఇలాంటి ఎన్నో అంశాలను 'జాగృతి' ఇన్ని దశాబ్దాల ప్రయాణంలో చర్చించింది, విశ్లేషించింది. వారి జీవితాలను, జీవన శైలిని, వారి సంక్షేమానికి ప్రభుత్వం తీసుకునే చర్యలను సందర్భానుసారంగా ప్రస్తావిస్తూ వ్యాసాలు వెలువరించింది.

ఆంగ్లేయుల పాలనలో వనవాసులు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వచ్చింది. వనవాసులను మిగిలిన సమాజం నుంచి వేరు చేసే ప్రయత్నాలు అప్పట్లో పెద్ద ఎత్తున జరిగాయి. బ్రిటిష్ పాలకులు వారికి అనేక భ్రమలు కల్పించారు. క్రైస్తవమత ప్రచారం పెంచేందుకు ఆత్మ విస్మృతి కలిగించేందుకు వివరీత ప్రయత్నాలు జరిగాయి. వన సంపదలన్నిటిని ప్రభుత్వం తన చేతిలోకి తీసుకొన్నది. పన్నులు విపరీతంగా వసూలు చేసేది. అలా వనవాసుల భూములు, అటవీ సంపదపైన, వారి హక్కులపై జోక్యం చేసు కొనేందుకు వీలుగా అనేక చట్టాలు చేసింది. దానితో సంఘర్షణకు తెరలేచింది. బిరసా ముండా నుండి కొమరం భీం వరకు అనేకమంది బలిదానాలు చేసిన చరిత్ర కనబడుతుంది.

'వలస పాలన లేదా సామ్రాజ్యవాదవు విషపుగోళ్లు ఒక వర్గం ఆత్మ విచ్ఛిత్తితోనే తృప్తిపడవు. అవి ధ్వంసం చేసేది– మొత్తం జాతి ఆత్మను. ఆ జాతి గతం మీద, ఆ గతంలోని వారి ఔన్నత్యం మీద, వారి సృజనపైన, మేధస్సు మీద కూడా ముసుగు కప్పుతుంది'(మన్యంలో మహోదయం/ 22.8.2022) అంటారు ప్రముఖ పాత్రికేయులు డాక్టర్ గోపరాజు నారాయణరావు. అలా వారి దాష్టీకాలకు బలైపోయిన వారిలో అడవిపుత్రులూ ఉన్నారు. 'అల్లూరి ఉద్యమానికి నూరేళ్లు' సందర్భంగా ఆయన కలం వెలువరించిన ఈ వ్యాసం...'అడవితల్లి ఒడిలో నిష్కల్మషంగా పెరిగిన గిరిజనం వలసవాదం మాయలో ఎప్పుడూ పడలేదు. 1768 నుంచి 1922 వరకు దాదాపు 155 ఏళ్లు సాగిన భారత గిరిజన పోరాటాలన్నీ ఇదే విషయాన్ని రుజువు చేస్తున్నాయి. ఆంగ్లేయుల అణచివేత మీద దాదాపు ఆఖరిది అనదగిన విశాఖ మన్య విప్లవంలో అలాంటి ఆత్మగౌరవ జాడ సుస్పష్టం. అడవికీ, అడవి బిడ్డకీ మధ్య గోడలై నిలిచిన చట్టాల మీద తిరుగుబాటు అది. బానిసత్వంలో కూరుకుపోతున్న గిరిపుత్రులు తమదైన స్వేచ్ఛను తిరిగి సాధించు కోవడం కోసం ఒక స్పృహతో రగిలించిన అలజడి అది. అల్లూరి శ్రీరామరాజు లేదా సీతారామరాజు నాయకత్వంలో సాగిన విశాఖ మన్య విప్లవం మహోన్నత చారిత్రక ఘట్టం..' అని 'జాగృతి' అక్షరాంజలి అర్పించింది. మైదాన ప్రాంతంలో పుట్టినా మన్నెంవాసులకు ఆరాధ్యుడు శ్రీరామరాజు. తెలుగునేలకు సంబంధించి ఆయన ప్రస్తావన లేకుండా గిరిజనోద్యమ అధ్యయనానికి పరిపూర్ణత సిద్ధించదు.

ఆ విషయాన్నే డాక్టర్ గోపరాజు 'విశాఖ మన్యానికీ లేదా రంప లోయకూ తిరుగుబాటు కొత్త కాదు. 18వ శతాబ్దం ఆఖరి రోజుల నుంచి అక్కడ అలజడులు కనిపిస్తాయి. ఆ పోరాటాలన్నీ స్వయం పాలన ధ్యేయంగా సాగినవే. ఈ లక్షణాన్ని

పరిపూర్ణంగా ప్రతిబింబించిందే 1922-24 నాటి మన్య విప్లవం. దీనికి ముందటి మన్య విప్లవాలు సహా, దేశం నలుమూలలా జరిగిన గిరిజన పోరాటాలకి ఉన్న తేడా అవి స్థానిక సమస్యల మీద, గిరిజనుల హక్కుల కోసం జరిగినట్టు కనిపిస్తాయి. వాటి ధ్యేయం స్వయంపాలన. పోలీసురాజ్యం మీద ఆగ్రహం. ఆ ఉద్యమాలలో నాయకులు, వారి వెంట నడిచిన వారు అంతా గిరిజనులు. కానీ మన్య విప్లవంలో నాయకుడు మైదాన ప్రాంతం నుంచి వచ్చిన అల్లూరి శ్రీరామరాజు. ఆయనను విశాఖ మన్య ప్రజలు అనుసరించారు' అని శ్రీరామరాజు నాయకత్వాన్ని, దానిపై గిరిజనులకు గల విశ్వాసాన్ని ఆవిష్కరించారు.

'ఆంగ్ల సామ్రాజ్యవాదులకు సింహస్వప్నం.. మన్యవీరుడు, విప్లవతాపసి అల్లూరి సీతారామరాజు' (ఉమాశివప్ర సాద్/18.8.1969) వ్యాసం గిరిజనోద్యమాన్ని వివరించింది. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత వచ్చిన కరవు నివారణ కోసం ప్రభుత్వం ఉపాధి కల్పన పనులు ఆరంభించింది. అలా బ్రిటిష్ ప్రభుత్వం మన్యంలో రోడ్ల నిర్మాణం మొదలుపెట్టింది. గూడెం డిప్యూటీ తహసీల్దార్ అల్ఫ్ బాస్టియన్ బినామీ పేర్లతో కాంట్రాక్టు తీసుకుని,



మన్యంలో మునసబులు, ముఠాదారులను బెదిరించి గిరిజనులను వనికి రప్పించి కూలి ఇవ్వక వేధించేవాడు. బాస్టియన్‌కు రోడ్డు ఓవర్సియర్ సంతానం పిళ్లై తోడయ్యాడు. అలాంటప్పుడే శ్రీరామరాజు మన్యప్రజకు దన్నుగా నిలిచారు. 'తనకెటువంటి బాధ వచ్చినా భరించగలడు కాని. తన కొరకై అమాయక మన్య ప్రజ బ్రిటీష్‌వారి చేతులలో పడే బాధలను చూసి భరించేలేకపోయారు' అన్నది కొసమెరుపు.

హామీల అమలులో అసమానత: గిరి

గిరిజనుల సంక్షేమానికి నిధులు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా, 'సంక్షేమ చర్యలు సమస్యను ఏ మాత్రం పరిష్కరించలేకపోతున్నాయి. దేశంలోని అన్ని ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజనులు రుణగ్రస్తులై ఉన్నారు. 'గిరిజనులకుచేసే వాగ్దానాలకు అమలుకు మధ్య అంతరం పోవాలి' (15.11.1971) అని అప్పటి రాష్ట్రపతి వి.వి.గిరి అన్నారు. దేశజనాభాలో 6.8 శాతం (నాటి జనాభా ప్రకారం) ఉన్న గిరిజనులు నిర్లక్ష్యం చేయబడుతూ ఉండడం, వారు నేటికీ దోపిడీకి గురవుతూ ఉండడం శోచనీయం. దీనిని నివారించినప్పుడే వారిలో అశాంతి తొలగిపోగలదు. గిరిజన భూములు గిరిజనులకు తిరిగి సంక్రమింపచేయాలి' అని శ్రీకాకుళంలో జరిగిన అఖిల భారత గిరిజన మహాసభలో అన్నారు.

సహజ వనరులున్నా....

గిరిజన ప్రాంతంలో సహజ వనరులకు కొదవలేదు. అయితే వసవాసీలకు అవి ఏ మాత్రం ఉపకరిస్తున్నాయన్నది ప్రశ్నార్థకం. నాటి శాసన



సభ్యుడు వావిలాల గోపాలకృష్ణయ్య గిరిజన జీవనంపై ప్రస్తావించిన ఈ అంశాలను 'జాగృతి' (ఆంధ్రలో గిరిజన స్థితిగతుల/10.1.1972) ప్రచురించింది. 'ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, తెలంగాణ మొదలైన ప్రాంతాలలో 6,791 చదరపు మైళ్ళ విస్తీర్ణంలో 1604 గ్రామాల్లో గిరిజనులు నివసిస్తున్నారు. ఈ ప్రాంతాలలో గిరిజనుల ఆర్థిక వనరులు కలప, చందనం, జిగురులు, లక్క, రంగుల చెట్లు, కమలా ఫలాలు, మామిడి. మాంగనీస్, ఇనుము, అల్యూమినియం, బొగ్గు, రాయి, మొదలైన ఖనిజాలు మనకు కనపడతాయి. అట్లాగే మృగ సంపద ఉన్నాయి. వాళ్ల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాల'న్న విజ్ఞప్తి ప్రచురితమైంది.

'గిరిజనులు అనాదిగా బ్రిటీష్ ప్రభుత్వ కాలము నుండి వెనుకబడిన ఏజన్సీ ప్రాంతములలో, కొండచరియలలో నివసించుచుండెడివారు. అందు కొన్ని తెగలవారు ఒకచోట నివాసం లేక జట్లుజట్లుగా గ్రామముల తిరుగుట కద్దు. కాలక్రమేణ వీరు అనేక గ్రామాలలో గిరిజనేతర ప్రజానీకంతో పాటు స్థిర నివాసమేర్పరచుకొని వారితో కలసి మెలసి జీవించడం జరుగుతున్నది. వీరు చాలా అమాయకులు, అజ్ఞానులు. అయితే చాలా నిజాయితీపరులు. సాహసోపేతమైన జీవితం గడుపుతారు. వారి అజ్ఞానాన్ని, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని, వడ్డీ వ్యాపారస్థులు అత్యధిక వడ్డీలకు అప్పులు పెట్టి వాటిని పెంచి, వారిని మోసగించి, అతి స్వల్ప ధరలకు వారి ఆస్తులను వ్రాయించుకొనుట జరుగుతున్నది' (ఏజన్సీ ప్రజల అగచాట్లు/ కె.ఎల్.నరసింహారావు/(20.9.1971)

ప్రస్తుతం భారతదేశంలో సుమారు 12 కోట్ల మంది గిరిజనులు ఉన్నారు. వారందరికి వేర్వేరు భాషలు ఉన్నాయి. గిరిజన సంస్కృతిలో భాగమైన నృత్యాలు, వాయిద్యాలు, మొదలైనవి కూడా వేరువేరుగా ఉంటాయి కానీ అందరిలో సారూప్యత, సామూహికత కూడా కనపడుతూ ఉంటుంది.




వ్యాసం నాటి పరిస్థితిని, గిరిజనుల కష్టనష్టాలను వివరించింది ఈ అక్రమాలపై కొన్నిచోట్ల తిరుగుబాటు లేవడంతో బ్రిటీష్‌ప్రభుత్వం కొంతవరకు దిద్దుబాటు చర్యలకు దిగింది. ఏజన్సీ ప్రాంతంలోని వడ్డీ వ్యాపారాన్ని క్రమబద్ధం చేయడానికి, గిరిజనుల రక్షణకు 'ఏజన్సీ ట్రాక్ట్స్ ఇంటరెస్ట్ అండ్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ యాక్టు' అని 1917లో వచ్చింది. దీని ప్రకారం వడ్డీ వ్యాపారస్థులకు లైసెన్స్‌లు కావాలి. వడ్డీ రేటు నిర్ణీతం అయింది. (అది ఎంతవరకు అమలయ్యిందన్నది వేరే సంగతి) గిరిజనుల స్థిరాస్తులను ఏజన్సీలో ప్రభుత్వ అనుమతి లేకుండ ఎవ్వరూ మార్పిడి చేసుకోరాదు. ఆ విధంగా అనుమతి లేకుండా జరిగే మార్పిడి దాన, దయ, వినిమయ, విక్రయాది ఏ విధమైన మార్పిడి చెల్లనేరదు. దీనివల్ల ఏజన్సీలో రక్షణ ఏర్పడిన మాట వాస్తవమే. అయితే చట్టమునననుసరించి రూల్స్ ఏర్పాటుచేయని కారణంవల్ల చట్టంలోని కొన్ని లోపాల వల్ల, యింకా కొంత శాతం గిరిజనేతరులు గిరిజనుల ఆస్తులను ఆక్రమించడం, తమ కొరకు యితర గిరిజనుల పేర వ్రాయించడం యిత్యాది జరుగుచుండెడివి. అందువల్ల స్వాతంత్ర్యానంతరం పై లోపాలు సవరించి గిరిజనేతరుల చేతిలోకి బోయిన గిరిజన ఆస్తులు తిరిగి వారికి ఇప్పించుటకు వీలుగా 1959లో 'ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ అండ్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ 1 ఆఫ్ 59' వచ్చిందని అప్పటి గిరిజనుల ఇక్కట్లు, చట్టంలోని లొసుగులు, వాటిని సంస్కరించే యత్నాలను 'జాగృతి' వివరించింది.

ప్రస్తుతం భారతదేశంలో సుమారు 12 కోట్ల మంది గిరిజనులు ఉన్నారు. వారందరికి వేర్వేరు భాషలు ఉన్నాయి. గిరిజన సంస్కృతిలో భాగమైన నృత్యాలు, వాయిద్యాలు, మొదలైనవి కూడా వేరువేరుగా ఉంటాయి కానీ అందరిలో సారూప్యత, సామూహికత కూడా కనపడుతూ ఉంటుంది. మన శాస్త్రాలలో చెప్పినట్లుగా సత్యాన్ని పలకటం, ధర్మనిష్ఠ కలిగి ఉండటం అతిథి సత్కారం వంటివి వనవాసులలో ఎక్కువగా కనబడుతూ ఉంటాయి.

మత మార్పిడితో వెంటాడుతున్న సమస్యలు

షెడ్యూల్ కులాలకు (ఎస్సీ), షెడ్యూల్ తెగల (ఎస్టీ) వికాసం కోసం భారత రాజ్యాంగం రిజర్వేషన్ సౌకర్యాలు కలిగించింది. ఎస్సీలు మతం మారితే (ఇస్లాం క్రైస్తవాలలోకి)వారికి రిజర్వేషన్లు వర్తించవు. అదే ఎస్టీలు ఆ మతాల్లోకి (ఇస్లాం క్రైస్తవం) మారినప్పటికీ వారి రిజర్వేషన్లు కొనసాగుతాయి. దేశంలో రిజర్వేషన్ సౌకర్యాలు పొందుతున్న వారిలో 90 శాతం మంది మతం మారిన గిరిజనులే ఉన్నారని తెలుస్తోంది. దీంతో మతం మారని గిరిజనులకు అన్యాయం జరుగుతోంది.

దీనిపై ఇందిరాగాంధీ మంత్రివర్గంలోని (1970) కార్తీక ఉరామ్ అనే ఉరామ్ జన జాతి నాయకుడు ఈ అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ విషయాలను జాయింట్ పార్లమెంటరీ కమిటీకి తెలియజేయాలన్న ఇందిరాగాంధీ సూచన మేరకు కార్తీక్ ఉరామ్ 250 మంది ఎంపీల సంతకాలతో ఆ కమిటీకి వినతి పత్రం అందచేశారు. కమిటీ దీనిపై చర్చ చేపట్టాలని సిఫారసు చేశారు. తిరిగి ఆ ఏడాది డిసెంబర్‌లో 330 మంది ఎంపీల సంతకాలతో వినతిపత్రం అందచేశారు. కానీ



క్రైస్తవశక్తుల ప్రాబల్యం, వాళ్ల ఒత్తిడి కారణంగా ఇందిరాగాంధీ ఆ చర్చను పక్కన పెట్టగా, మంత్రి కార్తీక్‌ఉరావ్ పార్లమెంట్‌లో దుఃఖపూరిత స్వరంతో 40 నిమిషాలపాటు ప్రసంగించారు. 'మతం మారిన గిరిజనులను రిజర్వేషన్‌ల నుంచి తొలగించాల'ని డిమాండ్ చేస్తూ 2006లో వనవాసి కళ్యాణా శ్రమము ఆధ్వర్యంలో, 'జనజాతి సురక్షామంచ్' వేదిక ఏర్పాటైంది. అది 2009లో దేశవ్యాప్తంగా 28 లక్షల సంతకాలు సేకరించి అప్పటి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్‌కు వినతిపత్రం అందచేసింది. ఆ ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. అందులో భాగంగానే 2023 మే, 29న ఆదిలాబాద్‌లో జరిగిన వనవాసీల ర్యాలీ బహిరంగ సభ వివరాలను 'జాగృతి' (5.6.2023) ప్రచురించింది. మతం మారిన వారు తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని అదిలాబాద్ బీజేపీ ఎంపీ సోయం బాబూరావు ఆ సందర్భంగా పిలుపు నిచ్చారు. మతం మారిన గిరిజనులను షెడ్యూల్ తెగల జాబితాల నుంచి తొలగించాలని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తానని చెప్పారు.

ప్రథమ పౌరురాలు 'సంథాల్' ఆడపడుచు

భారత రాష్ట్రపతి పదవిని అలంకరించిన రెండవ మహిళ. అందునా ఒడిశాలోని సంథాల్ తెగకు చెందిన ద్రౌపది ముర్ము. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవాలవేళ ఆధునిక భారతంలో మరొక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఒక గిరిజన మహిళ భారత రాష్ట్రపతి పీఠం అధిరోహించారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న గిరిజనతెగ ఆడపడుచు దేశ అత్యున్నత రాజ్యాంగ పదవికి ఎన్నిక కావడం నిశ్చయంగా విప్లవమే. స్వరాజ్య సమరం నాటి అన్ని వర్గాల త్యాగాలకూ, రక్త తర్పణలకు గుర్తింపునివ్వాలన్నది ఆజాదీ కా అమృతో త్సవ్ లక్ష్యంగా చెప్పుకున్నది నరేంద్రమోదీ ప్రభుత్వం. ఆ త్యాగాల ఫలితంగా లభించిన స్వతంత్ర భారతావనిలో అన్ని వర్గాలకు రాజకీయంగా, సామాజికంగా సమాన ప్రాధాన్యం ఉండాలన్న ఆకాంక్షను ద్రౌపది ముర్ము ఎంపిక ద్వారా బీజేపీ ప్రకటించింది' (రాష్ట్రపతి భవన్‌లో సంథాల్ హూల్/1.8.2022)అంటూ ఆమె ఉన్నతిరకి అక్షర రూపమిచ్చిది 'జాగృతి'. సుదీర్ఘ కాలం తరువాత దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా పదవి చేపట్టిన జస్టిస్ నూతలపాటి వెంకటరమణ, 15వ రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ముతో ప్రమాణ స్వీకారం చేయించడం మరో ప్రత్యేకత.

శ్రీరామరాజు 125వ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలో నెలకొల్పిన ఆయన 30 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ జూలై 4,2022న ఆవిష్కరించారు 'భారతీయులందరి తరపున సీతారామరాజుకూ, ఆయన వెంట నడిచి త్యాగాలు చేసిన గిరిజన వీరులకు పాదాభివందనం చేస్తున్నానంటూ ('అల్లూరి నినాదమే మన ఆయుధం' (11.7.2022) ప్రధాని ఉద్వేగంతో చేసిన ప్రసంగం ఆజాదీ కా అమృత మహోత్సవాలకే మకుటాయమానంగా భాసిల్లేదే నంటే అతిశయోక్తి కాదు' అని 'జాగృతి' పేర్కొంది.

ఆ సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధులు పసల కృష్ణమూర్తి, అంజలక్ష్మి దంపతుల కుమార్తె కృష్ణభారతి, మల్లుదొర మనుమడు బోడి దొరలను ప్రధాని సత్కరించి, వినయపూర్వక సమర్పించిన వందనం సమాచారాన్ని 'జాగృతి' సచిత్రంగా అందించింది. ఇప్పటి వరకు చరిత్రలో ఎక్కడా కనపడని 75 మంది గిరిజను వీరులను జాతీయ వీరులుగా గుర్తించిన కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక విభాగం, ఈ మధ్యనే 'జనజాతి గౌరవం' పేరుతో వారిపై ఒక పుస్తకం ప్రచురించింది.





వ్యాసాలలో నా భవిష్యవాణి తప్పలేదు

సమకాలీన చరిత్రను, సంఘటనలను పద్ధతి ప్రకారం రికార్డు చేయడంవల్ల జాగృతి సంచికలను చరిత్ర ఆధారాలుగా, అమూల్య సంపదగా నేను భావిస్తున్నాను.

జాగృతితో మొట్టమొదటి మీ పరిచయ మెపుడు?

1953 విజయదశమి సంచికతో నా పరిచయం ఆరంభం. అప్పటి నుండి నిరవధికంగా చదువు తున్నాను. అంతకు ముందు సంచికలు కూడా నేను చూశాను. నెల్లూరులో కొచ్చి కృష్ణమూర్తిగారికి జాగృతి వస్తుండేది. వారి నుంచి కొన్ని పాత సంచికలు తీసుకుని తరువాత వడ్లమూడి రామమోహనరావుగారికి అందజేశాను.

పత్రికలలో చాలా అరుదు. మీరు చరిత్ర రచనా పద్ధతిపై జాగృతిలో వ్యాసాలు రాశారు. దానిమీద మీకు అభరుచి ఉందా? సంపాదకుల ఆదేశమా?

అదేంలేదు. 1953 నవంబర్‌లో మొట్ట మొదటి వ్యాసం జాగృతిలో రాశాను. అది– దేశ విభజనలో అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ పాత్ర ఏమిటి? చరిత్ర మీద రాయాలని ప్రత్యేకంగా అనుకోలేదు. అవి కూడా రాశాను. మార్క్సిజం, ఇతర అంశాల మీద కూడా రాశాను.

జాగృతిలో సాహిత్యం ఎప్పుడు మొదలైంది? ముందు నుంచి ఉన్నదా?

మొట్టమొదటి నుంచి భండారు సదాశివరావు ప్రముఖంగా రాస్తుండేవారు. బుద్ధవరపు వెంకట రత్నం కూడా. శండిలా, రత్నం పేర్లతో కూడా వెంకటరత్నం రాసేవారు. సదాశివరావు సాహిత్యం చదివినవారు. 1953 విజయదశమి సంచిక నుంచి కె.ఎం.మున్షీ 'జై సోమనాథ్' నవల అనువాదం వచ్చేది. సదాశివరావే అనువదించారు. ఇది పాఠకులను విశేషంగా ఆకట్టుకుంది. తరువాత 'మానదండ' వచ్చింది. ఈ బెంగాలీ నవలను మద్దిపట్ల సూరి అనువదించాడు. ఇది కూడా విశేషంగా ఆకట్టుకున్నది. ఆది నుంచి కూడా ప్రముఖ సాహిత్యవేత్తల రచనలు ఉండేవి. అనువాదాలు విరివిగా వచ్చేవి. దీనదయాళ్ ఉపాధ్యాయ, కార్మిక నాయకుడు రూయికర్, అటల్ బిహారీ వాజపేయి, శ్యామప్రసాద్ ముఖర్జీ ఇలాంటివాళ్ల వ్యాసాలన్నీ ఎక్కువగా కందర్ప రామచంద్రరావు చేశారు.

మీకు జాగృతిలో బాగా నచ్చిన విషయం ఏమిటి?

సమకాలీన చరిత్రను, సంఘటనలను పద్ధతి ప్రకారం రికార్డు చేయడంవల్ల జాగృతి సంచికలను చరిత్ర ఆధారాలుగా, అమూల్య సంపదగా నేను భావిస్తున్నాను. ఈ డెబ్భై ఐదేళ్లలో ఏది తీసుకున్నా సంపాదకీయాలు, రాజకీయ వ్యాసాలు అమూల్యమైన ఆధారంగా కనిపిస్తాయి.

అంతర్జాతీయ సంబంధాలకి చాలా ప్రాముఖ్యం ఇచ్చారు, కారణం..

ఒక కారణమేమంటే పూజ్యశ్రీ గురూజీ అంతర్జాతీయ సంబంధాలను ఉపన్యాసాలలో పేర్కొనేవారు. బాండుంగ్ కాన్ఫరెన్స్‌పై వ్యాఖ్యానించే వారు. చైనా, రష్యా మైత్రి కొనసాగేది కాదన్న విషయాన్ని గురూజీ భవిష్యత్‌వాణిగా ప్రకటించారు. ఆ కారణంగా అంతర్జాతీయ విషయాల గురించి జాగృతి ప్రచురించి ఉండవచ్చు. అది సరైనదే. అంతర్జాతీయ విషయాలంటే మన విదేశాంగ నీతికి సంబంధించినదనే. విదేశాంగ నీతికి ప్రాధాన్య మివ్వటం ప్రశంసనీయం. పైగా నెహ్రూయే విదేశ వ్యవహారాలు చూసేవారు.

సంస్కృతి అంశాల విషయంలో జాగృతి పాత్ర ఏమిటి? భారతీయ సంస్కృతికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆదరణ కరవైందంటూ కొన్ని సంపాదకీయా లలో ఆవేదన కనిపిస్తుంది.

కల్చర్ అంటే రెండు అర్థాలున్నాయి. జన సామాన్యంలో ఉన్న అర్థం సంగీత, నాట్యశాస్త్రాల వంటివి. ఆ కోణం నుంచి ఎక్కువ వ్యాసాలు వచ్చేవి కావు. దేశం సరైన పద్ధతిలో ఉండాలి, దేశంలోని యువతకి మంచి నడవడిక ఉండాలి..వీటి మీద చర్చ ఉండేది. జీవన విధానానికి సంబంధించిన సంస్కృతి మీద ప్రతీ వారం కాకున్నా కొన్ని వచ్చేవి. కానీ గ్రామ స్వరాజ్యం పేరుతో వరుసగా వెలువడేవి. అన్ని గ్రామీణ ప్రాంతాల సమస్యల్ని చర్చించేవి. వ్యవసాయం, ఆర్థికవ్యవస్థ.. కేవలం భారతీయత, హిందుత్వమే కాదు, సైన్స్ మీద గొబ్బూరి వెంకటానందరాఘవరావు, ఇతరుల వ్యాసాలు వస్తుండేవి. ప్రాచీన భారత విజ్ఞానం, ప్రాచీన గణితశాస్త్రంమీద కూడా చాలా మంది రాశారు.

దిశానిర్దేశం కోసం కాలమిస్టుల సమావేశాలు జరిగేవా?

మొట్టమొదట 1955 డిసెంబర్‌లో ఆర్ఎస్ఎస్‌కు సంబంధించిన కాలమిస్టులు విజయవాడలో కలిశారు. ఆ తరువాత భారతీయ రచయితల సమితి వచ్చింది. ఈ సమితి మాసపత్రికను (తెలుగు) ప్రారంభించింది. దానికి మన్నవ గిరిధరరావు సంపాదకులు.

కాలానుగుణంగా జాగృతిలో మార్పులు వస్తున్నాయా?

వస్తున్నాయి. మొట్టమొదటగా ఫిజికల్ మార్పులు వస్తున్నాయి. కంటెంట్ మార్పులు వస్తున్నాయి. అవన్నీ సర్వసాధారణం. లోతుగా దాని గురించి నేనేమి చెప్పలేను.

జాగృతి గురించి మీ గమనంలో ఉన్న విషయాలు చెప్పండి!


1959 జూన్‌లో అప్పటి సంపాదకులు తూములూరి లక్ష్మీనారాయణ టీబీకి వైద్యం కోసం చీరాల వెళ్లారు. ఆ సమయంలో నేను ఎడిట్ చేశాను. నాకు పెద్ద అనుభవం లేదు. చిన్నవయసు.

ఎడిటింగ్ కూడా రాదు. నా మనసంతా డైలమా. జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకోవచ్చా! లేదా మ్యాథమటిక్స్ రీసెర్చికి వెళ్లాలా? రెండు నెలల తరువాత ఎడిటింగ్ నాకు చాతనయ్యే పని కాదని తేలింది. ఆరుమాసాలకు లక్ష్మీనారాయణ వచ్చారు. ఆ ఒక్క సంవత్సరం ఉండి రీసెర్చ్‌కి వెళ్లాను.

అయితే ఆ సంవత్సరం నేను రాసిన వ్యాసాలు విశ్వనాథ సత్యనారాయణ వంటి వారి ప్రశంసలందుకున్నాయి. విశ్వనాథ నన్ను పిలిపించి అభినందించారు. వేణుగోపాలరెడ్డి సంపాదకులుగా ఉన్నప్పుడు రెండు కాలమ్స్ రాశాను. సమకాలీన రాజకీయాల మీద 'తెరవెనుక'. 'సవేరా డైరీ' మరొకటి. 1985లో 'ది ఎండ్ ఆఫ్ కమ్యూనిజం యుటోపియా' అనే పుస్తకం ఆంగ్లంలో రాశాను. రామమోహన్‌రావు సంపాదకులుగా ఉన్నారు. ఆ పుస్తకం ఆధారంగా 'కమ్యూనిజం అంతమైపోతుంది' పేరుతో ధారావాహిక వ్యాసాలు రాశారు. అది పుస్తకరూపంలో వచ్చింది. జాగృతిలో రాసిన 2, 3 వ్యాసాలు భవిష్యత్తును ప్రిడెక్టి చేసినట్లుగా నిలిచిపోయాయి.

పాకిస్తాన్ నుంచి తూర్పు బెంగాల్ విడిపోతుందా అనే విషయం మీద 1954లో వ్యాసం రాశాను. 17 ఏళ్ల తరువాత విడిపోవడం చూశాం. 1984 డిసెంబర్‌లో రాజీవ్‌గాంధీకి లోక్‌సభలో 402 పైగా సీట్లు వచ్చాయి. దానిమీద రాస్తూ రెండేళ్లలోనే ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత బయలుదేరుతుందని ప్రిడిక్ట్ చేశాను. బోఫోర్స్ మూవ్‌మెంట్ వచ్చింది.

మొట్టమొదటిలో బాపూరావ్ మోఘే ప్రాంతప్రచారక్‌గా ఉన్నప్పుడు ఆయన జాగృతిలో వచ్చే కంటెంట్ గురించి తెలుసుకుంటుండేవారని నేను విన్నాను. జాగృతికి సంబంధించిన సమావేశాలు జరుగుతుండేవి. కొన్నిసార్లు సోమేపల్లి సోమయ్య పాల్గొనేవారు. ఎక్కువ మాట్లాడేవారు కాదు. చాలాసార్లు నెహ్రూ ఫోటో ముఖచిత్రంగా వేస్తుండేవారు. లక్ష్మీనారాయణగారిని ఒక సమావేశంలో నెహ్రూ ఫోటోను మాటిమాటికి



స్వతంత్ర భారత చరిత్రకు వ్యాఖ్యాత

జాగృతి స్థాపన వెనుక ఉన్న తాత్వికత గురించి కొంచెం చెప్పండి.

ఈ ప్రశ్నకు నాకు తెలిసినంత మేరకు సమాధానం చెప్పడానికి ప్రయత్నిస్తాను. నేను 1940, అంటే అస్వతంత్ర భారతంలో పుట్టాను. జాగృతి 1948లో పుట్టింది. ప్రాంతీయ భాషలలో వారపత్రికలు స్థాపించడానికి గురూజీ ప్రేరణ ఉంది. 1925లో డాక్టర్ హెడ్గెవార్ ఆర్ఎస్ఎస్‌ను స్థాపించారు. ఆయన కనిపెట్టిన మూలసూత్రం–ఈ

జాగృతి వారపత్రిక 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భమిది. 'ఆజాదీ కా అమృతోత్సవాలతో పాటు 'జాగృతి' 75 ఏళ్ల వేడుకలు కూడా కలసి వచ్చాయి. ఈ పత్రికతో సుదీర్ఘ బంధం కలిగిన పెద్దలలో ఆచార్య ఎస్వి శేషగిరిరావు, ఆచార్య ముదిగొండ శివప్రసాద్ అగ్రభాగాన నిలుస్తారు. అందుకే ఈ శుభ సందర్భంలో వారి విలువైన అనుభవాలను తెలుసుకుందాం. ఇరువురు జాతీయ భావాల నిధులు. 'జాగృతి'తో ఈ ఇద్దరి అనుబంధం దాదాపు ఐదున్నర దశాబ్దాల నాటిది. చరిత్ర మీద విశేషంగా వ్యాసాలు అందించిన ప్రొ. శేషగిరిరావు కమ్యూనిజం, సమకాలీన రాజకీయాల మీద లోతైన విశ్లేషణలూ చేశారు. భవిష్యత్తుపై ఆయన చేసిన ప్రిడిక్షన్ రెండుమూడు సందర్భాలలో అక్షరాల నిజమైంది. తెలుగు అధ్యాపకునిగా, చారిత్రక నవలా చక్రవర్తిగా, కథకుడిగా నాటకకర్తగా, కవిగా డా. శివప్రసాద్ స్పృశించిన ప్రక్రియలు ఎన్నో. వాటన్నిటికి జాగృతి వేదికయింది. శ్రీపదార్చన, నాగానీక, దశాశ్వమేధ్, చంద్రకళ (సొరక్క-సమ్మక్క) వంటి ప్రసిద్ధ నవలలు ముదిగొండ జాగృతిలోనే వెలువరించారు.

వేయాల్సిన అవసరం ఏముందని అడిగాను. తరువాత క్రమక్రమంగా తగ్గించారు. 1975 నిషేధం తరువాత అంతా సుబ్రహ్మణ్యశాస్త్రి గారు చూస్తుండేవారు.

నార్ల వెంకటేశ్వరరావు సంపాదకీయాలకు చాలా పేరు. ఆయన సంపాదకీయాల కోసం పాఠకులు పేపరు కొనేవారంటారు. ఆయన నాస్తికత్వం ఇవన్నీ సరే. ఆయన సంపాదకీయాలు మంచి స్థాయిలో ఉన్నాయని అనిపించింది. జాగృతి ఎడిటోరియల్స్ గురించి అలాంటి ప్రశంసలు ఉన్నాయా?

జాగృతి సంపాదకీయాలు చాలా గొప్పవి.

జాతి పరాజయానికి కారణం పాశ్చాత్యులు కాదు, హిందువుల అనైక్యత. ఒకవేళ స్వాతంత్ర్యం వచ్చినా కూడా వీరు నిలుపు కోలేరు. డాక్టర్‌జీ 1940లోనే మరణించినప్పటికీ, ఆయన ఏమి చెప్పారో అది 1947లో నిజమైంది. జాగృతి మొదటి సంచిక 1948 డిసెంబర్‌లో వచ్చింది. వెంటనే నిషేధించారు. గాంధీజీ హత్య పరిణామాల చేదు అనుభవం–మనకు ఏ పత్రిక, రాజకీయపార్టీ మద్దతు ఇవ్వలేదు. స్వయంసేవకులు కలిసి జాతీయ భావంతో కొన్ని పత్రికలు స్థాపించాల్సిన అవసరం ఉందనే దృష్టి 1948లో వచ్చింది.

జాగృతికి తెలుగు భాషాభిమానం ఎట్లా ఉంది?

జాగృతి సిద్ధాంతం ఒక్కటే. కేరళీయుడైనా సరే, కశ్మీరువాడైనా మొత్తం

భారతదేశానికి అతని అస్తిత్వం, వారసత్వం ఉంటాయి. వాడు ఏ ప్రాంతానికి చెందినవాడైనా సరే, తను మాతృభాషను వ్యక్తీకరించవచ్చు. ఒకాయన అన్నాడు, భారతీయులందరిదీ ఒకే భాష. అది భారతీ భాష.

ఆ రోజుల్లో జాగృతికి రచనలు అందించినవారి గురించి కొంచెం.

బ్రహ్మాండమైన రచయితలు ఉండేవారు. వారివి కృష్ణాపత్రిక, ఆంధ్రపత్రిక, తెలుగు స్వతంత్ర, మహతి, సాహిత్యపరిషత్ పత్రిక వంటి వాటికి రాసిన లబ్ధప్రతిష్టులు వారంతా. జాగృతి వచ్చిన తర్వాత కొత్త వారధి ప్రారంభమైంది.

పాత జాగృతులలో చరిత్రకు విశేష ప్రాధాన్యం కనిపిస్తుంది. కథలు, నవలలు, చరిత్ర గురించి ఉన్నాయవి. దీనికి ప్రత్యేక కారణం ఏదైనా ఉందా?

రెండు విషయాలు. ఒకటి గత వైభవ పున రుద్ధరణ. చరిత్ర తెలియనివాడు చరిత్ర హీనుడవుతాడు. శివాజీ తెలియదు, పురుషోత్తముడు ఎవరో తెలియదు. ఒకవేళ తెలిసినా మెకాలే భావాలతో వక్రీకరించిన చరిత్ర. కాబట్టి నిజమైన చరిత్రను అందించాలన్న ఆశయం అక్కడ ఉంది. స్వరాజ్యాన్ని సురాజ్యంగా మార్చుకోవాలన్న భావన. ఇందుకు చరిత్ర ఒక వాహికగా ఉపయోగపడుతుంది.

జాగృతి 75 సంవత్సరాల క్రితమే సెక్యులరిజం అన్న పదం ఉపయోగించింది.

ఆ వాదాన్ని రాజ్యాంగంలో 1976లో బలవంతంగా కమ్యూనిస్టులు ఇందిరాగాంధీ చేత చేర్పించారు. దాన్ని రాజ్యాంగం నుంచి తొలగించమని ఇప్పుడు నేను గౌరవ ప్రధానిగారికి మనవి చేస్తున్నాను. అది ఎమర్జెన్సీ అవశేషం. ఇందిరాగాంధీ బాధితుల్లో నేను ఒకణ్ణి. నన్ను ముషీరాబాద్ సెంట్రల్ జైల్లో పడేశారు. నా తప్పేమిటో తెలుసా! భారత మాతాకు జై అనడం. వాస్తవంగా సెక్యులరిజం అంటే హిందూయిజం. అలా కాకపోతే ఇండియాలో 20 కోట్లమంది ముస్లింలు సుఖజీవనం సాగిస్తారా? హిందువులే కాదు ఏ ఇతర మతస్థులు ఇంతకాలం సంఘర్షణ లేకుండా జీవించగలిగేవారా?

అయోధ్య పరిణామాలని జాగృతి ఎట్లా ప్రతిబింబించింది?

బాగా కవర్ చేసింది. అయోధ్యే కాదు, గోహత్యా నిరోధోద్యమాన్ని కూడా బలపరిచింది. గోవా విలీనోద్యమాన్ని సమర్థించింది జాగృతి. శివాజీ త్రిశతి జయంతిని ఒక ఉద్యమంలా నడిపారు. జేపీ సంపూర్ణ విప్లవాన్ని స్వాగతించింది. అయోధ్య ఉద్యమం తరువాత జాగృతికి మరింత ఆదరణ వచ్చింది. ప్రముఖ రచయితలందరూ జాగృతితో అసోసియేట్ కావడం మొదలుపెట్టారు. మిగతా పత్రికలు అయోధ్య సమాచారం విషయంలో పాక్షికంగా ఉండేవి.

జాగృతి ప్రత్యేక సంచికలను గురించి చెబుతారా? ఒకే సంవత్సరంలో నాలుగు ప్రత్యేక సంచికలు కనిపించాయి.



75 సంవత్సరాలు ఎన్నెన్ని ఒడుదొడుకులు, ఎన్నెన్ని ఆటుపోటులు, భారతదేశ చరిత్ర ఎన్ని పరిణామాలు చెందిందో అన్ని పరిణామాలు కూడా జాగృతి పత్రిక పొందింది. పత్రికలో శీర్షికలు మారినయి. స్వరూపం మారింది. రచయితలు మారిపోయారు. సంపాదకులు మారారు. కానీ మూలమైన ఆదర్శం మాత్రం మారలేదు.

అపుడు జాగృతి టాబ్లాయిడ్ సైజులో వచ్చేది. ప్రత్యేక సంచిక మాత్రమే పుస్తకంలా వచ్చేది. వీటిలో దీపావళి సంచిక ముఖ్యమైంది. జాగృతికి వనరులు చాలా తక్కువ, అయినా వేసేవారు. కోటలు గురించి, నదులు గురించి, పర్యావరణం గురించి ఎన్నో... చాలా వైవిధ్యంతో వెలువరించేవారు.

జాగృతిలో వచ్చిన కొన్ని శీర్షికలు గురించి చెపుతారా?

మన్నవ గిరిధరరావుగారు 'ఇచ్ఛావర్తన్' రాస్తుండేవారు. వజ్రనఖ పేరుతో దోనెపూడి వెంకయ్యగారి శీర్షిక వచ్చేది-కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా. ఎన్.వి.శేషగిరిరావు వ్యాసాలు. వీరంరాజు వెంకటేశ్వర్లు భూభ్రమణం వచ్చేది. నేను ఎమర్జెన్సీ సమయంలో శక్తిపుత్ర పేరు మీద రాసేవాడిని. గరిమెళ్ల సత్యనారాయణగారు జాతీయ, అంతర్జాతీయ అంశాలు చాలా కూలంకషంగా రాశారు. వాకాటి పాండురంగారావుగారు రాసేవారు. ఓగేటి అచ్యుత రామశాస్త్రిగారు గేయాలు రాసేవారు. కందర్ప రామచంద్రరావు, మున్సిబ్ మెజిస్ట్రేట్ కాకుమాను తారానాథ్ చాణక్య పేరు మీద రాశారు. అలమనేని ప్రజాపతి, వెన్నముద్దల నరసింహారెడ్డి, పోగి (పులుసుగోపిరెడ్డి), స్వాతి - శేషగిరిరావు వీరంతా శీర్షికలు నిర్వహించేవారు. ధారావాహికలు రాసేవారు.

75 సంవత్సరాల జాగృతి మీద మీ అభిప్రాయం.

జాగృతిని ఒక పత్రికగా భావించటం లేదు. ఒక సంస్థగా, ఒక చైతన్య వేదికగా ఒక జాతీయ శక్తి కేంద్రంగా భావిస్తాను. నేను ఇంకొక మాట చేరుస్తాను. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశ చరిత్రకి నిజమైన వ్యాఖ్యాత అని అనుకోవచ్చు.

మీ మీద జాగృతి ప్రభావం ఏ విధంగా ఉంది.

విపరీతంగా ఉంది. అందులో అనుమానం ఏముంది? జాగృతిలో నాకు గుర్తింపు వచ్చి ఎదిగిన తరువాతనే భారతి, ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రికలలో 1960వ దశకంలో విజృంభించాను. కాని మొట్ట మొదటగా భిక్షపెట్టింది జాగృతే. మహా మల్లీయమ్ అనే నాలుగువారాలు వరుసగా నాటికలు వస్తే అప్పుడు నాకిచ్చిన పారితోషికం ఆరు రూపాయలు.

భారతీయత వరకు తెలుగు సమాజం మీద జాగృతి ప్రభావం ఏమిటి?

చాలా ఉంది. దేవాలయాల ఉద్యమం కాని, అయోధ్య కానివ్వండి, వీటికి జాగృతి కేంద్ర బిందువు. 75 సంవత్సరాల్లోను జాగృతి ఎన్నడూ రాజీ పడలేదు. సంపాదకీయాలు తీవ్రంగా ఉండేవి. ఒక ఆదర్శం కోసం, ఒక జీవన వ్యవస్థ కోసం, హిందుత్వ సిద్ధాంతం కోసం నిలిచింది. మన పత్రిక అడ్వర్టైట్‌మెంట్లు రావడానికి అనుకూలంగా ఉంటుందా, ఉండదా అనేదానిని పట్టించుకోలేదు. నల్గురి దగ్గర బిచ్చం మెత్తుకొని పత్రిక నడుపుతాం కానీ ఏనాడూ ఆదర్శాల విషయంలో మేం రాజీపడం. చైనా దాడి చేసినపుడు జాగృతి చాలా బలంగా నిలబడింది. జాగృతి తర్వాత కూడా చాలా పత్రికలు వచ్చాయి. ముందొచ్చిన పత్రికలో నిలిచిన పత్రిక ఏమీ కనవడటం లేదు. నెల్లూరులో జమీన్‌రైతు ఉందంటారు. 75 సంవత్సరాలు ఎన్నెన్ని ఒడుదొడుకులు, ఎన్నెన్ని ఆటుపోటులు, భారతదేశ చరిత్ర ఎన్ని పరిణామాలు చెందిందో అన్ని పరిణామాలు కూడా జాగృతి పత్రిక పొందింది. పత్రికలో శీర్షికలు మారినయి. స్వరూపం మారింది. రచయితలు మారిపోయారు. సంపాదకులు మారారు. కానీ మూలమైన ఆదర్శం మాత్రం మారలేదు. 75 సంవత్సరాల జాగృతి భారతదేశ సాంఘిక, సాంస్కృతిక, రాజకీయ, మత, సామాజిక, సాహిత్య చరిత్ర. అదే జాగృతి చరిత్ర


లక్ష్మీ దేవి దీవెనెలతో మీ జీవితంలో కాంతులు
విరజిమ్మాలని,మీ ఇంట సుఖ సంతోషాలు,
సిరి సంపదలు వెల్లివిరియాలని కోరుకుంటూ...
మీకు, మీ కుటుంబ సభ్యులకు
దీపావళి
శుభాకాంక్షలు
సాయిలోకేష్ కుమార్
బిజెపి రాజంపేట పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు
98 6666 6565
/SailokeshKumarbjp
@SaiLokeshKumar1
Sailokesh_Kumar



శత సహస్ర బాహువులతో సేవా కార్యక్రమాలు

- నిస్వార్థ సేవకు సంఘం చిరునామా
- దివిసీమ ఉప్పెన నుంచి నిన్నటి బాలాసోర్ రైలు దుర్ఘటన వరకు
- విద్యావైద్య సేవల్లో అగ్రగామి

భగవత్ సంకల్పమే హిందూ రాష్ట్రం. ఈ సమాజంలో ప్రతి వ్యక్తి ఈ రాష్ట్ర పురుషుని అంశమే. అలాంటి దివ్యాంశ సంభూతుడైన వ్యక్తి, ఏ రకమైన వివక్షకు లోను కాకూడదు. హిందూ సమాజంలోని ప్రతి వ్యక్తికి సేవ చేయడం భగవద్ ఆరాధనతో సమానం.

– పరమ పూజనీయ శ్రీ గురూజీ

వయం హిందూరాష్ట్రాంగభూతా అని నిత్యం ప్రార్థనలో ఉద్ఘవించే సంఘ స్వయంసేవకులు గత 98 సంవత్సరములలో సమాజానికి, సమాజంలో వ్యక్తులకు ఏ రకమైన బాధకలిగినా తక్షణమే స్పందించారు.

సంఘ ప్రారంభం నుండి నేటి వరకు జరిగిన అన్ని సంఘటనలలో స్వయంసేవకులు సదా సర్వదా ముందు నిలబడి పనిచేశారు.

హర్యానాలో దబ్వాలిలోని డీఏవీ స్కూల్‌లో 450 మంది చిన్న పిల్లలు, తల్లులు, అన్ని వయసుల వారు అగ్ని ప్రమాదంలో చిక్కుకున్నప్పుడు స్థానిక నగర సహ కార్యవాహ శ్రీ అశోక్ వధేరా తన ప్రాణాన్ని లెక్క చేయకుండా అగ్ని శిఖలలో పదే పదే ప్రవేశించి 15 మంది చిన్నారులను కాపాడి తాను అగ్నికి ఆహుతై మరణించడం స్వయంసేవకులలో సమాజ, దేశభక్తికి ఒక గొప్ప ఉదాహరణ. వందలాది మంది స్వయంసేవకుల బలిదానాల ద్వారా ఒక పాధేయాన్ని నిర్మించారు. వందలాది సందర్భాలలో కోట్లాది మందికి సహాయ సహకారాలు అందించారు స్వయంసేవకులు. 1977 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ లోని దివిసీమలో సముద్ర తుఫాను నుండి ప్రారంభించి, జూన్ 2, 2023 ఒరిస్సా రాష్ట్రం బాలాసోర్లో సంభవించిన ఘోర రైలు దుర్ఘటన వరకు వందలాది సంఘటనలలో వేలాదిమంది స్వయం సేవకులు సేవలను అందించారు.

RSS అంటే "Ready for Selfless Service" ఈ క్రొత్త నిర్వచనం రావటానికి కారణం దివిసీమ తుఫానులో సర్వం కోల్పోయిన లక్ష మందికి స్వయంసేవకులు అందించిన సహాయ సహకారాలే. 30 అడుగుల పైకి ఎగిసిన సముద్ర అలల తాకిడికి వందల గ్రామాలు కనుమరుగైనాయి. 20వేల మంది ప్రాణాలు కోల్పోయారు, వేలాదిగా పశువులు మరణించినప్పుడు, భయంకర వ్యాధులు సోకే సమయంలో స్వయంసేవకులు 'శవసేన'గా ఏర్పడి మరణించిన మన సోదరులకు అంత్యక్రియలు జరపడం, పశువుల కళేబరాలను పూడ్చడం, అలాగే లక్షలాది మందికి సహాయ సామాగ్రి అందించడంలో అన్ని సంస్థలకు, ప్రభుత్వ వ్యవస్థకు సైతం మార్గనిర్దేశం చేశారు. ఇంత పెద్దఎత్తున జరుగుతున్న సేవా కార్యక్రమాలను పర్యవేక్షించడం కోసం అప్పటి రాష్ట్ర మంత్రి మండలి వెంకట కృష్ణారావు ఆనాటి ప్రాంత ప్రచారకులు సోమేపల్లి సోమయ్యను తనతో ప్రభుత్వ హెలికాప్టర్లో తీసుకెళ్లడం మన సేవాకార్యం ఆవశ్యకతను, ప్రాముఖ్యతను సూచిస్తుంది. ఈ సేవాకార్యం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించింది. దీనదయాళ్ పురం అనే గ్రామంతో పాటు ఇతర గ్రామాలను నూతనంగా నిర్మించారు స్వయం సేవకులు. మొత్తం 1352 మంది స్వయంసేవకులు నెలల తరబడి దివిసీమలో ఉండి పనిచేశారు. అందుకే అప్పటి సర్వోదయ నాయకుడు ఆర్ఎస్ఎస్‌ను "రెడీ ఫర్ సెల్ఫ్ లెస్ సర్వీస్" అని నిర్వచించారు.'ప్రకృతి విరుచుకుపడి ఈ ప్రాంతంలో (దివిసీమ) ప్రళయాన్ని సృష్టించింది. కళ్లతో స్వయంగా చూస్తే తప్ప నమ్మలేనంతటి వినాశనాన్ని కలిగించింది. ధైర్యాన్ని రెండు చేతులతో పడిసిపట్టుకొని ప్రకృతి విసిరిన ఈ చాలెంజిని మనం ఒకే జాతిగా ఎదుర్కొందాం' అని దివసీమ పర్యటనలో పూజనీయ బాలాసాహెబ్ దేవరస్ గొప్ప వ్యాఖ్య (జాగృతి/ 16.2.1977) చేశారు. ఈ సంచికలోనే



దీపావళి
శుభాకాంక్షలు





డా॥ కవితా రెడ్డి
నిజామాబాద్

ప్రచురించిన వార్తా కథనం 'శత సహస్ర బాహువులతో సేవా కార్యక్రమాలు' దివిసీమను ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలు ఆదుకున్న తీరును అద్భుతంగా వర్ణించింది.

1947 దేశ విభజన సమయంలో, 1950లో బంగ్లాదేశ్ హిందువులపై మూకుమ్మడి దాడులు, 1966 బిహార్ క్షామం, 1978 యమునా నది వరదలు, 1979లో మోర్వి జలాశయం డ్యాం తెగినప్పుడు, 1983 అస్సాం మతకల్లోలాలు, 1984 భోపాల్ గ్యాస్ ప్రమాదం, 1987-88 గుజరాత్‌లో కరవు, 1991 ఉత్తర కాశీ భూకంపం, 1993 లాతూర్ భూకంపం, 1987 గోదావరి వరదలు, 1996 చర్ఖి దాద్రిలో జరిగిన విమాన దుర్ఘటన, 1994 సూరత్ ప్లేగు వ్యాధి, 1997 ఒరిస్సాలో ఆకలిచావులు, జూన్ 2, 2023న ఒరిస్సా బాలాసోర్ రైలు దుర్ఘటన ఇవన్నీ జాతీయ విపత్తులే. లక్షలాది ప్రజలు నిరాశ్రయులు కాగా, వేలాదిగా ప్రాణ నష్టం. వేల గ్రామాలు ప్రభావితమయ్యాయి. సంఘ స్వయంసేవకులు వీటి అన్నింటిలో ముందు నిలబడి సేవ చేశారు.

వీటి అన్నింటికీ మించినది 2019 కరోనా వ్యాధి. ఈ భయంకరమైన అంటువ్యాధి సమస్త మానవాళిని అతలాకుతలం చేసింది. దాదాపు 69 లక్షలమంది మరణించారు. భారతదేశంలోనే ప్రభుత్వం వెల్లడించిన గణాంకాల ప్రకారం 5.24 లక్షల మంది చనిపోయారు. నాలుగున్నర కోట్ల మందికి ఈ వ్యాధి సోకింది. కోట్లమంది ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వేలాది కిలోమీటర్లు కాలినడకన వలస వెళ్లారు.

కరోనా సమయంలో స్వయంసేవకులు నిర్వహించిన కార్యక్రమాల వివరాలు జాగృతి/ 18.5.2020 ఈ అంశాలతోనే వెలువడింది. ముఖపత్ర కథనం 'కరోనా భారతంలో సేవాపర్వం'.

వలసలు వెళుతున్న 54 లక్షల మందికి భోజన సదుపాయం కల్పన. 45 లక్షల రేషన్ కిట్స్ పంపిణీ.



ఎక్కా చంద్రశేఖర్
క్షేత్ర సేవా ప్రముఖ్, ఆర్ఎస్ఎస్
(తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక)



2,296 సహాయక కేంద్రాల నిర్వహణ. కొన్ని వందల ఐసోలేషన్ సెంటర్ల ఏర్పాటు. 1,91,661 తాత్కాలిక గృహాల నిర్మాణం. అన్నింటికి మించి కొన్ని లక్షల మాస్కులు వెనువెంటనే సిద్ధం చేశారు.

తెలంగాణ రాజధాని భాగ్యనగర్‌లో రోజుకు 14 గంటల చొప్పున మూడు నెలల పాటు నిర్వహించిన కాల్‌సెంటర్ ద్వారా వేలాదిమందికి వైద్యసలహాలు, సహాయం లభించాయి. 50 మంది ప్రముఖ వైద్యులు, వందమంది కాల్ సెంటర్ వాలంటీర్లు మూడు వేల గ్రామాల ప్రజల నుంచి కాల్స్ తీసుకుని సేవలు అందించారు. కరోనా తరువాత సంఘ పెద్దల మార్గదర్శనంలో ప్రస్తుతం నడుస్తున్న 25 పెద్ద ఆసుపత్రులతో పాటు అనేక వైద్య కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించారు. లక్ష గ్రామాల్లో ఏదో ఒక రూపంలో వైద్య సేవలు విస్తరించాలని నిర్ణయించారు.

తాత్కాలికమైన, అత్యవసర సమయాలలో సేవలు అందించే సంస్థలు దేశంలో వేలాదిగా ఎల్లప్పుడూ పనిచేస్తున్నాయి. దేశమంతటా సంఘం వ్యాప్తి చెంది ఉండడంతో దేశంలో ఏ మూల, ఏ ఆపద ఏర్పడినా సంఘ స్వయంసేవకులు వెంటనే చేరగలగటం సమాజంలో గొప్ప విశ్వాసాన్ని నిర్మించింది. హిందూ చైతన్యానికి ఒక చక్కటి సామాజిక భూమికను స్వయంసేవకులు నిర్మించారు. అయితే కరోనా, లాక్‌డౌన్ వంటి క్లిష్టపరిస్థితులలో సేవ మృత్యువుతో పోరాటమే (లాక్‌డౌన్ కాలంలో సేవ మృత్యువుతో పోరాటం/ వి.భాగయ్య వ్యాసం, 18.5.2020).

దీర్ఘకాలిక పరిష్కారాలకు పనిచేయటం సంఘ సేవా కార్యక్రమాల విశేషత. ఇప్పటివరకు సంభవించిన అన్ని వైపరీత్యాలలో తాత్కాలికంగా సమాజానికి అనేక సేవలు అందించి, నష్టపోయిన లక్షలాది మంది జీవితాల్లో విశ్వాసాన్ని నిర్మించే దిశగా అనేక సేవా ప్రకల్పాలను సేవాభారతి ఆధ్వర్యంలోనో, ఇతర సేవా సంస్థలను స్థాపించి కొనసాగించడం ప్రత్యేకత.

1991లో ఉత్తరకాశీ, తెహ్రీ జిల్లాల్లో సంభవించిన భూకంపానికి వందలాది గ్రామాలలో దాదాపు 20,700 ఇళ్లు కూలిపోయాయి. లక్షల మంది నిరాశ్రయులయ్యారు. ఉత్తరాంచల్ భూకంప పీడిత సహాయ సమితి ద్వారా సహాయ కార్యక్రమాలు ప్రారంభించి 10 గ్రామాలను పునర్ నిర్మించారు. 18 దేవాలయాలు నిర్మించారు. ఉత్తర కాశీ జిల్లాల్లో ఒక బ్లాక్ లోని అన్ని గ్రామాలను గ్రామీణ వికాసం కింద దత్తత తీసుకున్నారు. 26 గ్రామాలలో 28 విద్యా కేంద్రాలు నిర్మించారు. ఒక జూనియర్ కళాశాల, మూడు హైస్కూళ్లు,10 ప్రాథమిక పాఠశాలలు స్థాపించారు. వృత్తి శిక్షణ ప్రారంభించారు. పర్వత ప్రాంతంలోని వందలాది ప్రజలకు టైపింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, కాన్వాస్ బాగ్స్ తయారు చేయుట, ఆపిల్, టొమాటో సాస్ లాంటి వస్తువుల తయారీని నేర్పించి స్థిరపరిచారు. ఉత్తర కాశీ నుండి గంగోత్రి, టిబెట్ సరిహద్దు వరకు ఈ గ్రామాలు కొండపైన ఉంటాయి. గత 30 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు కొనసాగించడం మన శాశ్వత దృష్టి కోణాన్ని సూచిస్తుంది.

ప్రతి ప్రకృతి వైపరీత్యం తరువాత ఇలాంటి అనేక పెద్ద సంస్థలు ఏర్పడి, వందలాది సేవా ప్రకల్పాలను ప్రారంభించాయి. దేశం మొత్తంలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో నిపుణులతో వందలాది మందికి శిక్షణ ఇస్తున్నారు.

ఏకల్ విద్యాలయం: ఇది ఒక అద్వితీయమైన సేవా ఉద్యమం. మాననీయ భావురావు దేవరస్‌జీ ప్రేరణతో ఆయా రంగాలలో అత్యున్నత పదవులు అలంకరించిన నలుగురు గృహస్థ కార్యకర్తలు దక్షిణ

శివానంద పిల్లల మరియు ప్రసూతి ఆసుపత్రి

ప్రభుత్వ ఆసుపత్రి వెనుక, కరీంనగర్, ఫోన్: 0878-2264853, 6451853



పత్రికొక్కటి చాలు పదివేల సైన్యంబు
పత్రికొక్కటున్న మిత్రకోటి
ప్రజకు రక్షలేదు పత్రికలేకున్న
వాస్తవమిది నార్లవారి మాట



పత్రికా రంగంలో వెలుగులు విరజిమ్ముచూ
75 వసంతాలు పూర్తి చేసుకుంటున్న
జాగృతి వారపత్రికకు

దీపావళి శుభాకాంక్షలు



డా॥ఎడవల్లి విజయేంద్రరెడ్డి
ఎం.డి.
పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు

డా॥ఎడవల్లి శైలజ
ఎం.డి.(OBG)
స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు





బిహార్ కొండ ప్రాంతాలలో సేవా కార్యక్రమాలు చేయాలని సంకల్పించారు. గిరిజనుల మధ్యలో కొంతకాలం నివసించి, ఎక్స్పీరిమెంటల్ లెర్నింగ్ ద్వారా వచ్చిన ఆలోచనే ఏకల్ విద్యాలయాలు. గిరిజన ప్రాంతాలలో, సముద్ర తీరాలలో, సరిహద్దు ప్రాంతాలలో, మారుమూల ప్రదేశాలలో, అత్యంత బీద బస్తీలలో, పాఠశాలకు వెళ్లి విద్యను అభ్యసించ లేని లక్షలాది చిన్నారుల జీవితాలలో విద్యాజ్యోతిని వెలిగించడమే ఏకల్ విద్యాలయాల ప్రకల్పం.

విశ్వహిందూ పరిషత్, వనవాసి కళ్యాణ పరిషత్, రాష్ట్రీయ సేవాభారతి చేపట్టిన ఈ సేవాకార్యం చక్కటి ఫలితాలను సాధించినది. విశ్వహిందూ పరిషత్ జనహిత సంస్థల ఆధ్వర్యంలో కేవలం 25 సంవత్సరాల కాలంలో లక్ష స్థానాల్లో లక్ష పాఠశాలలు ప్రారంభించి నిర్వహిస్తుండడం ఒక గొప్ప విజయం. వీటి నిర్వహణకు అయ్యే కోట్లాది రూపాయలను సమాజం నుండి సేకరించడం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయ సంతతికి సంబంధించిన వారు సమకూర్చటం విశేషం. బిహార్, ఝార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్‌లలో, ప్రత్యేకించి దేశ విభజననే కోరుకునే అనేక శక్తులను నిర్వీర్యం చేయగలిగిన సేవాకార్యం ఈ ఏకల్ ఉద్యమం. నక్సలిజంతో ప్రభావితమైన వందల గ్రామాల్లో జాతీయ భావనకు ప్రవేశం లభించింది ఈ కార్యక్రమం కారణంగానే. విద్యవైద్యంతో పాటు సమరసత, సామాజిక నేతృత్వం చాలా అవసరం. వందలాది హాస్టళ్లు, విద్యా వైద్య కార్యక్రమాల ద్వారా సామాజిక మార్పునకు బాటలు పడ్డాయి.

పరమ పూజనీయ సర్ సంఘచాలక్ మోహన్‌జీ దక్షిణ బిహార్‌లోని రాణిగంజ్ గ్రామీణ శాఖ వార్షికోత్సవానికి వెళ్లారు. దానికి దాదాపు గ్రామం మొత్తం హాజరైంది. వనవాసి గ్రామంలో నక్సలిజం ప్రభావం ఉన్నది. శాఖ పరిచయం ఎలా జరిగిందని ప్రశ్నించిన మోహన్‌జీ వారి మాటలు విని ఆశ్చర్యంతో పాటు సంతోషం వ్యక్తం చేశారు. 'మాకు పాఠశాల లేదు. పాఠశాల నడిపి మా పిల్లలకు చదువు నేర్పమని తాలూకా కేంద్రంలోని కొద్దిమంది సంఘ వారిని వెళ్లి సహాయం అడిగాము. నక్సలైట్ భావాలు ఉన్నవారు కదా? మీరు నడపవచ్చు అన్నప్పుడు, మాకు ఆయుధం (తుపాకీ) పట్టడం వచ్చు కానీ చదువు చెప్పటం రాదు అని చెప్పాం. స్వయంసేవకులు విద్యాభారతి కార్యకర్తలను పంపడంతో గుడి,బడి నిర్మాణం పూర్తి చేశాం. అప్పటి నుంచి శాఖ ప్రారంభం అయింది' అని గ్రామస్తులు వివరించారు. సేవా కార్యక్రమాల కారణంగా వందల గ్రామాల్లో ఇలాంటి మార్పు సాధ్యమైంది. 'Seva is an extention of Shakha' అని పరమపూజనీయ సర్‌సంఘచాలక్ బాలసాహెబ్ జీ అనేవారు. అదే మన పని అనుభవం.

ఆరోగ్యమిత్ర ప్రకల్పం, అస్సాం క్షేత్రం: నేడు ఈశాన్య రాష్ట్రాల్లో అనేక మార్పులు చూస్తున్నాము. దేశం పట్ల వ్యతిరేకత, విభజన ఉద్యమాలు, క్రైస్తవ, ముస్లిం ఛాందసవాదుల ఆగడాలు, టెర్రరిస్టు సంస్థలు, అనేక హింసాత్మక సంఘటనలు, పెద్దపెద్ద ఉద్యమాలు, జనాభా అసంతులనం...లాంటి విషయాలతో సంఘ ప్రవేశానికి దుర్భేద్యమైన పరిస్థితుల నుంచి బయటపడుతున్నాము. వివేకానంద రాక్ మెమోరియల్, కన్యాకుమారి సేవావృతులు ఏకనాథ్ రానడేజీ మార్గదర్శనంలో గత 50 సంవత్సరాల పైబడి విద్యాభారతి, వనవాసి కళ్యాణ పరిషత్, సేవాభారతి లాంటి సంస్థల ఆధ్వర్యంలో స్వయంసేవకులు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సేవ ద్వారానే సమాజ హృదయాన్ని జయించగలమని మన పూర్వ సర్ కార్యవాహ శేషాద్రిజీ చెప్పేవారు. ఈశాన్య రాష్ట్రాల యువతీయువకుల నుంచి సామాజిక నేతృత్వానికి ఆధారం ఆరోగ్య మిత్రయోజన. మాన్యులు భాస్కరరావుజీ 60 సంవత్సరాలుగా అస్సాంలో ప్రచారక్‌గా పనిచేస్తున్నారు. కోల్‌కత్తాకు చెందిన డాక్టర్ బెనర్జీతో కలసి 'ఆరోగ్య మిత్ర' అనే కార్యక్రమం చేపట్టారు. హోమియో మందులతో వైద్యసేవ. ముందుగా నాలుగు ఐదు గ్రామాల్లో శిక్షణ ఇచ్చారు. తదుపరి చక్కటి సంఘటన తంత్రాన్ని నిర్మించారు. సుదూర ప్రాంతాలు.. అంటే రెండు రోజులపాటు నడవ వలసిన గ్రామాలకు, కొండల మధ్యలోని గ్రామాలకు సైతం సేవలను విస్తరించారు.

ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాలలో ఏ రకమైన గౌరవ వేతనం లేకుండా, పూర్తిగా స్వచ్ఛంద సేవ ద్వారా ఐదువేల గ్రామాలకు ఆరోగ్య మిత్ర విస్తరించింది. ఇందులో కేవలం ఉచిత హోమియో శిక్షణ మందుల పేటీ ఇస్తారు. ఆరోగ్యమిత్రకు రోజులో గంట కేటాయించాలి. ఇంటింటికీ వెళ్లి అవసరమైన వాటికి మందులు ఇవ్వాలి. నెలలో ఒకరోజు శిక్షణ తరగతులకు రావాలి. దేశభక్తికి సంబంధించిన సంస్కారాన్ని బోధిస్తారు. ఇలా ఈ సేవలు 5000 గ్రామాలకు విస్తరించడం దేశంలో కార్యకర్తలకు ఒక ప్రేరణ. వీరిలో అన్ని మతాలవారు ఉన్నారు. ప్రస్తుతం దేశంలో పదివేల ఆరోగ్యమిత్ర సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

2019లో సేవాదిశా పేరుతో జరిగిన సేవా కార్యక్రమాలు సర్వేక్షణలో ఏకల్ విద్యాలయాలు కాకుండా సంఘ స్వయంసేవకులు 35,560 సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.వీటిలో విద్య 11,670, ఆరోగ్యం 8651, సామాజిక కార్యక్రమాలు 9416 , స్వావలంబన 5913 ఉన్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో విశేష సేవలు

వాత్సల్య సింధు: హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరిలో 1990లో అనాథ బాలురకు 'వాత్సల్యసింధు' పేరుతో బాలుర ఆవాసం ప్రారంభమైనది. ప్రస్తుతం 12 ఆవాసాలు నడుస్తున్నాయి. 700 మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారు. 30 సంవత్సరాల

తరువాత ఇవి స్వతంత్ర సంస్థలుగా రూపుదిద్దుకున్నాయి. ఈ ఆవాసాల నుండి 10 మంది ప్రచారకులు వచ్చారు.

వైదేహి ఆశ్రమం: నిరాశ్రిత బాలికల ఆవాసం వైదేహి ఆశ్రమం. భాగ్యనగరంలోని ఈ ఆవాసం ప్రత్యేకతను సంతరించుకుంది. వందలాది మంది దాతల సహకారం, అనేకమంది పీఠాధిపతులు, స్వామీజీల ఆశీర్వచనం, పరమపూజనీయ సర్‌సంఘచాలక్ మొదలు సంఘ అఖిల భారతీయ అధికారుల ఆశీర్వాదం లభించింది ఇందులో ప్రస్తుతం 80 మంది అమ్మాయిలు ఉన్నారు. తల్లిదండ్రులను కోల్పోయి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉండే పదేళ్ల లోపు బాలికలకు మాత్రమే ఇందులో ప్రవేశం ఉంటుంది. ఈ వైదేహి ఆశ్రమం ఆసరాతో 70 మంది అమ్మాయిలు గృహిణులుగా స్థిరపడ్డారు. ఈ అనుభవంతో నూతన ప్రకల్పాలు మహిళావికాస్, కిశోరీ వికాస్ వంటివి ప్రారంభమయ్యాయి.

సాందీపని ఆవాసం, (పాలమూరు): బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు విశేష కృషికి సంకల్పించిన సాందీపని ఆవాసం ద్వారా సుమారు 3 వేల మంది బాలకార్మికులను విద్యావ్యవస్థలోకి తీసుకువచ్చారు. పశువుల కాపరులుగా, హోటల్ కార్మికులుగా, వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ, 11 సంవత్సరాల వయసు వచ్చినా ఏ రోజూ బడిలోకి వెళ్లని వారు బాల కార్మికులు. అలాంటి వారికి ఆవాసం 8 నెలల బ్రిడ్జి కోర్సు చదివించి, నేరుగా అయిదవ తరగతిలో చేర్చే ప్రక్రియను చేపట్టింది. ఏడు సంవత్సరాలు ప్రభుత్వ యోజన పూర్తి కావడంతో, తెలివైన విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి చేయూత ఇవ్వడానికి నిర్ణయించి, ఎంపిక చేసిన 80 మందితో ప్రారంభమైంది ఈ ఆవాస ప్రయాణం. 10వ తరగతి పూర్తి చేసిన వంద మంది విద్యార్థులు ఈ ఆవాసం సహకారంతో ఉన్నత చదువులు అభ్యసించి చక్కగా స్థిరపడ్డారు.

కిశోరీ వికాస్: భాగ్యనగర్ బస్తీలకు చెందిన అమ్మాయిల జీవన వికాసం కోసం వైదేహి సేవాసమితి సహకారంతో స్వర్గీయ దేశముఖ్ మాన్యులు రామిరెడ్డి (దక్షిణ మధ్య క్షేత్ర సేవాప్రముఖ్) ప్రోత్సాహంతో ప్రారంభమైన కిశోరీ వికాస్ యోజన, సామాజిక సేవా రంగంలో విశేష స్థానాన్ని సంతరించుకున్నది. 350 బస్తీలలో అయిదు వేల మంది కిశోరీలు ప్రతి నిత్యం వ్యక్తిత్వ వికాసం, చదువు, ఆరోగ్యం, సామాజిక సంవేదన, దేశభక్తి తదితర అంశాలలో శిక్షణ పొందటం విశేషం. 15 సంవత్సరాలుగా నిరంతరం కొనసాగుతున్న ఈ సేవా కార్యం అనేక ఫలితాలను ఇస్తోంది. 100 మంది అమ్మాయిలు తెలంగాణ జిల్లాల్లో వారం రోజులపాటు విస్తారకులుగా పని చేయడం విశేషం.

కిశోరీ వికాస్‌లో సామాజిక భాగస్వామ్యం కింద సీఎస్ఆర్ యాక్టివిటీ, సాఫ్ట్‌వేర్ రంగంలోని పెద్ద సంస్థలు, వేలాది మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగస్తులు, సైబరాబాద్‌లో గేటెడ్ కమ్యూనిటీలు, సేవాసంస్థలు, సామాజిక సంస్థలు పాల్గొనడం విశేషం. 'రన్ ఫర్ ఏ గర్ల్ చైల్డ్' ప్రతి సంవత్సరం డిసెంబర్ జనవరి మాసాలలో జరుగుతుంది. ఈ రన్‌లో హాఫ్ మారథాన్, 10కె, 5కె భాగాలుగా నిర్వహిస్తారు. గత ఏడు సంవత్సరాలుగా గచ్చిబౌలి స్టేడియంలో సుమారు 8 వేలమంది పాల్గొంటున్నారు. ఈ ఏడాది నుంచి వారి సంఖ్య 10 వేలకు పెరగవచ్చు. 50 సాఫ్ట్‌వేర్ సంస్థలు, వాటి ఉద్యోగస్తులు, 50 గేటెడ్ కమ్యూనిటీలు కిశోరీ వికాస్ కోసం ఖర్చు మొత్తాన్ని సమకూర్చటం మరో విశేషం.

జీడీఏ: బోయిన్‌పల్లిలో నిర్వహించే జనరల్ డ్యూటీ అసిస్టెంట్ (జీడీఏ) అనే వృత్తి శిక్షణ గత మూడేళ్లలో మంచి ఫలితాలను సాధించింది. 50 మంది అమ్మాయిలు ఉండేందుకు వీలుగా వసతి కల్పిస్తూ, మూడు నెలల పాటు నడిచే ఈ కోర్సులో ఇప్పటివరకు 400మంది శిక్షణ పొందారు. భాగ్యనగరంలోని ఇండో అమెరికన్ హాస్పిటల్, యశోద హాస్పిటల్, కిమ్స్ లాంటి పెద్ద వైద్యశాలల సహకారంతో ఇంటర్, డిగ్రీ అమ్మాయిలు చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ ఉండే గృహిణులు, నెల రోజుల ప్రత్యక్ష శిక్షణ (OJT, On Job Training) పూర్తిచేశారు. కేంద్ర ప్రభుత్వం స్కిల్ డెవలమెంట్‌లో భాగంగా సర్టిఫికెట్ కోర్సు నిర్వహించబడుతుంది.

ఆంధ్ర ప్రదేశ్

కదుము ప్రకల్ప (శ్రీకాకుళం): గ్రామీణ వికాస్ యోజనలో భాగంగా శ్రీకాకుళం జిల్లా మారుమూల గ్రామాలలో చక్కటి సేవా కార్యం నిర్వహిస్తున్నారు. గ్రామాల్లోని ఉపాధ్యాయులు, గృహిణులు, యువకుల స్వచ్ఛంద సేవ ప్రేరణతో 20 ఏళ్లుగా ఈ సేవా కార్యం కొనసాగుతోంది. ఇప్పటివరకు వందలాది మంది ఉపాధి శిక్షణ, కంప్యూటర్ శిక్షణ పొందారు. 20 మంది మహిళలు నైటీలు కుట్టే వ్యాపారం ప్రారంభించారు. **చింతూరు, భద్రాచలం** ప్రాంతాలలో సేవాభారతి సేవలు చాలా విశేషమైనది. నక్సలైట్ ప్రభావిత ఈ ప్రాంతంలో వెనుకబడిన గిరిజన తెగల అమ్మాయిలను వందలాదిగా నర్సింగ్ కోర్సులో చేర్పించి, అపోలో వంటి కార్పొరేట్ ఆస్పత్రుల్లో వారు నర్సులుగా సేవలు అందించేలా తీర్చిదిద్దుతోంది. ప్రస్తుతం నెల్లూరులోని జయభారతి ఆస్పత్రిలోని నర్సింగ్ కాలేజ్‌లో 50మంది వైద్యవిద్యను అభ్యసిస్తున్నారు.

జయభారత్ ఆస్పత్రి : నెల్లూరు నగరంలోని వంద పడకల ఈ వైద్యశాల గత 35 సంవత్సరాలుగా లక్షలాదిమందికి వైద్యసేవలు అందిస్తున్నది. అన్ని రకాల శస్త్ర చికిత్సలు అత్యంత అధునాతనమైన డయాలసిస్ సెంటరు, సాధారణ గ్రామీణ ప్రజలకు తక్కువ ఖర్చుతో సూపర్ స్పెషాలిటీస్‌తో నాణ్యమైన సేవలు అందించటం విశేషం. ప్రత్యేకించి సముద్ర తీరంలో నివసించే జాలరుల పల్లెలకు, సంచార









జాతుల ప్రజలకు మొబైల్ మెడికల్ వ్యాన్ ద్వారా ఉచిత వైద్యం అందజేస్తున్నారు.

సేవాభారతి (విజయవాడ) ఆధ్వర్యంలోని అభ్యాసిక కేంద్రాల్లో వందలాది పిల్లలు ఉచిత విద్య సేవలు, సంస్కారాలను పొందుతున్నారు. ప్రతిరోజు 50 పేద బస్తీల్లో వెయ్యి మంది బాలబాలికలు ఇంటర్ డిగ్రీ విద్యార్హతలు గల అమ్మాయిల ద్వారా ఉచిత విద్యాబోధన అందిస్తున్నారు.

నంద్యాల సంఘమిత్ర ఆవాసం, గత 40 సంవత్సరాలుగా ఆ ప్రాంతంలోని వేలాది మంది దాతలకు, సమాజ ప్రేమికులకు, సేవాభావం కలిగిన వారికి వేదికగా ఎదిగినది. నిరాశ్రయ బాలురు అనేక మంది అక్కడ సేవలు పొందుతున్నారు. ఈ ఆవాసం నుండి ఆరుగురు సంఘ ప్రచారకులుగా రావడం గమనార్హం. సంఘమిత్ర ఆధ్వర్యంలో నడుస్తున్న సంచార వైద్యశాల శ్రీశైల క్షేత్రంలోని 40 చెంచు తండాలలో వైద్య సహాయాన్ని అందజేస్తున్నది. వారి సాంస్కృతిక జీవితానికి దగ్గరగా మెలుగుతూ, మతమార్పిడి కార్యక్రమాలను నిలువరించ గలిగింది.

గోకవరంలోని శ్రీ సోమేపల్లి సోమయ్య ఆవాసంలో 60 మంది చెంచు విద్యార్థులు ఒకటి నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసిస్తు న్నారు. గత 20 సంవత్సరాలుగా నడుస్తున్న ఈ ఆవాసం చెంచు తండాలలో అందరికీ సుపరిచితం. ఆత్మకూరు గోకవరం స్వర్గీయ పుల్లారెడ్డి స్వగ్రామం. 10ఎకరాల విస్తీర్ణంలో భవన సముదాయాన్ని నిర్మించి సేవాభారతికి అందజేశారు. స్వర్గీయ మల్లికార్జునశర్మ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతిక విద్యాశాఖలో ప్రాంతీయ సంయుక్త సంచాలకుడిగా పదవీవిరమణ అనంతరం సేవాభారతి పూర్ణ సమయ కార్యకర్తగా వచ్చి తుదిశ్వాసవరకు (80 సంవత్సరాల వరకు) శ్రీశైలక్షేత్రంలో సేవా కార్యక్రమాలలో నిమగ్నం కావడం స్ఫూర్తిదాయక అంశం. కర్నూలు వాస్తవ్యులు డాక్టర్ రామశర్మ కుటుంబంతో గోకవరంలో ఉంటూ వైద్య సేవలు అందించిన కారణంగా కర్నూల్ వైపు ఉన్న చెంచు గ్రామాలలో సంఘం పని బాగా జరిగినది. అనేకమంది సంఘశిక్షావర్గ చేశారు కార్యకర్తలుగా కొనసాగుతున్నారు. ఉన్నత జీవితాలలో స్థిరపడ్డారు.

క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని కర్నూలు స్వయంసేవకులు కొనసాగించడం వారి సేవానిరతికి మంచి ఉదాహరణ. వందలాది మందిని క్షయవ్యాధి నుంచి కాపాడారు. క్షయవ్యాధి గుర్తింపు, పరీక్షలకు ఉపయోగించే అధునాతన సాంకేతిక పరికరాలతో గల సంచార వైద్యశాలను ప్రభుత్వం గుర్తించి సహకరించింది. ఈ నూతన వైద్యశాలకు అవసరమైన రూ. 40 లక్షలు మొత్తాన్ని సమకూర్చిన డాక్టర్ శ్రీనివాసరెడ్డి కుటుంబం వితరణ స్ఫూర్తిదాయకం. చెస్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి శుశ్రుత సేవానమితి కర్నూల్‌లో గత 25 సంవత్సరాలుగా ఈ సేవలను కొనసాగిస్తున్నారు.

కదిరిలో భజన పేరుతో జరిగిన కృషి ఆధ్యాత్మిక రంగంలో చెప్పుకోదగిన అంశం. 250 గ్రామాలలో భజన సంఘాలు, వేలాదిమంది గ్రామీణులు సామూహిక భజనలో పాల్గొంటూ చైతన్యం పొందేం దుకు వేదికగా మారాయి. ఆ సామాజిక చైతన్యంతోనే సంఘ జాగరణ ఉద్యమాలు, రామ జన్మభూమి నిధి సేకరణ లాంటి కార్యక్రమాలు నిర్వహించారు.

సేవాభారతి గ్రామగ్రామాన విస్తరించింది. గ్రామీణ ప్రాంతాలలో కరవు సమయంలో పశు గ్రాసాన్ని అందించేందుకు సేవాభారతి కృషి చేస్తున్నది. 70గ్రామాలలో నిరక్షరాస్యులైన మహిళలకు సైతం హోమియో వైద్యం నేర్పించి చక్కటి గృహవైద్యంలా అందిస్తున్నది. పాము కాటు లాంటి వాటికి తక్షణ వైద్యం అందించి అనేక మందిని కాపాడుతోంది. ప్రస్తుతం పేద బాలుర కోసం చక్కటి ఆవాసం ఏర్పాటైంది.

దేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించటం అన్ని రకాల సేవా అంశాలలో వందలాది ప్రకల్పాలలో నిర్వహించడం, లక్షలాదిమంది సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రేరణ కల్పించడం, వేల గ్రామాలకు జాతీయ భావజాలాన్ని విస్తరించడం, 'సేవ' అనే అంశాన్ని రాష్ట్రీయ పునర్నిర్మాణంలో ఒక అవిభాజ్యమైన అంశంగా తయారు చేయడం ఒక గొప్ప మైలురాయి. క్రైస్తవులు... క్రైస్తవ సన్యాసులు మదర్ థెరిసా లాంటి వారిని ఒక గొప్ప ఉదాహరణగా తయారు చేసిన వాతావరణంలో, స్వామి వివేకానందులు, స్వామి శరణులు, సోదరి నివేదిత సేవా కార్యక్రమాలు స్ఫూర్తితో ఒక జాతీయ ఉద్యమంగా ముందుగా సాగడం ఒక పెద్ద ప్రయత్నం. సనాతన ధర్మంలో 'ధర్మం' అనే పదంలోనే నిక్షిప్తమైన నిరపేక్ష సేవను సమకాలీన హిందూ సమాజంలో సాధారణ ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి ఒక మహోద్యమంగా మారటం, సంఘం ఈ దేశానికి చేసిన యోగదానం.

దేశ సమగ్రతను కాపాడటంలో సేవా కార్యాలు ఎంతగానో తోడ్పడ్డాయి. గిరిజన ప్రాంతాలలో ఉపేక్షిత, పీడిత, దారిద్ర్యరేఖ దిగువున ఉన్న కోట్లాది మంది ప్రజల జీవితాలకు చేయూతనివ్వడం సమాజ కర్తవ్యం. సేవా కార్యక్రమాల ద్వారా సమాజ హృదయంలో స్థానం లభిస్తుందనే విషయాన్ని గ్రహించిన శాఖ పనిలో 'సేవ' అంతర్భాగమైంది. సామాజిక వికాసమే రాష్ట్ర వైభవానికి ఆధారం. ఆ బాధ్యత ప్రభుత్వం మాత్రమే చేయదు. ప్రతి హిందూ కుటుంబంలో సేవ అనే సంస్కారం అలవడినప్పుడే వ్యక్తులు సరైన పౌరులుగా దేశం పట్ల తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తారు. social awareness అనే అంశం social emotion గా మారి social action లాగా పరిణతి చెందడం ద్వారా సామాజిక చైతన్యం వెల్లివిరుస్తుంది. సంవేదనశీల సమాజం అన్ని సమస్యలకు పరిష్కారాన్ని అందిస్తుంది. ప్రతి వ్యక్తి పరోపకారిగా మారినప్పుడు ఆధ్యాత్మికత ఔన్నత్యానికి ఒక పునాది ఏర్పడుతుంది. ధర్మం నాలుగు పాదాలలో సేవ కూడా ఒకటి.



స్వాభిమానానికి
ఎజెండా
ఆత్మనిర్భర భారత్
జెండా
శ్రీ నరేంద్ర మోదీ గారికి
హార్దిక
శుభాకాంక్షలు..
గోనుగుంట్ల సూర్యనారాయణ
మాజీ శాసనసభ్యులు, ధర్మవరం, భాజపా, ఆంధ్రప్రదేశ్.

వైవిధ్యభరితం... సినీ జాగృతి ప్రస్థానం!

- హిందూ ధర్మబలోపేతంతో పాటే సినీ సమీక్షలు
- సమీక్షల్లో కచ్చితత్వం
- సినిమా ప్రకటనల్లోనూ ముందు వరుసలో
- విమర్శతో పాటు నిర్మాణాత్మక సూచనలు

మొదటి తెలుగు సినిమా 'భక్త ప్రహ్లాద' 1932 ఫిబ్రవరి 6వ తేదీ విడుదలైంది. హెచ్.ఎం. రెడ్డి తెరకెక్కించిన ఈ చిత్రంలో మాస్టర్ కృష్ణారావు, సురభి కమలాబాయి, వి.వి.సుబ్బారావు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాలో టైటిల్ రోల్ (ప్రహ్లాదుడు) పోషించిన కృష్ణారావును ప్రత్యక్షంగా కలిసి మాట్లాడే అవకాశం కలగడం ఈ వ్యాస రచయిత అదృష్టం. తెలుగు సినిమా నవ యవ్వన దశలో (16 సంవత్సరాల ప్రాయంలో) 1948లో 'జాగృతి' జాతీయ వారపత్రిక ప్రారంభమైంది. సినిమా రంగం చేతిలో చేయివేసి అప్పుడు మొదలెట్టిన ప్రయాణం ఏడున్నర దశాబ్దాలుగా అవ్రతిహతంగా సాగడం అద్భుతం, అనిర్వచనీయం!!

మద్రాసు కేంద్రంగా దక్షిణాది చిత్రాల నిర్మాణం జరుగుతున్న సమయంలో తెలుగునేల సైతం సినీరంగ విస్తరణ కోసం విశేష కృషిచేసింది. తెలుగునాట మొదటి సినిమా టాకీస్ విజయవాడ లోనే నిర్మితమైంది. అలానే తెలుగునేలపై తొలిదశలో స్టూడియోలు ఇటు హైదరాబాద్, అటు రాజమండ్రి లోనూ రూపుదిద్దుకున్నాయి. తెలుగు సినిమా రంగాన్ని అచ్చ తెలుగు నటీనటులు, సాంకేతిక నిపుణులే అప్పట్లో ఏలారు. బందరు నుండి మద్రాసు చేరిన రఘుపతి వెంకయ్య నాయుడు దక్షిణ భారత చలనచిత్ర పితామహుడిగా పేరు తెచ్చుకున్నారు. ప్రచారంతో సాగాల్సిన సినిమా రంగానికి పత్రికల నుండి కూడా విశేషమైన ఆదరణ లభించింది. 'ఆనంద బోధిని' పత్రికలో తొలి తెలుగు టాకీ మూవీ 'భక్త ప్రహ్లాద' సమీక్ష ప్రచురితమైంది. మద్రాసు నుండి వచ్చే ప్రజామిత్ర, గృహలక్ష్మి వంటి పత్రికలలో సినిమాలకు సంబంధించిన సమాచారం విశేషంగా ఉండేది. ముఖ్యంగా గూడవల్లి రామబ్రహ్మం నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా తన అభిప్రాయాలను 'ప్రజామిత్ర' పత్రికలో తెలియచేసే వారు. అలానే 'భారతి, కృష్ణపత్రిక, సమదర్శిని' వంటి రాజకీయ, సాహితీ పత్రికలు సినిమా వార్తలకు చోటు కల్పించేవి. 'జాగృతి' సైతం అదే బాటలో సినిమా వార్తలకు ప్రాధాన్యమిచ్చింది. అప్పట్లో సినిమా నిర్మాణం మద్రాసులోని



వడ్డి ఓంప్రకాశ్ నారాయణ
సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్




స్టూడియోలలో జరిగితే, బెజవాడ కేంద్రంగా పంపిణీ వ్యవహారాలు నిర్వహించే సంస్థలు వాటికి పెట్టుబడి పెట్టేవి. దాంతో దర్శకనిర్మాతలు ఇటు స్టూడియో అధినేతలు, అటు పంపిణీదారుల సలహా సంప్రదింపులు, సహకారంతోనే సినిమాల నిర్మాణం జరిపే వారు.

'జాగృతి' ప్రారంభమైన సమయంలో దాని లక్ష్యం ఒక్కటే! స్వతంత్ర భారతావనిలో హిందూధర్మాన్ని బలోపేతం చేస్తూ, తద్వారా దేశ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడం. ఆ దిశగా పనిచేస్తున్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఆలోచనలను, అభిప్రాయాలను ప్రజలకు చేరవేయడమే ఈ పత్రిక ఉద్దేశ్యం. ఆ రకంగా చూసినప్పుడు ఇందులో సినిమా రంగానికి సంబంధించిన అంశాలకు తావులేదు. కానీ 'జాగృతి' అనతికాలంలోనే చిత్రసీమకు సంబంధించిన వార్తలను ప్రచురించడం మొదలు పెట్టింది. డప్పుడే సాంఘిక చిత్రాలు కూడా మొదలయ్యాయి. విశేషం ఏమంటే...! 'జాగృతి'లో సినిమా వార్తల కంటే ప్రకటనలే తొలుత చోటు చేసుకున్నాయి. ఆ తర్వాతే వార్తా సమాచారాన్ని అందించడం మొదలుపెట్టారు. జాతీయ భావాలను ప్రచారం చేసే ఈ వార పత్రికలో తమ సినిమా ప్రకటనలు ఇవ్వడానికి దర్శక నిర్మాతలు ఆసక్తి కనబరిచే వారు. 'జాగృతి' పురుడుపోసుకున్న రెండో సంవత్సరంలోనే సినిమా ప్రకటనల ప్రచురణ మొదలైంది. 'స్వయం సిద్ధి, విచిత్ర గృహము' అనే అనువాద చిత్రాల ప్రకటన అక్టోబర్ 13,1949 సంచికలో ప్రచురితమయ్యాయి. నటరత్న ఎన్టీ రామారావు నటుడిగా పరిచయమైన తొలిచిత్రం 'మనదేశం' ప్రకటన సైతం పూర్తి పేజీగా 'జాగృతి'లో వచ్చింది. మీర్జాపురం రాజా వారి నిర్మాణంలో ఎల్.వి. ప్రసాద్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ఈ చిత్రంలో ప్రధాన పాత్ర పోషించిన మీర్జాపురం రాజా సతీమణి సి. కృష్ణవేణి ఇంకా మనమధ్య ఉన్నారు.

'జాగృతి'లో 'సినిమా' వార్తలలో ప్రస్తావించేవారు.

1950 ప్రాంతంలో చాలామంది పాత్రికేయులు 'జాగృతి'కి చిత్రసమీక్షలను, వార్తలను సంక్షిప్త నామాలతోనూ, కలం పేర్లతోనూ రాసేవారు. ఎం.ఆర్., జి.ఆర్., స్వీ.స, 'రాము', ధరణి అందులో కొన్ని. అలానే పలు సినీ విమర్శలను 'ఒక ప్రేక్షకుడు' అనే పేరుతోనూ ప్రచురించేవారు. ప్రముఖ దిన, వార పత్రికలలో సినిమా వార్తలను అందించే బొమ్మకంటి సుబ్బారావు దీనికి



సినిమాలు, వాటి కథాంశాలు సమాజాన్ని ప్రభావితం చేస్తున్న సందర్భంలో 'సర్వవ్యాప్తి, సర్వస్పర్శి' అనే సిద్ధాంతంతో ముందుకు వెళుతున్న ఆర్ఎస్ఎస్ ఆలోచనలకు అనుగుణంగానే ఆ రంగం గురించి కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలని 'జాగృతి' వ్యవస్థాపక సంపాదకులు బుద్ధవరపు వెంకటరత్నం భావించారు. ఆయన స్వయంగా 'వెం.బు' పేరుతో తొలినాళ్లలో కొన్ని సినిమా వ్యాసాలు రాశారు.

స్వాతంత్ర్యానికి పూర్వం సినిమాల ద్వారా దైవభక్తిని, దేశభక్తిని ప్రేరేపించే ప్రయత్నాన్ని దర్శక నిర్మాతలు చేశారు. తొలినాళ్లలో ప్రాచుర్యంలో ఉన్న నాటకాలనే సినిమాలుగా మలిచేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సినిమాల కథలలో మార్పులు చోటు చేసుకున్నాయి. పౌరాణిక, జానపద, చారిత్రక చిత్రాలను తెరకెక్కించడం ప్రారంభించారు. అప్పు పేరుతో శీర్షిక నిర్వహించడం తొలి మూడు నాలుగేళ్లలోనే మొదలైంది. 1953లోనే సినిమా వార్తలతో పాటు సమీక్షలను ప్రచురించారు. 'ప్రతిజ్ఞ, రాజీ నా ప్రాణం' వంటి చిత్రసమీక్షలో 1953, 54 సంవత్సరాలలో ప్రచురితమయ్యాయి. సినిమాకు ప్రభుత్వాలకు మధ్య ఉండాల్సిన సంబంధాలను తెలియచేసే వ్యాసాలూ ఆ సమయంలో చోటు చేసుకున్నాయి. అప్పట్లో ఈ పత్రిక సంపాదకులు బుద్ధవరం వెంకటరత్నంతో పాటు ఎం.ఆర్. పేరుతోనూ సమీక్షలు వస్తుండేవి. 'జాగృతి' తన సైద్ధాంతిక నిబద్ధతను ఈ సినిమా వార్తలలోనూ ప్రధానంగా చూపిస్తుండేది. అప్పటి చిత్రాలలో హిందువులను దొంగలు, దోపిడీదారులు గానూ, వారిలో పరివర్తన తీసుకొచ్చే వ్యక్తులను ముస్లింలు, క్రైస్తవులుగానూ చూపిస్తూ పలు చిత్రాలు వచ్చాయి. ఆ అంశాలను సున్నితంగా సినిమా చాలా కాలం సినిమా వార్తలు రాశారు. అప్పట్లో కేవలం సినిమా వార్తలు, చిత్రసమీక్షలకే కాకుండా.. సినిమారంగానికి చెందిన ప్రముఖులతో పాఠకుల ప్రశ్నలకు సమాధానాలు ఇప్పించేది. అలా 'వరవిక్రయం' దర్శక నిర్మాత రాజా రామదాస్‌తో కొన్ని వారాల పాటు పాఠకుల ప్రశ్నలకు జవాబులు శీర్షికను నిర్వహించింది. ఈ సంప్రదాయం ఆ తర్వాత కాలంలోనూ కొనసాగింది. 'జాగృతి' ప్రత్యేక సంచికలు ప్రచురించిన సందర్భాలలో భానుమతి రామకృష్ణ, కొంగర జగ్గయ్య, రావి కొండలరావు వంటి వారితో పాఠకుల ప్రశ్నలకు సమాధానాలు



ఇప్పించారు. ఇవాళ చాలామంది ఇస్తున్న సినిమా సంబంధిత వార్షిక సమీక్షకులకు 'జాగృతి' 1959లోనే శ్రీకారం చుట్టింది. ఆ యేడాది విడుదలైన సినిమాలను సమీక్షించడమే కాదు... ప్రధాన తారాగణం ఆ యేడాది ఎన్నెన్ని సినిమాలు చేశారో కూడా 'ధరణి' వివరించారు. అలానే పాక్ నిర్మాతలు భారతీయ చిత్రాలను యథాతథంగా రీమేక్ చేసి ఎలా పబ్బం గడుపుకుంటున్నారో సవివరంగా వ్యాసాలలో పొందుపరిచారు. ఈ పత్రికలోని సినిమా వ్యాసాలు ఎంతో ముందు చూపుతో ఉండేవి. దానికి తార్కాణంగా చెప్పుకోదగ్గ వ్యాసం 'త్రీడీ'! 1953లో ప్రచురితమైన ఆ వ్యాసంలో త్రీడీ అనేది పాలపొంగు తప్పితే మరొకటి కాదని, ఆ టెక్నాలజీ ప్రేక్షకుల ఆదరణకు నోచుకోదని అప్పట్లోనే రాశారు. అదే ఇవాళ నిజమైంది. ఏడాది మొత్తం మీద త్రీడీలో వస్తున్న సినిమాలను వేళ్ల మీద మాత్రమే లెక్కించగలుగుతున్నాం.

ఇవాళ దర్శక నిర్మాతల ప్రలోభాలకు లొంగి కొందరు చిత్రాలను సమీక్షించడం, రేటింగ్స్ ఇవ్వడం చూస్తూనే ఉన్నాం. కానీ 'జాగృతి' ఎప్పుడూ అటువంటి ప్రలోభాలకు లొంగలేదు. వాణిజ్య ప్రకటనలకు ఆశపడి రాజీ పడిందీ లేదు. 'జాగృతి' లోని సినిమా సమీక్షలు నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా ఉండటానికి ఒక్కటే కారణం... అవి సమాజ హితమనే గీటురాయి మీద పరీక్షకు గురవుతాయి. అందువల్లే 'జాగృతి'లోని చిత్రసమీక్షలలో సునిశిత విమర్శతో పాటు నిర్మాణాత్మక సూచనలూ కనిపిస్తాయి.

అలానే సినిమా నిర్మాతలకు కాలానుగుణంగా సూచనలు చేసే వ్యాసాలు 'జాగృతి'లో ప్రచురితమయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో చలన చిత్రపరిశ్రమకు లభిస్తున్న రాయితీలు, ప్రభుత్వం ఇస్తున్న సహాయ సహకారాలను తెలియచేస్తూ 1971లో అప్పటి సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఎ.వాసుదేవరావు సవివరంగా వ్యాసం రాశారు. అలానే 1953లోనే కలకత్తా ప్రాంతీయ ప్రభుత్వ సెన్సారింగ్ అధికారి శ్రీనివాసన్ అభిప్రాయాలను జాగృతి ప్రచురించింది.

'జాగృతి' విజయవాడ నుంచి హైదరాబాద్ తరలివచ్చిన సమయానికే సినిమా రంగం కూడా చెన్నయ్ నుండి హైదరాబాద్ చేరింది. దాంతో దర్శక నిర్మాతలు హైదరాబాద్‌లోనూ ఉండేవారు.

ప్రారంభంలో చిత్రసమీక్షలను బొమ్మకంటి, ఎం.ఆర్., జి.ఆర్, రాము, ధరణి, న్యాయశాస్త్రి, కృష్ణకిశోర్ తదితరులు రాసేవారు. ఎమర్జెన్సీ అనంతరం ఆ బాధ్యతలను ఆర్.ఎస్.కె. మూర్తి భుజానకెత్తుకున్నారు. ఆయన రాసే సినీ విమర్శలు దర్శక నిర్మాతలకు కంటిలో నలుసు మాదిరి ఉండేవి. పలు నంది అవార్డులు పొందిన 'అభినందన' సినిమాను, ప్రేక్షకాదరణ పొందిన 'గీతాంజలి' ని మూర్తి నిర్మొహమాటంగా విమర్శించారు. దాంతో సదరు దర్శక నిర్మాతలు 'జాగృతి' కార్యాలయానికి వచ్చి వాగ్వివాదానికి దిగిన సందర్భాలూ లేకపోలేదు. అప్పుడప్పుడూ హరిహరశర్మ సమీక్షలు రాసేవారు.ఆ కోవలోనే అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, కస్తూరి మురళీకృష్ణ (నీలిమా), భవానీ శంకర్ (స్ఫూర్తి), తేజస్వీ, సుహృత్‌ప్రియ, చంద్రం తదితరులు చిత్రసమీక్షలు రాశారు. ప్రస్తుతం అరుణ ఈ శీర్షిక నిర్వహిస్తున్నారు..

విశేషం ఏమంటే... అక్కినేని నాగేశ్వరరావు, అంజలీదేవి ప్రధాన పాత్రలు పోషించిన 'భక్త జయదేవ' చిత్రాన్ని రూపొందించిన దర్శకులు పమిడిముక్కల వెంకట రామారావుకు 'జాగృతి' తోనూ, జనసంఘ్ పార్టీతోనూ చక్కని అనుబంధం ఉంది. సినీ, రాజకీయ సంబంధమైన పలు వ్యాసాలను ఆయన జాగృతిలో రాశారు. సినీ జాగృతి శీర్షికను గతంలో నిర్వహించిన రైల్వే సీనియర్ ఉద్యోగి, ప్రముఖ రచయిత కస్తూరి మురళీకృష్ణ సినీ రంగానికి చెందిన పలువురు ప్రముఖుల పుస్తకాలను రాయడమే కాదు కొన్ని చిత్రాలకూ రచనా సహకారం అందించారు. ప్రస్తుతం 'సినీ జాగృతి' శీర్షిక నిర్వాహకులకు సెన్సార్‌బోర్డ్ సభ్యునిగా సేవలు అందించే అవకాశం కూడా ఇందులో రాసే చిత్రసమీక్షల కారణంగానే లభించింది.

ఇవాళ దర్శక నిర్మాతల ప్రలోభాలకు లొంగి కొందరు చిత్రాలను సమీక్షించడం, రేటింగ్స్ ఇవ్వడం చూస్తూనే ఉన్నాం. కానీ 'జాగృతి' ఎప్పుడూ అటువంటి ప్రలోభాలకు లొంగలేదు. వాణిజ్య ప్రకటనలకు ఆశపడి రాజీ పడిందీ లేదు. 'జాగృతి' లోని సినిమా సమీక్షలు నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా ఉండటానికి ఒక్కటే కారణం... అవి సమాజ హితమనే గీటురాయి మీద పరీక్షకు గురవుతాయి. అందువల్లే 'జాగృతి'లోని చిత్రసమీక్షలలో సునిశిత విమర్శతో పాటు నిర్మాణాత్మక సూచనలూ కనిపిస్తాయి. దాదాపు ఏడున్నర దశాబ్దాలుగా సినీ 'జాగృతి' ఇదే బాటలో సాగుతోంది. ఇక ముందు కూడా సాగబోతోంది.

దీపావళి శుభాకాంక్షలతో...

Vita's Golden Bite

అమ్మ చేతి వంటలా

Our Premium Products



Sai Sagar Food Industries

For Trade Enquiry Call: 99085 24970

జాగృతి ప్రకాశన్ ట్రస్ట్ బోర్డ్ కార్యవర్గం


చలుకమారి సంజీవ
అధ్యక్షులు


పులిగడ్డ రాఘవేంద్ర
కార్యదర్శి


పరాయితం లక్ష్మీనారాయణ
సహకార్యదర్శి


నాగోలు శ్రీనివాస్ రెడ్డి
కోశాధికారి


కాచం రమేశ్
సభ్యులు


దుప్పారు యుగంధర్
సభ్యులు


డా. పట్టి విజయసారథి
సభ్యులు


సడింపల్లి అయుష్
సభ్యులు


కోనేరు దుర్గా ప్రసాద్
సభ్యులు


కుర్రా దుర్గా రెడ్డి
సభ్యులు, అసోసియేట్ ఎడిటర్

సంపాదక మండలి


డా. గోపరాజు నారాయణ రావు
సంపాదకులు


డా.అరవల్లి జగన్నాథ స్వామి
ఎడిటోరియల్ కన్సల్టెంట్


డి. అరుణ
ఎడిటోరియల్ కన్సల్టెంట్

మార్కెటింగ్ డిజైనర్లు


వినోద్ కుమార్ చక్లే
మార్కెటింగ్ విభాగం


చిగుళ్ల కుమార్
సీనియర్ డిజైనర్


ఎల్ల కృష్ణయ్య
సహ డిజైనర్

పరిపాలన విభాగం


గొల్ల తుకారామ్
సర్కులేషన్ మేనేజర్


బొడ్డుపల్లి తులసి
అకౌంటెంట్


దాముకూలి నర్సింగ్
సర్కులేషన్ విభాగం


పూల నగేష్
సర్కులేషన్ విభాగం


కె. రాఘవేంద్ర
జాగృతి టి.వి. స్టూడియో మేనేజర్


కమటం పంతి
ఆఫీస్ అసిస్టెంట్


ఎం. బుచ్చయ్య
వాచ్‌మన్

మార్గదర్శకులు


బుద్ధవరపు వెంకటరత్నం


భండారు సదాశివరావు


బావూరావ్ మోఘే


టి. లక్ష్మీనారాయణ


సుబ్రహ్మణ్యాశాస్త్రి


సోమేపల్లి సోమయ్య


ఎన్.విశ్వనాథయ్య


వడ్డమూడి రామమోహనరావు


ధర్మేన్దర్‌రావు దేశ్‌పాండే


పెన్మమనేని వింగయ్యచౌదరి


జి.పుల్లారెడ్డి


ఆర్.ఎస్.కె. మూర్తి

SAGAR ASIA

Discover Sagar Asia Pvt Ltd: Your Safety Solution for Ladders and Scaffolding

Looking for top-quality ladders and scaffolding solutions that cater to your specific height access needs? Look no further than Sagar Asia Pvt. Ltd., the leading manufacturer of ladders and scaffolding with aluminum extrusion expertise.

Explore Our Product Range

Aluminum Ladders: Versatile, lightweight, and built to last.

Scaffolding Systems: Sturdy and secure scaffolding for any project.

Customized Solutions: We design and manufacture products to match your specific requirements.

Our specially designed ladders cater to:

• Domestic Use • Aviation • Wind Industry • Paint • Facility Management • Construction

& many more.....



Why Choose Sagar Asia Pvt Ltd?

- Exceptional Quality
- Customization
- Competitive Prices
- Dedicated Customer Support

Elevate your safety and project standards with Sagar Asia Pvt Ltd.
Contact us today to find the perfect solutions for your specific requirements.

Sagar Asia Pvt. Ltd

201, 2nd Floor, "Mayfair" Sardar patel Road, Secunderabad – 500 003,
TS India Tel: +91 40 27728500 | +91 - 9701000945 | +91 79955 59583

SCAN THIS QR CODE

support@libertiladders.com | sales@sagarasia.com | info@sagarasia.com | www.sagarasia.com

Happy Diwali

KC



Sai Kausik

CATERER & EVENTS

Alapati Lakshmynarawyan
BJP Senior Leader
Jubilee Hills Assembly constituency

1236/A, Beside H.P.Gas, Road No. 66, Jubilee Hills, Hyderabad,
Pin-500034. Cell: 924802155, 9866721555kausyik.caterers@gmail.com

Wish You Happy
Diwali

N.Sudhakar Goud
Director
Mobile : +91 9908286333
+91 9908397333

PHANI ENVIR CHEMICALS PRIVATE LIMITED PEGPL

PHANI ENVIR CHEMICALS PVT.LTD.


Regd. Off: Plot No.3-5-106/OS, Flat No.102, Om Sai Nilayam, Ramalayam Road, Srinivas Nagar Medical Society, Vivekananda Nagar Colony, Kukatpally, Hyderabad - 500072, Telangana State
Ph: 040-23776333 (Factory), 040-23062832 (Office)
e-mail:sales@phanienvirchemicalspvtltd.com, www.phanienvirochem.com

Manufacturers & Dealers of :

- Speciality Chemicals Like Polyelctrolytes
- Flocculants For Effluent Treatment
- Paper Sizing Chemicals Retention Aid Applications
- Colour removing Chemicals
- Styrene Acrylic Emulision Binders
- Coagulants of Organic As Well As Inorganic
- Alkalies & Sodoumhypochlorite, etc...
- Boiler & Cooling Tower
- Antiscalents of R.O.
- Water Treatment
- Sewerage Treatment
- Bioscides
- Defoamers
- Acids

ACD








Zeal To Achieve

AN9100 D

COMMUNICATIONS PVT. LTD.

ACD Communications Pvt. Ltd.
PLOT NO.43, PHASE - I
IDA, CHERLAPALLY
HYDERABAD - 500 051.

Your Partner in Antenna
Design & Development

MANJEERA

MANJEERA GROUP:

CRAFTING TOMORROW's DESTINIES

36 years of Trust, Built Brick by Brick

Residential | Commercial | Malls | Hotels

ONGOING PROJECTS

Manjeera Casa Hyderabad | Manjeera Tuscany Zaheerabad

Newyork by Manjeera Bangalore | Manjeera Blue Ongole



36 YEARS OF SMART SPACE SOLUTIONS

Call: +91 99661 76617
E-mail: sales@manjeera.com
Web: www.manjeera.com
Hyderabad | Vijayawada | Bangalore | Ongole

With Best Compliments from :



PRATHIMA INFRASTRUCTURE LIMITED

Infrastructure Planners and Developers

Regd. Office :

"Prathima" Jubilee Hills, Plot No.213, Road No.1,

Filmnagar, Hyderabad - 500 096

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 01

KESHAV MEMORIAL EDUCATIONAL SOCIETY

ESTD: 1940 Narayanaguda, Hyderabad - 500 029. | Ph : 040 – 2322 7009

KESHAV MEMORIAL HIGH SCHOOL (E/M)
Himayathnagar, Hyderabad - 500 029. | Ph : 040 - 2326 4222

KESHAV MEMORIAL JUNIOR COLLEGE (E/M)
(Recognized by Government of T.S.) Code : 61014
Himayathnagar, Hyderabad - 500 029 | Ph : 040 - 2322 6470
Courses : MPC - EAMCET | MEC - CA FOUNDATION | MPC | MEC | CEC - REGULAR

KESHAV MEMORIAL INSTITUTE OF COMMERCE & SCIENCE'S (KMICS)
(Affiliated to Osmania University) (U.G. & P.G.)
Narayanaguda, Hyderabad - 500 029 | Ph : 040 - 2322 4651

KESHAV MEMORIAL INSTITUTE OF TECHNOLOGY (KMIT)
(An Autonomous Institution, Accredited by NAAC with 'A' Grade)
Narayanaguda, Hyderabad - 500 029 | Ph : 040 - 2326 1407

KESHAV MEMORIAL COLLEGE OF LAW (KMCL)
(Approved by Bar Council of India and Affiliated to Osmania University)
Narayanaguda, Hyderabad – 500 029, Ph: 040 - 2326 4945
Courses : LL.B. – 3 YDC / 5 YDC & LL.M

NEIL GOGTE INSTITUTE OF TECHNOLOGY (NGIT)
(Approved by AICTE, Affiliated to Osmania University)
Uppal, Hyderabad - 500 088. Ph .040-29888261/ 29888262

KESHAV SMARAK JUNIOR COLLEGE
(Recognized by Government of T.S.) Code : 61396
Barkatpura - 500 027 | Ph : 9948075993, 9100134136
Courses : MPC - EAMCET | MPC - JEE MAINS | MPC - ADVANCE

KESHAV MEMORIAL INSTITUTE OF MANAGEMENT (KMIM)
(Approved by AICTE& Affiliated to Osmania University)
Narayanaguda, Hyderabad – 500 029, Ph: 040 - 2322 4651
Course : M.B.A

KESHAV MEMORIAL ENGINEERING COLLEGE (KMEC)
(Approved by AICTE & Affiliated to Osmania University)
Uppal, Hyderabad - 500 088 Ph: 040 - 2988 8261/2988 8262

KESHAV MEMORIAL COLLEGE OF ENGINEERING(KMCE)
(Approved by AICTE & Affiliated to Osmania University)
ChinthaPally Guda, Koheda Road Ibrahimpatnam Ranga Reddy District.

Narayanaguda, Hyderabad - 500 029. | Ph : 040 – 2322 7009

VIJNANA VIHARA

(Registered Under Societies Registration Act XXI of 1860)
Affiliated to Vidya Bharati, New Delhi

GUDILOVA

Via: pendurthy, Visakhapatnam Dist.-531173.







OUR INSTITUTIONS :

VIJNANA VIHARA RESIDENTIAL SCHOOL - GUDILOVA
Courses offered from classes - V to XII
(English Medium, Affiliated to C.B.S.E., New Delhi)

SRI SARASWATHI VIDYA VIHARA - GUDILOVA
English Medium High School (Recognised by the Govt. of A.P.)

BHARATI KALA VIHARA - GUDILOVA
A School of Classical music & Dance

SRI ALLURI SEETARAMARAJU VOCATIONAL JR. COLLEGE
Seetampeta, Srikakulam Dist.
Intermediate Level Health & Paramedical Courses are being offered to the Tribal Youth

Smt. POTLURI VARALAKSHMI HIGH SCHOOL
Vathsavalasa, Srikakulam
English Medium High School for children of fisherman community







SERVICE ACTIVITIES :

- Vijnana Vihara Medical & Health Services
  Dr. Hedgewar Hospital is dedicated to the medical care and Health Education in surrounding villages by holding camps and providing ambulance services.
- Conducting 10 - Balasamskara Kendras, 1 - Tailor Training Centre for Women.

VIJNANA VIHARA
Sri P. Ramakrishna Murthy
Chairman

Sri G. Subrahmanyeswara Rao
Secretary

Sri K.V.S.S. Rajeswara Rao
Treasurer

RASHTRA SEVA SAMITHI
Sri P.V.Narayana Rao
President

Sri O.Srinivas
Secretary

Sri P.Ramakrishna Murthy
Treasurer

VIJNANA VIHARA, GUDILOVA - 531 173

Via Pendurthi, Visakhapatnam Dist., Andhra Pradesh
Mobile: 8106244224, 7601009329 | email: vv_rs@yahoo.com | www.vijnanavihara.org

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 01

SINCE 1971

Kumar®

52 1971-2023 YEARS OF EXCELLENCE

AN ISO 9001 : 2015 QMS CERTIFIED COMPANY

PUMPS & MOTORS

SUPERIOR QUALITY • SUPERIOR VALUE



Domestic

Agriculture

Industries

Buildings

Kumar®

BLDC FANS

AN ISO 9001 : 2015 CERTIFIED COMPANY

60% ENERGY SAVINGS

MORE AIRFLOW

REMOTE WITH SMART FEATURES



marketing@kumarpumps.co.in

kumarpumps.co.in